THE BOOK WAS DRENCHED

PAGES MISSING WITHIN THE BOOK ONLY

శ్రీరస్తు

శ్రీకృష్ణభారతము

విరాటోద్యోగపర్వములు

కవిసార్వభౌమ

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి ప్రణీతము



[illegible]

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారు

[illegible]

1934

Title Page Printed at [illegible]

భూమిక.

కవిబ్రహ్మ యని ప్రసిద్ధిఁ గాంచిన తిక్కనసోమయాజి ప్రశాంతకవిత్వమం దీవిరాటోద్యోగపర్వములు కడుంగడు మనోహరము లని పండితపామరు లందఱు నూహించినవిషయమని నే నిట వేఱు చెప్పనక్కఱలేదు గదా! అందు విరాటపర్వమునందలిపద్యము లమృత[illegible] లని చెప్పఁ దగును. [illegible]కవిత్వమునకుం బ్రారంభ మనుటం జేసి కాఁబోలు "[illegible]" [illegible] విరాటపర్వము [illegible] పెక్కుస్థలముల ([illegible] మి[illegible] సుదక్షతో [illegible] ముచ్చ[illegible] మొదలగు [illegible] స్థలములయందును) [illegible] చిరి. [illegible] నేకవిషయములు విడిచి యున్నాఁడు. [illegible] తాను [illegible] ద్వితీయ[illegible] యాలోకక్షత[illegible] సోమయాజిది కా దని, [illegible] ప్రాయపడియుంటిని. [illegible] పెక్కు[illegible] సంకుచితమై [illegible] సారస్యమును [illegible] చేసిన దని పాఠకమహాశయులు అనుకొనఁగలరు.

శ్రీకృష్ణభారతమునందలి విరాటోద్యోగములు మూలానుసరణముగా రచింపఁబడినవి. ఆ హేతువునఁ జేసి యీవిరాటపర్వము తిక్కనవిరాటపర్వమునకన్నఁ జిన్నదై యుద్యోగపర్వమునకన్నఁ బెద్దదై యున్నది. తిక్కనవిరాటపర్వమున 1625 పద్యములు. ఈవిరాటపర్వమున 950 పద్యములు. తిక్కనయుద్యోగపర్వమున 1560 పద్యములు. ఈయుద్యోగపర్వమున 2500 పద్యములు కలవు. శ్రీకృష్ణభారతము విరాటపర్వమున 675 పద్యములు తగ్గి, యుద్యోగపర్వమున 940 పద్యములు హెచ్చిన దని తేలుచున్నది. ఈవిరాటపర్వము [illegible] కవిరాజకృత[illegible] [illegible]లోకమనోహ[illegible] యథామాతృకముగా నున్న దని తెలిసికొనం దగు. తిక్కనభారతము చదువుచున్నపుడు కలిగినసందేహములు శ్రీకృష్ణభారతము

తీర్చుచున్న దని చెప్ప నతిశయోక్తి కాఁజాలదు. ఈయుద్యోగపర్వములో భా ను మించి పరమానవిగ్రి ను గను "సనత్సుజాతీయ" మను వేదాంతవిషయము సం బోధకముగాఁ సూ భక్తైకిని వ్రాయఁ బడియున్నయది. ఆసనత్సుజాతీయము సర్వ

మూలాధార మని మనసంహిత ప్రకాంతము లేకగ్రీవముగా నంగీకరించిన కీ ఆద శ్రీశంకరభగవత్పాదాచార్యులవారిచే వ్యాఖ్యానము చేయఁబడి ప నోరుజలం బాక మహౌషధ మైనది. దానిని "పరతత్త్వంబు ప్రసాదించునట్టి గ లనుగ్రహించె" అని యొక్కముక్కతో సోమయాజి యెగురఁ గొట్టి వేసినాఁడ కవిరాజగారు "చ॥గడియను [illegible] గూర్చన సేయఁగ [illegible]" అ దిసమున కౌకనాటకము, [illegible] ప్రబంధము, వ్రాయ [illegible] నుదాగ్రిభ [illegible] అనుకవితావిశారదు [illegible] గాంచియున్నవా డైనను, శ్రీకృష్ణ నయంగు, దినమున కు 14, 15, [illegible] యుండగాఁ కృషి చేసియు, పద్యములకంటె నధికముగ [illegible] కాక, సనత్సుజాతీ [illegible] 1,2, పద్యములు [illegible] వ్రాయ [illegible] "[illegible] [illegible] అను [illegible] "[illegible] మూర్తి యం చేతః" అను [illegible], వేద, శాస్త్ర, శ్రౌత, వేదాంత, (తర్క-వ్యా మాంసాది) ప్రముఖమహావిద్యావిశారదులును, [illegible], బ్రహ్మ దిపాటి అచ్యుత [illegible], బ్రహ్మశ్రీ [illegible] చెన్నయ్యశాస్త్రి దను, రాజమహేంద్రవరమున [illegible] యున్నప్పుడు ప్రత్యహమును వా [illegible] సనత్సుజాతీయము విద్యార్థులకు [illegible] చెప్పుకొని పద్యములు గలి సే తెలుగుదను. [illegible] గ్రంథము గనుక నే అనుకవి [illegible], నకు 1. 2 పద్యములనంతమున వ్రాయఁగలవా డైన గని వ్రాయు నతిశయోక్తి మఱియు సనత్సుజాతీయమును విదురనీతియు కాక తిక్కన ప్రజాగరణపర్వ దురసంజయులు చెప్పిన నీతులు సంక్షేపించి 50 పద్యములలో ముగించినాఁడు. ఉ యుద్యోగపర్వమున 350 పద్యములుగా [illegible] యున్నది. ఇట్లే నహు ము లోనగు స్థలము లతిసంక్షేపముగాఁ దిక్కన [illegible]. ఇత్యాదుల లీవిషయ మింక విడిచి కవిత్వమునకు వత్తము.

కవిత్రియమువారికవిత్వమునకన్నఁ గవిరాజుగారికవిత్వ ముత్తమోత్తమ యున్న దని చెప్పఁ జాలము. [illegible] హాస్యాస్పదము. కవిరాజుగారును వ అట్లు చెప్పుటయును న్యాయ్యము కాదు. మనకవిరాజుగారు "తెలుఁగులఁ గ

వ్రులు......,, "వాగనుశాసనాదికవివర్య [illegible] మాట [illegible] నాకేమనే [illegible] క్కడ" అని పద్యములు చెప్పి, వారు తెలుగులం గన్నవారం తండ్రులు, అని యు నోన్యపర్యాయములు మమ్ముగోంట్లసమక్షమునం జెప్పి వారికి వారియెడలం గలభక్తిం బ్రకటించియున్నారు. అట్టివారు నే నీభూమికలోం దిక్కనాదుల కవిత్వమునకన్న శ్రీకృష్ణభారతకవిత్వము ధారాశుద్ధిం గలిగి యున్న దనిన న్యాయ్యముగా నంగీకరింప రని నే నెఱుంగుదును. [illegible] ముభయభాషాపండితాగ్రేసరు లగు శ్రీకాశీకృష్ణాచార్య లవారు శ్రీకృష్ణభారతము [illegible] రెండుపద్యములు వ్రాసి [illegible] దోషరహిత మగు కవితయను వారికవిత్వమును దిరస్కరించుచున్న దని వ్రాసిరి [illegible].—

"శా. [illegible]
[illegible]
[illegible]
[illegible]"

అను [illegible] నను [illegible] మమ్ముగూర్చి [illegible] నేర్పరచుకొనుటం బ్రకటించినారు. [illegible] వారికవిత్వము [illegible] వ్రాసిన [illegible]. [illegible] మాటయును సత్యమే. కాని [illegible] శ్రీకృష్ణభారతమునకు [illegible] నని [illegible] యు [illegible]. ఇంక [illegible] 2,3, పద్యములు వ్రాసి యీభూమిక ని తరిచి [illegible] ముగించుచున్నాను.

శ్లో. [illegible]
[illegible]
[illegible]
[illegible]" సం. భా

ఉ. [illegible]
[illegible]
[illegible]
[illegible] తిక్కనభారత

ఉ. [illegible]
[illegible]
[illegible]
[illegible] శ్రీకృష్ణభారతము

శ్లో. [illegible]
[illegible]
సర్వథా వృజినం యుద్ధం కోన్నామ ప్రతిహన్యతే

హాతస్యచ హృషీకేశ సమౌ జయ పరాజయౌ
పర[illegible]యిత్వా [illegible] [illegible]వ విశిష్యతే
యస్య [illegible] జయం [illegible] తస్య [illegible]. సం. భా.

క. జయ [illegible] మను నిశ్చయ [illegible] లేదు విను [illegible] బరా
జయము [illegible] తిక్కనయజ్వ.

[illegible] జయము పర[illegible] [illegible] పం
జయము [illegible]
జయ [illegible]
జయము [illegible] శ్రీ [illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible] సం. భా.

తే. మా[illegible]
[illegible]
తి [illegible]

ఆ. [illegible]
[illegible]

క. [illegible]
[illegible]

క. [illegible]
[illegible] శ్రీ [illegible]

ఇట్లు స్థాలీపులాకన్యాయముగ సూచించితిని. [illegible] లవిధానము[illegible] [illegible]. మఱియు [illegible] లుదాహ రించి [illegible] శ్రీ [illegible] తము [illegible] శ్రీకృష్ణ మూర్తిశాస్త్రిగారు [illegible] నకుం బూని నిర్వహించి రనుట కెంతయు సంతసించుచున్నాను.

కోనసీమ, ఇందుపల్లి.
16—7—1928.

ఇట్లు విధేయుఁడు
(సుషమణి) [illegible] శ్రీరామశాస్త్రి.

శ్రీ

బాలాత్రిపురసుందర్యైనమః.

శ్రీకృష్ణభారతము

విరాటపర్వము—ప్రథమాశ్వాసము.



కరుఁడై సచరాచర
లోకంబుల నిండియుండి ♦ లోకాతీతుం
డై కానరాక యుండెడు
లోకేశ్వరునిన్ భజింతు ♦ లోఁ గొని భక్తిన్. 1

వ. అక్కథకుండు శౌనకాదిమహామునుల కిట్లనియె నట్లు పాండవేయు లరణ్యవాసంబు చేసిన వెనుక నజ్ఞాతవాసంబు చేసి రని విని జనమేజయుండు వైశంపాయనున కిట్లనియె.

పాండవ ప్రవేశ పర్వము.

చ. విరటుని పాల నెట్లు పడి ♦ వీరవరేణ్యులు మత్పితామహుల్
పరులు కెఱుంగ రాక తమ ♦ భామినితో నొకనాఁటికేని సుమ
స్తర మగువర్షముం గడపఁ ♦ జాలిరొ వారి ప్రవర్తనంబు ని
క్కరణిఁ దలిర్చునో కరుణఁ ♦ గైకొని నాకు నెఱుంగఁ జెప్పవే. 3

వ.*అనిన వైశంపాయనుండు తద్వృత్తాంతంబు వినుము మని యిట్లనియె నట్లు ధర్మభృ ద్వరిష్ఠుం డగుయుధిష్ఠిరుండు ధర్మదేవతవలన వరంబులు వడసి నిజాశ్రమంబునకు వచ్చి యచ్చటిబ్రాహ్మణులకు నది యంతయు నెఱింగించి మించినవేడ్క ధరణీసు ర్వ్యన కరణీప్రదానంబు చేసి తమ్ములును గొమ్మయును బరివేష్టింపి యుత్తర నా దిక్కు మొగంబై యిట్లనియె. 4

మ.†మన మీద్వాదశవత్సరంబులు తరుల్ ♦ మూలే నేది కష్టంబులన్
వనవాసం బొనరించినార మెటులో ♦ నా తమ్ములారా యిఁకన్
ఘనకల్పం బయి వచ్చు వత్సరము హృ♦ద్గర్వంబు భేదించుచున్
జను లెవ్వారి కెఱుంగరాక యెటు లీ♦నాళ్లందు వేగింతుమో. 5

* ఆరణ్యపర్వము చివరఁ జెప్ప లసినభాగ మిట [illegible] చెప్పియున్నాఁడు. ఈభాగ [illegible] నిట విడిచి మూలానుసారముగా నిందే వ్రాయఁబడినది. † ఘనకల్పంబు=మహాప్రళయము.

వ. అని వగచుసమ్మోహితుం డగు గుడాకేశుం డిట్లనియె. 6

చ. మఱచితె ధర్మదేవత కుమారునిపేర్మికి మెచ్చి యిచ్చిన
క్కఱ కగుసద్వరం బది జగజ్జనదుర్లభ మట్టిదాన నొ
డ్లెఱుఁగక యుండ లీలమెయి నీపదుమూఁ డగు నేఁడు దాఁటి పా
టెఱుఁగ సుఖంత మిప్పు డిటు లాఱడి నొందఁగ నేటి కగ్రజా. 7

వ. మఱి మనకురుదేశంబులం జుట్టి పాంచాల చేది మత్స్య శూరసేన పటచ్చర దాశార్ణ సాల్వ మల్ల యుగంధ రావంతి కుంతిరాష్ట్ర నవరాష్ట్ర దేశంబులు ధనధాన్యసంపన్నంబు లై నివాసరమణీయంబు లై యున్న వందు నీయిచ్చవచ్చిన దేశంబునం దుండి నిర్భయంబుగ నీయజ్ఞాతవాసవత్సరంబు గడుపుద మనినం దనరి యుధిష్ఠిరుం డతని కిట్లనియె. 8

పాండవు లజ్ఞాతవాసం బెట్లు చేయునదియు నిర్ణయించుకొనుట.

క.†[illegible] బ్రసన్నుఁ డై భగవానుం డతఁ డిచ్చె వరము భయరహితము గా
దానికిఁ దిరు గుండదు మన, కేనెలవున మేలొ నిర్ణయించుకొనఁ దగున్. 9

తే. మనలఁ బ్రేమించు నెడఁద సమ్మత్స్యరాజు, ధర్మశీలుఁడు గావునఁ దమ్ములార
మనము చని విరాటనగరమున వసింత, మతనికి హితం బొనర్చుచు నద్ది మెల్ల. 10

క. ఎవ రెవ రెట్లెట్లాతనిఁ, దవిలి భజింపఁగ నోపి తగుపనివెంటన్
నివసింపఁ గలరొ వారది, నవిమర్శముగా వచింపఁ జనియెడు నిచటన్. 11

వ. అనిన విషాదంబు వెలిపుచ్చుచు నర్జునుం డన్న కిట్లనియె. 12

చ.‡కటకట! నేల యేలుటకుఁ గాని యొరుం గొలువంగ నేర వె
ప్పటికిని మెత్తగాఁ బలుకువాఁడ వెదన్ మొగమోట మోట మ
క్కటికము గల్గి యుందువు గర్వ మెఱుంగని ధార్మికుండ వీ
వెటులు విరాటుపాల వసియించి భజింపఁగ నేర్తు వక్కటా. 13

ఉ.‡నాపను ధర్మజుం డనియె నల్వురు తమ్ములు నాలకింప నే
నావసుధేశుఁ జేరి సభయందు మెలంగుచుఁ గంకనామభూ
దేవుఁడ నై యజస్రము ముదిం బొదలించుకథావిధానముం
బోవనిపోకగా నుబుసుపోకకు వాకొనుచుందుఁ బొందుగన్. 14

† తిరుగు = తిరుగుడు. అనఁగాఁ జలనము లే దని తాత్పర్యము. ‡ మొగమోటము — దాక్షిణ్యము, సంకోచము. ఓటము = ఓడుపాటు. ‡ తిక్కన తనభాగతములోఁ గంకుని సన్యాసిగా వర్ణించి యున్నాఁడు. అది వ్యర్థము. శ్లో॥ కంకశ్ఛత్రే ద్విజే ఖ్యాతో లోహప్లవక్షతాంగయోః॥ అని విశ్వము. ఇట ధర్మద్విజుఁడ నని కాని యముఁడ నని కాని యర్థము. "ఆత్మా వై పుత్రనామాసి" అనుటచే ధర్మరాజు ధర్మరాజే కావునఁ గంకుఁ డని చెప్పుకొనిన నసత్యదోషము లే దని గ్రహించునది.

బున నది యొక్కయో డెసఁగుఁ ♦ బొమ్మనుచుం గరుణించె నింద్రుఁ డం
దున నిపు డేను జేసి నగు♦దుం బొలుపొంది బృహన్నలాఖ్యనై. 29

తే. గుణకిణాంకంబులను గప్పఁ♦గొనఁగ డెనుములు,వ్రేడిగిజడవై చుకొనిపోయి♦మడఁతివ్రాలె
విరటునంతఃపురంబునఁ ♦ దరుణులకును, నృత్తగీతాదు లెఱిఁగింపఁ ♦ జేతు నేను. 30

క. జ్వలదగ్నిప్రభ గలకుం,డలములు సడలించి చెవుల ♦ నను వగుకమ్మల్
గలిగించి తొడిగి జడవిరకఁ, మెలఁగెద నగవులను మెలఁత♦మిసిమిం గొనుచున్. 31

క. నను నీ వెక్కుడిదానవు, వనజేక్షణ యనుచు మత్స్య♦వల్లభుఁ డనుగన్
వినుతు యుధిష్ఠిరుగేహం,బున ద్రౌపదిమెచ్చ వడపి ♦ పొనరుదు ననుచున్. 32

వ. తొల్లి నైషధుండు బాహుకుండై ఋతుపర్ణు నాశ్రయించి యుండె నట్లువ్వారు
నాపదలు దాపరం బగునెడ నోర్చి యుండవలయు నని తలంచెద. 33

తే. అనిన నౌఁ గాక యని ధర్మ♦తనయుఁ డంత, నకులునిం గని యిట్లను ♦ నకట నీవు
దర్శనీయుఁడవు సుఖోచి♦తప్రకారుఁ,డవు నెటులు మాత్స్యుఁ గొలిచెదో♦వివరింపుము.

వ. అనిన నకులుం డిట్లనియె. 35

క.*దామగ్రంథి యనం బే, రామెయి నేఁ దాల్చి వాహ♦నాదులశిక్షన్
గో మెఱిఁగి సలిపి విరటుని, ప్రేమకుఁ బాత్రుండ నగుదుఁ ♦ బృథ్వీనాథా. 36

సీ.‡ధ్రువలసంగతి సంగ♦భవలక్షణంబుల, వారువంబులజాతు ♦ లేరుపఱిచి
యెక్కుగోడిగ కైనఁ ♦ బారశీకము పుట్టు,నటు లెక్కగింతల ♦ హత్తఁ జేసి
బెదరి కైవసము గా ♦ కదలింప రోకరా, దిసిపించుమాపులఁ ♦ గనుట దిద్ది
నూలుపోఁగులఁ గట్టి ♦ పొలమైఁ దివంచ,ధార లశ్వములకు ♦ నార నేర్చి

తే, వాహనంబులు రథ్యము ♦ లై హయసము, గలుగ గాలికి నెన యగు ♦ మెలఁగుపట్లు
చెప్పి సుచికిత్సకుండ సు♦శిక్షకుండ, నయి విరటుఁ గొల్వ నేరుతు ♦ నవనినాథ. 37

క. నీ వెవ రనుడు యుధిష్ఠిర,భూవిభునితలిర్చులాయ♦ముల నన్నింటన్
మాపుల దిద్దెడువాఁడన, నై నకులిత్తి ము న్నటంచు ♦ ననియెద నధిపా. 38

ఆ. అనిన వల్లె యనుచు ♦ నతనికర్జమునకు, నంతరంగమందు ♦ గొంతికొడుకు
. చాల మెచ్చి వెనుక ♦ సహదేవుఁ గనుఁగొని, యిట్టు లనుచుఁ బలికె ♦ వెట్ట నూర్చి.

ఉ. కుంతికి ముద్దుబిడ్డఁ డతి♦కోమలవిగ్రహుఁ డాగ్రహంబు పా
నింత యెఱుంగఁ డొల్లకడ ♦ నెట్లు మెలంగఁగ నేరఁ డుల్లమం

---

* గ్రంథికు డని పాఠాంతరము. ‡ ధ్రువ=గుఱ్ఱపుసుడి. పారశీకము=పారశీకదేశమునఁ బుట్టినగుఱ్ఱము, ఇది శ్రేష్ఠ మయిన దని కవిమతము గావున నిట నాగుఱ్ఱమును గ్రహించినది.
ఈ గోకరా ... మైన రొగిరిపాటు, ఇది మ్లేచ్ఛభాషనుండి వచ్చినది.

* దెంతయు మెత్తనం గలఁడ • యీసహదేవుఁడు దేవుఁ డీతఁ డే
వంతున నాశ్రయింపఁ గల•వాఁడొ విరాటుని నక్కటక్కటా. 40

తే.‡అనుచు సహదేవుఁ డిట్లను • నార్య! తెలియ, వినుము నేను దంత్రిపాలుఁ•డన విరాటు
కడను గీలారముల నెల్లఁ • గాచుపనికిఁ, గుదిరి తత్కృతి మెప్పొంది • పొదలఁ గలను.

సీ. గోలక్షణము లెల్లఁ • బోల నెఱింగి నే, మంచి చెడ్డలనేర్పు•రించికొందు
మూరు కొల్పిమహోక్ష•మూత్రముఁ గొడ్డావు, లలిఁ జూలొకనెమువట్లు•నలిపికొందు
వట్టిసదానినే • ముట్టినమాత్రిఁ జేఁ,పఁగఁ జేసి పొదుగునం • బాఁడిఁ గొందుఁ
దెవులుగొం టయి తెగఁ • దివిరినకుఱ్ఱినేఁ, గాంచినంతన దన•రించుచుందు

తే, నుంగిటికి నాదు పేర్మంత్ర • ముదిలకొనిన,బసుగులకు నాదు మైగాలి • బలము కండ
యగుసునాయేలుబడిమంద•లన్నియునొకఁ,డొకఁడు వేయిండ్లమొదలయి•నొప్పచుండు.

క.†అడిగిన నే నాధర్మజు,కడఁ బసులం గావఁ గట్టఁ • గా నేర్పడి యా
ప్పిడి గొలారులలోఁ బేర్పడి యుండినవాఁడ ననుచుఁ • బలికెద నసఘా. 43

వ. అనిన నట్లయగుం గాత మని ద్రోవదిం జూచి విషణ్ణహృదయుం డై. 44

సీ. ఇది మనకుం గూర్చు•సుదతీశిరోమణి, పని నేయ నేరని•పరమసాధ్వి
సుకుమారి రాజపుత్రిక పిన్నవయసున, నెనఁగుయశస్విని • మృదులచిత్త
తల్లివలెం బోవఁ • దగినదియును జ్యేష్ఠ,భగినివలెం గొల్వఁ • దగినదియును
మనప్రాణములకన్న • ఘనతరంబుగఁ జూచి, కాచి రక్షింప నో•కమలపాణి

ఆ, రాణివాసమందు • రాణువ యై పెఱ,రాణు లెల్లఁ దన్ను • రాణ లెనఁగ
నెవుడుఁ గొలువ నొప్పు•నెలనాఁగ నేఁ డొక్క ,వనితఁ గొలువవలసి•వచ్చె నకట.45

వ. అని వగలం బొగులుమగవిం గని మగువ యి ట్లనియె. 46

—•••◆ ద్రోపది విరాటపురంబున నుండువిధము. ◆•••—

క.⸸సైరంధ్రి నగుచు నే నా,భూరమణునిరమణిఁ జేరి • మొగి మాలిని నాఁ
బే రంది ద్రోపదీపరి,చారిక నని యడుగఁ జెప్పి • చాగెద నార్యా. 47

చ. జలకము లార్చి దువ్వలువఁ • జక్కఁదనంబున నొప్పఁ గట్టి మైఁ
గలప మలంది పెన్నుబులు • గట్టి దెస ల్వీరియంగఁ బెన్నెఱుల్

---

* దేవుఁడు = దేవతుల్యుఁడు, అనఁగా నేమియుం దెలియని వాఁడు మంచివాఁడు నని చెప్పునప్పుడు „పాప మాతఁడు దేవునివంటివాఁడు'' అని చెప్పుదురు.
కొన్నిప్రతులయందుఁ దంతిపాలుఁ డనియుం గలదు. ‡ కీలారము = పసులమంద.
† కీలారి = గొల్లవాఁడు. ⸸ చాగు = ప్రవర్తిల్లు.

మిలమిలలాడ దువ్వి ♦ యెలమిం బువ్వుటెత్తులు గుట్టి కస్తురిం
దిలకము వెట్టి రాసతిమ ♦ దిం గరఁగించెద నేర్పు పెంపునన్. 48

క. సైరంధ్రి వహ్నిశిఖకుం, దీరినయది మలిన మెందు ♦ దీనిని గలియం
జేర దనుపేర్మి కై నే, నారమణిం గొలుతు నీలు ♦ వది చెడకుండన్. 49

వ. అనిన నతం డతివ కి ట్లనియె. 50

తే. గరిత మే లాడితి కులంబు♦గరిమకుఁ దగ, నొలఁగఁ గల వీవు పాపంబు♦గలుగఁబోదు
నీపవిత్రనమున నైన ♦ నప్రమాదమున ఖలుల నెంచి వర్తింపు ♦ బోలు నచట.

వ. అని తమ్ములుం గొమ్మయుం జేయుద మన్నకృత్యంబు లన్నియు విధినిశ్చయంబునం జేసి యవి పరమోచితంబు లని నిర్ణయించి ధర్మతనయుండు మఱియుఁబురోహితు లగ్నిహోత్రాదులు రక్షించుకొనుచు సూతపౌరోగవసహితులై ద్రౌపదీపరిచారికాజనంబుతో ద్రుపదపురంబునకును నింద్రసేనాదు లైనసారథులు తమరథంబులతో ద్వారకాపురంబునకుం బోవుదురుగాక యెవ్వ రైనను బాండవు లెవ్వలనికిం బోయి రని యడిగిన వారు ద్వైతవనంబున మమ్ము విడిచి యెటయేనియుం బోయి రని చెప్పెదరుగాక యని యెల్లర వీడుకొలువుచు ధర్మనందనుండు ధౌమ్యునిదిక్కు మొగంబై.

మ.* పనితప్రాభవు లైనమీయునికి నీ♦పండ్రెండువర్షంబులున్
వనవాసం బొనరింపఁ గల్గితిమి ర♦వ్వం తై నకష్టంబునున్
గనుఁగొన్నట్లు పురంబుపోలె వనముం ♦ గన్పట్టె మాయందఱున్
స్వనటం బొందరు కుంద రెవ్వలన నై♦నం జిట్టునం జీఁదరన్. 53

వ. ఇట్టి మీవలన నిట్లు సుఖంపవుమే మిప్పటికి. 54

క. మిము విమనవలసివచ్చెను, మముఁ గరుణం జూచి యనుప ♦ మఱి మి మీమ్మ
క్రమమున వేఁడుదు మనుచున్, సుముఖుం డగుధౌమ్యుఁ డి ట్లనున్ ధర్మజుతోన్.

క. కర్మమునఁ గలుగుచుండును, ధర్మజ కష్టములు సుఖము ♦ ధర మనుజులకున్
ధర్మనకుఁ బోనినీ కొక, ధర్మం బుపదేశ మీయఁ ♦ దనరునె చెపుమా. 56

ఆ. లోకవృత్త మెల్ల ♦ నీక యెఱుంగ నొ, నట్లు లైనఁ గూర్చు♦నట్టివార
లెఱిఁగినంతవట్టు ♦ నెఱిఁగింప నెంతురు, కాన నీ కొకింత ♦ కఱపువాఁడ. 57

క. కురుకులమునందుఁ బొడమిన, పురుషులు తేజస్వు లిను ♦ పోయి యొకరికిన్
బరిచర్య సేయఁ గలుగుట, కర మరు దని వేఱ చెప్పఁ ♦ గా వలెనె యిటన్. 58

* పనితము = స్తుతింపఁబడినది. జిట్టునంజీఁదరు = అనఁగా పశిశబాధ మైనను లేకయున్నవారని యభిప్రాయము.

క. పదుమూఁ డగుసంవత్సర, మిది యెట్లో పసుచుఁ గడవ ♦ నీఁదితి రేనిం
దుది సుఖము గా మెలంగఁగ, బొదలెదు రని సైఁచి మసలఁ ♦ బోలుఁ మీకున్.

వ. మీకు హితంబు గోరినపురోహితుండను గావున నేను నాయెఱింగినతెఱంగున సేవా
ధర్మంబులు కొన్ని మీ కిపు డెఱింగించెద వినుం డని యిట్లనియె. 60

ధౌమ్యుఁడు ధర్మరాజాదులకు సేవాధర్మంబు లెఱింగించుట.

క. లెమ్మనకుండినచోటన్, సమ్మతిపడి కూరుచుండఁ ♦ జను రాజసభన్
లెమ్మనినఁ జైకి ర మ్మను,నమ్మాడ్కిన్ మెలఁగికొనఁగ నగు మనుజునకున్. 61

చ. తనకు వశంవదుం డను వసు♦ధాధవుఁ డే మగు నంచు గర్వమున్
గొని నృపుఁ డెక్కునేన్గులను ♦ గుఱ్ఱములన్ శకటంబుల న్మహా
సనముల నందలంబులను ♦ శయ్యలఁ బీఁటల నెక్క రా దతం
డెనయఁగఁ గూరుచుండుకడ ♦ నెప్పటి కొప్పను గూరుచుండఁగన్. 62

క. విను మృషలాడు ప్రెగడ నై, నను నరపతి రోసి వెడల♦నడిచెనుఁ గానన్
జనుఁ డెవ్వఁడు నన్నృత మాడం, జనదు మహీజానిచెంత ♦ సంకట మగుటన్. 63

తే. ప్రభువులకు నిష్టు లగునట్టి♦ప్రజలతోడ, నెపుడుఁ గలహింపఁగా రాదు♦కృప గలుగుచు
వారు పౌర వృత్త నన్నృతముల్♦వరుసఁ జెప్పి, వెడల నడిపింతు నృపతిచే♦వినువ నతఁడు.

క. నృపదారలతో నెవ్వఁడు, గృహకై సఖ్యంబు సేయ ♦ నెన్నఁటికేనిన్
గృపణులకతనం గడుదొసఁగు పడం జొచ్చియును బ్రాణ♦గోష్ఠము వచ్చున్. 65

తే. నృపతి కెఱిఁగింప కేయింత♦యేఁ బదస్థుఁ, డాచరింపఁగ రాదు త♦దాత్మ కెఱుక
వచ్చునట్లు పొసర్చిన ♦ వాని కెట్టి, క్షితియు లే దని నీతిశా♦స్త్రంబు వలుకు. 66

చ. నడవడికం గొలంతఁగ గ♦నంబడె నే నరేశ్వరుం డు దాఁ
గొడుకుల కన్నదమ్ములకుఁ ♦ గూర్పఁడు గావున నట్టిచేఁడు త
న్నడిగినదాఁక చెప్పఁ దగ ♦ దాప్తుఁడు నైనను మూఁగవోలె నై
పడి యొకమూల నుండఁ దగు ♦ భద్రముఁ గోరిన సేవి కొల్వునన్. 67

క. అసిధారావ్రతమున జనుఁ, డెసఁగుచుఁ దా నగ్నిహోత్రి ♦ బృథివీశ్వరునిన్
విసువక సేవింపం దగు, నసదృశవైభవము లంద ♦ నాత్మఁ దలఁచినన్. 68

క. రా జెట్లు పలుకు నది యే,యోజం బడియున్న దాని ♦ నెంం డాడక తా
నోజమెయి ననుసరింపంగాఁ జను సద్దాన మేలు ♦ గలుగు భటునకున్. 69

క. అవలేపమును బ్రమాద, మ్మవిమర్శము మదము కోప ♦ మన్యాయ మస
త్యవిధానము గలిగిన జనుఁ, డవనీశునకొలువునందు ♦ నాపద లొందున్. 70

తే. హితము ప్రియమును రాజుల◆యెదుటఁ బ్రకృతి
జనము పలుకంగ మే లందు ◆ సతత మహిత
మప్రియమ్మును బలికి కీ ◆ డందు నెపుడు
నేర్చి మెలఁగంగ వలయుఁ దా ◆ నృపతిచెంత. 71

క. *ప్రియుఁడను గా ననుకొనుచుం, బ్రియతముఁ డగుజనుఁడు నృపతి◆పేరోలగముం
దయమున కోరిన నయమునను, భయభక్తులు చూపి మెలఁగ ◆ వలయు సభలమున్.

మ. తనరాజేంద్రుని కేనియుం జనఁ బగిమో ◆ తా నాతఁ డిష్టుండ నై
నను మా టాడఁగ రాదు వానిచెలిమి ◆ న్వర్తించుకో నొవ్వ నే
లిన భూపాలుని మెప్పుఁ గోరు జనుఁ డే◆లేశంబయుం దప్పఁగాఁ
జన నైనం గను ముప్పుఁ దెచ్చుకొను నా◆చారంబునం దెప్పుడున్. 73

క. ఇల కష్టంబుల యగు,వానిని విడి వారసగలు ◆ పగ అనుచు మదిం
దా నెంచి చెక్కుచెదరక, తానమున న్మెలఁగువాఁడు ◆ ధన్యుం డరయన్. 74

మ. ‡వరుసం గా గిరుచక్కులన్ నృపతికి ◆ న్వర్తింప నోఁ బండితో
త్తరుఁ డస్త్రంబును బట్టి ట్టేడు బిఱుం◆దం గూరుచుండంగ నేఁ
బరమేష్టుండును జక్కఁ గట్టెదురఁ బో◆వం గాదు తచ్చిత్త మె
వ్వరిపై వచ్చునో యంచు సేవకులు ని◆ల్వం బోలు నందందునన్. 75

సీ. ధరణీశ్వరుం డెట్టి◆తప్పు చెప్పిన దాని, దెప్పరం బని వెల్ల◆డింప రాదు
బొంకులాడెడువాని ◆ భూపతి విశ్వసింపఁడు గాన సత్యంబ ◆ పలుక వలయు
బుద్ధిమంతుండ నే ◆ నిద్ధతేజుఁడ నని, యెడఁద గర్వింప రా ◆ దొడయుపట్లఁ
బృథివీశ్వరునిఁ జేరి ◆ ప్రియము నైశ్వర్యము, నొంది ప్రమత్తత ◆ నొందఁ దగదు

తే. కోపమునను మహావ్యథఁ◆గొనుఁ బ్రసాద,మున మహాఫలమును మొగిఁ◆గొనునుదాన
నిగ్రహానుగ్రహసమర్థు ◆ నృపతి నెఱిఁగి, మనసు నట్టి మెలంగ నౌ ◆ మనుజులకును.

చ. పెదవులుఁ గన్బొమల్ దొడలుఁ ◆ బిక్కలుఁ జెక్కులుఁ గాళ్లుఁ జేతులుం
గదుపుచు నుండరా దెపుడు ◆ గల్గిన నవ్వును నావులింతయుం
బ్రిదులువపాన మున్మియును ◆ దేఁపును దుమ్మును నెమ్మదిం బడం
బొదవుపఁగాఁ జనుల్ నృపతి◆పొంత వసించెడువారి కెప్పుడున్. 77

క. నగఁ దగుకర్జము వడినం, దగియెడుచిఱునగవు నగినఁ ◆ దప్పనరు కడున్
దగులమున మదోన్మత్తుని,పగిదిఁ గికాకికల నగినఁ ◆ బరిహాస మగున్. 78

* అయము = శుభావహవిధి; ‡ వరుస = పంక్తి; అనఁగా సమానముగా నని యభిప్రాయము;

క. మానావమానములకుఁ, మానసమున నింతయేని • మరలుం గొరలుకఁ
బూనక యుండెడువానికి, భూనాథునిపాల మెలఁగఁ • బోలు ననయముఁ. 79

ఉ. రాజుల రాజపుత్త్రిల ని•రంతరముం గొనియాడుచుండినం
దేజము మీఱు సంపద ల•తిప్రణుతోన్నతగౌరవంబు వి
భ్రాజితవై భవంబుఁ గొని • పండితుఁడై మతి మంత్రియై కడుఁ
రాజిలు జేనిమన్నన క•నారతపాత్రమ యై నరుం డొగిఁ. 80

క. పని గలిగి యొరుని బిలిచినఁ, బని యే మని యెవఁడు వచ్చి • పలుకుచొ వానిం
గనికరము మీఱఁ గనుఁగొని, మనుజేంద్రుఁడు ప్రోచిపుచ్చు • మన్ననతోడఁ. 81

క. ఇచ్చినది కాక కొండొక, పుచ్చినగవ్వయును గొనఁగఁ • బోలదు నృపతిం
బొచ్చెంబు లేనిభక్తి, న్నిచ్చలు సేవింప వలయు • నీతిజ్ఞుఁ డిలఁ. 82

తే. నృపతి యిచ్చకుఁ దగినట్లు • నిలువ నొప్పుఁ, బృథివిపతిఁబోలె వేషంబు • వేయరాదు
తనది యని యంతయునుబూసి•కొనఁగఁ దగదు, చెప్పినది సేయువలయును•సేవకునకు.

క. పనుల నియోగించినపట్ల నొకింతేనియుఁ గరంబు•లం దద్దనముఁ
మనుజుఁడు స్పృశించెనే బం,ధనమొ నిధనమో కొనంగఁ • దగు నిక్కమునఁ. 84

క. రా జలరి తనకు నిచ్చిన, రాజదలంకారయాన•రత్నాంబరముల్
తేజమున నెవఁడు తాల్చునొ, రా జాతనిఁ బ్రీతి నరయుఁ • బ్రతివిషయమునఁ.85

సీ. పలుకం దగు గుణంబ • ప్రత్యక్షమందుఁ బరోక్షంబునందు స•నుక్షణంబు
బలిమి నృపతిసామ్యుఁ•బడయ నెంచినవాఁడు, ప్రెగడయయ్యును దన• పేర్మి విడుచు
నలయక మెయినీడ•వలె రాజు విడువక, సేవించు భృత్యుఁడు • శ్రేయ మందుఁ
బ్రభ్వాజ్ఞ నెవఁడుపరి•వాసమొంది గృహంబు, తలఁపకుండు నె వాఁడు•ధన్యతముఁడు

తే. సుఖము దుఃఖము సమముగాఁ • జూచి సత్యవాదియై రాజు చెప్పిన•పను లొనర్చి
మంత్రమునుదాఁచియుండెడు•మనుజుఁ డిలను, సౌఖ్యమొందునుడుతి లేక•సంతతంబు.

క. ఏతాదృశధర్మంబులు, చేతమునం దెఱిఁగి మీరు • సేవించిన బ్ర
ఖ్యాతియు సౌఖ్యం బవ్వలఁ, బ్రీతిమెయిం బొందఁ గలరు • నృపవరులారా. 87

వ. అని ధౌమ్యుండు వారికి నానావిధసేవాధర్మంబు లెఱింగించిన ధర్మతనయుం డభి
వందనంబు సేసి యతని కిట్లనియె. 88

—••◆ ధర్మరాజు ధౌమ్యాదుల వీడుకోల్పుట. ◆••—

క. కుంతియు విదురుం డాదిగఁ, శాంతాత్ములు మీరుఁ గాక • సుమ్మతిమాకుఁ
స్వాంతము దేఱం జెప్పఁగ, నంతలు లే రిపుడు దీన • నావడి యుడిగెఁ 89

సీ. *అని వచించిన లోన ♦ హర్షించి ధౌమ్యుండు, శిష్యుల న్వారి నా♦శీర్వదించి
ప్రస్థానసమయసం♦ప్రస్తుతవిధి వేల్చి, క్రమ మొప్ప నగ్నికా♦ర్యంబుఁ దీర్చి
విజయాభివృద్ధికై ♦ వివిధమంత్రంబులు, మించినగతి నుచ్చ♦రించుచుండఁ
గృష్ణతోఁ బాండవుల్ ♦ కృష్ణవర్త్మునకుఁ దపో,ధనులకు వలగొని ♦ తరలి చనిరి
తే. యంత ధౌమ్యుఁడు నగ్నిహో♦త్రాదులఁ గొని
చనియెఁ బాంచాలదేశంబు♦సరణి వట్టి
ధీరులై యింద్రసేనాది♦సారథులు ర
థములఁ దోడ్కొని పోయిరి ♦ ద్వారవతికి. 90

పాండవులు పాంచాలితో మత్స్యదేశంబునకు వచ్చుట.

వ. అంతఁ బాండవులు నిబద్ధనిస్త్రింశులు సుబద్ధగోధాంగుళిత్రాణులును నాయుధపాణులు నై కాళిందీదక్షిణతీరంబు వారసికొని నడచి పోవుచు నెడనెడ గిరిదుర్గంబుల వనదుర్గంబుల వసించుచు దశార్ణంబున కుత్తరంబుగను బాంచాలంబులకు దక్షిణంబుగను నడుమ నున్న సాల్వశూరసేనదేశంబులం దాఁటి వనమార్గంబులం బడి చనిచని మత్స్యవిషయంబుఁ గదిసి యున్నంతఁ గౌంతేయాగ్రజుం జూచి యాజ్ఞసేని యిట్లనియె. 91

మ. అడరెం గ్లేశము దూరదేశగమనం♦బాదానఁ బాదంబులుం
గడు నొచ్చెం బొక్కలెక్కెఁ దగయుం ♦ గానమ్యనే నింక ను
క్కడుగని న్నడ లేను వేగ వటికిం♦దం దాఁగి పో నొప్ప నె
య్యెడకుం గా దిదె యన్నప్రో లటఁ బో♦యెం బోయె నా ళ్లిన్ని యో. 92

వ. అని తాఁ గాంచాలిక నేలఁ గూలంబడి పెదవులం దడుపుకొనుచు నిట్టూర్పు నిగిడించుచున్నం గని యజాతశత్రుం డర్జునున కిట్లనియె. 93

మ. ‡లతకూనం బుసుడించునిన్నలఁత ఱా♦ల న్మెట్టఁగా లేక సు
స్థితి వోవం గను వాడి వత్తలయి డా♦స్సెన్ నిల్వ రా దిందు వీ
డు తగం జేరఁగ నోఁ బ్రభాతమునఁ దో♦డ్తో మోచి తె మ్మింతద
వ్వతివేలార్థము నాకలోకనుత! నీ ♦ కాయాస మై యుండినన్. 94

క. అనవుడు నల్లె యనుచు ఫాల్గునుఁ డప్పాంచాలి నెత్తుఁ ♦ గొని మత్తగజేం
ద్రునిఁ బోలె మోచి తెచ్చెను, గనుసంతటిలోఁ బురోప♦కంఠంబునకున్. 95

వ. అట్లు రాజధాని లోచనగోచరం బయినప్పు డప్పాండవాగ్రజుం డల్లన నిలువ నియమించి విజయునిం జూచి. 96

---

* ప్రస్థానము=ప్రయాణము. ‡ అతివేలార్థము = పెద్దపని.

ధర్మరాజు తమయాయుధమ్ములు శమీవృక్షంబునం బెట్టించుట.

శా. కోదండాదులతోడ నిట్లు మన మీ♦కొంచెంబుఁ గానట్టితే
జోదర్పంబున నెప్పువేషములతో ♦ జోషామణిం గూడి పో
నే దేశంబున నైనఁ బోల్చెదరు చు ♦ మ్మే వారునుం దానఁ బెం
పేద న్వెండియు నుండ నౌను బదిరెం♦డేం డ్లీయరణ్యానులన్. 97

మ. మనశస్త్రాస్త్రములందు గాండివము భీ♦ష్మం బెల్ల రర్థిక్షణం
బున గుర్తింతురు దాని దాన మిగులన్ ♦ మోసం బగుం గావునన్
జను నీయన్నియు నెక్కడోట నిడి వే♦షంబు ల్దగ న్మార్చి పో
యిన సేమం బగు నట్లు సేయుదమె నా ♦ నింద్రాత్మజుం డిట్లనున్. 98

ఆ. కొండచిలువఁ బోని♦దండివి ల్లగుగాండి,వంబు విడువ నామ♦నంబు గాదు
కాలదండమట్లు ♦ క్రొల్లదాదండంబు, విడువ మనము గాదు ♦ భీముఁడనును. 99

వ. అయినం దేవరయాజ్ఞ నౌదలం గొనుట మాకు విధి గావున నాయుధంబులం బెట్టి
పోవుద మని నలుగడం గలయఁ దిలకించి యి ట్లనియె. 100

ఉ. అల్లదె రుద్రభూపరిస♦రాద్రిశిరంబునయందు ఒమ్మిమాఁ
కెల్లెడ నిండి చిక్కనగు♦నెక్కువకొమ్మల నల్లిబిల్లిగం
దెల్లముగా దివాకరుని♦దీధితులం బడ కెప్డు వర్షపుం
బెల్లున నాన కొక్కపెను♦మేటితెఱంగున నొప్పు భద్రమై. 101

మ. నిలువెల్లం ఘనకంటకావృతముగా ♦ నీరంధ్రమై కోడెతాఁ
చులకుం భూతపిశాచకోటులకునుం ♦ జోటై శ్మశానంపుఁగం
పులకై యేరికి నెక్కఁ గాక భయముం ♦ బుట్టించునీచెట్టుపైఁ
గలశస్త్రాస్త్రము లెల్లఁ బెట్టి మన మేఁగం జెల్లు రాజోత్తమా. 102

వ. అని చెప్పుచుం దనచేతిగాండివం బుపలక్షించి. 103

సీ. ✝ఈవిల్లు మోపెట్టి ♦ దేవేంద్రు నెల్లఁబోఁ, దఱిమితి ఖాండవ♦దాహమందు
నీధనుర్బలమున♦నే ధర యంతయుఁ, బోరఁ గెల్చితి రాజ♦సూయమందు
నీకార్ముకమున మా♦యామాకిరాతునితోడ, బోరఁ బోరితి నింద్ర♦కీలమందు
నీచాపమునఁ జేసి♦యే కాలకేయుల, నణఁచితిఁ దివిజ♦పురియానమందు

తే. నిట్టికోదండ మే నెక♦చెట్ట నగుచుఁ, జెట్టుకడుఁ గట్టిపోవుదు ♦ నట్టె యనుచుఁ
గటకటం బడి గొనయంబు♦గనయముగను విడిచెఁ గండోయిన క్రమవుల్ ♦ విడిపడంగ.

✝ పాయ = చిక్కుడలు.

వ. అనంతరంబ. 105

సీ. కురుదేశముల నేలు•కొనఁ జాలుతనచాప, మెక్కు డించెను జగ•తీశ్వరుండు
పాంచాలసేన నో•డించినతనవిల్లు, మో పెకలింపంగ • నోపె భీముఁ
డపరదిగ్విజయంబు•నందుఁ బేరందిన,తనకైదువును గ్రుంపఁ • దగియె నకులుఁ
డంతశాశాజయ • మందినతనశరా,సనము సడల్పఁ బె•ల్చె సహదేవుఁ

తే. డిట్లు చేసినధనువు లం•హీనబాణ,ఖడ్గచర్మాసిముద్గర•కవచతూణ
ములును బెట్టించి ధర్మజుఁ•డలరుచర్మ,ములను బాములపెట్టె నాఁ • బొదివి కట్టె.

చ. నకులునిఁ బిల్చి యి ట్లనియె • నాకము రాయుచు నున్న చెట్టుపై
నొకకడ నస్త్రశస్త్రముల • నొప్పెడుదీనిని బెట్టి యమ్ము నా
నకట కటా యటంచు నలఁ • డార్తి శమీకుజ మెక్కి దానిపై
సకలశరాసనంబుల భృ•శంబుగఁ గట్టెను గట్టితాళ్లులన్. 107

ఆ. జనులు పూతిగంధ•మున కోడి జమ్మికి, గావుగాఁ దలంగి • పోవ నొక్క
శవముఁ దెచ్చి దాని•జతఁ బెట్టి కట్టించె, ధర్మసూతి ధర్మ•నిర్మలమతి. 108

ఉ. తమ్ములతోడ ధర్మజుఁడు • దండనమస్కృతు లాచరించి భూ
తమ్ములఁ జంద్రసూర్యులను • దత్పరత న్నుతియించి జమ్మికి౯
సమ్మతిఁ బ్రాఁ బ్రదక్షిణము • సల్పి యనల్పకళావిశేషనా
రమ్మన నెమ్మిఁ గొల్చెను శ•రమ్ములలో నధిదైవతమ్ముల౯. 109

వ. ఇట్లు శరనిక్షేపంబు గావించి వారు పురాభిముఖు లై కదలిపోవుచు. 110

మ.*శతవర్షంబులు సెల్లెఁ దల్లి యిది పం•చత్వంబునం బొందె ని
గ్గతి వృక్షంబునఁ బెట్టి కట్టితి మిట౯ • గన్గొంగ వంశాగతో
న్నతధర్మం బది మీఱరాని దగుట౯ • వర్జించి సంస్కారము౯
గృతకృత్యత్వము నొంది రిట్లు మును ము•క్తిం గొన్న మాపెద్దలు౯. 111

వ.†అని తమకెట్టెదురం బడినగోపాలురకు మఱుఁగు వెట్టి పలుకుచు ధర్మతనయుండు తమయేవురకును జయ జయంత విజయ జయత్సేన జయద్బలు లని సాంకేతిక నామంబులు వెట్టి నెట్టుకొనుభక్తి గోపాయితజగద్వర్గయగు దుర్గ నంతరంగంబునం దిడుకొని యి ట్లని స్తుతించె. 112

* తల్లి=మాత. అనఁగాఁ గులవృత్తి యని యర్థాంతరము గావున నిది వర్యకథనమే యగు నని యెఱుంగునది. సంస్కారము=దహనకృత్యము; † గోపాయితము=రక్షింపఁబడినది.

ధర్మరాజు దుర్గాస్తవము చేయుట.

చ.*అలరఁగ నందగోపకుల♦మందు యశోదకుఁ బుట్టి తత్కులం
బుల వెలయింపఁ జేసి చల♦ముం బలముం గొని కంసమృత్యు వై
యిలపయి నేయు నింగిపయి ♦ కేగి మెలంగెదునాదిశక్తి నే
నెలమి భజింతు నెంతయు న♦నేకవిధంబుల విన్నవించుచున్. 113

ఉ. భక్తి భజించుమానవుల♦పాపము లెల్లను బాఱఁ ద్రోలుచున్
భుక్తిని ముక్తి నిచ్చి దయఁ ♦ బ్రోచుచు నీభువనత్రయంబునన్
రక్తి చెలంగ నేలుచు ని♦రంతరము న్వెలుఁగొందుననున్మహా
శక్తిని గృష్ణసోదరిని ♦ సంతతభక్తిని సన్నుతించెదన్. 114

మ. చతురాస్యంబులునుం జతుర్భుజములుం ♦ జంచన్మహాకుండలాం
చితకర్ణంబులు భోగిభోగవరకాం♦చీపాంచితశ్రోణియున్
స్తుతిపత్రోన్నతకృష్ణగాత్రియును దగన్ ♦ శోభిల్ల భల్లంబు ను
ద్ధతిమైఁ దాల్చి తలిర్చుదుర్గను మదిం ♦ ధ్యానింతు నశ్రాంతమున్. 115

మ. త్రిజగద్రక్షణదక్షదక్షిణకరా♦గ్రీయాస్త్రకృత్తాసుర
వ్రజ యై లోకము లుద్ధరించి త్రిదశ♦వ్రాతంబు సేవింపఁగా
విజయం బందినలోకమాత కరుణ ♦ వీక్షించి మా కెప్పుడున్
విజయం బిచ్చి యనుగ్రహించుటకు నే ♦ విఖ్యాతిమైఁ గొల్చెదన్. 116

శా. కౌమారవ్రత మంది వింధ్యగిరిశృం♦గంబందుఁ బొల్పొంది ని
త్యామోదంబునఁ గాళికాఖ్యఁ గొని లో♦కాళిం దగ న్మెట్టుచున్
బ్రేమ న్వేఁడువఁ గొల్చుమానవులకున్ ♦ విద్యాధనాయున్నుత
స్తోమంబున్ గరుణించునట్టిజననిన్ ♦ స్తోత్రంబు గావించెదన్. 117

చ. అడవుల బ్రమందుచున్ మఱియు ♦ నర్ణవమధ్యమునందు డిందుచున్
నుడిగొనుదస్యుకోటులకు ♦ గ్రుక్కి కడు న్మదిఁ గుందుచున్ జనుల్
గడుకొని సంస్మరింపఁ గల♦కష్టము లెల్లను బాయ వారినిన్
విడువక ప్రోచునీశ్వరిని ♦ వీడక నే శరణంబు వేఁడెదన్. 118

మ. ధృతియున్ బుద్ధియు సిద్ధియున్ సిరియునున్ ♦ హ్రీయు న్మహాకీర్తియున్
మతియుం గాంతియు సంధ్యయున్ క్షమయు సం♦మ్యగ్రాత్రియున్ జ్యోత్స్న యై
సతతంబు న్వెలుఁగొంది మృత్యుభయనాశమున్ ♦ సంత్రాసముం బుచ్చి భ
క్తతతిం బాలనముం బొనర్చెడుమహా♦కాళిం బ్రశంసించెదన్. 119

* ధర్మరాజు చేసినదుర్గాస్తవమును ఆమె ప్రత్యక్షమై వరం బిచ్చుటయుఁ దక్షిణభారతమందులేదు.

మ. అపవర్గప్రద వై జగత్త్రయము నీ•హం జేయునోతల్లి రా
జ్యపరిభ్రష్టుఁడ నే భవచ్చరణ మ•శ్రాంతంబునుం బొందితిం
గపటం బిం దిసుమంత లేదు తెలియం • గా నేను నీభక్తుఁడన్
గృప దళ్కొత్తఁగ నన్నుఁ బ్రోవఁ గదవే • శ్రీరాజరాజేశ్వరీ. 120

వ. అని యనేకవిధంబులం బ్రస్తుతించినం బ్రసన్న యై దుర్గాదేవి దర్శనం బిచ్చి ధర్మ
రాజున కిట్లనియె. 121

మ. విను మోభూవర! నాప్రసాదమున నీ•విక్లేశ మేగుఁగా రణం
బున శత్రుక్షయముం బొనర్చి విజయం•బుం గాంచి సామ్రాజ్యముం
గొని నీభ్రాతలతోడ సౌఖ్యగరిమం • గీర్తింప నై యుందు విం
దుప్రసన్నం దీ టగుమేటివైభవమునుం • దోర్దర్పముం జెల్లఁగన్. 122

ఆ. వత్స! మత్ప్రసాద•వశమున మీ రెల్ల, మత్స్యనగరమందు • మసలుచుండఁ
బగలు గాని మఱియుఁ • దగు నెవ్వరేఁ గాని, యెఱుఁగఁజాలియుండ • రింత యేని.

వ. మఱియు నీస్తోత్రంబునం జేసి జపించువారికి నిరంతరం బిష్టార్థసిద్ధి యగు నని వరం
బొసంగి సకలలోకరక్షాదక్ష యగునాదాక్షాయణి పాండవేయులకు రక్షాబంధ
నంబు చేసి యంతర్ధానంబు నొందె నంతలో వారి కాయమప్రభావంబున నాయా
రూపంబు లలవడియె నపుడు ధర్మతనయుండు తమ్ముల నెల్లఁ గ్రమంబున రావ
లయు నని చెప్పి తానును. 124

ధర్మరాజు విప్రవేషముతో విరాటునొద్దకు వచ్చుట.

సీ. చిలమండలు మోయఁ • జిఱుపింజలను దీరి, నీర్కావిహోవతి • నిగ్గు లీనఁ
బొలుపుమీఱెడుదర్భ•ముడియుంగరముతోడఁ, గుశపవిత్రము కేలఁ • గొమరుమిగుల
నుసుట గోపద్వయి • నుదరంబునందును, భస్మత్రిపుండ్రముల్ • పరిఢవిల్ల
వెండితీవలు నాఁగ • విరియఁబాఱినజన్ని,దములు భుజంబుపైఁ • దళుకు లొత్త

తే. నుత్తరీయముచెంగుల • నుత్తమముగ, నక్షములఁ గట్టి కక్షము•నందుఁ బెట్టి
నివుఱుగప్పిననిప్పు నా • నెఱిఁ దలిర్చి, నృపతి కొలువుండుచోటికి • నేగుటయును.

చ. విరటుఁడు దవ్వులన్ మహిత•వేషముతోఁ జనుదెంచునాతనిన్
సురుచిరమూర్తిఁ జూచి తన•నూరెల నుండినవారి కోసంగ నీ
పురుషుఁ డెవండొ బ్రాహ్మణుని•బోలెను గా దవి లోక మేలఁ జా
ల్దార యని కాక దేవుఁ డని • తోఁచెను జేఁగయి నాసమాశ్రికిన్. 126

ఉ. ఈచను దెంచువాఁ డరయ ♦ నెల్లవిధంబులఁ జక్రవర్తి నాఁ
దోఁచెడుఁ గాని సేవకులు ♦ తోఁ జనుదేరది యేమొ కొన్నియే
రాచటికంపు రేవ లగి ♦ రావది యేమొ రథేభవాహముల్
చూచినఁ గానరావు కడుఁ ♦ జోద్య మి దేమివిశేషవేషమో. 127

వ. అని వితర్కించుచుం డోలాయమానమానసుండై యున్న విరాటుని కొలువుకూటంబునకుం దఱియ వచ్చి యుధిష్ఠిరుం డతనిదిక్కు మొగంబై యి ట్లనియె. 128

తే. జయము జయము మహారాజ ♦ చక్రవర్తి, నిస్స్వుఁడ ద్విజుండ నష్టస ♦ ర్వస్వుఁడ నిట
వచ్చితిని జీవనార్థినై ♦ వసుమతీశ, పాల వసియింపఁ జిత్త మే ♦ పగిదిఁ గలదొ.

వ. అనిన విని విరాటుండు ప్రతుష్టుండై స్వాగతంబు వలికి ప్రతిగ్రహించి. 130

క. ఏదేశంబున నుండుదు, వేది కులం బేది గోత్ర ♦ మే రాజుకడన్
మీదర్శనంబు మున్నగు, నేదివ్యకళారహస్య ♦ మోపఁగిత రిరల్. 131

చ. అనవుడు ధర్మజుం డను జ ♦ నాధిప! నేను యుధిష్ఠిరుండునన్
గన నిసుమంతభేదమును ♦ గానిసఖిత్వముఁ గొన్నవార మా
తనికడ నున్నవాఁడ మును ♦ దైవముచెయ్వున నిట్లు వచ్చె ని
ద్దన ఫల మేమి కంకుఁ డను ♦ నట్టిఁడ నేర్చితి నక్షవిద్యలన్. 132

వ. అనిన విరాటుం డతని కి ట్లనియె. 133

చ. వరము లొసంగెద న్మదికి ♦ వచ్చిన వన్నియుఁ గోరు మిమ్ము నా
ధరణియు నీ కొసంగెదను ♦ దత్పరతం గొని యేలు మేను నా
పరిజనముం గళత్రములు ♦ బంధులు భక్తి భజించుచుందు మో
పురుషవరేణ్య! నీవ తల ♦ పోయఁగ దేవుఁడ వెల్లవారికిన్. 134

వ. అనిన ధర్మతనయుం డి ట్లనియె. 135

తే *వ్యాఘ్రపాద్గోత్రభవుఁడను ♦ వైదికుఁడను, వ్రతముఁబూని మెలంగెడు ♦ వాఁడ ద్విజుఁడ
నా కొరులరాజ్య మేల య ♦ న్యంబు లేల, నింతకూడును గుడ్డయు ♦ నిడినఁ జాలు.

క. ఎక్కువదయయును నాపై, నెక్కింపఁగ వలదు నీదు ♦ హితులకు నెపుడే
చిక్కుం బొర పుట్టెడునో, తక్కక నీ కెట్టిపగకుఁ ♦ దావగుదు నొకో. 137

వ. అనిన విరాటుం డి ట్లనియె. 138

* వ్యాఘ్రపాద్గోత్రభవుఁడు = వ్యాఘ్రముమవలె వచ్చి ప్రాణికోటిపైఁ బడువాఁడు, యముఁడు; వాని గోత్రమందుఁ బుట్టినవాఁడు, ధర్మపుత్రుఁడు అని యంతరార్థము.

చ. ద్విజవర! నీమనోరథము ♦ దీరఁగ నాకడ నుండు మేను నీ
భజనము సేయుచుండెదను ♦ భక్తిమెయి న్నినుఁ జెందనాడున
కుజనులఁ బట్టి కొట్టెదను ♦ గోసెద భోజనభాజనాదులన్
నిజముగ నొక్కచందమున ♦ నీకును నాకును గల్గఁ జేసెదన్. 139

వ. అని వాని నొడంబఱిచి విరాటుండు దానుం దనపరివారంబును దదీయసేవాతత్ప
రులై యుండి రనంతరంబ. 140

భీముఁడు వంటలవాఁడై విరాటునొద్దకు వచ్చుట.

మ. *సురియం గూడ బిగించి దట్టి మొలపైఁ ♦ జుట్టన్నియో తేర వా
లొరగట్టుం దగిలించి వక్షమునఁ దా ♦ నొండొక్కచేఁ జట్టువం
బొరిమం గూర్చెడునట్టిలట్టు నొకచే ♦ నొప్పంగ నైఁ గప్పడాల్
విరియంబాఱఁగఁ జేయుచేల మమరన్ ♦ విచ్చేసె భీముం డటన్. 141

ఉ. వచ్చెడువానిఁ జూచి జన♦వల్లభుఁ డుల్లము తల్లడిల్లఁ దా
నచ్చెరుపాటుతోడ నహ♦హా! మును నిట్టిమహానుభావు నే
నెచ్చటఁ జూడ వీఁ డలమృ♦గేంద్రునిఁ బోలినవాఁడు పీనకే
లిచ్చిన నిచ్చెదం దగు య♦భీష్టము నిట్లని చెప్పెనేనియున్. 142

క. అని తలఁచుచున్నసమయంబున వడముడి వచ్చి మత్స్య♦భూనాయకునిం
గని మ్రొక్కి యిట్లు పలికెన్, ఘనరవగంభీరవాక్య♦గరిమం బెసఁగన్. 143

ఉ. ‡ఏను జతుర్థజాతుఁడ న♦రేంద్ర! నినుం గొలువంగ వచ్చితిన్
మానుగ వంటకంబుల న♦మానుషవైఖరి వండ నేతు నీ
మానసముం దలిర్చెదను♦మంబున నిమ్మహి సంచరించెదన్
మేన బలంబునుం గలదు ♦ మించినమల్లుల నెంచి త్రుంచెదన్. 144

క. ⸸సూదుఁడ విరాటుఁ డిట్లను, నీ వొకసూదుఁడవు గావు ♦ నిఖిలజగములం
గావం జాలినవాఁడవు, గావలయుం గాక నీకుఁ ♦ గా దిట్లనఁగన్. 145

వ. అనిన భీమసేనుం డిట్లనియె. 146

ఉ. నిక్కము వల్లవుండ ధర♦ణీధవ నే నలధర్మసూతికిన్
మిక్కిలి కూర్చుభృత్యుఁడను ♦ నే లని మెచ్చఁగ శాకపాకముల్

* సురియ=చురకత్తి. దట్టి=కాసె. తేరు=కలుగు. ఒరగట్టు=చుట్టగాఁ జుట్టి కట్టినవస్త్రపుకట్టు. చట్టువము=గరిటె, తెడ్డు. ఒరిమ=బద్దిక. లట్టు=లా... ‡ చతుర్థజాతుఁడు=పృథివ్యాపస్తేజోవాయువులలో నాల్గవవానివలనఁ బుట్టినవాఁడు; భీముఁడు. ⸸ సూదుఁడు=వంటలవాఁడు.

* జక్క సమర్చి విచ్చలును ♦ సాపడఁ జేసెడుబానసీఁడ నీ
కక్కఱ గల్గెనేని గొను ♦ మారిసి నన్ను మహాబలాంగునిన్. 147

ఆ. అన విరాటుఁ డనియె ♦ నర్హుఁడ వీ వెల్లధరణి యేలుటకును ♦ దద్విధంబు
గా దటన్న సికుఁ ♦ గౌతుకం బైనట్లు, బానసీఁడవై కెల్లఁ ♦ బ్రభువ వగుము. 148

వ. అని విరాటుం డతని గ్రహించి తనమహానసంబున కధినాథుం గావించి
ప్రేమించె నంత. 149

‡ద్రౌపది సైరంధ్రి యై సుదేష్ణయొద్దకు వచ్చుట.

చ. మలికెలువాఱునగ్రములు ♦ మెత్తన నల్పును బొల్పు గల్గి పెం
పలరుశిరోజముల్ దులిపి ♦ యన్నియుఁ జేరిచి కట్టి పెట్టుగా
వలపలిచక్కి రాఁ దుఱిమి ♦ పాండవపత్ని మలీమసాంశుకం
బెలమి నొకండ దాల్చి నటియించె నటం బరిచారికాకృతిన్. 150

ఉ. మాసినచీర గట్టుకొని ♦ మబ్బున డాఁగినచంద్రరేఖ నా
నాసరసీరుహాక్షి పుర♦మందుఁ జరించుచు స్త్రీలు పూరుషుల్
వాసిఁ దలంచుచుం బిలిచి ♦ వచ్చి సతీమణి నీ వెవర్తు వే
యాస మెలంగుచుంటి వన ♦ నాద్రుపదాత్మజ వారి కిట్లనున్. 151

క. సైరంధ్రిని వచ్చితి నే,వారలు నా కింతకూడు ♦ వడ్డింతురో నే
వారికిఁ బనులం జేసెద, నేరిచి నాచేఁత కలరి ♦ నెమ్మది మెచ్చన్. 152

వ. అ న్నవ్వారు సాకతంబున నాదరింతుర కాని కూటికిం జేరినపేదరాల నని గర్హింప
రా దని తన్ను మునరికొని యడుగువారి కెల్ల మాఱు పలుకుచుం జనుచున్న
సమయంబునఁ బ్రాసాదోపరిభాగంబునం దుండి విరాటపత్ని యగుసుదేష్ణ యను
నది ద్రోవదిం జూచి తనపనికత్తియతో ని ట్లనియె. 153

ఉ. అచ్చెరు వయ్యెఁ గొర్మొయిల ♦ నల్లికబిల్లిక నాటలాడుమిం
చచ్చట నేలవిరాఁగఁ బార♦లాడెడునో యన మూఁక మూఁగికో
వచ్చెడునాసరోజముఖి♦వంకఁ గనుంగొనుదే ప్రియంబుగా మై
నెచ్చటనుండి యెచ్చటికి ♦ నేగుచు నిచ్చటి కేగుదెంచెనో. 154

మ. ఇది విష్ణున్విడి వచ్చినట్టిసిరియో ♦ యీశుం బెడంబాసి భూ
పదముం జేరనగౌరియో నలువపై ♦ వైరంబునం జేసి స
మ్మద మెచ్చం జను దెంచునట్టిచదువుం♦బూఁబోఁడియో కాని నా
మది నితం డని తెలియరానివేడ్క మొలపెంపు జాలి చూడం దగెన్ 155

* మహాబలాంగుఁడు — వాయుపుత్రుఁ డనియు, బల మైనశరీరము గలవాఁ డనియు నర్థము.

‡ ఈపద్యపాఠము నిక్క సోమనాథ విభారతమునందు మాత్ర ముల్లు ... అన్నదమ్ములు నల్వురు నైనపిమ్మట ద్రౌపది వచ్చిన ట్లున్నది. అన్నిసంస్కృతప్రతులందు ని ట్లున్నది దీనికారణ మూహింపవలసి యున్నది.

క. వైళమ చని నీ వట కాంసీలాలకఁ దోడితెమ్ము ♦ నే నెప్పుడుఁగన్
లాలించి నాదుకడకున్, మే లొనగూర్చెదను నీకు ♦ మిసిమి పొసఁగన్. 156

వ. అని చెప్పి పంచిన నప్పరిచారిక యప్పుడ చని సైరంధ్రిం జేరి యిట్లనియె. 157

ఉ. ఈపుర మేలురాజునకు ♦ నింతి గుణంబులఁదొంతి తాను సౌ
ధోపరిభాగమందుఁ జాలు♦పొందుచుఁ గందొవవిందు గాఁగ నీ
రూపముఁ జూచి చూచి యపు♦రూప మటంచును సంతసించి ని
న్నోపి భజింప నేమొ తన♦యొద్దకుఁ బిల్వఁగఁ బంచెన న్నిటన్. 158

క. నావుఁడు ద్రోవది తనవుడి, నావిధమే కోరుచున్న♦యది నావుడు నె
డేపగఁ బో నాచెలితో, వే వెడలి చనన్ సుదేష్ణ♦విడిదికి వేడ్కన్. 159

వ. అట్లు వచ్చిన సైరంధ్రిని సంభావించుచు సుదేష్ణ యిట్లనియె. 160

మ. వెలఁదీ! యెవ్వరిదాన వెవ్వరపు నీ♦పే రేమి యేవూరుండి యి
త్తలముం జేరితి వెందుఁ బోయెదవు వృ♦త్తం బేమి నీచిత్తముం
దెలియం గోరితి నానతి మ్మనుచు నా♦దేవీలలామంబు మి
క్కిలి విన్నాణముతో వివేక మొసఁగం ♦ గీర్తించి తా నిట్లనున్. 161

క. తల్లీ! సైరంధ్రిని నే, నెల్లవిధంబులను నేర్చి♦యే మెలఁగెద నా
కల్లన నిం పొదవ మెచ్చువల్లభులగు వారిఁ గొల్వ ♦ నుంటి నవనృపులన్. 162

వ. సుదేష్ణ యిట్లనియె. 163

చ. అకట కిటా! యి టాడఁ దగు♦నా జలజాయతపత్రనేత్ర నీ
ప్రకృతశుభావేష మిట్లయినఁ ♦ బాదతలంబుల రత్నమంబు మ
త్ప్రకరపదంబులం దొనక ♦ బాపురె చెప్పక చెప్పుచుంటి నీ
వాకశతకోటిదాసులను ♦ నోమెఁగుదాన నటంచు నిత్తఱిన్. 164

తే. హంసగద్గదభాషలు ♦ నబ్జగంధ, ములు నుచ్చములు నాభిగుల్ఫములు ♦ హెచ్చుపిఱుఁదు
లిందుబింబాననము బింబ♦మొనరు నోష్ఠ, మరయ నీవు మహారాజ్ఞి♦వనుచుఁ దెలియు.

మ. గరితా! నీవు సురాంగనవొ గరుడివో ♦ గంధర్వివో యక్షివో
పరవిద్యాధరివో మహేశ్వరివొ దే♦వస్త్రీవతంసంబవో
వరుణాబ్జాక్షివొ రోహిణీరమణివో ♦ న్వారాజతన్వంగివో
పరమేష్ఠ్యంగనవో మఱెవ్వరివొ నీ♦వా కిమ్ము నా కిమ్మెయిన్. 166

వ. అనిన సైరంధ్రి యిట్లనియె. 167

మ. కలికీ! నీ వనువారిలో నెవతుకం ♦ గా నేను సైరంధ్రిగాం
దెలియం జెప్పితిఁ గీలుగంటిడి కురుల్ ♦ దిద్దంగ మైపూఁతగాఁ

గలపం బర్దఁగఁ బూలమాలికలు వేడ్కం గూర్పఁగా నేర్పునన్
మెలఁగ న్నేరుతు రాణివాసమున నే • నెయ్యంబుఁ దియ్యంబు గాన్. 168

క. మునుఁ గృష్ణపత్ని సత్యకుఁ, బనికత్తెగ నుండి పిదపఁ • బాంచాలికడం
జన వంది తాన నే నై, తనరితి మాలిని యనంగఁ • దగి గారవమునన్. 169

తే. కట్టఁ బట్టయుఁ బొట్టకుఁ • బట్టెఁ డన్న, మెవరు వెట్టి సాకతమున • నేలఁ జాలి
యొందు నెందును గలరో నే•నందు నందు, మెలఁగుచుందువచ్చితి నిపు•డలరనిందు.

వ. అనినఁ గేకయపుత్త్రి మఱియును. 170

సీ. రా జొల్లకున్న నే • రమణి నిన్నాదల, నిడుకొందు నవల నే•మేని నైన
నిట నున్న మోకలు • నెలనాఁగలును నిన్నుఁ, గని చలింపక యుండ•రనుట నిజము
పురుషుండు మోహించు • టరిది గా దరసిన, విరటుండు నన్నును • విడిచిపుచ్చు
నీవు గాంచినవాఁడు • నిన్నుఁ గాంచినవాఁడు, వెడవింటివానిచేఁ • బడలువడును

తే, నగరున న్నిన్నుఁ జెనకంగ•నగుమనుష్యుఁ,డగిముప్పై నుండిపడి చచ్చి•నట్టిఁ డగును
గాన నీయునికి కర్కటీ•గర్భమట్లు, ముప్పు గల్గక పోదు నా • కెప్పు డెపుడు. 172

వ. అనిన ద్రౌపది యి ట్లనియె. 173

చ. విరటుఁడు గాని కొండొకవి•వేకవిహీనుఁడు గాని కానియ
ట్లరయఁగ వీరు నాకు నమ•రాంశభవుల్ పతు లుద్ధతారు లే
గురు గల రెప్పు డేమఱక • కూడియె వేడుకఁ గాంచుచుందు రే
నరుదగుదాన సింహివలె • నై వగఁ గూరుతు నెట్టివారికిన్. 174

క. ఎంగిలి వెట్టక నీచవు,సంగతికిం బోనుప కెపుడు • సాకతముం న
న్నుం గని యేలినవారల,యంగద లుఱిగించి కాతు • రన్మదధీశుల్. 175

స్రగ్ధర.†సామాన్యస్త్రీలఁ బోలెన్•జనుఁ డెవఁడు ననున్•స్వాంతమం దెంచి పొందన్
గామించుం గించు వాఁడా•క్షణదన మఱియొ•క్కండుమే నంది కుంనున్
బ్రేమన్ గంధర్వు లౌనా•ప్రియు లెపుడు ననున్ • వీడ కత్యంతశక్తిన్
దా మేయోజన్ మఱుంగై • తఱిసి మనుప నా•తాపిమై నుందుఁ దల్లీ. 176

చ. అనిన సుదేష్ణ కృష్ణఁ గని • యమ్మరో! యెమ్మెయి నైనఁ గాని నీ
మన మగునట్లు నాకడన • మానక యుందువు కాళ్లువట్టికోఁ
గొనకొని యెంగిలుల్ మెసవి•కోఁ బని లే దని యూఱడించుచున్
దనకడ నిల్వఁ జేసికొనెఁ • దత్పరతం గొని దేవి ద్రోవదిన్. 177

వ. అంత. 178

† క్షణద = రాత్రి. మఱుంగు = చాటు. తఱియు = సమీపించు; తాపి = మర్మము, జాడ.

సహదేవుఁడు గోపాలుఁడై విరాటునొద్దకు వచ్చుట.

సీ. గోచికొంగులు నేల ♦ కుం జాలెత్రాడుతోఁ, జేరి జీరాడంగఁ ♦ జీరఁ గట్టి
వెడవెడ విడి మోము ♦ నడుముఁ గప్పుచు మెడఁ, బడునట్లు తలఁ దట్టు ♦ పాగఁ బెట్టి
తలుగులం గట్టిన ♦ దామెనత్రాళ్లను, మూఁపున వ్రేలాడ ♦ మోపు గట్టి
వంకకత్తులతోడ ♦ లంకెలు వడునట్లు, మొలచుట్టు బలుత్రాళ్లు ♦ మోపి చుట్టి
తే. నిలువుపొడుగయి తలఁదాఁటఁ ♦ గలిగిన సెల, గోలగడ్డముక్రిందఁదా ♦ ర్కొనగఁ జేసి
వసరములమందు నంచి పెం ♦ పెసఁగఁ దాల్చి, యెన్నఁదగె గోపుఁడై మాద్రి ♦ పిన్నకొడుకు.
ఆ. అట్లు గోపవేష ♦ మలవడ సహదేవుఁ, డమరి గోపభాషఁ ♦ బలికికొనుచు
విరటరాజభవన ♦ పరిసరగోష్ఠంబు, కడ మెలంగుచుండఁ ♦ గాంచి నృపతి. 180
క. అచ్చెరువడి మెచ్చుచు నా, యచ్చపుగోపాలుఁ డెంచు ♦ వడి నని భటులం
బుచ్చుచు వారుం జని తో, తెచ్చిన మన్నించి వాని ♦ దెస నిట్లనియెన్. 181
ఉ. ఎవ్వరివాఁడ వెవ్వఁడవు ♦ నేటికి వచ్చితి వెందు నుందు ని
న్నెవ్వఁ డెన్నఁడేనిఁ గని ♦ యే నెఱుఁగ న్నిజ మానతిమ్ము నాఁ
ద్రెవ్వనిభక్తితోడ సహ ♦ దేవుఁడు దా నిటు వల్కె మోడ్చి కే
లవ్వసుధాకళత్రునకు ♦ నంబుదనిస్వనసుస్వరంబునన్. 182
తే.* వైశ్యుఁడ నరిష్టనేమి య ♦ న్వాఁడఁ దంతిపాలుఁ డనియును బిలుతురు ♦ పాండుపుత్త్రు
నాలమందల నరయఁగ ♦ నున్నవాఁడ, నిపుడు వా రెందుఁ బడిరో నే ♦ నెఱుఁగ నకట.
తే. వృత్తి లేకున్న జీవింప ♦ నిపుడు దుర్లభంబు గావున నీకడఁ ♦ బనికిఁ గుదిరి
యుండ నెంచితి నిప్పుడీ ♦ యుర్వియం దొకండు నిన్నుఁ బోలిన పార్థి ♦ వుండు లేఁడు. 184
వ. అనిన విరాటుం డిట్లనియె. 185
ఉ. ధాత్రిని నేలులక్షణము ♦ దాల్చితి నీ వొకబ్రాహ్మణుండవో
క్షత్రియజాతివో యగుదు ♦ గాని నికృష్టపుగోపవృత్తికిన్
బాత్రుఁడ వీ వటంచుఁ దలఁ ♦ పం దగ దింతయు నోజగజ్జనా
మిత్రనిబర్హణా! తెలుపు ♦ మిత్రుఁడఁ గావున నీదుతత్త్వమున్. 186
శా. ఏ దెల్లైనను గాని నా కిపుడు వా ♦ కీవయ్య ప్రత్యుత్తరం
బే దేశంబుననుండి వచ్చితివి నీ ♦ వేశిల్పము న్నేర్చితిం
దేదారి న్వసియింప నెంచితివి నీ ♦ కే వేతనం బిచ్చినన్
మోదం బందెద వన్న నిట్లనియె నా ♦ పూరుప్రవీరుం డొగిన్. 187

వైశ్యుఁడు = మాఱువేషమునఁ బని చేయువాఁడు. అరిష్టనేమి — అప్రతిహతచక్రము గలవాఁడు.
తంతిపాలుఁడు = పశుపాలకుఁడు.

వ. దేవా! దివ్యచిత్తంబున నవధరింపు మాపాండవాగ్రగణ్యుం డగుయుధిష్ఠిరునకు నూఱే
నిగోవులు గలవర్గంబులం గూడి నూఱువే లిన్నూఱువేలు వర్గంబులుగా నై పదియో
జనంబులు నిండి యున్నయెనిమిదినూఱువేలగోవులభూతభవ్యభవిష్యంబు లెఱింగి
పరీక్షించుచుం బరిపాలకుండ నై తంతిపాలుం డనం బరఁగి యుండువాఁడ. 188

సీ. ఘనుఁ డగుపాండవాగ్రజుఁడు నాగుణములఁ, దొనరఁగ లేమి గ్రహించి తుష్టుఁ డయ్యెఁ
గనుచుండ నాలు లెక్కకు మీఱి యేరోగ, ములును లేక మందలై పొనరుచుండుఁ
బసి నెనంగించుశిల్పము నాకడఁ బొసంగు, నట మహోపాయము లరసియుంటిఁ
బసులక్షణమ్ములు పశువైద్యమును నాకుఁ, గరతలామలకముల్ గాఁగ నగును
తే. వేనిమూత్రంబు మూర్కొనె నేని వంధ్య, యైనఁ బ్రసవించుఁ గొన్నాళ్లలోన నట్టి
వృషభలక్షణముల నెల్ల నెఱిఁగినాఁడ, గోపకుఁడ నన్ను నీకడ నాపుకొనుము.

వ. అనిన విరాటుండు నాకడ సమవర్ణంబులును మిశ్రవర్ణంబులు నగుగోవులు నూఱు
వేలు గలవు వాని నెల్లఁ బాలకులతో నిపుడ నీయధీనంబు సేసితి నీవు తదీయపరి
వృఢుండ వై యుండు మనిన నతం డాగ్రాతి మని యధేష్టవిహారంబు పుచ్చుకొ
నుచు నట నెవ్వరికిం దెలియన ట్లుండె నంత. 190

అర్జునుఁడు బృహన్నలయై విరాటునొద్దకు వచ్చుట.

చ. పొలఁతులసొమ్ములం దొడిగి ప్రోలిసమీపమునందు కుండల
మ్ములు సడలించి కమ్మలను బొందుగఁ దాల్చి మహాఘనాకృతిన్
గలభమురీతిఁ గ్రక్కదలఁగా నిల మెట్టుచు వచ్చెఁ బార్థుఁడున్
నిలువునఁ జాగఁ గేలుదుగ నీలసరోజము లెల్ల వ్రేలఁగన్. 191

తరువోజ. ‡తన చెంత కరుదెంచు ధర్మజభ్రాతఁ దత్పరతం గాంచి తనదండ నున్న
జనుల నీక్షించి యూరు చనుదెంచు నట్టి జనుఁ డెవ్వఁడో యని చర్చించి యంత
గన నైనవానిని గన్నులఁ గప్పి గజయానపోషమా! కమ్మలు వెట్టి
కొని ప్రొక్కఁ దొడగి పూల్గొని ధన్వి కవచి గుణి శరి వలె నీవు గొమరొప్ప చుంటి.

మ. నిను నాపుత్త్రిలలోన నొక్కరుఁగా నే నెంచి ప్రేమించితిన్
విను వృద్ధుండను గాన భూమిపతిత స్వీడంగ నుంటిం బ్రియం
బున నీ వేలుము మత్స్యదేశ మెలమిం బొందంగ నట్లయ్యెనో
గనరా దిట్టివి క్లీబరూపము లిలం గా వంచు నే నెంచెదన్. 193

వ. అనిన బృహన్నల యి ట్లనియె. 194

‡ కన్నులఁ గప్పి — ఆదరించి యని యర్థము.

ఉ.*ఈవగ షండరూపమున ♦ కేకతమో యది సెప్ప దుఃఖ మూఁ
గావుచఁ దల్లిదండ్రులకుఁ ♦ గానిసనుం దయఁ గన్నబిడ్డ నా
భావమునం దలంపుము శు♦భం బగు నీకు బృహన్నలాఖ్య నై
దేవనిభుండు ధర్మజుని♦దేవికడ న్నుడిఁ గొంటి లెంక నై. 195

శా. వేయాటలు ల్చవి యంచు మెచ్చఁ దగుకే♦ళిన్ వేణువీణాదులన్
వాయింపం గలసుస్వరంబు లెసఁగన్ ♦ బాడం గల న్వేలుపుం
బ్రోయాం బ్రడెంచఁగ నాకఁగాఁ గలను నీ♦పుత్త్రీకిన్ మహాగాయనిం
గా యోషిజ్జనగేయఁగా నొనరుపం ♦ గాఁ జాలుదున్ భూవరా. 196

వ. అనిన మత్స్యమహీవల్లభుండు బృహన్నలా! భూతలం బెల్ల నేలఁ జాలిననీ కిట్టిపట్టి దయపుఁగర్మంబు దగ దైన నీయికృ వచ్చినను చ్చున నాకడ నుండి నాకూఁతు రుత్తర యనుదానికిని దానిచెలికత్తియలకును నృత్తగీతాదులు నేర్పుచుండు మని మంత్రుల నాలోచించి మించుఁబోఁడులం బుచ్చి పరీక్షించి పేడి యని నిశ్చయించి కుమారీపురంబున కంపిపుచ్చె నతండు నట్ల చేసి బాలికామణులకుం గానవిద్యం గఱపుచు వారికిని వారివారికిని బ్రియుండై యుండె నంత. 197

నకులుఁ డశ్వశిక్షకుఁడై విరాటునొద్దకు వచ్చుట.

చ. నకులుఁడు నశ్వపాలన మొ♦నర్చెడు వేషముతో విరాటరా
జును గలియంగ వేడ్కమెయిఁ ♦ జూపఱు నివ్వెఱఁ గంది చూడఁగా
ఘనపథ మీఁగి నేలపయిఁ ♦ గ్రాలఁగ వచ్చినసూర్యమండలం
బనఁ జనుదెంచె నశ్వముల ♦ నంతును నందుఁ బరీక్ష సేయుచున్. 198

తే. అట్లు చనుదెంచు నకులుని♦నల్లనుఁ జూచి, హయములఁ బరీక్షసేయుచు♦నరుగుదెంచు
నితఁడు శాస్త్రజ్ఞుఁడును సుర♦ప్రతిముఁ డటుఁ,బోడి తెం డని భృత్యులఁ♦దోలి తెచ్చె.

తే. అంతలోపల నటకు న♦భ్యాగతుఁ డయి, జయజయధ్వను లిచ్చుచు ♦ నయము మీఱ
నకులుఁ డిట్లను హయశిక్ష♦నాకుఁ దెలియు, నిచ్చ నీరాయమును నాజ్ఞ♦యేని నిలుతు.

క. నావుడు విరాటుఁ డిట్లను, నీ వే మఱిగినను గాని ♦ యే నిచ్చెద నా
వారువములకున్ సూతుఁడ, వై వఱలుము నిదునేరు ♦ వధివర్ణింపన్. 201

క. ఎట నుండి వచ్చితె వనినిని,కటమున నై తెట్లు రాక ♦ గలిగెను మఱి యే
పటుశరశిల్పము తెలియును, స్ఫుటముగ వచియింపు నాకుఁ ♦ బురుషలలామా. 202

వ. అనిన నకులుం డిట్లనియె. 203

* శ్లో. షండోపస్థవరే క్లీబే గోపతౌ వంధ్యపూరుషే॥ అని విశ్వము. గోపతి గోపాలకృష్ణుఁడు.
అతని సర్వకృత్యవతారాంతర ని దె కొన నిట సత్యకథన మగు.

సీ. పాండుపుత్త్రాగ్రజు • నిండినలాయంబు,నం దుండువాఁడ నే • ముందు నేర్చి
వివిధవీతి ప్రకృతి • వినయాదులను నెల్లఁ, నెఱిఁగియుంటిని గుఱఁ • దెఱఁగులుగను
దుష్టాశ్వముల నొంచి • కష్టరోగంబుల, డించెడువెజ్జను నా • కెంచఁ గలదు
ననుఁ జూచి గోడిగ • యును మగమోటును, బాగ రతి పిల్లులై • తగిలియుండు

తే. గ్రంథికుం డని నాకు ధ • ర్మజుఁడు పేరు, పెట్టె జన మెల్ల నట్టులే • పిలుచుచుండు
ననిన మిక్కిలి సంతసం • బంది మత్స్య,మనుజపతి యిట్టు లని పల్కె • ననునయించి.

తే. నాకుఁ గలవాహసంహతి • నీ కధీన,మును నొసంగితిని దదీయ • జనముతోడ
నీవు కోరినధన మిత్తుఁ • జేవ దేర, వాని శిక్షింపుచుండు మో • మానితాత్మ. 205

చ. కటకట! కత్తలానులను • గైకొని దిద్దెదుదాని కీవు గా
విటువలె రాజు నా ధరణి • నేలఁగ నౌదువు గాని ని న్ననఘ
స్ఫుటతరతేజు ధర్మసుతుఁ • జూచినయట్లు మనంబునందు న
క్కటికము పుట్టె నాతఁ డటుఁ • గానవమం దెటు లుండెనో కదా. 206

వ. అని గారవించి విరాటుం డతనిఁ దనకడం బెట్టికొనియె నని మఱియును. 207

ఆ. ఇట్లు పాండుపుత్త్రు • లెల్లరు సతితోడ, విరటునగరమందు • విడిసి పరుల
కరయ రాక యుండ • నజ్ఞాతవాసంబు,సలుపుచుండి రనుచుఁ • దెలుపుటయును. 208

వ. నైమిశారణ్యవాసులు సూతుం జూచి పాండవులయజ్ఞాతవాసక్రమంబు సెల్లినవిధంబు చెప్పు మని యడుగుటయును. 209

ఆశ్వాసాంతము.

చ. పుడమిని మాతృగర్భమునఁ • బుట్టినదాదిగ నేఁటిదాఁకఁ బె
క్కుడుమల కైతిఁ గాని మది • నించుక నిన్నుఁ దలంప నైతి మ
త్తుఁడ నని నీతక న్నడి య • ధోగతిఁ ద్రోయక ప్రోవు మయ్య రా
యిడిఁ బడ లేదు నీచరణ • మే శరణం బని యుంటి నీశ్వరా.

గద్యము.

ఇది శ్రీమదధునాతనోభయకవిమిత్త్ర వేంకటయజ్వాగ్రపుత్త్ర
సమారాధితవిబుధరాజ శ్రీపాదకృష్ణమూర్తి కవిరాజ
ప్రణీతంబయిన శ్రీకృష్ణభారతంబునందు
విరాటపర్వంబునం బ్రథమాశ్వాసము.

శ్రీ. శ్రీ. శ్రీ.

శ్రీ

బాలాత్రిపురసుందర్యై నమః.

శ్రీకృష్ణభారతము

విరాటపర్వము—ద్వితీయాశ్వాసము.



మద్రాజమహేంద్రము
దై మహిమం బరఁగె ఘనబ్రాహ్మణ్యమునన్
బ్రేమించి కవుల మన్నెడు
భూమీశుం జంద్రవంశమౌళిం బ్రోవుము దేవా! 1

వ. అక్కథకుండు శౌనకాదిమహామునుల కిట్లనియె నట్లు పాండవేయులు ప్రచ్ఛన్న వృత్తిం దవిలి మత్స్యనగరంబునం బ్రవేశించి యెట్లు ప్రవర్తించి రని యడిగిన జనమేజయునకు వైశంపాయనుం డిట్లనియె. 2

—•◆ సంయాపాలకపర్వము. ◆•—

తే. వినుముత్సాహబింబుని యనంగ [illegible] మునివినుత, మగుప్రసాదమున ఘనమహాత్ములయిన
పాండవులు విరాటుపట్టణంబున్నతిం గడు బహుమానించిరి ప్రియు లయి ప్రజల కెల్ల.

సీ. *యమసూతి ప్రతిచెంత నడసాలలం గొప్ప ధనము మిగుల నిచ్చుఁ దమ్ములకును
నూగుతి [illegible] కైన మాంసముల్ [illegible] బుట్లు, కమ్మనియన్నము నందియిచ్చు
[illegible] డంతిపురిని గొన్న పట్టవస్త్రము లిచ్చు, వెల కని తనవారి కలుమ నిచ్చు
[illegible] దనచేతలకు మెచ్చి [illegible] చిచ్చు, సామ్మ సోదరులకు నెమ్మి నిచ్చు

తే. మఱియు సహదేవుండును దనమునికి కిచ్చు, పాలు పెరుఁగును నేయియు భ్రాతలకు నొ
సంగుచుండును కృష్ణయు సంతసమున, పలరు భర్తలకనుసన్న మెలఁగికొనుచు.

మ. §ఇటు లన్యోన్యము నిచ్చి పుచ్చుకొనుచున్ హీనుల్ కాలేక వారు సం
కటముం బొందుచు ధార్తరాష్ట్రులకు గానరాక ప్రచ్ఛన్నులై
యటఁ బాంచాలిని గూడి వేడియును గర్భాంతస్స్థితిం బొందియు
న్నట్టి లెంతేనియు వంతనొందిరి నిరంతస్వత్వం బనిత్యంబుగన్. 5

* అడ్డసాలలు—పాచికలు. పాంచ్చరము—జీర్ణవస్త్రము; § గర్భాంతస్థితి—తల్లికడుపులోనునికి.

తే. §అట్లు నాలుగుమాసము లయినయపుడు, మత్స్యదేశమునం గల • మనుజు లెల్ల
శరదృతువునందు నవధాన్య • సంభవమున, బమ్మ కుత్సవ మొనరించి • రిమ్ములరఁగ.

ఉ. అల్లమహోత్సవం బరయ • నయ్యయిచోటులనుండి వేనవే
లల్లన వచ్చి రచ్చోటికి • నాదరపంపున మేటిపోటరుల్
మల్లులు †కాలఖంజులను • మాటుపడం బొనరించు తేజము
తుల్లసదోడమున్ బలము • నొప్ప మదించిన యేన్గులో యనన్. 7

చ. బలిసినపిక్కలున్ దొడలు • బాహువులుం గిటికంధరదేశముల్
గలిగి యశమ్ము దిక్కులను • గ్రమ్మఁగఁ బెక్కుజయమ్ము లంది మి
క్కిలి నలువొందునప్పరుష • కేసరులం దొకజెట్టి రాజుముం
గల నగురంగమం దలర • గర్వమునన్ భుజ మప్పళించుచున్. 8

ఆ. మల్లు లెవరుఁ గాని • మార్కొనఁ జాలినఁ, దాఁకుఁ డెందు నన్ను • లోక మెత్తెఁగి
కొనఁగ మెలఁగికొంటి • నెవ్వరు విఘనుస్కు, లగుమ నూరకుండి • రంగటివారు. 9

ఉ. ఆసమయంబునన్ విరటుఁ • డల్లన వల్లవుఁ జూచి నంమ లో
నాస యెసర్చి వాయుసుతు • నాతనితోడఁ జెనంగఁ బుచ్చెనన్
వాసి మెలంగెనే సమయ • భంగభయం బగు నంచు నెంచి తె
చ్చాసనముం దొలంచుటకుఁ • జాలక జాలి వహించి యుండియున్. 10

మ. పులి నా మొట్టుచు వచ్చి రంగమునకున్ • భూజానిఁ బూజించుచున్
మొలఁ గాసెం బిగియించి మల్లచరణన్ • బ్రమాణించి నల్దిక్కుల
న్బిలుచ న్మేలని ప్రస్తుతింపఁగ జను • ల్వీరప్రచారంబుఁ
న్బిలిచెన్ వృత్రునిఁ బోలువాని ఘనుని • న్జీమూతనామాంకితున్. 11

భీమసేనుఁడు మల్లునితోఁ బోరి యోడించుట.

వ. అంతనతఁడు సన్నద్ధుండై కవిసె నంత. 12

చ. ఒకని నొకండు గెల్చికొన • నుంకువ వారె దరెంచికొంచుఁ గొం
చక వడి వజ్రిఘ్రాదముల • చందమునం దోఁపఁగఁ బైకొనియుం బడం
బ్రికటితసత్త్వులై ధరణి • గ్రిక్కదల న్గడయూనుచుం గడున్
వికృతిగ నార్చుచుం గదిసి • పీఁగుచు మూఁగుచుఁ దాఁకి రుద్ధతిన్. 13

§ శరదృతువునం దిప్పటికిని నవధాన్యములు వచ్చినప్పుడు దేశాంతరములం దుత్సవము చేయు వాచారము కల దని నీలకంఠవ్యాఖ్యానమున వ్రాయఁబడి యున్నది. ఆహితాగ్నులు కాలమున నిట్టి నాగ్రయణ మను నిష్టి చేయుదురు ఇదియే యది కానోపు

† కాలఖంజులు- అనువీంద్రము రాక్షసమల్లులు, బ్రహ్మవధయం దుండువా రని భారతము.

సీ. *గరిడిఁ దీరిననేర్పు ♦ గలిగి యిట్టటు వంగి, మెట్టు చొప్పడ దారు వ్రేఁగు ♦ మట్టి విడిపి
పిడికిలించినకేలు ♦ బిగియంగఁ గుదియించి, కడువడి సంధులం ♦ బొడిచి విడిచి
పడ ద్రొబ్బి యబ్బినం ♦ బట్టి ముద్దగఁ జేసి, విడువక మర్దించి ♦ విసరి వ్రేసి
భుజములఁ బైకెత్తి ♦ భూతలంబునఁ బడ, వైచి మహోద్ధతి ♦ నలఁచఁ జేసి
తే. వ్రేల్మి గాంచినయట్టిచేత ♦ బిట్టు చఱచి, పాదములఁ దన్ని యెగిరించి ♦ బంతివంది
వజ్రనిభజానువులఁ ద్రోల్చి ♦ నడిని గ్రొడిచి, ఘోరయుద్ధ మొనర్చి రవ్వీరవరులు. 14

వ. § మఱియుఁ బ్రకృష్టనాకృష్టనాభ్యాకృష్టవిక్షేపణాదులం బట్టి పెనంగుచు రంగమధ్యంబున హాహాకారంబు పుట్ట నట్టియెడ వృత్రవాసవులం బోలి వా రిరువురును బద్ధమత్సరులై పరస్పరతర్జనభర్జనంబుల భర్త్సించుచు సశస్త్రంబును నఖదంతాస్త్రంబును నగు నియుద్ధంబు గావించుచుండి రాసమయంబున. 15

ఉ. ‡ఆర్చుచు భీమసేనుఁ డొక♦యంతటిలోపల డాసి మల్లుఁ డం
జేర్చినవిక్రమంబునను ♦ బెల్లడకించుచుఁ బట్టి చేతులన్
జేర్చి ఖగేంద్రుఁ డల్పతర♦జిహ్మగముం బలెఁ ద్రిప్పి యూఱుమా
ర్లూర్చికొనంగ నైచె నట ♦ నుండినమల్లులు తల్లడిల్లఁగన్. 16

క. కొలు వెల్లఁ గలయఁ బర్వెన్, బలమై హాహారవంబు ♦ బలదర్పమహో
జ్జ్వలుఁడై దిక్కులఁ గీర్తిం, దెలియం దగుమల్లుఁ డట్లు ♦ ద్రెళ్ళినయంతన్. 17

మ. త్రిజగద్విశ్రుతుఁ డైనమల్లు నచటన్ ♦ ద్రెప్పంగ గీటించి మ
త్స్యజనాధీశుఁడు హర్షసంభృతుఁడై ♦ తాత్పర్య మొప్పన్ సమీ
రజున్ మెచ్చి కుబేరుఁడో యనఁగ న♦ర్థం బిచ్చి యెంతేనియున్
నిజబంధూత్కరమందుఁ జేర్చికొని మ♦న్నించెన్ జగం బెంచఁగన్. 18

వ. అనంతరంబ. 19

తే. ఇట్లు వచ్చెడుమల్లుల ♦ నెల్ల నోర్చి, మఱియు మఱియు విరాటుని♦మన్ననలకుఁ
బాత్రమై యుండెఁ బావని♦ధాత్రి నొకఁడు, పురుషు లేఁ డను మెప్పొందె♦ భూరిగరిమ.

సీ. అట్లు చేసి మెప్పొందు♦మహిషశార్దూలసిం,హాదిసత్త్వములతో ♦ ననిలసుతుఁడు
నృత్తగీతాదుల ♦ నెఱపి శుద్ధాంతము,నందుఁ బేరొందె నిం♦ద్రాత్మజుండు
వారువంబుల నెల్ల ♦ వరుసమై దిద్ది వి,రాటబహూకృతిఁ ♦ గాంచె నకులుఁ
డాలమందల కెల్ల ♦ మేలు పొనఁగించి, ప్రేమ్మ గాంచెను మాద్రి♦చిన్నకొడుకు

* అబ్బు = దొరకు; § నియుద్ధము = బాహుయుద్ధము;
‡ అడకించు = పరిహసించు, వంచించు. జిహ్మగము = పాము;

తే. యాజ్ఞసేనియుఁ దనసేయు నట్టిపనుల, మిగులఁ బొగడొందె నృపసతిఁ దగిలి కొలిచి
యిట్లు ప్రచ్ఛన్నులగు వార లెంతయేని, కష్టపడుచుండి రమ్మత్స్యకటకమందు.

కీచకవధపర్వము.

వ. ఇట్లుండ నవ్వత్సరంబునఁ బదిమాసంబు లతిక్రమించె నప్పు డొక్కనాఁ డంతఃపురం బున సుదేష్ణం గొలిచి యున్నపాంచాలిం జూచి విరటుసేనాధీశ్వరుం డగుకీచకుం డను వాఁడు కామబాణాగ్ని సంతప్తచిత్తుండై తత్తఱంపడి నిజసహోదరి యగుసుదేష్ణ సమీపించి సైరంధ్రిం జూచి తనపరితాపం బెఱింగించుచు ని ట్లనియె. 22

చ. గుమగుమలాడుమద్య మనఁ గోరిక లీరిక లెత్తఁ జేయుచు
న్నమహితరూపసంపద నమర్గ గలఁగించెను నాఁగ నుండె నీ
కొమిరె యొకప్పుడున్ విరటుకూటమునం గని యే నెఱుఁగఁ బో
కమలదళాయతాక్షి యిది కామునికామినియేమొ చెప్పుమా. 23

ఆ. దేవరూప యైన యీపెలందుక వాడు, వి త్తమును మగించి చేకొన యొ
దీని కౌమఘంబుఁ గాని నొం డొక్కడును, నెమ్మి నెఱుఁగఁ జేయు ముమ్మనాను.

మ. అకటా నీ కొకదాసి గాఁ దగునె దివ్యాకారసంపన్న యై
ప్రకటింపంబడునీసరోజముఖి నాపాలింటిభాగ్యంబు దీ
నికిఁ గా నా దగుప్రాణ మిచ్చెదను నిర్నిద్రప్రభాభాజిలిం
బకలంకం బగునాగ్రహప్రవర మయ్యబ్జాక్షిఁ గై సేయుతన్. 25

వ.¶ అని పలుకుచుం గీచకుండు పాంచాలీపరిసరంబునకుం జని మృగధూర్తకంబు మృగేం ద్రకన్యం బలె ననునయించుచు ని ట్లనియె. 26

కీచకుఁడు ద్రౌపదిం జూచి మోహించి సంభాషించుట.

ఉ. కాంతియు సౌకుమార్యమును గల్గినరూపునఁ జెప్ప నొప్ప నో
కాంతరొ నీదుమోము శశి కన్నులు కల్వలు వాక్కు కోకిలం
బింతటిసోయగంబు గల యింతి యిఁ కొక్కత గానరా దెవ
న్నంతిస మయ్యెడిన్ విని కనన్ మఱి యెవ్వతె వీవు చెప్పుమా. 27

మ.% రతివో భారతివో సురేశసతివో రత్నాకరగ్రామణీ
సుతవో సర్వజగజ్జనప్రణుతవో సోమాననా! నీమనా
క్స్మితమే వెన్నెల యై వెలుంగు నిను వీక్షింపంగ నెవ్వాఁడును
రతిరాడ్భల్లహతిం బడల్పడడె విభ్రాంతాత్ముఁడై యెంతయున్. 28

¶ మృగధూర్తకము = నక్క; % మనాక్స్మితము = చిఱునగవు;

చ.§పెరిఁగి నిరంతరంబులు సు♦వృత్తము లున్నతముల్ సమంబు లై
తరగతిగుండ్లఁ దాల్పఁ దగి ♦ తామరమొగ్గలు వోలె నీపయో
ధరములు చూడ నొప్పెసఁగి ♦ దర్పితదర్పకమార్గణంబు లై
నిరతము నామడెందమును ♦ నిబ్బరికింపక చీల్చిపుచ్చెడున్. 29

మ. వళిభంగంబుల సంగతం బయి కుచ♦ద్వంద్వంబున న్వంగి య
గ్గలికం గా కిముడంగ నై పిడికిటం ♦ గన్పట్టునీమధ్యమున్
బులినంబుం బలె నైననీదుజఘనం♦బుం జూచునా కిప్డు ని
ర్మలతం బాపి యసాధ్యమై పొడమెఁ గా♦మవ్యాధి కామేశ్వరీ. 30

చ.||మదనశరాగ్ని దావ మయి ♦ మండుచు మింటుగ నీదుపొందునన్
బొదలఁ దలంచు నప్పుడు ♦ ముంచి దహించుచు నుండు నయ్యయో
మదవతి సంగమాబ్దమున ♦ మానసదానసువృష్టి దాని క
య్యెదను శాంతి చెప్పుచు ని♦యూమతి నన్ను ననుగ్రహింపవే. 31

చ. సుగ మినుమంత లేక యిల ♦ స్రుక్కఁగ బట్టి నివ్వెఱంచి యుంటకున్
దగవు తలోదరీ వినుము ♦ తద్దయు భూషణభూషితాంగ వై
తలఁచినకున్ మదీయవర♦ధామమునన్ సకలోపభోగముల్
మొగిఁ గొని యుండఁగాఁ దగును ♦ ముద్దియ యెల్లరుఁ గొల్వ నాద్దికన్. 32

ఆ. నవల! యిపుడు నీదు♦నవవయోరూపంబు, తాల్పుఁగదనిపూలు♦దండ వోలె
రిత్త నయి ధరింపు ♦ మిత్తఱి నాతోడ ంటె, నెలఁత లన్ దృఢంచి ♦ నియు ధరింతు. 33

క.‡నీకుం దాసుఁడఁ గరుణా,లోకనముల నన్నుఁ గనుము ♦ లోలేక్షణ నా
నాకలికి యలికి యలుకం, గైకొని చనునివలనుఁ ♦ గని యిట్లనియెన్. 34

మ.ఇసి నీ కేచక కేశపాశకృతి మై ♦ నే నుంటి సైరంధ్రి నై
పస యింతేనియు లేనిహీనకులజం ♦ బ్రార్థింప కింతేని న
న్నసమానం గవయంగఁ గోరఁ జను నే ♦ స్వాంతంబునం దీన నీ
కసముం భద్రము నేగుఁ బాప మగు నే♦లా నీకు వాకో నిటన్. 35

క. మగనాల నాంధ్రము మగలకు, జగతిం బ్రియురాంధ్రము దెలియఁ ♦ జను ని ట్లకటా
మగనాలిఁ గోరకుంటయు, తగినపవిత్రం బని తలంపఁ ♦ దగుఁ బురుషునకున్. 36

§ తరగతిగుండ్లు = స్త్రీలకంఠభూషావిశేషము; నిబ్బరికించు = కనికరించు;
|| మానసదానసువృష్టి = మానస మిచ్చుట యనుమంచివర్షము;
‡ అలుకు = భయపడు.

వ. అనినం గామమోహితుం డై నకీచకుండు పరదారాభిమర్శనంబు పాపం బని యెఱుం
గియు నజితేంద్రియుండై ద్రౌపదిం జూచి యి ట్లనియె. 37

ఉ. కా దని త్రోసిపుచ్చి ననుఁ • గాఱియవెట్టుట పాడి గాదు నే
నేదియుఁ గానరానియటుఁ • లిట్టులు నీపయి మోహ మాటచే
బోద చెడంగ నుంటి నిఁకఁ • బుష్పశరాసనుఁ డీనుఁ జేసి నా
మీఁద శితాస్త్రముల్ సఱపి • మిక్కి లి చిక్కులు వెట్టు న న్నయో. 38

మ. ననుఁ గందర్పశిలీముఖాగ్నిశిఖకు • నార్గాకయుండంగఁ గా
చి నెఱిం బ్రోవఁగ వేఁడుచుంటి జలజాక్షీ నేన యీసర్వరా
జ్యసుసశ్రీ వెలయింపఁ జేయువిభుఁడన్ • జప్పింప నాకంబు నూ
పుప శౌర్యంబున భాగ్యభోగ్యములఁ బైఁ • బోవంగ లేఁ డెవ్వఁడున్. 39

ఆ. ఇట్టిఘనుఁడ నైన • యే నిన్నుఁ బట్టెద, దాసి వగుచు నిట్టు • గాసిలంగ
నేల రాజ్య మిత్తు • నేలికసానివై, యేలికొనుము లోక • మెఱుఁగ నన్ను. 40

వ. అనినం గర్హింపుచు సైరంధ్రి కీచకున కి ట్లనియె. 41

క. సూతకులాపశదా! నీ,చేతమునం దట్లు తలఁచి • చే టొందకు మీ
పోతరము విడుము నాపతు, లేతఱి ననుఁ గాచుచుండు • రేవురు కడిమిన్. 42

తే. వారు గంధర్వరాజు ల•పారతేజు, లిట్లు నినుఁ గాంచి కుపితులై • యేచి నీదు
నుసురు లెడలింప నెంచెద • రుల్లమందు, మూఁగి ముజ్జగంబులు వారి•నాఁగ లేవు.

ఉ. చూచె దయుక్తమార్గమునఁ • జొక్కి పడం బసికూనవోలె నై
ఖేచరు లైనమత్పతులు • కిం చగునిన్ను గసించి నొంచువోఁ
గీచక నీవు వార్ధిఁ జొఱి • క్రిందికిఁ దూఱిన నింగిఁ జేరన్
గాచి భరింప నెవ్వరును • గల్గరు చెప్పితి విశ్వసింపుమా. 44

తే. తల్లితోడ నున్నబాలకుం • డల్ల నల్ల, రావె జాబిల్లి యన్నట్లు • నీవు కాళ
రాత్రి కైన నైననుఁ బొంద•నాత్రపడుదు,మీఁదు లెఱుఁగవు జీవేచ్ఛ• లేదొ కాని.

వ. అని ద్రుపదపుత్రి పలికినం బ్రత్యాఖ్యాతుండు వోలె నై సూతుండు సుదేష్ణకడ
కరిగి పరిదేవనంబు సేయుచు ని ట్లనియె. 46

శా. తల్లీ ప్రాణము తల్లడిల్లెడి నిఁకం • దాళంగ లే నింతయున్
ఫుల్లాబ్జేక్షణ దీనికారణమునన్ • మోహంబు దేహంబునుం
దెళ్ళం జేసెడునట్టిబెట్టిదపురీతిం బుట్టె నె ట్లైన నా
కల్లీలావతిఁ బొందుఁ గూర్పఁగదవే • ప్రార్థింతు దీనుండ నై. 47

వ. అని పరిపరివిధంబులం బలుకుచుం బరిదేవనంబు సేయుననుజన్ము నూఱార్చుచుం గరుణాతరంగితాంతరంగ యగుసుదేష్ణ కృష్ణం గూర్చునుపాయం బరసి వానికి ట్లనియె.

ఉ. వచ్చె మటంచు నన్నమును ♦ భక్ష్యములుం సురయుం బొనర్చి నీ
వచ్చినపాటు దోఁప గృహ♦మందు వెలుంగుచునుండు మందు నీ
కుబ్బెతఁ బుత్తు మద్యమును ♦ గోరుచుఁ దేరఁగ దాని నిచ్చ పె
ల్లుబ్బఁగఁ దేర్చి కూర్చికొను ♦ మొయ్యన నెయ్యము మీఱ నయ్యెడన్. 49

ఆ. అనిన వల్లె యనుచు ♦ కీచకుం డక్క, వీడు కొనుచుఁ బోయి ♦ వేడుక మయిఁ
జెప్పినట్టు లింట ♦ సిద్ధంబు గావించెఁ, బొనరి సురయు భక్ష్య♦భోజ్యములును. 50

వ. అయ్యెడ సుదేష్ణ సైరంధ్రిం జీరి యి ట్లనియె. 51

—— సుదేష్ణ ద్రౌపదిం గీచకునింటికిఁ గల్లు దేఁ బంపుట. ——

ఉ. దప్పి జనించె నాకిపుడు ♦ తత్పృథునామము వారుణీరసం
బిప్పుడ త్రావఁగా వలయు ♦ నీ వలకీచకునింటి కేఁగి తే
నొప్పుఁ దలోదరీ యనుచు ♦ నక్కలి యిట్లను ముగ్ధబుద్ధి నాఁ
జెప్పఁగ నైన చకుని♦చెంతకు నేఁ జనవోప నమ్మరో. 52

మ. మును నే నీకడ వచ్చినప్డు సమయం♦బుల్ సేసితిం దప్పుదా
రని బో నొల్లను గాముకాత్ముఁ డగునిం ♦ బ్రేరేపింగాని నీ
కనుగొంగం దగుఁ గాదె చపలుఁ డీలం ♦ గ్రూరుండు కామార్తుఁ డా
తనియిల్లేరికిఁ జేయు నా కపకృతి, ♦ దథ్యంబు వాక్రుచ్చితిన్. 53

క. పనుచం బుచ్చ నేల నీకున్, పనిచేతన్ వేలు ♦ వనితలు దాస్యం
బొనరింపఁ గలరు వేఱొక,వనితం బో నాన తిమ్ము ♦ వారుణి దేరన్. 54

ఆ. అనుడు రాజపత్ని ♦ యను నిది లెస్స గా, దిటు నిలుచుటె పోయి♦తేని నిన్ను
వారు చెనకరాదు ♦ వనితరో నామాట, విశ్వసించి చనుము ♦ వేగ నీవ. 55

వ. అని పలుకుచు సపిధానం[1] బగుహిరణ్మయకలశంబు చేతి కిచ్చి నిర్బంధించి పుచ్చుటయు నాయమ శంకించియుం జేయునదియును లేక దైవంబుపై భారంబు వైచి దైన్యంబునం గదలి చనుచు నెట్టయెదుటఁ గన్నుఁగవకుం బొడకట్టినసూర్యభగవానునిం జూచి యుపాసించి. 56

చ. పతులను గాక నేఁ గలఁగి ♦ భావమునం దలఁపని నొక్కనిన్
హితమతిఁ జూడ నంతసతి♦నేని సువంశజనేని యాను నా

1 పిధానము=ఆచ్ఛాదనము, మూఁత.

మతకరి యైనకీచకుని • మాటువఁ జిక్కఁగఁ జేయవే
నతి యొనరింతు నీకు దిన • నాయక కర్మఫలప్రదాయకా. 57

ఆ. కర్మసాక్షి వీవు • ఖద్యోత నే నొక్క, త ప్పెఱుంగ నట్టిదాననేని
నాకు శోకము • రాకుండ ననుగ్రహింపనయ్య నీకు • నిదె నమస్కరు. 58

వ. అని ప్రార్థించినం బ్రసన్నుండై సూర్యభగవానుండు తద్రక్షణార్థ మొక్క మొక్కలీఁ డగురక్షోవీరునిం బుచ్చె వాఁడు నంతర్హితుం డై కాంతామణి ననుసరించి కాచుచుండె నంత. 59

కీచకుండు తనయింటికి వచ్చినద్రౌపదిం జూచి పట్టి బలాత్కరించుట.

చ. చకితకురంగి వోలెఁ దను • సాధ్వసముం గొని వచ్చుసాధ్వినిన్
వికృతపుదృష్టిఁ జూచి యవి • వేకసమావృతుఁడై ననూతుఁడు
త్సుకుఁ డయి లేచి స్వాగతము • తోడన వల్కుచుఁ గల్కి నీవు చెం
తకుఁ జనుదెంచుటం బ్రియ మొ • దం బొదవెం గదయ నన్నుఁ గూర్పవే. 60

తే. కమ్మలుం గడియంబులుఁ • గనకరత్న, భూషణంబులు వరవస్త్ర • ములును దివ్య
తల్పములు నీకుఁ గాఁ గల్పి • తములు గలయ్యె, రమ్ము నన్నుఁ గూడిమ న్నమ్మ • దారివనిపు ష.

వ. అని పలుకుకీచకుం జూచి సైరంధ్రి యిట్లనియె. 62

తే. నెవ్వగొని దేవి సురఁ దేర • నిప్పు డిటకుఁ, బుచ్చె ననుఁ బోవలయు నిచ్చి • పుచ్చుమిందుఁ
గడయరా దనఁ గీచకుం • డడ మదిర, యొరులఁ గొనిపోఁ గలరు దీని • నరయ నేల.

వ. అని కామార్తుండై సూతపుత్రుం డాత్రింబునఁ బాంచాలీదక్షిణహస్తంబు గ్రహించిన వదలించుకొనుచు నామెయు. 64

క. ‡మనమున నేనియు నొక్కఁ, డ్రనఘుల మత్పతులఁ గడవ • నాడన్ వ్రతము
గొని యున్న నేను నినుఁ జేకొని తెంపి నఘుము వాసి • కొనఁ జేయఁ గలన్. 65

తే. అనుచుఁ బాభద్ద్రసనము సేయు • నబ్జముఖినిఁ, జూచి కీచకుఁ డెంతయు • లేచి ద్రుపద
పుత్రి చేలాంచలముఁ బట్టి • పులిమి పట్టి, తిరిగె నగ్నిశిఖం బట్టి • తిగుచునట్లు. 66

చ. తిగిచిన నూర్చుచు న్మిగుల • దేవురులాడుచుఁ బట్టు వీడ న
మృగున మహాజవంబున న • మాను షవిక్రమ మేర్పడంగఁ బా
పగుఁ డగుహానిఁ ద్రోయుటయు • వాఁడును దాన నికృత్తమూల నూ
నగము తెఱంగునం బడియె • నార్చుచు నూర్చుచు భూతలంబునన్. 67

‡ నేను బతివ్రతను గాన దత్ప్రభావమున నిన్ను దానునిఁగాఁ జేసి పాపరహితునిగాఁ జేయఁ గలను, అనఁగా నిన్నుఁ జంపింపఁ గలనని భావము. శ్లో॥ తేనైవ సత్యేన కృతం త్వాం దర్శిష్యామి పాంబరిక్ష్యమాణం,, అని మూలము.

తే. అట్లు విదలించి తొలఁగి చి య♦య్యన్నుమిన్న, క్రన్నన మాత్స్యనాథుఁ గంకుఁ♦ డున్న సభకు
శరణుఁ జొరఁ బాఱునంతలోఁ గరుణలేక, కేశపాశంబు వట్టి న♦క్కీచకుండు. 68

చ. ఈ రెడలించిన ట్లతని ♦ నీడిచి వైచి సతీమతల్లి హుం
కారము మీఱఁ దన్నుటయుఁ ♦ గాలిబలంబున నంత సర్వము
ప్రేరితుఁ డైన రాక్షసుఁడు ♦ ప్రేసెను దవ్వుగఁ బట్టి వాఁడునుం
బూరువు నాఁగఁ గూలె నిల ♦ బోరన ఘూర్ణిలుచుం దయంబునన్. 69

ద్రౌపది కీచకుం ద్రోచి సభకు వచ్చి విన్నవించుట.

ఆ. అట్లు ద్రోసిపుచ్చి ♦ యరుదెంచునయ్యాజ్ఞ, సేనిఁ గనిరి భీమ♦సేనుఁడును యు
ధిష్ఠిరుండు మత్స్య♦దేశాధిపాధుండుఁ, గొలువుకూటమందుఁ ♦ గూరుచుండి. 70

ఉ. కీచకుఁ డట్లు ద్రోవదకిఁ ♦ గీడు పొనర్చినదాన భీముఁ డా
నీచుని సంహరించుమతి ♦ నిల్చి మహోగ్రత దష్టదంతుఁ డై
లోచనయుగ్మమం దధిక♦లోహిత మొప్పఁగ ఱెప్ప లెత్తి పైఁ
జూచుచుఁ గ్రుద్ధుఁ డై నుసుట ♦ జొబ్బిలుచెమ్మట చేత నూర్పుచున్. 71

వ.*త్వరితుం డై లేచి విజృంభింప నున్న నెఱింగి ప్రబోధనభయంబున నట యుధిష్ఠిరుం
డంగుష్ఠ మంగుష్ఠంబునం జేర్చి ప్రతిషేధించుచు ని ట్లనియె. 72

క. బానసీఁడ యిట్లు ♦ పరికింతు వేచెట్టు, వంటకట్టియలకు ♦ వలయు నేమొ
యట్ల యైన నవల ♦ నగువృక్షమునందుండి, కొనఁగ వచ్చు నిచ్చ♦కొలఁది పోచ్చి. 73

వ. అని వారించె నంత. 74

ఉ. ఆరమణీలలామ హృద♦యంబు చలింపఁగ నేడ్చుచుం సభా
ద్వారముఁ జేర వచ్చి తన♦వారి నటం గని రౌద్రదృష్టి యై
వారల నేచునో యనఁగ ♦ వర్తిలుచు న్నిజధర్మరక్షణం
బారసి చేయుచుం దెలియ ♦ నాడె విరాటునితోడ నిట్లుగన్. 75

సీ.†ఆఱవవిషయంబు♦నం దైన నెవ్వారి, వైరివీరులు నిద్ర ♦ పవఁ యలేరో
ఘనదుందుభిధ్వాన♦మును గుణధ్వానమే, వా రెవ్వ విని ముదం♦పడెదువారో
బలవంతులును సత్య♦వంతులు దాంతులు, తేజస్వులును మహా♦ధీరు లేరో
సర్వలోకము లేర్పఁ ♦ జాలి యెవ్వరు ధర్మ, పాశసంబద్ధు లై ♦ పరఁగువారో

తే. శరణ మనువారిఁ బ్రోచెడు♦బిరుదు తొడవు, గా రహింం గొన్నవార లే♦వారొ వారి
ధర్మపత్నిని న న్నిట్లు ♦ తలఁప లేక, సూత యగుపూతపుత్రుఁడు ♦ కాలఁ దన్నె. 76

* పాదాంగుష్ఠమును హస్తాంగుష్ఠమునం బట్టుకొని ప్రతిషేధించునాచారము కలదని నీలకంఠాచా
ర్యులవారు వ్రాసినారు. శ్లో. అథావమృద్నాదంగుష్ఠమంగుష్ఠేనయుధిష్ఠిరః, మూలము. † ఆఱవవిష
యంబునం దైన నిద్రపోవ రనఁగా నడుమ నైదుదేశము లడ్డ ముండు దూరమం దున్న నని యర్థము.

చ. జగమున నొడ్లకుం దెలియఁ ♦ జాలనిలీల మెలంగునట్టినా
మగలు మహాప్రసిద్ధులు స♦మర్థులు నాఁగ నెఱుంగ రెవ్వ రా
మగఁటిమి గల్గువారు తమ♦మానిని కిట్టిపరాభవంబు రాఁ
జెగువఁ బరాక్రమింప వెను♦దీయుదు రోటు నపుంసకక్రియన్. 77

ఉ. తా నొకరాజు గాఁ దలఁచి ♦ తప్పు పొనర్చినకీచకాధమున్
గానఁగఁ జాలి ధర్మమును ♦ గానఁగఁ జాలక దస్యుధర్మముం
బూని సభాస్థలంబునను ♦ బొల్చెదునిన్ను నధర్మమార్గగున్
నే నెటు వల్కఁ గల్గుదునొ ♦ నీవ యెఱుంగుదు మత్స్యవల్లభా. 78

వ. అంత నాసభాసదులం గలయఁ బరికించి 79

ఉ. నా కిటు గా నుపేక్షఁ గొని♦నాఁడు విరాటుఁ డధర్మవర్తి యై
మీకు నెఱుంగ నయ్యె నిది ♦ మే లనిపించునె సభ్యులార దో
షాకరుఁ డీతఁ డీతనిస♦మక్షమునం దగుమీర లట్టి రే
నేకరణిన్ వచింపఁ గల ♦ నిట్టియధర్మము గల్గుపట్టునన్. 80

వ. అని యనేకవిధంబుల విగర్హించి పలుకుచున్నసమయంబున విరాటుం డామె
కి ట్లనియె. 81

ఆ. నాపరోక్షమంద ♦ పాపి యై కీచకుఁ, డేమి సేత సేసె ♦ నే నెఱుంగ
నెఱుఁగకున్నవార ♦ లేమి సేయఁ గలారు, దీనఁ జేసి యింత ♦ తెగడఁ దగునె. 82

ఆ. అంత సభ్యు లెల్ల ♦ రయ్యథార్థ మెఱింగి, కీచకు నిరసించి ♦ కృష్ణ నెంచి
జనులయందు నిట్లు ♦ సర్వానవద్యాంగి, గలుగఁబోవ దనుచుఁ ♦ బలికి రపుడు. 83

ధర్మరాజు ద్రౌపదితో నుచితరీతి నాడి సుదేష్ణకడకుం బుచ్చుట.

వ. అంత యుధిష్ఠిరుండును లలాటంబున స్వేదజలంబు లూర ద్రౌపదిం జూచి యి ట్లనియె.

శా. సైరంధ్రీ చను మింపుఁ గాకుము సుదే♦ష్ణం జెందు మి ట్లిందునుం
గారా దుత్తమ లాత్మవల్లభుల వే♦డ్కం గొల్చి వర్తించు టా
చారం బయ్యె భవత్పతుల్ తెలిసి రో♦షం బూనరే కాలమున్
దా రూహించుటఁ జేసి నిన్నరయ లే♦దా యంచు నూహించితిన్. 85

చ. సమయ మెఱుంగ కిట్లు నటి♦చందమునన్ సభయందు మెట్టుచున్
గ్రమ మతి పల్కరించుచు వి♦రాటునియాటకు భంగపాటు గా
నమరితి పొమ్ము నీవిభు ల♦నంతరకాలమునందు నీనెగుల్
సమయఁగఁ జేసి చేసెదరు ♦ సౌఖ్య మొసంగఁ బ్రియంబుఁ బెంపునన్. 86

ఉ. నావుడు యాజ్ఞసేని యమ♦నందనుఁ గన్గొని యిట్లు పల్కె నో
దేవ దయారసంబు గల♦దేవసదృక్షులు నామనోవిభుల్
గావున నాదుగో డుడుపఁ ♦ గాఁ గల రైన దురోదరప్రియుం
డీవగ వారిఁ గాదనుచు ♦ నేచునొ వారల కగ్రజుండ వయో. 87

తే. అనుచు వచియించి సంరంభ ♦ మతిశయిల్ల, నేడ్చుచును నెంతయుఁ గన్ను♦లెఱ్ఱవాఱఁ
బఱచె ద్రుపదాత్మజ నగరు♦బాటఁ బట్టి,మించి శోకము మూర్తిభ♦వించె ననఁగ.

వ. అట్లు పఱతెంచి వచ్చినదానిం జూచి సుదేష్ణ యి ట్లనియె. 89

ఉ. ఎవ్వఁడు నిన్నుఁ గొట్టె నిటు ♦ లేడ్చెద వేటికి వేని కింతలో
నివ్వసుధన్ సుఖంబు విడి ♦ యేఁగఁగ నయ్యెనొ చెప్పు మన్న నా
యవ్వ వచించు నోయమ సు♦రార్థము వోయిన నన్నుఁ గీచకుం
డవ్వసుధేశ్వరుండు సభ ♦ నారయుచుండ గ్రసించె వింటివే. 90

తే. దిక్కు మొక్కను లేనివి♦దేశమందు, వలెఁ గొలువుకూటమున నున్న♦వార లెల్లఁ
గనుచు నుండఁగఁ గీచకుం ♦ డనుకిరాతుఁ, డిట్లు వేధించె నన్నందు ♦ నేమియందు.

క. అనవుడు సుదేష్ణ యి ట్లను, వనజానన నీకు మతము ♦ వచ్చిన యేనిన్
నినుఁ గామమత్తుఁడై నొ,వ్వన చేసినవాని నొంతు ♦ వగ పుడుగు మిఁకన్. 92

వ. అనిన ద్రౌపది యి ట్లనియె. 93

ఉ.*ఎవ్వరిధర్మపత్ని నవఁ ♦ డిందఱుఁ జూడ బరాభవించెనో
నవ్వఁగ నేసి నీచ మగు♦నుచ్చను వానిని బట్టి వారలే
క్రొవ్వడిగించి నొంచి యమ♦కూటమునందు వసింపఁ జేయువా
రెవ్వరు నేల దీని కిఁక ♦ నెట్టును గాఁగల దింతవట్టునన్. 94

వ. అని కసలి పలుకుచుం బాంచాలి తనగృహంబునకుం జని జలంబుల నంబరంబులు నంగకంబులుం గడిగికొని శుచియై శోచనీయం బగునట్టి నికారంబునకుఁ బ్రతీకారం బారయుచు దీనమనంబున. 95

ద్రౌపది తనపరిభవంబునకై పరితపించి భీమసేనునికడ కరుగుట.

చ. సకలజగంబు లేలుటకుఁ ♦ జాలినవారికి ధర్మపత్ని నై
వికృతవుఁగాలకర్మమున ♦ విన్నను వేఁగఁగ నొడ్లదాసినై
సుకమతి యుండియుం దుదకుఁ ♦ జుల్కదనంబున కైతి నక్కటా
యిఁక నెటు వోదు నేమిగతి ♦ యెట్టులు కార్యము నిర్వహించెదన్. 96

* నుచ్చు = పెంటిక, అనఁగాఁ దత్తుల్యుఁ డని భావము.

మ. అని చింతించుచునంతలోన నబలా ♦ స్వాంతంబు విద్యుత్ప్రభా
వనితం బై చని భీమసేనునిపయిం ♦ బర్వెన్ నిమేషంబులో
వనితారత్న మిఁటింపు గా శోకఁ డోన ♦ ర్చెన్ లేఁపు నామానసం
బున కిమ్మైఁ బ్రియ మంచు లేచి శయనం ♦ బు న్వీడి వైళంబునన్. 97

వ. అయ్యర్ధరాత్రమ్మునం జిమ్మచీఁకటియ తనసహాయమ్ముగా నుమ్మలించుచు నమ్మా
రుతి శయనించియున్న మహానసమ్మునకుం జని. 98

ఉ. చుమ్మలువాఱ నెమ్మనము ♦ శోకభరమ్మున డాపి వాసియున్
వమ్ముగఁ జేసి నాపరిభ ♦ వమ్మున కై సఖులుండు మేనఁ బ్రా
ణమ్ములు దాల్చియుండు టెద ♦ నాటుకొనం బొనరింప కిందు నీ
వెమ్మెయి నిద్రపోఁ గలిగి ♦ తే మని పల్కుచుదాన నిన్నరయో. 99

వ. †అని పలుకుచు నభ్యంతరమ్మునకుం బోయి యట మృగరాజునోజ రోఁజుచు నిద్రిం
చుచున్న సమీరకుమారుని సర్వశ్వేత యగుమాహేయి మహోక్షంబునుం బోలె
డాయం జని గోమతీతీరమహీరుహంబు నెక్కు లతకూనవోలె వానిం గరయుగం
బునం గౌఁగిలించుకొని పాంచాలి వనప్రసుప్తం బగుసింహంబును సింహియును
హాస్తిని హాస్తినియుం బోలె లేపుచు గాంధారస్వరమూర్ఛనం గ్రాలి మధురాలా
పంబునం దేలుపల్లకిరో యన నల్లన వాని కి ట్లనియె. 100

క. లే లె మ్మేటికి నిద్రం, బాలింపఁగ మృతునిరీతిఁ ♦ బడియుం టిట నేఁ
బోలింప నమృతుఁ డగుపతి, కాలనయోఁ జావకుండు ♦ నా వాఁ డకటా. 101

వ. అని మేల్కొల్పిన భీమసేనుండు డబ్బాటున లేచి నిజపర్యంకంబుననున్న ప్రియాంగనం గని.

ఉ. నీ విటు లేల వచ్చితివి ♦ నీ ముఖవైఖరి తొంటియట్లు గా
దేవిధ మైనదుఃఖ మది ♦ యిప్పుడు నీ కగుదెంచెఁ జెప్పు మో
దేవి సమస్తముం విని ప్ర ♦ తిక్రియఁ జేయఁ దఁలంతు నేన నీ
యావదు లెల్లఁ బాపుటకు ♦ నైతిని దొల్లియు నీ వెఱుంగవే. 103

వ. ఇప్పటినీవచ్చినపని యెద్దియో యెఱుంగం జెప్పి యెవ్వరికి నెఱుంగరాకుండం బో
మ్మనిన నమ్మానిని వాని కి ట్లనియె. 104

ద్రౌపది భీమునితోఁ దనపరాభవంబుఁ జెప్పుకొనుట.

చ. మగఁడు యుధిష్ఠిరుం డయిన ♦ మానిని మానసమందు దుఃఖముం
దగులక యెట్టు లుండఁ దగుఁ ♦ దా నిది యంతయు నీ వెఱింగియున్

† మాహేయి = గోవు.

దగ దన కిట్లు న న్నడిగి ♦ తర్కము సేయఁ దలంతు వేటి క
ట్లగు నయినన్ వచింతు విను ♦ మాతయు నింతటిలో బకాంతకా. 105

మత్తకోకిలము. రాజపుత్రిక నైన నన్నల♦రాజమండలి సూడ నా
రాజరాజు బలాత్కృతిం గొని ♦ రచ్చ నీడిచి వ్రచ్చె నా
పై జయద్రథుఁ డట్లు చేసెను ♦ బార్థివుల్ గనుచుండ ని
ర్వ్యాజఁ గీచకుచేఁ బరాభవ ♦ మొందితిం గద యిప్పుడున్. 106

తే. బహువిధక్లేశముల నిట్లు ♦ బడియుఁ జావ, కుంతి గాంచిన యమ్మనాఁగ నీ♦వొం డొకండు
నెఱుఁగ కుండితివో యిట్టి♦యేను బ్రదికి, యేమిఫల మిట్లు పడి చావ♦ కేన తెంబ్రిదుకు.

చ. విరటునివ్యాలకుండు బల♦విక్రమవిశ్రుతవాహినీశ్వరుం
డరయఁగఁ గీచకుండు గురు♦శాత్రవుఁడు వాఁ డిటు గట్టువాల నై
గరిమ సగిల్లులన్ మెఱఁగ ♦ గన్గొని యన్ దన కాలు నా నిరం
తరమును వేసె దంపెసి వ♦ధమ్ముగ నక్కటుఁడ యేమి చెప్పఁగన్. 108

క. బాలిశుని చెయ్వి కతనన్, గాలమునం బక్వ మైన♦ఘనఫలము వలెన్
బోలింప నామహాదయను, ప్రీయమున్ శోకరసప♦రీవృత నగుచున్. 109

ఉ. తిట్టుము పాచుజూద మని ♦ తెచ్చి శిరంబునఁ జుట్టి పట్టులం
బెట్టినవాని నందనుఁడు ♦ పెద్దగువాని దురోదర ప్రియున్
గట్టు! వచింప నే మనఁడు ♦ గాక మహోక్కుఁడు రాజ్య మొడ్డి తా
నట్టడవిం జరింపఁగ మ♦నం బొనరించు నె మాకు ఘోషణా. 110

తే. ధనకనకవస్తువాహన♦తతులు నరసి, యొడ్డి రేబవల్ విన కాడు♦చున్న యేని
జూదమది యేండ్లుపూన్కిగాఁ బంతనై నఁ, దగన యుండుమిట్లొనరింపఁ♦దగులఁడతఁడు.

క. తన చేసినపనికిన్ యను, తనయుఁడు నెమ్మనమునందుఁ ♦ దలఁగనిచింతన్
గొని మూర్ఛవట్లు మిన్నక, కనుఁగొనుచుఁ దాఁడు నేఁడు ♦ కను దీనుం డై. 112

సీ. ‡పదివేలహయములు ♦ పదివేలహస్తులు, పరిపదివేల్ రథ♦పంక్తు లెపుడుఁ
దోడ రాఁ బురవీధి ♦ వేడుకమై నేగు, పెండ్లి యొంరెచ్చు ♦ పృథ్వీనాథుఁ
డనిశంబు నిష్కస♦హస్రవేతన మిచ్చి, దాసీశతసహ♦స్ర తతుల నిల్పి
తనయింటఁ బవలు రే♦ యనక వారలచే న, తిథుల సాపడఁ జేయు ♦ ప్రథితకీర్తి

తే. మొరు లెఱుఁగకుండ కొక్కచో♦ను బుసుపుచ్చు, నట్టి ప్రొడై యుండి నీచయా♦చ్ఞాన్నభుక్తి
నుదరమును నించుకొంచుఁదా ♦ నున్నవాఁడు, ధర్మసుతుఁ డక్కటక్కటా♦ దైవఘటన.

‡ ఏగుపెండ్లి = ఊరేగింపుఉత్సవము.

తే. తనియఁ బదివేవు రూర్ధ్వరే • తస్కులైన, యతులకుం బెట్టుటయు కాక • యహరహంబుఁ
బెట్టు నెనుబదియెన్మిది • వేలస్నాతకుల కతం డిప్పు డిగ్గతిఁ • గొలిచి బ్రదుకు. 114

ద్రౌపది తనపతులపాటునకుం బరితపించుట.

మ. పవలుం రేలును వందిమాగధులు నై • వారంబులం జేయఁగా
సవిమర్శంబుగఁ గొల్వునం దయి మునుల్ • సద్ధర్మముల్ వల్కఁగా
నృపరుల్ దా రరిగాపులై కొలువఁగా • నిత్యంబు సత్యంబు నా
ర్జవముం గల్గి ప్రజాళి నేలుదొర కీ • చందంబు సంధిల్లెఁ గా. 115

తే. బధిర పంగ్వంధ విహ్వల • బాల వృద్ధ, భిక్షుక ప్రభృతుల నెల్ల • వేళ నరసి
ప్రోచి రక్షించుచును రవి • వోలె దెసల, వెలుఁగునెకిమీఁదు కంకుఁడై • మెలఁగునివుడు.

చ. పరివృఢుఁడై సమస్తజన • పాలనముం బొనరించు భారతో
త్తరుఁ డిటు కూటివేద యయి • దైన్యము దోఁపఁగ నొక్కకొంచెపుం
దొరకడఁ జేరియుండఁ గని • దుఃఖము నొందక యుండు నెవ్వఁ డో
పురుషవరేణ్య యిట్టి దనఁ • బోలునె నా వెత నీ వెఱుంగవే. 117

ఉ. వల్లభ యేమి చెప్పెదను • వారనినాపదితాప మీ పిటన్
వల్లవజాతివాఁడ వయి • వంటకముం బొనరించుదానికై
యిల్లడ వెట్టికోఁబడితి • విట్టినిసుం గనుచుండుకంటెఁ బైఁ
జల్లినదుఃఖ మొండొకఁడు • చెప్పఁగఁ జొప్పడియుండునే కటా. 118

తే. విరటుఁడు వినోదమునకు నిన్ • బిలిచి మత్త, కుంజరవ్యాఘ్రమహిషాది • ఘోరజంతు
సంతతులతోడఁ బోరింప • నింతు లెల్లఁ, గాంచి నగుచుందు రది నన్నుఁ • గాల్చివుచ్చు.

ఉ. §ఆయెడ నాదుచిత్తమున • కయ్యెడుతత్తఱపాటు గాంచి కై
కేయి నిజాంగనాసమితికిం • గనుఁగొ నెఱిఁగింప వారు నా
చాయలఁ బట్టి నన్ దెలిసి • నన్ను మొనర్చెద రిట్టి దంచుఁ దా
నాయమ నాపయిం గినియు • నట్టిద యూ నది నన్ను వేఁచెడిన్. 120

తే. తరుణి సైరంధ్రి సుందర • తరుఁడు వంట, వాఁడు వానొక్కకాలము • వారు వారి
జాఱులమనంబెఱుంగరా • దనుచుఁ బ్రజలు, గుజగుజలువోవుచుండ్రిది • కోయుమదిని.

క. భీమపరాక్రముఁ డగునీ, వీమెయి దుర్గతిని బడఁగ • నెఱిఁగి మహాశో
కామయపీడిత నగునే, నేమెయి జీవించియుందు • నెఱిఁగింపు మిటన్. 122

వ. అని మఱియును. 123

§ కైకేయి = కేకయరాజపుత్రి, సుదేష్ణ.

సీ. నరదేవముఖ్యులఁ ◆ బరిఁ బరిఁ గెల్చిన, మేటి నర్తకుఁ డయి ◆ పాటుఁ జెందె
నగ్నికి ఖాండవం ◆ బప్పనచేసిన, ఘనుఁడు కూపాగ్ని నాఁ ◆ గప్పవడియె
శత్రుభీకరుఁ డైన ◆ క్షత్త్రప్రవరుఁ డిప్డు, వికృతవేషంబున ◆ వేఁగుచుండె
వరగుణాంకితబాహు◆పరిఘములం బొల్చు, పురుషుండు గాజులు ◆ గరిమఁ దాల్చె
తే. జ్యారవంబున జగము ల◆ల్లాడఁ జేయు, నేత గీతస్వనంబున ◆ నెగడుచుండెఁ
దరణిసమకిరీటమ్ముఁ దలఁ ◆ దాల్చుజోదు, వికృతవేణీభరమ్ముఁ దాల్చె ◆ నకట కట్ట.
తే. దివ్యభూషణభూషిత◆దేహుఁ డగుచుఁ, గ్రాలుచుండెడువిజయుండు ◆ గమ్మలుఁ గడి
యమ్ములు ధరించి కన్నెల ◆ కాట గఱపఁ, గనిన నామది శోకమ◆గ్నంబు గాదె. 125
మ. సురదత్తాస్త్రసమన్వితుండు త్రిజగ◆త్స్తోత్రాతిపాత్రుండు బం
ధురబాహాబలనిర్జితారిజనసం◆దోహుండు సాద్రీంద్ర మై
ధర గంపింప మహారథం బనిఁ జనన్ ◆ దైత్యావళిం దోలి దు
ర్భరతేజుం డయి క్రాలువాఁ డిటు లయో ◆ క్రాల్గంటి యై యుండునే. 126
ఆ. జనులు మెచ్చుకొనెడు◆శౌర్యంబు ధైర్యంబు, సత్యశౌచధర్మ◆సముదయంబు
పరఁగఁ గుంతికడుపు◆పంట యై తగువానిఁ, జూడ మదినిఁ జూమ్మ◆జుట్టుకున్నె. 127
శా. %గోవుండై సహదేవుఁ డేవిధమునన్ ◆ గోష్ఠంబులన్ మెట్టుచున్
భూపగ్రామణికిం బ్రియుం బొగవ నే◆ ప్రొద్దున్ దదీయోన్నతిన్
జూపింపన్ వినినంత నామనమునం ◆ గ్రోధంబునన్ దుఃఖముం
జూపట్టన్ దిగఁద్రావఁ గాక వగపం ◆ జోకైతి నే నయ్యయో. 128
చ. ‡అడవుల కేగునాఁడు నను ◆ నక్కటికంబునఁ జూచి కుంతి నా
కొడుకును నీఁ జూడు మని ◆ కోరెకఁ జూపుచు నోపకుంతి! నీఁ
డడరెడువృత్తముం గలిగి ◆ యందఱకున్ హితమైనవర్తనిన్
నడచెడువాఁడు సద్గుణగ◆ణంబు గలాఁ డని చెప్పి వెండియున్. 129
శా. నాకుం గూర్చెడుముద్దుబిడ్డఁ డెక నే◆నాఁడేనిఁ గాఠిన్యమున్
గైకో నింత యెఱుంగఁ డే మనిన నాఁ ◆ గా దంచు వాదింపఁ డాం
డాకాంక్షింపఁడు కస్తి కోర్వఁ డతిమృ◆ద్వాకారుఁ డీ వీతనిన్
జేకొంచున్ వని నేలుకొమ్మనుచు నా◆చేఁ బెట్టి చెప్పెం జుమీ. 130
తే. అట్టిముద్దులమగఁడు నేఁ ◆ డాలఁ గాయు, పనికి నుండెఁ గని నేను ◆ మనమునందుఁ
గుదిరి యెట్లుండఁగల నని ◆ మదిఁ దలంతొ, చింత యే మని యడిగితి ◆ జీవితేశ. 131

% దిగఁద్రావు = దిగమింగు, విడుచు;. ‡ వర్తని = మార్గము;

తే. రూపసంపన్నుఁ డైన యను • రూపదివ్య,చాపవిద్యావిలాసుఁ డై • యేపు చూపు
నకులుఁ డిప్పుడు గుఱ్ఱము • లకు సుశిక్షకుఁ డయె కాలవిపర్యయ • మహహ వలెనె. 132

ఉ. లాయములందు గుఱ్ఱముల • లద్దెలయొద్దఁ బరుండి సిద్ధరం
బోయెడువాఁడ వై యెపుడుఁ • బోఁడిమి వోవ విరాటు లెంక వై
శ్రీయును వైభవంబు విడి • చెప్పఁటి వోలె మెలంగువాని నే
నీయెడఁ జూచుచుం బ్రదికి • యి ట్లగునాసుఖ మేమి చెప్పుదున్. 133

ద్రౌపది భీమునితోఁ దనపాటు చెప్పుకొనుట.

చ. ద్రుపదకులంబునం బొడమి • దొడ్డతపోమహిమంబు పెంపునన్
వ్యపగతసాధ్వసాత్ము లగు • పాండుకుమారులధర్మపత్ని నై
కృపణులు గాక వీఁక నుడి • కెక్కినబిడ్డలఁ గన్నతల్లి నై
యిపు డిటు లూడిగంపుఁబని • కే నయితిం గద గట్టువాలు నై. 134

మ. కురుపాంచాలకులద్వయంబున నెగుల్ • గూడన్ సుదేష్ణాగృహాం
తరమందుం బరిచారికాత్వమున కై • నా ళ్లిట్లు వేగించుచున్
దురవస్థన్ దురపిల్లుచున్ దెలియ లే • దో కాని నామన్కియున్
మరణంబున్ గనరారు నాపతులు దై • న్యం బద్ది సామాన్యమే. 135

ఉ.† ఎప్పటి కిట్టికాల మొకఁ • డే యయి పెండెలఁ బట్టి యుండునే
కప్పినచీఁకటుల్ విరియఁ • గౌముది యొప్పక పోవ దట్టులే
యిప్పటిముప్పు దీఱఁ బతు • లెప్పటిరాజ్యసుఖంబు నొందఁగా
నొప్పుదు రంచు నాస నిటు • లుంటిని గా నొకఁ డైనఁ జావనే. 136

తే. ఇంతబలఁగంబు గల్గి నే • నింతవారి, కాల నయ్యును దోలి బాము • నందు నోచి
నట్టినోముకొ యంత ని • ట్లలఁతి వోలె,నొరుల కుడిగంబు సేయనై • యుంటి నకట.

తే. ప్రాణి కేనాఁటి కేగతి • పట్టునో యె,ఱుంగఁ జాలుదుమే నృప • పుంగవులకు
మీకు మీపత్ని నగునాకు • నీ కరణి న,వస్థ వచ్చెను నే మన • వచు నధిప.

చ.‡ విరటునిపత్నికిం జడిసి • వెన్నడి యుండియు కన్నునన్నలన్
నిరతము నల్గు వెట్టియును • నేన జలంబుల నాడఁ జేసియున్
సురుచిరరీతిఁ బూసియును • శోకము పైకొన సేవ సేయుదున్
గర మెపు డిట్లు చేసి యెఱుఁ • గం గద మీకును గొంతి కేనియున్. 139

---

† పెండెలఁ బట్టి యుండునే = అనఁగా నెల్లప్పుడు నుండునది కా దని భావము.

‡ కరము = అత్యంతము;

తే. ఉడిగమునఁ జేసి నాకరయుగమునందు, నెట్లు కాయలు గాచెనో యెట్లు పడుచు
నుంటినో చూడు మని చూపెనువిద తనదు, కేలుదమ్ముల చాఁపి కన్నీరు జాలువాఱ.
వ. ఇట్లు చూపినం జూచి మున్నీరయి [illegible] కరతలంబున నొత్తుకొనుచు భీమ
సేను డా[illegible] [illegible] [illegible] జేర్చుకొని [illegible] [illegible] ముఖంబు మ
ని ట్లనియె. 141

భీముఁడు ద్రౌపది నూఱడించుట.

తే. ఎక్కటికాఁట నాభుజబలం బవిస్థి రుని, గాండీవంబును నమ్ముట లే తావె నీవు
పరులకడ నిట్లు పడుచుండ నగసి [illegible], [illegible] [illegible] నో యున్నవిన్న.
శా. [illegible] [illegible] [illegible]
[illegible] జూచియు [illegible] [illegible] [illegible] విను [illegible]
నున్న న్నన్న సజాతశత్రుఁడు [illegible] వారు [illegible]
సన్నల్ సేసిన నుంటిఁ గాని తెగువల్ నాగిసనే లేనిచోన్. 143
తే. వనిత! మనకు రాజ్యత్యాగమునకు నైన, ఖేదములు మఱి [illegible] దులతలలు దున్నిం
కునికి వ్యావయస్థితం బగు ఘోరశల్య, మై దహించెడు నాగాత్రమమదినంబు.
ఆ. ఎంతపాటు పడినయే నీవు ధర్మంబు, విడకు మెడఁదఁ గినుక విడుము పడఁతి
ధర్మవిద్వరిష్ఠు ధర్మనందను నింద, సేయఁ దగదు నీకుఁ జిత్తమందు. 145
క. నీమాడు గోడు వినినన్, బాయుదు రిల ధర్మసుతుఁడు ఫాల్గునుఁడుఁ గవల్
వే యేల వారు పోయిన, నాయొడలుం బోవు ననుచు నమ్ముమొ మెఱందన్.
వ. అని మఱియు నో దేవీ! యాపత్తు వచ్చినప్పుడ ధైర్యం బూఁదవలయు నాకర్ణింపుము
సీ. మును సుకన్యక చ్యవనునిఁ గూడి వనమందుఁ, బడరానిపాటులు పడియెఁ గాదె
వేయేండ్లవృద్ధైనవిభునితోఁ దొల్లి రూపవతి నాళాయని పడియెఁ గాదె
జనకనందిని పతి ననుసరించి యరణ్యమున మున్ను పెన్నగుల్ గొనియెఁ గాదె
తనకోరికల నెల్లఁ దఱిగి లోపాముద్ర, మగనితోఁ దొల్లిట నాగిలెఁ గాదె
తే. వెనుక సావిత్రి యమలోకమునకు నేగు, సత్యవంతునిఁ గూడదే సాధ్వు లెల్లఁ
బతులతోఁ గూడికష్టముల్ పడియుఁ దుదను, సౌఖ్యమందుట లెఱుఁగవే సాధ్వి నీవు
తే. కొన్నినాళ్లోర్చియుండు మో కొమ్మ నీవు, నట్లు సుఖయింతువు శ్రీమోద శాబ్దమిద్ది
కడచనిన వెన్క రాజ్ఞివై పుడమియందు, నమ్ము నామాటలను వృథ నాతి మఱియు.
తే. ఆర్తనైనా బాష్పమోచన మాచరించి, శోకసాగరపారంబుఁ గనఁగ
లేక తెగడితిఁ గాని లోకైకపూజ్యుఁ, డైనధర్మజుకడ [illegible] మగునె యొకఁడు.

వ.§అయ్యైనదానికి వగచినం బ్రయోజనంబు లే దది యట్లుండెఁ గాని ప్రకృతంబునకుం గడంగు మూర్ఖకేయి నాకుఁగా విరాటుండును గామించునో యని శంకించుచుండు నట్టిదానిభావం బెఱింగి మత్స్యాధిపుండగుసూతసంభవుండు కామమోహితుండై నన్నుం బట్టువఱుచుటయు నేను కోపించియుం గోపింపక నాపతులేవురుగంధర్వులు వారు మహాశూరులు [illegible] బడి నీవు నీప్రాణంబులం గోలుపోవువాఁడ వగుదు వుడుగు మేను కులశీలసమన్వితనై పరుల నంటనిపరమధర్మంబున నున్నదాన నన్నుఁ గామింపకు మనిన వాఁడు గర్వాంధుండై [illegible] యంబు నా [illegible] యుండు [illegible] యున్న వాఁడ నీ వెడమాట లింకం గట్టిపెట్టు మని యట్టహాసంబుఁ జేసిపోయె నప్పుడు [illegible] సుదేష్ణ [illegible] నన్నుఁ [illegible] బంచుటయు నే నెంతయో ప్రత్యాఖ్యానంబుఁ జేసియుఁ జేయునది లేక వానియింటికిం బోయిన వాఁడు నన్ను బలాత్కరించె నే నది విరాటున కెఱిఁగింపఁ గొలువుకూటంబునకుం బాఱుతెంచునంతలో వాఁడునుం గూడముట్టి విరాటుండును నీవును ధర్మజుండునుఁ దక్కునుంగలవారునుం జూచుచుండ నండు మిగిలి కాలం దాఁచి పడం ద్రోచెఁ గడమ యాలయు నీ వెఱింగనయదియ యని మఱియును. 151

సీ.†విరటుమఱంది నే ♦ వివిధసేవల కధినాథుఁడ నని కీచ♦కాధముండు
తగవు ధర్మంబును ♦ దప్పి యెప్పుడు నెడఁ, బరదారధనములఁ ♦ బడయఁ గోరుఁ
గడు [illegible] యును లేక ♦ కెఱటియై వర్తించు, కోపభావుఁడు వాఁడు ♦ పాప [illegible]
[illegible]రసింపఁబడెఁ గాన ♦ నే నగ్గమగుదునేఁ, దగ్గ కెగ్గతినైన ♦ దన్ని చంపు

తే. ధా[illegible] ♦ [illegible] భ
భార్యరక్షింపఁబడునే♦ప్రజ లగుచుండు, ప్రజల రక్షించుటది యాత్మ♦రక్షయగును.

తే. [illegible]
భార్య [illegible]

ఉ. శత్రునిబర్హణంబునకు ♦ జాలినధర్మమును లేమ ధారుణీ
క్షత్రియజాతికి విను ♦ కౌరవవంశశేఖర్య! నీవును
[illegible]
గా[illegible] ♦ [illegible] [illegible]

§ పట్టువఱుచు = నిర్బంధించు. † కఱటి = వంచకుఁడు.

శ్రీ

బాలాత్రిపురసుందర్యైనమః.

శ్రీకృష్ణభారతము

విరాటపర్వము—తృతీయాశ్వాసము.



కరుఁడై లోకంబులఁ
జేకొని రక్షించునట్టి శ్రీపరమేశున్
వాకుల నిడికొని కొలిచెద
మా కెపుడున్ శుభము లొసఁగ మనిహారమున్. 1

వ. అక్కథకుండు శౌనకాదిమహామునుల కిట్లనియె నట్లయిన వెనుక నైనకథాసంవిధానంబు చెప్పు మని యడిగిన జనమేజయునకు వైశంపాయనుం డిట్లనియె. 2

చ. అనుజులతోడ సూతసుతుఁ డిట్లు హతుండయి పోవ విన్నభూ
జను లెదివిస్మయాంబునఁ జెందుచుఁ బొంగుచుఁ జేర్మిఁ బెంపునన్
దనరఁగఁ జేయుచుండు బలదర్పసమన్వితుఁ డెట్లు సచ్చె నె
[illegible] 3

క. [illegible] సాధ్వికలం
నని విరాటునిపురముఁ దయి [illegible], వివిధదేశములందును వెల్లివిరిసె. 4

వ. అట్టియవసరంబున. 5

వేగులవారు పాండవులం గాంచి దుర్యోధనునికడకు వచ్చుట.

మ.*ధృతరాష్ట్రాత్మజుఁ డంపుచున్ బుతమిపై నెందుండిరో పాండవుల్
వెతకంగాఁ దగు నంచు వచ్చి యచట న్వీక్షింపఁగా రామి నో
డి తగన్ వేగులవారు గౌరవపురిన్ వెండిం జొచ్చి దుర్యోధనుం
బ్రతిపత్తిం గని పల్కి రిట్లు కృపభీష్మద్రోణముఖ్యుల్ విన్నన్. 6

సీ. అవధారు ధరణీధరాంచితపాదపీఠా! మహారాజ నీయానతిమెయిఁ
బాండవాన్వేషణపరతమైఁ మేము నానావనంబులు గిరుల్ నగరములును

---

* గౌరు — గజము.

గ్రామంబులుం గటకంబులు కొలంకులు, నదులు నదంబులు ♦ పొదలు గుహలు
దిరిగి చూచితి మెందు ♦ నరయరా రాపాండుపుత్రులు పాంచాలపుత్రికయును

తే, విను మొకవనంబునం దొకవింతచోట, వారి రథనేమిపథములు ♦ వఱల వాని
వెంటఁ బడి ద్వారకకుఁ బోయి ♦ వెదకి వెదకి, విసిగి వేసారి వచ్చితి ♦ మునురు చెదర.

శా. ఎందుం జూడఁగరాదు పాండవులు రా ♦ రెందేనియుం జచ్చిరే
యుందు ర్త్రైలోకచోట నుండిరను మా ♦ కూహింప రాకుండ రీ
చందంబుల్ వినిపింప వచ్చితి మిఁకన్ ♦ సంధింపఁగా నెద్ది మీ
యందుం దోఁచునొ తోఁచినట్లు సలుపన్ ♦ వ్యాపారముం జేయుఁడీ. 8

వ. మఱియు నొక్కవిశేషంబు విన్నవించెద మవధరింపుము. 9

ఉ. మున్ను త్రిగర్తయోధులను ♦ బోరఁ డపెట్టిన జెట్టి మత్స్యరా
జోన్నతి కెల్ల మూలము మహాఘనవిక్రముఁ డైనకీచకుం
డెన్నఁగ దేవయోను లఁట ♦ యెవ్వరొ చంపఁగఁ జచ్చె నొక్కరే
యన్నగరోపకంఠమున ♦ నంతఱితమ్ములతోడ వింటివే. 10

క. శత్రుపరాభవ మియ్యది, ధాత్రీశ్వరుమదికిఁ బ్రియము ♦ దనుపఁగ దయతోం
బాత్రిల నై వివరించితి, మాతను విడ నవల వలయు ♦ నాజ్ఞాపింపన్. 11

వ. అని చెప్పిన దుర్యోధనుండు గాంగేయ నక్షేపంబుఁ బట్టి వెను సభాసదులం గలయం
గనుంగొని యిట్లనియె. 12

ఆ. కార్యగతుల తెఱఁగు ♦ కలరూ పెఱుంగుట, దుర్ఘటంబు గానఁ ♦ దొడరి మీర
లెల్లఁ బాండుతనయు ♦ లెం దున్నవారొకో, యొకిఁగికొనఁగవలయు ♦ నెఱుఁగ గలిగి. 13

సీ. అజ్ఞాతచర్యను ♦ నైనదాయలసము, యాబ్దము గడచె నంత్యావశిష్ట
మాయింత యగునంత ♦ నైన నాశీఘ్రసీపవనంబు వారు రేచి పైఁ ♦ బడక పోవ
రెడరు పుట్టించు నట్టులేఁ గౌరవుల కట్టి, దవుఁ గానఁ దగ్గాట ♦ లరయ వలయు
నధికప్రయత్న మియ్యదనుచఁ గావించి, వారి నెఱింగిన ♦ వారమేని

తే, సత్యధర్మపరాయణస్వాంతు లైన, పాండవులు వెండి వనవాస ♦ మునుడ వలతు
ర ట్లగునయేని మాకు రాజ్యంబు నిస్సపత్నమయి దక్కఁగాదె నిర్ద్వంద్వ మగుచు.

కర్ణాదులు మరలఁ బాండవులన్ వెదకుటొప్ప దని చెప్పుట.

మ. అనినం గర్ణుఁడు పలుకె నిట్లు పృథివీశా! నెంతి గూఢుల్ విజ్ఞులై
చనుచారావళి రోయఁగాఁ బనుపు మాచారుల్ నిగూఢస్థితి

న్వనటం బొందెడుపాండునందనుల నానాదేశభాగంబులన్
వనులం గొండలఁ గొల్చకూటముల సర్వస్థానసంఘంబులన్. 15

క. రోయఁ దగునేర్పు పేర్పడ, నాయూఁవో ల్లెల్ల దాఁక నగపడుదురు కొం
తేయు లన దుస్ననేయుఁడు, పాయక యిట్లనుచుఁ బలికె భ్రాతకుఁ బ్రీతిన్. 16

శా. *పోలం గర్ణునిపల్కు వారి వెదకం బుచ్చం దగున్ వేగులన్
బోలం జూచి ధనం బొసంగుటకు నై పోషించి భాషించినన్
లీలం బాండవులం గ్రహింపఁ గల రాతె మ్మింతయున్ వారు శా
ర్దూలవ్యాఘ్రముఖంబులం బడి మృతిన్ బొందంగఁ బోకుండిరే. 17

వ. అంతం దత్త్వార్థదర్శి యగుద్రోణుం డిట్లనియె. 18

మ. కృతవిద్యాధనులున్ ధనుర్ధరులు నై కృత్తారిరాజుల్ మహో
న్నతతేజుల్ విజితేంద్రియుల్ నిరతభక్తియుల్ నానార్థధర్మవ్రతుల్
కృతహస్తుస్తుతు లార్యసమ్మతమతుల్ విజ్ఞుల్ విశేషజ్ఞులుం
గృతకృత్యుల్ కలితైకమత్యులు ధరిత్రిం జెందు లప్పాండవుల్. 19

తే. నీతిధర్మార్థతత్త్వజ్ఞుఁ డైనతండ్రి, ధర్మపథమునఁ బోవునాధర్మతనయు
నెల్లతమ్ములు తండ్రి నా నెఱిఁగి నడచ, గొలిచి నిరపాయగతి నుండ్రు తెలియ వింటె.

చ. ఒనరి విధేయులై యొకరి నొక్కరుఁ బాయక జాగరూకతం
దనరుచు నున్నవారల కెందం దలపోయఁగ నాము గాక, మెం
డననొ నిగూఢవృత్తి మెయిఁ బోయుచు నుందురు కాల మందునన్
ఘను లగు విప్రులం బసిచి కాంచఁగ నేఁ జూట పాడి పార్థులన్. 21

వ. అనిన విని ధర్మవిదుండు దేశకాలతత్త్వజ్ఞుండు నగుగాంగేయుండు కౌరవహితంబుఁ
గోరి కుంభసంభవుండు చెప్పినచొప్పు ననుసరించి యిట్లనియె. 22

సీ. సర్వసల్లక్షణసంపన్నులును సాధుసమ్మతాచారులును, నిత్యసత్యరతులు
శుచిసమన్వితులు సు[illegible], ధర్మ[illegible]రులు వి[illegible]లయును
లగుపాండవులు పొడవడఁగి యుండరు గాని, సముయపాలనమును సల్పుచుండ్రు
ధర్మతత్త్వజ్ఞుఁడు ధర్మజుఁ డెల్లరం, దండ్రివలెఁ గాచు ధర్మసరణి

ఆ. వేఱె కైన వారి వెదక శక్యము గాదు, నేగుపాండుమాట వినఁగ నేల
ద్రోహబుద్ధిఁ గాక తోఁచినగతి నిట్లు, నిజము పలికినాఁడ నేను వింటె. 23

క. వీరును వారలు నా కొకరీతి నైన సుయోధనుండ తెఱఁగనుగుట నే
నీరీతిఁ జెప్పుచుంటిని, వీరి బ్రేమించి కాదు వినుఁ డని మఱియున్. 24

* ఇందు వేగులకు ధన మిచ్చి గౌరవించుట కర్తవ్య మని చెప్పినాఁడు.

సీ. శ్రీ లొంది యుందురు ♦ చే టెఱుంగక జనుల్, ధర్మజుం డుండిన ♦ తావునందు
సత్యశౌచాదులు ♦ శాంతియు దాంతియు, నిలుచు ధర్మజుఁ డున్న ♦ నెలవునందు
శ్రుతులు శ్రుత్యర్థముల్ ♦ క్రతువులు వ్రతములు, నడచుధర్మజుఁ డొప్పు ♦ పుడమియందుఁ
బాఁడియుఁ బంటయుఁ ♦ బ్రిదయుచు సమవర్ష, మొనరును ధర్మజుం ♦ డున్నచోట
తే. తామడాంబరామలబాధ ♦ సన్నగిల్లు, ధర్మతత్పరతన్ విప్ర ♦ తతి చెలంగు
స్పర్శసుఖవాయువులు వీచు ♦ సంతతంబు, విజ్ఞుఁ డగుధర్మజుం డున్న ♦ విషయమందు.

వ. మఱియు ధృతియు దానము తుష్టియుఁ బుష్టియు బుద్ధియు క్షమ హ్రీ శ్రీ కీర్తి తేజము నార్జవము లోనగునవి గలదేశంబు ధర్మజునకు నివాసం బని తెలిసి వారిం దెలియం దగినవారిం బుచ్చి కర్జంబు దెనవాఁడవు క మ్మనినన్ దానికి సమ్మతించుచు శారద్వతుం డి ట్లనియె. 26

తే. ఎంత వోలెను నల్లవో ♦ శంతనసుతుఁ, డీవును చెప్పినమాట స ♦ హేతుక మయి
సముచితం బయి యున్నది ♦ సమయగుప్త,వృత్తి నుండిరి గదె పాండ ♦ వేయు లెల్ల. 27

ఉ. చచ్చిరి నాఁ దలం పెడఁదఁ ♦ జర్చకుఁ దే కలపాండవేయు లె
ల్లెచ్చట నుండిరో తెలియ ♦ ని ద్దగు వేగుల నంపు టొప్పు వా
రొచ్చెము సైపఁ జాలరు ని ♦ జోన్నతికై సమయాంతమందుఁ బై
వచ్చుట నిక్క మెట్లు నడు ♦ వం దలపోయుదువో సుయోధనా. 28

క. అరి ప్రాకృతుఁ డైనను మది, సిరిఁ గోరినరా జుపేక్ష ♦ సేయఁ దగవు గా
దరునము సెల్లదు చెల్లిన,బిరుదుమగల్ పాండుసుతుల ♦ పెంపన వలెనే. 29

చ. సమయము దీరఁ బాండవులు ♦ సంధికి వచ్చిన నిచ్చగించి నీ
సముదయమున్ బలంబు ధన ♦ సంపదయున్ గణియించి వారితో
సమరెనుసంధి చేసికొను ♦ నట్టిద లగ్గటు గాక వీఁక దం
డము నడపించు టొప్పు నను ♦ టల్ తగ దభ్యుదయంబుఁ గోరినన్. 30

తే. ఎఱిఁగి దేశము కాలము ♦ నెదిరిఁ దన్నుఁ, గోశబలవృద్ధిఁ దలపోసి ♦ కొంత కొంత
నీతి నడవఁగఁ జేసెడి ♦ భూతలపతి, కార్యసిద్ధి నెసంగు సౌ ♦ ఖ్యమును బడయు. 31

వ. అంతఁ ద్రిగర్తేశ్వరుం డగుసుశర్మ కర్ణునకుం గనుసన్న సేయుచు ధార్తరాష్ట్రున కి ట్లనియె. 32

సుశర్మ సుయోధనునితో విరాటునిపశుసమృద్ధిం దెలియ విన్నవించుట.

తే. మత్స్యసాల్వాదిసైన్యసం ♦ పత్తి దనరఁ, గీచకుం డున్నతడవలో ♦ గోచరించి
మున్ను పరిహరించెననుఁ జుట్టు ♦ ములనుదాను, వాఁడుగంధర్వనిహతుఁ డై ♦ నేఁడు సెల్లె.

ఉ. కీచకుఁ బుచ్చి మత్స్యుఁ డటు ♦ కింకిరిపాటునఁ జేటు దెచ్చె నా
రాచతికంపునేల కెడ ♦ రాఁజుచు నున్నది క్రోధవహ్ని నా
కీచన విన్కి నేన చని ♦ యేడ్తెఱఁ జూపుమ నెల్లమాత్స్యులక్
రాచి నశింపఁ జేసెద నరాతులగుండెలు తల్లడిల్లఁగన్. 34

వ. మఱియు మత్స్యదేశం బిపుడు ధనధాన్యసంపన్నం బై యున్నయది పాండవు లం
దున్న నుండవచ్చును గావున. 35

శా. సేనాధీశ్వరుఁ డైన కీచకుఁ డిలన్ ♦ జేటొంద మత్స్యేశ్వరుం
డానందం బఱి యున్నవాఁడు బలగర్వాతిరేకంబునన్ శ్రీవఁగా
నానేలం బడ నొప్పు నెల్లబలముల్ ♦ యోధోత్తముం డున్న నా
నానేకార్థములన్ గ్రహించుకొని గా ♦ నైనం దొడ్డ నిప్పట్టునన్. 36

చ. కొదుగక పాండవుల్ గురి బుద్ధిగొనంగ మిప్పు గణింప నొప్పు న
వ్వగమున దానిఁ దెత్తు మని ♦ వడ్డఁ బదీయుచమూసమూహముల్
నదమద మాతరింతము నతిం బులు నుండు మొదల్ సుఖంత ని
య్యాగి ప్రభుసమ్మతంబు యశాస ♦ నై బలములు కేగి సూతపుత్రా. 37

వ. అనిన గర్ణుండు సుశర్మవచనంబు లింత యొప్పవే యిత డు సెప్పిన ట్లిప్పుడ నేనలం
కాగ్నులవి పోవు టొప్పు యుక్త సుకృత ధర్మంబు గావృత్తి లై భీష్మద్రోణకృ
పాచార్యాదిగురువుల మతంబు గైకొని చెప్పిన తెఱంగున పాండవపౌరుషానిధాన
లై యున్నట్టు లై యునుకూలయోగంబు లై పాండవులకు నెమి పని యను దుర్యో
ధనుండు సుశర్మనుం బిలిచి యిట్లనియె. 38

సీ. ననుచుఁ జెప్పి పెద్దలతోడ నిది సెప్పి, మెచ్చించి వాహిని ♦ నొప్పఁ గూర్చి
మిప్పు త్రిగర్తుల ♦ నెల్లఁ గూడి సుశర్మ, మునుమున్ను నీటు పోల్ ♦ చనఁగ నొప్పు
మాకు మునలన్ సర్వజనసమన్వితులు నై పోవలయుఁ డని సంప్రతిష్ఠగాను
బలములన్ రెండు పాయలుగ నేసి యక్షిణోత్తరములం గోవులఁ ♦ గవుల వలయు

తే. ననిన నొకగాత మని యతం ♦ డట్ల చేసె, గృష్ణపక్షమిని త్రిగర్తపృథివిపతియు
నష్టమిని నెల్లకౌరవు ♦ లలబలముగ, బలంగముల గూడి చని గోవులను బట్ట.

వ. అట మత్స్యనగరంబునఁ బ్రచ్ఛన్నరూపంబుల నుండి విరాటునిపనులు సేయుచున్న
పాండవులు తమసమయాబ్దంబులు గడవ నెదిరి మని సంతసించుచుండి రవ్విరటుండును
గీచకుండు చచ్చిననాఁటంగోలెఁ బాండవు లని యెఱుంగకుండినను వారి నెంతయు
సంభావించుచుండె నంతఁ ద్రయోదశవర్షాంతిమదివసంబున. 40

సుశర్మ దక్షిణగోగ్రహణంబునకై వెడలుట.

చ. కురుపతిపంపునన్ బలము ♦ గొల్వఁ ద్రిగర్తవిభుండు విక్రమ
స్ఫురణము దిక్కులన్ విరియఁ ♦ బోయుచు నేపున వచ్చి హెచ్చునన్
విరటునివీటిదక్షిణపు ♦ వీథిని ముట్టడి వెట్టి గోవులన్
శరముల ముంచి గోగణముఁ ♦ జయ్యనఁ బట్టెను బట్టినంతటన్. 41

తే. గోపుఁ డొక్కఁడు రథమెక్కి ♦ గొబ్బునఁ జని, కంకభట్టాదులు సుమంత్రి ♦ గణము గొలువ
నిండుకొలువుండినవిరాట ♦ నృపతిఁ గాంచి, మ్రొక్కి యిట్లని పల్కెను ♦ వెక్కు వాడమ.

చ. వినుము త్రిగర్తభూవిభుఁడు ♦ వేలకువే లయి కాల్బలమూఁకలన్
గొని చనుదెంచి మించి మన ♦ ఘోషము లన్నియు ముట్టడించి మ
మ్మని నెదిరించి నొంచి సర ♦ యంబున గోవులఁ గొంచుఁబోయెడిన్
జనవర వాని నోర్చి పశు ♦ సంఘములన్ మరలింపు మిత్తఱిన్. 43

క. ఇంతకు దవుదవ్వులఁ జన, వింతల నంతలన యుండు ♦ నెల్లపసియు నీ
వింతన చని జనవర శ, త్రుంతుదుఁడవు గమ్ము జయము ♦ తో రమ్ము వడిన్. 44

వ. అనిన విరాటుం డుదరిపడి కోపాటోపదీపితుఁ డై సేనాగ్రయాయులం గలయఁ బరికించి చతురంగబలసన్నాహంబుఁ గావింపుఁ డని నియోగించుటయుం దన్నియోగంబున. 45

క. రాజులును రాజపుత్రులు, రాజితమణికాంచనాంబ ♦ రతనుత్రాణ
శ్రీజాతరుచి నెసంగుచుఁ, నాజికిఁ గయిసేసి కవిసి ♦ రానమయమునన్. 46

సీ. నృపతితమ్ముఁడు శతా ♦ నీకుఁడు కల్యాణ,పటలమ్ము వజ్రక ♦ వచముఁ దొడిగె
నతనితమ్ముఁడు మది ♦ రాక్షుఁడు శతసూర్య,శతబిందుయుతకవ ♦ చంబుఁ దొడిగెఁ
దదనుజన్ముఁడు సూర్య ♦ దత్తుఁడు సూర్యప్ర,భం బొల్చువజ్రవ ♦ ర్మంబుఁ దొడిగె
విరటునగ్రసుతుండు ♦ వీరుఁడు శంఖుఁ డా,యసగర్భ మగుజిరా ♦ సెసఁగఁ దొడిగెఁ

తే. దక్కనుం గలయోధులు ♦ నుక్కు మిగిలి, దృఢతనుత్రాణములు దాల్చి ♦ ధృతిదలిర్ప
నాయుధంబులఁ గై సేసి ♦ హయగజరథ,ముల నధిష్ఠించి కదలిరి ♦ కల నొనర్ప. 47

మ. *విరటుండున్ శతసూర్యచంద్రసమదీ ♦ ప్తిభ్రాజితం బై సస్వ
ర్ణరథం బెక్కి సువర్ణకంకటకవ ♦ ర్యం బొప్ప మైఁ దాల్చి భా
స్వరకాంతిం దగుకేతు వెత్తి యనికిన్ ♦ సన్నద్ధుఁ డయ్యె న్నిరం
తరసేనాసముదాయ మెల్లకడలం ♦ దన్నంటి సేవింపఁగన్. 48

---

* కంకటము = కవచము.

వ. అట్లు సన్నద్ధుండై యోద్ధుకాముం డై నమత్స్యభూవల్లభుండు జఘన్యజుం డగుశతానీకుం బిలిచి కంకవల్లవదామగ్రంథితంత్రీపాలురును వీరలక్షణలక్షితు లగుమహాపురుషు లాలంబునకుం జాలి యుండుదురు కావున వారికిని దనుత్రాణశిరస్త్రాయుధరథాదు లొసంగునది యనిన నతం డౌ నని చెప్పినట్లు చేసిన ధర్మజభీమనకులసహదేవులును గవచంబులు దొడిగి సాయుధపాణులై సారథిసముపేతరథంబు లధిష్ఠించి.

మ. మదమాతంగసమున్నతాంగులు భీమప్రోజ్జ్వలాకారభూతుల్
త్రిదశప్రస్తుతదివ్యతేజులు సమిద్ధీరుల్ ధృతోగ్రాయుధుల్
కదనంబుం బొనరింప నల్వురును వేడ్కం జేసి భూపాలునిం
గదియ న్వచ్చిరి పెంచి మెచ్చఁగ జనుల్ గౌతూహలప్రక్రియన్. 50

వ. ఇట్లు సన్నద్ధులై యెనిమిదివేలరథంబులును బదివేలయేనుంగులు నలువదివేల గుఱ్ఱంబులును వేనవేలు కాల్బలంబులునుం గలిగి మహోన్నతం బైనమత్స్యమహీజాని సైన్యం బంతయు నేకముఖం బై గోవర్గంబు సనినమార్గంబు నట్టి చనిచని సాయంసమయంబునఁ ద్రిగర్తసేనం గూడుకొట్టినట్టియెడ నుభయసైన్యంబులును దైన్యంబు దక్కి యొక్కుమ్మడిం బరాక్రమంబున నొక్కుమ్మడిం గవిసి కోల్తల సేసె నప్పు డాశ్వికు లాశ్వికులును హస్తిపకులు హస్తిపకులును రథికులు రథికులును బత్తులు బత్తులును దాఁకి వీఁకం బోరినపోరు ఘోరం బయ్యె నయ్యెడ. 51

మత్స్యత్రిగర్తసేనల ద్వంద్వయుద్ధము.

తే. ఇట్లుభయసేనలుం దాఁకి యెంతయేని, వీఁక నార్చుచుఁ బేర్చుచు లోకభీక
రముగ నేయుచు వ్రేయుచు రణము సేయ, నయ్యె నయ్యది దేవాసురాహవ మన.

చ. అరదములు చక్రముల్ విఱుగ నచ్చు లిలం బడి నుగ్గునూచ మా
వరదములున్ గళంబు లగుచుం గళము ల్గలఘోటకంబులున్
శిరములుఁ గాళ్లుఁ జేతులును జెక్కులు ముక్కులు గాఁగఁ దెగిన న్
ధరఁ గయిసేయుసారథులు దారుగఁ బోరి రటన్ రథీశ్వరుల్. 53

తే. భిదురములఁ గూలుకొండలపిండువోలెఁ, దుండములుఁ గండములుఁ గాళ్లుఁ దునుకలగుట
భూరిదంతులు తెగి పడి భూమిఁ గప్పె, హస్తిపకులొండొరులు పోరునవసరమున. 54

క. ఉరుహేషల గురుధారలఁ, బరువళ్లం ద్రొక్కుతురగపంక్తు లవును చె
చ్చెరఁ గుప్పఁగూలె వినమే, ధరలో నత్యుగ్రవృష్టిపతనహేతు వనన్. 55

క. పిడుగులపిల్లలో యనఁ, గడిమిం బగవారియందుఁ గనఁబడి వడిన్
గమఁ బోరి పోరి చచ్చిరి, పుడమిం బడి పెక్కుభటులు పొడిపొడి యగుచున్.

చ. తెగువ నొగల్ గొనగల్ గలిపి • తేరిపయిం బడి శత్రుఁ బట్టువా
రొగి రథచోదకుండు వడ • నొక్కఁడు దా మరదంబు దోలుచున్
బగఱఁ బడల్పడన్ సలుపు•వారును దేర్చెడ వాలుఁ బల్కుచున్
దిగి కొంద ఱుగ్గునూచముగ • ద్వేషులఁ జేసెడువారునై రటన్. 57

చ. ఒకఁ డొకఁ డంటి మండుచుఁ • నొక్కఁడ యొక్కనిఁ జెక్కుమంది వీఁ
గిక పడియుండ మస్తకము • కత్తిమొనల్ పడగల్ ధనుస్సులున్
మొకములు మొగ్గఁ గొమ్మలును • ముక్కలు ముక్కలుగా నొనర్చి యొ
స్పకఁ గనుకట్టివై యలరె • నెక్కడి బాణము లద్భుతంబులన్. 58

వ. ఇట్లీరువాగులుం గదిసి తోమరభిండివాల పరిఘ పట్టిస ముసల ముద్గర గదా కుంత కరవాలాదిసాధనంబుల నొక్క పెట్టునం జుట్టుముట్టి తెట్టెలు గట్టునట్లు కొట్టుకొనుచుఁ గేక లనేకంబులు నాకంబు ముట్ట నట్టహాసంబులు బిట్టడర నసాధారణవిక్రమక్రమంబునం బోరం దొడంగి రప్పుడు. 59

సీ. చతురంగవాహినీ•చలనసంభూత, సిభృతపరాగంబు • నింగిఁ గప్పె
సాంద్రసంతమసాతి•సంవృతంబగు నింగి, నిల లేక విహగముల్ • నేలఁ గూలె
వరధనుర్ధరనిరం•తరము క్తరుక్మపు, ఙ్ఖశరాళిదీప్తి ది•క్సమితి నించెఁ
దచ్ఛరాళిచ్ఛటఁ • దగఁ గప్పు వడి రవి, పెనుచీఁకటి నాఁ గను•పింపఁ డయ్యె
తే. నప్పు డిరువాగులను మొనఁ•గూరి వడియు, నెవరు నే కేలు దాఁకి • కడిమి మెఱయఁ
బాహుపట్టసముసలము•ద్గరగదాసి, తోమరాసులు వ్యాపించి • తొడరి రనికి. 60

వ. అట్టిసంకులసమరంబునఁ దెగిన మస్తకంబులును బడిన కబంధంబులును ద్రెస్సిన భుజంబులును విఱిగిన రథంబులును దెగ్గిన మొసంగులును గూలిన గుఱ్ఱంబులును సమరాంగణంబు నిండి కొండలవలె నుప్పరంగా నయ్యె నయ్యెడ నయ్యెడఁ జూచినను బెదవులు తెగి ముక్కులు పోయి చొక్కులు ముక్కలయి పిక్కలు చెడి నడుములు విఱిగి నాలుకలు వెలికి వ్రేలి శిరంబులు చితికి కరంబు లూడ పదంబులు చెదరి గుండె లవిసి మొండెంబులై శవంబులు శతసహస్రంబులై నిండిన భండనాంగణంబు భయానకరసంబున కాలవాలం బయ్యె నయ్యెడ. 61

మ. మదిరాక్షుండును సూర్యదత్తుఁడు నసా•మాన్యస్థితిం దోడ్పడన్
గదనంబందుఁ ద్రిగర్తసైన్యము గలం•గం బో శతానీకుఁ డ
భ్యుదయంబుం గొని కూర్చి స్యందనశతం • బోలిన్ విశాలాక్షుఁడున్
జిదురుల్ సేసెను నాల్గునూర్ల రథముల్ • చేవాఁడిఁ జూపించుచున్. 62

వ. అట్టిసమయంబున. 63

— విరాటుఁడు సుశర్మపైఁ దనరథంబు తోలించి పోరుట. —

మ. విరటుం డుద్ధతుఁడై రణాంగణమునన్ ♦ వీర్యం బవార్యంబుగాఁ
బరివర్తించుచు నైదునూఱురథముల్ ♦ భగ్నంబుగాఁ జేసి త
ద్ధరణిం గూలఁగ నేసె సప్తశతరథ్యవ్రాతముల్ వైరిభీ
కరుఁడై మేలుపసిమిచ్చు బలుగుఱ్ఱముల ♦ గైవాలముల్ సేయఁగన్. 64

చ. అతులపరాక్రమంబున మహావలయాపరిష్వంగము నందరి
క్షితిధరమో యనన్ వెలసెఁ ♦ జెలఁగి విరాటునిమీఁద నుట్టి మేటియై
యతిరథులన్ మహారథులఁ ♦ నాకయుదుండఁగఁ జట్టి త్రుంచి మిం
చి తగునడిన్ సుశర్మయును ♦ జిత్రగతిన్ నడపించెఁ దేరుగన్. 65

క. తనపై వచ్చుసుశర్మునిఁ, గని కనుకనిఁ గ్రోధించి యుఁ ♦ దవిసి బిరుసుముగన్
ఘనభుజులు వారు గోత్రంబులు నృషభములట్లు తాఁకి ♦ పోరిరి వీఁకన్. 66

శా. *కాలాబ్దంబులు కాండకాండములవలెన్ ♦ గాండావలిన్ ముంచుచుం
దూలం బాఱఁగ నేయుచున్ రథికనాథుల్ వారు ఘోరింబుగా
నాలంబుం బొనరించి రప్డు మత్స్యాధీశుఁ డీల్గిదు రౌ
వాలుందూపుల నేసి నొంచె రిపువిద్వద్యాంత్రగ త్రైశ్వరున్. 67

ఆ. అంతఁ గోపకైదు ♦ నైదు నారాచముల్, నడప వడి సుశర్మ వారువముల
నాలుగింటి నేలఁ ♦ గూలంగ నమ్మత్స్యపాలుఁ జేసి సమరకేళి సలిపె. 68

క. ఆశుగములు పల్లిటిమునఁ, బాఱఁగ నేసి నొంచి ♦ సరిఁగొని త్రిగ
ర్తేశుం డశ్వంబులఁ బడ, వాతమ్ముల్ల తూఁకి ♦ నేర్పుసూపెన్. 69

తే. అంతఁ బరువడిగుయోధులు ♦ యుద్దడయొకి, మగ్గలంబగు నిర్వ నమహాహవంబు
సల్లె ధూళిరాజం బుప్పతిల్లి భమునఁ, గప్పఁ జీకటిక్రొవ్వు ♦ గాఁగఁ నపుడు. 70

వ. గాఢాంధకారంబు వంచేసి చేయునది లేక యుభయబలంబులయోధులు నొక్కయుడుగా
రతమాత్రి మహాయోధనంబు నాలించి చూచుచుండి రంతఁ గొంతనడిచి. 71

చ. ‡చివ్వకుఁ గాలుద్రవ్వుచును ♦ జీఁకటిఁ జేర్చునట్టునన్నైన్యముల్
త్రెవ్వనిసంతనంబునను ♦ దేరెసుతీరున నంధకారమున్
గవ్వ వెలుంగఁ జేయుచు జగంబుదయించె శశాంకుఁ డంతటన్
గొంత్రివృష యోధు లాలమునకున్ మొనకట్టిరి వెండి దండిమై. 72

---

* కాండము = జలము, సమూహము, బాణము. ‡ కవ్వు = అపహరించు.

వ. అంత. 73

శా.*త్రైగర్తుండు సహానుజుండయి రథ•వ్రాతంబుతో హెచ్చి బా
హాగర్వంబున వచ్చి చుట్టుకొని మ•త్స్యాధీశుసైన్యంబులన్
వేగోన్ముక్తశరావళిం బొదివి దో•ర్వీర్యంబునం దోఁగుచున్
నాగంబుల్ కమలాకరంబులఁ బలెన్ • గాలించి తూలించియున్. 74

తే. రథములను డిగ్గి గుదెల గ•ర్వమునఁ దాల్చి, పెల్చ సేనాముఖం బెల్లఁ • బెల్లగిల్ల
నేసి వా రిర్వురున్ మత్స్య•పృథ్వినాథుఁ, గదిసి విరథునిఁ గావించి • రద నెఱింగి. 75

వ. త్రిగర్తేశ్వరుం డిట్లు విరథుండై వీతమనోరథుం డైన విరటునిం గాముకుండు తరుణిం
బలెం బట్టి స్వరథంబునం బెట్టుకొని వానిబలంబు లెల్ల వెఱచఱచి పఱువఁ దానును
సరయంబున గవ్యంబులఁ దోలుకొని పోవఁ జొచ్చె నట్టిసమయంబున యుధిష్ఠిరుండు
భీమసేనుం గాంచి యిట్లనియె. 76

ధర్మరాజు సుశర్మమీఁదికి భీముం బుచ్చుట.

చ.‡ఘనభుజ! కంటివే విరటుఁ • గైకొనిపోయెను నాత్రిగర్తభూ
జనపతి వేగ నీ వెయిది • శత్రువశంబున నున్నవానిని
బనుగొని తోడితె మ్మిపుడు • ప్రత్యుపకారముగాఁ దలంచుచున్
మనల భరించె నీతఁ డని • మానసముం దగుధర్మబుద్ధిమై. 77

ఆ. అనుడు భీమసేనుఁ డనియె దేవరశాసనంబుఁ జేసి మత్స్య•నాథు నిటకుఁ
దెత్తుఁ జూచుచుండుఁ • డిత్తఱి నీవును, గవలు నునుచుఁ గడఁగి • కదు రయమున. 78

చ. గదవలె నున్నయున్నగముఁ • గైకొని మొత్తెద శత్రుసంహతిం
ద్రిదశులు వచ్చినన్ విరటుఁ • దెచ్చెద నంచుఁ గుజంబుఁ జూచుచున్
మదగజమట్టు లున్నఁ గని • మానుము సాహస మీద్రుమమ్మునన్
గదనము సేయుదేని నినుఁ • గన్గొన కుందురె భీముఁ గా జనుల్. 79

తే. వల దమానుషకృత్యము • వలయునేని, కత్తినిం గాని గొడ్డలిఁ • గాని విల్లుఁ
గాని కైకొని మానుష•కర్మమునకుఁ, బూని విరటుని విడిపింపఁ • బోలు నీకు. 80

వ. నీ కిక్కవలుం జక్రరక్షకు లయ్యెద రనిన నతం డాఁగాత మని సన్నద్ధుండై కార్ము
కంబుఁ గొని తేరెక్కి త్రిగర్తసైన్యంబుదిక్కు మొగంబై చని సజలజలదంబువలె
శరవర్షంబుఁ గురియుచు నిలు నిలు మని సుశర్మ నదలించుటయు నాతండు కాలాం

* నాగము = గజము. ‡ పటుగాఁడు = దృఢుఁడు.

తనయమోహమునం దై గండుమిగిలి యున్నవానిం జూచి సంభ్రమింపక ధనుర్ధరుండై
తమ్ములతోఁ దమరథంబు లెల్ల మరలించి మోహరించె నంత. 81

చ. విరటుఁడు చూచుచుండ భుజవిక్రమ మేర్పడ మారుతాత్మజుం
డరనిమిషంబులోన గుదె హస్తములం దమరించి త్రుంచె న
ప్పరదములం గజంబుల హయంబులఁ బత్తుల వేనవేలుగా
నరయఁగ నయ్యె నయ్యవని యంతయు వింతగఁ బీనుఁగెంట యై. 82

క. ఆకరణి నిజబలంబులు, చీకాకు పడంగఁ జూచి చీఁదఱ రేఁగన్
వీఁక మెయిఁ ద్రిగర్తేశుం, డాకర్ణాకృష్టచాపుఁ డై రథసమునన్. 83

క. చిందఱవందఱ సేయుచు, నందఱకుం జాలి యొక్కఁ డాహవకేళిన్
గ్రందుకొని వాఁడిశరముల, వందలు వందలుగ వేసి వడి నూఁపె ననిన్. 84

వ. అంత నకులసహదేవులతో యుధిష్ఠిరుండు భీమసేనునకున్ బాసట యై దివ్యాస్త్రం
బులు వఱపె నపుడు విరాటపుత్రుం డగుశంఖుండు సేనలం బురికొల్పుకొని త్రిగర్త
సేనం దాఁకుదెంచె నాసమయంబున.- 85

పాండవులు సుశర్మ నోడించి విరాటుని విడిపించుట.

సీ. నదమద మొనరించెఁ బదినూర్లయోధుల, దివ్యాస్త్రసమితి యుధిష్ఠిరుండు
పీచ మడఁచె నేనువేలరథికముఖ్యు,లను బట్టి నెట్టన ననిలసుతుఁడు
నుఱుమాడె వడి నేనునూర్లపోటరులను, వెలుఁగుతూపుల మాద్రిపెద్దకొడుకు
పరిమార్చె మున్నూర్లపరవాహినీశుల, నుద్దవిడిం గొంతిముద్దుబిడ్డ

ఆ. మఱి యుధిష్ఠిరుండు మార్గణజాలంబుఁ, బఱపి పగతు రెల్ల బడలు వడఁగ
నేయుచున్ సుశర్మ నెదిరించిన నతండు, నతని నెదిరి పోరె నతిరయమున. 86

చ. పిడుగుల కీడువచ్చు కను వేఁడిమిఁ జూపెడువాఁడితూపులన్
గడఁగి సుశర్మ బీతు విడి కయ్యము సేయుచుఁ బాండవేయునిన్
వడి వడి నేసి తొమ్మిదిట వానిహయమ్ముల నేసి నాల్గిటన్
బుడమి చలింప బిట్టడరెఁ జోటరు లెల్లరు మేలు మేల నన్. 87

ఆ. *అంత నాశుకారి యైనవృకోదరుఁ, డట్టె వచ్చి వానియశ్వములను
మడపి సూతు నేలఁ బడ నేసి పృష్ఠగో,పులను గూల్చెఁ జెల్చె ముఱుకుగములు. 8

వ. అపుడు విరాటునిచక్రరక్షకుండు మదిరాక్షుం డనువాఁడు విరథుం డై నసుశర్మపై
వేఁడిబాణంబు లడరించి నొంచె నంతఁ ద్రిగర్తేశ్వరుండు. 89

---

* పృష్ఠగోపులు = చక్రరక్షకులు.

మ. విరథుండున్ విగతాయుధుండు నగుచున్ ♦ విత్రస్తుఁ డై డిగ్గి తే
రరయన్ శత్రులు పాఱెఁ బాఱెనతఁడున్ ♦ హాహారవం బేర్పడన్
విరటుం డుర్విఁ గదఁ బూని తేరు డిగి వెంటన్వెంటం బడెన్ వృద్ధుఁ డ
య్యు రయంబుం గొని పోవునప్పు తరుణుండో నాఁగ నూహింపఁ నై. 90

వ. అట్టియెడ వృకోదరుం డెలుం గెత్తి సుశర్మం బిలిచి యి ట్లనియె. 91

చ.*మఱలుము రాజపుత్ర! యభిమానము మానము వీటఁబుచ్చి యి
త్తెఱఁగున నెల్లరుం గనఁగఁ ♦ దెంపరి వై పఱవంగ నెంతు వే
యొఱుఁగవె మున్ను గంపసిడి ♦ యిట్టిది గాదని యింతమాత్రపుం
గఱదలకే విరాటుపసి ♦ గైకొన వచ్చితి విప్పు డింపునన్. 92

వ. అని తన్నుం దాఁక నాడు నత్తిహాసపుమాట లెల్ల విని త్రిగర్తేశ్వరుం డొల్లఁబోయి భీమునివలనం జూచి నిలు నిలు మని వెడవెడం బలుకుచున్నం గని భీముండు భీముండో యను మండి రథంబు డిగ్గిన డిగ్గినయతికి వానిదిక్కు మొగంబై పఱచి వచ్చుటయు నతం డతనిసంరంభం బెఱింగి తలఁగనిసంభ్రమంబునం బాణంబులమీఁది ప్రీతిం జేసి వాసి చెడి మగుడఁ బలాయమానుం డయ్యె నయ్యెడ మారుతాత్మజుం డును మృగేంద్రుండు క్షుద్రమృగంబునుం బోలె లీలమెయి నెయిది వానిం గూడముట్టె.

తే. ఆత్రిగర్తేశు నొడలు చయ్యన బిగ్గి, యార్చి పట్టి త్రోచి నేలపై ♦ నిట్టు నట్టుఁ
బొర్లఁ ద్రొల్లించి మోఁదెఁ గ్రోల్లఁ ♦ [illegible] కట్టు పెకలించి లీలమై ♦ గా మ్రుచ్చిట్టి

మత్తకోకిలము.‡ వప్రహారములం బరీక్షితుఁ డై ♦ త్రిగర్తవిభుండు మూ
ర్ఛాప్రసక్తి మునింగె నంతట ♦ సాధ్వసాతిశయంబునన్
స్వప్రభావము వీడి యూడలి ♦ బాడె [illegible]
వప్రమందున నుండి తోఁచిన ♦ ప్రస్తరప్రకరం బనన్. 95

ఆ. పాండుపుత్రు లట్లు ♦ భంగపాటున [illegible] త్రిగర్తనాథు నొడిసి ♦ గోధనంబు
దేఁకువ [illegible] ♦ తెచ్చిరి విరటునకు, నెగులు వీడి చేతు ♦ దగిలి పొగడ. 96

వ. అంత భీమసేనుం డెల్లరు వినుచుండ వీనిం బాణంబులతోఁ బోనిచ్చుట నామతంబు గాదైనఁ గరుణాయుం డగు రాజునాజ్ఞ మెట్లుం గునో యని త్రిగర్తుని మెడ వట్టి నెట్టనం

* గంపసిడి గాలపుసిడి అని రెండువిధములు.
గంపసిడి = పూర్వము గ్రామదేవతలయుత్సవములందు నొక పెద్దకొయ్యం బాతి దాని కడ్డముగా నొక కఱ్ఱచివర గంప గట్టి దానిలో మనుష్యునిం గూరుచుండఁ బెట్టి త్రిప్పుదురు.
గాలపుసిడి — శూలమును మనుజునివీఁపునఁ గ్రుచ్చి త్రిప్పుదురు. ఇది మంచిదైనది కాదని యభిప్రాయము; కఱద = బుద్ధి. ‡ వప్రము = కొండనెత్తము, ప్రస్తరము = ఱాయి.

గెంటి వివశుం డగు సుశర్మను రథంబుపైఁ బెట్టుకొని రణరంగంబున విరాటసహితుండై యున్నధర్మనందనునకుం జూపిన నతం డతనిం దిలకించి నల్లవా మేమును మావాక్యంబులునుం బ్రమాణంబ యేని భయార్తుం డగువీని విడిచిపుచ్చుము వీఁడు విరాటదాసుం డయ్యె ననిన భీమసేనుండు సుశర్మం జూచి యి ట్లనియె. 97

—♦ ధర్మరాజు సుశర్మను విడిపించుట. ♦—

చ. బ్రదుకఁ దలంచితేని యిఁక వి♦రాటునిదాసుఁడ నే నటంచు నే
చదురునయందునుం బలుకఁ ♦ జాలితివే నిదె నిన్ను వీడుతుం
గదనమునందు నోటమిని ♦ గాంచినవారికి నిట్లు సేయుటల్
పొదలెడు నంచుఁ దా విడిచి♦పుచ్చె వృకోదరుఁ డాత్రిగర్తునిన్. 98

వ. *యుధిష్ఠిరుండును సుశర్మం బిలిచి నీవు నానావచనంబుల జేసి దాస్యంబు నొంది విముక్తుండ వైతివి పొమ్మింక నెప్పుడు నిట్లు సేయక బుద్ధిమంతుండ వై యుండు మని బోధించి పుచ్చిన వాఁడును వ్రీడితుండై శేటమోము వడ విరాటునకు మ్రొక్కి చక్కటిం బోయె నంతఁ గౌంతేయులును విరాటుం గూడి యట నారేయి వేగించుచుండి రవ్వుడు విరాటుండు మానధను లగుపాండవేయుల మానధనప్రదానంబున మన్నించుచు ని ట్లనియె. 99

శా. ‡శూరాగ్రేసరులార మీమగటిమిన్ శోభింపఁగా నున్న నే
సీరితిం గొమరొప్ప నైతిని మదీ♦యోద్ధారముల్ మీవియే
మీరే మత్స్యధరాధినాథులరు మి♦మ్మే మేము సేవించుచున్
బారం బందెద మన్న వారు విరటున్ ♦ భాషించి రర్చించుచున్. 100

తే. †దేవ నీమాటయే మాఁట ♦ దీన మేము, సంతసించితి మెంతయు ♦ స్వాంతమందు
నీవు ముఖ్యుఁడ వైతి విం♦దే సమస్త, మింతకన్నను మాకు ల♦గ్గేది చెపుమ. 101

వ. అనుటయు నతం డంతం బోక కౌంతేయాగ్రజుని పై దృష్టి నిగిడించి యి ట్లనియె. 102

చ. బ్రతికితి మేము నాప్రజయుఁ ♦ బండితవర్య భవత్ప్రసాదపా
త్రతముఁడ నౌట నీ కిదె క♦రమ్ములు మోడ్చెద మత్స్యరాజ వై
సతతము నన్ను నాధనము ♦ సాఁకుము గైకొని కాదు నాక నా
నతఁడు విరాటుదిక్కు మొగ ♦ మై పచియించెఁ బ్రియంబు నెంచుచున్. 103

క. ఇచ్చెద ననుచుం బ్రేముడి, హెచ్చఁగ నీయనినమాట♦యే ప్రీతిద మై
వచ్చెను నా కేటికి నీ, వచ్చు మ్మగుకీర్తి రాజ ♦ వై యేలు మిలన్. 104

---

* శేటమోము = దీనవదనము లేక తలవంపు; ‡ పారంబందెదము = అనఁగా కృతార్థులమయ్యెదమని యభిప్రాయము; † మాఁట = సొమ్ముమాఁట యని గ్రహించునది;

వ. శీఘ్రజంఘాలురం బుచ్చి నీవిజయంబు వీటం జాటింపం బంపు మనిన నతం డొం
డొక దూతలం బిలువ నంచి వారి కిట్లనియె. 105

తే. వేగఁ జని వీటఁ జాటుఁడు ♦విజయ మెల్ల, వాద్యములు మ్రోయఁ జేయుఁడు ♦వారవనిత
లెల్లఁ గై సేసి యెదురు రా ♦ నెఱుఁగఁ జెప్పుఁ, డారతులు వట్టఁ గన్నెల ♦ ననుపుఁ డీరు.

కౌరవు లుత్తరగోగ్రహణము చేయుట.

వ. అని యానతిచ్చిన నౌఁగాత మని వా రట్లు గావించి రంత మరునాఁ డరుణోదయం
బున నట దుర్యోధనుండు భీష్మద్రోణకృపాశ్వత్థామకర్ణసౌబలదుశ్శాసనవివింశతివికర్ణ
చిత్రసేనదుర్ముఖదుస్సహప్రభృతు లైనమహారథులతోడం గూడి నానావిధసేనాపరి
వారపరివృతుం డై దాడి వెడలి విరాటునుత్తరమత్స్యభూములకుం జని రథాశ్వగజా
దులతో విరాటునఱువదివేలగోవుల సరికట్టి చుట్టుముట్టి పట్టి గోపాలుర నెల్ల నొల్లఁ
బోఁ గొట్టినం దిట్టచెడి గోపాధ్యక్షుండు భయగ్రస్తుం డై పరిక్రోశించుచు రథం బధి
ష్ఠించి సరయంబునం బఱచి పురప్రవేశంబుఁ జేసి రాజభవనంబుకడ రథంబు డిగ్గి లోని
కిం జని యట భూమింజయుం గని వినయంబున ని ట్లనియె. 107

ఉ. *కౌరవు లేగుదెంచి భుజ♦గర్వసముద్ధతు లై రయంబునన్
భూరిబలంబుతోడ మన♦భూముల గోష్ఠము లాక్రమించి యం
పార నదల్చి గోపకుల ♦ నందఱ షష్టిసహస్రసంఖ్యకున్
వారనిగోగణంబులను ♦ బట్టిరి వింటివె వంశవర్ధనా. 108

ఉ. †నరనాథుండు సభాసదుల్ వినఁగ ని ♦ న్వర్ణించు నెల్లప్డు నా
వరపుత్రుండు కులోద్భవుం డతనికిం ♦ బాహాబలప్రౌఢిమన్
సరితూఁగం దగువాఁడు లేఁ డెవఁ డనిన్ ♦ న న్బోలు నం చోగుణో
త్తర మీతండ్రినుడుల్ యథార్థములు గా ♦ దస్యూద్ధతిం బాపుమా. 109

ఉ. పాండవులందు నర్జునుని♦భంగి వెలుంగుదు మాత్స్యులందు నీ
కొండుకు సాటి రారు గజ♦యూథపుఁడట్టులు గండుమీఱి మా
ర్తాండకరప్రచారమున ♦ క డ్డగునట్లు శరంబు లేయుచుం
జెండి కురుప్రవీరులను ♦ జేర మరల్పుము గోగణంబులన్. 110

చ. పొసరెడు తెల్లగుఱ్ఱములఁ ♦ బూన్చిన తేరున సింహకేతనం
బొనరిచి యెక్కి పాశపర♦మోపథమై తగునారి మ్రోయ న

* వారని = తగ్గని యని లక్షణార్థము;
† దస్యూద్ధతి = శత్రువులయౌద్ధత్యము.

య్యనిమొన రుక్మపుంఖముల ◆ నైనశితాశుగముల్ జ్వలింపఁగన్
దనుజుల నింద్రుకుంబలెను ◆ దాయల నోర్చి యశంబు నొందుమా. 111

క. నీవ గతి విషయవాసుల, కీవేళన్ రాజపుత్ర! ◆ యెయిదుము వే వే
గోవుల మరలింపుము లె, మ్మావలఁ బరువంబు సెడిన ◆ దగు నలసతమై. 112

వ. అని గోపాధ్యక్షుం డంతఃపురంబునఁ గాంతాజనసమక్షంబునఁ దన్నగ్గించుచుం జెప్పిన విని యుప్పొంగుచు నుత్తరుం డాత్మశ్లాఘాపరాయణుం డై పరిజనంబులం గాంచి యి ట్లనియె. 113

ఉత్తరుఁడు గోవుల మరల్పఁ బో నెంచుట.

మ.*బలి యుంచుం బ్రజ లెంచఁ గౌరవచమూ◆వారమ్ముల న్నొంచి గో
వుల నెల్లన్ మరలించి వత్తు నిపు డే◆పుం జూపి సారథ్యమున్
సలుపం జాలినసాది యున్న హయశా◆స్త్రజ్ఞున్ విచారింపుఁడా
నెలలో నైనమహాహవంబునఁ దెగెన్ ◆ నే నెంచుచూసుం డిటన్. 114

ఉ. సారథి చిక్కనేని రథ◆సం బెసఁగన్ రథ మెక్కి పోయి య
క్కౌరవవాహినిం దఱిసి ◆ గండరగండఁడ నై వడిన్ సునా
సీరుఁడు దైత్యులం బలె న◆శింపఁగఁ జేయన ద్రోణభీష్ములున్
గౌరవనాథుఁడుం గృపుఁడుఁ ◆ గర్ణుఁడు లోనగువారు లెక్కయే. 115

తే. ఎవ్వరును లేనిసమయంబు ◆ నెఱిఁగి వచ్చి, వారు గోవులఁ బట్టి రా◆పట్టునపుడు
నే నచోటు నుంటినే నట్టు ◆ కాన నగునా, కడచనినదానికేటికి ◆ ట్లడలుగుచువ.

చ.†కురువరు లేగుడెంచి రని ◆ కొంచెము గా దిపు డెల్లవారు న
న్నరయుచు నుండఁ డర్జునుఁడ ◆ యనా నని శత్రులు సంభ్రమింప నేఁ
బోరిఁబోరిఁ దాఁకి వీఁకమెయిఁ ◆ బోయి జయంబును బొంది వత్తు న
త్వరమునఁ దెత్తు నాల నని ◆ పల్కను గుల్కుచు మెచ్చు వల్కఁగన్. 117

వ. అట్లు పలికిన వానిపలుకు లెల్ల నట నున్నవిజయుండు విని సమయవత్సరం బతీతం బగుట తనలో నిరూపించుకొని పాంచాలరాజపుత్రిం బిలిచి రహస్యంబున నిట్లనియె.

క.‡ఉత్తరునితోడఁ జెప్పుము, చిత్తం బిగురొత్తునట్లు ◆ చేసి నరునకున్
గుత్తపుటనుల బృహన్నల, మెత్తనిసారథిగ మున్ను ◆ మెలఁగె నటంచున్. 119

వ. చెప్పి యొప్పించి యె ట్లయిన నన్ను సారథిగం జేకొనునట్లు సంవిధానంబు గావింపు మనిన నామె కోమలులకడఁ గొంచెంబునుం గొంచక భాషించుకొనుచున్నవానికిఁ

* నెలలో = ఒకమాసమునకుమున్న, † అని కొంచెము గాదు = గొప్పయుద్ధ మనుట;
‡ గుత్తపుటనులు = ఘోరయుద్ధములు.

దనమగండు సారథి యగుట కిచ్ఛగింప కుండియును స్త్రీజనమధ్యగతుండై యున్న భూమింజయునిచెంతకుం జని లజ్జించునదియుంబోలె నటించుచు నల్లన వాని కిట్లనియె.

క. మదమాతంగము తెఱఁగున, బొదలుబృహన్నల రథంబు ♦ పోనీ నేర్చుం
గదనములం దొల్లి యరున,రదమునకు నియంత యై పఱఁగ నేఁ గంటిన్. 121

క. ఖాండవ మగ్నికి నిడునా,ఖండలనందనున కతఁడు ♦ గద సారథి యై
యుండెన్ వేల్పులఁ జెండుచు,నుండం దత్కృతుల వాని ♦ కొకరుఁడు పురుడే. 122

ఆ. విజయుఁ బోనివాని♦విశ్రుతసారథ్య,మునను బోవఁ గలుగు ♦ టొనరునేని
విజయుఁ డట్లు నీవు ♦ విజయంబు గైకొందు, నేఁటి సంగరమున ♦ మేటి వగుచు. 123

వ. అనిన నుత్తరుం డత్తపస్విని కి ట్లనియె. 124

తే.*మనబృహన్నల పేడి గా ♦ కొనరునేని, మంచిసారథి యనఁ దగు ♦ నెంచిచూడ
నెట్టులుం జాలఁ జెప్పఁగ ♦ నేర వాని,తోడ నేఁడు నాదక్షిణ♦స్థుఁడుగ నుండ. 125

మ. అనినం ద్రోవది యిట్లు పల్కు నృపపు♦త్రా! యుత్తరం బంచు మ
య్యనవద్యాంగి వచించెనేని విను కా♦దాడంగఁ బోవం దతం
డును సారథ్యము సేయ నీకొనిన నా♦డున్ లవ్వల్క నేలయ్య నేఁ
డని దోర్దర్ప మెలర్ప శాత్రవుల నే♦యం జాలి మే లందవే. 126

వ. అని మఱియుఁ జెప్పిన నుత్తరుండు సైరంధ్రి దగు నుత్తరం బిలిచి తల్లీ! నీవు బృహన్నల కడకుం జని కార్యం బెఱింగించి తోడి తె మ్మనిన నక్కొమ్మయు. 127

సీ. కనకమాలిక లెల్లఁ ♦ గలుగల్లు గని మ్రోయ, బర్హిబర్హద్యుతుల్ ♦ పరిఢవిల్ల
మణిచిత్రమేఖల ♦ రణరణధ్వను లీనఁ, గుటిలకుంతలములు ♦ కొమరు మిగుల
నసదుకౌ నొంతయు ♦ నసియాడ మెట్టుపో, మెట్టియల్ మాటికి ♦ బిట్టు మొరయఁ
దాటంకయుగ్మంబు ♦ తళతళద్యుతు లీన, వేణీభరము దూలి ♦ వ్రేలి యాడ

తే. నింద్రదలక్ష్మి తెఱంగున ♦ నెసక మెసఁగి, యల్ల నల్లన మెట్టుచు ♦ నరిగి మెఱుఁగుఁ
దీఁగ మేఘంబునం జొచ్చు♦తెఱఁగు దోఁప, నర్తనాగారమును జొచ్చె ♦ నాతిమిన్న.

వ. ఇట్లు చని కరేణువు కరిం బలె నపుం దకుని యరిగినం గని యతండు. 129

ఆ. సుదతి! నీమొగంబు ♦ సుప్రసన్నము గాదు, వైళ మేగుదెంచి ♦ తేల యిట్లు
చెప్పు మనుచు నడుగ ♦ నప్పడంతుక సవ్య,సాచిఁ జూచి పలికె ♦ నరగ నిట్లు. 130

—●●◆ ఉత్తరుండు బృహన్నలం దనకు సారథిగాఁ జేసి కొనుట. ◆●●—

ఉ. ఇత్తఱి మాపశువ్రజము ♦ నెల్లఁ గలంచి గ్రహించి కౌరవుల్
మొత్తములై గమింతు రఁట ♦ ముందటిదారులు పట్టి దవ్వుగా

---

* దక్షిణస్థుఁడు = సారథి;

నుత్తరుఁ డెత్తిపోయి వడి ♦ నోర్చి రిపుప్రకరంబు నాలఁ దేఁ
జిత్తము చేసి సూతునకుఁ ♦ జింత యొనర్చుచునుండె నంతలోన్. 131

క. సైరంధ్రి వచ్చి నిన్నుం, బేరుకొనుచుఁ దేరు గడుప ♦ వెఱవరి వని నీ
సారథ్యంబునఁ బార్థుఁడు, పోరుల విజయంబు నొందె ♦ మ న్నని చెప్పెన్. 132

ఉ.*చెప్పిన డెప్పరంబు దెగఁ ♦ జేసికొనం దలపోసి నిన్నుఁ దేఁ
జెప్పిం యన్నమాటబడిఁ ♦ జేసి యిటం జనుదెంచితిం బ్రియం
బొప్పఁగ నన్నుఁ జూచి తగ ♦ నుత్తరుసారథి వై తలిర్పు మీ
చొప్పున కొప్పవేనియును ♦ జూచెద న న్నొక కైనదానిగన్. 133

వ. అనిన నాతం డట్ల యగుంగాక దీని కింత యేమిటి కని దానితోడ నుత్తరుఁ డున్న
చోటికిన్ సత్వరంబునం జనిన నతం డతనిం గని యిట్లనియె. 134

చ. ఎఱుఁగుట గట్టువాలు వచి♦యించెను నిన్ మును నీవు కత్తికిన్
నెఱి గలిగించినట్టిఁడవు ♦ నీరథ చోదకతన్ జయించె నే
త్తెఱ నతఁ డెల్ల చో ట్లిపుడు ♦ డెప్పర మై యని నచ్చె నా కిటన్
గొఱ వడనీక సాది వయి ♦ కూర్పుము నాకు జయంబు పేర్పడన్. 135

తే. అని బృహన్నల యను రాజ♦తనయ నృత్త,గీతవాద్యములఁ బృథ♦గ్విధనిపుణత
కలదు గాని యుద్ధ సంగ్రామ♦కార్యమందుఁ, గలదె నేర్పాడ పిసుపాటి♦ తెలివి చేట.

వ. అనిన నుత్తరుండు వెండియు నిట్లనియె. 137

క. కానిమ్మింతటివానికి, నైనం జాలుదువు నాక ♦ నాఁడుఁగఁ గాది
ట్లే నెఱుఁగుదుఁ జెప్పను, బూనుమిదె రథ మెక్కి పోరిగ♦ మిమ్ములఁ బట్టు మంటిన్. 138

వ. అనినం గుంతీసుతుండు కొంతవడి నట్టునట్టాడియు నలెంద వసి కని తెచ్చి యిచ్చిన కవచం బంద పుచ్చుకొని దానిఁ దలక్రిందువాఁడపోలె మీఁది కెత్తి పట్టి నిట్టునట్టుగఁ గాయంబునం గప్పుకొనుటయు నందున్నకన్యాజనం బెల్ల బిట్టు నవ్వ నప్పట్టున నుత్తరుండు వెంబరవిత్తువలె నైనవానిచక్కటికిం జని దానిఁ జక్కఁ జేసి తాను నొక్కచక్కని బొందరంబు దొడి ధనుర్బాణపాణియై సింగంపుసిడంబునం డంబు మీఱుతే రెక్కి సారథి నెక్కించి ప్రస్థానోన్ముఖుం డయ్యె నయ్యెడ నుత్తరాప్రభృతి కన్యాజనం బా బృహన్నలం దిలకించి. 139

చ. కదనమునందు భీష్మముఖ♦కౌరవయోధుల గండడంచి స
మ్మదమును బొంది రావుటకు♦ముందఱ ముద్దులు మూటగట్టుచున్

* ఒక కైనదానిగ = వచ్చినదానిగ నని భావము; ఇట రథిసారథిన్యాయము తిక్కనభారతములోఁ దాఱుమాఱుపడినది; బృహన్నలకే రథికధర్మములు గలుగునట్లు వర్ణింపఁబడి యున్నది.

* మృదువులు సూక్ష్మముల్ మిసిమి ♦ మించినవై చనువారిచీరలన్
గొదుకక బొమ్మపొత్తికల ♦ కుం గొనితెమ్మన నెమ్మి నవ్వుచున్. 140

క. నరుఁ డను నుత్తరుఁ డక్కురువరుల నని గెలిచి జయము ♦ వడసినయేనిన్
బరికించి తెత్తుఁ బొత్తిక, లరుదారఁగ ననుచు నడచె ♦ నశ్వముల నాగిన్. 141

వ. అట్లు కదలి చనుచున్నవారి వలగొని కన్యాజనంబును బ్రాహ్మణసమూహంబు నెదురుగా వచ్చి. 142

తే. నరునకున్ ఖాండవం బేర్చు ♦ నాఁడు విజయ, మెట్లు గలిగించె నట్లు నేఁ ♦ డీరణమున
మనబృహన్నల రాజపుత్రునకుమిగుల, జయము గలిగించుఁ గావుతఁ ♦ బ్రియము దోఁప.

వ. అని దీవించి రంత భూమింజయుండు ధనంజయుం జూచి మనరథం బతిరయంబునం బోవని మ్ముంతలోన నరుల నల్ల నుఱుమాడి గోవులం దెచ్చెద ననిన నర్జునుండు నట్లు గావుత మని వారువంబులవగ్గంబులు సడలించి ధే యనిన నవి వాతవేగంబున నాకసం బొరయునవియుంబోలెఁ బరేతనిలయుపరిసరంబునకుం బఱచుటయును. 144

ఉత్తరుఁడు కురుసేనం గని భయపడి వగచుట.

చ. చరణసముద్ధతాధికర ♦ జఃపటలంబు సమీరణాహతిన్
ధరణితలంబు వీడి గగ ♦ నంబునకుం జని కూడి సాంద్రమై
పరఁగ లతావితానములు ♦ పాదపముల్ కడుఁ జిక్కనై యటన్
హరుసము వెంచుచుం దగ మ ♦ హావనమో యనఁ జేయుదానినిన్. 145

చ. కరిఘటలున్ రథంబులును ♦ గంకటలున్ దురగంబులున్ భటో
త్కరములు శింశుమారఝష ♦ కర్కటకాదులు మొత్తమై నిరం
తరమును సంచరింపఁగ ఘ ♦ నం బయి పొంగి మహారవంబునన్
బరివరి మ్రోయుసాగరము ♦ భంగి భయంకరమైనదానినిన్. 146

క. గురుగాంగేయాంగమహీ, శ్వరముఖయోధాగ్రగణ్య ♦ సంరక్షితమై
గురువులు వాఱెడుదానిన్, గురుబలముం జూచి వెఱచి ♦ కుతిలగుడుచున్. 147

వ. భయోద్విగ్నమానసుండై మేను గరుపాఱఁ దేరిపై ఱిచ్చపడి వెచ్చ నూర్చుచు వైరాటి కిరీటిం జూచి నుడిబడి తడబాటునం బడ ని ట్లనియె. 148

మ. రథనాగాశ్వభటధ్వజవ్రజసమా ♦ క్రాంతంబు నానావిధా
యుధసందోహకృశానుకీలకలితా ♦ త్యుగ్రం బుదగ్రాహవ
ప్రథితద్రోణకృపాపగాతనయక ♦ ర్ణద్రౌణిబాహ్లీకము
ఖ్యధనుర్వేదవిదగ్రగణ్య మరిసై ♦ న్యం బెన్న సామాన్యమే. 149

---

* గొదుకు = సంకోచించు;

తే. వేల్పులకు నైన నీసేన • విధము జూడఁ, బిచ్చలించెను మన మన్నఁ • బిన్న నన్నుఁ
జెప్ప నేమిటి కిటు చూచు • చెమ్మటలయి, మేను గరుపాఱి వడఁకెను • మిసిమి సెడఁగ.

వ. ఇట్లు మానవ్యత చెడం బలికి సామాన్యుండును మందుండు నగునుత్తరుండు తత్తఱం
పడి ఛద్మవేషధారియు నసామాన్యుండు నగుసవ్యసాచిసమీపంబునం బడి పరిపరి
విధంబులఁ బరిదేవనంబు సేయుచు మఱియు ని ట్లనియె. 151

మ. విను మాతండ్రి త్రిగర్తులం గెలువఁగా • విచ్చేసె నిచ్చ న్వరూ
థిని యెల్లన్ గొలువంగ నింట నిజ నన్ • దిండించునొండొక్కరుం
డనుఁ గూడం గనరాఁడు కొండికను నొకండ న్నేర్వ నాజిన్ మహా
ప్రనిధుల్ శత్రులు వారిఁ దాఁకుటకు నేరం దేరు మళ్ళింపుమా. 152

వ. అనిన బృహన్నల యి ట్లనియె. 153

అర్జునుం డుత్తరు నూరార్చి తాను రథికుఁ డగుట.

చ. భయమున దీనమూర్తి వయి • బమ్మరిలం బడి తీవు శత్రుసం
చయము మది నూచి నవ్వుటకు • నల్పెద విట్టులు దట్ట వోవుదున్
చెయిదము చాలుఁ జాలు నిటు • సెల్లదు పుల్లసిలంగఁ బోకు మే
మియుఁ దెగి సేయ రింతకు న • మిత్రులు నేత్రము త్రిప్ప రిద్దెసన్. 154

మత్తకోకిలము. స్త్రీలచెంగటఁ బౌరుషోక్తులు • చెప్పి యిప్పుడు నన్ను నిం
దోలు మశ్వములన్ రయమ్మునఁ • దోడుగ మ్మని వేఁడి నీ
వేల యిట్లు వడంకుచుంటివి • గృధ్రమాంసఖండమున్
బోలె నాల నరుల్ గ్రహించిరి • పొడ్చి గెల్వుము వారలన్. 155

ఆ. పౌరుషంబు లాడి • పఱతెంచి నీ విట్లు, పగఱ గనినమాత్ర • భయము గదురఁ
బసి మరల్ప కిట్లు • పఱచిన నాంక్షును, నగుదు రపయశంబు • నగుదు దాన. 156

తే. ఈవు సైరంధ్రియును నన్ను • నేర్పరింపఁ, దేరుగడపుట కికొని • తెగువ వచ్చి
పగఱ గెలువక నే నెట్లు • మగుడ నేతు, నుండు మొక్కింత తడవు తిరుండ వగుచు.

వ. అనిన నుత్తరుండును. 158

ఉ.*ధనమున్ గోధనమున్ హరించుకొని ప్రత్యర్థుల్ ప్రయాణంబు చే
సినను జేయఁగ నిమ్ము కొమ్మలు నను • జిక్కొట్టుచుం జూచి న
వ్వినన న్నవ్వఁగనిమ్ము క్రిమ్మి సమరోర్విం బర్వునీసేనతో
నని సేయన్ సమకట్టఁ జాలఁ జని ప్రాణాపాయముం బాసెదన్. 159

* చిక్కొట్టు = ఛీఛీ యను.

తే. అనుచు మానాభిమానము ♦ లాయుధములు,శరశరాసనములు విడి ♦ సరభసమున
దేరిపై నుండి ధరణికి ♦ దిగ్గ నుఱికి,పఱచె నిలువారి వట్టి ద♦ర్పంబు మెట్టి. 160

వ. అట్లు పఱచుటయు ఫాల్గునుం డెలుం గెత్తి పిలుచుచు. 161

ఆ. క్షత్త్రియునకు నిట్లు ♦ చన దాలమునఁ బలా,యనము సేఁతకంటెఁ ♦ బ్రాణములను
విడుట శ్రేయ మనుచు ♦ నుడివిరి పెద్దలు, నిలుము నిలుము మాట♦ తెలియ వినుము.

వ. అని తాను నరదంబు డిగ్గ నుఱికి దీర్ఘవేణీభరంబును ధవళాంబరయుగళంబును జలింపఁ బఱచువాని ననుసరించి పఱవం జొచ్చె నాసమయంబునఁ గౌరవసేనావారం బా బృహన్నలం దిలకించి. 163

సీ. నివుఱు గప్పిన నొప్పు♦నిప్పతెఱంగున, నరయ నౌ నిది వేష ♦ మగును యేమొ
మగపోఁడిమియుఁ గాదు ♦ మగువయునుం గాదు, ద్వివిధమై యిమ్మూర్తి ♦ తేజరిల్లుఁ
బేడిరూ పిది చూడఁ ♦ గిరీటిసారూప్యముఁ, జెంది యున్న ది దేమి ♦ చిత్ర మొక్క-
తలయుఁ గంఠము భుజం♦బులునడయును నరుఁ,బుడికిపుచ్చుకొనిన♦ట్లడరుచుండె

తే. సురలలో నింద్రునిం బోలి ♦ నరులలోన,నరుఁ డొకఁడమేటిమఱియొక్క ♦ నరుఁడయొ
రయొంటి నిటు లోట దక్కి మ♦హాన్న మగు,కౌరవానీకినిం దాఁకఁ ♦ జేరఁగలఁడె.

ఉ. నిన్న సుశర్మ దక్కినవు♦నేలను గోవుల బ్రోలఁ బ్రోలిలో
నున్నజనం బటం జనఁగ ♦ నుండినవాఁ డొకఁ డుత్తరుండు లో
నెన్నక బాలభావమున ♦ నిట్లితనిం గొని వచ్చి భీరుఁ డై
వెన్నిడి పాఱుచున్ నరుఁడు ♦ వెన్కని పట్టుచు నిక్క మింతయున్. 165

వ. అని పలువురు పలుతెఱంగులం బలుకుచున్నసమయంబున ధనంజయుం డొయిది నూఱడుగులలోనం గూడముట్టి కేశపాశంబునం బట్టిన నుత్తరుం డార్తుండై పరిదేవనంబు సేయుచుఁ గృపణంబుగా నిట్లనియె. 166

ఉ. ఓసి బృహన్నలా! బ్రతికి♦యుండిన భద్రము లొందవచ్చు నన్
బాసమనంబునం దిడి కృ♦పామతి వై నను వీడిపుచ్చు మీ
దోసిలి యొగ్గి మ్రొక్కెదను ♦ దొడ్డతనం బఱి ప్రాణదానమున్
జేసినపుణ్యముం బడయఁ ♦ జెల్లెడి నీ కని వేఁడి వెండియున్. 167

తే. కనకనిష్కశతంబును ♦ గనకరథముఁ, గనకబద్ధమై దూర్వ్యాష్ట♦కమును మఱియు
మత్తమాతంగదశకంబు ♦ నిత్తు నీకుఁ, బడమి బ్రదికింపుమీ నన్ను ♦ విడిచిపుచ్చి.

వ. అని నష్టచేతస్కుండై యనేకవిధదీనాలాపంబు లాడుచున్నవానిం బట్టి బలాత్కారంబునం దేరుకడకుం దోడికొనిపోయి సవ్యసాచి సాంత్వనపూర్వంబుగా నిట్లనియె.

చ. వెఱవకు మయ్య! నీ వరుల • వేఁడిమి కోడి దురం బొనర్పఁగా
నఱిముఱిఁ గాంచితేని వినుమా • హవదోహల మేర్పడంగ నే
మఱిమఱి శత్రుసైన్యముల • మార్కొని పోరెద లెమ్ము నీ విఁకన్
బఱపుము వారువమ్ములను • బ్రాజితకృత్యము పూని పూనికన్. 170

శా. మద్బాహాబలరక్షితుండ వగుచున్ • మానొప్పి సారథ్యమున్
హృద్యోద్బోధంబునఁ జేయు నీపయి నొకిం • తే శత్రువాతంబు నే
తద్బాధాహవమందు సోఁక దనుచున్ • ధైర్యంబునం బొంది సం
పద్బంధం బగు గోగణంబు మరలిం • పం జూడు ముద్యన్మతిన్. 171

వ. అని పలికి కిరీటి వైరాటి నాశ్వాసించి భయపీడితుండును విచేష్టితుం డగువానిం బట్టి బలాత్కారంబుగ రథం బెక్కించి తా నెక్కి శమీవృక్షాభిముఖంబుగాఁ జనుదెంచుటయు నంత నవ్వికృతరూపధరుం డగురథికుం జూచి కౌరవసేనావారంబు నివ్వెఱపడి యున్నసమయంబునం బొడకట్టునుత్పాతంబు లవలోకించి భారద్వాజుం డెల్లరు విన నిట్లనియె. 172

భీష్మద్రోణాదులు బృహన్నలం జూచి వర్ణించుట.

సీ. గులకరాల్ గురియుచు • ఘోరవాతము వీచెఁ, గావిరి గ్రమ్మె నా • కాశ మెల్ల
మేఘసంఘాతంబు • మిగుల రూక్షం బయ్యె, దినవాథబింబంబు • దీప్తి దఱిఁగె
వివిధశస్త్రాస్త్రముల్ • వెస జాఱి పడుచుండె, వఱపు లఱవఁ జొచ్చె • వెఱపుదోఁప
గజము లశ్వమ్ములు • కన్నీళ్లు విడిచెను, సిడములు దమయంత • చెదరుచుండె
తే. దీన ఘోరాహవం బగుఁ • దెల్ల మెల్ల, మూఁకలున్ మొగ్గరంబుగ • మొనసియుండుఁ
డాల రక్షింపుఁ డినుఁ గాన్పుఁ • డేల దాఁప, ననుచు దేవవ్రతునిఁ జూచి • యనియె నిట్లు.

మ. ప్లవగాధీశ్వరకేతనుం డితఁడు క్లీ • బం బైనవేషంబునన్
భువిఁ బొల్పొందుచు నుండె నేఁ డరయ నీ • భూరిప్రభావుండు భూ
ధవునిన్ గెల్చి మరల్చు గోవులను స • త్త్రదక్షుఁ గావింపఁగాఁ
దవ్వు నిం దెన్నఁడు వాని నోపఁ డెదురం • దథ్యంబు వాక్రుచ్చితిన్. 174

వ. మఱియును. 175

చ.*సురపతిఁ బోనివాఁడు రణ • శూరుఁడు ధీరుఁడు వీఁ డసన్నురా
సురు లని కెత్తివచ్చినను • జుల్కన నల్క నెదిర్చి పోరెడున్
బురహరుఁ డీతనిం గరుణఁ • బ్రోచె వనంబుల డస్సి వచ్చె నీ
నరుఁ డెదిరించి నొంచు నిట • నల్వుర నాలుగునారసంబులన్. 176

* ప్రాజితకృత్యము = సారథ్యము.

క. నావుడుఁ గర్ణుం డి ట్లను, నీ వెప్పుడు విజయుగుణము ♦ లెఱిఁగించుచు మ
మ్మావరునఁ దెగడుచుందువు, నీవలన్ మాకు వచ్చు ♦ నెగు లెల్లపుడున్. 177

గీ. విప్రవర్య! తెలియ ♦ వివరింపవయ్య నా, కన్న రాజరాజు ♦ కన్న నెన్న
నాతఁ డేమిట ఘనుఁ ♦ డగు ననునంత సు, యోధనుండు వలికె ♦ నుద్ధతుఁ డయి.

ఆ. పండనిమ్ము దాని ♦ నోకర్ణ యీవచ్చు, నట్టివాఁడు పార్థుఁ ♦ డగునయేని
మనకుఁ బబ్బమట్టి దనఁ దగుం గాదె వా, రరుగ వలదె మరల ♦ నడవులకును. 179

క. అటు గాకొకపేడియ యగు, నటులైనన్ సునిశితంబు ♦ లగువిశిఖములన్
బటుశక్తి నేసి నేలం, దటుకున శయనింపఁ జేసి ♦ తనరెద నాజిన్. 180

వ. అనిన విని భీష్మద్రోణకృపాశ్వత్థామ లొలెత్తుమని వానిపౌరుషం బభినందించునట్టు
లై రట్టియెడ వివ్వచ్చుండు జమ్మిం జేరవచ్చి మత్స్యరాజనందనుం గాంచి యిట్లనియె.

ఉ. నావచనమ్ము నమ్మకము రణమ్మున రథ్యములన్ వహింపు మేఁ
జేవమెయిం బడల్పడఁగఁ ♦ జేసెద నీరిపుసైన్య మిట్టినా
కైవడికిన్ సమర్థములు ♦ గావు త్వదీయము లైనశస్త్రముల్
గావున నన్యముల్ గొనఁ దలంచితిఁ జెప్పెద నాలకింపుమీ. 182

ఉత్తరుం బుచ్చి బృహన్నల జమ్మినుండి గాండివంబు గొనుట.

శా. ఈచెట్టెక్కుము పాండునందనులు ము ♦ న్నిం దెల్లకోదండనా
రాచంబుల్ కవచంబులున్ ధనువులున్ ♦ రక్షింపఁగాఁ బెట్టి స
త్యాచారం బొనరింప నేగిరి కుమారా! వింటి యందున్ గుణ
ప్రాచుర్యంబున గాండివంబు మిగులన్ ♦ వర్ణింపఁగా నొప్పెడిన్. 183

శా. వేలుం గోటులు నుండ మేటి యగునవ్విల్లల్లపార్థుండు దా
నాలంబందు ధరించి శాత్రవులఁ దూలంటాడున్ నిమేషార్ధమం
దేలా పెక్కులు నాదులాపునకు నయ్యిష్వాసమే పోలు భూ
పాలాత్మోద్భవ! దానిఁ దెచ్చి యిడు మేఁ ♦ బాటింతు నీవైరులన్. 184

వ. అనిన నిరీక్షించి మహీంద్రనందనుండు కుంతీనందనుదిక్కు మొగం బై యి ట్లనియె.

చ. అకట! బృహన్నలా! నను నృపాత్మజు మంత్రవిదున్ బ్రశస్తునిన్
వికృతశవంబు ముట్టు మని ♦ నీ వనుటల్ తగునే మనంబునన్
నికృతి దలంచితే మనుదు ♦ ని న్నెవరో యిటుఁ గట్టి పీనుఁగున్
దికమాక నొంద కేగి రని ♦ నే వినుచుంటిని దొంటినుండియున్. 186

వ. అని గర్హించి పలుకు భూమింజయున కాధనంజయుం డి ట్లనియె. 187

తే. అకటకట! నిన్ను మత్స్యవంశాభిజాతు, నిద్ధచారిత్రు శుచిగాత్రు నెఱిఁగి యెఱిఁగి
యిట్టిని దంపుఁబనికి నే నేల పుత్తు, శవము గా దది శస్త్రాస్త్రచయము గాని.

వ. నీ వింక సందియంపడకు మనిన నతం డాండాడ శక్తుండు గాక తేరు డిగి భూరుహం బెక్కుటయు నక్కౌంతేయుం డత్తఱి యుత్తరుం జూచి యి ట్లనియె.

తే. దింపుము నగాగ్రమునుండి తెగువ నాయుధములకు బ్రబలింపుము తవిలి యున్న
యట్టిపరివేష్టనము విప్పు మనుము దెలియఁ, నా నతిచ్చ్వట యుతఁడు విరాటాత్మజుండు.

ఉత్తరుం డడుగఁగా నర్జునుం డస్త్రాదుల నిరూపించి చెప్పుట.

చ. వెఱక శరంబులం బొదివి వేష్టనపత్త్రము విచ్చి పెచ్చి పైఁ
బెఱిగెడుదివ్యతేజమున వెల్లుచు వ్యాళములట్టు లొప్పి పె
ల్కుఱు నొనరించుగాండివము లోనగువింటులఁ జూచి చిత్తముం
దెఱక చెడంగ నుండి యొకయింతితతిలోఁ బరికించి యి ట్లనుఁ. 191

సీ.*శతకోటిసౌవర్ణ నవబిందుయుక్తము నగు,నర చాప మొక్కఁ డెవ్వానియది యొ
తపనీయకవచాతిదంశితము సుపార్శ్వ,మును సుగ్రహము వేని ధనువొ యిద్ది
తా చనసురగోపకములు వెన్నుల గల,మేటివి ల్లిది తాల్చు మేటి వేఁడొ
కార్తస్వరార్క విగ్రహములు మూఁడింటఁ, గల విది యెవ్వాని కార్ముకంబొ

తే. కనకశలభసహస్రముల్ గలిగి మణివి,చిత్రిత మగువి ల్లిది వేనిచేతియదియొ
నల్లనై పందిచెవులబాణములు పదియు, నేను పులులును గలధను వేనియదియొ.

క. గురుభారసహము ఘనముం, బరకాయవిభేదనాతిబలదక్షము నై
పరికింప భయప్రదమై, పరఁగుగదాదండ మిద్ది వట్టెడు నెవఁడో. 193

వ. మఱియు నిందు నాశీవిషసమస్పర్శంబులును బరకాయవిభేదనదక్షంబులును జంద్రబింబార్ధదర్శనంబులును శిలాశితంబులు నగు నానావిధమార్గణంబులును నిశితనిస్త్రింశంబులును గతోరకుఠారంబులును భిండివాలతోమరముసలముద్గరంబులు లోనుగా ననేకవిధాయుధంబులు పెక్కులు గల వివి యన్నియుఁ బాండవులయం దెవ్వ రెవ్వరే వేవి ధరింతురో చెప్పు మనిన నతం డతనికి ట్లనియె. 194

సీ. వినుము చెప్పెద నన్ను మును నీ వడిగినట్టి,ఘనకార్ముకం బది గాండివంబు
శాత్రవజైత్ర మై చనుదాని ధరియించు, నాఖండలాత్మజుం డనుదినంబు
నెల్లశస్త్రము లొక్క యెత్తది యొకయెత్తు,గాఁ దలంతురు త్రిలోకములయందు
దానిఁ గైకొని గెల్చె దైత్యదానవకోటి, నాకప్రమాణమునందు నరుఁడు

* సురగోపకము = ఆరుద్రపురుగు. కార్తస్వరము = బంగారము

తే. దాని వర్షసహస్రము ♦ దాల్చె బ్రహ్మ, వేయునేనూఱువర్షముల్ ♦ పాయక ప్ర
జాపతి గొనెఁ బంచాశీతి♦సమలు శక్రుఁ, డూనె సోముఁ డేనూఱేండ్లు ♦ పూనె నంత.

చ. *వరుణునకుం గ్రమంబునను ♦ వచ్చెను వచ్చిన దాని నాతఁ డా
దరమున నూఱువర్షములు ♦ దాల్చి ధనంజయుచేతినుండి పెం
పిరవుకొనఁగ ధనంజయున ♦ కిచ్చె నతండును సర్వదేనువ
త్సరములు దాల్చి పొల్చెడు ముం♦దమ్మున సమ్మహనీయచాపమున్. 196

వ. అని మఱియును. 197

సీ. †కనకరూపగ్రాహం♦బును సుపార్శ్వం బైన, విల్లది భీముండు ♦ వేడ్కఁ దాల్చె
నింద్రగోపంబుల ♦ నెసఁగుకోదండరా,జముఁ బాండవాగ్రజుం ♦ డమరఁ దాల్చె
సూర్యబింబములతో ♦ సొంపొందునిష్వాస, మది నకులుఁడు ప్రియ♦మారఁ దాల్చె
శలభపంక్తులతోడ ♦ సొరుమీఱినశరా,సన మది సహదేవుఁ ♦ డొనరఁ దాల్చెఁ

తే. బంచశార్దూలలక్షణ♦భ సమాన, మై వరాహకర్ణము లగు♦నాశుగములఁ
బదిటినొకమాఱుపూన్పంగ♦నొదవునట్టి, మహితచాపము నకులుండు♦మఱియుఁ దాల్చె.

ఆ. కాలదండమట్లు ♦ గ్రాలుచు రిపుకోటి, కాలమందు భీతి ♦ నావహిల్ల
నొనరుపంగఁ జాలు♦ఘనగదాదండముఁ, బూను భీముఁ డెపుడు ♦ భుజములందు.

వ. ‡మఱియు సర్వవిషోపమంబులును శీఘ్రగాములు నగుశిలీముఖంబులు బర్హిర్ముఖనందనుండును చంద్రబింబార్ధదర్శనంబులును రిపుక్షయకరంబులు నగుప్రక్ష్వేడనంబులు భీమసేనుండును హారిద్రవర్ణంబులు హేమపుంఖంబులు నగుమార్గణంబులును పాంచనఖకోశనిక్షిప్తం బగునిస్త్రింశంబును నకులుండును భాస్వరాకారంబులును చిత్రక్రియోపేతంబులు నగుశంబకంబులును గోకోశనిక్షిప్తం బగుకౌక్షేయకంబును సహదేవుండును నిశితంబులును ద్విపర్వంబులు నగుపృషత్కంబులును చిత్రకోశం బగునిస్త్రింశంబును యుధిష్ఠిరుండును ధరించి ప్రధనంబునం బ్రసిద్ధి కెక్కిరి. 200

క. నావుడు నుత్తరుఁ డిట్లను, నీవరశస్త్రాస్త్రములు మ♦హితయశు లగునా
దేవాంశభవులు పాండు,క్ష్మావరవరసుతుల వనుట ♦ నంతన మయ్యెన్. 201

మ. తమశస్త్రాస్త్రము లిందుఁ బెట్టి త్రిజగ♦ద్వర్ణ్యప్రతాపప్రభా
తమహోద్యోగులు వార లెందుఁ జనిరో ♦ స్వారాట్సుతుం డెట్టిరీ

---

* ధనంజయుఁడు=1 అగ్ని 2 అర్జునుఁడు.

† ఇంద్రగోపము=సురగోపము, ఆరుద్రపురుగు.

‡ ప్రక్ష్వేడనము=బాణము. పాంచనఖకోశము=పులితోలుతిత్తి. గోకోశము=ఆవుతోలుతిత్తి.

తి మెలంగం దగెనో యుధిష్ఠిరుఁ డెటుల్ ♦ దీపించునో భీముఁ డే
క్రమముం బూనునొ మాద్రిపుత్రు లెటు లి♦క్కాలంబు వేఁగింతురో. 202

ఆ. అకట మాయజూద ♦ మది వచ్చి రాజ్యంబు, వోవ వైభవంబు ♦ వోవ వారు
వనులఁ బడిన వారి ♦ వదలక చనియె ద్రుపదకుమారి యెట్లు ♦ పడునొ యిడుము.

క. అలమట దీర్పవె నాకుం, గలతెఱఁ గంతయును దెలియఁ ♦ గలిగితి వేనిన్
దెలిపి బృహన్నల! యనుమన్, బలికెన్ నగుమోము దోఁప ♦ ఫాల్గునుఁడు దయన్

అర్జునుం డుత్తరునకుఁ దమ్మెఱింగించుట.

ఉ. †దాఁపటికిం బిఁకేల విను ♦ తథ్యము సెప్పెద నేన పార్థుఁడన్
భూపతిచెంతఁ గంకుఁ డనఁ ♦ బొల్చెడువాఁడు యుధిష్ఠిరుండు కా
సూపుఁడు భీముఁ డశ్వగుణ♦శోధకుఁడే నకులుండు గోపుఁడై
దీపితుఁ డైనవాఁడు సహ♦దేవుఁడు నాఁగ నెఱుంగు ముత్తరా. 205

క. సైరంధ్రి యగుచు ద్రుపద,క్ష్మారమణునిపుత్రి యొప్ప ♦ సలుపుచు నుడిగం
బారమణి కతనఁ గాదే, ఘోరగతిం ద్రుంచెఁ గీచ♦కుల భీముఁ డటన్. 206

వ. ‡అనిన సంశయాకులచిత్తుండై తత్తఱంపడి యుత్తరుం డత్తాపత్యున కిట్లనియె. 207

మత్తకోకిలము. సందియం బగు నాకు మిక్కిలి ♦ సవ్యసాచివి నీవయేన్
విందుఁ జెప్పుము వానికిం బది♦పేళ్లగు న్వినియుంటి ము
న్నెందు వచ్చెనొ తేటతెల్లగ ♦ నెల్లవాని నెఱింగి నా
డెంద మెంతయు సంతసించుఁ గ♦డిందినమ్మిక నొందుచున్. 208

వ. అనిన నతం డతనిం గని యర్జునుండు ఫాల్గునుండు జిష్ణుండు కిరీటి శ్వేతవాహనుండు బీభత్సుండు విజయుండు కృష్ణుండు సవ్యసాచి ధనంజయుండు ననునివి మున్ను నీ విన్ననానామధేయంబులు గానోవు నీపేళ్లు వచ్చినవిధంబును వివరించెద నవహితుండ వగు మని మఱియును. 209

సీ. జనపదంబులు గెల్చి ♦ ధనమంది యుండుట, నను ధనంజయుఁ డని ♦ జనులు పిలుతు
రని శత్రువుల నెల్లఁ ♦ దునిమి జయముఁ గొన్న,కతన విజయుఁ డంచుఁ♦గలిగెఁ బేరు
కలన శ్వేతాశ్వముల్ ♦ గలరథం బెక్కుట, శ్వేతవాహనుఁడు నాఁ ♦ జెప్పఁబడుదు
నుత్తరఫల్గునీ♦యుక్తకాలంబునఁ, బుట్టి ఫాల్గుననామ♦మునకు నైతి

తే. దానవుల నేయునాఁడు సు♦రత్రాముఁ డలరి,నాతలం బెట్టె సూర్యాభ♦మై తలిర్చు
నట్టిమేటికిరీట మొం ♦ డందుకతన, నను గిరీటి యటంద్రు భూ♦జనులు మఱియు.

† సూపుఁడు=వంటలవాఁడు.

‡ తాపత్యుఁడు=తపతివంశీయుఁ డగునర్జునుఁడు.

తే. కలన భీభత్స మొనరించు ♦ కతన నిండు, సందు భీభత్సుఁ డండ్రు న ♦ న్నస్మదీయ
గాండివము రెండుచేతులఁ ♦ గ్రాలఁ దివిచి, సమర మొనరించుటన్ సవ్య ♦ సాచి నైతి.

క. అమలినవర్ణము గలిగియు, నమలినకర్మమును గలిగి ♦ యలరెడుదానన్
క్షమలోన నర్జునాహ్వయ, మమరించిరి నాకు విబుధు ♦ లమలవిచారా. 212

తే.*పాకశాసని నౌట నేఁ ♦ బగఱఁ గలనఁ, జెండఁ గలవాఁడ నగుట జి ♦ ష్ణుండ నైతి
బాల్యమున నల్పు గొని యాడు ♦ వాఁడ గానఁ, గృష్ణుఁ డనుపేరు మాతండ్రి ♦ ప్రీతిఁ బెట్టె.

వ. అనినం జిత్తం బిగురొత్త నుత్తరుం డభివందనం బాచరించి మించినవేడ్కని ట్లనియె.

ఉత్తరుం డర్జును నెఱింగి సారథ్యంబునఁ గృతనిశ్చయుం డగుట.

ఉ. స్వాగతమయ్య నీ కిపుడు ♦ శత్రునిబర్హణ చూడఁగంటి ని
న్నీగతిఁ బుణ్యలేశమున ♦ నేఁ జరితార్థుఁడ నైతి నాభయం
బేగె మనంబునం బ్రియము ♦ హెచ్చె నెఱుంగక యేమొ పల్కి నీ
కోఁగు ఘటిల్లఁ జేసితి న ♦ యో సయిరింప ననుగ్రహింపవే. 215

ఉ. వీతభయుండ నై యిపుడు ♦ వీరవరేణ్య! భవద్రథంబునం
బ్రీతి మెయిన్ హయంబులను ♦ బ్రేరణ చేయఁగ నుంటి నన్ను నీ
వీతఱి నెందుఁ బొమ్మనిన ♦ నే నదె పోయెద జంకు డొంకు నా
చేతమునందుఁ జెడ్పడఁగఁ ♦ జేయవు చెప్పితిఁ జిత్తగింపుమీ. 216

చ. అనవుడు నర్జునుం డనియె ♦ నాత్మ ప్రియమ్మునఁ బొందె నాకు నీ
వనునుడు లాలకించుట భ ♦ యం బది వీడుము నేఁడు గూఁసుని
య్యనిమొన నూఁడు లెట్లు వెగ ♦ డందెదరో ననుఁ దాఁకి చూడు మో
జననుతనామ! శస్త్రముల ♦ నంతనచేయుఘ నందనంబునన్. 217

క. స్వర్ణాలంకృత మగుచున్, వర్ణింపం దగినయట్టి ♦ వరఖడ్గంబున్
నిర్ణయము చేసి చేకొని, తూర్ణంబుగ రమ్ము రిపులఁ ♦ ద్రోలఁగ వలయున్. 218

వ. అనిన నుత్తరుండు సత్వరుండై తత్తదాయుధంబు లెల్ల నల్లనం గొని వచ్చుటయుం
గని ముచ్చటం బడి ధనంజయుండు భూమింజయుం జూచి యి ట్లనియె. 219

చ. నరవరనందనా! వినుము ♦ నానుడి నానుడి నాకవీక నే
దురమున శత్రులం దునిమి ♦ తోడ్కొని వచ్చెద నాల నెల్ల మ
ద్వరభుజవప్రగుప్తము న ♦ వధ్యజనంతుల మాయుధప్రభో
త్కరపరిరక్షితం బగుర ♦ థం బనుప్రోలని లోఁ దలంపుమా. 220

* నల్పుగొనియాడు = అనఁగా నల్లనివస్తువులతో నాటలాడుకొనువాఁ డని తెలియం దగు.

క.*గాండీవముఁ గైకొని నే, భండనమున నుండఁ బాండవశ్రేష్ఠుఁ డజ
య్యుం డగు నరిసైన్యంబుల, కొం డేటికి వెఱవ కింక నోవైరాటీ. 221

వ. అనిన నుత్తరుండు వెండియు. 222

తే. వెఱతునోటు రణంబున విష్ణు జిష్ణుఁ, బోనిని న్నే నెఱింగినదాన నైన
బ్రమయుచుంటి నజ్ఞానావృతమతి నగుటఁ, జేసి నీయంగలక్షణస్థితుల నరసి. 223

చ. పురుషవరేణ్య ని న్నిటులు పొందఁగ నయ్యెనొ షండభావ మి
ద్ధరయఁగ నిట్టివేషమున నైనను నీవు త్రిశూలపాణి నాఁ
బరఁగుచు నుంటి వేకతము వచ్చెనొ చెప్పు మనుగ్రహింపవే
కరము భజింతు నావుడును గట్టి విరాటజుఁ గాంచి యి ట్లనున్. 224

తే. నిజము చెప్పెదఁ దెలియు మగ్రజునియోగ,మునను బూనితి వ్రత మిట్లు పొనర నొక్క
వత్సరం బది కడచన వచ్చె నేఁడ, పేడినిం గాను నృపపుత్ర కిరీటిఁ గాని. 225

వ. అనిన మత్స్యమహీవల్లభాత్మజుండు వెండియు. 226

ఆ. ఇట్టికీర్తిఁ బరూప మెందేని యుండునే, తర్క మేల చేయ దయ దెలుంగ
గా దె చెప్పు టిట్లు కల తెఱం గెల్ల నా,వెఱపు దీఱె నిన్ను నెఱిఁగికొంటి. 227

క. నీతోడఁ గూడి యమర,వ్రాతంబులతోడ నైన రణ మొనరింపన్
గాతరతఁ బొంద నింకం, బ్రీతి మెయిం దేరు గడప మెలఁగెద నిచటన్. 228

శా. సారథ్యంబున శిక్షితుండ నగుటన్ సంగ్రామరంగంబునన్
దేరుం బూనెద నీకు సమ్మదమెదన్ దీపింప నమ్మాతలి
ప్రారంభంబును దారుకోన్నతియు నాపాలం బ్రకాశిల్లి నా
పే రెందున్ వెలుఁగొందునట్టిగతికిన్ విఖ్యాతికిం బాత్రమై. 229

సీ.†పుడమిఁ గా లిడుట కన్ బడకుండఁ గూడి నేగు,సుగ్రీవమున కిది జోడు వచ్చి
యెడమఁ గాడిం గొని వడివడిం జనుమేఘ,పుష్పంబునకు నిది పురుడు వచ్చి
వలపలిచక్కి శోభనలీలఁ బఱచెడు,శైబ్యంబునకు నిది సాటి వచ్చి
దాఁపలిచక్కి నిస్తంద్రతం గొనిపాఱు,నిది బలాహకమున కెత్తు వచ్చి

తే. యిట్టిరథ్యంబులం బూన్చినట్టిరథము, దీని శ్రీకృష్ణునింబోని తేజ మెసఁగ
నెక్కు నాదగుసారథ్య మిచ్చగించి, చించిచెండాడు మరుల గోచిష్ణుఁడ వయి.

వ. అని పలికె నంత పార్థుండు మెలికలు వడినకృష్ణకేశంబుల శ్వేతవస్త్రంబున నెత్తి కట్టు
కొని శుచియై కోదండాదులకు నివిసెన లెడలించి కాంచనసన్నాహం బగునమరస్యంద

* వైరాటి=విరాటపుత్రుఁడు. † సుగ్రీవము, మేఘపుష్పము, శైబ్యము, బలాహకము, ఇవి
నాలుగు శ్రీకృష్ణుని రథమును వహించెడురథ్యములు.

నంబునం దమర్చ నయ్యవి తమతమరూపంబులఁ బృథానందనుం గాంచి ప్రాంజలు
లయ్యె నప్పు డతం డెల్లశస్త్రాస్త్రంబులకుం బ్రణమిల్లి ప్రహృష్టవదనుండై ముట్టి
కరతలంబునం బట్టి గాండీవం బెక్కువెట్టి ధనుష్టంకారంబు గావించుటయును. 231

శా. కోండం గొండ వడిన్ వడిన్ బడినలా♦గు ల్దోఁప దీపించుచున్
మెండై తాఁక మహారవం బొకఁడు భూ♦మిం బుట్టి బిట్టేచి బ్ర
హ్మాండం బంతయు నిండె నంత విపులం ♦ బై వీచె ఝంఝానిలం
బొండొండం బడె నుల్క లెల్లెడలఁ జె♦ట్లుఱ్ఱూఁత లూఁగెం గడున్. 232

తే. అర్జునుం డట్లు గనయంబు♦నందు గొనయ, మెక్కు వెట్టినమాత్రన ♦ మిక్కుట మగు
నమ్మహాధ్వని విని కౌర♦వాళి గలఁగెఁ, బిట్టపిడు గాదలం బడి♦నట్లు దోఁప. 233

వ. అత్తఱి నుత్తరుండు మఱియును. 234

ఉ. ఒక్కఁడ వీ వొకింతయిన ♦ నోట మెఱుంగ విటన్ మహారథుల్
పెక్కురు పెక్కుశస్త్రములఁ ♦ బేర్మి నెఱింగినవారు వీరు నేఁ
డెక్కటికయ్య మయ్యెడి నొ♦కిం తనరా దెటు లింతసైన్యముం
జక్కడఁతో యటంచు నెద ♦ చాల భయంపడుచుండె ఫాల్గునా. 235

వ. అనిన నించుక నవ్వి విప్వచ్ఛుండు వైరాటిం గని. 236

సీ. ఘోషయాత్రం గ్రవ్వు♦కొనినగంధర్వులఁ, జెండునప్పుడు సహా♦యుం డెవండు
ఖాండవంబున నింద్రు ♦ గండడఁగించెను, నప్పుడు నాకు స♦హాయుఁ డెవఁడు
పౌలోమముఖ్యులఁ ♦ బట్టి తుంచెడుకాల,మం దందు నాకు స♦హాయుఁ డెవఁడు
పాంచాలి వరియించు♦పట్టునరాజుల, నోర్చునప్పుడు సహా♦యుం డెవండు

తే. గురుని శకుని ధనదుని ♦ వరుణు నగ్ని,యమునిఁ గృపుఁ గృష్ణు బలిఁ గొల్చి♦నట్టినాకు
వీ రనఁగ నెంత నృపపుత్ర ♦ వెఱపు విడిచి,రథ మధిష్ఠించి నడపుము ♦ రథ్యములను.

అర్జునుఁడు రథం బెక్కి దేవదత్తంబు పూరించుట.

వ. *అని వానిం దనరథంబునకు సారథిం జేసి మహారథశ్రేష్ఠుం డగునర్జునుం డాక్షణంబున
శమీవృక్షంబునకుఁ బ్రదక్షిణంబు గావించి సర్వాయుధంబులును నంతరించుకొని
రథంబుపైఁ గలసింహకేతనం బెడలించి శమీమూలంబునం బెట్టించి విశ్వకర్మనిర్మి
తం బగుమహామాయం దలంచి సింహలాంగూలంబును వానరలక్షంబును నగునిజ
ధ్వజంబు గోరి వైశ్వానరుం బ్రార్థించుటయుం దత్ప్రసాదంబునం జేసి భూతంబు
లెల్ల ధ్వజంబునం దావేశింప సపతాకంబును సోపానంగంబు నగుహిరణ్మయరథం బాక

* సోపానంగము = అమ్ములపొదులతోఁ గూడినది.

సంబునుండి దిగి వచ్చుటయుం గని విస్మయంబు వలగొనుచుం దాని నధిష్ఠించి బద్ధగోధాంగుళిత్రాణుండును బ్రగృహీతశరాసనుండు నై యుత్తరాభిముఖుండై కపిధ్వజంబు కంపింపం గదలి మహాప్రాణంబునం జేసి శంఖంబు పూరించుటయు రోమహర్షణం బగు నమ్మహారవంబున. 233

తే. అవని మోఁకరిలం బడె ♦ హయము లవుడు, దండి చెడి తెంపువడి యుత్త ♦ రుండు నొగలఁ
గూబరము మ్రాఁతగాఁ గొని ♦ కూలఁ బడియె, నునురు చెడినట్లు మూర్ఛలో ♦ మునురుకొనఁగ.

వ. అయ్యవసరంబున. 240

తే. వాఁగెలం బట్టి యెత్తి వా ♦ ర్వముల మేను, నిమిరి నూల్కొనఁ జేసి య ♦ నిమిషవిభుని
సుతుఁడు భూమింజయుని దట్టి ♦ సాగఁ బుచ్చి, తేర్చి బిగియఁ గాఁగిటఁ గూర్చి ♦ తెలిపె నిట్లు.

చ. జడియకుమయ్య! నీ వెసఁద ♦ క్షత్రియపుత్రుఁడ వై విషాదముం
బడుదువె యిట్లు యుద్ధముల ♦ మధ్యమునన్ ఘనశంఖరావముల్
కనుకొనుచుందు భిద్రనుఁడు ♦ గాలుగజంబుల బృంహితంబులున్
విడివడ నాలకింపవొకొ ♦ వింతయె దీనికి నింత యేటికిన్. 242

క. ఈకరణి శంఖనాదము, నీకన్నను సోఁకినంత ♦ నే రిపు లగయున్
బ్రాకృతునిం బోలి విషణ్ణాకృతివై పడుట నీకు ♦ నపహాస మొకో. 243

వ. అనిన నుత్తరుం డల్లన నిట్లనియె. 244

శా. *వింటిం దొల్లియు శంఖనిస్వనములున్ ♦ భేరీమహారావముల్
గంటిన్ జన్యము లెన్నియేని యిటు శం ♦ ఖధ్వాన మొందేనిఁ గా
నుంటన్ వింటిమె నీధ్వజాకృతియు నిం ♦ తుగ్రం బుదగ్రంబు నీ
వింటం బుట్టిననిస్వనంబు జగదు ♦ ద్వేలమ్ము సాభీలమున్. 245

మ. ‡అకటా! కేతనకాంతిఁ గప్పవడి భూ ♦ మ్యాకాశముల్ వాదుకం
టికిఁ గానంబడవయ్యెడిన్ ధనుధ్వనన్ ♦ దీపించు శబ్దంబు మా
టికి నాశ్రోత్రములం బగిల్చెడి రథో ♦ డ్డీనధ్వనుల్ నామదిన్
వికలత్వంబును బొందఁ జేసెడిని నా ♦ ర్త్వరంబు కా కెట్లగున్. 246

క. †అనవుఁడు మఱియున్ నూల్కొనఁ, బొనరిచి విజయుఁడు విరాట ♦ పుత్రునిఁ గని యి
ట్లను నోయి! వెఱకు దృఢముగఁ, గొని రశ్మలఁ బదము లూఁది ♦ కొని నిలుము నొగన్.

క. అని యాశ్వాసించుచుఁ బాం, డునృపాలాత్మజుఁడు మఱియు ♦ నుం గడుఁ బూన్కిం
గొని యొత్తె దేవదత్తం, బనిమొన విద్విషుల గుండె ♦ లవిసి పడంగన్. 248

---

* జన్యములు = యుద్ధములు. ‡ ఆర్త్వరము = కలఁత. † రశ్ములు = పగ్గములు.

మ.*వసుధామండల మెల్ల దద్దఱిలె నీర్వాముల్ గలంగె న్వనీ
విసరం బెల్లెడఁ బెల్లగిల్లి పడె నుర్వీధ్రంబు లుఱ్ఱూఁత లూఁ
గె సమస్తస్థలులందుఁ జీఁకటులు మూఁగెం జేడ్పడెన్ జంతువుల్
దెస లీరైదును నిండి మండుకొనుపోల్కిన్ దేవదత్తధ్వనిన్. 249

ద్రోణాచార్యుఁ డర్జునుం జూచి నిమిత్తంబు లభివర్ణించుట.

వ. ఇట్లు ప్రచండగాండీవధనుర్జ్యానినాదమేదురస్యందననేమినిస్వనసమేతం బైననిజశంఖ స్వనంబున భూతలం బెల్ల నవియించుచుం బఱతెంచుధనంజయుం గాంచి ధనురాచార్యుఁ డెల్లరు విన దుర్యోధనుదిక్కు మొగం బై యి ట్లనియె. 250

క. ఉఱిమినగతి రథఘోషము, పఱతెంచెను భూతలంబు ♦ బ్రద్దలు వాఱన్
గుఱుతింప నిమ్మహారథుఁ, డఱమర లేదగును విజయుఁ ♦ డన్యుం డగునే. 251

వ. అని మఱియును. 252

సీ. తనరార వస్త్రశస్త్రములు వార్వంబుల,సంతోషకాంతులు ♦ సన్నగిల్లె
వెలుఁగ వగ్నులు నేయి ♦ వేల్చిన నినుఁ దున్న, యెడ నెదిరి మృగంబు♦లడలు గుడుచుఁ
గాకులు గ్రద్దలుఁ ♦ బో కాడు పెడముల, శకునంబు లపసవ్య♦సరణి నడచు
గోమాయు వఱచుచు ♦ వేమాఱుఁ దిరుగాడు, సేనాముఖంబునఁ ♦ జిత్రగతులఁ
ఆ. దెలియ దుర్నిమిత్త♦ములు క్షత్రనాశన, మగు తెఱంగు దోఁచు ♦ నఖిలయోధు
లును వివర్ణముఖము♦లను బరాభూతు లై, బెండువడి మెలంగు ♦ చుండి రిపుడు.

ఆ. సవ్యసాచిబాణ♦జాలంబులం బడి, నీదు సేన లెల్ల ♦ నెఱి దొఱంగఁ
జూచి పీడితుండ ♦ వై చేడ్పడియె దీవు, నిక్కమింతవట్టు ♦ నృపలలామ. 254

క. మన మెల్లగోవ్రజంబున్, మును ముట్టఁ బోవంగఁ బుచ్చి ♦ మొగ్గరముగ మూఁ
క సమర్చి పేర్చి పోరం, జను నేమఱుపాటు లేక ♦ సన్నద్ధుల మై. 255

వ. అనిన దుర్యోధనుండు భీష్మద్రోణకృపాదులం గలయఁ బరికించి యి ట్లనియె. 256

దుర్యోధనుండు నిమిత్తములు సరకుగొనక మాటాడుట.

క. నేనును గర్ణుఁడు చెప్పిన,దానిన కొని మఱియు నిపుడు ♦ తగఁ జెప్పెద నా
మానసమునందుఁ దృప్తిం, గానమి మీ రపహితంపు♦గతి విన నొప్పన్. 257

సీ.†అజ్ఞాతవాసార్థ ♦ మైనత్రయోదశ,వర్షంబు నిండక ♦ వాసవి యిటు
వచ్చె నేఁడియు వెండి ♦ వనవాస మొనరింప, వలయును గదె పాండ♦వులు క్రమమున

* నీర్వాములు = సముద్రములు. † వాసవి = ఇంద్రసుతుఁడు. కత్తి = అర్జునుఁడు;
మల్లడిగొను = పెనఁగొను;

నిది వణంబుగఁ దొల్లి ♦ యొదవిన సమయంబు,విడనాడి రాఁ గల్గి ♦ వెడఁగ చెవుఁడ
వచ్చినవాఁడేని ♦ వానిలోభమొ కాని, మనమోహమో కాని ♦ మల్లడిగొను
తే, నిందు హీనాతిరిక్తము ♦ నెఱుకపఱుపఁ, గలఁడు భీష్ముఁడు కార్యంపుఁగతియు ద్వివిధ
మొక్కరీతిగ నుండ వే♦యొక్కరీతి, నగు నెఱుఁగలేరు బుధులైన ♦ స్వార్థమందు.
చ. నవసవగాఁ బృథాసుతుల♦జాడ యెఱింగియు కాదె మాత్స్యులం
దవులఁ ద్రిగర్తులం బనిచి ♦ తత్పరత౯ మన మిందు వచ్చి గో
నివహముల౯ గ్రహించితిమి ♦ నిర్జరనాయకు లెత్తివచ్చిన౯
బవరము చేయనా నిపుడు ♦ పాండవులైనను జెప్ప నేటికి౯. 259
క. ఇతఁ డర్జునుండయేని౯, మతి నలరుచుఁ బణము తెలిపి ♦ మఱియు నడవికి౯
మితి వెట్టి పుత్త మొండొక,గతి యెసం బొడిచి గెలిచి ♦ కడతేర్త మని౯. 260
ఉ. ఇచ్చటికేగుదెంచుతఱి ♦ నీవిమతేశుఁడు పాండవేయులు౯
వచ్చిన నోహటింప కొక♦వంకగ నుండి యెదుర్త మంచు ము౯
హెచ్చగ నాడి తేరులప♦యి౯ మెయి నేరిచి యిట్లు తిచ్చమై
నిచ్చటఁ జూచుచుండి రిఁక ♦ నే మనువాఁడను ద్రోణభీష్ముల౯. 261
మ.*అనికన్న౯ యశ మిచ్చునట్టి దెదియే ♦ నాశింపఁగా లేదు గో
ధనముం బట్టినయిట్టిపట్టునను సు♦త్రాముండు గానీ యముం
డును గానీ పయి కెత్తివచ్చినను దో♦డ్రోఁ గెల్చుటో చచ్చుటో
పొనరింపం దగుఁ గాని రిత్త పురికిం ♦ బో నొప్పనే మానికి౯. 262
క. మానము గలుగునట్టిరు, మానమున నిట్టినీతి ♦ మఱిక మఱువం
బూనక గురునిం గా దని, పూనుఁడు ధైర్యంబు శస్త్ర♦మును ననికిఁ దగ౯. 263
మ.‡మత మెవ్వానిది యెట్టిదో యెఱుఁగుదు౯ ♦ మా దేశికుం డెప్పుడు౯
మతినేయుం బృథ కన్నబిడ్డలపయి౯ ♦ మాపై ననిష్టంబు వి
శ్రుతముం జేయుచునుండు వింటిరి కదా ♦ సుస్తోత్రపాఠంబు లా
గతుఁ డావానిని బెద్దసేసి భయముం ♦ గల్పించె నా నేనకు౯. 264
ఆ †అశ్వహేషితముల ♦ నరసి నిమిత్తముల్, తెలుపువాఁడువోలె ♦ దేశికుండు
బూతువోలెఁ బొగడి ♦ శ్వేతవాహను నాదు,వాహినులఁ గలంచె ♦ ద్రోహ మనక.
మత్తకోకిలము. పట్టినప్పుడు కట్టినప్పుడు ♦ పాఱినప్పుడు గుఱ్ఱముల్
బెట్టుగా సకిలించు నెప్పుడు ♦ బిట్టు వీచెడు వాయువుల్

---

* మాని = మానముగలవాఁడు; ‡ దేశికుఁడు = గురువు. † బూతు = బట్టువాఁడు.

పట్టి నెట్టన మోఁదియు నుబ్బులు ♦ పర్వతావళి వ్రయ్యు నీ
పట్టి వైననిమిత్తకోటులఁ ♦ బాటిసేయఁగఁ బాడియే. 266

తే. మమ్ము ద్వేషించి రోషంబు ♦ మది వహించి, కాక విజయునిఁ బొగడంగఁ ♦ గారణంబు
కలదె వానిపొనర్చిన ♦ కార్య మొకఁడు, తెలియవచ్చెనె గురునకుఁ ♦ దెలుపుఁడయ్య.

తే. కానఁ బరగుణవాదులఁ ♦ గానఁబోక, గోగణంబులఁ గాపాడుకొనుచు శౌర్య
మినుమడింపఁగ సేనల ♦ నెల్లకడల, మొగ్గరము చేసి పోరుట ♦ లగ్గు మనకు. 268

కర్ణుఁడు ద్రోణాచార్యు నధిక్షేపించి పలుకుట.

వ. అని పలుకుచున్న సమయంబునఁ గర్ణుండును. 269

సీ. ఆచార్యు లగువార ♦ లర్చ్యులు పూజింప, సన్నసంస్కారదో ♦ షాదులందు
యజ్ఞకర్మములందు ♦ హస్త్యశ్వరథచర్చ, లందు విచిత్రతహా ♦ ర్యాదులందు
నుపవనంబులయందు ♦ నుష్ట్రిఖరాజావి, కర్మమ్ములందు యో ♦ గమ్ములందు
నిష్టకథాకథ ♦ సేద్ధగోష్ఠులయందు, వేదశాస్త్రాదిస ♦ ద్విద్యలందుఁ

తే.*బ్రాహ్మణులును విశేషజ్ఞులుఁ ♦ బండితులును, గాని యిట్టిసంస్ఫోటాది ♦ కములయందుఁ
గానివారలు వారలఁ ♦ గడలఁ బెట్టి, కార్యగతుల తెఱంగులు ♦ గాంచు టొప్పు. 270

చ. వడిగలవీరుఁ డొక్కరుఁడు ♦ వచ్చెను వానిని జూచి యెల్లరున్
జడిసి వడంకుచున్నయటు ♦ జాడ గనుంగొన నయ్యె నక్కటా
యెడ గలుగంగ నుండుఁ డతఁ ♦ డింద్రసుతుం డగునేని యింద్రుఁడే
నుడుగక నేన నిల్చెద మ ♦ హోదధివెల్లువ వేలయో యనన్. 271

మ †నతపర్వంబులు రుక్మపుంఖములు తీ ♦ క్ష్ణప్రోజ్జ్వలాగ్రంబులున్
నుతిపాత్రోన్నతకాలపృష్ఠవిగళ ♦ న్నూత్నాశుగవ్రాతముల్
సతతంబున్ బవనాశనోద్భటగతుల్ ♦ సంధిల్లఁగా నేగి పా
ర్థతనుత్రాణము నించి మించు శలభ ♦ వ్రాతం బగంబుం బలెన్. 272

క. నారాచక్షేపణవి, స్ఫారస్మార్ధ్వరవంబు ♦ పర్వి జగమునన్
భేరీధ్వానము తెఱఁగున, భూరితరం బగుచుఁ దోఁపఁ ♦ బోరెద నాజిన్. 273

మ.‡పదుమూఁడేఁడుల కిష్టు వెండియును భీ ♦ భత్సుండు సంస్ఫోటమం
దొదవె న్నా కతిమైత్రిమైఁ దొడరి నే ♦ నుద్యద్గతిం బెక్కు లా

---

* సంస్ఫోటము = యుద్ధము. కడలఁ బెట్టి = దూరముగ నునిచి యని యర్థము.

† కాలపృష్ఠము = కర్ణునివిల్లుపేరు; పుంఖము = పిడి; ఆశుగము = బాణము; పవనాశనము = పాము.
అగము = చెట్టు. తనుత్రాణము = కవచము

‡ ప్రదరము = బాణము.

ప్రదరంబుల్ సువిసర్జనం బొనరుపన్ ♦ వానిన్ గ్రహింపంగ నా
త్రిదివేశుం డనఁ బ్రాతుఁ డయ్యెడిని గుం♦తీనందనుం డియ్యెడన్. 274

ఉ. విల్లిది కాలపృష్ఠ మన ♦ విశ్రుతి కెక్కిన దెల్లదిక్కులన్
దెల్లము గాఁగ నే నతని ♦ దీకొనఁ జాలనివాఁడఁ గాను మీ
రెల్లరుఁ జూచుచుండుఁ డని ♦ యెట్లగునో శలభంబులట్ల నా
భల్లము లారయం దగి న♦భంబున నిండి మునుంగు వెట్టెడిన్. 275

తే.*ధార్తరాష్ట్రునితో నేను ♦ దవిలి మున్ను, మాటలం జేసి చేసిన♦మేటిఋణము
తీర్చి మొదలంట శుచి నయి ♦ తేజ గంపు, నాలమం దిప్పు డర్జునుఁ ♦ గూల నేసి.

సీ. ఇంద్రాశనిం బోలు♦నింద్రనందను నోర్తుఁ, గలన నుల్కల మద♦గజము నట్లు
శస్త్రభృద్వరు జిష్ణు ♦ నస్త్రంబులం బట్టి, కట్టెదఁ బెనుఁబాము ♦ గరుడి యట్లు
శరదీప్తి వెలుఁగున♦న్నరు నార్చివుచ్చెద, శరధారలన్ వహ్ని ♦ జలద మట్లు
మచ్చరాసనముక్త♦మార్గణంబులు పార్థుఁ, బొందు వల్మీకమున్ ♦ భోగు లట్లు
తే.†రుక్మపుంఖాశుగముల స♦రుని కళేబ,రమును గావింతుఁ గర్ణికా♦రముల నచల
మును బలెం జూడుఁడయ్య రా♦మునికృపాతి,రేకమునఁ గొన్న నాధను♦ర్విద్యమహిమ.

శా.‡నావాలమ్ముల భూతసంచయముతో ♦ నర్తించునవ్వానరేం
ద్రావాసధ్వజమున్ ధరాతలమునం ♦ దార్చు న్వెలుంగం బడం
గావింతున్ రథరథ్యసూతసహితున్ ♦ ఖండింతు నాఖండలా
త్మావిర్భూతుని నాదురాహృదయశ♦ల్యం బుద్ధరింతున్ వడిన్. 278

ఆ. చూడ నిష్టమేని ♦ జూచుచుండుఁడు తేరు, లెక్కి నాపౌనర్చు♦నెక్కటిసమ
రమ్ము కాదయేని ♦ రయమునం బొండు గో,ధనముఁ గొంచు వీటి♦దారిఁ బట్టి. 279

వ. అనిన విని గర్హించుచుఁ గృపాచార్యుండు సూర్యసూతిదెసం గని. 280

కృపుండు కర్ణుం గర్హించి పలుకుట.

శా. ఓరాధేయ! బుధావిధేయ! విను నీ♦యుల్లం బ దెల్లప్పుడున్
బోరే కోరుచు నుండుఁ గార్యగతికిం ♦ బో దెప్పుడుం దప్పు లా
పోరం బెక్కులు గాన దాని బుధు లె♦వ్వారుం జెప్పరొ ప్పెంచు శాం
తారంభంబున నర్థసిద్ధి వడయన్ ♦ హర్షింతు రధ్యాత్మలన్. 281

---

* మాటలం జేసినఋణ మనఁగా నే నర్జునుం జంపుదు నని చెప్పినమాట యని గ్రహించునది.

† కర్ణికారము = కొండగోఁగుపువ్వు; ఇది యెఱ్ఱగా నుండును.

‡ నాదురాహృదయశల్యంబు = నా రాజుయొక్క హృదయరోగము; ఇక్కడ రాజు దుర్యోధనుఁడు అని గ్రహించునది.

తే. దేశకాలబలంబుల • తెఱఁగు లెఱిఁగి, సలిపినం బోర విజయంబు • సంభవించు
నెఱుఁగ కిట్లు పొనర్చిన • నెంతవాని, కేని విఫలంబ యై చేటు • దాన వచ్చు. 282

క. అది యట్టిద యగుఁ గావున, మది నారసి చూడ నిపుడు • మన మాతనితోఁ
గదనంబు సేయఁ గడఁగుట, పొదలినకార్యంబు గామి • పొడకట్టె నిటన్. 283

క. ఒక్కరుఁడు నరుఁడు మనకున్, జిక్కెన్ సామాన్యుఁ డనుచుఁ • జిత్తమునందున్
మిక్కిలిమక్కువ సేయుదు, వక్కట మీఁ దెఱుఁగ వింత • యైన న్వినుమా. 284

సీ. ఏకాకియై కాదె • వీఁక నాఖండలు, నోర్చి ఖాండవవనం • బేర్చి పేర్చె
నేకాకియై కాదె • లోకేశ్వరుం డైన, మాయాకిరాతుని • మట్టుపెట్టె
నేకాకియై కాదె • యేకవీరుం డైన, చిత్రసేనుం దోడఁ • జివ్వఁ జేసె
నేకాకియై కాదె • లోకకంటకు లైన, కాలకేయాదుల • గండడంచె

తే. నరయ నేకాకియై కాదె • ధరణిఁ గలుగు, నరులఁ బరిమార్చి దిగ్విజ • యంబు చేసె
వెలయ నేకాకియై కాదె • వృష్ణివరులు, వెగడుపడఁ దెచ్చెను సుభద్ర • వినవె కర్ణ.

ఉ. *నీవును నిన్నఁ బోలుధర • ణీధవకోటులు మేటులై కనుం
గో వడి యంత్రమత్స్యమును • గొట్టి మగంటిమిఁ గృష్ణఁ బట్టె నాఁ
డావిజయుం డొకండ కదె • యట్టియెడం దనతోడఁ బోర నై
కావరు లైనవా రెటు వి • కావిక లై చనిరో యెఱుంగవే. 286

క. చట్టువలఁ బగులఁగొట్టిన, జెట్టియు నసహాయశూర • శేఖరుఁ డగునా
దిట్ట నెదిరింప లేఁ డని, చెట్టకు నీ కిట్టు తెలియఁ • జెల్లుం జెపుమా. 287

సీ. కన్నని లేచిన • కాలాహిఁ గైఁ బట్టి, వ్రేళులఁ గోఱలు • వెఱికినట్లు
చెలరేఁగి వన మెల్లఁ • గలయఁ గ్రుమ్మరుమద, గజముపై నెక్కంగఁ • గడఁగినట్లు
బగ్గున మండుకా • రగ్గిలో నూనెగు, డ్డలతోడ దుముకంగఁ • దలఁచినట్లు
గళమునం దొకగండ • శిలఁ గట్టుకొని వార్ధి, దిగి కరంబుల నీఁదఁ • దగిలినట్లు

తే. సర్వశస్త్రాస్త్రవిద్వరి • ష్ఠతవహించి, గండుమిగిలినపార్థుని • భండనమున
వీఁక నెదిరింప నెంచితి • వెఱ్ఱి వగుచుఁ, దులువ నినుఁ బోలుదుర్మతి • గలఁ డెయొకఁడు.

మ. ‡మనచేతం బడుమాఁడువర్షము ల • సామాన్యక్రియం గస్తికై
వనటం బొంది విపాశకేసరివలెన్ • వచ్చెన్ గుణాఢ్యాన మి
వ్వనమెల్లం బడి మాఱుమ్రోయ నిటు వి • వ్వచ్చుండు రౌద్రాకృతిన్
మన కెల్లన్ భయ మావహిల్లెడి ననిన్ • మల్లాడినం దెల్ల మై. 289

---

* కావరులు = దుర్మదులు. ‡ విపాశకేసరి = కట్టువిడినసింహము. మల్లాడు = పెనఁగాడు.

క. కప్పవడి కూపపతిష్ఠకిఁ, జొప్పడునిష్పార్థఁ జెనకఁ • జూచినమనలన్
జెప్పనది యేమి జమునకు, నప్పనమై పోక యుందు•మా నూతనుతా. 290

తరువోజ. విను మట్టి దగుఁ గాన•విడిచి వాక్కలహ•విధ మీవు నేను బృ•థ్వీధవుండు నది
తనయుఁ డాచార్యుఁ డా•తనితనయుండుఁ •దక్కనుంగలవారుఁ • దవిలి సైన్యంబు
దనరంగ వ్యూహమై • తవులంగఁ జేసి • దండధరుం డనం • దగి వచ్చువాని
ననిఁ దాఁకి పోరుద • మది లెస్సమార్గ • మగు సాహసము దగ•దయ్య నీ కిపుడు.
వ. అవ్వు డశ్వత్థామ కర్ణునిదిక్కు మొగంబై. 292

—•◆ అశ్వత్థామ కర్ణదుర్యోధనులం దూలనాడుట. ◆•—

ఉ. గోవుల గెల్చి తే మవియు • గోష్ఠము దాఁటవు సమ దాఁటి పైఁ
బోవుట గల్గ దింతకును • బొంచ్చెము లేనిగతిం బురప్రవే
శావసరంబు గా దరిము•ఖాంతరవర్తుల మిట్టిపట్టునన్
నీ విటు లేల సిగ్గరుగ • నిల్చి వచింపఁగ నైతి వక్కటా. 293

తే. *పెక్కుసంగ్రామములయందు•నుక్కడంచి, శాత్రవసమూహములనెల్ల•జయముఁగాంచి
తద్ధనము లెల్లఁ గైకొన్న•ధన్వి యైన, దంభముల నిట్లు గాఁడు రా•ధాతనూజ. 294

తే. †దహనుఁడు దహించు నెంతయు • మిహిరుఁ డెరియ
వెలుఁగు సచరాచరంబు లై • వెలయు నెల్ల
లోకములఁ దాల్చు వసుధ నీ•లోన నున్న
గరువ మేరికి నున్నట్లు • కనము కర్ణ. 295

సీ. నలువ నిర్మించెను • నాల్గువర్ణములకు, విహితకర్మంబులు • విస్తరిల్లఁ
జదివి విప్రుండు య•జనయాజనంబులు, నలువు సంతుష్టిమై • సంతతంబు
వి ల్లంది వైరుల • నెల్లఁ దున్మి ధనంబు, వడసి రాజు యజించి • వఱలుచుండుఁ
గృషివిత్తమున నకి•ల్బిషకార్యములు చేసి, వైశ్యుండు ధర్మత•త్పరతఁ దనరు
తే. నాలుగవజాతి మూఁడువ•ర్ణముల కెపుడు, నలిపి శుశ్రూషణము పుణ్య•సరణిఁ జనును
వైతసీవృత్తి వంచన•వలనఁ గాంచి, యిహపరములు సెడం జేయు • నెవ్వఁ డైన.

ఉ. క్షత్రియుఁ డైనవాఁ డెపుడు • శస్త్రము పట్టి రణాంగణంబునన్
శత్రులఁ గొట్టి తద్ధనము • సర్వముఁ గైకొను టొప్పు ధర్మమై
ధాత్రి దురోదరప్రియుఁ డ•ధర్మపరుం డగువాఁడు హీనుఁ డై
పాత్రత లేక దుర్గతుల•పా లయి పోవు మహీశుఁ డేనియున్. 297

---

* ఇట్లుగాఁడు = నీవలెం గాఁ డని భావము.   † మిహిరుఁడు = సూర్యుడు;

మ. *కితవుం డీకురువంశపాంసనుఁడు దుష్కీర్తిం బడన్ వంచనా
వ్రతముం బూని దయారసంబు విడి తా • వైతంసికుం డట్లు దై
త్యతిఁ దాల్చెన్ సహదేవునే నకులునే • శ్వేతాశ్వునే భీమునేఁ
బితృనాథాత్మజునే ననిం గెలిచెనే • వే యేల నేఁ జెప్పఁగన్. 298

క. నమ్మినబంటవు కురువంశమ్మున కీ వైన వారి • సంగ్రామమునన్
గ్రమ్మఁగొని పొడిచి గెలిచి యశమ్మునఁ గా వైతి ప్రజలు • సమ్మతి నొందన్.

వ. అని యంతం బోక దుర్యోధనుదిక్కు మొగంబై. 300

చ. అని మొనకట్ట లేక కిత • వాధముపంపున నేకవస్త్రయై
చనుఁ ద్రుపదాత్మజన్ సభకు • జంకక కొంకక తెచ్చి పాపముం
బొనరిచి తీవ్రతత్కృతికి • భూతలమందుఁ బిపీలికాదులై
నను మఱి సేయ వన్నను మ • నంబునఁ దత్ప్రతు లెట్లు సైఁతురో. 301

తే. పండితుఁడ వయి పెక్కులు • పలికి తీవు, చాలు నీక ధార్తరాష్ట్రనా • శమున కిట్లు
పుట్టి వచ్చెను విజయుండు • పూర్వవైరమంతయును దీర్చివుచ్చు నే • రడ్డ మైన.

తే. గరుడగంధర్వయక్షరా • క్షసపిశాచగుహ్యకాదులఁ జీరికిఁ • గొనఁ డతండు
నీ వనఁగ నెంతవో వాసు • దేవసముఁడు, వాని నగ్గింప నెవ్వ నె • వ్వాని కైన. 303

క. దివిజులలోనం దివిజుం, డవు మనుజులలోన మనుజుఁ • డవు నర్జునుఁ డీ
భువిలోన వాని కీ డనఁ, దవినజనుం డొకఁడు లేమి • తథ్యం బరయన్. 304

ఉ. పుత్రిన కెత్తువచ్చు నని • పోల్చి వచించెను ధర్మశాస్త్రముల్
ధాత్రిని బుత్రుఁడో యనఁ బ్ర • శంసకు నెక్కినకారణంబునం
బాత్రతఁ గాంచి మిత్రుఁ డన • వచ్చి ప్రియంబున కైనఛాత్రునిన్
స్తోత్రము చేయఁగాఁ దగదె • ద్రోణున కిందున నింద వచ్చునే. 305

శా. జూదం బాడినయట్లు పాండవుల నం • క్షోభింపఁగాఁ జేసిన
ట్లాదాయాదులరాజ్యముం గొనినయ • ట్లాద్రోవదిం గొల్వులో
వాదుల్ సెల్లఁగ నీడ్చిన ట్లగునె వి • ప్లవాచ్యుండు వచ్చెన్ రణ
ప్రాదుర్భావమునన్ జయింపుఁ డరి తే • వ్వ స్నీవు నీమామయున్. 306

క. మివులుం గాలాంతకుఁడున్, బవనుండున్ మిత్తి బాడ • బద్వాలనుండున్
గవిసినను లోక మంతయు, మివులకయుండంగఁ జేయు • మెఱసి నరుఁ డనిన్. 307

---

* కితవుఁడు = జూదరి. వైతంసికుఁడు = కిరాతుఁడు. శ్వేతాశ్వుఁడు = అర్జునుఁడు.
పితృనాథాత్మజుఁడు = ధర్మరాజు.

ఉ. *గాండివ మడ్డసాఱులను • గ్రిక్కఁడు గ్రక్కునఁ జండకాండముల్
గొండలఁ బిండి సేయుటకుఁ • గూడ సమర్థము లవ్వి కాలకా
లుం డన నర్జునుండు మిగు•లుం దగు నుండనియట్లు మాఱఁకలం
ఱెంచు దురోదరం బనఁగఁ • జేయు మనిన్ సహమాతులుండవై. 308

తే. గోపదము వట్టికొని మత్స్య•భూపుఁ జేగు, దేఁ బొమ్మతు మంటిమేకాని • దేవరాజ
సుతుఁ డనిసఁ గాదు యోధులు•మతి సెడంగ, నెట్లు సొచ్చినఁ జొత్తురే •నట్లుగాను.

భీష్ముఁడు ద్రోణాదుల నుపశమింపఁ జేయుట.

వ. అని పలుకుచున్న సమయంబున గాంగేయుండు గాంధారేయుం గాంచి యిట్లనియె.

క. ద్రోణుఁడు శారద్వతుఁడున్, ద్రోణాయని నుడివినట్టి•నుడు లెల్లఁ గడున్
రాణ లెసంగెనుఁ గర్ణుని, బాణంబులు నుడులు నొక్క•పదనునఁ బొదలున్. 311

తే. తెలిసి యాచార్యు లగువారు • దెలుపి రట్లు, దేశకాలంబు లెఱిఁగి భూ•మీశుఁ డేపునఁ
జివ్వకుం గాలుద్రివ్వట • శేరియ మ్మట్లు, కాకయుండినఁ గీడగు • లోకమందు. 312

తే. సూర్యతేజస్కు లగునట్టి•సూను లేగు, గనికి నెత్తివచ్చిన మోహ • మందఁ డినున
కభ్యుదయము గోరినపండి•తాగ్రగణ్యుఁ, డెట్టివాఁడును స్వార్థమం • దెఱుఁగలేఁడు.

వ. అని కృపద్రోణాశ్వత్థామలదిక్కు మొగంబై. 314

సీ. కలఁగకు మాచార్య • కర్ణవాక్యములకుఁ, గాదు వైరమునకుఁ • గాల మిద్ది
క్షమియింపు మెడఁద నా•చార్యనందన పని, గలదు చాలినయంత • కలఁత విడుము
కినియఁబోకుము సైఁపు • మనుచుంటి నో కృప, గంటుమీఱుచు పగ•తుండు వచ్చెఁ
బోలుచు మీఁకడ నస్త్ర•ములు శస్త్రములు సూర్యు, నెడఁ బ్రకాశము వోలెఁ•గడిమి మెఱసి

తే. వేదములు నాల్గు నున్ ధను•ర్వేద మొకఁడు, తెలిసి బ్రాహ్మ్యంబు క్షాత్రంబుఁ గలిగి వెలుఁగు
మీఁకు భార్గవరాముఁడు • గాక లోక, ములను బోలించి చూచినఁ • గలఁడె యొకఁడు.

క. భేదమునకు సమయం బిది, గా దని మది సైఁచి కార్య•గతి కభిముఖులై
వాదులకుఁ గాక మీరలు, నా దగునుడి విశ్వసించి • నడ నర్థింతున్. 316

వ. అనిన నశ్వత్థామ యిట్లనియె. 317

ఉ. మ మ్మిట్టు లంట న్యాయ మగు•మార్గము గాదు కురుప్రవీర! రో
షమ్మును జేసియుం గురుఁడు • సద్గుణనందనుఁడై వచించె న
య్యమ్మునఁ జేసి శత్రుగుణ • మైన గురూత్తరుదోష మైన న్యా
య్య మ్మని తోఁచిన ట్లనఁగ • నౌ నని శాస్త్రము చెప్పుచుండదే. 318

* దురోదరం బనఁగఁ జేయు మనిన్ = అనఁగా దురోదర మెట్లు చేసితివో అట్లు యుద్ధము చేయుము అని యర్థము.

క. పుత్త్రప్రతిమానుం డగు,ధాత్రినిగుణగణము లిట్లు ♦ చాపగురుఁడు తా
స్తోత్రము సేయం దగు నీ,మాత్రమునకు సూతసుతుఁడు ♦ మార్కొన నగునే. 319

వ. అంత దుర్యోధనుండు శాంతనవప్రేరితుండై కర్ణుం బురస్కరించుకొని గుర్వంతికంబు
నకుం జని ప్రాంజలియై యి ట్లనియె. 320

క. క్షమియింపుమయ్య మము మా,వినుతోక్తుల కాత్మ శాంతి ♦ వెలయింపు మభే
ద్య మగుగతి మొగ్గరంబుల్, సమకూర్పుము కరుణఁ జేసి ♦ చాపాచార్యా. 321

వ. అని ప్రార్థించినం బ్రసన్నుండై ద్రోణాచార్యుం డి ట్లనియె. 322

తే. తొలుతఁ బలికినభీష్ముని♦పలుకుబడిన, యలుక వోయెఁ బ్రసన్నుఁడ ♦ నైతి దీని
కింత యేటికి మరల నీ ♦ విట్లు పలుక, నేల యని యోధముఖ్యులఁ♦బోలఁ జూచి. 323

మ. అరి దుర్యోధనుదిక్కు మోమయినఁ జే♦యం జాలన ట్లీరు ఘో
రరణంబుం బొనరించి మించి తెగువన్ ♦ రక్షింపుఁడీ మాన మె
ల్లరుఁ బ్రోవై విడకుండుఁ డొక్కమొగిఁ దె♦ల్లంబే కదా మీకు భీ
కరుఁడై గాసిలి వచ్చు నిచ్చటికి ని♦క్కౌంతేయుఁ డంతే పగన్. 324

వ. అని పలికి దుర్యోధనుం డింతకుము న్నడిగినసమయకాలంబు నిరూపింప నిలింపనదీ
నందనుం డర్హుం డనిన నతండును. 325

—●●◆ భీష్ముఁడు సమయం బగుట యెఱింగించి పాండవుల నగ్గించుట. ◆●●—

సీ.* తెలియంగవినుఁడయ్య♦కళలుఁగాష్ఠలుముహూ,ర్తములుదినములుప♦క్షములుమాస
ములు ఋక్షములు గ్రహ♦మ్ములుఋతువులువత్స,రములుగాఁగాలచ♦క్రమ్ముదిరుగుఁ
గాలవిభాగంబు ♦ గలిగి జ్యోతిర్వ్యతి,క్రమమున, నై దేసి♦సముల కొక్క
మాసద్వయము హెచ్చి♦ మసలు నయ్యధికమా,సము లైదు నీరారు♦తుపలుఁ గాఁగ

తే, నిండెఁ బదుమూఁడువర్షముల్ ♦ నిన్నటి కని, నేఁ దలంచెదఁ బాండవుల్ ♦ నిలుపుకొనిన
ప్రతిన సెల్లెను గాన భీ♦భత్సుఁ డెడఁద, నిట్టినిశ్చయ మెఱిఁగి తా ♦ నిచట వచ్చె. 326

ఉ. పాండుకుమారు లెల్లరును ♦ బండితవర్యులు ధర్మతత్పరుల్
కొండొకలోభమార్గమున♦కుం గడగట్టెడువారు గారు ధ
ర్మం డన నై తదగ్రజుఁడు ♦ మోహము లే కతిదుష్కరంబ యై
యుండినఁ బూన్కి దీర్చుటక ♦ యుంచును ధర్మము తప్పఁ డెప్పుడున్. 327

---

* ఇందుఁ బాండవులు వనవాసమునకుఁ బోయినదినము మొదలుకొని యైదేసిసంవత్సరములకు రెండు
నెలలచొప్పున వచ్చినయధికమాసము లయిదు, దినములు పదిరెండు, నయి నాటితో 13 సంవత్స
రములు నిండె నని చెప్పఁబడి యున్నది.

చ.*వఱలఁగినధర్మపాశముల బద్ధుల రై పడి వేచియుండియున్
దఱి వడి విక్రమంబునను దాయల నోర్చి రణాంగణంబునన్
జిఱుకుచు రాజ్యముం గొని భుజింపఁగ నుండిరి కాని పాండవుల్
తెఱకువ లేక నీతి చెడఁ ద్రిమ్మరువారలు కారు చూడఁగన్. 328

మ. అనృతం బాడిరి పాండునందను లధర్మాసక్తు లై రంచు నిం
దను బొందన్ మది నెంచ రట్టియది దైన్యం బత్తు రుద్వృత్తుగన్
వినుఁడీ కాలమునందుఁ బొందఁ దగుదానిన్ గోత్రభిద్గుప్త మై
నను శత్రుంబునఁ జేసి కొందురు నిజానంతప్రభావంబునన్. 329

క. కావున మన మెల్లరమును, దేవమెయిం దాఁకి విజయసింహముతోడన్
భూవలయ మెంచు తెఱఁగునఁ, బోవలయుం గార్యసిద్ధి మూలము గాఁగన్. 330

ఉ.†ఆలమునన్ జయాజయము లయ్యెడుఁ గాని జయంబె యానసం
జాలము వైరమున్ మదిఁ బొసంగ నెసంగఁగ వచ్చినట్టి డా
ఖీలదవానలం బనఁగఁ బేర్కొన వచ్చినవానవాత్మజుం
డేల విలంబనం బరయుఁడీ వదిసేయుటొ సంధిసేయుటో. 331

తే. అనిన దుర్యోధనుం డను నాపగేయు,దీన మొగంబయి సంధి యెట్లైనఁగుఁ బాండ
వులకు నే రాజ్య మీ నింత కలహమునక,కాలుద్రవ్వితి దానికై కడఁగ వలయు.

భీష్ముండు ప్రకృతకార్యము నిర్ణయించి చెప్పుట.

వ. అనిన గాంగేయుం డట్లయిన నేఁ జెప్పినట్లు సేయు మని వెండియు. 333

సీ.‡బలఁగంబులన్ నాల్గుపాళ్లుగ జేసి నీ, వొకపాలు గొని చను మూరు వట్టి
కదుపులం గొని వెన్కఁ గదలంగ వలయు వే,ఱొకపాలిమూఁక నీకూఁత యగుచుఁ
గడరెండుపాళ్లతోఁ గదుకొని మే మేగు,దెంచు భీభత్సుని నొంచఁ గలము
ద్రోణుండు కర్ణుండు ద్రోణిపుత్రుండును, నేను గృపుండును నిలువరింతు
తే. మింద్రు నైనను మర్త్యభూమీంద్రు నైన, వేల మకరాలయంబును బోలె శంక
విడువు మన నట్లు గావించి వెడలె మున్ను, ధార్తరాష్ట్రుఁడు తనప్రోలిదారి వట్టి.

వ. అనంతరం బక్కురుపితామహుం డెల్లమూఁకల నొక్కమొగ్గరంబు గావించి దాని మధ్యంబున నాచార్యుండును దక్షిణంబునం గృపుండును నుత్తరంబున నశ్వత్థామయు నగ్రభాగంబున నంగరాజును నిలువ నియమించి తాను బశ్చాద్భాగంబున మోహరించి నిలిచియుండె నయ్యవసరంబున. 335

---

* చిఱుఁకు = విజృంభించు; తెఱకువ = వివేకము. † ఎసంగు = విజృంభించు; పేర్కొనవచ్చిన = స్తుతింపఁదగిన. ‡ ఊరు = ఇట హస్తినాపురము గ్రహించునది.

సీ. రథఘోషమునఁ జేసి ♦ పృథివీతలం బెల్లఁ, గులపర్వతాళితోఁ ♦ గ్రుంగఁబాఱ
గాండీవమౌర్వీప్ర♦చండటాంకృతిఁ జేసి, పొరిఁబొరి దశదిశల్ ♦ బూరటిల్ల
దేవదత్తోద్భవా♦రావంబునం జేసి, దిగ్గజంబులు ద్రెల్లి ♦ మొగ్గతిల్లఁ
బ్లవగధ్వజప్రభా♦పటలంబునం జేసి, మేదినీస్థలి మిఱు♦మిట్లు గొలుప
తే. వీతిఖురఘట్టనంబున ♦ విస్ఫులింగ, ములు నభోభాగ మంతయు ♦ ముసురుకొనఁగ
దాయలమనంబు లెల్లను ♦ దల్లడిల్లఁ, బ్రళయభైరవుఁ డన వచ్చె ♦ ఫాల్గునుండు.
వ. ఇట్లు దఱియ వచ్చినగాండీవిం గాంచి ద్రోణుం డెల్లరు విన ని ట్లనియె. 337

ద్రోణాచార్యుం డర్జునుం బ్రశంసించుట.

మ. బళిరే! పార్థునిగాండివం బశనికిం ♦ బ్రత్యర్థులై యె కర్ణశ
ష్కులికల్ ప్రీలఁగ మ్రోయు నాధ్వజముపైఁ ♦ జూపట్టు శాఖామృగం
బలఘూదారగతిన్ జ్వలించి బలశి♦న్యాసంబునన్ సాధ్వసం
బొలుకుం జిందము చిందు చం దయి బలం ♦ బూగాడఁ గావించెడిన్. 338
శా. నాపాదంబుల రెండుమార్గణములున్ ♦ నాశ్రోత్రయుగ్మోపకం
ఠాపాతంబుగ రెండుబాణములు న♦య్యాఖండలాత్మోద్భవుం
డాపద్బాంధవుఁ డేసి మ్రొక్కి కుశల♦వ్యాహారముం జేసె నా
హా! పుత్త్రప్రతిమాను వీనిఁ జిరకా♦లావాప్తి వీక్షించితిన్. 339
తే. వనుల వసియించి పండ్రెండు♦వత్సరములు, చేసి యతిమానుషం బైన♦చేత లీతఁ
డిట్లు గురుభక్తి మెయి నాకు♦నెఱుఁగ వినిచె, నేను ధన్యాత్ముఁడన్ వీనిఁ♦గాననగుట.
మ. శరియున్ ఖడ్గియు ధన్వియుం గవచియున్ ♦ శస్త్రాస్త్రియున్ శంఖియున్
బరమస్యందనియుం బతాకియును శ♦శ్వత్తూణియుం జక్రియున్
వరగోధాంగుళియుం గిరీటియును నై ♦ వర్ణింపఁగా నొప్పు నీ
సురరాణ్ణందనుఁ డిప్పు నిప్పవగిదిన్ ♦ శోభిల్లి భల్లంబులన్. 341
వ. అని ప్రశంసించుచుండఁ బాండవమధ్యముండు కురుబలంబుల నెల్లఁ గలయం గనుం
గొని మత్స్యమహీవల్లభాత్మజుదిక్కు మొగంబై యి ట్లనియె. 342
చ. ‡హయములఁ దోలి వాహినికి ♦ నంతల నింతలఁ దేరు ప్రోవ ని
మ్మయనమునం దెవం డయిన ♦ నడ్డిన నాతని నొడ్డి దొడ్డరా
జయినసుయోధనుం గదియ ♦ నై వడి వానిశిరంబుపైఁ బడన్
నయమున నెంచుచుంటి నది ♦ నాకు మహోత్తరపర్వ ముత్తరా. 343

‡ అయనము = మార్గము.

శా. భారద్వాజుఁడు భీష్ముఁడుం గృపుఁడు న◆శ్వత్థామయుం గర్ణుఁడున్
బారుల్ దీరి మెలంగుచుండి రరిసై◆న్యంబందు నం దందుఁ గ్రం
బై రాజొక్కఁడు గాన రాఁ డివు డిటం ◆ బ్రాణంబు దక్కించుకో
నో రాజిం గొని దక్షిణంపుదెస కే◆గుం బోలు వేగంబునన్. 344

క. విడిచి రథానీకములన్, వడి వడి దుర్యోధనుండు ◆ వఱలువలనికిన్
నడిపింపు రథము వానిం, బొడిచి గెలిచి కొందు గోస◆మూహముల నటన్. 345

తే. అనుచు వైరాటి రశ్మల ◆ నట్టిపట్టి, సడల విడిచి హయంబులం ◆ జనఁగ నూలు
కొలుపుడుం దృటిమాత్రలోఁ ◆ గురువిభుండు,చనినచక్కటి నరదంబు◆చనియెనంత.

అర్జునుండు కౌరవబలంబులం దోలి గోవుల మరలించుట.

తే. సరకుగొనక మహారథ◆వరుల నెల్ల, దిగవిడిచి సవ్యసాచి వే ◆ యగు తెఱఁగున
నరుగుటలు సూచి తచ్చిత్త◆మరయు నెఱిఁగి,కృపుఁ డనియె నిట్టు లెల్లర◆కపుడు తెలియ.

ఉ. రాజిట లేమిఁ జూచి పర◆రాజభయంకరుఁ డైనపార్థుఁ డీ
యోజ మెయిన్ గమించెడిని ◆ నొంచెడి మించినకిన్క వెన్కకుం
గాఁ జను నెల్లవారలకుఁ ◆ గాలభుజంగమభీషణాకృతిన్
రోఁజుచు నుండె గాండివము ◆ రుద్రుఁడు చాలఁడు వాని కియ్యెడన్. 348

తే. †జిష్ణుఁ డగువాని నెదిరింపఁ ◆ గృష్ణుఁ డైన,జిష్ణుఁ డైన నోడెడు నని ◆ చెప్ప నొరులఁ
జెప్పఁగావలయునె జగ◆జ్జెట్టి యైన,వానిచేవకుఁ గురురాజు ◆ వచ్చుట నిజము. 349

ఆ. ధనము లేల మనకు ◆ ధాన్యంబు లవి యేల, పసు లివేల శస్త్ర◆విసర మేల
సరశరాబ్ధి మునిఁగి ◆ నావ నాఁ బొడ వఱె, కౌరవేశ్వరుం డొ◆కండ యైన. 350

వ. ‡అని బలంబుల నెల్లఁ బురికొల్పుచున్నసమయంబునఁ బురుహూతపుత్త్రుండు ధృతరాష్ట్రపుత్త్రుని సేనావారంబుఁ జేరం జని తనపేరు చెప్పి యప్పుడు ముప్పిరిగొనుక్రోధంబున నమందగతిం జిందంబు పూరించి ధనువు సారించి కేతనంబునం గలభూతంబు లార్వ మౌర్వీరవంబు గావించి నిరంతరంబుగ శరపరంపరలం బరఁగించి విక్రమించుటయుం గని మూఁకలు చీకాకు పడి చిందఱవందఱై చెదరి చేతు లెత్తి మ్రొక్కి పిక్కబలంబు చూపె నట్టియెడ. 351

శా. మౌర్వీసంజనితారవంబు రథనే◆మ్యుద్ధారవంబున్ బతా
కోర్వారావము శంఖరావము కలం◆బో గ్రారవం బొక్కఁ డై

† జిష్ణుఁడు = జయశీలుఁడు; అర్జునుఁడు; ఇంద్రుఁడు. ‡ పిక్కబలంబుచూపె = అనఁగాఁ బఱచె నని తాత్పర్యము.

యుర్విన్ బ్రాయుచుఁ దోఁక లెత్తుకొని భీ ♦ తత్వోద్రేకముం బొంది గో
వర్గౌఘంబును విచ్చిపాఱి మరలెన్ ♦ సాధ్యంబు గా కేరికిన్. 352

క. అంభారవంబు సెలఁగఁ, గుంభిని యద్రువంగ విఱిగి ♦ గోగణము వడిన్
జృంభించి మరలి పాఱెన్, స్తంభించి బలంగ మాఁగఁ ♦ జాలక యుండన్. 353

వ. అంత. 354

ఆ. కురుబలంబుఁ దోలి ♦ గోవుల మరలించి, మత్స్యపురికిఁ బుచ్చి ♦ మానధనుఁడు
ఘనుఁడు సవ్యసాచి ♦ కౌరవేశ్వరు నెదు,రొక్కనఁగ నచోటు రథము ♦ చనఁగఁ దోలె.

క. అనవుడు విస్మయపడి ముని,జను లిట్లని రొక్కనరుఁడు ♦ శౌర్యస్ఫూర్తిన్
ఘను లగుపెక్కురఁ జీరికిఁ, గొన కిట్లు దురంబునేఁత ♦ కుం దిగెఁ జెవుమా. 356

వ. అనుటయును. 357

ఆశ్వాసాంతము.

ఉ. నీకరుణాకటాక్ష మెవ ♦ నిం జనఁగాఁ బ్రసరించి మించునో
యాతృపణుండునుం బ్రదిజగ ♦ దంచితవిగ్రహుఁ డై మహోన్నత
శ్రీకలితుండు నై త్రిదశ ♦ శేఖరుఁ డై చెలువారు వానికిన్
లోకము లెల్లఁ దెల్లముగ ♦ లోఁబడ నోఁ గద లోకరక్షకా. 358

గద్యము.

ఇది శ్రీమదధునాతనోభయకవిమిత్ర వేంకటయజ్వాగ్రపుత్ర
సమారాధితవిబుధరాజ శ్రీపాదకృష్ణమూర్తికవిరాజ
ప్రణీతంబయిన శ్రీకృష్ణభారతంబునందు
విరాటపర్వంబునం దృతీయాశ్వాసము.

శ్రీ. శ్రీ. శ్రీ.



శ్రీ

బాలాత్రిపురసుందర్యై నమః.

శ్రీకృష్ణభారతము

విరాటపర్వము—చతుర్థాశ్వాసము.

———— ○ ————



కనకవల్లీశాహ్వ
తోక్కనదాదిత్యుఁ డగుచు • గురుతర తేజ
శ్శ్రీకుఁ డయి లోకతమముం
బోకార్చెడుచంద్రదమౌళిఁ • బ్రోవుము దేవా. 1

వ. అక్కథకుండు శౌనకాదిమహామునుల కి ట్లనియె నట్లు గోగణంబుల నెల్ల మరలించి మరలని శౌర్యంబున దుర్యోధనాభిముఖుం డయి చనుచున్న బీభత్సుం గాంచి కురుప్రవీరు లెల్లరు నల్లంతదవ్వులం గూడముట్టిన నతండు మిట్టిపడి విఱుపట్టం గని యి ట్లనియె. 2

ఉ. కాంచనరూపరజ్జువులఁ • గ్రాలెడువార్వములం గ్రహించి నీ
వెంచఁగ సూతకృత్యము వహించి విరోధిసమూహమందు దీ
పించెడునట్లు సేయు మటఁ • బెద్దపగ న్ననుమాన్కనంగ నుం
కించెడు సూతజుం డతని • కిన్ భుజగర్వ మఖర్వ మారయన్. 3

క. కురుపతిప్రాపున మిక్కిలి, గరువం బెసలార నుండుఁ • గలహాసక్తుం డై
బిరుదుమగం డాతనిపరి,సరమున కే నరుగఁ దలఁతు • సరగం జనుమా. 4

వ. అనిన నుత్తరుం డట్ల యగుం గావుత మని వాతరయంబున హయంబులం దఱిమి కొని చనియె నంతఁ జిత్రసేనుండును శత్రుసహుండు జయుండు ననుమహారథులు రథవ్రాతంబుతో నంగరాజాంగరక్షకులై సంగరరంగంబునుండి ముంగల వచ్చి వివ్వచ్చుం దాఁకి విచ్చలవిడి పెచ్చుపెఱుఁగుటయును. 5

—◆◆— అర్జునుండు చిత్రసేనాదులం జంపి కర్ణుం బాఱఁదోలుట —◆◆—

తే. వచ్చి వివ్వచ్చుఁ డెంతయు • హెచ్చి కినుక, గదుర నెదిరినవారలఁ • గదలనీక
ముసురుకొని గాండివంబున • విసరి శరపరంపరలఁ ద్రెళ్ల నేసె నా • రథికవరుల. 6

క. ఆసంకులసమరంబునఁ, గానంతయు నెదఁ దలంకు ♦ గానక భటులన్
వీసర వోఁ బెగ నేసెన్, వాసవి తనలావు జనులు ♦ వర్ణింపంగన్. 7

చ. అనిమొనఁ జిత్రసేనముఖు ♦ లట్లు వడంగ వికర్ణుఁ డొక్కఁడే
రొనరఁగ నెక్కి వచ్చి బహు♦లోగ్రశరంబుల బాహులేయుఁ బో
లినవరుఁ గాఁడ నేసి నొగి♦లించిన నించుక నవ్వి క్రొవ్వుఁ గ
వ్వినగజమట్లు కన్గొనల ♦ వీరవరేణ్యుఁడు కెంపు నింపుచున్. 8

చ. పిడుగులపిల్లలో యనఁగఁ ♦ జేకొన వచ్చినచిచ్చుటంపలన్
గడిమిమెయిన్ గుణధ్వనుల ♦ గర్జిలుగాండివవారిదమ్మునన్
విడుచుచుఁ దాఁకుదెంచు నరి♦వీరుల నొంచుచు నవ్వికర్ణునిన్
దొడసి సిడంబుతోడ నిలఁ ♦ దున్గిపడం బొనరించెఁ జాపమున్. 9

క. ఛిన్నధ్వజధన్వుం డై, ఖిన్నుం డగుచుఁ దను పోరి♦కిం గాక వడిన్
ద న్నెల్ల రరసి నవ్వఁగ, బన్నమునకు సైఁచి చనియెఁ ♦ బ్రాణభయమునన్. 10

తే. అట్లు వెన్నిచ్చి ధార్తరా♦ష్ట్రావరజుఁడు, వెఱచఱచి పాఱినంతన ♦ విక్రమించి
మించువివ్వచ్చుఁ గని కోప♦గించి తాఁకు, దెంచె శ్రుతుంతపుఁడు శర♦సంచయమున. 11

మ. †అలశ్రుతుంతపశస్త్రవిద్ధుఁ డగుభీ♦మానంతరప్రస్తుతుం
డలుకన్ వానిని వానిసూతు నయిదీ♦రై దైనవాలంపకో
లలఁ గోకో యని యార్చి యాయములపట్లన్ ♦ గాఁడఁగా నేసి మూఁ
కల కెల్లం దవవాఁడి సూపె నపటన్ ♦ గాలాంతకప్రక్రియన్. 12

తే. అంత నద్దాన విగతాసు ♦ వై నిమేష, మాత్రమునఁ గూలె నేల కాం♦క్షతియువరుఁ
డై నశ్రుతుంతపుఁడు వాత♦హతి నగాగ్ర, మందు నుండి మహానగ♦మట్లు తెరలి. 13

శా. వీరాగ్రేసరుఁ డైన వాసవి రణా♦విర్భూతకౌతూహల
స్మేరాస్యుం డయి కౌరవాధికబలో♦త్సేకమ్మునం గాండివ
క్రూరేష్వాసముతోడఁ గ్రుమ్మరఁగ వీ♦రుల్ వాతరుగ్ణాగమా
కారంబుం గొని సంచలించి రచటన్ ♦ గాలాంతకభ్రాంతిమై. 14

ఉ. పార్థపృషత్కసంహతుల♦బాధహతిం బడి పార్థివోత్తముల్
సార్థకజన్ము లై యుసురు♦లన్ విడి కొందఱు స్వర్గ మంది ర
త్యర్థభయానకం బయిన♦యట్టిశరీరము నమ్మి కొంద ఱ
భ్యర్థితజీవు లై వెఱచి ♦ పాఱిరి వారక కాందిశీకు లై. 15

---

† భీమానంతరప్రస్తుతుండు = భీమునితరువాతఁ జెప్పఁదగినవాఁడు—భీమునకనుజుఁ డని భావము.
శ్రుతుంతపు నైదు సూతు నీరైదు బాణముల నని క్రమము.

ఆ. పరఁగ నట్లు చేసి • బాణపరంపరఁ, దనురతలమునందు • సవ్యసాచి
కలయఁ దిరిగ నాల్గు•కెలఁకులు వేసఁగి, వనము నేర్చుదావ•వహ్నికరణి 16

తే. ఆమనిఁ రాలి పడినకా•రాకుగముల, నెగురఁ గొట్టుసుడిగాలి•పగిది నెల్ల
పగతురం దోలెఁ రణభూమిఁ • దగ మెలంగె, నరిరథశ్రేష్ఠుఁ డాతఁ డ•ప్రతిహతముగ.

మ.*ఎదురింపం గలవాఁడు లేక వీఁకమెయి న • ట్లీ ప్రాభవిహారంబునన్
గదనంబుం బొనరించు కృష్ణసఖునిం • గర్వించి సంగ్రామజి
త్తైదిరించెం దనలావు నూపుమ నరా • డీక్షించి యాకృష్ణుఁ డై
చిదిమెన్ | వేల్మిడి వానిశీర్షమనని • జిందాడ నొక్కమ్మునన్ . 18

కర్ణుం డర్జును నెదిరించి పోరి పరాజితుం డగుట.

ఉ. తమ్ముని పాటు జూచి కనుఁ•దమ్ములఁ గెంపు జాలువారఁ జి
త్తమ్మున రోష మూర విభ్ర•మమ్మగువీర్యము సేర నూతఁజం
డమ్ముగ నమ్మహారథుఁ • డడ్డముగాఁ జని దొడ్డనాతి వా
లమ్ముల నొడ్డి నొంచెను న•హోద్ధతి నుత్తమహాబాహుఁడుం బలెన్. 19

తే† తొడికి డైకర్తనుఁడు శా•ఖామృగకేతనంబు, లక్షణుని గాంచి నంత లఁ•యమ్ము లేసి
వావురమ్ముల మొయి నాట్ట • నట్టునాయు, లేసి నో చేసె సారథిఁ జేయి కోయి. 20

మత్తకోకిలము. అగ్గలిం దనమీఁద వచ్చుమ•సంగరాజు నెదిర్చి తో
డ్గలం బగువల్క ఫాల్గునుఁ • డట్టి మూఁటి రయమ్మునన్
దగ్గ నగ్గరుమ్ డహిం బలె • దర్ప మేర్పడ వారికిన్
మొగ్గలం బగు శేషయమ్ములు • ముల్కి ముల్కియుఁ గీల్కొనన్. 21

క. నరుఁడు గర్ణుఁడు డైకొని, కర మరుదుగఁ బోరుచున్న • కాలమునందున్
గురువరు లవ్విరులసంగర మరయుచు నుండి రొంటు • కనుఁగొనఁకుండన్. 22

ఉ.§ తూర్ణ ముదీర్ణకోపుఁ డయి • తోఁచి కృతాంతునిమాడ్కి నేడ్కమైఁ
గర్ణుని వర్ణనీయగతి • గన్గొని కవ్వడి నొవ్వ నేయుచున్
ఘూర్ణిలు నక్షణం బరఁగఁ • గోట్లును మేట్లును మేల్శరంబులన్
శీర్ణము కీర్ణమై పడఁగఁ • జేష్టుడఁ జేయుచు ముంచె నాతనిన్. 23

చ. నరథగజాశ్వసారథు లఁ•సాహసులు భీష్మముఖాగ్రయోధు లె
ల్లరు నవు శస్త్రవాంబకము•లన్ మొదలంటఁ గుంపించి సంగరో

[illegible]
§ శీర్ణము=పగిలినది, కీర్ణము=కప్పఁబడినది; పడగ=టెక్కెము.

ర్వరఁ గనరాక వీఁక చెడి • వర్తిలుచుండిరి బెండ్లువోలె నై
కర మరుదార నట్టెయెడఁ • గన్గొని కర్ణుఁ డుదీర్ణకోపుఁడై. 24

ఆ. విజయబాహుముక్త•వివిధపృషత్కముల్, నడుమఁ దునిమి వైచి • కడిమి మెఱయ
నార్చి సత్ర్రసమితి • నలరెఁ గర్ణుఁడు స్ఫులింగముల వెలుఁగువహ్ని•కరణి నపుడు.

మ. కరతాళధ్వనులున్ జయధ్వనులు శంఖధ్వానముల్ మ్రోయఁగాఁ
గురువీరుల్ పరమోత్సవంబునను గో•ర్కుల్ క్రేళ్లువాఱంగ నె
ల్లరు మే ల్మే లని మెచ్చి రిచ్చకొలఁదిన్ • లాలించి లీలాగతిన్
గురురాజప్రియు సంగభూమివిభునిన్ • ఘోరాస్త్రశస్త్రాంచితున్. 26

శా. ఆలోనం గరలాఘవంబు మెఱయన్ • హర్షించి ధర్షించుచున్
వాలుంగోలల వాసవాత్మభవుఁ డా•వైకర్తనిన్ వ్రేసి వే
తూలాడం బొనరించెఁ దూలమును వా•తూలంబువోలెన్ రథం
బాలక్షింపఁగ నయ్యె నాజికి దవీ•యంబై క్షణార్ధంబునన్. 27

తే. అట్లు సూతసూతిం దోలి • హర్షమెసఁగఁ, గుంభసంభవునిం గృపుఁ • గురుపితామ
హుని గనుంగొనె భరతవం•శోత్తరుండు, సోత్తరుండయి యుప్పొంగఁ•జిత్తమపుడు.

తే. అట్లు మే న్పొంగ హర్షించు•నంతలోనఁ
దెలిపి గని వచ్చి వెండియుఁ • దీక్ష్ణమార్గ
ణములఁ దీక్ష్ణాంశుభవుఁడు మే•ఘము తెఱఁగున
మెఱసి వర్షించె నరుమీఁద • మేఱ మీఱి. 29

వ. ఇట్లిద్దఱు నుద్దవిడిం గవిసి మహాస్త్రశస్త్రవివర్షణం బగునభ్యామర్దంబున నబ్దమండ
లాంతరగతచంద్రసూర్యమండలంబులవిధంబున మండుచుం బెఱితివియు కొండురుం
గడవ మీఱి పోరాడుచు సకలజనానందంబు గావించుచుండి రానమయంబున గండు
మిగిలి రాధేయుండు. 30

శా. *ఉత్తరు మూఁడు బాణముల • నుర్లిపడం బ్రహరించి నాల్గిటన్
దత్తడులం బడల్పడఁ బొ•నర్చి సిడంబు శరత్రయంబునన్
మొత్తి నెగుల్పుడుం గని ప్ర•బోధితసింహము మాడ్కిఁ జాడ్కికిన్
మెత్తనగాని తేజమునఁ • మిక్కిలి యుక్కు రువీరుఁ డుక్కునన్. 31

చ. కవదొనలన్ మహాస్త్రములు • గ్రాలఁగ గాండివశింజినిస్వనం
బవిరళమై దిశానలము • మంతటఁ బర్వఁగ దర్ప మేర్పడన్

* మిక్కిలి = అతిశయించి.

రవిజుని తేరు మార్గణపరంపరఁ గొట్టి మునుంగ వెట్టె నా
రవి జగముల్ నిజాంశువిసరంబున ముంచి రహించుచాడ్పునన్. 32

శా. అంతం జోవ కమానుషక్రియ నతం డాకర్ణపూర్ణంబుగా
నంతంతన్ నిజచాపముం దిగిచి దివ్యాస్త్రాళి సంధించి దు
ర్దాంతం బైన ప్రచారముం గలుగ సూర్యప్రోద్భవుం దాఁకి పో
కం తేఁ గొంకక కొట్టె నానిభుజకంఠాస్యోత్తమాంగాదులన్. 33

వ. అట్లు. 34

క. అశనిప్రఖ్యము లై కడు, నిశితము లై ఖ్యాతిఁ గన్న నిజ్జరరాట్సూ
తిశరావళి కోడి సమీరా,కశిరంబుల్ విడిచి నడిచెఁ గర్ణుండు వడిన్. 35

అర్జునాస్త్రంబులఁ గౌరవసైన్యంబు దైన్యంబు నొందుట.

సీ. రాధాసుతుం డిట్లు రణముఖంబును వీడి, వడిఁ గాందిశీకుఁడై వెడలినంత
యోధాగ్రసరులు సుయోధను మున్నిడు,కొని మూఁకలం గొని చని రయమున
రథహస్తిపత్తితురంగపంక్తులతోడ, నువ్వెత్తుగాఁ బడి నొవ్వ నేసి
రవ్విజయుండు దివ్యాస్త్రసమంచితుం, డయి తనపయి వచ్చునరుల నాఁగె

తే. గాఢగాండీవనిర్ముక్తకాండసంతతి, గరిఘటలఁ గాదు హరులను గాదు కవచ
ములను గాదు మహారథములను గాదు, దశదిశల నించె ద్వ్యంగులాంతరము లేక.

తే. దివ్యశస్త్రాస్త్రయోగము దివిజవల్లభాత్మజుని తేజ ముత్తరు నశ్వశిక్ష
యలవు గొంచోట సాధాన మగుటఁ జూచి, మే లనుచుఁ జూపఱులు చిరయ్యాలమునందు.

సీ. కాలాగ్నివలె వెల్గు కవ్వడిఁ గనుగొని, ప్రజ లట్టు నిట్టయి బడలువడిరి
యోధాగ్రయాయుల మొండె లెల్లఁ గుసుమితా,శోకమహీరుహశోభఁ దనరె
నరశరక్షతాతివపతాకచ్ఛత్ర,చామరముల పిండిగఁ దాల్చె గాలి
కాల్బలంబు ల వెల్లఁ గాసిల్లుచుండేసె, మేటిమగల్ వ్రాలి కోటుమఁ గాని

తే. యుగము తెగుట రథాంగనయుగము గాఁగ
పరగములు వ్రాలె గండముల్ పాదములును
దుండెములు డేము లగుట వేదండచయము
మేదినిం గప్పి పడె నిలమేఘములన. 38

మ.* శరచాపధ్వజశంఖబద్ధములు నానాకేతుసచ్ఛత్రముల్ [illegible]
బురుసహారా [illegible] కల్పాంతమున్

* ధ్వజిన్యాఘము — సేనాసమూహము.

దరవాయిం గొన కగ్ని లోకములన ♦ ట్లాజిం బడం గూల్చి భీ
కరుఁడై వీరవిహారముల్ సలిపె న♦క్కాలంబునన్ లీలమై. 39

క. వనమం దనంతభోగా,హి నెఱి న్విహరించి యె ట్ల♦హీనబలమునన్
గొని జంతుల మ్రింగినవిధ,మున నరునిశరాళి యెల్ల♦మూఁకల మ్రింగెన్. 40

తే. నిరతనరశరపరివృతి♦కరిచయంబు, సందుసందులయం దైన ♦ జాడ గాన
రాక యుండె నవు డినక♦రములఁ గప్పు,వడిన కాలాబ్దములరీతిఁ ♦ బుడికికొనుచు. 41

చ. ఇటు నటు నట్టు నిట్టు వడి ♦ నేగుచు వచ్చుచు నెల్లదిక్కులం
బటుగతి సంచరించునరుఁ ♦ బాఱఁ గనుంగొనఁ గన్ను దిప్పఁగాఁ
దటుకున నైన లక్ష్యమును ♦ దండడి నేయఁగఁ జాల రైరి య
చ్చోటు దొర లన్నవా రయినఁ ♦ జోద్య మిఁ కేమని చెప్పవచ్చెడిన్. 42

తే. వేనవే లేన్గు లొక్కట ♦ వెడల నైన,యడవిమార్గమువలె విడ♦యరథమార్గ
మాజి నప్పుడుచూపట్టె♦ నతులిత మయి,క్షుణ్ణ మయి నిరర్గళ మయి♦స్తుతులకు నయి.

ఉ. లోహితధారలన్ ధరణి ♦ లోహిత మై తగె వాతిరుగ్ణముల్
లోహితపాంశువుల్ గలిగి ♦ లోహిత మయ్యె నభంబు సూర్యుఁడున్
లోహితుఁ డయ్యె నంతియును ♦ లోహిత మాట నకాండసంధ్య నా
మోహము నొందనయ్యెఁ గురు♦ముఖ్యుఁడు కయ్య మొనర్పనయ్యెడన్. 44

వ. ఇట్లు సంక్రందననందనుండు కయ్యమ్మున నెయ్యమ్ము దక్కి యక్కురుబలంబుల
నెల్లం జిందువందు గావించుచు గండుమిగిలి గాండివంబు సారించి శంఖంబు పూరించి
పరాక్రమంబునం దీపించి. 45

సీ. గురుని డొ[illegible]మూఁడు♦కోలల గుఱిచేసి, పదిరెంట దుస్సహు ♦ మదమడంచి
దున్ననేనుం బది♦తూపులఁ దూలించి, మూఁడమ్ములం గృపుఁ ♦ గాఁడ నేసి
గురుపుత్రు నెన్మిది♦ క్రూరాస్త్రములఁ గొట్టి, యఱువదిటన్ భీష్ముఁ ♦ దెఱల నొంచి
దుర్యోధనుని నూఱు♦దొడ్డమ్ములం దోలి, కర్ణునకర్ణ మొ♦క్కటఁ బగిల్చి
తే. విరథుఁ గావించి దొరల నెల్లరను మఱియు, మఱియు శోధించి వేధించి♦ మత్సరమునఁ
గురుబలం బెల్లఁ జీదఱఁ ♦ గొని కలంగి, చిందువం దయి డిందఁగఁ ♦ జేసె నవుడు. 46

వ. అత్తఱి నుత్తరుం డాభారతోత్తరుం గని యి ట్లనియె. 47

శా. నాసారథ్య మసాధ్యమై ఖరిఁ దగన్ ♦ నాతో రథం బెక్కి నీ
వీసంగ్రామమునం దెసంగితివి నేఁ ♦ డిం కేనిప్పై కేగ నెం

*తోఁ సంతసముతోడఁ జెప్పు మాట కంశోత్తంసముల్ వోపున
ట్లొనర్తుం బొనరింతు నావుడు బుధాధ్యక్షాత్మజుం డిట్లనున్. 48

అర్జునుం డుత్తరునకు ద్రోణాదుల నిరూపించి చెప్పుట.

తే. అరుణతురగంబులం బూన్చినట్టిరథము,నందు నీలపతాక పెంపతిశయిల్ల
నదె మెలంగెడుఁ గృపుఁడు సైన్యంబు నడుము, నమ్మ మాట కేను జూపెద నాదునేర్పు.

చ. †కనకకమండలుధ్వజము గ్రాల రథంబున యందదే కనుం
గొన నగుఁ గుంభసంభవుఁడు కోవిదుఁ డాతఁడు సర్వశస్త్రభృ
జ్జనగురుఁ డెల్లవారల కజస్రము మాన్యుఁడు ధన్యుఁ డమ్మహా
త్మునకుఁ బ్రదక్షిణంబుగను పోవుద మవ్వలకున్ జనమ్మునన్. 50

క. ద్రోణుఁడు నన్నేలికయును, శాణము నే నేయ నెఱతుఁ బ్రథనములందున్
బ్రాణములకన్న నెక్కుడు, ప్రాణంబుగ నన్నుఁ జూచునట్టిఁడు గానన్. 51

ఆ. అతని కింతదవ్వనందు ధనుర్ధ్వజుం, డలరుచుండె నరయు మతఁడు గురున
కాత్మజుండు నాకు నత్యంతమాన్యుండు, వానిపొక్కనుండి పలయు నరుగ. 52

ఉ. ఆరథసంచయంబున మహాబలసంవృతుఁడై సువర్ణమై
తీరిననాగకేతనము దీధితు లీనఁగ మేన దంశనం
బై రమణింప రుక్మ మలరారెడువాఁడె సుయోధనుండు నీ
తేరటఁ జేరఁ బోవునటు తేజులఁ దోలుము లీల నుత్తరా. 53

తే. ద్రోణశిష్యులలో నేన రాణ లెసఁగు,నట్టివిలుకాఁడ నని వాఁడు వట్టిగర్వ
మున నెవ్వును మిట్టి పడుచుండు మొనసి వాని,మిట్టిపాటును గనుఁగొందు నిట్టివె

తే. సిడమునన్ నాగకక్ష్య ప్రసిద్ధి కెక్కఁ, దనరుచుండెడువాఁడు రాధాసుతుండు
వాని నెఱుఁగుము విటమున్న వాని నెదిరి,చను మదిర్చిన నెదిరింపు మని మతిఁ

సీ. ఎవ్వఁడు తారార్కచిత్రితనీలతాలధ్వజము గ్రాల నాలమం దమరియుండు
నెవ్వఁడు బృహచ్చాపయుతబాహుఁడై సురాసురుల కజయ్యుఁడై పరఁగుచుండు
నెవ్వఁడు చంద్రార్కసదృశదంశనము పాండురచ్ఛత్రమును దాల్చి క్రాలుచుండు
నెవ్వఁడు సువర్ణసంభృతశిరస్త్రాణంబు, ధరియించి సతతంబు దనరుచుండు

తే. నతఁడు శాంతనవుండు నా పితృగురుండు, రాజ్యలక్ష్మీసమృద్ధి నా రాజరాజు
వశగుఁడై యుండె నదె చూడు విశదకీర్తి, నొందె జలదంబు కెలన సూర్యుండువోలె.

* బుధాధ్యక్షాత్మజుండు = దేవేంద్రపుత్రుఁడు,

† ఇందు ద్రోణునకుఁ గమండలుధ్వజము వేదీధ్వజమును గలుగుట వర్ణింపఁబడి యున్నది.

తరళము.‡వెనుక సీతనిఁ బోరఁ జూచిన • విఘ్నములు గనరావు గా
వున వడిఁ వడి వావురంబులు • వోవఁ దోలుము నావుడుఁ
విని విరాటతనూజుఁ డెంతయు • వింత దోఁచఁ గృపాంతికం
బునకుఁ దే ర్నడపించె నెంచఁగ • మున్ను చెప్పినచొప్పునన్. 57

—●●◆ అర్జునయుద్ధంబుఁ జూడ దేవతలు వచ్చి యంతరిక్షంబున నుండుట. ◆●●—

వ.†అట్లు వచ్చువివ్వచ్ఛుం గని ఘర్మాంతసమయంబున ధారాధరంబులుం బోలె రథ
హస్తిపత్తితురంగాదులతో మూఁక లన్నియు నేకీభావము నొంది సందడించుచు
సంక్రందనసందను నెదిరించె నంతఁ గృపార్జునయుద్ధదర్శనలాలసులై విశ్వాశ్విమరుద్య
క్షరాక్షసప్రముఖదేవగణపరివృతుండై సుదర్శం బెక్కి దేవేంద్రుండును వేఱువేఱు
విమానంబు లెక్కి వసుమనుండును బలాక్షుండును బ్రతర్దనుండును నష్టకుండును
శిబియు యయాతియు నహుషుండును గయుండును మనువుఁ బూరుండును రఘువు
భానుండును గృశాశ్వుండును సగరుండు నలుండు పాండుండు లోనగురాజర్షులు నగ్ని
యమవరుణసోమప్రజాపతికుబేరాదులును వచ్చి యంతరిక్షంబున యథాభాగోద్దే
శంబుగ విమానంబులు నిలిపి చూచుచుండి రప్పుడు. 58

తే.§భగ్నవిద్రుమరత్నవి•నిర్మితములు, నూఱులక్షలు స్తంభముల్ • తేఱ ఖేచ
ర మయి ముప్పదిమూఁడుకో•ట్లసురలెక్కఁ, దగి సురేంద్రవిమానము•దనరుచుండు.

క.‡ఆమనిఁ బూవులతావిఁ, భూమండల మెల్లఁ జల్లు•భూత మమరమా
ల్యామోదము నలుగడ సం, గ్రామాంగణమందు నష్టు • గ్రాలఁగఁ జేసెన్. 60

దివి మెలంగెడువేల్పుల•వివిధరత్న, భూషలును ధ్వజంబులు వస్త్ర•ములును వ్యజన
ములును ఛత్రంబులును గ్రింద • మెలఁగువారి, కగపడియె నప్పుడప్పుడు•మాపహిల్ల,
నరత్నావభాసిత•విబుధయాన, శతసహస్రపరివృత•జలదపథము
లరూపముఁ దాల్చిన•చాడ్పునఁ దగె, గరుడగంధర్వసేవ్యమై • కర మురుడుగ.

యరిపెను దోఁప దేవపతి • ముప్పదికోటులు మూఁడుకోటులున్
సురలు నిరంతరంబుఁ దన•చుట్టును మూఁగి భజించుచుండ నం
బరమున నుండి పుత్రునిమ•హాహవ మంతయుఁ జూచుచున్ సురా
సురులను బిల్చి చూడుఁ డని • చూపుచు సంతస మందు నెంతయున్ . 63

‡ ఇపు డిగనితో మనకు పూర్వోక్తమగు వెనుక వారోక్తంగ మని యర్థము.
† ఘర్మాంతసమయము = గ్రీష్మాంతకాలము. సుదర్శనము = ఇంద్రరథము.
[illegible]
§ తేఱు - కలుగు; ‡ ఈభూతము వాయువు.

వ. అట్లర్జునుండు కృపాచార్యసన్నిధానంబున సమరసన్నాహంబు నలుపం జనువాఁడు ముందటఁ బూఁగికొన్న ముక్కడిమూఁకల నెల్ల లేచి చూచి త్రోఁక ద్రొక్కిన తాఁచువలె నేచి వైరాటి నామంత్రించి యిట్లనియె. 64

ఉ. ముక్కడిమూఁక లెక్కగొనఁ బోవక పోవఁగనిమ్ము తేరటం
జక్కనివేదికేతన మొనంగఁ బొనంగుచునుండెడిఁ గృపుం
డక్కడ బాహువిక్రమ మి దంతయు వింతగఁ జూపి మార్తురం
జక్కడఁతుఁ క్షణార్ధమున సర్వజనుల్ నను నిచ్చ మెచ్చఁగన్. 65

వ. *అని యుత్తరుం డట్లయగుంగా వుర మొ సత్వరంబుగ రజతసంకాశంబు లగురథ్యంబుల నూలుకొలిపి కౌరవసేనావారంబు దఱియం బాఱియుఁ బాఱకుండ మూఁటుమోము పెట్టించి యెల్లవారికిని మోహం బావహిల్ల సవ్యమండలప్రక్రమంబునం బ్రక్రమణంబు గావించి మెఱపు మెఱసిన తెఱంగునం గృపాచార్యునిసన్నిధానంబుఁ గాంచి ప్రదక్షిణంబు గావించి తదభిముఖంబుగ రథంబు నిలువరించె నంతఁ గౌంతేయాపరజుం డంతరంగంబున గురున కభివందనం బాచరించి పేరెఱింగించి సర్వప్రాణంబునం జేసి దేవదత్తం బొత్తుటయును. 66

కృపాచార్యుం డర్జునునితో యుద్ధముచేసి తొలఁగిపోవుట.

శా. ‡దంభోళిప్రవిభిన్నభూధరసముద్యద్దుర్వారనిధ్వాన మ
ట్లంభోదాధ్వము నిండి మొందుకొని శంఖారావ మేతేర సం
రంభంబుం గొని సాంపరాయికకథాప్రారంభముల్ మాని సం
స్తంభించెన్ గురునేన జృంభణవిధిన్ సర్వంబు ఖర్వంబుగన్. 67

వ. అట్టియెడ బలదర్పసమన్వితుం డగుశారద్వతుం డాభూరిధ్వానంబు సైఁపక సంరబ్ధుం డై సంనద్ధు లైనసైనికుల నెల్ల నూల్కొలిపి యుల్కమీఱఁ ద్రిలోకవిదితం బగునిజ శంఖంబు పూరించి కోదండంబు సారించి మహాశబ్దంబు గావించి సవ్యసాచిం దాఁకుదెంచి మర్మభేదు లగుపదిమార్గణంబు లనర్గళక్రమంబున ననుసంధించి మించినపరాక్రమంబునఁ గ్రీడిమెయిఁ గాఁడ నేయుటయును. 68

ఉ. †క్రీడియు వాఁడితూపుగమి క్రిందును మీఁదును నిండి మొందుకోఁ
గ్రీడకుఁ బోలె నేసి తనకింకిరికిం గుఱిచేసి దేశికుం

---

* సవ్యమండలప్రక్రమణమ్మున = ఎడమవైపుగాఁ దిరుగునట్లు. ప్రక్రమణము = నడక;
పేరెఱింగించి = నే నర్జునుఁడ నని తనపేరు చెప్పి:

‡ అంభోదాధ్వము = ఆకాశము. సాంపరాయికము = యుద్ధము:
జృంభణవిధి = అతిశయవిధానము. † కింకిరి = కోపము.

డోదగ వచ్చునట్టినరు ♦ నుగ్రశరంబుల నెల్ల నల్లనన్
జోడిమి దూలిపో సలిపె ♦ ముక్కలు నూర్లును వేయు నై పడన్. 69

తే. క్షుబ్ధుడై పార్థు డప్పుడు ♦ క్రోధమూర్తి, యనగ నై చిత్రచిత్రంబు ♦ లగు తెఱగులు
గనగ జేయుచు జగ మెల్ల ♦ గప్పివుచ్చె, శరపరంపరలన్ గృపా ♦ చార్యు నేసి 70

సీ. అట్లు నో నేసిన ♦ నతడ డల్గి పదివేల, వెడదవాయమ్ముల ♦ విజయు నేసి
గోసంబు పెల్లున ♦ రోదోంతరము నిండ, నార్చుచు మఱిపది ♦ యమ్ము లేసె
ద్వరితుడై గాండీవి ♦ వాడికోలలు నాల్గు, వఱపి కూల్చెను వాని ♦ వారువముల
గని గౌతముం డొంను ♦ కడ జేర నుంకించి, తడబడె జిష్ణుండు ♦ గాని నెఱిగి

తే. మానభంగంబు గాకుండ ♦ మాంధనుని, గాచి రక్షించె శర మేయు ♦ గడగకవుడు
కృపుడు వేఱొక్క రథ మెక్కి ♦ కెరలి వచ్చి, పదిశరంబులు వఱగించి ♦ పార్థునొంచె.

వ. అంత. 72

మ. §శితభల్లం బొకం డూని పార్థుడు వడిన్ ♦ ఛేదించి తచ్చాపముం
గృతహస్తుం డయి శాతసాయకములన్ ♦ గీలించి తద్వర్మమున్
జితుకం జేసెను దాన గూన మెదలన్ ♦ జిత్తాడుసర్వంబు నా
నతడ డొండొక్క శరాసనంబు గొని ధై ♦ ర్యస్థైర్యముల్ చూపుచున్. 73

తే. మునియుచున్ దాని ఖండించి ♦ మఱియు మఱియు
బూనుబహుచాపముల నట్లు ♦ పూని తుంచి
నొంచుటయు నెంచ దగుశక్తి ♦ నొందు పూని
పాండుపుత్రునిపై గౌత ♦ ముండు వైచె. 74

మ. అశనిప్రాయకృపవిముక్తవరశ ♦ క్త్యస్త్రంబు భీమాకృతిన్
విశదంబై దివ మంటి మంట లెగయన్ ♦ విన్వీధిపై వచ్చుచున్
దశశాతాశుగముల్ గ్రహించి వడి న ♦ ద్దాని ప్రతీక్షించుచున్
దశధా భిన్నము గా నొనర్చె నతడ డు ♦ ద్దండవిభావంబునన్. 75

క. గడికండ లగుచు బుడమిన్, బడునిజశక్తిం గృపుండు ♦ పరికించి వడిన్
వడి సవ్యధనుం డై వచ్చు, బడి మోదెన్ సవ్యసాచి ♦ బదిబాణములన్. 76

వ. అంత బలాంతకాత్మజుండు కాలాంతకప్రతిమానుం డై. 77

సీ. ఒక్కట యుగము వే ♦ ఱొక్కట సారథి, నాల్గింట నాల్గుసైం ♦ ధవశిరములు
[illegible] ♦ [illegible], [illegible] ♦ కొక్కట గృపుని

§ కృతహస్తుడు = గుఱి తప్పక వేయువాడు. చిత్తాడు = కోపించు:

* బ్రిహారించి పదుమూఁడుప్రక్ష్వేడనమ్ములఁ, జేవాఁడి చూపె నచ్చివ్వ నిట్లు
హతసారథియును నంహతవాహుఁడును భిన్నధన్వుండు విరథుఁడై తలఁగిక్రుపుఁడు
తే, ధరకు లంఘించి గుదెఁ బూని [illegible]రుని వైచెఁ, జ[illegible] నుపలు దాని నడుమున చేసివాసి
కెక్కు మహాస్త్రముల నేసె నక్కృపు[illegible]త, పుక్కు చెడ కొక్క మొగిఁ బోరె నక్కజపక.
వ. అత్తఱి నుత్తరుండు త[illegible]త్తలానుల గాపలం బోవునట్లు రథంబు మండలాకారంబుగ
[illegible]డపించుచు విరథు[illegible] [illegible]చార్యు [illegible]నాని[illegible] [illegible]ంచె
ననంతరంబ. 79

ద్రోణార్జునుల ద్వంద్వయుద్ధము.

క. క్రుపుఁ డిట్లు తొలఁగి [illegible], [illegible] విల్లు [illegible] గొని [illegible]
పహరీవృత్తాన్ను [illegible] [illegible] [illegible]రున [illegible]భిముఖుఁ [illegible]. 80
వ. అట్లు [illegible] [illegible]చార్యు[illegible] [illegible] నుత్తరున కి ట్లనియె. 81
శా. శోణాశ్వంబులు [illegible] శోభిల్ల శోభిల్లునా
ద్రోణాచార్యుఁడు [illegible] [illegible] గోరి యూ
స్థాణుఁడై[illegible]ను [illegible] నుటకుం [illegible] డసక్ వీనియ
శ్రీ [illegible] [illegible] నేరికిన్. 82
క. వేదం బొక మొడను ధను, ర్వేదం బొక్కెడను గలిగి విద్యాగురుఁడై
భూదేవుఁ డితఁడు [illegible] [illegible] యాచితా [illegible]. 83
తే. అనని పి[illegible] [illegible] హరుపు [illegible], [illegible] భాసురములు
[illegible] [illegible] [illegible] కలఁడె. 84
ఉ. అ[illegible] [illegible] [illegible] [illegible] మెఱుఁగు
నును నుత్తరుండు హయములు [illegible] [illegible], [illegible] దన్ను [illegible] మెచ్చ.
వ. అట్లు [illegible]చి [illegible] [illegible]చార్యుఁడును వానికిఁ బ్రత్యుద్గతుండై
[illegible] [illegible] [illegible] [illegible] గలంగ గను
మిగిలిన గని రథంబు [illegible] [illegible] వరిసి భరతవంశోత్తరుం డాభారద్వా
జున కాలింగనసమస్కారంబు లర్పించి వినయంబు దోఁప ని ట్లనియె. 86
చ. సమయముఁ దీర్చఁగా వనులఁ జాలఁ గృశించితి మేము పెద్దకా
లము ధృతరాష్ట్రనందనులు లావునఁ జేసియు యిప్డు మాకును
సమయము వచ్చె వచ్చితిమి సంగరమందుఁ బ్రతిక్రియం బొన
ర్చుమతి మనంబునం గినియఁ జూడకుమయ్య ప్రియంబు పెంపునన్. 87

* ప్రక్ష్వేడనము = బాణము.

మ. మున్ నేఁ జేసినదాన మిమ్మెదిరి యుక్ ♦ బోరంగరా దందునన్
మనమందుం దలపోయుచుంటిని మహా ♦ త్మా శిష్యవాత్సల్యముం
గొని కావంగ ననుగ్రహింపు మన నా ♦ క్షోణీసురుం డింత న
వ్వి నరున్ వింశతినారసంబుల వెసన్ ♦ వ్రేసెన్ జనుల్ మెచ్చఁగన్. 89

తే. నడుమనే వాని నన్నింటి ♦ నరుఁడు తునిమి, తనదుచేవడిఁ జూపుట ♦ యును గురుండు
మది నలిగి వేయి కనువాఁడి ♦ మార్గణముల, నతని తేర్మించె నతఁడల్లి ♦ ప్రతిశరముల.

వ. ఇట్లు గురుశిష్యు లిద్దఱును నస్త్రప్రత్యస్త్రంబుల మహాయుద్ధంబు గావించుచున్నంత.

మ. వరశస్త్రాస్త్రవిదుల్ మహారథులు ది ♦ వ్యఖ్యాతకర్ముల్ మహో
త్తరతేజుల్ జితశాత్రవుల్ సమరత ♦ త్త్వజ్ఞుల్ మహాప్రాజ్ఞు లా
గురుశిష్యుల్ పరమాద్భుతక్రమమునన్ ♦ గోరాడి పోరాడుచున్
గురుసేనం గలయోధముఖ్యులకుఁ గై ♦ కోఁ జేసి రాశ్చర్యమున్. 91

క. నరునిశరంబుల గురుఁడును, గురునిశరంబులను నరుఁడు ♦ కోపోద్ధతులై
పరిపరి ఖండించెడువడి, కరుదుగఁ గొనియాడి రెల్ల ♦ రౌ నౌ ననుచున్. 92

ఆ. నరుఁడు గా కొండు ♦ గురుని మార్కొనెడువాఁ, డరయ జగతిఁ గలుగఁ ♦ డక్కటకట
గురునితోడ నిట్లు ♦ దుర మొనర్పఁగ శిష్యుఁ, డెదిరె క్షత్రధర్మ ♦ మెంతచెడ్డ. 93

వ. అని ప్రజ లెల్లఁ బ్రశంసించుచుండ ద్రోణార్జును లిద్దఱు నుద్దవిడి నస్త్రప్రత్యస్త్రం
బుల నొండొరు మునుంగువడ నేసికొనుచుండి రప్పుడు. 94

సీ.*ఆచార్యుఁ డడరించు ♦ నాయసాంబకసహ,స్రము లొక్కమొయి నరు ♦ రథము ముంచ
నరుఁడును వేనవేల్ ♦ శరములు నిగిడించి, త్రుంచి వానిన్ గురు ♦ నొంచె మఱియు
గురిశిష్యకరముక్త ♦ ఘోరనారాచకో,టులు గూడి రవిదీప్తి ♦ తులను గప్పఁ
బార్థశరాహతిం ♦ దీర్థపాదుఁడు కొంత, వడిఁ గప్పువడి యుండె ♦ నగవ జనులు

తే, చాపగురుఁ డంతట న్నిజ ♦ చాపవరము, నగ్నిచక్రోపమంబుగ ♦ నాచరించి
కురియుఁ బ్రళయాంబుదము పిడు ♦ గులననంగఁ, గురిసె శరవర్షమతనిపైఁ ♦ గొంత సేపు.

క. చీఁకటులు వాసెఁ జెదరిన,మూఁకలునుం గవియుదెంచె ♦ మోహము దీరన్
జీఁకు కుడిగె జగంబున, వీఁకమెయిన్ గురుఁడు వేయు ♦ వివిధాస్త్రములన్. 96

తే. స్వర్ణపుంఖంబులై వజ్ర ♦ సదృశము లయి, గురునికోదండమునుండి ♦ కోట్లు మేట్లు
గా వెడలునమ్ము లెల్ల నొ ♦ క్కఁడువోలె, శ్రేణి యై తోఁచె దివి సుర ♦ శ్రేణు లెన్న.97

* తీర్థపాదుఁడు = గురుఁడు.

వ. ఇట్లు విషాణాగ్రంబుల మత్తమాతంగంబులుంబోలె మిసుంగుఱు లెగయ నస్త్రప్రహారంబులం బోరునాద్రోణార్జునులపోరు వృత్రవాసవులపోరుం బోలె ఘోరంబై రోదసీకుహరం బెల్ల బాణాసారపరీవృతంబై వాయుప్రచారంబునకుం జోటు లేక చీకట్లకుం దానకంబై యుండె నయ్యవసరంబున. 98

ఆ. ఉక్కు మెఱసి ద్రోణుఁ డెక్కటికయ్యంబు, సేయ నెంచి వహ్ని వాయుశక్ర
ముఖ్యదేవతాకములగు నస్త్రంబుల, నేసె నరునిమీఁద నీసుఁజేసి. 99

ఉ. అన్నగభేదిపుత్త్రుఁడు రయంబున వచ్చెడువానిఁ జూచి లో
నన్నిటి కన్నియుం దెలియ నారసి యేసి సమస్త్రకంబుగా
బన్ని మొక్కింతయుం దఱుమఁబడ్డను నేనియుఁ దాఁకనీక ధై
ర్యోన్నతిమైఁ దలిర్చె గురుఁ డుల్లము తల్లడ మందఁ గుందఁగన్. 100

వ. అయ్యవసరంబున. 101

చ. నరచాపప్రవిముక్తశాతతి నానాజంతుజాలంబుపై
గిరిపై వజ్రము పోలె వచ్చి పడుచున్ గ్రిందై పడెం గుంజరో
త్కరముల్ గుఱ్ఱములున్ రథంబులును ముక్కల్ చెక్కలై చిక్కనై
తోరఁగాఁ నెత్తుసముద్రమో యనఁగ నై పొంపన్ రణోర్వీస్థలిన్. 102

వ. ఇట్లు ద్రోణార్జును లిరువురుం బీరువోక పరిహరించుకొనుచుం బోరుచున్నప్పుడు.

ద్రోణాచార్యుఁ డర్జునునితో యుద్ధము చేసి మరలుట.

ఆ. ద్రోణుఁ డెంతవాఁడొ దుర్జయు లగుదైత్య, దానవాలి నింతకోనఁ దునిమి
నట్టిజెట్టి విరుదు నర్జును నెదిరింపఁ, గలిగె నింతతడవు కలన నిలిచి. 104

క. అని గగనంబునఁ దమ్ముం, గొనియాడఁగ మునుంగ సురలు గురుఁడు ధనుముక్తిం
గొనియాడె నరునివిభ్రమమును శిక్షయు లాఘవంబు మును మెచ్చఁ బొదలన్.

స్రగ్ధర. అంతం గుంతీసుతుం డాహవమున దొనలం దక్షయాజిహ్మగంబుల్
వింతై యున్నవంగఁ జాపాంచితుఁ డయి నమోఘోరీతిన్ వివస్వత్కరంబే
నంతం దైతె దూర లేన ట్లతని శిలీముఖావలిం బాచార్యుఁ డాదన్
బంతం బొప్పంగ నేసెన్ బరిపరిగతులన్ బ్రస్తుతింపఁగ లోకుల్. 106

క. అట్లేసియు శీఘ్రగతిం, గోట్లకొలఁదిఁ దీసి యుక్కివుఁ దా నస్త్రములన్
గట్లేసినట్లు వేయుచుఁ, బొట్లాడె నుత్తరకుని మెచ్చి పురుహూతుఁ డెదన్. 107

క. *హాహాకారము పుట్టెన్, వ్యూహంబునఁ బెల్లు రేఁగి యొకటి పెట్టకదురన్
సాహసికుఁ డైన దివ్యుని పోహానికిఁ దెలిసి పడిచి పోయెను గొంతన్. 108

* పోహణ = కూర్పు, నేర్పు.

అశ్వత్థామార్జునులమహాయుద్ధము.

శా. ఆలోఁ బెక్కురథంబు లానుకొని రా ♦ నాచార్యపుత్రుండు దో
ర్లీలాలాఘవముల్ సెలంగ నట కర్థిన్ వచ్చి విచ్చాచ్చు నా
మే లందము న్నివుతించియుం గినుక లో ♦ మించంగఁ బర్జన్యునిం
బోలం దోఁచి పృషత్కవర్షమున నేత్రంపు జూపెం బ్రత్యర్థికిన్. 109

క. తలకడచి వచ్చి తన్నుం, బలుతూపులఁ బొదివి దెంచి ♦ బరవస మెసఁగన్ .
గలహించుగురుతనూజుని,వలదికి గుత్తములఁ ద్రిప్పి ♦ నడి నరుఁ డెదిరెన్. 110

ఉ. *అంతటఁ జూచుచుండ గురుఁ ♦ డెంతయు నుద్ధతితో ద్రెంచి మై
బొందళ మూడ బెక్కు మది ♦ ముక్కలు గాఁ గరలగ్న కార్ముకం
బందముకై చెడన్ శరధు ♦ లట్టిటుఁ దూలఁగఁ దూలిపోయె నా
ఖండితయ్యాము స్వడిచి ♦ చయ్యన పిత్తగఁ జే విదుర్చుచున్. 111

చం. తనపయి నట్లు వచ్చుచు నత ప్రతిమర్వము లైనతూపులన్
గొనకొని యేయుచుండె గురు ♦ నుం బటి యాగురుపుత్రు మెచ్చుచున్
జని శతమన్యుపుత్రుఁడు ప్రశంసకు నెక్కఁగ నుక్కుపెంపునన్
సునిశితసాయకౌఘములు ♦ ఉబ్బనచూపులు గాఁగ మూర్కొనెన్. 112

తే. వారి కిర్వురఁ గగు వృత్తి ♦ వాసప్రలకుఁ, బోలె నాలము శరజాల ♦ మూలమునను
గాలి గదలదు పొదలదు ♦ హేళిబింబ, మంబరంబునఁ జీకటు ♦ లతిశయించు. 113

క. జవసత్త్వసమున్నతిరౌద్రవరుల్ వడిఁ బెనఁగునప్పుడు ♦ దారుణరణ మై
దవదగ్ధమహావేణూద్భవరవముం బోలి భీతిదం బయ్యె నటన్. 114

ఉ. అట్టియెడన్ సురేంద్రసుతుఁ ♦ డక్కలశోద్భవసూతితేజులన్
దిట్ట సెడం బొనర్చి కడు ♦ దీధితు లీనుశిలీముఖంబులన్
నెట్టన నేసి నేలయును ♦ నింగియు నిండఁగఁ జేసి వానిఁ గ
న్పట్టఁ దదంతరంబునఁ బ్రబంభావము పెంపున ద్రోణపుత్రుఁడున్. 115

క. తుటిమాత్రలోనఁ బార్థుని, పటుతరమార్గణ స్ఫురత్ప్రపాతమునఁ దెగన్
స్ఫుటముగఁ జేసియు నాలోఁ, దిటుకున వక్షమునఁ జొనిపెఁ ♦ దగునారసముల్.

ఉ. పెలుపు లమ్మహాక్రియకు ♦ విప్రకుమారక! మేలుమేలు నిన్
బోలఁ డెవండు నెందు నని ♦ పొందుగ నాడిరి పాడి రచ్చరల్

* అంతరము = ఎడము, సమయము. † నతప్రతిపర్వము = వంగినగనుపుకలది:

వేలుపుఁబోటిబిడ్డఁడును ♦ వేఁడిమెలుంగుకుమారుఁడుం గృపుం

డాలమునందు ద్రోణుఁ దటి♦యం జని మెచ్చిరి ద్రోణి నచ్చెరన్. 117

వ. అంత. 118

మత్తకోకిలము. నీవు సేసిన శార్ఙ్గు డెంకెముఁ [illegible] పొంబు [illegible] మెచ్చుచున్

నవ్వమోమున నిం[illegible] నాక♦నారిఁ గూరిమి [illegible]

నెవ్వగల్ మిగులంగ సేన [illegible]నేకమూర్ఛల [illegible]

రుర్వి నొవ్వఁగఁ జేసె వాసి గు♦రుపత్రి [illegible] 119

మ.‡ [illegible]

[illegible] శేం దాత్మజు [illegible] జలముల్ బలము [illegible] ♦ దీపించ [illegible]

బహులు న్మార్గుని వేలు అక్షుల కలం♦బంబుల్ ప్రయోగించు మం

గ[illegible] జె [illegible] యు [illegible] ♦ [illegible] 120

తే. కన్నుమూని లేచి వీఁకమైఁ ♦ గవిసి ముక్కోడె, తా [illegible] లం [illegible] లి [illegible] ♦ రేఁచి యపుడు

యోధులను నెల్ల విస్మ[illegible] ♦ [illegible] చేసి, [illegible] యే [illegible] స్త్రముఁ ♦ లేసికొనుచు.

శా. [illegible] దంగఁ బేర్చి [illegible] ♦ [illegible] ధైర్య [illegible]

త్యక్షుంబై చనఁ జేసి [illegible] ♦ [illegible] న్నటి [illegible] బా

[illegible] క్షయ్యేషుధులం బ్రీతా శిలుటఁ జా♦పాచార్యవర్యాత్మజున్

లక్షల్ రూక్షశరంబు లేసి యపు డొ♦ల్లంబోవఁ జేసెన్ వెసన్. 122

క. అక్షయతూణీరములన్, వీక్షింపం దగినవాఁడు ♦ విప్పఁ [illegible] డిలన్

బ్రక్షీణశరధి గురుసుతుఁ, డక్షయరణ మెట్లు సేయు ♦ నగు [illegible]. 123

ఆ. దాన నరుఁడు గురుని♦తనయుని కన్నఁ బో, నాట మేటి యయ్యె ♦ నాఁటికలన

నట్టియెడలఁ గర్ణుఁ ♦ డల్లంతదవ్వుల, నుండి చేసె శబ్ద ♦ మొండు వింట. 124

అర్జునుండు కర్ణుం జేరఁ జని గర్హించి పలుకుట.

వ. దానం జేసి హాహాకారం బెల్లకడలం జెల్లురేఁగుటయు నాకర్ణించి భీభత్సుండ త్తెఱఁగు గర్ణుం జూచి కన్నెఱ్ఱచేసి కటకటంబడు [illegible] వోలంగం ద్రోచి యేచినతమ కంబునఁ దురంగంబులం దోలించి రా [illegible] చెంగటం దలమీఱి వానికి ట్లనియె.

చ.§పలుకుదు గాదె నీవు సభ♦వారు [illegible]

ముల యగువాఁడు నా కెవఁడు ♦ దోఁపఁడు నే ననహాయశూరుఁడన్

గల నొకరుండ నం చిపుడు ♦ కయ్యము వచ్చె [illegible] నెయ్యమై

తలపడి నన్ను నీపలుకు♦దారిఁ దలంపును పూరగింపఁగన్. 126

‡ కలంబము = బాణము. § పూరగింపఁగన్ = నెరవేర్పఁగన్.

క. నాతోడిపోరితమ్మున, నీతతి నీ వై యెఱుంగు • మిద్దఱబలముల్
జేతమున నిర్ణయింపుము, నీతొల్లిటిపలుకు లెట్లు • నిక్కము లగునో. 127

ఆ. పలువతనపుఁబలుకు • పలుకవచ్చును ధర్మ•మునకు మఱియు సత్య•మునకుఁ గాక
కాదు పలికినట్లు • గావింప నియ్యని, నీబలం బెఱింగి • నింద వినుము. 128

ఉ.*సూతజ నావరోక్షమున • శూరునిమాట వచించి తట్టి నీ
వీతతి నాసమక్షమున • నెల్లరుఁ జూడఁ దదర్థసంగతిన్
జేతము నిల్పు మానభఁ బ్రసిద్ధచరిత్రుఁ జేసినట్టిదు
ర్నీతికి సత్ఫలం బిపుడు • నే నరిదాఁక నొనర్చి పుచ్చెదన్. 129

ఆ. మున్ను ధర్మపాశ•ముల నిబద్ధుండ నై, యునికిఁ జేసి కోప•మునకు నిరవు
కలుగదయ్యె నేఁడు గలిగింతు దానికి, గుఱిగఁ జేసి నిన్నుఁ • గొని జయంబు. 130

చ. మసలక లెమ్ము కర్ణ! నను • మార్కొని మార్గణచక్రవాళక
ప్రసరములన్ రణం బొనరు•పం జనుదె మ్మిట నున్న కౌరవుల్
కొసరక మున్న నీవలువు•కొన్న పొగడ్తలకుం దగంగ నీ
వస గని సంతసింత్రు నర•పాలునిలో సగపాలు పాలుగన్. 131

వ. అనిన రాధేయుం డవిధేయుండై కౌంతేయుం గని యిట్లనియె. 132

ఉ.†మాటలఁ గోట దాఁటితివి • మానస ముండినయే ముగింటిమిన్
మాటలఁ జూప నేటి కిటు • మాటికిఁ బోటరి వైన నేటులన్
మేటులఁ జూపరాదె మును • నీయనముద్ధత యట్లుపేత కై
పాటిలెఁ గాని ధర్మగుణ•బద్ధుఁడ వౌట సవంగఁ బాడియే. 133

క. కాని మ్మిప్పుడు శృంఖల, గానంబడ దగుట నీదు•గర్వం బెల్లన్
మానవనాథులమెప్పున, కై నెఱి మీఱంగఁ జేయు • నను వగుఁ గాదే. 134

మ. పదిరెండేఁడు లరణ్యవాసమున నాం•పత్ప్రాప్తి కై వచ్చితిన్
గదనంబుం బొనరింతు నన్న భయమున్ • గైకొంచుఁ గించు న్నినుం
గదియన్ వత్తురె కాన్క లిత్తురె దొగల్ • కౌంతేయ నీపొంతనై
త్రిదశేశుం డని కీర్తివచ్చు ననిం • దీపింతు గాకే కృపా. 135

వ. అనిన నర్జునుండును. 136

---

* ప్రసిద్ధచరిత్ర = ఇక్కడ దొరిపదిన్ గ్రహింపవలెను. సరిదాఁక = సరియగు.

† మాటలఁ గోట దాఁటితివి = అనఁగాఁ బెక్కుమాట లాడితి వని తాత్పర్యము.

ఉ. ఎంతకుఁ జాల వీవు త్రిదశేశ్వరుఁ డెక్కుడి లెక్క నీకు నే
నింతకుమున్న నిన్నెఱిఁగియే కద యుంటిని నీదు తమ్ముఁ డ
య్యంతకుఁ గొల్చి నేగునపు డయ్యంబునఁ దోడుగఁ బుచ్చనైతి ని
న్నంతటిలోఁ బరాఙ్ముఖుఁడవై పఱతెంచితి కారణంబునన్. 137

ఆ.¶ నిన్నుఁ బోనీ వీరుఁ డెన్న నేఁడైనఁ జంపించి తమ్ముఁ గుఱ్ఱఁ బిట్టి యడుగుచు
రణశిరంబు విడిచి రవరవ గలఁ డయ్యె, నోహటించి పాఱుట నోటు కర్ణ. 138

వ. అని పలుకుచు బీభత్సుండు నిత్యమత్సరంబున నంపవాన గురిసిన నాతండు ప్రీతుండై కాలదండంబో యనఁ గాలవృష్టంబు మెఱయ మహాశరవర్షంబు గురియుచు. 139

కర్ణుం డర్జునునితో యుద్ధముచేసి పలాయితుం డగుట.

తే. అతనిహస్తద్వయంబు బాహాయుగంబు, నొవ్వఁగా నేసి హరులను నొవ్వఁ జేయఁ
గనలి నరుఁ డంతఁ గర్ణుని కవచ మనలను, గఱకుటమ్ములఁ దెగిపడ నఱికి వైచె. 140

ఉత్సాహము. కర్ణుఁ డంతఁ జెంత నున్న కాండముల్ గ్రహించి యా
కర్ణపూర్ణముగ మహోగ్ర కార్ముకంబుఁ దిగిచి సం
పూర్ణశక్తి నేసి భరతముఖ్యహస్తముష్టినిన్
శీర్ణముగ నొనర్చి పేర్చెఁ జివ్వఁ జేవ మీఱఁగన్. 141

వ. అట్లు చేసిన. 142

చ. కినలి దవానలంబువలెఁ గ్రాలి నరుం డరిచేతివింటినిన్
దునుకగఁ జేసి శక్తి నిడఁ దుత్తుమురై పడ నేసి సేనలన్
గనుకనిఁ బాఱఁ ద్రోచి తురగంబుల రాచి రథంబుఁ ద్రెంచి సూ
తునితలఁ ద్రుంచి సూతసుతు దొడ్డశరమ్మున నొంచె నొంచినన్. 143

ఆ. వెడఁదవాతియమ్ము వడి పేరురమ్మునఁ, జుచ్చి పోవుటయును నొచ్చి వివశుఁ
డగుచు ననికిఁ గాక తగ వేది కర్ణుం డుదఙ్ముఖంబు పట్టె తరలి పాఱె. 144

వ. ఇట్లు కర్ణుండు కాందిశీకుండైన దుర్జయుం డగు నర్జునుండు గంతుమిగిలి దేవదత్తం బొత్తుచు నుత్తరుం జూచి యిట్లనియె. 145

ఆ. తాడిసిడమువాఁడు తాత మా కెల్ల నాతోడ మాఱుకొనెను వేడుక నదె
చూచుచున్నవాఁడు లోచనంబులు విప్పి, తోలు మరద మట నృపాలతనయ.

వ. అనిన నుత్తరుం డిట్లనియె. 147

¶ రవరవ = స్పర్ధ.

చ. ఒడలు వశంబు గాదు భ్రమ నొందినయట్లు మనంబు దూలెడిన్
బిడుగులవంటిబాణముల నేఁడికి మాఁడితిఁ బీన్గుపెంటలన్
వెడలెడుపూతిగంధమున వేఁకి జనించెఁ జలించుచున్నట్టులై
తడఁబడు దిక్కు లే దిఁక రథవ్యవహారముఁ జూడ నోడితిన్. 148

వ. అని మఱియును. 149

సీ. ఇట్టిదారుణరణ మెన్నఁడే గని విని, చెవియ గజాఘూర్ణనముల తెఱఁగు
గజబృంహితంబుల గర్జలును సింహనాదములవిధంబు శంఖములయులివు
నింతి [illegible] పెక్కు [illegible]లు శ్రుతి [illegible], స్మృతి [illegible] ధృతి [illegible] జాలిని నాకుఁ
గొ[illegible] చెప్పి [illegible]యట్లు గు[illegible] [illegible]చేత, గా[illegible]ఁ బవము [illegible] మోహ[illegible] గు[illegible] లవిసె
తే. నీవు బాణముఁ దీయుట నిలువుటయును
దిగుచుటయు నేయుటయు నెడ్డా తెలియఁబడదు
కను దెఱచి [illegible] భయ మొందుచుండెఁ
బగ్గములఁ బూనుశక్తియుఁ దగ్గె నాకు. 150

అర్జునుం డుత్తరుం దేర్చి కురుసేనామధ్యవిశదరథంబు తోలించుట.

వ. అని [illegible]ర్జునుం డుత్తరు నూఱడిల్లఁ బలుకుచు ని ట్లనియె. 151

చ. వెఱవకు రాజపుత్ర [illegible] వీధుల నిట్టి మహోద్భటక్రియల్
తఱచుగఁ జోటుచే [illegible]సులు [illegible] దడి వెట్టుచుఁ జేయుచుంద్రు [illegible]
వెఱుఁగవో మత్స్యవంశజుఁడ [illegible] ట్ల [illegible] నేర్కిఁ గొ[illegible]
వ్వెఱఁ గొంక బోవ [illegible]ధృతి [illegible] [illegible] చూచి [illegible] 152

క. అని [illegible] [illegible]! [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
నకుం గొనిపో వ్వచ్చుట. 153

తే. మేఘ[illegible] [illegible] [illegible] [illegible] దొఱపి లేని
గతుల వర్తించి శరి [illegible] [illegible] [illegible] [illegible]. 154

క. *కుడినుండి వచ్చు నెడమకుఁ, గుడికి నెడమనుండి పోవుఁ గోవుల ననుచున్
గుడియెడమ లెఱుఁగనీయని, యిపుడు వడి మోయఁ జోర వర్తింతు నటన్.

తే. †వట్టయినవస్త్రతుసీళ్లు నశ్వచయభంగములు రథావర్తములు నాగభూరినక్ర
ములు గలుగువాఁక పరలోకములకు జోక, పొదలఁ జేసెద జూడు మీప్రదమునందు.

తే. పాణిపాదశిరఃప్రవృత్తబాహుశాఖ, లొప్ప నుప్పినకురువన మివ్వ మున్న
తాంగంబులఁ దెగనేయ నైశతాధికములు బాటలం దేర్పడంగ నొనర్తు.

* కోవు = నాట్యము తీర్పువమయము. † జోక = జల.

సీ. *నరగఁ ద్రిప్పెదఁ గురు♦సైన్య మెల్లఁ గులాల, చక్రంబుఁ ద్రిప్పిన♦సరణి దోఁప
నిమువునం జూపెద ♦ నిపు డస్త్రమున కగు, చిత్ర మంతయు నొక♦మాత్రముగను
దివ మంటి యుండిన♦దివ్యనగంబు నే, నంబకంబునఁ బగు♦లం బొనర్తు
హారిదత్తదృఢముష్టిఁ ♦ బరిమార్చితిం దొల్లి, కాలకంజనివాత♦కవచుల నని
తే. నబ్ధిమధ్యమునఁ హిర♦ణ్యపురమందుఁ, గలుగుషష్టిసహస్రసం♦ఖ్యాకము లగు
వారికూలములఁ గూల్చి ♦ వచ్చినాఁడ, నీబలఁగ మెంత చూచు మో♦నృపకుమార.

వ. ‡నేను రుద్రవరుణాగ్నివాయ్వింద్రులవలన రౌద్రవారుణాగ్నేయవాయవ్యవజ్రాద్యుత్తమాస్త్రంబులం బడసి వచ్చితి నీ వెఱుంగుము శాత్రవభయంబు విడిచి సమవిషమస్థలంబుల నసంభ్రాంతుండ వై రథంబునం [illegible] కూరుచుండి మామయుంను నుడి యాశ్వాసించుటయు [illegible]త్తరుండు నని ధైర్యంబు బూని భీష్మాభిరక్షితం బై భీమం బై నకురుసైన్యంబు దైన్యంబు నొందునట్లుగా రథంబునం జొచ్చిపెట్టె నంత. 159

క. చొరఁబడి పచ్చెమజిష్ణుఁన్, బరసరముఁ జూచి కోప♦పరివృతుఁడై ని
ష్ఠురణీవందనుఁ డొంతయు, నరుఘనముగ [illegible]డ్డి తాఁకె ♦ నస్త్రప్రస్త్రములన్. 160

ఉ. %కవ్వడి యొప్పారఁ బరవను ♦ గల్లఁగ మే లలనూఁ[illegible]
నవ్వుచు నప్పితామహుని ♦ నాటఁగ నేయుచుఁ గేతుమాలలన్
ద్రెవ్వఁగఁ జేయుచున్ వడిగ ♦ రెండయి మెండగు పైఁడిమెట్లతో
నవ్వసుధం బడెం బొడమ ♦ నచ్చెరుపాటును బిచ్చపాటునున్ 161

వ. అంతం జిత్రమాల్యాలంకారాలంకృతులై దుశ్శాసన వికర్ణ దుస్సహ వివింశతులు నల్వురు రాజగజెట్టి జుట్టుముట్టి [illegible]ను దుశ్శాసనుండు. 162

అర్జునుండు దుశ్శాసనాదులం గెలుచుట.

మ. ¶ఒక భల్లంబున మత్స్యరాజసుతు వే♦యొంపి పైనకాండంబునన్
బ్రకటోజ్జ్వలం డగ్గాండవేయుమునదుమున్ ♦ వ [illegible] నేయుఁ [illegible]
[illegible]
[illegible] 163

తే. [illegible] వికర్ణుఁ [illegible]
నుదుటు వలు [illegible]

* కులాలచక్రము - కుమ్మరిసారె. ఇమువు [illegible]. హారిదత్తముష్టి = ఇంద్రుఁడిచ్చిన ముష్టి యాయుధవిశేషము.
‡ చొచ్చిపెట్టె = ప్రవేశించె, చొరఁబడె.
% అచ్చెరపాటు - బిచ్చపాటును నిటఁ జాలిం కని గ్రహించునది
¶ గార్ధ్రపత్రము = గద్దఱెక్కలం గూర్చినబాణము.

వ. అంత దుస్సహవివింశతులును దన్నెదిర్చిన విదిర్చి వుచ్చి వివ్వచ్చుండు రెండంపకోలల
వారివారువంబులం దునుముటయు నాధార్తరాష్ట్రులు విభిన్నాంగులు వినిహతా
శ్వులునై వెఱచఱచి పఱచి వేఱొండు రథం బెక్కి రంత శాంతనవాధిష్ఠితబలం
బంతయుఁ బంతంబునఁ గౌంతేయానుజుం దాఁకు దెంచి సాయకసంచయంబు లడ
రించుటయు నించుకయుం జలింపక నిలింపనాథనందనుండు చండకరకిరణచండంబులం
దోఁచి నీహారంబున నహార్యంబులుం బోలె సాయకజాలమ్ముల నమ్మహారథుల
రథమ్ము లెల్ల మునుంగుపడం జేసె నాసమయమ్మున శంఖభేరీనినాదమ్ములును గజ
బృంహితమ్ములును హయహేషితమ్ములును మిన్నుముట్టి మ్రోయుచుండ భండనం
బుద్దండభైరవం బై తనరమ్యె నయ్యసామాన్యసంకులసమరంబున మధ్యందిన
మార్తాండునిమాడ్కి మండుచు నాఖండలాత్మజుండు దేవదత్తంబు పూరించి
గాండీవంబు సారించి కవదొనలు బిగించి ప్రచండకోదండంబులుగఁ జండకాండంబులు
ప్రయోగించుటయు నవి రథహస్తితురంగాపులగాత్రంబులు చించి నాకంబునకును
నాగలోకంబునకును బోవుచుండె నయ్యెడ రథులు విరథులై సారథులు వీతమ
నోరథులై యేనుంగులు పీనుంగులై పత్తులు మిత్తిపాలై పోవ సంగ్రామరంగంబు
శవప్రాయంబై శోణితోదంబును †నస్థిశైవాలంబును శరచాపప్లవంబును కేశశైవల
శాద్వలంబును ధనుశ్శ్రేణిక్షీణసంబాధంబును నాగకూపారంబును మేదోమాంసవసాస్ర
క్రవ్యాహంబును శ్వాపదాభినాదితంబును గృధ్రాదిగణసేవితంబును ముక్తాహారోర్మి
కలితంబును జిత్రాలంకారబుద్బుదంబును శరసంఘమహావర్తంబును మహారథమహా
ద్వీపంబును నగుమహానది యై భయానకం బయ్యె నయ్యవసరంబున. 165

చ. గజములఁ ద్రుంచి గుఱ్ఱములఁ • గాలునిపాలికి నంచి పత్తులన్
నిజశరకోటి నొంచి రథ•సేనల ఘాతలముందు నుంచి ర
థ్యజములఁ ద్రెంచి మర్మముల • నొమ్మొనరించి రణాంగణమ్మునన్
విజయుఁడు వీరవిక్రమము • విస్తరిలన్ విహరించె నెంచఁగన్. 166

తే. తపిలి గాండీవనాదంబు • చెవులఁ బడినఁ, బిట్టపిడుగులు పైఁ బడి•నట్టు లగుడుఁ
ద్రస్తమై సర్వసైన్యము • దైన్య మొంది, పఱచియుం బాణములు వీడి•పడిన దయ్యె.

శా. *ఉష్ణీషంబులుఁ గుండలంబులు నమా•లోత్తంసముల్ గల్గి రో
చిష్ణుత్విణ్మకుటాంచితంబు లగుచుం • జెల్వారు శీర్షంబు ల
య్యుష్ణాంశుప్రతిబింబముల్ ధరణియం • దొప్పారు నాఁ జెప్పనై
జిష్ణుం డాహవముం బొనర్చునెడఁ గై•సేసెన్ మహీభాగమున్. 163

† అస్థిశైవాలము = ఎముక లనువద్మకాష్టములు.

* రోచిష్ణుత్విణ్మకుటాంచితంబులు = ప్రకాశించుజిగిగలకిరీటములచే నొప్పుచున్నవి.

క. రుద్రపరాక్రముఁ డాతఁడు, రౌద్రం బటు చూపి క్రోధరస మొలుక ననిన్
నిద్రాణు లగుచు వివశని,ద్రాద్రిం జూపట్టె రిపుసమాజజనంబుల్. 169

వ. ఆట్టిసమయంబున దుర్యోధనదుశ్శాసనకర్ణవివింశతిద్రోణాశ్వత్థామకృపాదు లెంత
యుఁ జింతంబునం జేసి వాడియు నాఖండలనందనుం జుట్టుముట్టి తెట్టలు గట్టి కట్టి
నానావిధాయుధంబులం గొట్టి రథరథ్యసూతకేతువులం దాఁకి వీఁకం జూపుటయుం
దాన నాతం డేతత్ప్రతీకారంబును నిజశరాంగంబునందును నిజాంగంబునందును
గానం బడనీక మందహాసమధురవదనారవిందుండై. 170

శా. ఐంద్రాస్త్రం బరిగోసి భక్తిభరితస్వాంతుండు కౌంతేయుఁ డు
ర్వీంద్రవ్రాతముమీఁద నేసె నది నిర్వేద్ధప్రభావంబునన్
సాంద్రంబై రవివ్రాలె మంచుచు [illegible] సైన్యంబు దైన్యంబు నొం
దం గ్రాగ్రీష్మజనంబునన్ మసరె నానాభూమిభాగంబులన్. 171

తే. మొఱయుచుం గాండివమ్ము పంగడుఁ దల్ల
డముగ నమ్మెయ్యె నమ్మెడఁ దురగములు గజము
లును బదాతులు నల్లడం [illegible]
యూడనిండారి రాలంగఁ బుట్టోజ విడిచి. 172

వ. ఇట్లు సర్వసైన్యంబు దైన్యంబు నొంది [illegible] కాళికంబై [illegible] నిద్రాభరయుతంబునం బొలు
చుండం గని శాంతిసమ్మందు కౌంతేయుఁడు విహరించె. 178

భీష్ముం డర్జునితో యుద్ధము చేసి విముఖుం డగుట.

తే. జాతరూపరథమ్ము [illegible] పై వెలిఁగు
విల్లు తాలమ్ములు [illegible]
లెనఁగ నాతపత్రముఁ దాల్చి [illegible] పొలుచు
[illegible] మూచలము [illegible]. 174

ఉ. *కావుననింక శేఖరుఁ [illegible]
గౌరవరాజసైన్యములు [illegible] మొత్తుగన్
గోరిక లూర నాలుకలు [illegible] బోలు నేలన్
నాగసముల్ [illegible] చెల్వఁగన్. ౹5

తే. మఱి యు గాంగేయు డెదిరించి [illegible] రయమున
[illegible]
[illegible] భీష్ముఁడు.

చ.‡తన కొకయింత వేఁడి తన♦తాత దగుల్కొనఁ జేయునంతలోఁ
గనలి కురూద్వహుండు శిత♦కాండములం గొదు గూడ నేసి కే
తనమునఁ దాడి బ్రద్దలయి ♦ వందడివెట్టుచుఁ గూలఁ జేసి గొ
బ్బున నరదంపువార్వముల ♦ మ్రొగ్గతిలం బొనరించి నొంచుచున్. 177

వ. భీష్ముండును గ్రీష్మభానునిభంగిఁ బ్రద్యోతించుచు ననేకదివ్యాస్త్రంబుల నస్త్రవిద్వరుం డగునరుం బొదివె నప్పు డప్పురుషసింహంబులకు బలివాసవులకుం బోలె నస్త్రప్రత్యస్త్రంబుల మహాయుద్ధంబు సిద్ధించె నంత. 178

క. కుడి యెడమ నాత కేల్దుగ, నడిఁ దిరిగెడునరునిగాండి♦వధనుర్వర మ
ప్పుడు వహ్నిచక్ర మనఁబడి, మిడుఁగురులం గ్రక్కి మన్ను ♦ మిన్నును నిండన్.

ఉ. గాండివవారిదం బపుడు ♦ గర్జిలుచున్ బహుకాండధారలన్
ఖండనమందు భీష్మకుల♦పర్వతశీర్షము ముంచి మించుచున్
దండిమగం డతం డిషువి♦తానములన్ విదలించివైచుచున్
బాండవునెత్తికో లుడిపె ♦ బాహుబలంబు జగం బెఱుంగఁగన్. 180

క. నదిసుతశితశరశాసనములు, తిరిదశేంద్రాత్మజుని జేరి♦తెఱవునఁ దెఱపిం
గమరక నంబ్రపై శలభసముదయమువలెఁ బొదలెఁ గదన♦మున జను లెన్నన్. 181

వ. అప్పుడు. 182

మ. కృతహస్తుం డయి కోడెత్రాఁచువఁగ నై ♦ క్రేళ్లుబ్బునాక్రీడి కీ
డితతేజుం డగునాపగాతనయుఁ డొం♦డెన్ గృష్ణుఁ డొండెన్ ఘటో
ద్గతుఁ డొండెన్ హరుఁ డొండెఁ గాకవిమొనం ♦ దార్కొంగ నాజోదు లేఁ
డతిలోకుం డితఁ డంచు మెచ్చిరి దొరల్ ♦ హర్షప్రకర్షంబునన్. 183

ఆ. మేలు మేలు పార్థ! ♦ మేలు మేల్ గాంగేయ, మిమ్ముఁ బోలఁ డెవఁడు ♦ నిమ్మనుష్య
లోకమునందుఁ గాని ♦ లోకాంతరములందుఁ, గాని మిమ్ము వేల్పు ♦ లౌ నన నగు. 184

వ. ఇట్లు సర్వభూతసమ్మోహనంబుగా భీష్మార్జును లిద్దఱు నతిభీష్మప్రకారంబునఁ బ్రాజాపత్యైంద్రాగ్నేయరౌద్రకౌబేరవారుణవాయవ్యాదిదివ్యాస్త్రంబు లొండొరులు ప్రయోగించుకొనుచు నస్త్రయుద్ధంబు చేసి శస్త్రయుద్ధంబునకుం దొడంగి నంత.

సీ. కురుపితామహువిల్లు♦నరుఁ డొక్కక్షురధార, గడికండలుగఁ జేసెఁ♦గడిమి మెఱయ
మఱి నిమేషాంతర♦మాత్ర నతం డొండు, ధనువు సజ్యము చేసి♦కొని కడంగఁ

---

‡ కురూద్వహుఁడు = అర్జునుఁడు. కేతనమునఁ దాడి = ధ్వజమునందలి తాటిచెట్టు, భీష్ముఁడు తాళధ్వజుఁ డని గ్రహించునది.

దనమీఁద వేసవేల్ ♦ ఘనశరావళి నేయ, నలిగి నరుఁడు వెండి ♦ నతని నేసె
నర్జునుచేయి మీఁ ♦ దనునంతలో భీష్ము,చేయియే మీఁ దని ♦ చెప్ప నయ్యె

ఆ. నట్లు పోరుచుండు♦నపు డల్గి ఫాల్గునుం, డతనిచక్రరక్షు ♦ లవనిఁ బండి
పెద్దనిదురవోవఁ ♦ బ్రీతిఁ జూపుచు వేన,వేలుతూపు లేసె ♦ వినువు లేక. 186

తే. వెలిగఱులు పైఁడిజరిపఁ ♦ గలవిజయుని
ములుకు లాకసమున నెక్క ♦ మొగి మెలఁగుచు
రాజహంససమూహము ♦ నాఁ జెలంగె
నవుడు వేల్పుల మెప్పున ♦ కయి కరంబు. 187

మ. శరసంధానవిమోక్షణాదుల నజ♦స్రంబుం బ్రవర్తించుచుం
గర మాశ్చర్యకరంబుగా దురమునం ♦ గన్పట్టునవ్వేలుపుం
దొరపట్టిం దినమధ్యగుం డగుదినేం♦ద్రుం బోలెఁ జూడంగ లే
కరిసంఘం బరవాయి నొంది పఱచెం ♦ హాహారవం బేర్పడం. 188

వ. అప్పు డుప్పరంబున నున్నచిత్రసేనుండు గోత్రభేదం గాంచి నమస్కరించి యి ట్లనియె. 189

తే. దేవ! కాంచితె మనపృథా♦దేవిసుతుని,సితశరము లంచపిందు నాఁ ♦ జెప్ప నొప్పె
నిప్పు డీతఁడు నడిమింటి♦యినునిరీతి, వెలుఁగుచున్నాఁడు తాతతో ♦ నిలిచి పోర.

క. తాతయు మనుమఁడు త్రిజగ,త్ఖ్యాతిం గొన్నట్టియోధు ♦ లాహవమందుం
భూతలమునందు వీరికి, నేతన్మాత్రులను బోల్ప ♦ నెఱుఁగఁ డెవండుం. 191

వ. అని చెప్పిన నప్పాకశాసనుం డెంతయు సంతసించుచు వారిపైఁ బుష్పవర్షంబు గురిసె.

శా. అంతం శాంతనవుండు గొంతికొడుకుం ♦ బాంచత్కలంబంబులం
బంతంబుం గొని వామపార్శ్వమున ద♦ర్పం బేర్పడం గొట్టినం
గ్లాంతిం జెందక మందహాస మెసఁగం ♦ గాంగేయునిప్పాన మిం
తింతల్ సేసి దశాంబకంబు లుగమం ♦ యింద్రాత్మజుం డేయుడుం. 193

తే. కురుపితామహుఁ డర్జున♦శరవిముక్త
శరము లుర ముచ్చిపోవుడుఁ ♦ గరము సోలి
యుగము చేయూఁత గొని వ్రాలి ♦ యుండె నవుడు
తొలఁగి పోఁ దోలె వాని సూ♦తుండు రథము. 194

వ. ఇట్లు శాంతనవుండు శాంతి గొని మూర్ఛితుండై సంగ్రామశిరంబు వీడిపోవుటయుఁ గ్రీడి వాఁడిపోఁడిమి కోర్వనివాఁడుం బోలె ధృతరాష్ట్రనందనుండు గర్వంబున నార్చుచుం దాఁకుదెంచి. 195

దుర్యోధనుం డర్జునునితో యుద్ధముచేసి పాఱుట.

ఉ.*ఉద్ధతమన్యువేగమున ♦ నొప్పి మృగేంద్రముమాడ్కి రోఁజుచున్
బద్ధవిరోధుఁ డాతఁ డొక ♦ పర్వము గల్గి విశాలశృంగమై
యుద్ధవిభూతి నింపెసఁగు ♦ నెక్కటితూపునఁ బూని వ్రేసె నం
యుద్ధతశత్రుఁ డానరుని ♦ ఫాలికమధ్యమునందుఁ దాఁకఁగన్. 19[illegible]

తే. క్రవ్వేటుం జేసి క్రీడిలలాటమందుఁ, బగిలి మిగుల వెచ్చనినెత్తు ♦ వట్టువాతె
వారఁ గాఁ డంత మన్యువు ♦ మేర మీఱ, నగ్నికల్పాశుగంబుల ♦ నతని నడిచె. 197

కం. అతఁ డతని సూతుఁ డాతని, బ్రతి తేరుం గోటములు దాఁకి ♦ బాణౌఘములన్
మితి మీఱి పోరు సలిపిన, స్తుతివిషయము లైరి వారు ♦ చూపఱు వొగడన్. 198

తే. అంతలో వికర్ణుఁడు మహీ♦ధ్రాభ మైన, దంతి నొకదానిఁ దగ నెక్కి ♦ దంతిరాజ
రక్షితము లైననాలుగు♦రథవరులు, తోడ మఱియును జనుదెంచి ♦ క్రీడిఁ దాఁక.

ఉ.‡ తాఁకిన నీక్షణో నరుఁ డు♦దాత్తుఁ డాతని దాఁకి లోకముల్
చేకొని సన్నుతింప ననిఁ ♦ జేయుచుఁ జెచ్చెర నెన్నకుంభమం
దేకమహాయసేషువున ♦ నేడ్తెఱఁ జూపుచు నేసె నేసినన్
వ్రీకగుపర్వతం బశని♦వ్రేగునఁ బలెఁ గూలె నేలకున్. 200

వ. నిజగజంబు ట్రీలిన వికర్ణుండు తూర్ణంబుగ దాని దిగి యొకమున్నాసనుగులమీర నడచిపోయి వివింశతి తేరెక్కె నంత నర్జునుండును. 201

మ. నిజవజ్రోపమమార్గణంబునఁ గరి ♦ న్నిల్గించి తత్తుల్య మై
త్రిజగత్ప్రస్తుత మైనభల్ల మొకఁ డం♦త్రం బూని దుర్యోధనున్
భుజమధ్యంబున నేసె నేయుటయు నా♦భూమీశుఁ డుం జావు ద
ప్పి జనంబుల్ గని యవ్వ సవ్వలఁ జనన్ ♦ భీతిం బ్రదర్శించుచున్. 202

ఆ. గజము దోలి పడి వి♦కర్ణుండు సోదరక్షులతోడఁ దెఱలి ♦ శాంది... [illegible]
డయి సుయోధనుండు [illegible] , గని [illegible] ♦ గలఁగి పాఱె.

వ. అట్లు సేన లెల్ల వెలవెలఁబడి [illegible] సమయంబున సవ్యసాచి సర్వాంగంబుల
నెత్తురు వాఱుచుండ బాహు[illegible] మొలుచు గత్తి విలిచి నిలువ
రించుచు నుపాలంభనపూర్వకంబుగా ని ట్లనియె. 204

అర్జునుండు దుర్యోధను నుపాలంభించుట.

చ. విడివడ [illegible] లవి ♦ విక్రమకీర్తిని [illegible] వె
[illegible]

[illegible]
* మన్యువు = కోపము; ‡ ఏకమహాయసేషువు = ఒకయినుపబాణము.

* తోడునునున్న వారిగతి♦తోఁ దలఁ పైనను జేయ కాజికిఁ
విడుగడ పుట్టు మార్గ మెగము ♦ వెట్టి పలాయితుఁ డౌట పాడియే. 205

చ. †అగు నగు నోటు కౌరవను♦లార వపూర్గ శశాంక సీ కిటఁ
దగ దిటు లోడి పాఱుఁ బృ♦థాసుతుఁ డుఁ ద్యుతియుఁ జేఁ దగం
దగుల యుధిష్ఠిరాజ్ఞ నెక♦రించు నుడంగుడు గానపాడిఁ బో
నగు నని వచ్చితిఁ మరలు ♦ మూర్ఖ మొనంగు మొనంగ నంగతుఁ. 206

క. ధైర్యముఁ బోర నుండుట, మర్యోధను డనెడు పేరు ♦ వోడరె నీకుఁ
కీ న్నగుణ నది పల్ల నార్యుఁ బ ... ♦ లని యే ... 207

ఆ. వెనుక ముందు సిన్నుఁ గని కొంత దీ, వారు గెలిగియుంట ♦ పట్టిమాట
బ్రమకఁ దలఁచితేని ♦ పాండవేయుల జేడె, బ్రమకు మింక నొందు♦బాట లేదు. 208

మ. ‡అని నోన మదుఁ బోకు పోకు మని చే ♦ యాడింగ వా యెత్తి పి
ల్చినఁ జెల్చం ధృతరాష్ట్ర పుత్త్రుఁ డనికిం ♦ జిత్తంబు మ త్తించి త
ద్ఘనవాగంకుశవిద్ధవారణగతిఁ ♦ గౌరవ్యుఁ డవ్యాకులా
వినయాలంకృతి మీఱి మళ్లి మనఁగెఁ ♦ బే వచ్చి పివ్వచ్చుపై. 209

మత్తకోకిలము. §పోఁకఁ దొర్కి తాఁచువోలెను ♦ దుష్టబుద్ధి సుయోధనుం
డాఁక లేక రయంబుతో నరు ♦ నాఁగి వీఁగనివీఁకమై
దాఁకి దెంచుటఁ గాంచి కర్ణుఁడు ♦ దబ్బుదబ్బున నుబ్బి య
ప్పాకశాసనిఁ దాఁకె లోకము ♦ ప్రస్తుతింప బలాళితోఁ. 210

వ. అప్పుడు భీష్మద్రోణకృపవివింశతిదుశ్శాసనాదియోధవరు లెల్లరు దుర్యోధను వెన్ను దన్ని వచ్చి వివ్వచ్చుం జుట్టుముట్టి కెట్టలు గట్టుకట్టు గొట్టుటయుం దిట్ట చెడ కతం డనేకాస్త్రశస్త్రంబుల వారి నెల్ల నొల్లఁబోఁ జేయుచుం బంప నొల్ల కల్లనల్ల నెల్లసై న్యంబు దైన్యంబు నొంద సత్యసంధానం బగుసమ్మోహనాస్త్రంబు గాండీవంబునం దొడిగి ప్రయోగించి. 211

అర్జునుఁడు కురుసైన్యంబుపై సమ్మోహనాస్త్ర మేసి తలచీరలం దెప్పించుట.

ఉ. ¶కార్ముకశింజినీరవము ♦ క్రందయి నందడి సేయుచుండ నా
కర్మఠుఁ డుల్లసిల్లి తిరిగ ♦ గంబులు నిండి భయంబు మెండు గాఁ

తోడును = సంబంధము. † అన్య మొనంగుము = మొగము త్రిప్పు మని తాత్పర్యము.
‡ మనఁగు = విజృంభించు. § నుబ్బు = బయలుపడు; ¶ కర్మఠుఁడు – పెనువేలు దాఁకపనిచేయువాఁడు;

*కూర్మమునన్ గజంబులును ♦ గుఱ్ఱంబడంగఁ గరద్వయంబునన్
వర్మము (దొసి పట్టుకొని ♦ వ్రటిల నుత్తేను దేవదత్తమున్. 212

క. %మోహితులై కురువీరులు, దేహంబులు మఱచి చొక్క ♦ దేఱినకూర్కల్
దోహలము మాన్పఁ దమతమ, వాహనములపై నొరగిరి ♦ వదలి శరాళిన్. 213

వ. ఇట్లు కురుబలం బెల్ల విసంజ్ఞంబై పడియున్నం గని పాండవోత్తరుం డుత్తరా వాక్యంబు తలంపురా నుత్తరుం జూచి యి ట్లనియె. 214

తరువోజ. భూవరాత్మజ నీవు ♦ పోయి కౌరవుల ♦ పాంతకుఁ దలచుట్లు ♦ పుయిలోట దక్క
చేవమెయిం దెమ్ము ♦ చెచ్చెరఁ గర్ణు ♦ చేలంబు పచ్చనై ♦ చెన్నలరుఁ గురు
భూవరునియు గురు ♦ పుత్రునియు శిర ♦ ములవస్త్రములు నీల ♦ ములు గుయక్రుపు
లావటిల్లం దాల్చు ♦ నవి యెల్ల వెల్ల ♦ లరసి కొనుము చొక్క ♦ రందఱు వీరు.

ఉ. మా తెలుఁగున్ నదీసుతుఁడు ♦ మాపుక మై తగువస్త్రశక్తిన్
పాఱదు నొక్క వానిపయి ♦ బాహుబలాధ్యుఁడు వానిపొంతకున్
మీఱి చనంగఁ బోకు మన ♦ మే లని మత్స్యమహీశనందనుం
డాఱడివోక తేరు డిగి ♦ యంబరము ల్గొని తెచ్చెఁ జెచ్చెరన్. 216

వ. అట్లుత్తరుండు బొమ్మపాత్రికలకుం దెచ్చి రథం బెక్కి రథికుననుమతంబునఁ గౌరవసేనావారంబు దలకడచి నిలువ రథ్యంబులం దోలుకొని చనియె నప్పు డప్పితామహుండు ముప్పిరిగొనునమర్షంబున శరవర్షంబు గురిసి పార్థు నొప్పించుటయు నతండు. 217

మ. నదిసూతిం బురుహూతసూతి మిగులన్ ♦ వాలమ్ముల న్నొంచుచున్
బదిబాణంబుల వానివారుచములన్ ♦ భంజించి తత్సారథిన్
బది యేసమ్ములఁ దుంచి శాతవరథ ♦ ప్రాతంబునందుండి పైఁ
బదముం జేరెను మబ్బు వీడి చనుభా ♦ స్వంతుండు నా లెన్ వడిన్. 218

ఆ. మూఁక లెల్ల నిద్ర ♦ ముంపున విసుగుర, వడసి రవి యుక్తి ♦ నడరునరుని
దవులఁ గాంచి గవును ♦ ధార్తరాష్ట్రాగ్రజు, డెల్లవారితోడ ♦ నిట్టు లనియె. 219

క. పగుగురితో నవిశిం దెగి, మదమున నీచాంపుపుత్రుమధ్యముఁ డింమున్
నదమదను చేసి పోయెను, బదుఁ డతని యయిం బడంగ ♦ బాహుబలమునన్. 220

వ. అని పలుకుచున్నంత శాంతనవుండు దద్దయుం బెద్దనవ్వు నవ్వి దుర్యోధను నుపలక్షించి యి ట్లనియె. 221

---

* వ్రటిలు = వస్త్రవర్తిలు % దోహలము = ఉత్సాహము.

ఉ. చాలుఁ బురే నరేశ్వర! విచారము సేయవు క్రౌర్యమే మదిఁ
బోలఁగఁ జూచుచుండెదవు ♦ మూర్ఖువు మాకొఱకైన మోహనాస్త్రము
స్త్రాలిఁ బడంగ వైచి ♦ లట్టిటులైన పవనైతి మట్టివో
నీలలి నీపరాక్రమము ♦ నీవలఁ బెక్కుడఁబోయెఁ జెప్పుమా. 222

తే.*ఎదిరిఁ దన్ను నెఱుంగక ♦ యెల్లరున్న,తఱి నొకఁడు సేయఁ దలపఁడ ♦ తండు ధర్మ
తత్పరుఁడు గా కొకరుఁడై ♦ వలపఁ జెల్లు, నలఁది యొకానిగుణములు గురుకుమార.

వ. కావున. 224

తే. ప్రాణగోడ్డంబు లేకింక ♦ నైన వారు, పోరక తెగుటకు నిలిచిరి ♦ జొప్పెఱింగి
మనము మనచూడ్కిపనమును ♦ నుడివికొనుచు, మోహనమునఁ గాకమరలుగ ♦ నుకరిపురికి.

●● దుర్యోధనుం డోడి నిజపురంబునకుం బోవుట. ●●

క. యనవచ్చినపని యయ్యెఁగా, మనచేతులలో బలి వాసె ♦ మనలున మిక్కనై
నను జలము లేదిని ప్రీతియు, పనపని యయ్యటఁగా గని మఁ ♦ దననెలవున కేఁగ. 226

వ. అని పితామహుండు హితోపదేశంబు చేసిన విని న్యాయమార్గంబు నిగిడింపని దుర్యోధనుండభిమాన
మర్దిదగ్ధుండగు సుయోధనుం డెద్దికుం జయ సరకుమారుండేఁ దక్కినవారును విశ
ద్ధమూలం బగుపార్థవాగ్వుసుండి ప్రాణంబులు దక్కెఁ జుకొం దలంచి పోరు విడి పోవు
టక మనంబుచేసి మాఱుమోము వెట్టిరి విన్వచ్చునును విచ్చిపోవువారిం గని వెట్ట
నూప కెల్లవారి కనుఁ యవ్వ ప్రాకాంబ చూపుచుఁ గృపద్రోణభీష్మాశ్వత్థామలకును
దక్కటి పెద్దలకు సభివందనమ్ములు లెక్కింపుచుం జిత్రశరమ్ములు లేసి విచిత్రరత్నచిత్రితం
బగురాజు ప త్రమున ... నెక్కుడు ... నొక్కశరనారాచం
బేసి మూర్ఖుల నెల్ల ... మంత్రించి దేవదత్తం బొత్తి గాండీవ ఘోషంబునం జేసి
విద్విషన్మనంబు లపయిందచుం గపిధ్వజచాలనంబునం బరాఙ్ముఖు లగునభియా
తులఁ బెదిరించి ... బహుళ ... చూచి ... 227

ఉ. ఆలము గెల్చినట్టి సుభటయూథుల నాహవమందు నేలపు
గోలకుఁ దెచ్చి ... మిటమట ... మంత్రయుక్
బోలఁగ నయ్యె నశ్వములఁ ♦ బొలికిఁ బో మరలింపు మన్న
మే లని మాన్యహాట్టునకు ♦ మెచ్చుచుఁ జే ద్రుగిడించె ... 228

క. †సురవరులకు ... సురుతరనమరంబుఁ ... ♦ కుతుక మెలర్పం
సురవరులు పొగడి ... శరి ... ♦ ... 229

* బళకఁడుసేయఁ దలఁచఁడు = అసఁ ... ఖా ... † శర ... — ఇల్లు:

వ. అట్లు మరలి చనుదెంచువాఁడు ముందఱ ముక్తకేశులై యెదురుపడి క్షుత్పిపాసాపరిశ్రాంతులును బ్రాణభయసంత్రస్తులును బ్రాంజలులు నై ప్రణమిల్లినకౌరవసైనికుల కభయహస్తం బొసంగి వా రొసంగుదీవెనలం బరిగ్రహించుచుం గొంత చని ధనంజయుండు భూమింజయు దెసం గనుంగొని యిట్లనియె. 230

తే. మత్స్యనగరంబునకు నీవు • వచ్చి మున్ను, మున్న పాండవు లెల్ల రం•దున్నమాట
యేరికిని మున్ను చెప్పకు • మిట్లు విన్నఁ, దప్పు చేసితి ననుచు నీ•తండ్రి వెఱచు.

క. మఱియును గౌరవసేనం, గఱకుశరంబులను నేన • ఖండించితి నే
ర్తఱ నాల జయించితి న, వెఱవక నీవయుఁ దండ్రి • వినఁ జెప్పు మటఁగ. 232

వ. అనిన నుత్తరుండు తత్తఱంబున. 233

క. ఏ నెట్లు చెప్ప నేతు న,మానుష మగునట్టిదాన • మగఁటిమిఁ జూపం
గా నాకు శక్తి గలుగమి, భూనాథుం డెఱుఁగఁ డెట్లు • పురుహూతసుతా. 234

అర్జునుం డెప్పటియట్ల శమీవృక్షంబున నాయుధంబులు వెట్టి పురాభిముఖుండగుట

వ. అయిన నీనియోగం బొక్కింతదనుకం జెల్లించెద నని పలుకుచుండ శమీవృక్షంబు లోచనగోచరం బగుటయు నర్జునుం డందు గాండీవాదులం బెట్టించి ప్రార్థించి సభూతకపికేతనరథశింఖాముల కంతర్ధానంబు గల్పించి తొంటిసింహపతాకం దొల్లింటిశతాంగంబునం గట్టించి యెప్పటియట్లుత్తరుండు రథియు బృహన్నలాహ్వయుం డగుతానుసారథియునై రశ్ములం గొని నగరమార్గంబు వట్టి పోవుచు భూమింజయుం జూచి నలుకెలంకులం గలగోగణంబు లెల్ల గోపాలురం గూడి గోష్ఠంబు సేరునంతకు నపరాహ్ణం బగు నింతలో నిట వారువంబుల నీరువట్టు దీర్చి విశ్రమించి పోవుద మీవు మునుమున్న గోపాలురం బుచ్చి నీవిజయంబు వీటఁ జాటింపు మనిన నతం డౌఁగాత మని యట్ల కావించె నంత నట విరాటుండును బాండవచతుష్కసమేతుండై త్రిగర్తులం గెలిచి గోవులం గొని మహావైభవంబునం బురప్రవేశంబు చేసి ప్రకృతిప్రధానపరివృతుండై యొడ్డోలగం బుండి నాబిడ్డం డెందుఁ బోయె నని తన్నుఁ జూడ వచ్చినకన్యాజనంబు నడిగి భీష్మద్రోణకర్ణాశ్వత్థామాదియోధవీరులతోఁ గురునాథుండు దాడి వచ్చి గోధనంబును హరించిన నతండు బృహన్నలాసహాయుండై వారిం బోరున జయింపం బోవుట విని విషాదంబు నొందుచు మంత్రులం జూచి యిట్లనియె. 235

ఉ. *అక్కట యొంటఁ ద్రోకం డరయ • కక్కురుసైన్యము నుక్కడంపఁ దా
నొక్కరుఁ డెత్తిపోయె మన • యుత్తరుఁ డిత్తఱి వానికూయిగా

---

* కూయి = రక్షకము;

నుక్కున కెత్తువచ్చుమన◆యోధుల నంపుట పాడి పేడితో
ముక్కున నూపిరిం గలుగ ◆ ముం దెటు వానిని జూడఁ గందునో. 236

తే. బ్రదికియుండెనొ లేదొ వి◆రాటమందు, నాతికేఁ జనివాఁడు వి◆రథులితంబు
మందుఁ డగువాఁడు సారథి ◆ చచ్చె ననియె, నేను నిశ్చయించుచు నుంటి◆ నెమ్మనమున.

వ. అని చింతాక్రాంతస్వాంతుం డగుమత్స్యమహీకాంతునకు మందహాససుందరవద
నారవిందుండై కౌంతేయుం డిట్లనియె. 238

—— విరాటుఁ డుత్తరుం దలంచుచుండఁ గంకుఁడు బృహన్నలం బొగడుట. ——

ఉ. నీసుతుఁ డుత్తరాహ్వయుఁ డ◆నీకమునందు బృహన్నలాసహా
యానదృశప్రభావుఁ డయి◆నంత మనుష్యులమాట యేల దే
వాసురయక్షరాక్షసుల ◆ నైన జయింపఁగఁ జాలుఁ గౌరవుల్
రోసముఁ జేసి యొం బఱుని◆రోధము చేయఁగ లేరు చూడఁగన్. 239

వ అంతలో నుత్తరప్రేషితు లగుగోపాలురు వచ్చి రాజుం గాంచి. 240

మత్తకోకిలము. నీకుమారుఁడు భీష్మముఖుల నిశ్చయంబున నిల్చి పెం
గాఁకఁ గౌరవసేనతో నని ◆ గల్ల గెల్చి రయంబునన్
గోకులంబుల న్మగుడ్చెఁ దెచ్చి ◆ కోర్కి మీఱ బృహన్నలన్
లోక మెన్నఁగఁ గూడి వచ్చెడి ◆ లో ముదం బడి పెంచ్చఁగన్. 241

తే.‡నిని విని కంకుఁ డిట్లను ◆ నరులఁ గెలుచు, టెంత పసులను విడిపించు◆ టెంత దీని
కింత యేల బృహన్నల◆ చేరియుంత, యైన మన కుత్తరునిజయం ◆ బద్భుతంబె.

వ. అట్లు కుమారవిజయంబు విని విరాటుండు సంప్రహృష్టహృదయుండై గోపా
లురకుం గట్ట నిచ్చి యంపిపుచ్చి మంత్రులకు నిట్లనియె. 243

సీ. రాజమార్గము లెల్ల ◆ రచియింపఁ జేయుఁడు, †వైజయంతంబుల◆ వరుస నిలిపి
దేవతాలయములఁ ◆ బూజలం బత్తిరిఁ, బూజింపఁ బంపుఁడు ◆ పూజరులను
మదపుటేనిక నెక్కి ◆ చదుకములన్ చాటింపు, ప్రమోదింపుఁడు జయంబు◆ ప్రమోదింపఁగ
మేటిజోకులతోడ ◆ నాటకత్తెలతోడ, నెదురుకోఁ గన్నెల ◆ నెల్లఁ బుచ్చుఁ

తే. డెదుటఁ బుణ్యాంగనలును మ◆హీసురులును, నిలిచి దీవించుచును సేన◆లోలుకునట్లు
సంఘటింపుఁడు తూర్యముల్ ◆ సంతతంబు, మొరయుచుండఁ బౌరవ్యుఁడు ◆ పురమునందు.

వ. అని నియోగించి సంతసించుచు నమ్మహీకాంతుండు చెంత నున్న సైరంధ్రిం
బిల్చి పాచికలం దెమ్మని పంచి కంకు నాలోకించి మన మింత నెత్తంబునం

‡ విరుంత = సారథి. † వైజయంతము = కేతనము,
చదుకము = శృంగాటకము.

ప్రవర్తింత మనిన నతండు సంతోషాదులం బారవశ్యంబు నొందినవానితోడ నాడ నొప్పదు నీ కభిమతంబేని వేళాంటం బ్రియం బాచరింతు ననుడు విరాటుండు నాకు దురోదరంబుకన్నం బ్రియం బొండు లేదు కాదు కాదు దము రమ్మనినం బాండవాగ్రజుండును. 245

ఉ. జూదము నర్థదాయకము ♦ జూదముచే దగుం బెక్కుదోషముల్
జూదము నాడి కాదె మును ♦ సోమకులాభరణాయమానుఁడై
భూదయితుండు నైషధుఁడు ♦ బాండవపాండుకుమారశేఖరుం
డేప సమగ్రభూతిము ♦ లెట్లుఁ బోయెను నీ వెఱుంగవే. 246

వ. ఎట్లయిన నిమనోరథం బవశ్యకర్తవ్యం బని సారెలం గొని సారెకుం దీరి యాడు సమయంబున మత్స్యమహీవల్లభుండు నిజనందనునివిజయప్రకారం బగ్గించుచు నభివర్ణించినం గంకవాగ్రజుం డది యు తియు నియంతృప్రభావం బని విభావంబునం బలుకుటయు విరాటుండును. 247

శా. [1]కోపాటోపముతోడ గనుంగొని మిడుంగు ♦ దృష్టాక్షి నో బ్రహ్మబం
ధూ! పాటింపక షండుతో సరిగ మ ♦ త్పుత్రుం బ్రశంసించితు వీ
వేషాళంబు నెఱుంగనట్లు తగ వౌ ♦ నే యిట్లవాచ్యంబులన్
భూపగ్రామణిచెంత వాచ్యములుగాఁ ♦ బోషించి భాషించుటల్. 248

చ. భుజబలవిక్రమాంచితుఁడు ♦ పుత్రుఁడు భీష్మముఖాదియోధులన్
నిజశరశక్తి గెల్చె నన ♦ నీ విటు లాడుచు నేను నా కు నా
త్మజునకు భంగ మొందెడ వెందం గరుణించితి దీని కిట్లుగా
వృజినము చేసితే బ్రిదుక ♦ వింక వయస్యుఁడ వౌటఁ జెప్పితిన్. 249

వ. అనినఁ గంకభట్టారకుం డుడుగక వెండియు నిట్లనియె. 250

చ. పలుకులు వేయు నేమిటికిఁ ♦ బల్కు జగత్త్రియకీర్తనీయులై
వెలసినద్రోణుఁడుం గృపుఁడు ♦ భీష్ముఁడు కర్ణుఁడు ద్రోణపుత్రుఁడున్
గలిగినధార్తరాష్ట్రబలఁ ♦ గంబు బృహన్నల గాక వీఁక వే
ల్పులగుమిఁ గూడివచ్చినఁ బు ♦ రుహూతుఁడు నేనియుఁ దాఁకఁ జాలునే. 251

ఆ. ఆజిఁ బేడిఁ బోలు ♦ నట్టిబలాఢ్యుని, వెనుక ముందు నొందు ♦ వినము కనము
వానితోడఁ గూడి ♦ వైరాటి విజయంబు, వడకు టెంతపాటి ♦ వసుమతీశ. 252

వ. అనిన విరాటుండు కోపాటోపంబున. 253

[1] మిడుంగుఱు = అగ్నికణము. బ్రహ్మబంధువు = దూఱఁబడువాఁడు;

విరాటుఁడు కంకుని సారెగొని వ్రేయుట.

చ. వల దని పెక్కువారములు ♦ వల్కిన మానక వల్కినట్టిదే
వలికెద వేల సారథుల ♦ బాహుబలంబును నాకె గర్వమునన్
దెలియుము క్రొత్తలే యిటులు ♦ తెల్పఁగ నేఁటికి మాటిమాటికిం
గలఁచుచు నుంటి చిత్తమును ♦ గ్రౌర్యపుఁ గార్యముఁ జూవె నీచుఁడా. 254

క.*అని కినుక వొడమఁ బాచిక, గొని [illegible] నొసలు గంటుగొన వేసె వడిన్
విసిపింప కిట్లు వెండియు, వినిపించిన సైఁప నేఁడు ♦ విరవిరవోవన్. 255

వ. ఇట్లు వ్రేటు వడియు [illegible] ముక్కు
రక్తంబు మహీతలప్రాప్తంబు గాకున్న దానిం బాణితలంబునం బట్టి పక్క
నున్న పాంచాలి దెసం జూపు నిగిడించుటయు నామె తూర్ణంబ జలపూర్ణసౌవర్ణక
లశంబు గొంచు తెచ్చి వ్రేటుకంటి స్రవించు రుధిరంబు వోఁ దుడుచుచుండె నంత
నుత్తరుండు గంధమాల్యాద్యలంకారాలంకృతుండై నగరప్రవేశంబు చేసి ప్రకృతి
ప్రధానవర్గం బనుసరించి నడవ బృహన్నలాపురస్సరంబుగా రాజమందిరద్వారంబు
సేరం జని ప్రతీహారివలనం దనరాక రాజున కెఱుంగం బుచ్చిన వాఁడు చెచ్చెరం
బోయి భూవల్లభునకుం బ్రణమిల్లి బృహన్నలాసహాయుండై భూమింజయుండు
వచ్చి వాకిటం గాచియుండె నని విన్నవించుటయుఁ బ్రహృష్టహృదయుండై
యాతఁడు వారి నిర్వురం జూడ నుంకించు వేగిరించు చున్నయది వేగంబునం బ్రవే
శపెట్టు మది యనిన వాని యల్లనం జేరం జీరి యేరికిం దెలియకుండ మెల్లన శ్రుతిపుటం
బునం బొలయునట్లు యుధిష్ఠిరుం డిట్లనియె 256

ఉ. ఇత్తఱి నాదు కంటఁ బ్రవహించు నెత్తురు సూచి చిత్తమం
దెత్తఱి తత్తఱంబున సహింపఁగఁ జాలక పిడి క్రుద్ధుఁడై
మొత్తి సపుత్రమిత్రముగ ♦ ముంచు నడేట విరాటుఁ గాన ము
న్నుత్తరుఁ డొక్కరుం డిచట ♦ నొందెడునట్లుగఁ జేయు మీయెడన్. 257

చ. అన విని సంభ్రమించి ప్రతిహారి బృహన్నలఁ బెట్టి రాసుతుం
గొనకొని తోడితెచ్చుటయుఁ ♦ గోరిక లీరిక లెత్త నుత్తరుం
డనువుగఁ దండ్రిపాదముల ♦ కంజలిచేసి నమస్కరించి కం
కునిపదపంకజంబుల కకుంఠితభక్తి భజించి మ్రొక్కుచున్. 258

వ. వాని వ్రేటుగంటి రుధిరంబు స్రవింపుటయుఁ బాంచాలి యుపచరించుచుండ నతండు
నేలఁ గూలఁబడి యుంటయుం జూచి సంభ్రమించి తండ్రీ! యెవ్వం డిట్టిపాపంబు
చేసెం జెప్పు మనిన నతండు వాని కిట్లనియె. 259

* విరవిరవోవు = విహ్వలతఁ జెందు;

ఉ. నీవిజయంబు నేను విని ♦ నెమ్మది సమ్మద మంది మెచ్చుచో
నీవసుధామరుం డది సహింపమినో యనఁ బేడి మెచ్చె నా
కావిధ మింతయుఁ గసయిచు♦నట్టిది గామికి నల్గి వీని నే
నీవలిచేత సారెఁ గొని ♦ యేసితి నేసిన గాయ మిట్లగుఁ. 260

వ. అనిన నుత్తరుండును. 261

ఉత్తరునిపంపున విరాటుండు కంకు ననునయించుట.

తే. తప్పు చేసితి రయ్య యో♦తండ్రి మీరు, వీరు బ్రాహ్మణు లుత్తమ♦ద్విజులు వీరి
యలుక హాలాహలమ్మున♦కన్న మిన్న, యయి సహించునమూల్య మెం♦దయినఁ గాని.

వ. కావున మీరు వీరిం బ్రార్థించి ప్రసన్నులం జేయునది యనిన నతం డతనిమాట పాటించి భస్మచ్ఛన్నానలంబువలె నున్నకౌంతేయాగ్రజుం దఱియ వచ్చి ప్రాంజలియై. 263

తే. ఎఱుక మాలిన దాస మీ♦యెడలఁ దప్పు, చేసితి మహీసురాగ్రణి ♦ చెనఁటి నైతి
నాకుఁ గరుణించి క్షమియింపు♦నతియొనర్తు, ననుటయు యుధిష్ఠిరుఁడు వానికని యెనిట్లు.

చ. క్షమ యగుఁ గాని నా కలుక ♦ కాదు మనంబున నన్నుదూఱుదు
ష్టమతి సినే భజింతు నిది ♦ సత్యము నమ్ముము నాదు నెత్తు రీ
క్షమఁ బడనేని యంగద పొ♦సఁగెడు నీకని కాదె దాని నా
క్రమమునఁ గాక యుండునటు ♦ గాఁ బొనరించితి నీ వెఱుంగవే. 265

వ. అట్లు పలికి వానిపట్లఁ బ్రసన్నుం డయ్యె నంత నతనిమోమున రుధిరప్రవాహంబు నకుఁ బ్రతిబంధం బైనయప్పుడు తదాదేశంబున బృహన్నలయు సభాభవనం బలం కరించి రాజునకు ధర్మరాజునకు నభివందనం బాచరించి పరిశ్రమించి యున్నయెడ విరాటుం డెల్లరు విన నుత్తరుం బ్రశంసించుచు ని ట్లనియె. 266

మత్తకోకిలము.*పుత్రరత్నము నన్నుఁ బోలిన♦పుత్రుఁ డెక్కడ నుండు నేఁ
బుత్రవంతుఁడ నైతి నుత్తము♦పుత్రు నిక్కగ నీ ధాత్రి నీ
ధాత్రియుక్క గడు ధన్యురాలు ప్ర♦తాపవన్నుతిపాత్రునిం
బుత్రునిం గడుపారఁ గాంచిన♦పుణ్యగేహిని గావునక్ . 267

వ. అని మఱియును. 268

సీ. ఒక్కండ వేగురు♦యోధుల కెన యగు, కర్ణు నెట్లోర్వంగఁ ♦ గలిగితయ్య
జగమునం దుల లేక ♦ యగణితప్రిభ నొప్పు, భీష్మునితో నెట్లు ♦ పెనఁగితయ్య

* ధాత్రి = భూమి; క్ష్మి; ప్రతాపవన్నుతిపాత్రుఁడు = తేజోవంతులస్తోత్రమునకుఁ బాత్రుఁడు; గేహిని = గృహస్థురాలు;

శస్త్రభృద్వరుల కా ♦ చార్యవర్యుం డగు, ద్రోణుతో నెట్లని ♦ దొడరితయ్య
వీరాధివీరుఁ డై ♦ పేరుగాంచినగురు, పుత్రునితో నెట్లు ♦ పోరితయ్య
తే. రిపులకుం గాలయముఁ డగు ♦ కృపుని నెట్లు, కూడి పోరితివో కొండఁ ♦ గూల్పఁజాలు
మేటివిలుకాఁడు రాధాజు ♦ నేటు లెట్లు, నయిది పోరాట గెల్చితి ♦ నయిత వయ్య.

చ. అతిరథులుం మహారథులు ♦ నాహవకోవిదులున్ విచిత్రులు
న్నతభుజవిక్రమాంచితులు ♦ నాఁగిపు లెట్టులు నాకె నోర్చి స
న్నుతగతిఁ జేర్చి కోలువులి ♦ కోటికి నిండినకండ కోలుగో
తతిఁ గొని తేరఁ గలితివి ♦ తండ్రి వినన్మన మయ్యెఁ జెప్పవే. 270

ఉత్తరుఁడు తండ్రితో యుద్ధప్రకారం బంతయుం జెప్పుట.

వ. అనిన నుత్తరుండు తండ్రి కి ట్లనియె. 271

ఉ. గోవుల నే మరల్ప రిపు ♦ కోటుల నే నని గెల్వ నంతయున్
దేవకుమారుఁ డొక్కరుఁడు ♦ దేరివయిం బొడకట్టి నెట్టనన్
నా వెత లెల్లఁ దీర్చి కరు ♦ ణామయుఁ డై ననుఁ గాచి గోవులన్
జేవ మరల్చి గెల్చె నటఁ ♦ జిందఱవందఱఁ జేసి శత్రులన్. 272

శా. ఆశాచక్రము తల్లడిల్లఁ జని దం ♦ డ్యంబందుఁ బ్రక్ష్వేడన
ప్రాశస్త్యంబున దేవతాధిపుని నే ♦ రక్షింపఁ గాఁ జాలువా
రాశారద్వతుఁ డానదీతనయుఁ డా ♦ చార్యుఁ డాసూతజుం
డాశల్యపియుఁ డిందఱం గెలువఁగా ♦ నేవాఁడు సామాన్యుఁడే. 273

ఉ. ‡ఓడి పలాయితుం డగుసు ♦ యోధను నిం గని దేవపుత్రుఁ డో
హో హా మబుడక్కవాసివలె ♦ నెక్కుయుఁ బల్కులు పెక్కు లిట్లు మా
గాఁడఁగ నొచ్చి పాఱుకువె ♦ గారడి గా దిది పోరు గెల్వ నీ
వీడను నోడ నాడ సుఖ ♦ యింతువు ర మ్మని పిల్చెఁ బిల్చినన్. 274

తే. †పోటు మానిసులం గూడి ♦ పోరు నలువ
మరలఁబడువాని నమ్మహా ♦ మహుఁడు మహిత
శరములం జించి చెండాడి ♦ కురుబలములఁ
దోలెఁ గోల్పులి లేడులఁ ♦ దోలినట్లు. 275

చ. అనుడు విరాటుఁ డిట్లనుఁ బ ♦ రాపహృతం బయి పోవుగోధనం
బును గొని తెచ్చి యిచ్చి నినుఁ ♦ బ్రోచినవాఁ డతఁ డెందుఁ బోయె నా

---

§ ప్రక్ష్వేడనము = బాణము; శరద్వతియుఁడు = ఇట నశ్వత్థామ యని యూహించునది;
‡ మబుడక్కవాఁడు = ఒకజాతిబిచ్చపుటోగి. † మరలఁబడు = మరలు.

ఘనభుజునిం గనుంగొని తగం గొలువంగ మదిం దలంచితిన్
దనయ! యెఱుంగఁ జెప్పఁగదె ♦ దాఁపఁతికంబు దలంప కింతయున్. 276

తే. అనుడు నుత్తరుఁ డిట్లను ♦ నవనినాథ, యెల్లిటం గాని యెల్లుంట ♦ యేని గాని
దేవపుత్త్రుఁ డతండు తోఁ ♦ తెంచు నిచట, నని తలంచెద మును వాని ♦ యనుటవలన.

వ. అని చెప్పిన నతండు ప్రచ్ఛన్న వేషంబునం జెంత నున్న దేవరాజపుత్త్రునిం దెలియఁ జాలఁడయ్యె నయ్యెడ నయ్యర్జునుండు విరాటునాజ్ఞం గొని కన్యాంతఃపురంబునకుం జని బొమ్మపొత్తిక లిచ్చి విరాటపుత్త్రిం బ్రీతచిత్తం జేసి చేయఁగల దంతయు నుత్తరుం గలసి యుధిష్ఠిరాదులకు నివేదించి ప్రహృష్టాంతరంగుండై యుండె నంతఁ దృతీయదినంబున. 278

వైవాహికపర్వము.

చ.† అమలినవారిపూరముల ♦ నాడి సువాసితపూతధౌతవ
స్త్రములు ధరించి పుష్పమయ ♦ దామవిభూషణభూషితాంగులై
తమికొని పాండునందనులు ♦ ద్రౌపది మున్నిడుకొంచు పోయి మ
త్స్యమనుజనాథుకొల్వున స ♦ మంచితాసనము లెక్కి మక్కువన్. 279

వ. పంచాగ్నులలో యానం బ్రకాశించుచున్నంత విరాటుండును రాజకార్యనిర్వహణతత్పరుండై పేరోలగంబుండం జని యటఁ బాండవులం గని నివ్వెఱపడి నిశ్చేతనుండైన ట్లొక్కింతపడి నిధ్యానవిశ్వలమనస్కుండై యుండి మరుద్గణోపాసితుండై నమరుత్వంతుండునుం బోలెఁ దమ్ములతో నున్నకంకభట్టారకుం జూచి పట్ట [illegible]. 280

క. పాచిక లాడఁగ నుండిన, [illegible] తెగి ♦ యిట్లొక రా
జోచితసింహాసనమం, దీవక్కి నలంకరింప ♦ నెంచం దగునే. 281

వ. అని పరిహాసించి పలుకుచున్న విరాటునిపలుకు విని సురదహనసుందరవదనారవిందుండై సంక్రందననందనుండు రాజచంద్రుం గాంచి యి ట్లనియె. 282

అర్జునుండు విరాటునకుఁ దమ్మెఱింగించుట.

మ. ఘనితవంతుండును సూర్యతేజుండును నంశుమత్స్వభావుండు న
న్నుతవారిత్రుండు ధర్మమూర్తి బుధమాన్యుం డధ్వరప్రక్రియా
న్వితుఁడుం దాత్యాగియు భోగియుం దలంప నీతివిద్యాంబు డిందాసిన
స్థితిఁ బైకొంటకు నైన నర్హుఁ డవనీసింహాసనం బెంతయున్. 283

† తమికొను = కుతూహలపడు.

వ. మఱియును. 284

సీ. వీర్యవంతులలోన ♦ వీర్యవంతుఁ డితండు, బుద్ధి బృహస్పతిం ♦ బోలువాఁడు
వివిధాస్త్రశస్త్రాది♦విధివిధానంబున వీని, కెనవచ్చు పురుషుఁ డెం♦దేని లేఁడు
దీర్ఘదర్శి యనంగ ♦ నేర్పరి యనఁగను బ్రాజ్ఞుఁ డనఁగ ♦ దేవరకు
విజితేంద్రియుఁడు సత్య♦విగ్రహుఁ డితని మున్‌జగముల నెల్లఁ గే♦ర్తిజనుఁడు గలఁడు
తే. ధనమునకు నై భవంబున ♦ ధనదు నిందు, సంతగాఁ జేయునతఁడు రా♦జేంద్రుఁ డితఁడు
మనువు నా నొప్పి లోకముల్ ♦ మనుపు మేటి, యాధ్యుఁ డితఁడు ధర్మసూ♦నుఁ డవనీంద్ర.

సీ. పదివేలకరులు మా♦ప్రదివేలరథము లర్వదివేలగుఱ్ఱము ♦ లనుదినంబు
వెనువెంట నంటి రా ♦ ఘనమైన భవనంబునం, బొగడ మేము సుమంత ♦ పురుషమూర్తి
వందిమాగధులు నై ♦ వారిబు లొరసి, కొలుతు రెంతయు గొబ్బుల ♦ కొలిచినట్లు
ధనకనకముల ♦ ధరణీశ్వరుఁడు వీని, గను మిట్టి ♦ కరము భక్తి
తే. వనిమిషయు నెట్టి యీ నేల♦యనుల నుండు, వీనిని వ్రస్తు లనాథు లీ♦శుని యెడ
వలన బదుక చుకుం డిప్పు ♦ పజల నిత్యము, నంద్రితులఁ గాచి రక్షించు ♦ ధరణినాథ.

చ. కురువృషభుండు ధర్మజుఁ డ♦కుంఠితతేజుఁ డితండు దీ
ధరణిధవుండు ధర్మమున♦తత్పరుఁ డై ♦ భరియించె నీ భూ
త్ర రుని మహోత్తర మ్మగుప♦తాపయశమ్ము జగత్త్రయమ్ము
గ మరుదార వెల్గెడి వి♦కస్తమ తేఁడిగి భనులుం బలెన్. 287

ఆ. ఇయ్యజాతశత్రు♦నిద్ధప్రతాపము, కని సుయోధనుం ♦ డు శకుని
ముఖ్యబంధువర్గ♦ములలోఁ దపించును, నుండు నిట్టి గలఁడె♦ మోసగాడు. 288

వ. అని మత్స్యరాజు చెప్పిరుండి యి వ్వ కుంతీపుత్రుని యిట్లు మీయుధిష్ఠిరు డిట్టివాని భీమార్జున నకులసహదేవులును ద్రౌపదీదేవియు నేరి యెందున్నవారు చెప్పు మని నతండు వెండియు. 289

మ. ఇతఁడే భీమునకు వల్లవుఁ డనఁగ నీ♦యింటను బొనర్తునంచు
స్తుతిపాత్రంబుగ సూదకృత్యము నయి ♦ శోధించి మాకీచక
ప్రతతిం ద్రుంచియు నుల్లు నొందియు జగ♦త్ప్రఖ్యాతి సంగ్రాహ సు
స్వతబాహాబలశాలి శత్రుమతిరిక్తం ♦ డవస్థ లెలు దసిక. 290

తే. నీదు తేజీల దద్దంగ ♦ నిలిచెఁ నితఁడు, నకులుఁ డితఁడు సహదేవు ♦ డకట నీదు
గోవులం గాచె నిద్దఱు ♦ దేవసములు, నాకుఁ దమ్ములు తెలిసితే ♦ నరవరేణ్య. 291

క. ఈ నవ్వి ద్రుపదతనయని, కనుఁగొను పైంధ్రి యగుచు ♦ గొలిచె నీవా
ఘాతుకులు కీచకాధము, లీతన్వంగికత మున ♦ యూర్జిర కాదే. 292

ఉ. ఏటికి డాఁప నర్జునుఁడ • నేన భవచ్ఛ్రుతిగోచరమందు నే
నాఁటికి నేని చొచ్చినఘ • నవ్రథ నొందఁగఁ బాత్రమైతినే
మేటులు నాదునన్న లెద • మిక్కిలి మక్కువ నన్నుఁ గంటదు నా
మాటకుఁ దమ్ముఁగుఱ్ఱలును • మార్పులుకుంగఁ దలంప రెప్పుడున్. 294

తే. %కమవునం గన్నబిడ్డల • కరణి నీవు, మమ్ముఁ బోషించితివి మేము • మనుగుడువుగఁ
గుడిచి సుఖముంటిమయ్య మీ • కూటమందు, జరుగ నజ్ఞాతవాసవ • త్సర మిదెల్ల.

వ. అని చెప్పుచున్నంత నుత్తరుండు వెండియుం దాను బాండవుల నభివర్ణించుచుఁ
దండ్రికి ట్లనియె. 295

ఉత్తరుండు తండ్రికిఁ బాండవుల నిరూపించి చెప్పుట.

సీ. ఘనఘోణమును స్వర్ణ • గౌరవర్ణము గల, ధీరుఁ డితండు యు • ధిష్ఠిరుండు
కనకవర్ణశరీర • మును దీర్ఘబాహువు, లొప్ప నానిలుఁడు వృ • కోదరుండు
శ్యామకాయుండు మ • హాధనుష్మంతుఁడు, నైన తనరెడువాఁ • డర్జునుండు
బలరూపముల నెంచఁ • దుల లేక జగదేకవీరులై తనరారు • వీరు కవలు

గీ. యముల ప్రక్కను గనకోత్త • మాంగి యగుచుఁ
బుడమి వెలసినగౌరి నాఁ • బొలుపు మీఱి
మిసిమిమైకాంతి చదు రెల్ల • ముసరికొనఁగఁ
గ్రాలునీయమ పాంచాల • రాజతనయ. 296

వ. అని యేకరంగఁ జెప్పి యర్జునపరాక్రమం బభివర్ణించుచు మఱియు నిట్లనియె. 297

మ. మృగరాజంబు మృగంబులం బలె సము • త్సృష్టోర్వస్థలిన్ సర్వసై
న్యగణంబుల్ బెదరించి మించినశతాం • గానీకముం ద్రుంచి పె
క్కుగునేనుంగులఁ గూల నొంచి కురుదే • శాధీశయోధావలిం
దగ నొప్పించి చురల్చె గోగణము నీ • తం డెన్న సామాన్యుఁడే. 298

ఆ. దేవరాజపుత్రుఁ • డీవిజయుఁడు కురు, రాజసైన్యసమితి • నాజి నోర్చు
నపుడు దేవదత్త • మనుశంఖ మొత్తెను, దూఁటుగట్టెఁ జెవులు • నాటి నాకు. 299

చ. అనవుడు మత్స్యరాజు కొడు • కాడెడుమాటల కుల్లమందుఁ జె
ప్ప నలవి గానిసంతసము • పర్వఁగ నిట్లనుఁ బాండవేయు లి
ట్లను వగుకూర్మిపేర్మి మన • యందుఁ బొనర్చుటఁ జేసి ధన్యతం
గొన నయి యొప్పుచుంటి మిఁకఁ • గొంచియమా మనభాగ్య మెంచఁగన్. 300

% కూటము = ఇల్లు.

ఆ. మనకు మంచి కాలమని తోఁచెఁ బాండవ, సుప్రసాదనమున ♦ శ్రమయత్న
మగుఫలముగఁ బార్థునభిమతమైన యు, త్తర నొసంగఁ దలఁతు ♦ వరకుమార. 301

వ. అనిన నుత్తరుండును. 302

తే. ఆర్యులుం బూజ్యులును మాన్యు ♦ లైనవారు, పాండురాజకుమారులు ♦ పాత్రతకాల
మిది తలంపఁగఁ బూజ్యుల ♦ నుది నెఱింగి, పూజసేయఁ దలంచుట ♦ పోలుఁ దండ్రి.

వ. అనిన విరాటుండును. 304

ఉ. మొన్నట శత్రుపక్షిగతి ♦ ముందఱెఱుంగక కుందుచున్నన్
గ్రన్న సముద్ధరించి రిపు ♦ గండడఁగించి రణాంగణంబునం
దెన్నఁగ నాల గెల్చికొని ♦ యిచ్చె వృకోదరుఁ డిట్లు జిష్ణుఁడున్
బన్నము వాపెఁ జూ మ్మఱయఁ ♦ బాండుసుతుల్ మన కెట్టిచుట్టలో. 305

వ. కావున మన మెల్లర మల్లంగ నసహాయుఁ డగుకుంతీసుతాగ్రజుం బ్రార్థించి ప్రసాదంబు వడయు టొప్పు మనయం దెఱుంగమి నైన తప్పు లాధర్మాత్ముండును సైఁప నొప్పు నిప్పు డీరాజ్యం బంతయుఁ గౌంతేయుల కర్పింతు నని చెప్పుచు విరాటుండు ధనంజయుం బురస్కరించుకొని ధర్మజుపాలికిం జని స్వస్తివచనంబు లుచ్చరించుచు వానిని వానితమ్ములను శిరస్సులు లాఘ్రాణించి మించిన వేడ్క నాలింగనంబు గావించుకొని యుధిష్ఠిరుం గాంచి మాచేసినయపచారంబు లెల్ల క్షమింపు మని ప్రార్థించుచు నిట్లనియె. 306

విరాటుండు పాండవుల నెఱింగి గౌరవించుట.

మ. కనుఁగొంటిని మీ మహాద్భుతగరిమన్ ♦ గాంతారవాసంబునన్
వనటం బొందియు వచ్చి నాగృహమునన్ ♦ వర్తించి యజ్ఞాతమున్
వినివర్తిల్లఁగఁ జేసికొన్నఘనులన్ ♦ నే ధన్యుఁడన్ మాన్యుఁ డై
చనుమీ కిచ్చెద రాజ్య మంతయును ని♦శ్శంకంబుగా నొందుఁడీ. 307

మత్తకోకిలము. ఉత్తరన్ మఱసవ్యసాచికి ♦ నొక్కకాన్కగ నిచ్చెదన్
జిత్తమందుఁ బరిగ్రహింపఁగఁ ♦ జేయుచుంటిని విన్నపం
బిత్తఱిన్నను బాంధవావళి ♦ నెక్కుఁ జేయఁ దలంపు రా
జోత్తమా! యన నాతఁ డర్జును ♦ నుత్సుకత్వమునం గనెన్. 308

చ. *కనిన నరుండు మత్స్యపతిఁ ♦ గన్గొని యిట్లను నీదుకన్నియం
గొనియెద నాదుకోడలిగఁ ♦ గోరితి కావున నేన కైకొనం
జనదు గురుండ నై కలసి ♦ సంతతమున్ వసియించియుండుటన్
జను లోకరీతి నన్ననఁగ ♦ సాగుదు రాగము దాన నయ్యెడిన్. 309

* అగము = తప్పు.

తే. గురుఁడుఁ దండ్రియు నొక్కఁడౌ ♦ గోడలైనఁ, గూఁతునట్టిద వావియుఁ గూడు నిచట
నొంచు దలఁపకె మాటు న ♦ నొక్కెడ నిక, నాదుపుత్రున కిమ్మయ్య ♦ నీదుపుత్రి.

ఉ. *ఎల్లజగజ్జనాళికి ♦ నేలిక యై చనువాసుదేవుమే
నల్లుఁడు నాకుఁ గూర్చువర ♦ నందనుఁ డున్నతవంశసంభవుం
డుల్లకలాపశేషముల ♦ నేర్పున నేర్చినవాఁడు బాహుశౌ
ర్యోల్లసదస్త్రలబ్ధయశుఁ ♦ డున్నతుఁ డయ్యభిమన్యుఁ డెన్నఁగన్. 311

తే. ఉత్తరకు భర్త యై జగ ♦ దుత్తరుండు, నీకు జామాత యై తగి ♦ నాకు మఱఁది
డస్త్రశస్త్రప్రవీణుఁ డొప్పు ♦ నఖిలజగము, నంతసించెడు నెల్లలై ♦ జనవరేణ్య.

తే. అనుచు సంతుష్టహృదయుఁడై ♦ మనుజవిభుఁడు
విబుధనాథసుతసుతుతోఁ ♦ వియ్యమందఁ
గలుగుభాగ్యముకన్నను ♦ గలదె నీకు
నభిమతం బెట్లు నాకు న ♦ ట్లభిమతంబు. 313

వ. అనిన ధర్మరాజు నిది లెస్స మత్స్యపార్థసంబంధంబు పూర్వకృతం దావియుం బోలె నవినాభావసంబంధంబునం బొందె బంధురంబై యుండుఁ గావుత మని పలికి పాంచాల యాదవాదిబంధుజనంబుల కెల్ల నీశుభం బెఱింగించి రావించునది యని చెప్పినం జొప్పన నిరూపించువారును వారలకౌతుకంబున సంఘాలుర నెల్లచోట్లకుం బుచ్చి రంతఁ గుంతీతనయాగ్రజుండు శమీవృక్షనిక్షిప్తాయుధంబులం దెప్పించుకొని నిజానుజపరివారపరివృతుండై విరాటునను మతంబు వడసి యుపప్లావ్యపురంబునకుం జని విడిసియుండె నంత. 314

శ్రీకృష్ణాదు లుపప్లావ్యంబున నున్నపాండవులం జూడ వచ్చుట.

తే. కాశిరాజును శైబ్యుఁడుఁ ♦ గలబలంబు, లంటిరా వచ్చి రచటికి ♦ యజ్ఞసేనుఁ
డును శిఖండి ధృష్టద్యుమ్న ♦ లును గొలువఁగ, ద్రౌపదేయులతో వచ్చె దర్ప మొప్ప.

క. నానాదేశములం గల, భూనాథులు నిజబలంబు ♦ పొంపిరివోవన్
గా నటకు వచ్చి మత్స్యమ, హీనాథునిపూజ లంది ♦ రెంతయుఁ బ్రీతిన్. 316

సీ. వనితాసమేతుఁడై ♦ వాసుదేవుఁడు బల, దేవసాత్యకులతోఁ ♦ దేరు లెక్కి
కృతవర్మయును సనా ♦ ధృష్టియుఁ బ్రద్యుమ్న, హార్దిక్యయుయుధాను ♦ సాంబముఖ్యు
లింద్రసేనాదులు ♦ నెలమి వెన్నడి రాఁగ, లలి సుభద్రాభిమ ♦ న్యులను గొనుచుఁ
బడి నేలఁ జనుచుండ ♦ బదిపదివేలహ, యమ్ములుఁ గోటిరథమ్ము లొప్పఁ

* ఉన్నతుఁడు = కోరిక గలవాఁడు:

తే, పెక్కుకోటులు కాల్బలం బొక్కమొగిన, మెలఁగ వృష్ణ్యంధకాదియోధులు భజింప
వచ్చి పాండవులును మత్స్యవల్లభుండు, సర్ఘ్యపాద్యాదు లొసఁగ నం దధివసించె.

వ. అంత వైవాహికోత్సవంబు ప్రవర్తించుటయును. 318

సీ. అంతరాంతరముల నారాజమార్గంబు, సలుపుగా సమ్మార్జనంబు చేసి
నెలుకలంకులకుమ్మఁ జలువ నీరుఁగఁ జాలు, నెన్నట గలయంపి పరఁగఁ జల్లి
యటఁ జతుష్పథముల నరుఁగుల కస్తూరి, నస్తుగా గోముఖశ్రీ నొనర్చి
కనులపండువుగాఁగఁ గెంబడంగఁ బెంపు, ముత్యాలప్రోవుల ముగ్గు వెట్టి

తే, మేలురచ్చలతోరణా లోలిఁ గట్టి
పట్టుపవలుగ రే లెల్ల నట్టి మాఱ
నన్నిదిక్కుల యంత్రదీపాళి నిలిపి
పురము గైసేసి రెల్లెడ ముదము గదుర. 319

తే. పల్లకీ లందలమ్ములు భద్రకరులు, తేరు లశ్వము లుష్ట్రముల్ వీరభటులు
వారలకా నందడింపంగఁ దేరుపురము, పట్టపగ్గము లేకుండఁ బరఁగె నపుడు. 320

సీ.‡ పటహముల్ నిస్సాణములు భేరులు శంఖ, ములు మొదలగువాద్యములు సెలంగ
నుచ్చావచంబులు నుత్తమములు పూర్ణ, ములు మాంసములు మద్యములునుగలుగ
సూతమాగధులును వైతాళికులు స్తుతి, సారము లెంతయుఁ బ్రస్తుతింప
నటులును గాయకుల్ నానావిధంబుల, నృత్యగానంబులు నెరపుచుండఁ

తే, బేరటాండ్రు శుభార్థము పెండ్లిపాట, లలరి పాడుచునుండంగ నందు నందు
ధూమరాశిస్వనంబులు బోరుకలఁగ, నలరె వైవాహికోత్సవ మాకులిత మయి.

వ. అయ్యవసరంబున. 322

అభిమన్యువివాహమహోత్సవము.

సీ. పరిణయోచితవస్తుపరికరంబులతోడ, వృద్ధపురోహితుల్ వెనుక నడువ
వివిధాయుధాళిదీప్తిని దెసల్ వెలిఁగింపఁ, బరిభటులు ముందు నిరు నడువ
సుతజనోపాయనోదగ్రవస్తుసమితితో, మంత్రిసామంతులు మలఁగి నడువఁ
బరిజనంబులు సేవ పౌరిఁబౌరిఁ జేయంగ, రాజబంధులు తగుతోడ నడువఁ

తే, దాసదాసీజనంబులు తవిలి కొలువ, దారయును బుత్రికయుఁ దన్నుఁ దగిలి నడువ
శుభముహూర్తమునం దతివిభవ మొప్ప, విరటుఁ డరుదెంచెఁ గళ్యాణవేదికడకు.

చ. విరటుపురంబునకా విభవవిస్తర మేర్పడఁ బ్రస్తుతింప నై
పరఁగినకోమలాంగులు సువర్ణమణీగణభూషితాంగు లై

‡ ఉచ్చావచము = బహుప్రకారములుగలది.

కరము సుదేష్ణతోఁ గలసి ♦ కన్నియనుం గయిసేసి తెచ్చి సం
బరమునఁ గృష్ణుఁడు మఱి సు♦భద్రకుఁ జూపిరి చేతి కిచ్చుచున్. 324

తే. మత్స్యభూపతి భక్తిస♦మన్వితుఁ డయి
తెచ్చి యిచ్చినకన్నియ ♦ నిచ్చ మీఱ
స్వీకరించి రవుడు యుధి♦ష్ఠిరుఁడు నరుఁడు
గోముఁనకుఁ గా జనార్దనుఁ ♦ గడ నిడికొని. 325

వ. పదం పడి ముదంపడి మత్స్యవసుంధరాధురంధరుండు రమణీయభద్రోదవసితాభ్యంత
రంబు పరిణయోచితపస్తునికరపరిపూర్ణంబు గావించి పుంఖానుపుంఖశంఖమృదంగ
భేరీపటహకాహళఢక్కాద్యఖిలతూర్యనిక్వాణంబులు రాణ లెసఁగ నుత్తరాభిమన్యు
లకు మంగళాభిషేకంబు లొనరించి భూసురాశీర్వాదనాదంబు రోదసీకుహరంబు
నిండ సాలంకారుండై మణిగణఖచితకౌతుకవేదికాతలంబున నాసీనుం డగువరుని
శ్రీమహావిష్ణుస్వరూపునిగఁ దలంచుచు యథావిభవవిస్తరంబుగా నర్చించి మధు
పర్కం బొసంగి నిజపితృప్రీతికరంబుగ దారవోసి కరంబు కరంబునం బెట్టి సాలంకృత
కన్యాదానంబు చేసె నంత. 326

చ. కమలగృహాంగనాసుతునికైఁ దగుసంకున బొమ్మఁగట్టు న
క్కమలదళాక్షికంఠమునఁ ♦ గట్టెను మంగళసూత్రి మద్ధరా
రమణసుతుండు మంత్రములు ♦ బ్రాహ్మణవర్యులు పల్కుచుండఁ గ
న్బొమ లదరంగఁ దూర్యములు ♦ మువ్వురునన్ వడి మోగుచుండఁగన్. 327

క. సతిపతు లప్పుడు దగ నా,హుతులన్ వేల్చి రరుణార్చి♦హుతభుఙ్ముఖమం
దతులితపలాశశాఖా,తతులన్ దధిలాజలన్ ఘృ♦తంబున నంతన్. 328

క. జాయాపతులకు బంధువు, లాయా దేశాధినాథు ♦ లమలాంబరభూ
షాయోషాదికవస్తువు, లాయా వేళ్లఁ జదివించి ♦ రటఁ గట్నములన్. 329

వ. ఇట్లు విధిదృష్టవిధానంబున వివాహంబు నిర్వహించి మత్స్యదేశాధీశుం డల్లునకు
ననేకమణిభూషణంబులు చీనిచీనాంబరంబులు వాహనంబులు సప్తసహస్రాజానేయం
బులు ద్విశతసామజంబులు పురమ్ములు లోనగునానావిధవస్తునముదయం బరణం
బుగా నిచ్చి ధర్మరాజునకు రాజ్యబలకోశార్థంబు లన్నియు నర్పించి వియ్యములకును
హితపురోహితభూసురవరకరంబునకును గట్టఁబెట్టి నానాదేశాధీశు లగుబంధువుల
కెల్లఁ గానుక లిచ్చి వైవాహికోత్సవం బత్యంతవైభవంబునం బ్రవర్తింపఁ జేసె
నప్పుడు. 330

మత్తకోకిలము. వాసుదేవుఁడు తెచ్చి యిచ్చిన • వస్తుకోటియు వస్త్రముల్
గోసహస్రములున్ నగల్ మణులున్ ధనంబులు స్వర్ణసిం
హాసనంబులు గోలెనన్నియు • నయ్యుధిష్ఠిరుఁ డిచ్చమై
భూసురావళి కిచ్చి పుచ్చెను • మోద మెంతయు హెచ్చఁగన్. 331

క. భోజనభాజనములతో, రాజద్వైభవముతోడ • రమణీయంబై
రాజిల్లె మత్స్యనగరము, భ్రాజితవైవాహికోత్స • వదినములందున్. 332

క. అనుచున్ వైశంపాయనముని గని జనమేజయుండు • ముదమునఁ బొడ్లిం
బొనరించి యట్లు పాండవు,లొనరఁ గావించి రెట్టి • యుద్యోగంబుల్. 333

వ. అది యంతయు సవిస్తరంబుగాఁ జెప్పు మని యడిగె నని చెప్పిన నైమిశారణ్యవాసులు
నవ్వలివృత్తాంతంబు వినుటకుం గుతూహలాయత్తచిత్తులై విన్నవించుటయు. 334

ఆశ్వాసాంతము

ఉ. సత్య మనన్యముం దెలియఁ • జాలనివారల నేర్పరల్ పర
ప్రత్యయనేయబుద్ధు లయి • పాసి యొకండొక యుండు రట్లు గా
కత్యమలస్వభావమున • నైతగు మూఁదొరఁ గాఁగవించుటన్
నిత్యసుసిద్ధబుద్ధి వయి • నిన్నిటుఁ గొల్తుఁగ నుంటి నీశ్వరా. 335

మాలిని. ప్రకటితనిజబోధా! • ఖండితప్రత్నగాధా!
సుకృతకలితమేధా! • శోధితాత్మీయబాధా!
వికృతజననిరోధా! • వీతచిత్తాపరాధా!
సకలగుణసనాథా! • సాధులోకాధినాథా!. 336

గద్యము.

ఇది శ్రీమదధునాతనోభయకవిమిత్రవేంకటయజ్వాగ్రపుత్త్ర
సమారాధితవిబుధరాజ శ్రీపాదకృష్ణమూర్తికవిరాజ
ప్రణీతంబయిన శ్రీకృష్ణభారతంబునందు
విరాటపర్వంబున సర్వంబును
చతుర్థాశ్వాసము.

శ్రీ. శ్రీ. శ్రీ.

ఉ. ఇమ్మహిఁ భారతమ్మున సహీనమహత్త్వముతోడఁ గూడి పా
పమ్ముల వాప నోపి బుధ • వర్ణితమై తగు నీవిరాటప
ర్వమ్మును మూలము న్విడక యు • క్తి గ్రహించి రచించె సర్వసా
రమ్మని తోఁప కృష్ణకవి • రాజు సుధీజనసమ్మతమ్ముగన్.

శ్రీ

బాలాత్రిపురసుందర్యై నమః.

శ్రీకృష్ణభారతము

ఉద్యోగపర్వము — ప్రథమాశ్వాసము.

———— o ————



తత్త్వప్రతిపాదక
భూతాత్ముం డగుచు భువనముల బహిరంత
ర్భూతుం డయి పూర్ణుం డయి తగు
జ్యోతిర్మూర్తిని భజించి • జోబి ళ్ళిడుదున్. 1

సేనోద్యోగపర్వము.

వ. అక్కథకుండు శౌనకాదిమహామునుల కిట్లనియె నట్లభిమన్యువివాహం బత్యంత వైభవంబున నైనమఱునాఁడు. 2

చ. ఎలమి వహించి పాండవు ల • హీనపరాక్రమశాలు లైనభూ
తలపతు లెల్లఁ గూడికొనఁ • దత్సరమోత్సవవైభవంబునన్
జెలఁగుచు నింత విశ్రమముఁ • జెంది విరాటునివీట వేడుకన్
గొలువయి యుండి రొక్కమొగిఁ • గోరిక తీరికలెత్త నత్తఱిన్. 3

తే. ఆసభాభవనంబు ది • వ్యాసనములఁ, జిత్రవస్త్రాత్కారముల రు • చిరసుగంధ
మాల్యముల రత్నతోరణ • మండలములఁ, జెన్ను మీఱంగ నవుడు శై • సేయఁబడియె.

వ. అట్టియెడ వయోవృద్ధులు గుణవృద్ధులు నగువిరాటపాంచాలురును విరాటుని సన్నికృష్టంబున జనార్దనయుధిష్ఠిరులును వారిపక్కన భీమార్జుననకులసహదేవధృష్టద్యుమ్నాదులును బాంచాలునిసమీపంబున బలరామసాత్యకులును వారివెనుకఁ బ్రద్యుమ్నసాంబాభిమన్యుద్రౌపదేయోత్తరాదులును మఱియు నందఱుఁ దక్కుం గలరాజలోకంబు నుచితాసనంబులం గూరుచుండి యిష్టకథాప్రసంగంబులం బ్రొద్దుపుచ్చుచుండి రయ్యవసరంబున. 5

తే. అట్లు స్వర్ణాసనాసీను • లగుచు రాజ్యలోక మాకాశ్యకూటమునఁ బోలుంగ
నదిగ్రహసమృద్ధమగునిర్మ • లాంబరంబుపగిది వెలుఁగొందెఁ గన్నుల • పంట వగుచు.

వ. ఇట్లు కొండొకతడ వుండినంతఁ బాండవకార్యార్థియై శ్రీకృష్ణుం డెల్లవారు విన మహార్థవిలసితంబుగా ని ట్లనియె. 7

—శ్రీకృష్ణుండు పాండవకార్యార్థియై ప్రసంగించుట.—

మ. *నికృతిన్ సౌబలుఁ డక్షశాల నొడుచున్ గెల్పొందుటల్ పాండుపు
త్రకు లెంతేని సమర్థు లయ్యును మహీరాజ్యంబుఁ గోల్పోయి కొ
ల్పక కూరం దిని నారఁ గట్టి వనులన్ బండ్రెండువర్షంబు లుం
డి కడున్ గ్లేశము నొంది యుండుట లెద న్నిక్కెల్లఁ దెల్లంబ కా. 8

తే. జనపదంబునఁ బిదప నజ్ఞాతవాసవత్సరము దీరఁ గడచిన యిచ్చ యెంత
వారలకు నైన నరిది మీ రారయంగ, వీరు కృతకృత్యులైరి తద్విధముఁ దీర్చి.

తే. ఇట్లు పడి ధర్మమార్గంబు దనకు మెసఁగు, వీరిలోన్ వారి నెఱుఁగుడు కీర్తి తెల్లఁ
దెలియ నారసి మది గీరు దెగల కెల్లు, సలిపిన హితంబు గలుగునో తలఁపుఁడట్లు.

చ. తలఁచిన యర్థ మర్థసముదంచిత మూర్జిత మూర్జితార్యధ
ర్మలలిత ముత్తమోత్తమము మాన్యము ధన్యము నై చెలిన్పఁగా
నలయు సధర్మయుక్త మయి పరిలుపేనియు దేవరాజ్యమేఁ
దలఁపఁడు నైకొనంగ నున ధర్మతనూజుఁడు ధర్మసంగతిన్. 11

ఉ. ‡వీరలపిత్ర్య మైనపృథివీతలరాజ్యము ధార్తరాష్ట్రు లి
చ్ఛారతి మై హరించిరి నృశంసను నా కదిపోయినన్ మహో
దారుఁడు ధర్మనందనుఁడు ధర్మము గాంగ బగుభూపతిత్వముం
గోరి యొకానొక డయిన కొట్టికయుం దను బొంద నెంచెడిన్. 12

మ. ఎది యెట్లైన సుహృత్సమేతుఁ డనఘుం డిప్పాండుపుత్రాగ్రజుం
డిద నవ్వారి కనామయంబ దొరకో న్నేపొద్దుఁ జింతించుచున్
మద కేమాజుల రాజులం గెలిచి ముం దోలెచ్చుకొన్నట్టిసం
పదయే ని మ్మని కోరుచుండె శమముం బాటించి దుర్యోధనున్. 13

తే. ఇతఁడు మృదుమార్గమును బట్టి యిట్టు లుండి, సైఁపఁగా రాని పెద్దకష్టమునఁ బడియెఁ
దెలియఁ జాలరు ధార్తరాష్ట్రులు కడింది, కలను బాల్యపు క్రమక్రమ మెకింత.

తే. పగఱు వీరలు బాలురై పడిననాఁడ, రాజ్యము హరించికొనఁగ సంపూజ్యు లగుచు
వీరి మడియింప నెన్ని యో వెరవు లకట, పన్ని రిది యంతయును మీరు విన్నయదియ.

మ. ధృతరాష్ట్రాత్మజులోభచింతయును గుంతీసూతిధర్మజ్ఞతా
స్థితియున్ బంధుతయుం దలంచి మతి కున్ శ్రేయంగ నైనంగల

* కొల్పక = సరిపడక, తగక. ‡ కొట్టిక = చిన్నగ్రామము.

ట్టు తగం జేసి ప్రియంబ చూపుచును దోడ్తోఁ గూడి మీ రెల్లరున్
మతి సేయం దగు రెండుపక్షముల సేమం బైనచందంబునన్. 16

చ. సమయము చక్కఁ జేసికొని సత్యపథస్థిరతుల్ పృథాసుతుల్
తమసిరిఁ గోరుచుండి రిటు దానికిఁ గా దని మాటుత్రోవ ల
క్రమమునఁ ద్రొక్కి రేనియుఁ బరాక్రమ మేర్పడ ధార్తరాష్ట్రులన్
సమరమునన్ జయించుటకు సంతసకట్టక పోరు వీ రిఁకన్. 17

మ. అని సేయం గడకట్టువీరలకు సాహాయ్యంబు నెయ్యంబునం
బొనరింపం గల రిష్టు లెయ్యది తగం బోలించి వారున్ రణం
బునకుం బూనుదు రెంతయేనియు బలంబుం గొంచు వీ రల్పవా
హినులై వారికిఁ జాలరం చనఁగరా దెట్లో సమర్థింత్రనిన్. 18

ఉ. ఇంతకు ధార్తరాష్ట్రమత మియ్యది యంచు నెఱుంగ మింతఁ జే
వంతున నెంచుచుండెడినొ వాని తెఱంగు నెఱుంగునంత కొ
క్కింతయు నిశ్చయింపఁ దగ దిప్పదిగావున నొక్కదూత న
ప్పొంతకుఁ బుచ్చి పా లడుగఁ బోలు నిలన్ శమ మెంచువీరికిన్. 19

వ. అనిన నౌఁగాక యని జనార్దనునివాక్యంబు ప్రశంసించుచు బలరాముం డి ట్లనియె.

బలరాముఁడు సుయోధను ననునయించు టొప్పు నని చెప్పుట.

ఉ. వింటిరె సభ్యులార! యిటు వీనులవిందుగఁ బల్కెఁ గృష్ణుఁ డీ
వెంటన ధర్మజుం డనుప వీరికి వారికి మేల యయ్యెడిన్
దంట సుయోధనుం డతని నొండ నొకింత ప్రశాంతిఁ జూపినన్
గెంటన మాడఁ డిచ్చు నవనిన్ నగపాలు కొనంగ వీరికిన్. 21

వ. దీనంజేసి దేశంబులం గల ప్రజకునుం బ్రశాంతి లభించెడు నని వెండియును. 22

తే. ఇపుడు దుర్యోధనునిమతం బెఱుఁగఁ గోరి, వానికడకు సమర్థుఁడై వఱలునట్టి
వాని నిరువాఁగుహిత మెన్ను వాని నొక్క, మానిసిని బుచ్చుటక నాకు మానసమగు.

వ. *అతండునుం జని వినయం బభినయించుచు భీష్మద్రోణవిదురకృపాశ్వత్థామకర్ణసౌబల ధృతరాష్ట్రదుర్యోధనదుశ్శాసనాదుల నామంత్రించి ప్రకృతిప్రధానవర్గంబులో నెల్ల వారలు సమాగతులై యుండఁ బ్రణిపాతయుక్తంబుగం బలుకుచుఁ గౌంతేయుల కార్యంబు ప్రవర్తింపఁ జేయున దని వాసుదేవునిదిక్కు మొగం బై మఱియును. 24

క. ద్యూతమున నెల్లరాజ్యము, చేతోమోదమున గెలిచి సిరియు బలము వి
ఖ్యాతియుఁ గలవారలతో, నేతఱిఁ దగ దెవని క్రాగ్రహించి పలుకఁగన్. 25

* ప్రణిపాతము = అభివాదనము;

చ.* తెలియదె నీ కొకింతయును ♦ దేవసమం బగుసౌబలుం డయో
వల దని యెంత చెప్పినను ♦ వారక కోరిక మీఱ నడ్డసా
ఖులఁ బరికింపఁ జాలు ప్రబ♦లుర్ సుబలాత్మజు నొడ్డి మత్తుఁడై
పిలుచుచు నాడి యోడెఁ గల♦విత్తము లెల్లఁ బృథాసుతుం డటన్. 26

చ. తలఁపఁ బరాఙ్ముఖాత్ముఁ డగు♦ధర్మజుఁ డోడ మతాత్ముఁడై నసౌ
బలుఁడు జయించె నిం దతని♦పట్ల నొకించుకదోషమేనియున్
గలుగదు గాన సామమునఁ ♦ గౌరవనాథుని మ్రొక్కి వేఁడఁగా
వలయును దాన శక్య మగు ♦ వానిని స్వార్థమునందు నిల్పఁగన్. 27

తే. కలనుఁ గోరక కౌరవ♦కులముకతను, నెమ్మి గలుగంగ సామంబ ♦ నెఱప వలయు
సార్థక మ్మగు సామజి♦తార్థ మెల్లఁ, విగ్రహవిజితార్థ మెల్ల ని♦రర్థక మగు. 28

వ.† అని మధుప్రవీరుండు పలికిన శినిప్రవీరుం డలుక వొడమఁ గనుఁగవ మండిపడ లేచి వానివాక్యంబు లెల్లం దిరస్కరించుచు ని ట్లనియె. 29

సాత్యకి బలరామునిమాట నిరాకరించుట.

చ. పురుషుఁడు చిత్తవృత్తికిని ♦ బోలఁగఁ బల్కు ననట్లు నీవు నీ
వరుసకుఁ బోలఁ బల్కితివి ♦ బాపురె ధీరులు భీరు లొక్కచోఁ
బఱఁగెద రొక్కచెట్టునన ♦ పండెడుకొమ్మలు గొడ్డుకొమ్మలున్
బెరుఁగును గాన నీనుడులు ♦ వింతలు నాఁబడ వో హలాయుధా. 30

క.‡ నీ వేమి యనిన నందువు, భావంబున దాని కేను ♦ బడయ ననూయన్
నీ వనెడినుడులు విని యోడు,నీవలఁతుల నందుఁ గాక ♦ నేఁ గినుక మియిన్. 31

స.¶ అలఁతి యేనియుఁ దప్పు ♦ గలదు కౌంతేయున, కంటె నీ కెట్లు భ♦యంబు లేదొ
యింటఁ దమ్ములతోడ ♦ నెనఁగువీని ననక్షవిదుఁ బిల్చి జూదంబు ♦ వెలయఁ జేసి
శకుని మాయావియై ♦ నిక్కృతి నాడి జయించె, నిది ధర్మ మని మది ♦ నీవు తలఁతె
పణము సెల్లఁగ వచ్చి ♦ పైతృకపద మందఁ,గలఁడేఁ బ్రీణతుఁడై ♦ మెలఁగు టేల

తే, పరుల విత్తంబుఁ గోరెడు♦పట్ల నేని, నగదు యాచించి కొనఁ బాండు♦తనయు లక్ష
విదు లనుచు నేరనఁ గలరు ♦ వీరిరాజ్య,మును గొనినవారి ధార్మికు ♦ లనుట యెట్లు.

చ. పెరిమ వహించి ద్రోణుఁడును ♦ భీష్ముఁడునుం బతిమాలి చెప్పినం
గురుకులజుండు పాండవుల♦కుం బితృరాజ్య మొసంగఁ డేను నా

---

* ఒడ్డు = మొనయించు; † శినిప్రవీరుఁడు - సాత్యకి. ‡ అలఁతులు = నేర్పులు;
¶ అనక్షవిదు = పాచికలెఱుంగనివాని;

శరములవాఁడిఁ జూపి యమ•సంభవుకాళుల వైతుఁ గాని చో
నరుదుగఁ బుత్తు నాతని య•మాలయముం గన బంధుకోటితోన్. 33

శా. గాండీవంబును జక్రముం గదయుఁ గ•ల్గం దేజున న్వ్లుపా
ర్థుండుం గృష్ణుఁడు భీముఁడుం గదనమం•దుం గూడి యున్నం ద్రిణే
త్రుం డైన న్నిలువంగఁ జాలఁ డనిన న్ • దుష్టాత్ముఁడై ద్రుల్లుళ
త్రుం డెవ్వండు సమర్థుఁ డుండెను నిలన్ • దోర్దర్పముం జూపఁగన్. 34

వ.*మఱియు నేనుం గవలుం బార్షతుండునుం ద్రౌపదేయులు నభిమన్యుండును గద ప్రద్యుమ్నసాంబులును మహాయుద్ధంబున సన్నద్ధులమై కర్ణసౌబలాదులతో ధార్త రాష్ట్రుల నెల్లఁ ద్రెళ్లనేసి పూజ్యం బగుకౌరవసామ్రాజ్యంబున నిప్పాండవాగ్రజు నభిషేకింతు మని మఱియును. 35

చ. పగఱ నడంచి భూభుజులు • ప్రస్తుతి కెక్కుటలో నధర్మ మే
మగు నిటు సెప్ప రేఘనులు • నైన సపత్నుల నేఁడికోలు త
ప్పగ నయశస్కరంబుగను • బోలిచి సెప్పిరి గాన వీరికిం
దగ నిడకున్న రాజ్య మని • ధారుణి వారలఁ బండఁబెట్టుదన్. 36

వ. అనిన విని ద్రుపదుం డి ట్లనియె. 37

ద్రుపదుండు సాత్యకి నగ్గించి పలుకుట.

చ. ఇది కడుఁ లెస్సమాట యగు • నీబలదేవునిమాట మాట గా
దుదుటున నిట్టిసిలుగును•యోధనుఁ డీయఁడు రాజ్య మింత యే
మృదువచనంబులన్ గొనుకు•మీఁదిపిఁయంబునఁ జేసి తండ్రియున్
మదినిఁ దదీయమార్గమె స•మంజస మంచుఁ దలంచు నెంచఁగన్. 38

తే. వినుఁడు కార్పణ్యమున ద్రోణ•భీష్మకృపులు
మాత్స్యమునఁ గర్ణశకును లా•మాన వేందు
ననుసరించి మెలంగుదు • రౌ నటంచు
వాఁడు తా నెట్లు సంధికై • వలచి వచ్చు. 39

చ. ఖలులు మృదూక్తులన్ వశులు • గా రిసుమంతయుఁ గాన మెత్తగాఁ
బలుకఁగ రాదు కౌరవుల•పట్ల ఖరంబులపట్లఁ బోలె నా
సలిపిన దెల్ల రిత్త యయి • సంకట మౌ నటు లౌడువానినిం
దలఁచి యలంతిగాఁ జెడుగు • దాఁ దనకార్యము గెల్చిన ట్లనన్. 40

* పార్షతుండు=దృష్టద్యుమ్నుఁడు.

క. ఇది యిట్టిది కావున మన, మదనన్ జతనించి కర్జ • మవనీపతులా
రదగం జేయుద మనుఁగుల, కిది తెలుపుచుఁ బిలిచి కూర్త • మెల్లబలములన్. 41

వ. అట దుర్యోధనుండు నిక్కార్యంబున జాగరూకుండై యుండుం గావున వానికి మున్న మన మతిశీఘ్రగాము లగు కాలరులం బుచ్చి మనకు మిత్రులగు శల్య,ధృష్టకేతు,జయత్సేన,బృహత్సేన,బృహద్బల,భగదత్త,హార్ది,క్ర్యాహ్వ,కామితౌజ,ఉగ్ర,దీర్ఘప్రజ్ఞ,శూర,రోచమాన,బృహంత,సేనాబిందు,సేనజి,త్ప్రతివింద్య,చిత్రవర్మ, బాహ్లిక, ముంజికేశ,చైద్య,సుపార్శ్వ,సుబాహు,సాల్వ,పౌర,సురారి,నదీజ,కర్ణవేష్ట,నీల,వీరధర్మ,దంతవక్త్ర,రుక్మి,జనమేజ,యాషాఢ,వాయువేగ,పూర్వపాలి, దేవ,కైకలవ్య,పంచనద కారూషక,పార్వతేయ,క్షేమధూర్తి,కాంభోజ,ఋషిక,పశ్చిమానూపక,పౌండ్ర,దండధార,సముద్రసేన,దుర్ధర్ష,వాటధాన,శ్రుతాయు,ధృఢాయు,జానకి,శక, పల్ల, దరద, ప్రభృతి భూపతుల నెల్లం బిలిపించు టొప్పు నిప్పు డిప్పని కాలసింప నొప్ప దాలసించినఁ గార్యంబు దప్పు నిప్పురుషు లెల్లరు ముందు పిలిచినవారిపక్షంబ యగుదు రిది నాతోఁచినయది మఱియు నీవును నాకు హితుండును బుద్ధోహితుండు నగునీబ్రాహ్మణప్రముఖునిముఖంబున ధృతరాష్ట్రదుర్యోధనభీష్మద్రోణాదుల కెట్లు చెప్పవలయు నట్లు సెప్పి పుచ్చవలయు ననిన నౌ నని వాసుదేవుం డిట్లనియె. 42

చ. *మనద్రుపదుండు పాటి యగు • మాట వచించె వచించినట్లు ము
న్నొకరుపఁ బోలుఁ గాక మఱి • యొక్క తెఱంగునఁ గర్మ మూని చే
సినతఁడు కాలిశుండ యగుఁ • జెప్పితి మా కిరువాఁగుఁ దుల్య మై
పొనరెడు బాంధవం బగుటఁ • బో త్తొనగూడఁగఁ జూచి మొత్తఱికిన్. 43

వ. అని పాంచాలునిదిక్కు మొగంబై. 44

శ్రీకృష్ణుఁడు ద్రుపదుఁ గొనియాడి ద్వారకాపురంబునకుం జనుట.

క. పిలువఁగఁ బెండ్లికి వచ్చితి, మెలమిం గళ్యాణ మొప్పె • నిట మే మెల్లం
మెలఁగితిమి సంతసంబున, వెలలంగా నలయుఁ గాదె • విడిదల కింకన్. 45

ఉ. ‡విద్దెలచే వయోగరిమ • వృత్తము పెంపున నెల్లవారికిన్
బెద్దలు మీరు మీ కరయ • మే మిట శిష్యులు వోలె నుంటి మా
పెద్దయ గౌరవించు మిముఁ • బ్రీతిఁగ ద్రోణుఁడు గౌతముండు మీ
యొద్ద సఖిత్వము న్నెఱపుచుందురు గావున పొందుఁ గోరుచున్. 46

చ. అనువుఁడు దూత పాండవహి • తార్థముగా వచియింప నిష్టమీ
పఱచిన దెల్ల మాహితము • పాడిమెయిం ధృతరాష్ట్రసూతి శాం

* పాటి = న్యాయము; ‡ ఆ పెద్దయ = ఇట భీష్ముఁడు చెప్పుకొనవలెను.

తినఁ గొనునేని సేయ మగు • దీనికి నొండొకమొండికట్టు డై
కనఁబడునేని మమ్ము వెనుకం బిలిపింపుఁడు పిల్చి యుండఁగన్. 47

క. మీపనుపు సేయ నొల్లమిఁ, గాపురుషుఁ డతండు ఫలముఁ • గైకొను నవలన్
గోపి యగుపాకశాసని, చూపెడివాలంపగములఁ • జుఱుకున కఱచున్. 48

వ. అని యనంతరంబ. 49

చ. పయనము సేయ నెంచుటయు • బాంధవముం దగఁ జేసి కృష్ణునిన్
నయమున సత్కరించి నర•నాథయుతుండు విరాటుఁ డంచినం
బ్రియమునఁ గూడి వీడుకొని • వేడుక మీఱ నతండు రేవతీ
ప్రియునిఁ బురస్కరించికొని • వీటికి నేగెఁ జమూసమేతుఁ డై. 50

వ. ఇట్లు శ్రీకృష్ణుండు ద్వారకాపురంబునకుం జనిన యనంతరంబ విరాటుండు తక్కనుం గలరాజబంధువుల నెల్ల నంపివుచ్చి సాంగ్రామికసంవిధానంబునం బ్రవర్తించె నంత.

ఆ. మత్స్యనాథుఁ డిట్లు • మహిమోన్నతిం జేసి, సమరమునకు నాయితముగ నెల్ల
సైన్యములను గూర్చె • సరభసంబుగ ద్రుప, దావనీశ్వరుండు • నట్ల యయ్యె. 52

వ. పాండవులును యుద్ధంబునకు సన్నద్ధులై వెలివీడు విడిసి పుడమిం గలరాజులపాలికి దూతలం బుచ్చి రది విని దుర్యోధనుండు నటఁ దనకుం దోడుపాటు సూప నేవు మీఱు నెల్లవారిం బిలువ నంచె ననంతరంబ. 53

క. చతురంగబలంబులతోఁ, క్షితిపైఁ గలరాజు లెల్లఁ • జివ్వఁ బొనర్పన్
మతిఁ జేసి రాఁ దొడంగిరి, కుతుకంబున నిటకు నటకుఁ • గుతలం బదరన్. 54

వ. అంతఁ బాంచాలేశుండు యుధిష్ఠిరానుమతంబునఁ బ్రజ్ఞావయోవృద్ధుం డగునిజపురోహితుం గౌరవులపాలికిం బుచ్చువాఁడై రావించి వాని కిట్లనియె. 55

ద్రుపదుండు దుర్యోధనునికడకుఁ దనపురోహితునిం బుచ్చుట.

ఉ. భూతములందుఁ బ్రాణులఁ • బొల్చు నయ్యవి యందుఁ దెల్వితో
నై తనరారునట్టివియు • నందు మనుష్యులు వారిలో ద్విజ
వ్రాతము నందు వైద్యులును • వైద్యులలోఁ గృతబుద్ధు లందు వి
ఖ్యాతి వహింత్రు కర్తలును • కర్తలలోపల బ్రహ్మవేత్తలున్. 56

సీ. కృతబుద్ధులం దీవు • కీర్తి వహించిన, మేటివి కులమందు • మిసిమిఁ గంటి
శ్రుతము నీసొమ్మయ్యె • మతిమంతుఁడవు నీకు, శుక్రబృహస్పతుల్ • జోడువారు
ప్రాజ్ఞుఁడ వన్నింట • బ్రాహ్మణోత్తమ! నీయెఱుంగనిధర్మ మెం•దుం గల దగుఁ
గరతలామలకంబ • కురుపాండవులవృత్త, మది తొంటినుండి యె • ట్లగునదియును

తే. విదురుఁ డెఱిఁగించినం జేకు ♦ వినఁడ యయ్యెఁ
గొడుకు పడినట్ల పడి తాను ♦ గొంతికొడుకుఁ
గుత్తలం గొని వంచించెఁ ♦ గుటిలుఁ డగుచుఁ
జిత్తమం దింతయే ధర్మ♦చింత లేక. 57

చ. చెనఁటి సుయోధనుండు తన♦చెప్పినయొప్పున నుండఁ గాన వం
చనమెయి సౌబలుం డపు డ♦జాతవిరోధిని జూదమాడ ర
మ్మని నికృతిం గ్రహించి సక♦లార్థములన్ వసులన్ గ్రహింపఁగాఁ
బనుపఁడె బుద్ధిపూర్వముగఁ ♦ బాండుకుమారుల నీ వెఱుంగవే. 58

గీ. ఇంద మని తనయుంతేఁ దా ♦ నెప్పఁటికిని, పాండుపుత్రులకు సుయోధ♦నుండు రాజ్య
మీనిమాటయు నిక్క మీ♦వేగి మదులు,తిరుగఁబడునట్లు దొరలతోఁ♦దెలుపు మెల్ల.

ఉ. చేఁకుకదన్ సుయోధనుని♦చెడ్డ వచించి కలంచి తేని నీ
వాకులఁ బట్టి కార్యము ప్ర♦వర్తిలఁ జేయుచు భీష్మముఖ్యులన్
జేకొనినట్టిఁడై విదుర♦సిద్ధుఁ డనన్ బొర పుట్టుమంత్రముం
దేఁకువ సంచరించెడి న♦తిప్రతిభాంచితచిత్తవృత్తి వై. 60

గీ. విముఖులై భేదబుద్ధిని ♦ వివిధయోధ,వీరులు నమాత్యులును భటుల్♦విరిసి పోవ
వారి వెలిపియునున్ సము♦కూరఁ జేయు,పని భరంబ యగుం జువ్వె ♦ వారి కపుడు.

తరువోజ. మనవార్థు లిట్టివో ♦ మదిక నేకాగ్ర,మహితబుద్ధిం గొని ♦ మసలుచు సైన్య
ముల ధ్వంసంబ మ♦య్యున్మను గూర్పునికి, మొనసియుఁచురు రాజ♦ముఖ్యులఁ దెలిచి
కనవచ్చు నట్లు నీ♦గతికిఁ బ్రబధాన,కప్రమోదన మది ♦ కావుం నివు
చని కౌరవులకడ ♦ సమయ మెఱింగి, సర్వధర్మంబులు ♦ చెనువంగ వలయు. 62

క. పాండవులపరిక్లేశము, నుండిఁకులధర్మగతుల ♦ నోలి నెఱింగిం
పండిగినవిదుసుమలకు, గుండెలు నిరై జలంబు ♦ కుతిలపడు నటన్.

వ. అనం జేసి యెల్లవారిచిత్తంబు బిద్దిన కాయత్తం బగు ననిమఱియు.

ఉ. వేదవిదుండవున్ స్థవిర♦విప్రుఁడవున్ మఱి దూతకర్మమం
దాదటఁ బోయినట్టిఁడవు ♦ నట్లగుటన్ ♦ భయ మింతయే నటన్
నీదెసఁ గల్గఁబో దగుట ♦ నీవు పృథాసుతకార్యసిద్ధికిం
బోఁ దగుఁ బుష్యయోగమునఁ ♦ బూని మతంగజరాజధా

తే. అని ద్రుపదరాజు సెఱింగింప ♦ ఘనుఁ డతండు, నీతిశా-
కతన శిష్యసమేతుఁ డై ♦ కదలి చనియె, నాగసాహ

వ. ఇట్లు పాంచాలేశ్వరుండు పురోహితుం బుచ్చినం బాండవులు నం దందుం గలపార్థి
వోత్తములం జేర దూతలం బుచ్చి రంత నట దుర్యోధనుండునుం గూడఁ జారుల
వలనఁ గృష్ణుండు వివాహమహోత్సవంబునకు వచ్చి వృష్ణ్యంధకభోజప్రముఖుల
తోడ బయలుదేరి బలదేవపురస్సరంబుగా ద్వారకాపురంబునకు రథారూఢుండై
చనియె నని విని తానును జతురంగబలసమేతుండై యానర్తంబులకుఁ బయనంబై
వచ్చె నచ్చట విన్వచ్చుండును. 67

దుర్యోధనార్జునులు కృష్ణసహాయము గోరి ద్వారకకు వచ్చుట.

క. ఏదినమున దుర్యోధనుఁ, డాదేవకీతనయుఁ జూచు నభిలాషమెయిన్
దాఁ దరలివచ్చె నచ్చటి, కాదినమున దరలివచ్చె నచ్చటికిఁ దగన్. 68

చ. కౌరవవంశవర్ధను లఖండపరాక్రమవిక్రమాంచితుల్
వా రటు ద్వారకాపురికి వచ్చి గదాగ్రజుఁ గాంచ నెంచి రా
శౌరియు నప్డు నిద్రిమేయి శయ్యపయిం బవళించి యుండ మున్
గౌరవనాథుఁ డేగి తలకట్టుకడన్ దగ నాసనంబునన్. 69

ఆ. అట్లు గూరుచున్నయపుడు కిరీటియు, నడచి వచ్చి కాళ్లకడ వినమ్రుఁ
డగుచు నిలిచి యుండెఁ బ్రాంజలియై యంతరంగమందు భక్తి పొంగి పొదల.

ఉ. అంతట మేలుకాంచి కమలాక్షుఁడు నిద్దుర వదలి విచ్చి మున్
గొంతికొమారునిన్ వెనుకఁ గొంతటికోఁ గురుదేశవల్లభున్
జెంతను గాంచి స్వాగతము చేసి ప్రియంబున గౌరవించి మీ
రెంతయుఁ గ్లాంతి కై యిటకు నిట్లరుదెంచినకార్య మేమనన్ 71

వ. దుర్యోధనుండు మాధవు నుపలక్షించి యి ట్లనియె. 72

క. కయ్యము నేయఁ దలంచితి, మియ్యెడ నీ దైనసాయమే నర్థింపన్
నెయ్యమునఁ జేసి వచ్చితి, నయ్య మదిష్టంబుఁ దీర్పు నమ్మెదు నీకున్. 73

...ను విజయుండు నాగరూప నీకు నెయ్యమునందుఁ జుట్టరికమునందు నట్టులైనఁ
...త నే వచ్చితిని నాకుఁ దోడుపడుట, తగవు సునతోంటివా రిట్లు ధర్మ మనిరి.
...నసమ్మతుండవై చనెనునీవు, యిట్టివృత్త మొనరింప నెంచుకున్న
...క దాని నొనరింప నెంచువారు, జగతిఁ గలరంచు నెంతుము జలజనయన.

...డి ట్లనియె నో నదియట్టిద నీవు మున్ను వ
...ఁ దొలుతఁ జెంత నరుం గని యుంటిఁ గాన నీ
... సమరంబునఁ దోడ్పడన్ సు...
... జెలుఁగ నివ్వెరించి చెప్పెదన్. 76

మ. తలఁపన్ నాకడ నుండి రాహవమునం దక్షుల్ ధనుర్విద్యఁ బే
ర్మ్యులు నారాయణనామధేయు లని సంఖ్యం బోలు యోధాగ్రగ
ణ్యులు దక్షుల్ పదిలక్ష లొక్కటను గా నొక్కండ నే నొక్కఁ డౌ
తలగాఁ జేసితి నాకు నొప్పదట సంగ్రామం బూని పోరాడఁగన్. 77

అర్జునుఁడు శ్రీకృష్ణునిఁ దనకు సహాయునిగాఁ గోరుకొనుట.

క. ఈరెండు తెఱంగులలో, మీ రిద్దఱునుం బ్రియంపుమేలునఁ దగఁ గాఁ
గోరికొనుఁ డందు ముందుగ, గోరుట కర్హుండు సూవె కొండిక యనుచున్. 78

తే. అర్జునుం జూచి కొండిక వగుట నీవు, కోరుకొను మన నాతఁడు కోరికొనియె
ధర్మసంస్థాపనార్థము ధరణి నట్లు, కృష్ణుఁడై యుద్భవించిన విష్ణు నతని. 79

వ. అంత సుయోధనుండును గృష్ణుండు తనపాలు గాక నోపాలునకు తనపా లగుటకు
సంతసించుచు నేయువేళ్ళై, వారి నెల్ల నపహరించి వెళ్లుకొని రౌహిణేయునికడకుం
జని నిజాగమనకార్యం బెఱింగించిన నతం డతని కిట్లనియె. 80

తే. తెలియఁబడదొట్టు నీకు నే నలవిరాటుపురమునకుం బెండ్లి కేఁగినప్పుడు త్వదర్థ
మచ్యుతునిఁ దోలి పలికితి నది హితంబు, గాన వానిమదికిఁ బెక్కుకారణముల

ఉ. ఆతనిఁ బాసి నే నొకఁడ నర్థమునేనియు నుండ నోపమిన్
నాతలపోత లివ్విధమునం బచరింపఁగ నయ్యె నప్పు డో
భూతలనాథ పోర్వడఁగఁ బోయిన నే నిరువాఁగు [illegible]
బ్రీతికిఁ గానియట్లు కనిపించి తొలంగి చనం గలంగి 82

తే. సర్వపార్థివపూజిత మూర్తి భరతవంశమునం జనించి ధీవరుఁడ వైన
క్షత్రియుఁడ వీవు ధర్మమార్గమునం జేసి, పోయి యుద్ధం బొనర్పుము పోటరి వయి.

తరువోజ. అనిన నానిప్రలంబాసురవైరి, నాలింగనము చేసి హర్షించి లోన
తనవిజయం బది తలఁచినయట్లు, తలపోయుచుం జని తగఁ గృతవర్మఁ
గని తనవచ్చినకార్యంబుఁ దెలుపఁగా నతం డొక్కయక్షౌహిణీసేనఁ
దన కిచ్చినం గొని తత్పరత్వమునఁ, దరలి చనెన్ రాజధాని కతండు. 84

వ. అంత హృషీకేశుండు గుడాకేశుం గని యిట్లనియె. 85

ఉ. కైదువఁ బూని కయ్యమునఁ గాఁ గలవాఁడను గాని నన్ను నీ
వేది తలంచి కోరితన నీవు సమర్థుఁడ వెల్లనాఁకలన్
మోదఁగఁ జాలువాఁడ వనమున్ గలవాఁడవు నీక పేరుగన్
గాదె జనార్దనా రణముఖంబున సర్వజగన్నుతంబుగన్. 86

ఆ. ఏనుఁ దీసిపోని • మానిసి నెంతకు,నేని రిపుల నోర్చు • నంతపాటి
యనుచు నంతరంగ • మందు యశోర్థి నై, యెంచి కోరుకొంటి • నిట్టినిన్ను. 87

వ. అని నరుండు వెండియును. 88

క. దురమున సారథ్యము నీ, వర సుర లే కాచరింప • నభ్యర్థింతున్
జిరకాలేప్సితకామము, నెరప నెదం జిత్తగింపు • నీరజనాభా. 89

క. అని జిష్ణుండు వచించిన, విని కృష్ణుఁడు లెస్సమాట • వినిచితి నీ కే
నొనరింతు రథము గడపెడు,పని నీదు మనోరథంబు • పాటించు మతిన్. 90

వ. ఇట్లు పాంచజన్యధరుండు ప్రసన్నుండై పలికినం బ్రముదితుం డగు ఫాల్గునుండు దాశార్హసహితుండై మరలి ధర్మరాజుపాలికిం జనియె నంత నక్కడ. 91

శల్యుఁడు పాండవులం గలయవచ్చుచుండ దుర్యోధనుండు వాని వంచించుట.

తే. శల్యుఁ డల్లుండ్రపంపున • సర్వసైన్య,సముదయముగొల్వ నిజపుత్ర • సహితుఁ డగుచుఁ
బయనమయ్యెను ధర్మజు • పాలి కరుగఁ, బుడమి వడవడ వడఁకెడు • పొడువు దోఁప.

క. అక్షౌహిణీవిభుం డగు,నాక్షితినాథుండు విడియు • న ప్డేయెడలన్
లక్షింప సార్థయోజన, మక్షీణస్థలము నిండు • నది యై యొప్పెన్. 93

వ. మఱియు నాశల్యసేనావారంబునన్ వీరు లెల్ల విచిత్రమాల్యాంబరాభరణకనకకార్ముకధ్వజాదులం ధరించి వివిధరథవాహనారూఢులై స్వదేశవేషభాషాభూషితులై గణంబులు సెలంగ [వేడ్కలై] నిఖిలభూతభయంకరంబుగం భూమి కంపింపం గదలి రంత దుర్యోధనుం డ యంతయును విని ప్రచ్ఛన్నవేషంబునం బరివారపరివృతుండై చని వానిమార్గంబున. 94

చ. చదరము లై తనర్చుబలు • చప్పరముల్ మణినిర్మితంబు లై
పొదలెడుకొల్వుకూటములు • భోజనభాజనరాజితంబు లై
కుదురుమహాసనంబులును • గోనివహంబుల కై నకొట్టముల్
పొదలిచె శిల్పకారులను • బుచ్చి ప్రియంబున నందు నందునన్. 95

చ. పొడువును దన్నునుం గలిగి • పొల్పగుతియ్యనితేటనీటితో
మడుఁగు లనంగ నొప్పి కను • మాత్రిన దప్పి వెలార్ప నై కడుం
గడు రహి సెంచుబావులను • గాల్వడ సేయఁగ నై నయట్లుగా
నెడ నెడ దేశదేశముల • నేర్పఱిచెన్ ధృతరాష్ట్రజుం డొగిన్. 96

చ.†వడియము లప్పడంబులును • బప్పలుఁ గూరలుఁ బాయసంబులున్
బుడుకులు దోసె లిడ్డెనలు • బూరెలు గారెలు నూరుఁబిండులున్

† పుడుకులు = భక్ష్యవిశేషములు.

బొమ్మములుఁ బానకంబులు న♦పూపములుం నేయి పా ల్పెరుంగులుం
విడిదల నెల్లెడన్ విరిసి ♦ విస్తరిలం బొనరించె నెంచఁగన్. 97

వ. ఇట్లు సుయోధనుండు తనసచివులచే నెల్లసంభారములును సమకట్టి సపర్యలం గావిం చుచుండం దెలిసి శల్యుం డంతరంగంబున సంతసించుచుం దనపరిచారకులం గని.

తరువోజ. ఉపచారముల నిట్లు ♦ లొప్పంగ మసల ♦ నుపచరించెడువార ♦ లొనరిరి వారు
నృపతి యుధిష్ఠిరు♦నిజనుల యేమొ ♦ నెఱిమీఱ వారికి ♦ నేఁ బ్రసాదమున
నిపుడు మన్నించెద ♦ నిటఁ గొనిరండు ♦ హితకథనంబున ♦ నిది విని పార్థు
లపచితు లైనట్టి ♦ రై సంతసింతు ♦ రనిన వా రొకగాని ♦ మని సల్కి రంత. 99

తే. విని సుయోధనుఁ డమ్మాట ♦ వెర విది యని
గూఢముగ నుండియును మహీ♦కువలయాధి
నాథునకుఁ బొడసూపి తా ♦ నైజవృత్త
కథన మొనరించె వానిఁ ♦ గాంచి యతని. 100

క.*కురురా జని యెఱిఁగి కడుఁ, బరిచయమునఁ గౌఁగిలించి ♦ పరిపరి నాద
ద్వరివస్య కలరి కోరుము, వర మిచ్చెద నీకు నెద్ది ♦ వలయుఁ దానిన్ 101

క. నావుడు సుయోధనుఁడుఁ, బావిరి ని ట్లనియె సత్య♦వచనుఁడ వగు మో
భూవర వర మొసంగుము, నావాహినినేత వగుచు ♦ నడపుము నన్నున్. 102

తరలము ‡అనుడు మద్రధరాధినాథుఁడు ♦ హాస సంభరితాస్యుఁ డై
మనము దానికి నియ్యకొల్పుచు ♦ మానవేశ్వర నీవు కో
రినవిధంబునఁ గార్యముం బొన♦రింప నెంచితి నింక నొం
డను మొనంగెద దాని నావుడు ♦ నాతఁ డెంతయుఁ బ్రీతుఁ డై. 103

క. ఇది చాలు నాకు నొండొక, డెది యేనియు వలదు దీన ♦ నెల్ల నొసఁగిన
ట్లెద నెంచితి ననుచుఁ బదింబదిగ వచించుటయు మద్ర♦పతి హితుఁ డగుచున్.

కవిరాజవిరాజితము. చనుము సుయోధన♦సాధనముం దగ♦నల్పఁగ హాస్తిపురంబునకున్
మునుకొని నే గురు♦ముఖ్యునిఁ జూచుట ♦ ముఖ్యము గావున మత్స్యపురం
బును జని వచ్చెదఁ ♦ బొచ్చెము లే దన ♦ భూపతి యిక్కడ నున్నగతిన్
జని మఱి రా మతి ♦ సాగఁగ నీయుము ♦ సత్యము తప్పను మెచ్చటికిన్. 105

క. అనవుడు శల్యుం డను నేఁ, జనుదెంచెద వేగ మేగి ♦ నందియపడ కీ
వని కౌఁగిలించి పుచ్చినఁ, జనియె సుయోధనుఁడు తరలి ♦ స్వపురంబునకున్. 106

---

* వరివస్య = పూజ; ‡ ఇంక నొం డనుము = అన్యమును గోరు మని యభిప్రాయము.

శల్యుఁడు పాండవులం జూడ నుపప్లావ్యంబునకు వచ్చుట.

వ. శల్యుండు నుపప్లావ్యంబునకుం జని స్కంధావారమ్మునం బుత్రమిత్రకళత్రపరివృతుండై
తమ్ములం గూడి యున్న ధర్మనందనునిపాలం బొడసూపుటయును. 107

ఉ. వచ్చిన వార్త యట్లు విని ♦ ధర్మసుతుం డెదు రేగి తెచ్చి తా
నచ్చసుధాకరాత్మునకు ♦ నర్ఘ్యము పాద్యము నిచ్చి కొల్చి సం
త్రెవ్వనిప్రేముడిం దగిన ♦ రీతిని బల్కుచు నాతఁ డెల్లరన్
గ్రవ్వి కవుంగిలించుకొని ♦ కాంచనపీఠి వసించె మించఁగన్. 108

వ. అన్యోన్యకుశలప్రశ్నానంతరంబున మద్రమహీకాంతుం డజాతశత్రుం జూచి యిట్లనియె.

చ. *అడవులఁ బెద్దకాలము ని♦జానుజవర్గములో నెలంతతోఁ
గడుకొని కాపురంబుగను ♦ గల్గు శ్రమంబున కోర్చి పిమ్మటన్
బడయు నెఱుంగ రాని గతి ♦ మండలవాసము చేసి కస్తికిన్
విడుమరఁ గాంచితయ్య యిటు ♦ విశ్వజనీనము గా నరేశ్వరా. 110

క. రాజ్యభ్రష్టున కెంతయుఁ, బూజ్యము సౌఖ్యమ్ము దుఃఖ♦మున కింతకు నా
రాజ్యమదాంధుఁడ మూలము, భోజ్యము నీ కింక సుఖము ♦ పూరుకులీనా. 111

సీ. లోకతంత్రం బెల్ల ♦ లో నీ వెఱుంగని, యది లే దగుట లోభ ♦ మంటనీకు
మాదిరాజన్యుల ♦ కగుమార్గ మంతయు, నరయుచుం డుము ధర్మ♦మందు నిలుము
సత్యదయాశౌచ♦శమదమాదులు నీకు, ధనముగా నెప్పుడుఁ ♦ దలఁచుకొనుము
దానము నీచేతఁ ♦ బూనిన భూషణం, బని దగంబు గ్రహించు♦నట్టిఁ డగుము
తే. జగ మి దంతయు నమ్మక♦బుగను [illegible], పొగడు నిన్ను లోకైక♦పూజ్యుఁ డుత్త
మోత్తముఁడు ధర్మరా జని ♦ చిత్తమందు, దాని మఱక చరింపుము ♦ ధర్మతనయ.

క. నాచేసినపుణ్యమునం, జూచితి ధర్మాత్మ నిన్ను ♦ సోదరసహితున్
నీ చిక్కు డీఱె నింకన్, రాచఱికపుఁ దేవ లంగి ♦ రాజిల్లు మిలన్. 113

వ. అని సంభాషించుచుం గొంతసేపటికి దుర్యోధనసూరిమంచమును వానిశుశ్రూష
యును వరదానంబు నెఱిఁగించిన నజాతశత్రుం డాతని కిట్లనియె. 114

తే. తప్పు చేసితి వోమామ ♦ లేదు నిన్నుఁ, బోలఁగాఁ జాలువారలే ♦ భూతలమున
ధార్తరాష్ట్రునకున్ మెచ్చి ♦ దాన మిచ్చి, నట్టివారవు ప్రశంసించు♦నట్టి తెరువు. 115

వ. అది యట్లుండని మిమ్ము నే నొక్కవిజ్ఞాపనంబు సేయుచుంటి నది యకర్తవ్యం
బయిన నవశ్యకర్తవ్యంబుగా నవధరింప వలయు నని మఱియును. 116

---

* పిమ్మట = మనోవ్యధ. విశ్వజనీనము = సర్వజనసమ్మతము.

మత్తకోకిలము వాసుదేవున కీవు జోడగు ♦ వాఁడ వాలమునందు నీ
తో సమానుఁడు వేఱొకం డలఁ ♦ డొప్పఁ దద్దనకర్ణు లె
క్కీనునం గలహింపఁ తుకర్ణున ♦ కీవు సారథివై పగం
జేసి వానిఁ గలంచి కావుము ♦ శ్వేతవాహను నయ్యెడన్. 117

వ. అనిన శల్యుండు. 118

ఉ. ఈ వసుమాట పాటి యగు ♦ నే రథసారథ్యంబునందు మేటి నం
చావలివార లెంచి నను ♦ నాపనిఁ జేయఁగఁ బుత్తు రేను నీ
భావము దీర్పఁ గర్ణు, కవ వ్యయు సారథినై కలంచి ¹తే
జోవధ మాచరించెదను ♦ జోకులు మాకులు గాఁగ జోకుచున్. 119

తే. తలరి తేజము నాదగు♦పలుకుబడిని, గలఁచివాఁడు నెమ్మదిఁ ♦ గర్ణుఁ డుష్ట
తతిని వ్రేల్మిడి గెలువ సా♦ధ్యంబు గాన, నగును మునుసవ్యసాచి కా♦హవమునందు.

వ అని మఱియును. 121

సు. ఇది గా కింతకు మించునట్టిదియు ని ♦ కేఁ జేయఁగా నెంచితిన్
మదిలో నీవును నీదుతమ్ములును నీ♦నారీశిరోరత్నమున్
ముదమేదం బడుపాటు దుఃఖము ఘనం ♦ బో కుంఠునే కొల్వులో
నదయుండై కురురాజు చేసినపనుల్ ♦ నప్పింపంబుఁ దూలింపవే. 122

క నాఁడు సూతుఁడ డాడిన, సూడనిమాటలను మనము ♦ కోపాన్వితమై
వీనుపడ కంటు నేరికి, నొపను సూక్ష్ముండ సు♦ఖోదర్కుఁ మగుచున్. 123

శల్యుఁడు ధర్మరాజునకు నింద్రునిక్రట్టంబులు చెప్పుట.

ఆ. అరులవలన దుఃఖ ♦ మందితి నేనని, వగవ వలదు దైవ♦బలము పెద్ద
వేల్పులెకును ననుభ♦వింపక తీరదు, తెలియ వినుము మాట ♦ కలఁక దేఱ. 124

ఆ. ఇంద్రుఁ డంతవాఁడు ♦ నెలనాఁగతోఁ బెల్లి, దైన్య మొంద లేదె ♦ తలఁప మన మ
నంగ నెంత లెక్క ♦ నాఁగ నిగ్రహం జేసి, పట్టి నాఁడు జగమె ♦ నాఁతిమ్ము. 125

వ. అని యుధిష్ఠిరుం డడిగిన శల్యుం డది యెట్లు దేవేంద్రుం డురాజ్యహీనం
బొందె తెలుపు చెప్పుమనవలయు నని యడిగినయది. 126

తే. తొల్లి త్వష్ట్రప్రజాపతి ♦ యెల్ల వేల్పులందు మేటియై యింద్రునిక♦యందు రోసి
మూఁడుతలలఁ దలిర్చెడు ♦ పుత్తునిఁ గాంచి, విశ్వరూపుఁ డనెడు♦ ధర♦ వెలయఁ జేసె.

¹ తేజోవధమాచరించెదను = తెలివిం జాపెదను. జోకులుమాకులు = లెక్కలేనట్లు తిట్టెననుట తిట్లు గోదావరిమండలమున వాడుదురు; జోకు = తిట్టు;

మ.*త్రిశిరస్కుం డగువిశ్వరూపుఁడు కడుం ♦ దే జంది సోమంబునన్
విశదంబై తగునొక్కమోమునఁ జతు♦ర్వేదంబులు న్నేర్పుచున్
గృశతం బొందక యుండ నొక్కట సురన్ ♦ భ్రేమించు చన్నాదమై
దశదిక్కుల్ కబళించు నోజ నొకటం ♦ దాఁ జూచుచున్ దోఁచెడున్. 128

తే. సూర్యచంద్రాగ్నిలాభముల్ ♦ సురుచిరములు
ఘోరములు మూఁడుశీర్షముల్ ♦ కొలఁది మీఱి
సకలజగములకును భయ♦స్థానము లయి
త్వష్టకుం బ్రీతిదమ్ములై ♦ తనరుచుండె. 129

ఉత్సాహము. అతఁడు పరఁగఁ బెరిఁగి పెద్ద♦యై తపం బొనర్పఁగా
మతి నొనర్చి నొక్కవనము ♦ మధ్యమందు మహిత మా
గతిఁ దపించె నేండ్లు పూండ్లు ♦ గా సుదుశ్చరంబు ను
న్నతము నైన వ్రతము నెమ్మ♦నమునఁ బూని పూనికన్. 130

క. శతమన్యుఁడు తత్తపమున, కతులితముగ వగచి యిట్టు♦లై యుండినచో
నితఁ డింద్రుఁ డగును దప్పదు, గతి యే మని మతిఁ దలంచి ♦ కడునేర్పు మెయిన్.

తే. అచ్చరలఁ బిల్చి వారల ♦ కిచ్చఁ బలికి, తపము గావించుత్వష్ట్రపు♦త్రకుఁ బ్రలోభ
న మొనర్పుఁడు పొం డని♦నెమ్మి బంపి, పుచ్చుమను వారు మిక్కిలి♦పొలుపు మిగిలి.

మ.†జిలుఁగుంగాగరలం ధరించి మిగులం ♦ జెన్నారు వేణీభరం
బులతో రత్నవిభూషణావళులతోఁ ♦ బొల్పొంది హారప్రభో
జ్జ్వలితాంగంబులు రంగుమీఱ జగముల్ ♦ సంచింపఁ జాల్వేషముల్
గలవై పోయిరి విశ్వరూపుఁడు దగం ♦ గాపుండునచోటికిన్. 133

క. శేజేరాయనిమదిలోఁ, గాఁజెనుభయవహ్ని నార్పి ♦ రహిఁ గూర్పఁగ నా
రాజీవాక్షులు దతనము, రాజిల్లం జేసి రఘును ♦ రమణ దలిర్పన్. 134

ఆ. వివిధహావభావ♦విభ్రమంబు లెసంగి, సంగసౌష్ఠవంబు ♦ రంగు లీన
మునినికేశమందు ♦ ననిశంబు వర్తించి, రాటపాట లెల్ల ♦ నతిశయిల్ల. 135

తే. కనియుఁ గననట్టు లత్తపో♦ధనుఁడు దనరె, వారిహావభావాదివి♦కారములకు
మది గలంగ నీ కత్తన♦ముదయవశము, గలిగి పూర్ణసాగరమట్లు ♦ పొలుపు మీఱె.

ఇంద్రుండు విశ్వరూపుని జంపినకథ.

సీ. వేల్పువాల్గంట్లట్లు ♦ వివిధ రీతుల జత్నించి వంచితు లయి ♦ కించు లగుచు
మరలి శక్రునికడ ♦ కరిగి మా కాధైర్య,గిరి చలింపదు నీవ ♦ యరసికొనుము

* సోమము = సోమరసము; అన్నాదము = అన్నముతినునది. † గాగర = లంగా.

నా విని దేవేంద్రుఁడు జీవితంబునఁ గార్య, మగు నని వానిఁ జంపఁగఁ దలంచి
త్రిశిరునిపై వేసెఁ దీవ్రాగ్నినిభము భయావహం బగువజ్ర మటఁకు నేగి
తే. వజ్రపాతముసం జేసి వాఁడు తలలు, దెగిన పెనుగొండ గూలిన తీరున నిలఁ
గూలెఁ గూలిన శాంతిఁ గైకొనఁగ రామి, నింద్రుఁ డప్పటిఁ జింతిల్లె హృదయమందు.
ఉ. ఘోరతపఃప్రభావమునఁ గుందు రై చనువిశ్వరూపుఁ డ
త్రిరుడఁ జచ్చియుం బ్రదికి తేజిన వైఖరిఁ దేజరిల్లుచుం
గ్రూరగతిం గనంబడియెఁ గొంటెతలోన శిరస్త్రయంబునుం
జేరువ భీతిదం బగుచుఁ జేష్టడఁ జేసె బుధాధినాథునిన్. 138
క. †లక్షణమున నొకతక్షుం, డాక్షితికిం బరశుహస్తుఁ డై చను దేరన్
వీక్షించి వాని విబుధాధ్యక్షుం డి ట్లనియెఁ బిలిచి తాత్పర్యమునన్. 139
పంచచామరము. ‡కుఠారధారఁ జేసి వీనిఁ గోసి చెక్కు ముక్క గాఁ
గఠోర మీ శిరస్త్రయంబు ఖండఖండమై పడన్
వతారి వై పొనర్పు మన్న వాఁడు కొండవంటియీ
శతారిమేనుఁ జెక్కు శక్తి చాల దాయుధంబునన్. 140
తే. ఈవిగర్హితమగుకర్మ మే నొనర్పఁ, బూన ననుటయు వెఱవకు మేను గలను
నా ప్రసాదమున సమ్మేఘునన్ బలంబు, గలుగు గండ్రగొడ్డలి వజ్రకల్ప మగును. 141
వ. అనిన నతం డతని కి ట్లనియె. 142
మ. ఎవరయ్యా యిటు ఘోరకర్మమున కై పేక్షింతు వీ విట్లు చె
ప్పనలం తేనియుఁ జెప్పు మన్న నతఁ డేఁ బాకారి నీకోరిన
ట్లవు నేఁ జెప్పినయట్లు చేయు మనఁగా నాతండు దేవేంద్రు పా
పవిధిం బోయెద నన్నబీ తఱిసునే బ్రాహ్మణ్యు హింసించుటన్. 143
తే. ధర్మమునఁ బోవునీ వి ట్లధర్మమునకుఁ, బాలుపడితివి ఋషిపుత్త్రుఁ గూల నేసి
బ్రహ్మహత్యాభయంబు నీ భావమందు, వెడలె నే మాదు నన నట్లు నొడివె నతఁడు.
తే. §పావనార్థము ధర్మ మవ్వలఁ జరింతు, శత్రు వగువీని శతకోటిఁ జంపినాఁడ
వీనితల లింత లింతలు గా నొనర్చి, నా వెఱపు దీర్చి పొందుము నాదుకరుణ.
తే. పశుశిరము నీకు నిఁక యాగభాగముగ నొ,సంగునట్లు పొనర్చెద సంతతముగ
నాకుఁ బ్రియ మాచరింపుము నాఁగ నతఁడు, పరశువునఁ జెక్కెఁ ద్రిశిరుని శిరము లెల్ల.
వ. అట్లు తక్షుం డాచరించునప్పుడు విశ్వరూపునిసోమపానంబు చేయుశిరంబునుండి కపిం
జలంబులును సురాపానంబు చేయుశిరంబునుండి కలవింకంబులును నన్నాదనంబు

† తక్షుండు = వడ్రంగి; ‡ పతారి = సమర్థుఁడు; శతారి = శత్రువులకు వైరి; § శతకోటి = వజ్రము.

చేయుశిరంబునుండి తీతువులును బుట్టె నట్టియెడఁ గృతార్థుండ నైతి నని సంత
సించి దేవేంద్రుండు విగతజ్వరు డై స్వర్గంబునకు నిర్గమించెఁ దక్షుండును హవి
ర్భాగంబులం బొంద వరంబు వడసి స్వగృహంబునకుం జనియె నది యంతయుఁ
ద్వష్టృప్రజాపతి విని క్రోధసంరక్తలోచనుం డై. 147

తరలము. నిరపరాధుని నాదుపుత్రుని ♦ నిర్మలార్యచరిత్రునిన్
బరమశాంతుని దాంతునిన్ శత ♦ మన్యుఁ డూరక తున్మె నా
దురితసంభరితాత్ముఁ డున్మదుఁ ♦ డోడఁ జేసెద నీసునన్
బరఁగుపుత్రుని వృత్రనాముని ♦ మత్తపోమహిమంబునన్. 148

క. నావీర్య మెంత వేఁడియు, గేవం బుండె శాంతస్వ♦రిత్వం తెలుగన్
గావింతు ననుచుఁ గ్రోధప,రీవృతహృదయంబుఁ దగుచు ♦ శేఁగి కడంకన్ 149

సీ.‡వార్చి తపోబలం బునను ♦ వహ్నిముఖంబున నేల్చి వేలిమిం
జేర్చినయొక్కపుత్రుఁ గని ♦ వృత్రుని పేరునఁ బిల్చి నీకు నేఁ
గూర్చెద మత్తపోమహిమకుం దగ వర్ధిలు మంచు వానినిం
జేర్చెఁ గవుంగిటం గృపకు ♦ శేవధి యై ముద మావహిల్లఁగన్. 150

వ. అంత. 151

—●●◆ ఇంద్రుండు వృత్రాసురునితో యుద్ధముచేసి యోడినకథ. ◆●●—

ఉ. వృత్రుఁడు కాలసూర్యుఁ డన ♦ వెల్గుచుఁ గల్గినయంతలోన నీ
ధాత్రియు నంతరిక్షమును ♦ దద్దయు నిండఁగఁ బెంగి యుద్ధ లో
కత్రయమందు నేఁ జలుపఁ ♦ గల్గిన దెయ్యది యంచుఁ జెప్పవే
శాత్రవజైత్రి! నా గెలుపు ♦ శకుప నక్రకపరాక్రమంబునన్. 152

క. అని తండ్రి సెప్పినంతన్, విని వృత్రుఁడు దాడి వెడలె ♦ వెన సురలోకం
బున కేచి వాసవుంమన్, జని వాని నెదిర్చి పోరె ♦ సంరంభమునన్. 153

ఉ. క్రుద్ధులు వృత్రదానవులకుం గడు ఘోరసమీక మయ్యెడన్
బద్ధమ యయ్యె నెయ్యెడకుఁ ♦ బాయనియట్టులు జెట్టిదంబ యై
వృద్ధికి వచ్చు తేజమున ♦ వృత్రుఁడు హెచ్చియు నంతలోన భా
స్వద్ధృతిఁ బట్టి క్రమింగె సుర♦వల్లభునిన్ శతకోటితో వడిన్. 154

క. వృత్రగ్రస్తుం డై యిటు, గోత్రభిదుం డసురజఠర♦గోళముఁ జన న
ష్టాత్మవడి సురలు జృంభణ, మాత్రిదశారికి నెసంగు♦నటు సేయుటయున్. 155

‡ శేవధి = స్థానము.

ఆ. అంత నావులింత • కొంతలో సమరారి, యైన నోరు దెఱచె • నలసతమెయి
నంతరం బెఱింగి • స్వాంగముల్ ముడిఁచి పెక్కువడిగ వెడలి వచ్చె • వాసవుండు.

క. అది మొదలు ప్రాణికోటికిఁ, ద్రిదశులు పొనరించినట్టి•జృంభిక లరుదై
పొదలె నటు వెడలి వచ్చెఁ, ద్రిదశేశ్వరుఁ గాంచి కలఁక•దేఱిరి త్రిదశుల్. 157

చ. మఱియును వృత్రునిం దొడరి • మానని మత్సర మెచ్చ వాసవుం
డఱిముఱి లేక పోరు కొన • నాయితపాటును జూపఁ జూచి వాఁ
డఱచుచు లేచి వానిఁ గవి•యంబడి పోరొనరించె ఘోరమై
కొఱలె న దెంతకాలమున•కుం దెగదెంపులు లేనియట్లుగన్. 158

తరు. అట్లిండ్లు పూండ్లుగా•నగురణమునందు•నావృత్రుచేఁ బలాధ్యుఁ•డై వీతిహోత్రు
నట్లు మండుచు నింద్రు • డడఁగి చేఁ దండ్రి• యతితేజ మది తన • కావహిల్లంగఁ
బోట్ల కై నెచ్చి వే•ల్పులతోడ నంతఁ • బోరీఁగి యుంగదన్ • బ్రుంగి జిష్ణుండు
పాల్లల విష్ణుని•పాల వచింప • భావించి మునిగణ•పరివృతుం డగుచు. 159

వ. మందరాచలాగ్రంబునకుం జని నంక్రందనుండు బృందారకబృందంబులం గని కుందు
గుములుచు ని ట్లనియె. 160

ఉ. కంటిరె వేల్పులార! భుజ•గర్వసమన్వితచిత్తుఁడై జగ
త్కంటకుఁడైన శాత్రవుని•గండ్రతనం బతఁ డెల్లవేల్పులన్
గంటి పడంగఁ జేసి త్రిజ•గంబులు గైకొని యిప్పు డేరికిన్
గెంటఁగ రానిబీరమునఁ • గ్రిందును మీఁదును గాన కుండెడిన్. 161

ఉత్సాహము. సమరమందు వాని కీవు • చాలినట్టివాఁ డొకం
డమరుఁ డెందు ముందు నే స•మర్థుఁడం దలంప నీ
సమయమందుఁ గానఁ కెట్లు • జతనుపఱనో మనకు భ
ద్రము లటంచుఁ దలఁచుచుంటి • రాత్రులుం బవళ్లునున్. 162

ఆ. ఇట్టిసమయమందు • నిందిరారమణుండు, దిక్కు గాఁ గొఱంత • దిక్కు లేదు
వేల్పులార మనము • వెన్నునికడ కేఁగి, విన్నవింత మిచటి • బన్న మంత. 163

తే. భక్తపరతంత్రుఁ డాతఁడు • పలికినట్టి, పలుకుఁబడిఁ బట్టి నడచి యు•ష్మగణు నాడిచి
శ్రేయమును బొందఁగల మని•చిత్తమందు, నిశ్చయించితిఁ బమఁ డందు•నిపుణు లెల్ల.

వ. అని దేవేంద్రుఁ డానతిచ్చిన వృత్రభయార్దితు లగుదేవ తెల్లరు వల్లె యని వానిం
[illegible]
ణంబు సొచ్చి. 165

విష్ణుదేవుండు వృత్రవధోపాయం బెఱింగించుట.

ఉ. మున్ను త్రివిక్రమంబులను ♦ మూఁడుజగంబుల నాక్రమించి శౌ
ర్యోన్నతుఁడై సమస్తదను♦జోత్తరుఁడైన విరోచనాత్మజున్
బన్నుగఁ గట్టి మా కఖిల♦భాగ్యములుం గలిగించి నిత్యసం
పన్నముగా సురేశ్వరత ♦ భాసిలఁ జేసితి కాదె వాసవున్. 166

శా. ఈవే లోకము లుద్ధరించెదవు నీ♦వే లోకనాథుండ వీ
వే విశ్వంబు సృజించి ప్రోచెదవు నీ♦వే దిక్కు మా కెల్ల నో
దేవా! దీనశరణ్య! వృత్రుఁ డను గ్రూరుం ♦ డేదయం బింత చేయుచున్
దా వ్రాల్గాయుచునుండె లోకవిభుఁడై ♦ దండింప రాకేరికిన్. 167

ఉ. మా సురవస్థ బుట్టె దని ♦ మాధవ నీకు వచింప నేటికిన్
మా కౌర వైనవాఁడు రాక్షసనాథుఁడు వల్కఁగాఁ బ్రోవఁగాఁడయై
వేమరువోలె బ్రజలను ♦ వెక్కఁగఁ బెట్టి నాఁడియున్ వడిం
కేదని యిట్టు లుండెఁ గను ♦ మీ తనిఁ గాంచిన నీకతోఁ జెడిన్. 168

ఆ. అనుచు విష్ణుదేవుఁ ♦ డలిమై మీకు చెప్పెద, చొక్కు నీయు టొప్పఁ ♦ జెప్పెద వినుఁ
డిప్పు డీరు మునులు ♦ నేగి వృత్రునితోడ, మైత్రి నెరపరయ్య ♦ మఘవునకును.

తే. వెనుక వాని జయించెడు♦విధము గలదు, నాదు తేజం బాకస్పు డీ♦నాకవిభుని
భిదురమునఁ గూర్తు సద్దాన ♦ బెదరు వీడి, యితఁడె వృత్రుని మొత్తెడు ♦ నింతలోన.

వ. ఇప్పటికి మీ రెల్లరుం జని వృత్రునితో మైత్రి గావింపునది యని యంపివుచ్చిన దేవేంద్రపురోగము లగుదేవత లెల్లరు నల్లనం గదలి సూర్యచంద్రాగ్నులం బోలి దురాధర్షం బగు తేజఃపుంజంబునం జేసి ముల్లోకంబు లాక్రమ్మడి గ్రమింగునో యనం బొంగి వెలుంగుచు భీకరోగ్రమూర్తియై యున్న వృత్రాసురునిపాలికిన్ గంధర్వులతో ఋషులం బుచ్చుటయు వారు నతనిం జని ప్రియవచనంబుల వానిసంభావించుచు ని ట్లనిరి. 171

చ. *నిరతము నీదు తేజమున ♦ నిండె జగం బిది యెల్ల నీవు పో
టరి వయినన్ బిడౌజునియె♦డన్ విజయంబును బొందవైతి విం
దరగలి లేదు చెప్పితిమి ♦ హాయనముల్ కడుఁ జెల్లనైన మీ
యిరువురిపోరు ఘోర మయి ♦ యెల్లప్రజావళి నేఁచుఁ గావునన్. 172

క. నీకును వాసవునకు నిఁకఁ, జేకొన నగు సఖ్య మిట్లు ♦ చేసిన యేనిన్
నీ కమరలోకసౌఖ్యం, బేకాలముఁ గలుగు ననుచు ♦ నేర్పడఁ బలుకన్. 173

---

* అరగలి = సందేహము.

ఆ. ఆలకించి వృత్రుఁ డామునులకుఁ బ్రణమిల్లి యిట్లు పలికె మేము తేజ
ముఁ దొలంగ నుంటి మని గాక ఋషులార, సంధి యెట్లు నాకు శక్యమగును.

వ. అనిన విని మును లయ్యా! సాధుసాంగత్యం బత్యంతసుఖప్రదంబు పురుషుండు దానిం గోరి చేసికొనం దగు నది గ్రంథంబులం దా వచ్చినప్పుడు కాదని త్రోసిపుచ్చుటయు నట్టిసాధువుల హింసింప నెంచుటయు నభిజ్ఞులకు ధర్మమార్గంబు కాదు దేవేంద్రుండు సత్యసంధుండు ధర్మనిరతుండు సర్వసమ్మతుండు కావున వానితోడి మైత్రి నీ కవశ్యకర్తవ్యం బనర్థంబు శంకింపుచు దీని కియ్యకొను మీవు మా మాటకును కార్యకృచ్ఛ్రంబు రానున్నతఱి మనుజుఁ డిట్టు చెప్ప నొప్పం గావున నింత చెప్ప వలసి వచ్చె విచారించుకొమ్మని నెమ్మనంబు బోధించుటయును. 175

మ. అతఁ డట్లే నిపు డీరు కోరినటు చేయం జూచెదం గాని నం
తత మార్ద్రం బగుదానఁ శుష్కముగుదానం గావకాష్ఠంబులం
శితశస్త్రాస్త్రములం బగల్ నిశిని నావిష్ణుండు జిష్ణుండు నా
మృతికిం జూడక యుండునట్లు వరముం జేసియుం బ్రసాదింపుఁడీ. 176

వ. అనిన వా రట్లగుం గావుత వృత్రవాసవులకు మైత్రిం గలిగించి చని రట్లు పెద్దకాలంబు కడచినవెనుక దేవేంద్రుండు వృత్రునుపాయాన్వేషణంబునం జేసి రంధ్రాన్వేషణంబు సేయుచు. 177

ఇంద్రుండు వృత్రుం బరిమార్చుట.

మ. ఒకనాఁ డాతఁడ మెత్తవాఁడును సముద్రోపాంతభూమిం బలాం
తకుఁ డావృత్రునిఁ జూచి నిష్ఠురతరముం డట్లు చూచి నే నీని దు
ర్మతి శ్రేయంబుల నొంద జాల నిది సంధ్యాకాల మా నిష్ఠు రా
త్రి కనం రాదు దివంబు గా దనుచు హృద్వీధిం దలంచెం హరిన్. 178

చ. తలఁచినయంతఁ బర్వతనిభం బునఁ గన్గొనఁ బరొజ్వ ఫేనమా
జలనిధి నంత నార్ద్ర మనఁ జాలను శుష్కముఁ గాదు దీని నే
గలిచెద వీని నిప్పుడని కేరుచు వజ్రముతోడ దానిఁ
జలమునఁ గూర్చి వైచె బలవైరి ఖలుండగు వృత్రుపైఁ బరన్. 179

క. ఆలోన సురవ్రజోత్సవ, బోరన హరిసాచ్చి యాతపోడ వడఁగిం దెం
గూలం బడె వాఁడు దిక్కులం, బ్రీతిఁ జెందెన్ గాలి వీచె న్నెమ్మిన్. 180

క. లోకశ్లాఘ్య మహాప్రభావుని మునివరుల మొదలగు
వాకాసుఁ బ్రస్తుతించిరి, నాకౌకసు లమఱులును ఋషులు కలుగొకములున్. 181

వ. ఇట్లు మరుత్వంతుండు వృత్తుం బరిమార్చి సర్వభూతనమస్కృతుండై హర్షించుచుం జని మహర్షిగణసేవితుం డగుపుండరీకాక్షుం గని పూజించి నిజరాజధానికిం బని వినియె నంత. 182

చ. సమయము సంస్మరింప కరిఁ ♦ జంపినదానఁ ద్రిలోకనాయకో
త్తముఁ డనృతాభిభూతుఁడు న♦ధార్మికుఁ డై మును విశ్వరూపక
ప్రమథనపాతకంబునను ♦ బట్టి బడల్పడి నష్టసంజ్ఞుఁ డై
క్రమ మఱి ప్రాభవంబు సెడఁ ♦ గష్టదశం బడి నష్టుఁడై చనెన్. 183

వ. ఇట్లు బ్రహ్మహత్యాభయార్దితుండై దేవేంద్రుండు నష్టసంజ్ఞం బయినసర్వంబు వోలె దర్పంబు దక్కి నష్టుండై జలంబుల నడ పొడ గానరాక యుండె నంత. 184

తే. పుడమి చెడె సస్యములు వృక్ష♦ములునుఁ జెనటఁ
బొడ వడంగె నదుల్ మరు♦భూము లగుచుఁ
గఱ వనావృష్టి సంక్షోభ ♦ మెఱుఁగ నయ్యె
జగ మి దెల్ల నరాజక ♦ మ్మగుటఁ జేసి. 185

వ. అట్టిమహోపద్రవసమయంబున ఋషులును దివిషదులును దేవరాజ్యనష్టిం జేసి మహాభయసంత్రస్తచిత్తు లై. 186

—●●◆ ఇంద్రుండు నష్టుండైన దేవతలు నహుషుని సురరాజ్యాభిషిక్తుం జేయుట. ◆●●—

చ. భువన మరాజకం బయినఁ ♦ బో ల్పనఁగంబడ దండునం బ్రభుం
దవు నొకపూరుషున్ నిలుప ♦ నౌ నమరాధిపతిత్వమందు ని
ష్టవసర మంచు నెంచి తమ ♦ రందఱుఁ బొందుగఁ గూడి తేజ నా
ర్జవమును గల్గునానహుష♦రాజునదేశముఁ జేరి కోరికన్. 187

వ. త్రివిష్టపేశ్వరుండు నష్టుండై నతెఱంగెఱింగించి సర్వసమర్థుండ వయిననీవు త్రివిష్టపరాజ్యసింహాసనం బధిష్ఠించి మా కెల్ల నధీశుండవై యుండు మని ప్రార్థించిన నతం డే నసమర్థుండఁ ద్రివిష్టపరాజ్యంబు వహించి పాలించుటకు నాకు శక్తి చాలదు నావుడు వారు వారివారితపోబలం బంతయు సంతసంబున వాని కిచ్చి నీ వింక బలాఢ్యుండ వై తి ర మ్మనిన నహుషుండును దేవదానవయక్షరాక్షసగరుడగంధర్వకిన్నరకింపురుషసిద్ధసాధ్యవిద్యాధరాదులయు దేవర్షిపితృగణంబులయుఁ దేజోభాగంబు లెల్ల నల్లనం గొని మహాబలసమన్వితుండై పూజ్యం బై నత్రివిష్టపరాజ్యంబునం దభిషిక్తుండై దివ్యమునిసేవితం బై న దేవేంద్రపదం బధిష్ఠించి నిర్మలధర్మంబుం బురస్కరించుకొని బ్రహ్మర్షిదేవర్షిగణంబుల నెల్లం బరిపాలించుచుఁ ద్రిలోకరక్షకుండై గంధమిగిలి దేవకన్యాపరివృతుండై దేవోద్యానంబు లగునందనోపవనంబులందును

గై లాసహిమవత్సుమేరుమందరశ్వేతసహ్యమహేంద్రమలయాదిపర్వతంబులందును సము
ద్రంబు లందును సరిత్తులందును వాపీకూపతటాకాదులందును నానావిధక్రీడలం
దేలుచు శ్రుతిమనోహరబహుప్రకారనానావిధకథామాధుర్యంబునం దనివి నొందుచు
వేణువీణాదివాదిత్రంబుల కలరుచుఁ దుంబురునారదాదిగాయకగానంబు కర్ణరసాయ
నంబుగ నాకర్ణించుచు రంభాద్యప్సరోగణంబులనాట్యవిశేషంబుల నానందించుచు
మూర్తిమంతంబు లై ఋతువులును సురభిళంబులు సుఖశీతలంబు లై నవాతంబు
లును దన్నే వేళ సేవింప దేవర్షిగణభావితుం డై వివిధాభిమతభోగంబు లనుభవిం
చుచు సుఖంబుండి క్రమంబున గామపరతంత్రుం డై ప్రవర్తించుచు నొక్కనాఁ
డొక్కచో శక్రమహిషి యగుశచీదేవిం జూచి మదనబాణవిభిన్నహృదయుం డై
కొలువుకూటంబునకుం జని సభాసదులం గలయఁ బరికించి యి ట్లనియె. 188

నహుషుండు శచీదేవిం బొందఁ గోరుట.

ఉ. ఇంద్రుఁడ నై జగత్త్రయము • నిద్ధయశంబున నేలుచుంటి నా
క్రిందన కాన వైభవము • లెల్లఁ గ్రమంబున నై రహించె న
య్యిందునిభాస్య ధర్మపత్ని యిటు • లేటికి నాకు గలయంగ రాదు న
న్నింద్రునిఁ గాఁగఁ జెప్పి శచి • నిచ్చటికిం గొనిరండు చెచ్చెరన్. 189

చ. అని సభ నాతువాక్యముల • నాశచి విన్నది గాన విన్నఁబా
టునయము మోమునన్ మొలవ • సంగడబుద్ధిగుచు జీవునింటికిం
జని నహుషాపచారము ప్రసంగినచందము చెప్పి సర్వముం
దన కవమానలేశమును • దాఁకనియట్లు ప్రసన్ను వేఁడుచున్. 190

సుగంధి. జీవ! నీవు నన్ను మున్ను • చెప్పుచుందు వెప్పుడున్
దేవతాధినాథు నేలుదేవి నీవు నీకు నా
దేవదేవుదేవి యైన • దీటు గాదు సాధ్వి వో
దేవి మేలు గాంచు మంచు • దీవనల్ ప్రసన్నుచున్. 191

క. క్రొత్తడి యగుము తెదువ, నె త్తటి నీ వనుచు మున్ను • నెదిగింతువు ము
న్నిత్తటి నట్లు ప్రసంగఁగఁ, జిత్తమున ననుగ్రహింపఁ • జేసెద వినతిన్. 192

క. అనుచు బృహస్పతి యను నో, వనితామణి! నాదుపలుకు • బడి సత్యము యా
వనట విడు నహుషుభయముం, గొనకుము నీమగనిఁ గూడు • కొందు సుఖముగన్.

వ. నే నా ప్రయత్నంబునం బ్రవర్తించెద నని తన్ను శరణు వేఁడిన శక్రాణి నాదరించి తన
యింటం బెట్టుకొనియె నది విని నహుషుండు గినిసి గీష్పతిన్ ద్వేషించి దూషించె
నపుడు దేవ లెల్లరు ఘోరదర్శనుం డగునహుషుపాలికిం జని యి ట్లనిరి. 194

చ. విను మెడఁ గిన్క నీ విటుల • వీడ్వడుచుండుట నెల్లలోకముల్
గడగడలాడుచుండెఁ బర • కాంతపయి న్మరలింపు చిత్తము
వ్వడఁతి నను గ్రహింపు మది • భవ్యచరిత్ర సురేంద్ర! పేర్మి పే
ర్పడఁ బ్రజ కెల్ల ధర్మపరి • పాలనముం బొనరింపు మింపునన్. 195

వ. అని ప్రార్థించుటయు. 196

క. కామవిమోహితుఁ డగునతఁ, డామాటలు దాఁ జెడచెవు • లం దిడి నగుచున్
మామామకఅవులు నామది, కేమియు రుచియింప వనుచు • నిట్లని పలికెన్. 197

చ. తగుదు నటంచు నన్ దెలుపు • దారికి వచ్చితి కీరు చాలు మే
లగు నగుఁ దొంటిమీప్రభు నహుల్యఁ గలాంగన యంచు నెంచెనే
తగ దన కేరునే నతని • తప్పులు నొప్పులుగా గ్రహించి కీ
తగవుల కేమి నాకడకు • దానిని డెం డటు లైన మేలగున్. 198

ఆ. అనిన వేల్పు లట్టు • లైన నింద్రాణి మే, మిటకుఁ దెచ్చి యిత్తు • మిచ్చకొలఁదిఁ
జేసికొమ్మటంచుఁ • జెప్పి బృహస్పతి, పరిసరమున కరిగి • పలికి రిట్లు. 199

చ. గురువర శక్రపత్ని తన • కుం గలబాధఁ దొలంగఁ జేసికొ
శరణము వేఁడి మీకడ నె • నంగున నుంట యెఱిఁగి యుండి కీ
సురలును మానుసుల్ నహుషు • చుర్కన కోడిరి వేఁడుచుండి కీ
గరిత నొసంగు మాతనికిఁ • గానతఁ డాహరి మించు నన్నిటన్. 200

ఆ. లోకహితముఁ గోరి • లోలాక్షి నాకలోక, రక్షకునకు మారు • రాజ్య సౌఖ్య
మొందునట్లు గాఁగ • నింద మంచు నొసంగి, పుచ్చుమయ్య నీకు • మ్రొక్కు లివియ.

వ. అని పలికినపలుకు లెల్ల మునుకొనా చెవులు సోఁక నట శచీదేవి విని భిన్నహృదయయై సురాచార్యుం గాంచి కంటఁ దడి వెట్టుచు. 202

కవిరాజవిరాజితము. కటకట మిక్కిలి • కష్టము వచ్చెను • నావఁగ దేవర • శాపుల న
క్కటికము పుట్టఁగ • నైకొని వేఁడితిఁ • గారుణికాగ్రణి! • కాచితి కీ
రటమట మింతయు • నంటక యుండెడు • నట్లు పొనర్పఁగ • నా నిపుడున్
గుటిలుఁడు వానికిఁ • గోమలి నొటకుఁ • గోరదు నామది • కొంతయునన్. 203

శచీదేవికి గురుం డభయం బొసంగుట.

క. అని కురరివోలె నేడ్చుచు, నిను మనమున శరణ మిచ్చి • నే నగ్గదలం
తున బ్రాహ్మణుండఁ గానే, నని నా భయ ముడుగు మింక • స్వాంతమునందున్.

వ. అని సురాచార్యుం [illegible] బుజ్జగించి [illegible] పోలోమి నూఱడం బలికి దేవతల్లదిక్కు మొగంబై ధర్మానుసారం బగు వాని గన్న నే నిట్ల ధర్మకార్యం బాచ

రించువాఁడం గాను మీరు మీయిచ్చ వచ్చినమచ్చునం బోయి రా వచ్చు నని
మఱియును. 205

సీ. బీజకాలమునందు ♦ బీజంబు మొలవదు, వర్షకాలమునందు ♦ వాన లేదు
బ్రతికియున్న ప్రాణ్యము ♦ హానముల్ కఱ వగుఁ, జచ్చిన స్వర్లోక ♦ పరణి తప్పు
వెలిమి వేల్చినఁ ♦ వేల్పులు గొనరారు, ప్రజ లాగాలమునందు ♦ రాలుచుండు
వీఁ యఁగుఁ బిత్రుదే ♦ వతగొనరయిలుసు, దూఱునపుం బేరు ♦ దొలఁగిపోవు
తే, శరణుఁ జొచ్చినవానిని ♦ గరుణ లేక, పగఱ బాఁతఁ బడఁ ద్రోయ ♦ నెంచఁగఁ దలంచు
సెప్ప డువ్వాచకున నల్పు ♦ నొవ్వఁ బలికె, నొల్లి నే నిట్టి కుత్సి ♦ తోయుల్లమందు.

వ. అని ప్రతికూలోత్తరం బిచ్చిన ఋషులు నసిమిషులు నట్లయేని యిప్పట్లుం జేయ నగు
నట్టి కర్జం బెట్టిదియో నీవ యూహించి చెప్పు మనుటయు నాగర్వదుర్విదగ్ధుం
డగు నహుషు నిక్కు డేమియుఁ జేయఁ జాలను గావున నిప్పటి కిప్పుడుగతి వాని
చెంతనుండ జనఁ గొంతకాలంబు వ్యవధానంబు గల్పించుకొని నచ్చునది పిదప మన
చేయఁ గలదానిఁ జేయుఁ బ్రియత్నింపుము మఱి గురుం డావతిచ్చిన మెచ్చును నగ్ని
పురోగము లగు దేవత లాశచీదేవిం జేర నరిగి. 207

ఉ. ఈలువు గల్గుదానవు పతి ♦ నేమియు నెఱిఁగి యున్నదానికిన్
దాలిమి దూలనీయకుము ♦ తల్లిరో! తల్లడమంది గ్రోత్ర యూ
నేలిక కిట్లువిన్ వలసె ♦ నిప్పుడు గీమ్మతి వల్కి యిట్టుగా
గాలము నెంచి చేయుమిఁక ♦ గానపు కప్పలి కార్యసిద్ధికిన్. 208

శచీదేవి నహుషుని వంచించుట.

మ. అని ప్రార్థింపఁ బ్రసన్నచిత్త యయి య ♦ య్యబ్జాక్షి లోకత్రయీ
వనముం గోరి భవద్ధితం బొనరుపన్ ♦ వర్తింతు నవ్వర్తనం
బున మీ రేగుఁ డటంచు దేవమునులం ♦ బో నాడి సవ్రీడ యై
చనియెన్ నూత్నసురేంద్రు చెంతకు బృహ ♦ స్పత్యోపదేశంబునన్. 209

తే. రూపలావణ్యవతి యయి ♦ యేపుమీఱి
మెఱుఁగు తెఱఁగునఁ దన చెంత ♦ మెఱయు మెఱుఁగుఁ
బోఁడిఁ గనుఁగొని కాముని ♦ వాఁడి కగ్గ
మగుచు నహుషుండు పౌలోమి ♦ కని యె నిట్లు. 210

క. ముల్లోకంబుల కింద్రుఁడ, నెల్లరు భక్తిన్ భజింతు ♦ రిందుముఖీ నీ
వుల్లమున నన్నుఁ గైకొని, వల్లభునిగ నేలుకొనఁగ ♦ వలదే చెపుమా. 211

వ. అని పలికినం బౌలోమి భయోద్విగ్న యై ప్రవాతప్రకంపితకదళివలెం గంపించుచుం
కృతాంజలి యై యి ట్లనియె. 212

చ. హరిహయుఁ జేరికిం దెలియ • న ట్లయి పోయెను నష్టుఁ డయ్యెనో
ధరవయి నెందునేఁ గలిగి • తా మఱి వచ్చునొ రాఁడొ నిశ్చయం
బరసిన వెన్క బీతతిన • స్వాంతమునన్ నినుఁ గూడి యుండ నే
నిరతముఁ గోరుచుంటిఁ గరు • ణింపవె నా కిఁకఁ గొన్నినాళ్లుగన్. 213

తే. అనిన సంప్రీతుఁడై నహు • షాసురేంద్రుఁ, డట్ల యగుఁ గాక నీమగఁ • డై నశక్రు
నాగమనకార్య మెఱిఁగిన • యంతమీఁద, నే సమాగమ మగు మన • కిందువదన 214

వ. అని యంపిపుచ్చిన నచ్చిగురాకుఁబోఁడి బృహస్పతికడకు మగిడి చనియె నది యంతయు
విని దేవత లెంతయుం జింతించుచున్ దేవాదిదేవుం డగువిష్ణుదేవుని పాలికిం జని
ప్రార్థించి బ్రహ్మహత్యాభిభూతుండై పోయినపురుహూతు నఘ్నాతకంబు వాయ
ననుగ్రహింపవే యనిన నతండు వారి కి ట్లనియె. 215

మత్తకోకిలము. వాజిమేధము నాకుఁ గూరిచి • వాసవుం డాచరించినన్
దేజ మీఱఁగఁ దత్ఫలంబునఁ • ద్రెంచి పాతక మెంచ మీ
రా జగన్ మఱి లోక మెల్ల వి • రాజమానవిభూతిమై
దేజరిల్లెడు దుష్టకర్మగ • తిం జెడు న్నహుషుం డొగిన్. 216

వ. అని యానతిచ్చుటయు. 217

తే. అమృతమున కెత్తువచ్చునా • రాయణోక్తి, విని సహాచార్యు లగుసురల్ • మునులతోడ
వెడలి వెదకుచు జిష్ణుఁ డు • న్నెడకు నరిగి, యశ్వమేధము చేయించి • రతనిచేత.

వ. అతండు నయ్యశ్వమేధప్రభావంబునం జేసి తనకుం గలబ్రహ్మహత్యం బెడబాసి
దానిం బెక్కుభాగంబులు చేసి భూరుహంబులందును భూధరంబులందును భూమి
యందును నదులందును మదవతులందునుం బెట్టి తానువిగతపాపుండై యమరావతీ
పురంబున కరిగి యుట. 219

క. వరదానంబున దుస్సహ, తరతేజోంచితుని నహుషు • ధైర్యహిమాద్రిం
బరికించి బలనిషూదనుఁ, డర వాయిం గాని గమించె • నగపడకుండన్. 220

వ. అట్లింద్రుండు దుస్సహతేజుం డగునహుషునిం జూడనోపక యెవ్వరికిం దెలియ
కుండఁ దామరతూఁడు లో డాఁగియుండె. అగుటయును. 221

—•—• శచీదేవి యుపశ్రుతి నారాధించి యింద్రునికడ కరుగుట. •—•—

తే. [illegible] • [illegible] • [illegible] ప్రకట
తగునె నీ కిట్లని కడింది • తహతహఁ గాని, శోకసంతప్తచిత్త యై • సుక్కి సుక్కి.

తే. ఇడితినే నగ్ని వేల్చితి • నేని గురులఁ, గొలుతునే గ్రొత్తడినయేనిఁ • బలుకుబడి న
సత్య మింతయు లేదేని • నిత్యభక్తిఁ, దలఁతు నారాత్రిదేవత • బొలుచుఁ గాక.

వ. అని నిశ్చయించి యుత్తరాయణప్రవృత్తంబు నుత్తమోత్తమంబు నైనయుపశ్రుతి యనంబను రాత్రిదేవి నారాధించి దేవరా జున్నదేశంబు చూపు మని ప్రార్థించుటయు నయ్యుపశ్రుతి సాకారయై సాక్షాత్కరించినం గని యుభయాంగన నిజాంతరంగంబున సంతసించి నీ వెవ్వ రవ్వా యెఱింగింపు మనిన నామె నే నుపశ్రుతి యను దాన నీసత్యశీలంబులఁ జేసి నీ కిట్లు దర్శనం బిచ్చితి నీవు మహాపతివ్రతవు నేఁడు నియమవ్రతంబున న న్నారాధించితివి కావున నీకు నీనాథునిం జూపెద రమ్ము భద్రమ్మగు నని చెప్పుచు నప్పులోమజం దోడ్కొని పెక్కు వనంబు లతిక్రమించి మేటి పర్వతంబు లెల్లం దాఁటి హిమవదుత్తరపార్శ్వంబున మహాసముద్రమధ్యంబున బహుయోజనవిస్తీర్ణం బై నానాద్రుమలతావృతం బైన మహాద్వీపంబున శతయోజనాయతంబును జలపూర్ణంబు నగునొక్కసరోవరంబుం బొడగని తన్మధ్యంబున షట్పదోపగీతంబులును బంచవర్ణవర్ణితంబులును సుగంధబంధురంబులు నై కొట్లకొలంది నల్లిబిల్లిగ నల్లుకొని యున్నపుల్లారవిందంబులు నేత్రానందసంధాయకంబు లగుటయు నందు గౌరవర్ణంబై మహోన్నతం బగునొక్కపద్మనాళంబు భేదించి దానిలో నణుస్వరూపుండై బిసతంతుప్రవిష్టుండై కిష్టదళం బొందుచున్న పురందరునిం జూపి తా నదృశ్య యయ్యె నయ్యింద్రాణియు నింద్రుని విశ్రుతంబు లగుపూర్వకృత్యంబులం జేసి బహుప్రకారంబులఁ బ్రశంసించుచున్నంత నాతం డాతన్విం గాంచి యి ట్లనియె 224

ఉ. ఎందుఁ గిందు వచ్చితివు • డ నిట [illegible] యెట్లిట్టింగ తో
సుందరి నీకు మార్గము ను • జూపఁగ వచ్చినవారు వేరు నాఁ
కుం దగఁ జెప్పు మన్న శచి • కోరిక లీరిక లెత్తఁ గ్రొత్తరా
జదపడంగ వచ్చి దిన • [illegible] బభుశ్లాఘ సేయు నింద్రుకున్. 225

ఆ. కంటకావరమునఁ • గానక వాఁడు నాఁ, కోడిపోయెమఁ గోరె • దుష్టుఁ డగుచు
నేను గొంతకాల • మెడ చేసికొంటి ని, ట్లున్న నుక్కివుదు • నన్నుఁ జెనకు. 226

క. *దీనికి నే వచ్చితి నినుఁ, గానఁగఁ జిత్తంబుచే • [illegible] భుగ్వర నా
కీనాఁటి కుపశ్రుతియు, కానంబడె దోషపాటు • గాఁ గూడ యగుచున్. 227

తే. రమ్మ నీవు మహాపరా • క్రమము మెఱయ, నహుషుఁ బరిమార్చి తేజము • నర జగత్త్రి
యేశ్వరత్వము నొంది దే • వేంద్రుఁ డవయి, ప్రాభవం బెల్లదిక్కులఁ • బఱపుపొంటె.

* కూయి = రక్షణము.

వ. అనిన దివిజవల్లభుండు నిజవల్లభ కిట్లనియె. 229

చ.*కలికి పరాక్రమిం చుటకుఁ ♦ గాలము గా దనినట్లు రా దనిం
జులుకన తీఱువాఁడు మన♦నూ డని పీడనిసంభ్రమంబునన్
మెలఁగినదానఁ బ్రాణముల♦మీఁదికి వచ్చెను మేదినీశ్వరుం
డలరు బహూధ్యుఁడై యిపుడు ♦ హవ్యముఁ గవ్యము నారగించుచున్. 230

క. కావున వేగిరపడ కా, దేవేంద్రపదంబునందు ♦ దీపించునరిన్
జేవమెయి నోర్తుఁ దఱివను,నావఱకున్ సైఁచు టుచిత ♦ మగుఁ గదె మగువా.

సీ. ఇపుడు నేఁ జెప్పినట్లుగా ♦ నీ వెవంను, నెఱుఁగకుండఁగఁ జేయు మా♦నృపతికడకుఁ
జని మనంబయ్యె ఋషియాన♦మునన వచ్చి,నన్నుఁ బొందుము నీ కిష్ట♦మున్నయేని.

—♦ శచీదేవి పతిపంపున నహుషుని ఋషివాహనం బెక్కఁ బంపుట. ♦—

వ. అని యేకాంతంబునం జెప్పి మట్లు చెప్పిన నంతయుం జేసినట్లయై మునుకుఁ గార్య సాధనం బగు ననిన నగు నని మగువయుం దెగువమెయిం బలికి భర్తన్ వీడ్కొని వేడ్కమెయి నహుషుపాలికిం బోయి పొడసూపినం జూచి కామమోహితుం డగు నతండు నవ్వుచు నవ్వనిత కిట్లనియె. 233

తే. స్వాగతము నీకు నీ కేమి ♦ వలయుఁ జెప్పి,నన్నుఁ బొందుము భార్యవై ♦నిన్ను వలచి
యున్నవాఁడను నన్నుఁ బ్రోవ ♦ నుంటివేని, సిగ్గు విడి మాటలాడుము ♦ చిగురుఁబోఁడి.

వ. అనిన నింద్రాణి వాని కిట్లనియె. 235

క. గడు వేరుపఱచుకొంటిమి, కడచనినప్పటికి నీవు ♦ గదె నాహృదయే
శ్వరుఁడ వగుదు వింత యేమిటి, కెడ కొంచెము వినుము హితము♦యే నాకోర్కెన్. 236

చ. హరిహయుఁ డెక్కునశ్వముల ♦ హస్తులఁ దేరుల నందలమ్ములన్
దొర వగునీవు నెక్కొన ♦ దొడ్డతనం బది యేది నీకు నా
హరికిని శూలికిం గలుగ♦నట్టిమునీశ్వరవాహనమ్ము వోల్
కర మలరారు నామనము ♦ కాంచిన నిన్ మునివాహనస్థునిన్. 237

ఆ. ఋషులు మోయుశిబిక ♦ నెక్కి వెలుంగునిన్,బోల రెవరు నెందుఁ ♦ బొందు నిన్ను
నధికవైభవంబు ♦ నధిక తేజంబును, నధికకీర్తి నాకు ♦ నది ప్రియంబు. 238

చ.‡అన నహుషుండు హర్షమున ♦ హల్లకపాణి దెసన్ నిగిడ్చి చూ
పను వనజాక్షి నీ వనిన♦యట్టి దపూర్వము వాహనమ్ము నా
కను వగు నొల్లు దీనికి స♦మర్థులు నేను మహాతపస్వి నై
తనరెడువాఁడ నాకినుకఁ ♦ దాఁకిన లోకము గాఁక నొందెడిన్. 239

---

* మేదినీశ్వరుండు = ఇట నహుషుం డని గ్రహించునది. ‡ కాఁక = తాపము.

క. నాకుం జాలినవాఁడే, లోకంబున నెవ్వఁడు లేఁడు • లోలాక్షి నినుం
జేకొన నెంచితి నే నీ, వాకున నెక్కొందు ఋషుల • వాహనమందున్. 240

చ. అని శచి నంచిపుచ్చి నహు • షాపశరీరుఁడు విమూఢుఁడై మహా
మునులను బిల్వఁ బంచి తన • ముందఱు చేటు నెఱుంగలేక వా
రిచేఁ దనయందలంబును భ • రించెదు పూనిగఁ జేసె దేవరా
డ్ఘనవరదుర్విదగ్ధుఁ డయి • కానని వాఁ డయి కావరంబునన్. 241

తే. బోయ లయి వానిపల్లకి • మోసి రప్పుడు, చేయునది లేక బ్రహ్మర్షి • శేఖరులును
వాఁడు శంకింప కెడఁద న • వ్వాహనమునఁ, దిరిగెఁ బని లేకయున్న ది • గ్దేశములును.

వ. ఇంద్రాణియు నమరేంద్రాచార్యునిచెంతకుం జని వినయంబు దోఁప నిట్లనియె.

మత్తకోకిలము. ఏమి సేయుదు నానహుషుఁ • డింతకుం గవరాఁ డయో
కాముకుం డగువాఁడు చేసిన • కాల మల్పము గుండె నో
సామి నే శరణంటి నాపయి • సాకత మ్మొనగూడను
త్రాముఁ డేఁ దలపోయవే మదిఁ • దత్పరత్వ మెసంగఁగన్. 244

తే. అనుడు బెగడకు మమ్మ నె • మ్మనమునందు
నహుషుఁ డుండఁడు దిరుఁ డయి • నడచునట్లు
నిష్టఁ గావింతు నేను ని • కృష్టగతికిఁ
బోవు మునివాహనమ్మునఁ • బొందుకతన. 245

అగ్ని యింద్రుని వెదకివచ్చి బృహస్పతికిం దెల్పుట.

వ. నీమనోవల్లభుం దోడితెత్తు నని యూఱడిల్లం జెప్పి యప్పుడ విధివిధంబునం జేసి వేలిమి గావించి వీతిహోత్రు సన్నిధానంబు గల్పించుకొని దేవా! నీవు దేవేంద్రుఁ దెలిసి రమ్మనిన సమ్మతించి యతం డద్భుతస్త్రీవేషం బనధరించి కాంచుచుండు నంతలో నంతర్ధానంబు నొంది మనోవేగంబునం జని దిక్కులు విదిక్కులును నేలయు నింగియు గిరులు వనంబులును బురంబులుం గ్రామంబులును గలయం బరికించి నిమేషాంతరమాత్రంబున మగిడి వచ్చి వాచస్పతికి దర్శనం బిచ్చె. 246

ఉ. అప్పలు దక్కఁ దక్కిన స • మస్తమునుం గని వచ్చినాఁడ నేఁ
జెప్పఁగ నేమి యొండును శ • చీపతిజాడఁ గనంగరాదు నా
కప్పలఁ జొచ్చి వచ్చుటకు • నైతి యొకింతయు లేదు గాన ని
ట్లిప్పటి కేఁగుదెంచితి మ • తేమి పౌనర్పఁగ నుండుఁ జెప్పుమా. 247

క. నావుడు నప్పలఁ జొచ్చుటఁ కీవు సమర్థుండ వగుదు • వేగ మనమునా
చేవుఁడు పల్కిన మతియుం, బావకుఁ డిట్లనుచుఁ బలికె • భయ మెఱుకపడన్. 284

క.*జలమువలన శుచి విప్రుల, వలనన్ క్షత్రంబు శిలల ♦ వలనన్ లోహం
బలరి మహిమాన్వితతేజము, గలవై తమపుట్టుచోట్లఁ ♦ గడు సన్నగిలున్. 249

వ. అదికావున నే నప్పులం బ్రవేశింప నోప నన్ననుగ్రహింపు మనిన దేవతేజ్యుండు జగత్పూజ్యుం డగునగ్నిభట్టారకుం బ్రస్తుతించుచు ని ట్లనియె. 250

సీ. నీవ దేవతలకు ♦ నిరతాన్న మొసఁగుదు, వఖిలభూతములలో ♦ నగుదు నీవ
ని న్నొక్కనిం గవు ♦ లెన్నుచుందురు త్రివి,ధముగ నీచే జగం ♦ బమరి యుండు
విప్రులు నిను మ్రొక్కి ♦ వివిధకర్మంబుల, నుత్తమగతి నొందు ♦ చుందు రెపుడు
హవ్యవహుండ వీవ ♦ హవ్యంబు నీవ ని, న్నధ్వరంబుల యజిం ♦ త్రఖిలబుధులు
తే. జగములం జేయఁ బెంపఁగఁ ♦ జంపఁ గర్త, వీవ భూతముల వహింతు ♦ వెల్లనాఁట
జలము నీయంద యుండు మ ♦ బ్బులును నీవ,నీకుఁ గా కింతయును లేదు ♦ లోకమందు.

మ. జననస్థానము పెద్దసేయుటలు నై ♦ జం బైనధర్మంబు గా
వున నీ వంటి వశంకితుండ వగుచుం ♦ బోనాడి నీసాధ్వసం
బును నీటం జను బ్రాహ్మ్యమంత్రముల నిన్ ♦ బోషించి తేజోభివృ
ద్ధిని గల్గింతు నటంచు నట్లు నలిపెన్ ♦ దేవేజ్యుఁ డప్పావకున్. 252

వ. దానం జేసి ప్రజ్వరిల్లి నే నిదె నాప్రభావంబునం దేవేంద్రుం దెలిసి వత్తు నని వైశ్వానరుండు విశ్వంబునం గలనదీనదహ్రదసరస్తటాకవాపీకూపసముద్రాదిజలాశయమ్ములెల్లం గలయఁ గ్రుమ్మరుచు నమ్మహాసరోవరంబు లోచనగోచరం బగుడు నందుఁ జొచ్చి దానియం దున్నపద్మవనం బెల్ల వెదకి వెదకి మృణాళగర్భంబునఁ దంతుసంతానసంగతిం దగిలి సూక్ష్మరూపంబుతో నున్నసంక్రందనుం గని కనునంతలో మగిడి వచ్చి వాచస్పతి కవ్వృత్తాంతం బంతయు నెఱింగించిన నతండు దేవర్షిగంధర్వగణసమేతుం డై పురుహూతుం డున్నకడ కరిగి యి ట్లనియె. 253

బృహస్పతి దేవతలతో నింద్రుఁ డున్నచోటి కరుగుట.

చ.†శతమఖ యిట్లు నీ విచటఁ ♦ జచ్చినమచ్చున శాంతి నొందఁగా
గత మిది యేమి వచ్చెఁ ద్రిజ ♦ గం బెఱుఁగం బచరించినట్టినీ
కృతులు విశిష్టముల్ సుమి ని ♦ కృష్టము లంచుఁ దలంచి భీతి నై
మతి చెడి పూజ్యరాజ్యమును ♦ మమ్మును గొమ్మను వీడఁ బాడియే. 254

ఉ. జగముల నెల్ల నేర్పు నగు ♦ జంభుఁడు శంబరుఁడున్ బలుండు లో
నగునమరారులన్ ఖలుల ♦ నందఱ బ్రుమందఁగఁ జేసి యుండుటల్

* శుచి=అగ్ని; † కృతులు=చేయుటలు.

తగు నది లోకరక్షణవిధానము దాన నఘంబు నిందయుం
దగిలె నటంచు మనెంచు టిది తప్పు పురందరున కతవానికిన్. 255

తే. వృత్రుఁ జంపినదానఁ బ్రాపించె బ్రహ్మ
హత్య యతని నీకు లో భయంబు బనునయేము
ఫేంమును జేరి విష్ణువే వృత్రుమృతికి
హేతు వయ్యెను దీని కిం తేల నయ్య. 256

ఉ. ఈవు జగద్విధాయకుఁడ వేడ్గడ వెల్లసుపర్వకోటికిన్
గావున లెమ్ము నిన్నుఁ గన గారవమారఁగ వచ్చినార యీ
దేవత లెల్ల నిరి దయఁ దేర్పుము కూర్పుము సంతసం బొగిన్
గావుము ప్రోవు మున్నతినిఁ గైకొని విశ్వజనేశ్వరుండ వై. 257

వ. అని ప్రబోధించినం బ్రవృద్ధి నొంది వృద్ధరూపుండు నిజరూపంబున నేత్రమిలిత సురా
చార్యుం జూచి. 258

తే. త్వష్టృతనయుఁ డగు విశ్వరూపుఁడు పడియె లోకనాశకుం డగు వృత్రుఁడును నాశ మొందె
నేనిక మీరు వచ్చితి రేను వచ్చి, చేయఁగలకార్య మెద్ది యో చెప్పుఁడయ్య.

వ. అనిన బృహస్పతి సురపతి కిట్లనియె 260

సీ. విను మమరేంద్ర నీవిఘ మిట్టి దగుట న, మరరాజ్యమునకు నీశ్వరుఁడు లేమి
నమరులు కొందలం బందుచు నహుషుని, పాలికిం జని వేఁడి పట్టి తెచ్చి
తమ తేజముల నెల్లఁ దమి నిచ్చి వానికిఁ, గట్టి రమరరాజ్యపట్ట మవుడు
వాఁడు గర్వాంధుఁడై వర్తించి దేవర్షి, నరులఁ గైకొనఁ దన వాహనులుగ

ఆ. వాని కోడి నిన్ను వరుల దుర్గంబుల, వెదకి వెదకి యిటకు వీర లెల్ల
వచ్చినారు నీవు వచ్చి యరుం డైన, నహుషు నడఁచి జగము నడప వలయు. 261

తే. తనతపోవీర్యబలమునం గనినమాత్రి, నెవరి తేజంబు హరియించు నిద్ధశక్తి
గలదు వానికి నేరు నందులకు నోము, చుండు రాయుము పాయు మీ వందు శక్ర.

వ. అయ్యవసరంబున యమవరుణకుబేరసోములట కరుదెంచి పురందరుం గాంచి విను
తించి కాలోచితసంభాషణం బొనరించిన నతండు వారి నతిగౌరవంబున నాదరించి
యి ట్లనియె. 263

సీ. లోకపాలకులార వీకఁ దోడ్పడుదు రే, నహుషు నే పడఁగించు నాకు మీరు
నావుడు వా రేము నవసితి మైన నీ, తో హవిస్సుం గొని తోడుపడుదు
మనుడు నింద్రుఁడు మీర లనినట్టులే మీకు, నభిషేక మొనరింతు విభవ మంద
మన మెల్లరము నేఁ డమరవల్లభులఁ గూడి, ఘోరరూపుని వానిఁ గూల్ప వలయు

తే. ననుచుఁ దనతోడఁ గ్రతుభాగ ♦ మగ్ని పొందుఁ
గ్రతుపతిగఁ గుబేరుండు య ♦ క్షధనపతిగ
యముఁడు పితృపతిగాఁ బాశి ♦ యప్పతిగను
నాన వెట్టి హవిర్భాగ ♦ మందఁ జేసె. 264

వ. వరదుండై వారి నలరించి వారితో నానహుషవధోపాయం బరయుచున్న
సమయంబున నగస్త్యుం డరుదెంచి దేవేంద్రుం గాంచి. 265

అగస్త్యుం డింద్రునకు నహుషపదభ్రంశము దెల్పుట.

ఆ. విశ్వరూపుఁ జంపి ♦ వృత్రునిఁ బరమార్చి, లోకబాధ లుడుపు ♦ లోకవినుత
నిన్నుఁ జూడఁ గంటి ♦ నీనాయ నహుషుండు నష్టుఁ డయ్యెఁ సిరుల ♦ భ్రష్టుఁ డగుచు.

వ. అనినం బరమానందకందళితహృదయారవిందుండై దేవేంద్రుండు. 267

ఉ. *స్వాగతమయ్యె నీకు ముని ♦ చంద్రమ! కైకొను మర్ఘ్యపాద్యముల్
భాగవతోత్తరుండ వగు ♦ బ్రహ్మమునీంద్రుఁడ వీవు నిన్ గనన్
నాగొవ రెల్లఁ దీఱె నిఁక ♦ నల్వురిలోఁ దల యెత్తుకొందు నా
యోగము మంచి దయ్యె నెటు ♦ లో నహుషచ్యుతి నాకుఁ జెప్పవే. 268

క. అనుడు నగస్త్యుం డిట్లను, విను మమరేంద్ర నహుషుండు ♦ వెడలినవిధమున్
వినిపింతు దేవపతి నను, తనగర్వమె తనకు భ్రష్ట ♦ తం దగిలించెన్. 269

చ. ‡అహరహమున్ శ్రమంబునకు ♦ నై తనపల్లకి మోయుమాను లా
నహుషునిఁ బల్కి రిట్లొకది ♦ నంబున గోవులప్రోక్షణంబునన్
మహిమము బ్రాహ్మణంబు లగు ♦ మంత్రము లెం దగు నవ్వి నీ కెదన్
మహితములుం బ్రమాణములు ♦ నాఁ బడునే యన వాఁడు కా వనెన్. 270

క. నావుడు మును లిట్లని రో, దేవేంద్ర యధర్మమందఁ ♦ దీరినకతనన్
నీ వెట్లు ధర్మ మెఱుఁగంగా, వత్తు ప్రమాణ మందుఁ ♦ గలుగున్ మాకున్. 271

ఆ. †అనిన మునులతోడ ♦ నతఁడు వివాదము, వడనియట్లు పూని ♦ వెడఁగ యగుచు
నాడ లెఱుంగ కీసు ♦ వోడమఁ బై వాదించు, నాశిరంబుఁ దన్నె ♦ నాసిరిల్ల. 272

వ. అట్లు కడకాలం దన్నిన నే నతనిపైఁ గన్నెఱ్ఱచేసి. 273

శా. %ఓరీ క్రూరకిరాత పాతకములం ♦ దూర్పోక పో నేలరా
యీరీతిన్ ఋషు లెంచు బ్రాహ్మణములన్ ♦ హీ యంచు నిందించుచున్

---

* గొవరు = తాపము; బాధ. ‡ గోవులప్రోక్షణంబునన్ = వేదమందు గోప్రోక్షణమంత్రము లని యొక భాగమునకుఁ బేరు. † పైవాదించు = హెచ్చువాదించు; % ఊర్పోక = ఉబుసుపోక.

వీరిం దూఱుచు నన్నుఁ దన్నితివి జీవింపంగ నాశింపవో
క్రూరత్వం బిది కాల్చివుచ్చెదఁ గదా నీకు న్వాహకుల్ మానులా. 274

వ. నీవు పరిక్షీణపుణ్యుండ వైతి కావున స్వర్గపదభ్రష్టుండ వై మహీతలంబునం బడి పది వేలసంవత్సరంబు లజగరంబ వై యుండు మని శపించి శాపభయపీడితుండ వై దీనుం డైన వాని కనంతరస్వర్గప్రాప్తి ననుగ్రహించితి నంత బ్రాహ్మణకంటకుం డగునా దుష్టుండు దేవరాజ్యభ్రష్టుండై దుర్గతిం బొందె నని మఱియును. 275

క. జగదేకకంటకుం డనఁ, దగు నహుషుఁడు చెడియె నిట్లు • దడయక నీ వీ
జగముల నెల్లం బ్రోవుము, పొగడిత కెక్కంగ నమరపూజ్యుఁడ వగుచున్. 276

చ. అనిన మహర్షులున్ సురలు • హర్షసమన్వితచిత్తవృత్తులై
మునివరు నెంతయుం బొగడి • మ్రొక్కిరి మిక్కిలి భక్తియుక్తి న
య్యనువున వచ్చి రచ్చటికి • నచ్చరలున్ సురలోకసుందరుల్
ఘను లగు దేవయోనులును • గంధవహుండుగ నింద్రుఁ జూడఁగన్. 277

ఇంద్రుండు మరల వచ్చి యింద్రపదంబు నొందుట.

ఉ. *అంత బలాంతకుండు సకలామరబృందసమావృతుండు శు
ద్ధాంతజనాంచితుం డగుచు • ధర్ముఁడు లోనగు లోకపాలు ర
త్యంతవిభూతితోడఁ దన • దండ నడన్ మును లంటి రాఁగఁ జౌ
దంతిని నెక్కి మొక్కలము • దక్కొనఁగాఁ జనె రాజధానికిన్. 278

క. వేలుపులఱేఁడు పౌలోమీలలనాసహితుఁ డగుచు • మేలు పొసంగన్
బాలించెఁ ద్రిభువనంబుల, నేలోపము లేక యుండ • సిద్ధచరిత్రన్. 279

వ. అయ్యవసరంబున నంగిరసుం డరుదెంచి మించిన వేడ్క నథర్వవేదమంత్రంబుల దేవేంద్రుం బూజించుటయు నతం డతనికి సంతసించి వరంబుగా నవుడు పఠించిన వేదభాగంబున కథర్వాంగిరసం బని పేరువెట్టి యజ్ఞభాగం బనుగ్రహించి పుచ్చి వియచ్చరుల నెల్ల నాదరించి మహామునుల నన్ని మన్నించి త్రిభువనస్తోత్రపాత్రుండై పూజ్యామరరాజ్యపాలనంబు సేయుచు సుఖంబుండె నని వెండియు. 280

ఉ. ‡వింటివె ధర్మరాజ బలభేదియు నిట్టులు దుఃఖభాజి యై
గెంటఁగ హానికష్టములు • కించుబలెం గొనె నీవు నీదుకా
ల్గంటియుఁ దమ్ములున్ వినులఁ • గష్టికి నైతి మటంచుఁ గుందకుం
డింటర మేఁగ నొందఁగల • రింద్రునకుం దగి రాజ్యసౌఖ్యముల్. 281

* మొక్కలము = ఉత్సాహము. దక్కొను = కలుగు. ‡ ఇంటరము = సంకటము.

తే. శకటశాత్రవు లట్లు నీశత్రు లైన, కర్ణదుర్యోధనాదులు తూర్ణముగను
నాసిరిల్లెద రఖిలభూనాథుఁడ వయి, నీవు నీవారితో సుఖశ్రీ వెలయుదు. 282

ఉ. మానవలోకమందు నియమంబున నెవ్వఁడుగాని యియ్యుపా
ఖ్యానము విన్నమాత్ర నభియాతిభయంబు బటి ధూతపాపుఁ డై
మానుగ నిందు నందును గ్రమంబున సౌఖ్యము నొందు వాలమం
దైన రిపుక్షయంబు బలుజయంబు యశంబును బొంద నయ్యెడిన్. 283

వ. అని శల్యుం డాఖ్యానించి చెప్పిన నప్పాండవాగ్రజుం డభినందించుచు వానిం బూజించి నీవు కర్ణునకు సారథ్యంబు సేయునాఁడు నామాట మఱవ వల దని మాటిమాటికిం జెప్పి యంపిపుచ్చిన నతం డట్ల యగుం గావుత మని వాని నామంత్రించి నిజపరివారపరివృతుండై హస్తినాపురంబునకుం జనియె నవంతరంబ. 284

రాజు లెల్లరు సేనలతో నిరుపీడులకుం జేరుట.

మ. క్షితి నందందుఁ బ్రసిద్ధిఁ గాంచినభటశ్రేష్ఠుల్ రణోత్సాహసం
భృతచిత్తంబున వచ్చి మొత్త మగుచున్ బ్రేంఖన్మహాస్త్రాళితో
నతనిం జేరఁగఁ గృష్ణుతమ్ముఁ డవు డేకాక్షౌహిణీసంఖ్య యై
చతురంగం బగుసేనతోడఁ గడునిచ్చం జొచ్చెఁ గౌంతేయులన్. 285

సీ. అంతఁ జేదీశ్వరుం డగుధృష్టకేతుఁ డేకాక్షౌహిణిం గూడి యరుగుదెంచె
నంతనే యయు తనయంతుగాఁ గొనితెచ్చె, శౌర్య మొప్పఁగ జరాసంధసుతుఁడు
నన్నదమ్ములు కేకయాధీశు లేవు రేకాక్షౌహిణీసేన నంటి వచ్చి
రలద్రుపదుండు పుత్రులు దాను నొక్కయక్షౌహిణీబలముతోఁ గదలి వచ్చెఁ

తే. బార్వతేయమహీపాలపరివృతుఁ డయి, యుస్వరాజేంద్రుఁ డతియమహితబలము
గొలువఁ బుత్రులమంత్రులఁ గూడి వచ్చెఁ, బాండుపుత్రుల కనిఁ దోసపడ జనిచ్చె.

వ. మఱియు సాగరానూపవాసులం గూడి వచ్చినపాండ్యనిజబలంబు మున్నుగా నానాదేశంబులనుండి వచ్చి పాండవాగ్రగణ్యులు నొక్కయక్షౌహిణికిఁ గలిగియుండి రిట్లు కూడంబడినపాండవసైన్యం బంతయు నేడక్షౌహిణులై లక్షింపఁబడి నెయ్యంబు వీడి శత్రుత్వంబునకుఁ గాలుద్రివ్వుచుండె నంత నటఁ జీనకిరాతబలసంవృతుండై భగదత్తుం డొకయక్షౌహిణితోడను శూరాగ్రేసరుం డైనభూరిశ్రవసుండును శత్రుహృదయశల్యుం డగుశల్యుండును బ్రత్యేకంబ యొక్కొక్కయక్షౌహిణితోడను భోజకుకురాంధకజనసందోహసమావృతుం డగుకృతవర్మ యొక్కయక్షౌహిణితోడను సింధుసౌవీరవాసు లగుజయద్రథప్రముఖు లొకయక్షౌహిణితోడను శకయవనానీకినీవిరాజితుండై కాంభోజరాజైనసుదక్షిణుం డొక్కయక్షౌహిణితోడను నవంతిదేశా

ధీరు లగువిందానువిందులు ప్రత్యేకంబ యొక్కొక్కయక్షౌహిణితో దన్ను జొచ్చిరి;
మఱియు దక్షిణాపథవాసు లైనవీరాగ్రేసరులం గూడి మాహిష్మతీపురీశ్వరుం డగునీ
లుండు మున్నుగా నానాదేశంబులనుండి వచ్చినభూపతులు మూఁడక్షౌహిణులకుం
గలిగియుండి రిట్లు సంగ్రామేచ్ఛం బైనదుర్యోధనుబలం బంతయుం బదునొకండక్షౌ
హిణు లై దాక్షిణ్యంబు విడిచి ప్రాణంబు లాశింపక చివ్వ ఱుప్పొల్లారుచిత్తంబుల
హత్తుకొనియుండె నయ్యవసరంబున. 287

చ. ధరణిధరాళితోఁ ధరణి తా నది యీవెఁ దో యనంగ నై
పరిపరిరీతులన్ దెసలు వట్టనియట్టులు బెట్టు మ్రోయుచున్
భర మయి నేల గ్రక్కదల వచ్చి నసేనలు హస్తినాపురిన్
గరగిరి గాలుపెట్ట నవకాశము లే దనునంతయేనియున్. 288

వ. ఇట్లు ప్రోగుపడినమూఁకలెల్లం గౌరవేశ్వరునకు గురుజాంగలంబునందును బంచ
నదంబునందును రోహితకారణ్యంబునందును గంగాకూలంబునందును నహిచ్ఛ
త్రంబునందును గాలకూటంబునందును వారణావతంబునందును వాటధానంబునందును
యామునపర్వతంబునందును విడిదలం గావించి ప్రభూతధనధాన్యసంభృతంబు
లగునట్లు గావించిన నవి యెల్ల నెల్లసం బెల్లు రేఁగి విచ్చలవిడి విహరించుచుండె నంత.

సంజయయానపర్వము.

ద్రుపదపురోహితుండు ధృతరాష్ట్రునొద్దకు వచ్చి సంభాషించుట.

మ. ¶ప్రమనుండై ద్రుపదావనీశ్వరుఁ డటు సంప్రార్థించి పంపంగఁ బాం
డుమహీనాథునికెట్టికార్యమును సంతోషించుచున్ దాయబా
రము గావింపఁ బ్రయాణమైనద్విజుం డారాధించువాఁడై కురూ
త్తములన్ దంతిపురీవరంబునకు సంగన్ వచ్చె నిం పెచ్చఁగన్. 290

వ. వచ్చి ధృతరాష్ట్రభీష్మవిదురులం గాంచి సత్కృతుండై పాండవేయులకుశలం బెఱిం
గించి వారికుశలం బెఱింగి పేరోలగమ్మున సర్వసేనాపతినేతృమధ్యంబున నెల్లరకుం
దేటతెల్లంబుగా ని ట్లనియె. 291

ఉ. తెల్లము గాదె ధర్మ మది ధీరజనోత్తములార మీకు నేఁ
జెల్లద చెప్పఁ బూనుటిది చెప్పెడునర్థము నొప్పఁ జేత నై
చెల్లెను నం చనుగ్రహము నీయెడి యాధృతరాష్ట్రపాండు లిం
పుల్లసిలంగఁ బుత్రు లయి కొక్కని కెందు నువిశ్రుతంబుగన్. 292

¶ ఆరాధించు = సంతోషపఱుచు;

తే. పైతృకం బగుధన మెల్ల • వార లిర్వు
రకు నవల వారిపుత్త్రకు • లకు సమాన
ముగఁ గొనం జెల్లు నిట నిట్లు • పోక ధార్త
రాష్ట్రులక పోయె నేమందు • రచ్చటుందు. 293

మ. నికృతిం బాండవపైతృకార్థ మగుదా • నిం గొంటయే కాక యీ
సుకృతుల్ వారల నెట్టియిక్కటులలోఁ • జొచ్చిల్లఁగాఁ జేసిరో
యిఁక వా రెట్టివిపత్తులం బడిరొ మీ • కెల్లన్ సమగ్రంబుగాఁ
బ్రకటం బయ్యెను గాదె చెప్పఁ బని సం • ప్రాప్తించునే నా కిటన్. 294

తే. ప్రాణగొడ్డంబులకు నయి • బ్రతికి వారు, ఖాండవప్రస్థమున నుండి • దండితనము
వలన గెలిచినరాజ్యమున్ • లలి హరించి, వెడలఁగొట్టిరి వనులకు • వీరు వారి. 295

క. వాని నొకింతయు నెఱుఁగని, వానివలెం బెద్దరాజు • వర్తించు నిటుల్
వీనియుపేక్షయె కారణ, మై నెగులుం దెచ్చె నిందు • నందుఁ దలంపన్. 296

చ. మదమున వీరు వారి కప • మాన మొనర్పఁ జంప నెంచినన్
సదమున యాజ్ఞసేని కటు • సల్పిన నల్పము గానిరాజ్యసం
పదఁ గొనినన్ వనిం బను • పాయము వన్నిన నన్ని చేసినన్
మది నవి వెన్కఁ ద్రోసికొని • మానక సామము కోరి రాదొరల్. 297

క. వారియు వీరియు వృత్తము, మీరలు మది నరసి చేయ • మిగులక యుండన్
దీఁచి దుర్యోధనునకు, వారక తగుబుద్ధి సెప్ప • వలయుం జుండీ. 298

ఉ. పోరితముం బొనర్చుటకు • బుద్ధిఁ దలంపరు పాండవేయు లి
క్కౌరవకోటితోఁ గలసి • కాలము పుచ్చఁగ నెంచుచుందు రీ
భారతలోకనాశనము • వారికి నిష్టము కాకపోయినన్
వీరలకారణంబునను • విగ్రహ మైనను జంక రింతయున్. 299

వ. అం దేడక్షౌహిణు లిందుఁ బదునొకం డక్షౌహిణులు వారు మ మ్మెట్లు పోరి జయింపఁ
గల రని మీకుఁ దలం పగుసేనిం జెప్పెద నాకర్ణింపుఁడు. 300

తే. కవలు భీముఁడు సాత్యకి • గిందుమగలు, గల రొకొక్కరు వేయియ • క్షౌహిణులకు
డీటువచ్చినపోటరుల్ • తెలియదొటు, వారిబాహుపరాక్రమ • ప్రతిభ మీకు. 301

శా. మీ సైన్యం బిది యేమిలెక్క రణభూ • మిం గట్టి యగ్గాండివే
షాసంబుం గొని వాసుదేవసఖుఁడై • వర్తించినన్ సర్వలో
కాసాధ్యం బగు సైన్య మైనను నిమే • షార్ధంబునన్ నాశ మౌ
నేసం దేహము లేదు ఫాలనయనుం • డే యోడ నా క్రీడికిన్. 302

క. లోకము లన్నియు నొకయెత్తాకట్టి యొకయెత్తు గాఁగ నన వచ్చు ననిన్
మీ కగుమూఁకలు వానికి, వాకొన నాకచిరికైన వచ్చునొ రావో. 303

వ. మఱియును. 304

చ. సకలచరాచరంబులను జంపఁగఁ బెంప సృజింపఁ గర్తయై
ప్రకటితసన్మహత్త్వమున భాసిలు దేవుఁడు వాసుదేవుఁ డా
సుకృతుల కిష్టుఁడున్ సఖుఁడు చుట్టము నేడ్గడ శిక్షకుండు ర
క్షకుఁ డయి పాయకుండు నన జాలదె తక్కిన వెల్ల నేటికిన్. 305

తే. మేటిసేనబలమ్ము కిరీటివిక్రమమ్ము వాసుదేవునిబుద్ధిమత్త్వ మేక
మై పొసంగుచునుండ నేఁడైనఁ గాని, తెలిసి యుద్ధ మొనర్పంగఁ దివురఁ గలఁడె.

క. కావున మీ రిఁకఁ గలదేదో వారల కిచ్చి యిచ్చ నొందఁగ నుండుం
డీవేళ దప్ప నీకుఁడు, భావింపుఁడు ధర్మపథము ప్రాజ్ఞుల రగుచున్. 307

వ. అనిన విని ప్రజ్ఞావృద్ధుం డగుభీష్ముండు వానిం బూజించి యిట్లనియె. 308

ఉ. భాగ్యము గాదె పాండవులు పన్నము లీఁగి సహాయవంతులై
ఋగ్యజురాత్మకుం డయిన కృష్ణునిఁ గూడి దురం బొనర్పవై
రాగ్యము గల్గి శాంతియ వరం బని వీరలపొందుఁ గోరుచున్
యోగ్యత యొందునుం దెలియ నుత్తమవృత్తి నెసంగు టారయన్. 309

ఆ. బ్రాహ్మణుండ వగుటఁ బరునమై నీ వాకువఱలుచున్న నీవు వలికినట్టి
దెల్ల సత్య మనుచు నిందఱు నెఱుఁగిరి, పాండుపుత్త్రు లిడుమఁ బడుట నిజము.

క. పితృధన మొందఁగ నర్హులు, స్తుతమతు లై యుండుపాండుసుతు లివ్వేళన్
ధృతరాష్ట్రసుతులు వారల, నతిమైత్త్రిం బొందిపొసఁగు టగు నుచితగతిన్. 311

చ.‡ అరయ మహారథుండు నరుఁ డాహవమందు శరాసనంబునన్
శరములు పూని యున్నతఱి శంబధరుండును నోర్వ నోపఁ డా
వ్వారి నిఁకఁ బేరుకో నగును వాఁడె సమర్థుఁడు ముజ్జగంబులం
బురహరునిన్ రణంబునను బోల్పఁగఁ గొట్టిన జెట్టి గాఁడొకో. 312

వ. అని పలికినం గురుపితామహునిపలుకుల నాక్షేపించుచు సతీక్ష్ణమన్యుసమన్వితుం
డగురాధేయుండు రారాజుపైఁ జూపు నిగిడించియుం బురోహితునిదిక్కు మొగంబై
యి ట్లనియె. 313

‡ శంబధరుఁడు = ఇంద్రుఁడు;

భీష్ముండు ద్రుపదపురోహితుం గర్వాంధకర్ణుం దెగడి పలుకుట.

క. †ఇల్లాగు లేల వెండియు, నెల్లరకుం దెలిసినట్టివే జూదమునం
దల్లన సౌబలుం డోడించె, దెల్లముగాం బ్రాణ పట్టి • తెగి దాయ చనన్. 314

చ. %సమయము [illegible] గడచె • జాలక జాలక మూడి పైతృకా
ర్థము [illegible] ప్రపంచదక్షత [illegible] మత్స్యనాథుని
సహాయ [illegible] ద్రోణ [illegible] చందమున [illegible] వచ్చినం
గ [illegible] ప్రభావ • [illegible] వారి కిచ్చునే. 315

క. [illegible] • మగనే [illegible]
[illegible] • నీ ప్రభు విచ్చున్. 316

మ. [illegible] శ్రీని [illegible] పాండవుల్
[illegible] శ్రీ [illegible]
[illegible] సము
[illegible] వచ్చునే. 317

వ. అనిన [illegible] గాంగేయుం [illegible] కిట్లనియె. 318

శా. మాటలు [illegible] • మాన్యులు తెల్లరు నీకుం గారు వా
చాట! [illegible] • చాలు [illegible]! [illegible] రా
మేటి [illegible] నీవు • మేనును [illegible] మాడంగా
నేముల [illegible] • నేసిను గాదట్టి [illegible]. 319

క. [illegible] బీరము, [illegible] పరింపం
గుఱుతోం [illegible]యున్న [illegible] • దగినద కాదే.

వ. అనిన విని ధృతరాష్ట్రుం [illegible] గాంగేయు ననునయించి రాధేయుం దెగడి
ద్రుపదపురోహితుని కి ట్లనియె. 321

తే. §[illegible] పాండవులకు నెల్ల • [illegible], [illegible] విన్నదీ • నుతుండు మీము
తెన్ను [illegible] సంజయు • లేంబగటన, పార్థు [illegible] • బదుము నీవు. 322

వ. అని [illegible] బహూకరించి యంపి పుచ్చి సంజయు రావించి సభాసదు లెల్లరు విన
ని ట్లనియె. 323

ధృతరాష్ట్రుండు పాండవులయొద్దకు సంజయుం జెప్పి పుచ్చుట.

ఉ. భవ్యయశోవిశాలు [illegible] • పాండుకుమారులు వచ్చి యుయ్యుప
ప్లావ్యమునందు నుండ రంట • బంధులు దారును నీవు పోయి నీ

---

† ఇల్లాగులు = ఈవిధములు; % జాలకము = కపటము; § లేంబగటన = ప్రాతఃకాలమునందు.

శ్రావ్యవచోవిలాసము సొ♦సంగఁ బ్రసంగము నొప్పఁ జేసి క్లే
శవ్యయమై మదు లొప్పదలు♦చందము నం బొనరించి రెమ్మెగిన్. 324

క. మన చేసినపుణ్యంబున, వనవాసక్లేశ మీఁగి ♦ వచ్చినవారిన్
గని తేర్పు నీదునేర్పున, ననునయవాక్యప్రకార ♦ మనువుపడంగన్. 325

క. మాపై నిప్పుడు వారికిఁ, గోపము లేకుండునట్లు ♦ గుప్తార్థములన్
రూపించి చెప్పు మెప్పుడు, నాపల్కన్ మిథ్య లేమి ♦ నమ్మిక పుట్టన్. 326

ఆ. పైతృకంబు గాక ♦ పయి వారిసార్జితే, మైనశ్రీయు నాదు♦నాత్మభవుల
కవుట వారలిప్పు ♦ డలుగకుందురె నాకు, శాంతి గలుగఁ జేయు♦చంద మెట్లొ. 327

సీ. ధర్మార్థములు వారు ♦ దవిలి కావ్య మొనర్పు, వారు దోషము వారి♦వలనఁ గాదు
కామసంగతిఁ బడి ♦ గర్వితాపార్థముల్, గావింప వారలు ♦ గారు వారు
క్రోధవాహంబులు ♦ తుర్పనసలు శీత,ఘర్మముల్ గలుగ వా♦ఘనుల కెవుడు
ధృతియుఁ బ్రజ్ఞయుఁ బూని ♦ స్థితి గల్గి సుఖదుఃఖములకు కెడ మీరి వా♦రలరుచుండ్రు

తే. మిత్రులకు వారిధర్మ మెల్ల♦మిత్రులకుండ, నొసఁగుదురు వారి మైత్రియు♦నెనసి నెపుడు
నభిలషింతురు న్యాయార్థ♦మంద వారు, వారి కెరయంగ నెవ్వఁడు ♦ వైరి లేఁడు.

చ. ఖలుఁడు సుయోధనుండు మన♦కర్ణుఁడు దుర్నయతత్పరాత్ములై
నలలితమూర్తులన్ విపుల♦శౌర్యసమంచితకీర్తులై ధరన్
వెలసిన పాండుపుత్రులకుఁ ♦ జెంచిరి కోపము దాన నింతయై
మొలచిన వైర మన్ మొలక ♦ భూరితరోర్వీజ మయ్యె నియ్యెడన్. 329

తే. ఇట్లు బెదరించి నాకొడు♦కేమొ చేసి, పాండురాజకుమారుల♦భాగ మీక
తాన కొని సౌఖ్య మందఁగఁ♦దలఁచు నకట, వారు జీవించియుండఁగా♦నశమె తనకు.

క. జగ మెల్ల వారిచుట్టము, లగుఁ బగ యెవ్వరును లేని♦యది నిక్కువ మీ
పగ నపచార మొనర్చిం, బగఁ గొని నాకొడుకు కర్ణు♦పలుకున నకటా. 331

ఆ. బాల్యచేష్టితంబు♦పగిది నాకొడుకగాని, కొడుకుచేత యయ్యె ♦ విడఁగు వాఁడు
దాన ఫలము నొందఁ ♦ దలఁచుట తప్పది, వ్రేలఁ బాముకాటు ♦ వెతికినట్లు. 332

చ.† అనిమొన నయ్యుధిష్ఠిరున ♦ కచ్యుతుఁ డర్జునుఁడున్ వృకోదరుం
డును సహదేవుఁడున్ నకులుఁ♦డున్ విరటుండు శినిప్రవీరుఁడున్
ఘను లగుసృంజయాదులును ♦ గల్గి మహాభయదక్రమంబునన్
గొనకొని పోరుచున్నతఱిఁ ♦ గొందఱునే నిట నిల్పునందురే. 333

† శినిప్రవీరుఁడు = సాత్యకి.

స్రగ్ధర. గాండీవజ్యారవం బుత్కటమయి దెసలం ♦ గ్రమ్మి పర్వంగ గర్వో
ద్దండుం డై భండనోర్విన్ ♦ దగి రథము మెఱుఁగన్ ♦ దైత్యవిద్వేషి యుండన్
జండాంశుండో యనన్ శ ♦ స్త్రములనుకిరణ ♦ జ్వాలల న్నేల లెల్లన్
నిండం గావించు జిష్ణున్ ♦ నెఱి నెదురుకొనన్ ♦ లేదు లోకత్రయంబున్. 334

సీ. విజయంబు గాంచె నే ♦ వీరవరేణ్యుఁ డు, త్తరకురుభూముల ♦ వరుసతోడ
గెలిచె ఖాండవవన ♦ క్షితి నేమహారథుఁ, డింద్రాదిసురల న ♦ హీనశక్తిఁ
బోరి మెప్పించె నే ♦ భూరివిక్రముఁ డింద్ర, కీలమహాద్రిపై ♦ గిరిశుఁ దాఁకి
గోగ్రహమున నేమ ♦ హోగ్రతేజుఁడు మన, యెల్లర నొల్లఁబోఁ ♦ ద్రోల్ల నేసె
తే. నమ్మహోన్నతవిక్రమ ♦ ఖ్యాతుఁ డైన, శ్వేతవాహుఁడు మోపెట్టి ♦ చేతివిల్లు
వేగ బాణపరంపరల్ ♦ వేయుచుండ, నెదుర నాలమున న్నిల్వ ♦ నెవ్వఁ డోపు.

క. నాగాయుతబలుఁ డైనస, దాగతిపుత్త్రుండు చే గ ♦ దాదండము సం
యోగము నొందఁగ బగతుర, కాగుదె డాల్పనఁగఁ దోఁచు ♦ నాహవమందున్. 336

తే. భీమనామోన్నతం బగు ♦ భీమవహ్ని, కురుకుమారకశాటవిఁ ♦ గుప్పఁగూరఁ
గాల్చివచ్చెడు సమరోష్ణ ♦ కాలమైన, దాని కెదు రింతయును లేమి ♦ తథ్య మరయ.

తే. కృపునితోడ జిష్ణునితోడఁ ♦ గృష్ణుతోడ, ద్రోణుతో భీష్ముతోడను ♦ దొడరి విల్లు
విద్య నేరిచి లోకైక ♦ వీరుఁ డైన, సాత్యకి రణంబునన్ వారి ♦ సాయ మఁట వె. 338

సీ. శ్యేనంబు పక్షులఁ ♦ జేయునట్టులు మాద్రి, బిడ్డ లరులఁ దోల ♦ బిరుదు గలరు
ఘనుఁడు ధృష్టద్యుమ్నుఁ ♦ డను కాలయముఁ డెందుఁ, బొదలు వారికిఁ బ్రాణ ♦ పదము వాఁడు
క న్నెఱ్ఱచేసినఁ ♦ గౌంతేయవరు నెదిరించి జీవించువాఁ ♦ డెంచఁ గలఁడె
మత్స్యదేశేశుండు ♦ మాటలఁ బోయెడు, వాఁడె పాండ్యుఁడు వారి ♦ వాఁడికత్తి
తే. ద్రుపదుఁ డెంతటి లేఁడు చేఁదిపతి యనఁడె, యులఁతులం బోదురే కేక ♦ యాధినాథు
లిందఱుం బాండవులపక్ష ♦ మందు నోల, మాసగొని కూడి రని వింటి ♦ నయ్య యిపుడు.

ఆ. ఆసుభద్రకొమరుఁ ♦ డభిమన్యుఁ డును ద్రౌప, దేయపంచకంబు ♦ వాయువేగుఁ
డగు హిడింబసుతుఁడు ♦ సని మొన నిల్చిన, నెదిరి నిలువ వశమె ♦ యెరి కైన. 340

వ. మఱియుం బాండ్యకారూషకసృంజయప్రముఖనానాదేశాధీశులం గూడి గిరిదుర్గవనదుర్గాశ్రయులును సాగరానూపవాసులును నానావిధాయుధవిభవవిశేషసముచితులును గుళికయవనబర్బరపుళిందపుల్కసాదు లైన మ్లేచ్ఛవీరులు నత్యుత్సాహంబున యుయుత్సులై వచ్చి పాండవబలంబులం గలసి గంతుమిగిలి యుండి రని వింటి నని వెండియును. 341

మ. శిశుపాలుం బవధియించునట్టితఱి నా శ్రీకృష్ణసింహంబుఁ గాం
చి శరోర్వీశమృగంబు లెల్లఁ బఱచెన్ జేడ్పాటుమై నట్టివా
నిశితాంగంబున జిష్ణు నెట్టయెదుట న్వీక్షించి మాసైన్యమం
దు శరంబుం గొని పోర నుండినవరుం డెవ్వండు గల్గు నా నొప్పునే. 342

క. లోకప్రసిద్ధశౌర్య, శ్రీకరుం డగువాసుదేవుఁ జిత్తమునందుం
జేకొనినమాత్ర నాతఁడు, వ్యాకులత ఘటిల్లకుండునా తలపోయన్. 343

మ. *నరనారాయణు లిద్దఱున్ మనమునం దక్కింప శక్రాచ్యుతుల్
ధరణీభారము వాపఁ బుట్టి రిటు నాదాయాదు లొక్కింతయే
పరయం జాలనిమందబుద్ధు లయి పోరాశించి రేయుండు ని
క్కురువీరాళికిఁ జేటుకాల మది చేకూరెం జుమీ సంజయా. 344

క. ఇరువురు కృష్ణులు నొకరథ,వరమునఁ గూర్చుండి యనికి వత్తు రనంగన్
బరిపరివిధముల నామది, పరికంపించెడిని దుఃఖభాజన మగుచున్. 345

మ ‡హాటికిం గొంకను భీమసేనునకు నే నధ్యాత్మ డింక న్మహే
శ్వరునిం దాఁకినపాకశాసనికి నే జంక న్మహావిక్రమ
స్ఫురణం దాల్చినమాద్రినందనుల తేజోదీప్తికిం గొంక దు
ర్భరతేజుం డగుపాండవాగ్రజునికోపస్ఫూర్తికిన్ జంకెదన్. 346

తే. కుశిచి కూర్చుండఁగా లేక కొడుకు క్రొవ్వి, చివ్వకుం గాలు ద్రవ్వుచుఁ జేసె నికృతి
ధర్మతనయునకుం గీడు దగులఁ జేసె, నదియె ప్రాణాంతకం బగు నక్కట కట.

సంజయుం డుపప్లావ్యంబునకు వచ్చుట.

వ. కావున నీ విపుడు డాలసింపక పాంచాలరాజచమూనివేశనంబునకు రథం బెక్కి పోయి జనార్దనసహితు లగుపాండవులం బాంచాలాదులం గాంచి కుశలం బడిగి యుధిష్ఠిరుం బ్రీతియుక్తవచనంబులం దేర్చుచు ధృతరాష్ట్రుం డెప్పుడును శాంతి గోరి యున్నవాఁ డని చెప్పి యప్పుండరీకాక్షునికటాక్షంబు వడయ మాటలాడు మమ్మహాత్ముం డనుగ్రహించి నీమాట లియ్యకొనినం బాండవులు నియ్యకొందురు వాని మాటకు రెందు నెదురాడువారు లేరు దానం జేసి మనకుం గార్యసిద్ధి యగు మఱియుఁ దక్కుంగలసృంజయకేకయాదులతోఁ గుశలప్రశ్నంబు చేయుచు నెల్లవారికి నా శాంతహృదయం బెఱుంగం జేసి సమయోచితసల్లాపంబుల సర్వలోకహితంబు గావించుకొని రమ్మని పంచిన మంచిది యని సంజయుండు నాతనిచెప్పినచొప్పున

---

* దాయాదులు = జ్ఞాతులు, కొడుకులు;

‡ డింకు = వచ్చు, అనఁగా నిట బాధనొంద నని భావము;

నుష్ఠాప్యంబునకుం జని [illegible] హితపురోహితామాత్యభృత్య సంబంధబాంధవపరివారపరివృతుండై [illegible] దగువానిఁ జేసి [illegible] పేరోలగంబున ధర్మరాజుం గాంచి నమస్కరించి ప్రీతిపూర్వకంబుగా నిట్లనియె.

క. సమ్మోదంబున నీవుం గొమ్ముకొము, [illegible] సుఖ [illegible] నీక్షించితి నా
నమ్మిన నమ్మగవడె భాగ్య [illegible] కను మించి [illegible] ◆ [illegible] విచారా. 349

చ. అనఘులు నీవుఁ గృష్ణుఁడును [illegible] లై సుఖముగ నుంట విన్న మా
జనకుఁడు సంతసించుచును ◆ [illegible] బచరించి [illegible]
న్నని [illegible] ◆ [illegible]
గనుఁగొని [illegible] ◆ [illegible] నెవ్వనిన్. 350

వ. అనిన ధర్మనందనుండు సంజయున కిట్లనియె. 351

[illegible] ధర్మరాజు సంజయుని గాంచి కుశలప్రశ్నంబు చేయుట. [illegible]

ఉ. [illegible]
[illegible]
[illegible]
[illegible] 352

క. చిరకాలమునకు మా కుశలము [illegible] బ్రహ్మర్షి యగు నినుం
బరికించి పెద్దతండ్రిం, బ్రశ్నించినయట్లె ప్రీతిఁ ◆ బరఁగితిఁ జూమీ. 353

సీ. కురుపితామహుఁడును ◆ గురుఁడును గురుపుత్త్రుఁడును గృపుఁడును సుఖ◆మున్నవారె
బాహ్లికభూరిశ్ర◆వస్సోమదత్తులుఁ, గురునృపుఁ [illegible] ◆ గుశలులు కద
శతసహోదరులకు ◆ [illegible] రారాజు [illegible] లేక ◆ క్రాలు [illegible]
[illegible] ◆ [illegible] దాటగా ◆ నగుచు నున్నె

తే. ప్రాజ్ఞుఁ డాయుయుత్సుండు సుఖ◆ప్రాప్తిఁ జనునె
కూఁతుఁ గల్లుఁడుం గోడండ్రుఁ ◆ గులసతులును
దాసదాసీజనంబులు ◆ భాసురగతి
నొప్పుచుండిరె సంజయా ◆ చెప్పు మిపుడు. 354

తే. భీష్ము నుడి చెల్లుచున్నదె ◆ పెద్దలైన, వారి గురువుల నెప్పటి ◆ గారవింత్రె
విప్రవృత్తులు సెల్లునే ◆ వెనుకటివలె, మామకుల నెల్లవారలు ◆ మలుపరు గద. 355

తే. ప్రెగ్గడలవృత్తి [illegible] ◆ పెంచఁ దలఁచు, [illegible] విప్రుల కవజ్ఞ ◆ వొంగకుండఁ
జేయుదురె భేదబుద్ధి స్ప్ర◆శింపకుండఁ, బెరలఁ దనువారి నొకరీతి ◆ నరయుచుండ్రె.

మ. *కురుదేశప్రజ లెవ్వరేని మముఁ బెక్కుల్వల్కి పాపంబులన్
దొరలింపం దలపోసి యుందురె కృపుండున్ ద్రోణుఁడుం ద్రోణజుం
డరుదారన్ మము నాడిపోయరు గదా హార్దంబు లే కెప్పుడే
స్మరణంబుం బొనరింతురే దొరలు మాచందంబు డెందంబులన్. 357

ఆ. †పరులు దాడి వచ్చి బాధించుచున్నప్పు, డైన నొత్తొరవు లె వైన నొడ్ల
వలనఁ బుట్టినట్టి వలనున నైన నా, త్మభుజబలము దలఁతు రట్టె. 358

చ. ‡అలువదివాడి వాదరల నై కడు వేఁడి వెలార్చు చాప మే
డ్తెఱఁ గొని శింజినీధ్వని ప్రపంచబడిగా దివ మెల్ల మ్రోయు నో
నతిముతి లేక వజ్రసదృశాంబకముల్ వడి నేసి శత్రులన్
గెలికెలఁ గోయుమానరు నొకానొకనాఁటికినేఁ దలంతురే. 359

క. కదనపడిఁ గిక్కసనమున, నడయాడుమదగజంబు నాఁ గదనమునం
బడి రిపులనడుసు నడచెను, నడముడి వడికిం దలంపు పడునటె యెపుడే. 360

మత్తకోకిలము. దక్కినంబున నక్కులింగుల దందశిం బ్రహరించి పెం
పెక్కు మానహ జేవుఁ బస్మర కేగి మూఁగు త్రిగర్తులన్
జక్కు మానకులుం బ్రియంబునఁ జేసియేని భయంబునన్
మొక్కవోయియునేఁ దలంతురె ముందువెన్క లెఱుంగుచున్. 361

శా. ఏనాఁడేని తలంపు నేయుదురె వా రేమేమొ గావింపఁగా
నానందంబున ఘోషయాత్ర కని ద్వైతారణ్యముం జేరునాఁ
డా నయ్యంతయు నంతరంగమున నేఁ డామాటయే నుండిన
ట్లే నూహింప నొకింతయేవియును నీ వే మందు వోసంజయా. 362

క. ధృతరాష్ట్రసుతుఁడు మాకున్, క్షితిసుఖ మొక్కింత యైనఁ జెందఁగనీఁ డా
పతిచెంత సాధువాదము, వితతఖడ్గమె విహితమనుమ విదితమ మాకున్. 363

వ. అనిన విని సంజయుండు సవినయంబుగా నిట్లనియె. 364

సంజయుండు ధర్మజునితోఁ బ్రసంగించుట.

తే. అందుఁ గలవారి సేమ మి మ్మడిగి తుచ్ఛరీతులన్ వారు వా రెల్ల నీతలంచి
న ట్లనామయులై యుండి రచట నుంచి, వారు జెడ్డవా రుండ్రేల వారిఁ దడవ.

చ. పగఱకు నే నొసంగుటయ పాడి యనున్ ధృతరాష్ట్రనందనుం
డగు నిది వోలు నంచును ధరాసురవృత్తు లొగిన్ హరించి కోఁ

* ఆడిపోయరు గదా = తిట్టరు గదా యని యర్థము; హార్దము = స్నేహము;
† ఒత్తొరవు = పీడ. ‡ వాదరలు = ధారలు; అంచులు;

దెగువ పౌనర్వం డొక్కమియు • ద్వేషమునం దొలంపం దలంచె నెం
చంగ నదిగాక త ప్పొకంను • నల్పం డతం డొకయల్పమాత్రముగా. 366
క. మీకుగా ద్రోహము సేయుగా, వాకొనం డెవ్వఁడును మిమ్ము • వాకొనుచుండుగా
మీకన్న తండ్రి కెవ యగు,నాకురుపతి నే మనంగ • నగు నీ కనఘా. 367
తే. కొడుకు పలుగాకి యని నేంటి•కడకుం దండ్రి
తెలియఁడయ్యె నివు డొకింత • తెలిసి పరిత
పించు చుండె మిత్రద్రోహ • మెంచం బాత
కములం బె ద్దని పెద్దలు • గఱప వినుచు. 368
క. ముదుసలియుం జేకు చిత్తము, వదలినవాం డగుట నతండు • వగచుం గొడు కొ
ప్పిదములకుం గాక తప్పిన,యదనున నుడుపంగ లేని•యట్టిం డగుచుగా. 369
మ.*ఒకనాండా విను మెప్పు డెప్పుడు రిపు•వ్యూహంబు పై పాటు ల
గ్గకు నెక్కం గని లొగ్గడిల్లి జను లి•క్కాలంబునం గ్రీడియో
బకవిద్వేషియొ మాద్రినందనులొ యం•భ్యర్ణంబునం దున్న నే
లకునుం గోలకుం దెత్తు రంచు మిము నె•ల్ల న్మెత్తు రెల్లప్పుడుగా. 370
తే. ఎవ్వ డెటు వచ్చునో కన • నేరితనము, కర్మమున సుఖదుఃఖముల్ • గలుగుచుండు
ననుభవింపక తీర దెం•వ్వనికి నైనం, జెప్పవలయునె మీక్లేశ • మిప్పు డిచట. 371
క. పురుషునకు నుండంగాం దగు,వరధర్మము లెల్ల నీకు • వఱలెను విద్వ
ద్వరుండవు క్లేశం బయినగా, నెరసంతయు వగవ వెవుడు • నిను మెచ్చ నగుగా.
తే. ఇట్టి నీవ యొకం డెగ్గు • పుట్టకుండ, మీకు వారికిం దక్కి న•లోకమునకు
నెమ్మి గలుగ సమీకర•ణమ్ము సేయు,మవలం ద్రోయక ధర్మ మ•ర్థాదుల కయి.
చ. నీవును దమ్ములుగా సుతులు • నీరదనాభుండు నిష్టబాంధవుల్
భూవలయాధినాథులును • బోల వినంగ వచింపు మంచు నా
దేవనదీసుతుండు వినం • దెల్పెను మీజనకుండు వాక్యముల్
నే వివరింతు నవ్వి విన • నీవును వీరు ననుగ్రహింపుండీ. 374
వ. అనిన ధర్మనందనుండు సంజయుదెనం గాంచి. 375
ఆ. ఏమి చెప్ప మనియె•నో మాకు మాతండ్రి, చెప్పుమయ్య యిపుడ•సృంజయులును
వాసుదేవుండుగా ద్రుపదుండు విరాటుండు, వీరె కలరు మేము • వినంగం గలము.
వ. అనుటయు సంజయుండు వాసుదేవ, యుధిష్ఠిర, భీమార్జున, నకుల, సహదేవ, యుయు
ధాన, చేకితాన, విరాట, ద్రుపద, ధృష్టద్యుమ్న, ప్రభృతుల నెల్ల సంబోధించి మీ

* లొగ్గడిల్లి = శోభించి.

కెల్లరు నావచియించువాక్యంబు లవహితుల రై వినుం డని ధర్మరాజుదిక్కు-
మొగం బై యి ట్లనియె. 377

సంజయుండు ధర్మరాజుతో యుద్ధంబు వల దని బోధించుట.

మ. ధృతరాష్ట్రుండు శమంబు గోరుచు నమో • క్తి న్నన్ను మన్నించి స
న్నుతచిత్తంబున నెంచుచున్ రథమునం • దు న్నిల్పి తాఁ బుచ్చె నే
నతిభక్తిం గొని వచ్చితిన్ నృపవరే • ణ్యా! నీవు నీతమ్ములున్
మఱి నీర్ష్యం దిగఁద్రావి శాంతిఁ గొన సం • ప్రార్థింతు నశ్రాంతమున్. 378

చ. ప్రవిమలవంశమం దెసఁగి • పండితులై ఘనులై వదాన్యులై
భువి వివిధార్యధర్మములఁ • బొం దొనగూడఁగ సత్యమార్దవా
ర్జవముల కిక్కలై సకల • సత్క్రియలం బొనరించి మించు పాం
డవులకుఁ గల్మషంబ యయి • నన్ మసి సుద్గునఁ దాఁకిన ట్లగున్. 379

ఆ. మీరు ప్రతినఁ జేసి • మీదాయ లగుధార్తరాష్ట్రజనుల నెల్ల • రణముఖమునఁ
గడఁగి చంపు టెన్నఁ • గల్మషం బగు చూవె, కలదె చెప్ప నివు • నలలితాత్మ.

చ. జయముఁ బరాజయంబు నొక • చందమునం గన నైన జ్ఞాతిసం
చయకలహంబు పుట్టినను • సర్వజనక్షయ మౌను గావునన్
దయఁ గలవాఁడ వన్నలును • దమ్ములుఁ దంత్రులుఁ జుట్ట లొజ్జలున్
భయరహితంబుగా బ్రతుకు • పద్ధతిమై నడపింపు కార్యమున్. 381

ఆ. జ్ఞాతికార్య మిట్లు • ప్రీతిమైఁ గావించి, నీకు నీదుబంధు • లోకమునకు
నియుతవైభవంబు • నెఱి మీఱునట్లుగా, నరసి ధన్యతముఁడ • వగుము నీవు. 382

తే. ఎప్పుడును మిత్తి లేకుండ • నిందుఁ బొంది, బ్రతుకునట్టిర నుమ్మయ్య • పార్థివేంద్ర
శత్రు లని యెంచి కౌరవ • సమితి నొంచి, వైభవము నొందఁ దలపోసి • వఱలువారు.

చ. జగముల నెల్ల గెల్చుటకుఁ • జాలినతమ్ములు గల్గునీకు నీ
జగదధినాథుఁ డైన హరి • సాయము సాత్యకి పట్టుఁగొమ్మ బం
దుగు లగుచేకితుండు ద్రుప • దుండు విరాటుఁడుఁ దోడునీడ లి
ట్లగునిను మాఱ్కొనంగ నొకఁ • డైన సురేంద్రుఁడు నైనఁ గాఁ డనన్. 384

చ. నదిసుతుఁడున్ గురుండు గురు • నందనుఁడుం గృపకర్ణశల్యులున్
మొదలగుపోటుమానిసులు • మొక్కల మెక్కఁగ నొక్కచో నటన్
గుదిగొని కౌరవేశ్వరున • కున్ బలఁగం బయి యుండి రింద్రుఁడున్
గదనమునందు వారలమొ • గంబున నిల్వఁగ నుండఁ డారయన్. 385

తే. ఇట్టిమీ రొండొరుల్ పగ • వెట్టికొనుచు, దుష్కులంబునఁ బుట్టిన • దుష్టులట్లు
పోరొనర్చుట యింతయు • మేర గాదు, జయమునయే నింపు నే నప • జయము యందు.

వ. అని సభాసదులం గలయం గనుంగొని. 387

చ. శిరమున మోడ్పుఁ గేలిడుచుఁ • జేసి నమస్కృతి విన్నవించుచున్
శరణము వేఁడుచుంటి నిదె • శార్ఙ్గధరప్రముఖప్రధానులన్
గరుణ దలిర్ప నానుడులు • గైకొని కౌరవపాండవాళికిన్
దుర మద గాక స్వస్తి యగు • తోయమునన్ హితముం బొసర్పఁగన్. 388

తే. ఇట్లు భీష్మాదులకు హిత • మెల్లభంగి, నరుఁడు నారాయణుఁడు చెప్పి • గరిమమీఱ
సంధికార్యము నడపింప • స్వాంతమందు, దలఁపకుండిన మీఁదుమి • క్కిలియ వచ్చు.

వ. అని పలుకుచున్నసంజయుం జూచి ధర్మనందనుం డిట్లనియె. 390

ధర్మరాజు సంజయునితోఁ బ్రసంగించుట.

ఉ. ఏమిటి కిట్టు లాడె దిపు • డే ననుమాటల నేటులాటయే
సేమ మటంచు నున్నదియె • చిత్తమునం దిటు లెక్క దేల సం
గ్రామము లేనిచక్కి నగు • కార్యము నేతయు దాన సౌఖ్యమున్
భూమి నెవండు కా దనఁగఁ • బోవును వాఁ డొకవాఁడె సంజయా. 391

తే. తనకుఁ గావలె నని మదిఁ • దలఁచుకొనుచుఁ, జేయకుండిన యేఁ గార్య • సిద్ధి యైన
బెడిదముల కేగి క్లేశంబు • పడఁగ నెవఁడు, గలఁడు పెనకువ సంతాప • కారణంబ. 392

తే. సుఖముపడునిచ్ఛయైఁ బాండు • సుతులు లోక
హితము ధర్మార్థయుత మగు • కృత్యమునకుఁ
దిగుదురే కాని మఱియొక్క • తెఱఁగు సేయఁ
దివుర రని నీ వెఱుంగవో • ప్రవిమలాత్మ. 393

క. అతికృచ్ఛ్రంబున సంపాదిత మగుసుఖ మంతయున్ మ • దిఁ దలంచుకొనన్
క్షితి దుఃఖప్రాయమ యై, మతి నెరియం జేయు నట్టి • మానిసి కైనన్. 394

చ. అగు నగు నయ్య! యింద్రియవ • శానుగుఁడై తెగఁగోసి దుఃఖము
న్నగమును గాంచ నెంచియు జ • నుండు దవానలమట్టి కామమున్
దగిలి నిరంతరంబు నెద • దానిన చొన్పుచుఁ దత్క్రియాకలా
పగుఁ డయి యెంతయుం గుడుచుఁ • బాయనిదుఃఖము లెల్లకాలమున్. 395

ఆ. నిరతభోగు లయ్యు • నెఱిమీఱి కౌరవుల్, కామవశతఁ జేసి • కలధనములఁ
దనియ కొరులధనము • లను మ్రింగఁ బాల్పన్ని, యేని పడుచు నుండి • రీ వెఱుఁగవె.

క. మా యది మా కుర్వీ జాలెడు, నీయును దయ చేసి యనుచు నే మర్థింపం
బోయెదము గాని పరధన, మేయింతయు నాసపడుదు మే సూతసుతా. 397

చ. తిని తొడి పూసి కట్టి జగతి న్వెలుఁగొందెదు నట్టిపట్టునన్
దనయులమీఁది ప్రేముడిని దా వెలిగా మనుఁ బెట్టి వృద్ధరా
జనయ మెద న్నయంబు విడి నట్టిఁడ యౌ నివి యెల్లఁ బ్రాజ్ఞు లె
న్నను గమకింప రైనను మనం బెరియింపఁ దలంపు వచ్చినన్. 398

ఉ. తొల్లిటినుండి యిక్కరణి దోషమతిన్ విషమస్థుఁ డైన భూ
వల్లభుఁ డెల్లదానిఁ బెర వారివయిం బడ వేయఁ జూచెడిన్
జెల్లునె యిట్లు తమ్ముఁ బలెఁ జిత్తమునం బరు నెంచకున్నచో
నెల్లరు మెచ్చునట్టి దగునే తుదముట్టునె కార్య మెయ్యెడన్. 399

తే. మాధనము లెల్లఁ గొని రాజు మమ్ము శాంతిఁ
బొందుఁ డనుట నిదాఘము నందు శుష్క
వనమునం జిచ్చు వెట్టి జాజ్వల్యమాన
మయినతఱి నార్ప వెర వెంచునట్లు సువ్వె. 400

తే. ఎఱుఁగమే ధృతరాష్ట్రుని ప్రవృత్తి యెల్ల, మనకుఁ గొత్తయె యైశ్వర్యమున మెలంగు
నతని కిపు డింత చింతింపఁ గత మ దేమి,వచ్చె నచ్చెరువయ్య యీవర్తనంబు.

సీ.*చెను గవిసితుఁ డౌ కొడుకు చెప్పినమాట, వట్టి యధర్మ మ ప్పతి పౌనర్భ
నాప్తుఁడు మేధావి యగువిదురునిమాట, కొడుకువాఁ డైన వినఁ గోరఁ డయ్యె
జూదపుసిరి మేలు గా దని చెవి దోరగట్టఁ జెప్పినభక్తిఁ గిట్టి విడిచెఁ
బలుగాకు లైనసౌబలకర్ణముఖ్యుల,మత మునఁ బడి తాను మరులుకొనియె
ఆ. నృపుఁడు గార్యభార మిట్టిట్టివారలపై, నిలిచి యున్నయపుడు నీవు చెప్పి
నట్లు సంధి యగుట యెట్లొకో సంజయ, చెప్పుమయ్య తాల్మిఁ జేసి నీవ. 402

చ. అనిమొనఁ శత్రుశేష మిసుమంతయుఁ గల్గకయుండఁ జేయుచుం
దనకొడు కెల్లభూతల ముదారత నేలఁగఁ జూతు నంచు న
మ్మనమున నెంచుఁ గిం చగుచు మాధృతరాష్ట్రుఁడు మీఁదిమాటగాఁ
బొనరుచుకొందు సంధి నని పొల్లులు వల్కెడు సూనె సూతజా. 403

తే. చీఁకుచదు రెంతయో కాని లోకవృత్త, మీకరణి నున్న నామీఁద నెల్లఁ బెట్టి
పొందు పొసఁగింపఁ గలఁడు నాపుత్త్రుఁ డైన, ధర్మరాజను నిది యెట్టిదగవొ చెపుమ.

* చెవిదోరగట్ట = మిక్కిలిచెప్పుటయందు చెవులు చీములు గట్ట యని యితరదేశములం దనునట్లై యిచట నిట్లు వాడుదురు.

వ. అని యంతఁ బోక. 405

మత్తకోకిలము. పోటుమానిసి కర్ణుఁ డొక్కఁడ ♦ పోర నర్జును నోర్చువాఁ
డేటి క్రోలమి నుంది పార్థుల ♦ కిచ్చెనో లని కౌరవుల్
మేటిసంగరముం బొనర్ప గ♦మింత్రు గోగ్రహణాదులం
దేటి పాటున కయ్యె నాతఁ డొ♦కింతయుం దలపోయరో. 406

మ.‡ఎఱుగం గర్ణుఁ డెఱుంగు రా జెఱుఁగుఁ జా♦పేజ్యుం డెఱుంగు న్నదీ
సుతుఁడై పుట్టినజో డెఱుంగు సకల♦క్షోణీశ్వరవ్రాతముం
గొఱకచ్చె యని కీర్తి వచ్చునరు మా♦ర్కొఁ జాలువిల్కాఁడు లేఁ
డుఱఁ డింద్రాదుల నైన వాఁ డలఁతి గాఁ♦డో యంచు గావల్గణీ. 407

క. కఱకరియై నరుఁ డుండిన, చఱకం గురుపతికి లేదు ♦ వైభవ మని యం
దఱు నెఱుఁగుదు రెఱిఁగియు ని, త్తెఱఁగున నగు టరయ మోహ♦తీక్ష్ణము కాదే.

శా. తాళప్రాంశుశరాసనంబున గుణ♦ధ్వానంబు మి న్నంట నా
భీలాజిహ్మగసంతతుల్ దశదిశా♦భివ్యాప్తి గాంచన్ భయో
ద్వేలాయోధవరంగమధ్యమున మా♦శ్వేతాశ్వుఁ డుద్యద్గతిన్
గేళీలాలసుఁడై కనంబడిన ము♦క్కిం గోరరే కౌరవుల్. 409

ఆ. కాలకాలుఁ బోలి ♦ కలనఁ గ్రాలెడుభీముఁ, గాంచినంతదాఁకఁ ♦ గౌరవేశుఁ
డేన గెలిచినాఁడ ♦ నింతయు మ్రింగెద, నని తలంచుచుండు ♦ నరయుఁ డొండు. 410

ఆ. పెక్కు లేల పలుక ♦ ముక్కున నూపిరి, కలిగి నాదుతమ్ము ♦ లలరుచుండ
మానసిరుల్ హరింప ♦ వాసవుం డోపఁడు, నా సుయోధనుం డ♦నంగ నెంత. 411

క. ఇప్పటికేనియుఁ దొల్లిటి, చొప్పున నై వృద్ధరాజు ♦ సూచుచు సున్నం
జెప్పదను పాండవాగ్నికి, నప్పనమై ధార్తరాష్ట్ర♦లను గంటరొకో. 412

తే. ఎఱుఁగుదువు గాదె మును వార♦లెట్టు లెట్టి,యిక్కుములపాలు సేయఁగా♦నిష్టపడిరొ
వానిఁ దలఁచినం గన్నీట ♦ నొ న పైన,నిన్ను మన్నించుటకు సంధి ♦ కున్నవాఁడ.

శా. మా పెద్దయ్యకు నయ్యెనేని శమ మే♦మాత్రంబయే నాత్మలో
మాపైఁ జూపెడువైరము న్విడిచి ప్రే♦మన్ పాండవప్రస్థమున్
రూపింపంగలయట్లు మాకొసఁగుటే♦రుం గూర్పు మే మిప్పటిన్
దాపంబు న్విడ రాజ్య మేలుదు మనం ♦ దా సంజయుం డిట్లనున్. 414

—సంజయుండు ధర్మజునకుఁ బ్రత్యాఖ్యానముచేసి చెప్పుట.—

చ. తెలియు జగత్త్రయంబు భవ♦దీయచరిత్రము ధర్మనిత్యమై
చెలఁగెడు నంచు నెంచఁ జను♦జీవిత మింతన తీరుపట్టె ది

‡ చాపేజ్యుఁడు=ద్రోణుఁడు, గావల్గణి=గవల్గుని పుత్రుఁడు;

య్యాలువపుసౌఖ్య మాసపడి • యచ్చపుఁ గీర్తి వెచ్చపెట్టుకోఁ
దలఁచుట సుమ్మి నీ వని కెదం దలపోయుట పాండునందనా. 415

క. దుర మొనరించిన గాక, కుకురుపతి మీపాలు మీకుఁ • గొమ్మని యీఁ డి
ద్ధర నెత్తుకూటికంటెన్, దిరిపెవుఁగూడైన మేలు • ధీరవిచారా. 416

తే. ఆల మాసించి కొలము చుట్టాల నెల్లఁ, జంపుకొని నేల యేల్మది • నలువుకంటె
వృష్ణిముఖదేశములయందు • బికిర మెత్తుకొనుచు బ్రతుకుట నీయట్టి • ఘనున కొప్పు.

సీ. ధర్మవిమ్నమునకుఁ • దావలం బగుకామ, మవనిపై జనుల కా • టది సహజము
మతిమంతుఁ డగువాఁడు • మహిమఁ గామ మడంచి, జగతి నిర్దోషప్ర • శంసఁ గాంచు
మనుజుల నెల్ల లోఁ • గొనుటయే యర్థతృష్ణకు ముఖ్యధర్మమై • చనుచు నుండు
కామము నానాఁట • ఘన మైనదోఁ జెడుఁ, దలఁప నర్థావరో • ధమునఁ జేసి
ఆ. కాన నట్టి తెరువుఁ • గనఁబోక ధర్మము, గోరువాఁడె ఘనుఁడు • కుతలమందు
ధార్మికుండు దీప్తిఁ • దనరారు సూర్యునిపగిది ధర్మమూర్తి • వగుము నీవు. 418

సీ. ధర్మహీనము గాఁగ • ధర యెల్లఁ బొందియుఁ, జెడుఁ బాపబుద్ధినిఁ • జేసి నరుఁడు
సుగముఁ గోరి పరార్థ • ము గణింపక మెలంగి, విత్తచ్యుతుం డయి • వెగడు గుడుచు
బ్రహ్మచర్యాదిధ • ర్మముఁ దొల్తఁ గొని దాని, విడి వచ్చి పరమందు • బడలుపడును
జేసినకర్మంబు • చెడదు కర్తకు మున్న, పోయి తత్ఫల మటఁ • బొందఁ జేయు
తే. యజనదానాదికర్మము • లన్నియుఁ నిటఁ
జలుపఁ దగి యుండునే కాని • చచ్చి యచటఁ
జల్పఁ దగిన దొకింతయుఁ • గలుగఁబోదు
పాపపుణ్యాఖ్యకర్మ మిం • ప్పాట నుండు. 419

వ. కావున నో దేవా! నీవు పారలౌకికసుఖం బపేక్షించి వేదాధ్యయనంబు చేసియు బ్రహ్మచర్యంబు నడపియు రాజసూయాద్యధ్వరంబులు సదక్షిణాకంబులుగా నొనర్చి దేవభూదేవాదిసంతర్పణంబు గావించియు నానావిధదానంబు లాచరించియు రాచవారెల్ల సేవింప దేవేంద్రవైభవంబున సామ్రాజ్యసుఖం బనుభవించియు దయా సత్య శౌచ శమ దమార్జ వాద్రోహాదిమహాగుణసమన్వితుండవై సన్నుతింపంబడిన వాఁడ విపుడు క్రోధంబు వీడి శాంతింగూడి పాపకార్యం బయినబంధుజనవధంబునకుం బోక వనవాసంబునం జేసి యైన జీనయాత్రం జేసి సకలలోకవిఖ్యాతుండ వగు మని వెండియు. 420

ఉ. శాంతియ సీధనం బనుచు • సర్వజనంబు నెఱుంగు జూదమం
దంతలు పుట్టఁ జేసి సిరి • యంత్రయునుం గొని యుక్కివంబునన్

అంతులు మీఱ వారవుడు ♦ ఱాఁగతనంబున కైన నోర్చి నీ
వంత నరణ్యసీమకుఁ బ్రయాణము చేసితి వేల చెప్పుమా. 421

తే. ఇవుడు నీకు సహాయులై ♦ యిటన యున్న
వారవుడు తోడుపడ రారె ♦ వాసుదేవ
ముఖ్యులఁ గూడి ధార్తరాష్ట్రాఖ్యపశువి
శసనముం జేయ కేటికి ♦ శాంతిఁ గొంటి. 422

తే. ఏల పంద్రెండువర్షముల్ ♦ జాలిఁ గుడిచి, వనుల నిడుముల కైతి వో ♦ జనవరేణ్య
పోరి కాంక్షితపడ నిష్ఠు ♦ పోలునఁటె జ, యూపజయము లీ వనుకొని ♦ నట్టు లగునె.

చ. ఎఱిఁగి యెఱింగి ధర్మగతు ♦ లెంతయుఁ బంతము మీఱ ధీరుఁడై
గఱగొఱ లేనివాఁ డయినఁ ♦ గాలవశంబున మోహపాశముం
గఱకులఁ జిక్కి తక్కునలు ♦ గల్గఁగఁ దల్గక పాపకార్యముల్
మఱకువఁ జేసి వాసి చెడ ♦ మానఁటి వోవు మహీతలంబునన్. 424

క. ఈ వట్టు గాక ధర్మవుఁ, ద్రోవం దప్పక యొకప్డు ♦ దురితక్రియకుం
బోవక యుండెడివాఁడవు, గావ యిపు డధమకార్య ♦ గతిఁ బడ నగుదే. 425

తే*. ఆమయము లేక వచ్చెడు ♦ నదియును దల
యేరు సోఁకించునది కటు ♦ వై రవరవ
లైనదియుఁ బుణ్యహార మగు ♦ నదియు సాధు
పేయ మగుమన్యువును మ్రింగి ♦ వేయు మీవు. 426

క. సజ్జనులు కానిమానవు, లిజ్జగమున మ్రింగ నేర ♦ రింతయు దానిన్
సజ్జనుఁడ వీవు నీకున్, బుజ్జనమున నాఁగ మ్రింగ ♦ మొగి సాధ్య మగున్. 427

వ. నీవు దేవవ్రత ద్రోణ కృపాశ్వత్థామ శల్య భూరిశ్రవః కర్ణ వికర్ణ వివింశతి దుర్యోధన దుశ్శాసనాదులం జంపి చతుస్సముద్రముద్రితాఖిలమహీరాజ్యంబునం బూజ్యుండ వయ్యుం దుది జరామరణంబులుఁ బ్రియాప్రియంబులు సుఖదుఃఖములు లోనగు ద్వంద్వములు లేక యుండుండి లే దని విద్వదగ్రగణ్యుండవై యెఱింగి దురంబు దేసం బుద్ధిఁ జొరనీక శాంతిపరుండవై పరార్థంబు చింతించుకొను మని యెంతయుం దఱిమి చెప్పుటయును. 428

ధర్మజుండు సంజయునితోఁ దమయందుఁ దప్పులేమి నిరూపించిచెప్పుట.

ఉ. సంజయుఁ గాంచి పార్థుఁ డను ♦ సత్యమ నీ వనునర్థ మెల్ల నో
సంజయ! ధర్మ ముత్తమమ ♦ జల్పితకర్మములందు నా కెఱుం

* తలయేరు = తలనొప్పి; సాధుపేయము = సజ్జనుఁడు త్రాగఁదగినది; అనఁగా సజ్జనుఁడు కోపమును మ్రింగు నని యభిప్రాయము.

గం జను నింతవట్టు నను • గట్టిగఁ దిట్టఁ దలంచితేని నీ
యంజక* తిట్టు నాపలుకు • నట్టిద ధర్మువ యంచుఁ జూపుచున్. 429

ఉ. ధర్మ మధర్మ మట్లగు న • ధర్మము ధర్మము నట్లు దోఁచెడుం
గర్మములం బ్రవర్తిలెడు • కాలములందు మనీషు లెవ్వరున్
నిర్మలబుద్ధి నారయుచు • నేర్పున నంతయు నేర్పరించుచున్
ధర్మ మధర్మముం దెలిసి • తద్గతులం గొనుచుందు రిద్ధరన్. 430

సీ. ‡మఱియును గలవు ధ • ర్మము లాపదలఁ గొన్ని, యవి భిన్నలింగము • లగుచు నుండు
నం దధర్మము ధర్మ • మై ప్రవృత్తిం గాను, నవని నాపద్ధర్మ • మనఁగ నొప్పి
యాపద లేనిచో • నట్లగు నది ధర్మ, మనరా దుచితధర్మ • మొనరు నపుడు
దూఱెద వోకపుంతఁ • బాఱు నాపన్న న,నాపన్న నిది నీకు • న్యాయ మగునె

తే. మే ముచితధర్మములయందు • మెలఁగుట యును,వా ర్విరుద్ధకర్మములందు • వర్తిలుటయును
నెఱుఁగు దాపదలం దగు • నే మపాపవర్తనులఁ బట్టి చంపుట • పాడి గాదె. 431

ఉ. తాతలుఁ దండ్రులుం జనిన • దారిఁ జనంగఁ గలండు గాని నే
నేతఱి ధర్మసంగతి కొం • కింతయు దప్పవచం దలంప నీ
చేతమునందు నే నివుడు • చేయుప్రసంగము కారణమ్మునన్
నాతల నాస్తికత్వమును • నాటఁగఁ గట్టఁ దలంతె సంజయా. 432

తే. ధర్మువున మాఱు రాఁదగు • ధనముఁ గోరు, మంటినే గాని ధర్మువు • వెంటఁ బోక
ధర్మహీనంబు గా నున్న • దారి వచ్చు, బ్రహ్మలోకాదు లైన నేఁ • బడయ నొల్ల.

క. అని రాజులకర్మం బని, విని యుండుటఁ జేసి యిట్లు • విగ్రహమునకున్
మన మొనరించితిఁ గా దని, యను మే నద్దాని వినుతు • నచిరకీర్తియుగన్. 434

వ. అయిన మన కిప్పు డిప్పగిది నితర్కం బేమిటి కీయుద్ధంబు నిర్ధారణంబు సేయ సర్వజ్ఞుం డగునీ దేవకీనందనుండ కలం డితండు ధర్మాధర్మవిచక్షణుండు నక్షీణప్రభావుం డఖిలక్ష్మాసురసేవితుండు మతిమంతుండు మహాయశుండు మహారాజుల కెల్లం బ్రశాస్త యిమ్మహాత్మునిశాసనంబునం జేసి యనువృష్ణిభోజాంధకాదిరాజలోకం బెల్లఁ బ్రశస్తపక్షంబునం బ్రవర్తిలుచున్నయది సకలగుణగరిష్ఠుం డగునీయదుశ్రేష్ఠుండు కురుపాండవహితంబుఁ గోరువాఁ డితనివచనం బెల్లవారికి నుల్లంఘింప రానిదనిన విని జనార్దనుండు సంజయునకు మొగంబై యిట్లనియె. 435

శ్రీకృష్ణుండు సంజయునితోఁ బ్రసంగించుట.

ఉ. వీరును వారు నా కొకఁడ • వీరికి వారికినిం బ్రియంబు గాఁ
గోరుదు శాంతి యున్న మదిఁ • గోరిక లీరిక లెత్తు నెత్తఱిన్

---

* అంజక = భయపడక; ‡ భిన్నలింగములు = భిన్నరూపములు;

§ గౌరవపక్షపాతి నయి • కాదె వచించుచునుందు నిందు నే
తీరున వీరిచిత్తములు • తిక్కటమక్కట లైన సంజయా. 438

తే. ఇవ్విధము ధర్మజువచనంబు • లెన్ని చూడఁ, బొందు పొసఁగమి మాటయే • పోలఁ దోఁప
దకట వా రంతయును మ్రింగ • నభిలషింతు, రేల పొం దగు నింకఁ బోఁ • రేల కాదు.

తే. తేటతెల్లంబుగా నీకుఁ • దెలిసెఁ గాదె, స్వకులధర్మానుసారి యజాతశత్రు
వచనమునఁ జేసి మఱియు నా • వాకుబడిని, గాఁగ నున్నది యంతయుఁ • గ్రమమెసంగ.

మత్తకోకిలము. ఈవు ధర్మజునం దధర్మ మొకింతయే నగు నంటి వా
ట్లో వచింపుము శాంతుఁడై పడి • యుండ కాల మొనర్పఁగా
భావముం బొనరించె నయ్యది • పాడి గా దని యేమొ భూ
దేవధర్మము మున్నుగాఁ గొని • దిద్దుదే నృపధర్మముల్. 439

తే. మఱియు సంసారమున నున్న • మానవులకుఁ, జెక్కుదారులు చెప్పిరి • పెద్ద లెల్లఁ
గర్మమున నగు నుత్తమ • గతు లనియును, గాక వైరాగ్యమున సిద్ధి • గల దనియును.

శా. వైరాగ్యం బది మీఁదిమీఁదిది యనన్ • వాటంబు గా దెంతయే
నారూఢంబుగఁ దిన్నమీఁదటన భ • క్త్యాదుల్ దిన న్వ్యండియున్
గోరం దల్లి విరాగితాగతియుఁ జే • కూరున్ లనద్ధర్మమా
ర్గారంభంబున దానికన్న ఫల మీ • యం జాల దిం దేదియున్. 441

సీ. దగఁ గొన్నమనుజు లుదకము ద్రావక దప్పి, కడతేఱనట్టులు • కర్మమునన
ఫలియించు నిహలోక • ఫలము లన్నియుఁ గర్మ, కలసంబునం జేసి • కలుగుచుండుఁ
గర్మ మొనర్పంగఁ • గానిమర్బలులు వై, రాగ్యంబ వర్ణింత్రు • యోగ్య మనుచు
దేవత్వ మందిరి • దివిషదుల్ కర్మప్ర, భావంబు సిద్ధింపఁ • బట్టి నువ్వ

తే. †గాలి వీచును రేఁబవల్ • హేళి సేయు
విధువు పక్షాదులన్ మార్పు • వెలుఁగు నగ్ని
నదులు ప్రవహించు మహి యి దం • తయును మోయు
మబ్బు లుఱుముచుఁ గుఱియుఁ గ • ర్మమునఁ గాదె. 442

చ. అమరుల కెల్ల నీశ్వరత • నందఁ దగం దలపోసి వాసవుం
డమలమతిన్ మెలంగుటకు • నై విదనాడి సుఖప్రియాదులన్
శమము దమంబు నార్జవము • సత్యము ధర్మము గల్గి బ్రహ్మచ
ర్యము పొనరించి మించె సుర • రాజ్యరమావిభవాభిరాముఁ డై. 443

§ తిక్కటమక్కట=కలఁత; † విధువు=చంద్రుఁడు;

వ. మఱియుఁ గర్మప్రచారంబునం జేసియే బృహస్పతి సురేజ్యుండై పూజ్యుం డయ్యె వసురుద్రాదిత్యాదులును యమవరుణకుబేరాదులును యక్షరక్షఃప్రముఖదేవయోనులును దేవర్షిగంధర్వాదులును మహాప్రభావంబునం బ్రకాశించుచు నిఖిలలోకపూజ్యులైరి మర్త్యంబున బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రజాతు లుత్పన్నంబు లయ్యె నందు బ్రాహ్మణులకు యజనయాజనాధ్యయనాదులును క్షత్రియులకు యజనాధ్యయనదుష్టశిక్షణాదులును వైశ్యులకుఁ గృషివాణిజ్యాదులును శూద్రుల కుత్తమపరిచర్యాదులును విధిచోదితంబులైన యుత్తమధర్మంబు లయ్యె నివి యన్నియు నెఱింగి నీ వాకౌరవులకుఁ గా నిన్ని మాటలాడి ప్రతారణంబు సేసితివి కావున నే నింతగాఁ జెప్పుచుంటిఁ గాని వేఱొండు గాదని వెండియును. 444

తే. వర్ణధర్మాశ్రమాచార◆పాలనంబు, రాజులకు ముఖ్యధర్మమై ◆ ఱ్రాలుఁ గాన
దుష్టశిక్షణ మొనరించి ◆ శిష్టరక్ష, సేయఁ దగియుండ గా దని ◆ చెప్ప నగునె. 445

తే. అన్నిట సమర్థు లయ్యు వీ ◆ రంతపెద్ద, సవ్యఁ బోవక శాంతులై ◆ తారు భీము
నట్టకే నొడంబడఁ జేసి ◆ రట్టులేని, కూడు గుడువన తలఁచిరి ◆ కూడి వారి. 446

మ. తమపాలి చ్చినఁ బుచ్చుకొందు మనియే ◆ తా రున్నవా రీనరో
త్తము లట్టియెడ ధార్తరాష్ట్రులు కొలం◆తం జూతురే నవ్వు డా
లను గాకే మఱి సీమచే ల్లచటఁ ద◆ల్లంబోనివే యైన వం
శముమర్యాదఁ బురస్కరించి పెనఁగం ◆ జా వైన మేలే కదా. 447

క. ఎది గాక శాంతిఁ బొందుట, పొదలెడు నని యనినదానఁ ◆ బొసఁగునె కర్జం
బెద నింత తెలిసి యనఁ దగు, నెదియే నిటు లూర కనుట ◆ యిట నీ కగునే. 448

తరువోజ. జగతీశ్వరుండు ప్రజల నసుబుద్ధి ◆ సాఁకుచు ధర్మర◆క్షణము సేయంగ
నగు నవ్వు దస్యుబాధాదికమైన ◆ నది వాపుకొనుటకు ◆ నస్త్రశస్త్రేక
దగఁ జేసి రసురు లంధ్రాన రాజులకు ◆ దస్యుసంహారంబు ◆ ధర్మమై యొప్పెఁ
దగ వేది కౌరవుల్ ◆ ధర్మమ్ము చెడఁగఁ ◆ దలఁచిరి పాండవ◆ధనము హరింప. 449

తే. అగపడక యుండి ముచ్చిలి◆నట్టివాఁడు, నగపడి బలాత్కృతిగ ధన ◆ మపహరించు
నట్టివాఁడును నింద్యార్హు ◆ లకట ధార్తరాష్ట్రు లెట్టివారో కాన◆రాదె నీకు. 450

వ. గావల్గణీ! నీ విప్పుడు వీరికిం జెప్ప వచ్చినట్లు సకలజనసమక్షంబున నావచనంబుగ వారికిం గొన్ని ధర్మంబులు చెప్పి చూడు మని మఱియును. 451

శ్రీకృష్ణుఁడు ధార్తరాష్ట్రులతప్పు లుగ్గడించి చెప్పుట.

ఆ. మొదలికడమునఁ గొఱఁతె ◆ నుఱుకులై వారుగా, నిట్లు చేసి ◆ తెచ్చి ◆ రింతపట్టు
క్రొత్త లట్టి నీకుఁ ◆ గురురాజసదమల్లు, తాను గొడుకు వడిన◆దారివాఁడె. 452

ఆ. లేరె జూద మాడు ♦ వా రెట్టిచెట్టలో, కాని ద్రుపదరాజ ♦ కన్య నట్లు
వేవు రున్నసభకు ♦ వెస ముందలం బట్టి, యీడ్చి తెచ్చి రిట్టి ♦ దెచోటఁ గలదె.
చ. కుసరితెఱంగునం గరిత ♦ గయ్యెడునయ్యెడ భీష్మముఖ్యు ల
క్కురుజనులెల్ల సందుఁ గనుఁ ♦ గొంచు వసించిర కాని యొక్కఁడుం
హారహార పాపకృత్య మిది ♦ యం చన నించుక వ్రూన రట్టియీ
మరిత మొకప్పుడే నవనిఁ ♦ దోఁచినచందము వింటె సంజయా. 454
ఆ. దున్ననేనుఁ డవుడు ♦ దుష్టుఁడై చేసిన, చేఁత కెల్లవారు ♦ చేష్ట దక్కి
రతివయేన్పు లెల్లఁగు ♦ లాలించి మామయు, నోరు మెదపఁ డయ్యె ♦ నాగులఁ డయ్యె.
చ. విమరుఁ డాకంపు కా దనుచు ♦ విన్నని మోమునఁ బల్కుచున్న ను
న్మదు లగుధార్తరాష్ట్రులు వినం దలపోయక యున్నయప్పు డో
వ? తనుఁ దాన కాచికొని ♦ భర్తలమానముఁ గాచెఁ గానిచో
బ్రిదుకుమురయ్య మానసము ♦ పట్టిమెలంగెమున్నట్టివీ రయో. 456
ఆ. ఇట్టిమేటిధర్మ ♦ మెఱుఁగ వారల కుప, దేశ మీ వొనర్పఁ ♦ దివుర కిటకుఁ
దగుదు నను మ వచ్చి ♦ తత్త్వోపదేశంబు, చేయఁ బూని తెట్లు ♦ చెల్లునోయి. 457
వ. ఆకర్ణింపు మానమయంబునం గర్ణుండును. 458
ఆ. దాసి వైతి వీవు ♦ తన్వి నీపతు లోడి, రేది దిక్కు నీకు ♦ లేదు గాన
మఱియు నొక్కమగని ♦ మరగు మిం కేటికి, ననుచు నాడె సైఁప ♦ నగునె దాని.
క. అది హృదయశూల మగుచుం, జిదుముచు మర్మముల నెల్ల ♦ శ్వేతాశ్వునిలోఁ
గుమురుకొని యుండె దానికి, బదు లొనరుప కుండునట్టె ♦ పార్థుఁడు చెపుమా.
వ. అంతన పోక. 461
సీ. నారచీరలు గట్టి ♦ వీ రడవుల కేగు, తఱి దుస్ససేనుఁడు ♦ తఱియ వచ్చి
మండతిలలు మీరు ♦ చచ్చినట్టిరె పొండు, కడువడి నిడుమలఁ ♦ గుడువుఁ డనియె
జూదమాడెడునాఁడు ♦ వాదులాడుచు సౌబ, లుఁడు నిక్కృతిం జేసి ♦ యెడరు వేచి
కలహనంబులతోడ ♦ నలువురుతమ్ముల, నోడితి విఁక నాలి ♦ నొడ్డు మనియె
తే. నింక నెన్నని గల వెల్ల ♦ నీ వెఱుఁగవె, యిట్టివన్నియుఁ గనఁ గోప ♦ హేతువు లయి
వీరిమది నాటుకొని యుండెఁ ♦ బోరు గాని, మనికి గా దని దాన నే ♦ మదిఁ దలంతు.
మ. ఎది యెట్లైనను గోరి వీరి నట కే ♦ నే వచ్చి పొచ్చెంబు లే
నిదరిం బుద్ధులు సెప్పి కౌరవులు సం ♦ ధిం జేసికో రాఁగఁ జే
యుదు నుద్యోగము దాని కియ్యకొనిరే ♦ నుర్వీశ్వరు ల్వారి లా
పదకుం దప్పి సుఖంత్రు దాన నొదవుం ♦ భద్రంబు నా కెంతయుం. 463

క. నామాటలకు నొడంబడ, కేమేఁ గేరడము లాడి ◆ రే వారెల్లన్
భీమార్జునమార్గణముల, భూమిం దెగి పడిర యనుచు ◆ బుద్ధిం దెలియుమా. 464

క. ఆనాఁడు ధార్తరాష్ట్రుఁడు, గానక తమ్మాడిపట్టి ◆ కినోక్తు లనిన్
బూని విహరించుభీముఁడు, వానిని స్మరియించుఁ ట్టి ◆ వానిం జేయున్. 465

వ. మఱియును. 46t

తే. మహిని దుర్యోధనుఁడు మన్యు ◆ మయమహాద్రు
మమ్ము కర్ణుండు దాని స్కం ◆ ధమ్ము శకుని
పలవ దుశ్శాసనుఁడు పుష్ప ◆ ఫలసమృద్ధి
మూలము మనీషి ధృతరాష్ట్ర ◆ భూవిభుండు. 467

తే. మహిని ధర్మసుతుఁడు ధర్మ ◆ మయమహాద్రు
మమ్ము విజయుండు స్కంధమ్ము ◆ కొమ్మ భీముఁ
డెన్నఁ గవలు పుష్పఫలస ◆ మృద్ధి మొదలు
వఱలు నేనును బ్రహ్మము ◆ బ్రాహ్మణులును. 468

మ. వన మానాధృతరాష్ట్రుఁడుం దనయులున్ ◆ వ్యాఘ్రంబు లీపాండవుల్
వనహీనంబుగ వ్యాఘ్రముల్ నిలువ వా ◆ వ్యాఘ్రంబులన్ గాని దై
వనముం ద్రెంపఁబడున్ సుఖప్రవేశ మగుటన్ ◆ వ్యాఘ్రాన్వితస్థానమై
వనమున్ దద్వనరక్షితంబు లగుచున్ ◆ వ్యాఘ్రంబులున్ వర్ధిలున్. 469

తే. తీవ లాధార్తరాష్ట్రులు ◆ దివ్యపాద, పములు పాండుకుమారులు ◆ పాదపములఁ
బ్రాఁక కెప్పుడు తీఁగలు ◆ ప్రబల వట్లు, వీరి వారాశ్రయించియే ◆ తీరవలయు. 470

వ. వేయేల వినుము. 471

మ. తమపా లిచ్చినఁ దండ్రిఁ గొల్చుటకు లే ◆ దా పూని పై నెత్తివ
చ్చి మహాయుద్ధము సేఁతకున్ మనమునం ◆ జితించుచున్నారు వీ
రు మనం బైనగతిం బొనర్చుటకు వా ◆ రుం జూడ నా నాఁటిశాం
తముఁ గైకొం రిట నెల్లరుం దెగువ ను ◆ న్నా రంచు నెంచం దగున్. 472

ఆ. కార్యగతులఁ దెలియఁ ◆ గలిగి నాతోఁ జిన, యంతవట్టు నీకు ◆ నానతిచ్చి
నాఁడ నీకుఁ దోఁచి ◆ నవిధంబునం జేసి, కడఁగ వలయుఁ గార్య ◆ ఘటన కింక. 473

ధర్మజుండు ప్రయాణోన్ముఖుం డైనసంజయునితో వెండియుఁ బ్రసంగించుట.

వ. అని జనార్దనుండు పలికిన విని సంజయుం డజాతశత్రునిదిక్కు మొగంబై దేవా! నావచ్చినపని యయ్యెఁ బోయివచ్చెద నీకు మే లగుం గాక నామాటలం దనుచితం బున్న మన్నింతువు గాక యని జనార్దనభీమార్జుననకులసహదేవసాత్యకిచేకితానులం

క్రమంబున నామంత్రణంబు చేసి మీ రందఱు నన్ను సౌమ్యదృష్టిం జూడ ననుగ్ర
హింప వలయు నని ప్రయాణోన్ముఖుండై యున్నవానిం గని యుధిష్ఠిరుం డి ట్లనియె.

సీ.* స్వస్తి నీ కగుత మో • సంజయ. చనిరమ్ము, నీవు క్రొత్తవె మాకు • ని న్నెఱుఁగమె
మాకును వారికి • మధ్యస్థుఁడవు పరి,శుద్ధాత్ముఁడవు నీకుఁ • జొక్కు లేదు
మా క్షత్రియం బెద్ది • వాక్సంగ దలఁపవు, ఖ్యాతియశుండవు • దూత వైతి
పలుకుదు మృదువాక్య • ముల నెయ్యెడలఁ గాని, కఱకు లాడవు కోప • మెఱుఁగ వెప్డు
తే. డెవ్వరి నొవ్వఁ బలుకవు • హీనమతివి, కావు ధర్మార్థముల తెఱఁ • గీ వెఱుఁగుదు
విదురుఁ డొండె నీ వొండె గా • కొందవఁ డెవఁడు,నట్లు దౌత్యంబు నడపంగ • సిద్ధచరిత.

మ.† చిరరాత్రంబున కేను ని న్నిపుడు వీ • క్షింపంగ నై కౌతుక
స్ఫురణం బొందితి. మాధనంజయుని కిం • పుం గూర్చునెయ్యుండ వో
పురుషాగ్రేసర నీవు పోయి యచటం • బొల్పొందుభూదేవతా
వరులం గాంచి నమస్కరించి హితముల్ • వాక్రుమ్మ నామాఱుగన్. 476

తే. భిక్షులును బ్రహ్మచారులు • వృద్ధు లైన
వారి కెల్లను నానమ • స్కారములను
బలికి ధృతరాష్ట్రునిపురోహి • తులకు ఋత్వి
జులకు మ్రొక్కితి నని చెప్పు • మెలమి దోఁప. 477

సీ.‡ వేదంబులును ధను • ర్వేదంబు నెఱిఁగి చా,పార్యుఁ డౌమాగురు • వర్యు నెఱిఁగి
ధాత్రిపై గంధర్వ • పుత్రప్రతిముఁ డయి, పొలిచినమాగురు • పుత్రుఁ దెలిచి
మా కాదిగురు వయి • మహిమ మీఱినకృపు,పాదపద్మములకుఁ • బ్రణతి సేసి
శ్రుతియు శౌర్యంబును • ధృతియుఁ దపంబును,గలమాపితామహుఁ • గాంచి మ్రొక్కి
ఆ. మాకుఁ దండ్రిఁ బోని • లోకైకమాన్యుండు,వృద్ధసేవి యైన • వృద్ధరాజు
నడుగు లంటి మ్రొక్కి • యందఱకును నాదు,చేఁత గాఁగ వినతిఁ • జేయు మీవ.
తే. శత్రుఁడు మూర్ఖుఁడు మందుఁడు • జడుఁడు పాప,భీరహితుఁ డాంబికేయుని • పెద్దకొడుకు
వాని నడిగితి నని చెప్పి • వానితమ్ముఁ,డైనదుశ్శాసనుని తోడ • నాడు మొప్ప.

వ. మఱియుం గురుముఖ్యు లగుబాహ్లికసోమదత్తప్రభృతులకు నామ్రొక్కు చెల్లించి
నాకు భ్రాతృసదృశుం డైనభూరిశ్రవసునిఁ గుశలం బడిగి తక్కునుంగలపుత్రమిత్రకళ
త్రభ్రాతృవర్గంబుతోడను మంత్రిసామంత దౌవారిక జాంఘాలిక సేనానాయకగణకప్ర
ముఖపరికృతిపరిధానవర్గంబుతోడను నే నాడిన ట్లాడి యుచితంబు మెయి నుపచరించి

---

* చొక్కు = మోహము లేక పారవశ్యము. కఱకు = పరుషవచనము:

† చిరరాత్రము = చిరకాలము: ‡ తెలిచి = మ్రొక్కి,ప్రార్థించి.

దుర్యోధనున కాయోధనంబునకుం దోడుపడ వచ్చిన ప్రాచ్యప్రతీచ్యోదీచ్యదాక్షిణాత్యు లగుపార్వతీయాదు లైననానాదేశాధీశుల నెల్ల సంభావించి వారివారిరథిసారథ్యాది పరిజనంబుతో నావర్తనం బెట్టించుచుం గుశలం బడిగి యనంతరంబ. 480

ము. ‡కురుదేశంబున దేవతుల్యుం డగుచుం గొంకాటు లై ప్రాజ్ఞుం డై
దురగముం గట్టంగరాదు పాండవులకుం దుఃఖంబునుం బుట్టరా
దరులా వా రని పల్కునుత్తముఁడు వైశ్యాపుత్రుం డాతండు నా
కరయం దమ్ముఁడు హానిసేయునను కే నాశింతు నశ్రాంతమున్. 481

ఆ. జూద మాడునాఁడు చొప్పెఱుంగక యుండఁ, గేసినట్టివాఁడు చిత్రసేనుఁ
డతనికుశల మడిగి కితవాగ్రగణ్యుని, శకుని నడిగితి నని చదివి యంత. 482

క. తనతల భారత మంతయుఁ, గొని యుమ్ముం జంప నొంపఁ గోరుచు దుర్యో
ధనునిహితుం డగుకర్ణుని, వినుతించుచుఁ గుశల మడిగి వినిపింపు మటన్. 483

ము. కురురాజ్గులు సేయుచున్నపుడు మా కుం దల్లి యై తండ్రి యై
గురు వై మిత్రుఁడు నై యమాత్యుఁ డయి పెక్కుల్ సెప్పి శిక్షించుచున్
బరిరక్షించినబుద్ధిమద్విదురుని మా పాలింటిదైవంబు నై
ధరణిం బుట్టినవాని మావిదురునిన్ ధ్యానింతు నెల్లప్పుడున్. 484

క. నన్నెఱిఁగి నాకుఁ దల్లు ల,నన్నెఱిఁ గొన్నట్టివృద్ధనారుల కెల్లన్
విన్నపము చేసి పిల్లలఁ, గన్నమ్మల కెల్లఁ దెలుపఁ గడఁగుము మన్నన్. 485

వ. మఱియు నటం బ్రజావతు లగుకురుకులాంగనలు గుణోపపన్న లగుకన్నెలు లోనగు స్త్రీజనంబుల నెల్ల నడిగి దాసదాసీజనంబులు ననాథదుర్బలబధిరపంగ్వంధాదులు నామయగ్రస్తులు లోనగువారిం గాంచి యజాతశత్రుండు శత్రునిబర్హణంబు గావించి వచ్చి మి మ్మెల్లం దొల్లింటియ ట్లన్నపానాదు లిచ్చి పోషించు నని చెప్పి వీరు వా రని విచారింపక మఱియు నెవ్వరెవ్వరితో నె ట్లెట్లు చెప్పవలయునో య ట్లెల్లవారి తోడం జెప్పి మాయందు బద్ధానురాగు లై యుండున ట్లనుసంధానంబు గావించి.

క. పేరోలగంబునందున్, గౌరవులును దాను గూడి కార్యాసక్తిన్
దీరినతఱి మాయయ్యం, జేరి యనన్ వలయు నిట్లు సిద్ధార్థముగన్. 487

ధర్మజుఁడు ధృతరాష్ట్రాదులతోఁ జెప్పు మని చెప్పి సంజయు నంపి పుచ్చుట.

ఉ. నీకరుణాకటాక్షమున నెంజలి యింతయు లేక సౌఖ్యముం
గైకొని పాండవేయు లటఁ గ్రాలుచు నుండిరి శైశవంబునం

‡ వైశ్యాపుత్రుఁడు = యుయుత్సుఁడు.

దే కురురాజ్యమందు వసి◆యింపఁగఁ జేసియు నిప్డు దిగ్గతిన్
లోకముతోడిపాటుగను ◆ లోఁ దలపోయక యుంట పాడియే. 488

క. క్షీరోదన్యాయంబునఁ, గౌరవులున్ మేముఁ గలసి ◆ కదలక యున్నన్
వైరులకు నజేయుల మై, ధారుణి నొప్పుదుము గాదె ◆ ధర్మజ్ఞనిధీ. 489

వ. అని నామాటగాఁ జెప్పి యప్పు డక్కురుపితామహునిదిక్కు మొగంబై మన్నామ
సంకీర్తనంబు సేయుచు నభివాదనం బాచరించి. 490

ఉ. శ. తనువంశసంతతి పరా◆క్రాంతి వహింపఁగ నున్నయప్పు డీ
వెంతయు నుద్ధరించితి వ◆హీనమతిం గొని యిప్డు దిగ్గతిన్
భ్రాఁతికి నైచెడం దలఁచు◆పౌత్రుల కెల్లను బోం దొసర్చి నీ
సంతతకీర్తి లోకమునఁ ◆ జాటఁగఁ జూడవె వంశవర్ధనా. 491

క. అని సంభాషించుచు స్వజనసమ్మతుఁ డైనవిదురు◆చక్కిం గని పో
రనిచందం బొనగూరఁ, బొనరింపం బలుకు మనుచు ◆ బోధింపు మొగిన్. 492

వ. అంతం గౌరవపరివేష్టితుండై యున్నదుర్యోధనుం జూచి. 493

సీ. నీకుమహాబల◆చే కల దట్లైన, ధర్మబలం బందుఁ ◆ దగిలి యుండు
నీమదిఁ గాల్చుచు ◆ నీ కరి యై కామ,మే యుండె నెంతకు◆నేని చాలి
బలహీనుఁ డగు బల◆వంతుఁడై బలవంతుఁ, డగు బలహీనుఁడై ◆ జగతియందు
నగుఁ బండితుఁడు మూర్ఖుఁ ◆ డతఁడు పండితుఁ డగు, దైవంబు చెయిదికి◆దప్ప గలదె
తే. కాన బలవంతుఁడ నటంచు ◆ గరువ మొందఁ, బోకు మక్కడఁ గలఁడులో◆కైకవీరుఁ
డైన శ్రీకృష్ణభగవానుఁ ◆ డతనిప్రాపు, వారికిం బెద్దబల మని ◆ పలుకవలయు. 494

వ. మఱియును. 495

సీ. పాంచాలి సభ కీడ్చు ◆ కొంచక తెచ్చిన,యపరాధమును సైఁచి◆నట్టివారు
సహధర్మిణిం బట్టి ◆ సభ్యులు గన నీడ్చి,నట్టియొగ్గు సహించి◆నట్టివారు
సతి మానభంగంబు ◆ సలుపఁ బుట్టం బొల్చ, నైనతప్పు క్షమించి◆నట్టివారు
కులకాంతఁ గని తన◆కురు వెక్కఁ గనుసన్న, నెట్టినచెడు గోర్చి◆నట్టివారు
తే. మఱియు నెన్నేనిబన్నముల్ ◆ తెఱుఁగకుండఁ
దమకుఁ గావించినం గడు ◆ ధైర్యమునను
ధార్తరాష్ట్రుల హింసింపఁ ◆ దలఁపనట్టి
వారు పాండవు లోరిమి ◆ వారితోడవు. 496

చ. అడవులఁ గొండలం బడియు ◆ నాకు లలంబులు భోజనంబుగాఁ
గడు వడిఁ గస్తి కై తమరు ◆ కైవడి గల్గినవార యయ్యు నో

ర్పడఁ గాని పాండురాజసుతు ♦ లిమ్మని యివ్వను వారిసొత్తు వా
రమగుచు నుండి రాన విడ ♦ నొఁ బరవిత్తమునందు నీకికన్. 496

ఆ. అట్లు కాకయున్న ♦ నగుఁ జేటు నీకెగఁ, బొందు పొసఁగి యుండెఁ ♦ బోలు ననుచుఁ
దలఁచి సంధిఁ గోరు ♦ నాకోరికలను సాము, పాలొసంగు మట్లు ♦ చాలు నున్న. 479

వ. ఇంద్రప్రస్థంబును గుశస్థలంబును వృకస్థలంబును మాకందియు వారణావతంబు
ననునేను గ్రామంబులు మాకైదుగురకు నిచ్చిన నిమ్ముగాని ప్రశాంతిం గాని యుండ
మని సర్వజనసమ్మతం బట్లు సేసితేని కురుపాండవపక్షముల వారి సమస్తయోధవీరు
లెల్ల నెల్లమట్టాలఁ గూడి పగసరికరు మృత్యుంబున దరిని సర్పాను గ్రుద్ధను సకల
గాకుండెడు సుఖంబునందం బాగంగను నాయుద్ధి నట్లు కాదేని యుద్ధంబు
సిద్ధం బగు నిజముంబు మాకు సిద్ధాంతంబని మామనోరథమునిట్లు జెప్పుమని
చెప్పి యుచితప్రకారంబున నంపుచ్చిన నతం డస్తినాపురంబునకుఁ జనిరా
నని చెప్పిన నైమిశారణ్యవాసు లగ్గోపికృతాంతంబు సెప్పు మని సూతు
నడుగుటయును. 498

ఆశ్వాసాంతము.

ఉ. భూరిధనంబు మాకగును ♦ భూతలనాథుల నుం దొగిన్ దురా
చారము లాచరించుచు న♦సజ్జనులం గొని యుండు నాజమీన్
దారుల దారిఁ బోక పర♦ధర్మరతుం డగుచు న్వాసిఁ గాంచుమా
భూరమణుండు నిరంతరముఁ ♦ బోల్చినఁగ వేఁడెద విశ్వవల్లభా. 499

గద్యము.

ఇది శ్రీమదధునాతనోభయకవిమిత్ర వేంకటయజ్వాగ్రపుత్ర
సమారాధితవిబుధరాజ శ్రీపాదకృష్ణమూర్తికవిరాజ
ప్రణీతంబయిన శ్రీకృష్ణభారతంబునం దుద్యోగ
పర్వంబునఁ బ్రథమాశ్వాసము

శ్రీ. శ్రీ. శ్రీ.



శ్రీ

బాలా త్రిపురసుందర్యై నమః.

శ్రీకృష్ణభారతము

ఉద్యోగపర్వము — ద్వితీయాశ్వాసము.



విజ్ఞానానందన
మావృతహృత్పద్ముఁ డగుచు • నలరొందుజనుం
డేవాఁ డైన మహాత్ముఁ
డై వెలయుంగాఁ జేయువిష్ణు•పాధిపుఁ దలఁతున్. 1

ఉపప్లావ్యంబునుండి సంజయుండు వచ్చి ధృతరాష్ట్రుం దర్శించుట.

వ. అక్కథకుండు శౌనకాదిమహామునుల కిట్లనియె నట్లు సంజయుండు పాండవుల
వీడ్కొని పవనజవనాశ్వంబులం బూన్చినరథం బెక్కి యతిత్వరితగమనంబునం
బ్రొద్దు గ్రుంకునంతకు దంతిపురంబునకుం బోయి పోయినపోకన రాజభవనంబు
దఱియం జని దౌవారికునివలన ధృతరాష్ట్రునకుం దనరాక యెఱింగించి తదనుమతం
బున నంతఃపురప్రవేశంబు చేసి వైచిత్ర్యవీర్యుం గాంచి మ్రొక్కుఁ గేలు ఫాలంబునం
గీలించి యి ట్లనియె. 2

ఉ. సంజయుఁడన్ బృథాసుతుల•చక్కటికిం జని వచ్చినాఁడ నేఁ
బ్రాంజలినై భవత్పదము•లంటి నమస్కృతి సేయుచుంటి నం
చుం జని మ్రొక్కె ధర్మజుఁడు•సోదరులున్ సుఖమున్నవారు భ
క్తిం జెలువారి సేమ మడిగెన్ నిను ధర్మసుతుండు సమ్మతిన్. 3

తే. మఱియు నీపుత్త్రపౌత్త్రుల•మంత్రివరుల,బంధుమిత్త్రాదులను వేడ్క•ప్రబల వేఱు
వేఱఁ బేర్కొని యనురాగ•విధము దోఁప, సేమ మారసె సద్గుణ•సేవధి యయి. 4

వ. అనిన నభినందించుచు నాంబికేయుండు సంజయున కి ట్లనియె. 5

తే. సేమమే ధర్మసూతి క•నామయంబె, తదనుజన్ముల కెల్ల బాం•ధవులు సుతులు
సఖులు భృత్యు లమాత్యులు•సుఖులె చెప్పు,మనుడు సంజయుఁ డి ట్లను•నతని తోడ.

సంజయుండు పాండవులవృత్తాంతం బెఱింగించుట.

ఉ. వారలు నీదుపేర్మిమెయి ♦ వారనికూర్మియు సౌఖ్య మొంది యు
న్నార మటంచుఁ జెప్పు మని ♦ నా కటఁ జెప్పిరి రాజతల్లజా
వారలలోన నగ్రజుఁడు ♦ వన్నియు వాసియుఁ గన్నవాఁడు వా
చారమణుండు ధర్మ మది ♦ చక్కనివర్మము చుమ్ము వానికిన్. 7

చ. చదివినవాఁడు వేదములు ♦ శాస్త్రము లన్నియు నాన్యశంస్యమే
వదలనిధర్మ మార్గనికి ♦ వంశవిభూషణుఁ డాప్తబాంధవుం
డుదితయశుండు శీలము ♦ నొప్పినవాఁడు నొప్పుసేవి ధ
ర్మదమున వానిబుద్ధి యుపరాధ్యము కాదు వింటివె చెప్పితిన్. 8

తే. కనకకాంతాదిభోగముల్ ♦ కావు ధర్మ,వృత్తులు మనస్వి యగువాని ♦ కెట్టిమొదల
ధర్మహీనసుఖం బది ♦ తవిలి తేనె, దుఃఖము దలంచి వానికిఁ ♦ దొలఁగి యుండు. 9

తే. నీతము పరప్రయుక్తమై ♦ నెఱి గనంగఁ
గోరుకొనుచుండుపురుషుండు ♦ దారనంగఁ
బొందుపడఁ గూర్చ నగునో యు ♦ బొమ్మ నెఱిఁగెఁ
బోలఁ బోఁ డని ప్రోడమై ♦ బుద్ధిఁ దలఁచి. 10

ఉ. దైవబలంబ పెద్ద యని ♦ తాను మనుష్యబలంబునం దొకిం
తే వగ సేయకే వెటు నుందిం దలపోసి నట్లు పోవఁగా
భావము నేసి పుణ్యమును ♦ బాపము నీవయిఁ బెట్టి యుండె నా
దేవసముండు కూన మహి ♦ తెలిచి సతీసుతుల్ దెలిచి పాపమున్. 11

చ. కొడుకు కొడుకు పెద్దకొండ యని ♦ కోరిక సేయుచుఁ దద్వశంబునన్
బడి నిజకర్మ మెంతయును ♦ బాపము తెంబని యెల్లలోకము
ల్కడుసవడి నింద సేయు నని ♦ లక్ష్యము సేయక తొల్లి యిప్పుడున్
జడుఁడ వహించి దుష్క్రియల ♦ దక్కఁ గలి వో మతి సేయు దక్కటా. 12

తే. నీచుఁడును దుష్కులజుఁడును ♦ నీతిబాహ్యుఁ
డగుజనుఁడు చెడుం దెప్పుల ♦ నాచరించి
ఘనుఁడు సత్కులజుఁడును ♦ మనీషి
యగుజనుం డొప్పు నొప్పుల ♦ నాచరించి. 13

క. నీమేలుఁ గోరుమిత్త్రము, లామంత్రులు పాండుసుతుల ♦ నారయ నున్నం
దా మించి వచ్చునం డిఁక, వారంటులు నరవరనినయ మై తెకటా. 14

చ. ఖలు లగుమంత్రికర్త లొక • కాలమునాఁటికి మానినట్టుగాఁ
జలమున నీకుఁ జెక్కులను • సంతసచేసి వచించుచుందు ర
మ్మలఁతువ నీవునుం దొలఁగి • మించఁ బొసర్తువు దానఁ జేసి నీ
కులము సమస్తముం జెడిమ • కొందువు వింటివుగాత యెవ్వలన్. 15

చ. ఎది యెటు వచ్చుఁ జూత మని • యెంచి సుజాతివిరోధి వైరముం
వదలి జగింబుల గలుగు • వారలు నీవయి నింద మోపుచుం
తిదనుక నిట్లు శాంతుఁ డయి • తాఁ గనుపట్టుచునుండు నవ్వలన్
బ్రదుకులకేల గాక భవ • వియుల కిచ్చెదు నూర్ధ్వలోకమున్. 16

సంజయుఁడు ధృతరాష్ట్రునకుం దగునట్లు బోధించుట.

క. అలుగఁడు ధర్మజుఁ డింతకు, నలిగిన నాతని కసాధ్య • మనునది గలదే
తెలియుమె నరుఁ డీమువ్వేల్పులతోఁ జూచి రాఁడె • భువ మగ్గింపన్. 17

క. మనుజుఁడు వాని జయించెద, నని తలఁచుట వెఱ్ఱి కాదె • యకట కటా నీ
తనయులు నీవును నయ్యెది, గనఁ జాలమి కాలగతియు • కా కొకఁ డగునే. 18

వ. తొల్లి బలి యనురాజు కర్మకృతమ్ములైన గుణంబులును నిత్యములై ప్రవర్తిల్లు
భావాభావములునుం దలకించి యందులకుఁ బొరింబుఁ దెలియఁ జాలక శుభాశుభ
ఫలానుభవంబునకుఁ గాలమే కారణ మని నిర్ణయించెం గావునఁ జక్షురాదీంద్రి
యము లెల్లఁ దృష్టాక్షయం బైనఁగాని తనియవగుటం జేసి జనుండు దానిం దొలుత
జయించుటకుం బ్రయత్నింప వలయు నని మఱియును. 19

తరళము. జనునికర్మవశంబునం భువి • సంభవించు ఫలంబు నాఁ
జనదు తల్లియుఁ దండ్రి చేసిన • చాన్సునం బ్రభవించి భో
జనమునం దగ వృద్ధిఁ బొంది ప్రశంస కెక్కు జనుండు తాఁ
గాని శుభాశుభకర్మజాలము • గొంచెమేని యెఱుంగవో. 20

చ. చెడుగఁడ వీవు నీకొడుకు • చేసినచేఁతలు లోక మెల్ల నొ
ప్పెడునవి కావ వన్నియును • వీనులఁ గా దని యొక్కనాఁటికే
నుడువ నుపేక్షచేసి తది • యోయి మహీశ! వని న్మహాగ్ని నా
విడువక కాల్చెవుచ్చెడిని • వెంటఁ దగుల్కొని నీప్రజావలిన్. 21

తే. కడుపునం గన్న మోహంబు • కతనఁ గొడుకు, కొడుకులకు నీవు తోడ్పాటు • సేయుకతన
నిట్లు కర్మవిపాకమై • యింత వచ్చె, నెంత వచ్చునో యింకమీఁద • నెవని కెఱుక.

తే. ఆప్తులం జేరఁ దీయక • నాప్తులైన, వారిఁ జేరిచి తద్వాక్య • వర్తనమున
నీ వెనంగెడుకతమున • నెల్లప్రజల, నేలుకొనఁ జాల వని చెప్పు • టెంత యొప్పు. 23

ఉ. అని మఱియుం బలుంకు వసుధాధిప! నాకు ననుజ్ఞ యిమ్ము పె
ద్దసడ రథావధూతమయి ♦ తద్దయు నొచ్చెను దేహ మెల్ల నేఁ
జని శయనించి రేపకడ ♦ సర్వజనుల్ విన వచ్చి చెప్పెదన్
జనసుతుఁ డైన ధర్మజుసందేశ మ దెల్ల సవిస్తరంబుగన్. 24

క. నావుడు ధృతరాష్ట్రుం డను, నీ విప్పటి కింటి కేగి ♦ నిద్రాసక్తిం
బోవిడిచి రేయి రేపే, రావలయు నటంచు నాజ్ఞ ♦ రాఁ జేయుటయున్. 25

వ. సంజయుండును సముచితప్రకారంబున విచిత్రవీర్యాత్మజు వీడ్కొని నిజనివాసంబునకుం జనియె నంత నమ్మహీకాంతుండును దౌవారికునిం బిలిచి విదురుం దోడితె మ్మనిన నతం డట్ల చేయుటయు నవ్విదురుం డంతఃపురంబునం జింతాక్రాంతచిత్తుం డై యున్నరాజుం గాంచి నమస్కరించి నేను విదురుండ నిదేశంబునం జేసి వచ్చితి ననిన నతం డతని సత్కారాదరంబునం గూర్చి యుత్తికనయొద్దం బెట్టుకొని యిట్లనియె.

ప్రజాగరపర్వము.

ఆ. సంజయుం డజాత ♦ శత్రునికడనుండి, వచ్చె నిపుడు వాని ♦ వార్త కొంత
యేని దూఱనాడి ♦ యేగె రేపటఁ, బడి నను విలు తెలుపు ♦ వాఁడ ననుచు. 27

ఆ. ఎట్టిపలుకు లెట్టి ♦ సేమాట చెప్పెనో, యెట్లు ధర్మసూతి ♦ హృదయ మగునొ
తెలియఁబడనిదానఁ ♦ గలఁగె నాచిత్తము, కాలుచుట్టి చయ్యెఁ ♦ గాచు మెల్ల. 28

క. మలఁగదు కనుఁగవ నిద్రకు, సలు వెల్లన్ వేఁకి వొడమె ♦ నిలువఁగ నోపన్
గలయూపు తెలిపి శాంతిన్, మొలపింపవె ప్రకృతి నసు ♦ ములు పొలుపొందన్. 29

వ. అనుడు విదురుండు. 30

తే. బలము గలవాఁడు పైనెత్తి ♦ వచ్చినపుడు, బలవిహీనుఁడు ధనముఁ గో ♦ ల్పడినవాఁడు
దొంగిలింపఁగ వేచిన ♦ దొంగ కాముకుఁడు ప్రజాగరమున బాధ ♦ పడుదు రెపుడు. 31

క. ఈదోషంబులలో నీ, కేదేని యొకండు దాఁకె ♦ నేమో కాదే
నో దేవ పరులధనమున్, గాదనక హరించుతలఁపు ♦ గలిగెనొ చెపుమా. 32

తే. అనుటయుం బీతు గుడుచుచు ♦ నాంబికేయుఁ
డనియె మాయన్వవాయమం ♦ దైతి నీవు
ప్రాజ్ఞుఁడవు నీయెఱుఁగనిధ ♦ ర్మంబు లేదు
విదుర! నీనోట మేల్మాట ♦ వినఁగఁ దలఁతు. 33

వ. అనిన విదురుం డిట్లనియె. 34

ఉ. నీమొయినీడఁ గాంచి మది ♦ నివ్వ తలంకెదు గాక ధర్మజుం
డేమియుఁ గీడుపాటునకు ♦ నెంచఁడు నెంచెదు ధర్మమార్గమున్

నోము నతండు ముజ్జగము♦నుం గొని యేలఁగఁ జాలులక్ష్మి
శ్రీమహితుండు దా నలఁతి♦చెయ్వులఁ జేయఁగఁ బోవునట్టిఁడే. 35
ఉ. ఈ వొకతండెక్కి నంచు మది ♦ నెంచి గురుత్వముఁ జేసియో యహిం
సావ్రత మైనభావము బొ♦నంగుటనో కరుణారసాప్తినో
నీవు వివేకముం విడిచి ♦ నిచ్చలు చేసినతప్పు లన్నియుం
బోవఁగ నోర్చి క్లేశమునఁ ♦ బొంకె నరుం డొకఁ డాటివాఁడొకో. 36
ఆ. దుస్ససేనుమీఁద ♦ దుర్యోధనునిమీఁద, సుబలసూనుమీఁద ♦ సూతసుతుని
మీఁద రాజ్యభార ♦ మూఁదటఁ గడిసిరిం, దోఁగ నెంతు విల్లు ♦ సాగు నెట్లు. 37

విదురుండు వచ్చి ధృతరాష్ట్రునకు నీతిఁ జెప్పుట.

సీ. ఆత్మవిజ్ఞానంబు ♦ నారంభము తితిక్ష, ధర్మనిత్యతయును ♦ దవులువాఁడు
శ్రద్ధధానుండై ప్ర♦శస్తముల్ గైకొని, నిందితంబులు విడి ♦ నెగడువాఁడు
స్తంభహర్షక్రోధ♦దర్పమానావమానాదుల కవశుఁడై ♦ యలరువాఁడు
నిజమంత్రకృత్యముల్ ♦ ప్రజల కెఱుఁగనీ, కాస్తిక్యబుద్ధియై ♦ నైనవాఁడు
తే. మఱియు శీతోష్ణములకును ♦ మానస్ప్రమాని, కాములకుఁ గాక సంసార♦మందు నుండి
ధర్మవర్మంబు విడువక ♦ దనరువాఁడు, పండితోత్తముఁ డని యెన్నఁ♦బడు మహీశ.
వ. మఱియు నిజశక్తికిం దగునట్లు కార్యం బెంచి చేయువాఁడును శీఘ్రస్ఫురణంబు గలిగి
చిరవిచారంబు సేయువాఁడును బరోపకారార్థం బర్థంబు నొందువాఁడును గానిదాని
కాశింపక నష్టంబునకు వగవక యాపదలకు మోహంబు నొందక సంచరించువాఁడును
గార్యంబునకుం బూని నడుమ దానిం దెగనాడక వశ్యేంద్రియుండై యుండువాఁడును
గాలం బెవ్వఁడును వృథ సేయక పుణ్యకర్మరతుండై మానావమానంబులకు హర్ష
తాపంబులం బొందక గంగాహ్రదంబువలె నిర్మలం బైనచిత్తంబు గలిగి సర్వభూతత
త్త్వజ్ఞుండై యుపాయం బెఱింగి మెలంగువాఁడును బ్రహృష్టవాక్యుండును బ్రతిభయు వక్తృ
త్వంబునుం గలిగి యసంభిన్నార్యమర్యాదుండై ప్రవర్తించువాఁడును బండితోత్తముం
డని వెండియును. 39
సీ. అశ్రుతుండును పరార్థ♦హరణాభిలాషుండు, సతతమిథ్యావాది ♦ సాధుదూరుఁ
డర్థకర్మాచర♦ణాసక్తచిత్తుండు, బలవద్విరోధన ♦ పాదకుండు
మిత్రవిద్వేషి యమి♦త్రమిత్రుండు దుష్ట, కార్యరతుండు న♦నార్యచరితుఁ
డైహికాశాకలనాంచితమతి హవ్య, కవ్యవిముఖుఁ డజ్ఞ♦గణసఖుండు
తే. స్వీయధర్మంబు విడి పర♦కీయధర్మ
మాచరించువాఁడు మిత్రార్థహర్త

గ్రామ్యధర్మప్రియుండు సం॰గ్రామరతుఁడు
మూఢు లని యున్నఁబడుచుండ్రు ॰ పుడమియందు. 40

వ. మఱియు రమ్మనక వచ్చువాఁడును బిలువక పలుకువాఁడును విశ్వసింపరాని వాని విశ్వసించువాఁడును శిక్షింపఁ దగనివారిఁ శిక్షించువాఁడును క్షుద్రులం గొలుచు వాఁడును దోషంబునం బ్రవర్తించి పరులఁ జెఱచుకొనినవాఁడును ధర్మార్థపరివర్జితుండై తనబలం బెఱుంగక యలభ్యార్థంబు లర్థించువాఁడును విద్యాధనాతిశయంబునఁ బరుల దూషించువాఁడును సంపన్నాన్న మేరికిం బెట్టక తా నొక్కండ నుక్కుచు దివ్యవస్త్రాదులం గట్టి తనసుఖంబ చూచుకొనువాఁడును మూఢుం డని వెండియును. 41

క. ఒక్కఁడు పాపము చేసినఁ, బెక్కండ్రు ఫలము ననుభ॰వించెద రిలపై
నొక్కఁడ కర్తకు భోక్తకుఁ, దక్కినయట్టియుండు నిట్లు ॰ తత్త్వజ్ఞులకున్. 42

క. ఉరుతరవిద్యయు ధనమును, బరమైశ్వర్యంబు గొంగ ॰ పడసియుఁ డయ్యున్
గరువము నొందనివాఁడే, పురుషుం డుత్తముఁ డనంగఁ ॰ బొగడొందు నిలన్. 42

తే. మేటివిలుకాఁడు విడిచిన॰మెఱుఁగుబాణ, మొకనిఁ జంపినఁ జంపు లే॰కున్న లేదు
బుద్ధిమంతుఁ డొనర్చిన॰బుద్ధిబలము, శత్రురాజును వానిరా॰జ్యమును గూల్చు. 44

తే.*ఒంటి రెంటిని దెలిసి మూఁ॰డింటి నాలు,గింట వశమందఁ జేసి యే॰నింటి గెలిచి
యాఱిటి నెఱింగి యేడింటి॰నవలఁ ద్రోచి,మెలఁగువాఁడు సుఖించు భూ॰తలమునందు.

క.‡విషరస మొక్కనిఁ జంపును, విషశస్త్రమువోలె మంత్ర॰విప్లవ మైనన్
విషయము మయి గూల్చుఁ బ్రజతో, విషయాధీశ్వరునితోడ ॰ విషయం బెల్లన్. 46

క. ఒక్కనికిఁ దగదు కార్యము,చక్కటిఁ బోవుటయుఁ బాట॰సారి యగుటయున్
మెక్కుటయున్ మధురములం, బెక్కురు నిద్రించియుండ ॰ మేలుకొనుటయున్. 47

క. మున్నీట నావవోలె స,ముర్నతిఁ గొని స్వర్గసౌధ॰మున కెక్కన్ మెట్టై
యున్నంగఁబడినసత్యము, కన్నన్ వేఱొండు గుణము ॰ కానఁబడ దెచటన్. 48

చ. క్షమ పరమోత్తమార్థ మది ॰ శక్తు లశక్తులు భూషణంబుగా
నమరుచుకోఁ దగున్ క్షమ గ॰లట్టిజనుం గని లోకు లెల్లఁ జా
లమిఁ దగిలింతు రైనను దఁ॰లఁపఁగ రా దది తప్పు గాఁగ నా
క్షమ యనుఖడ్గముం గొనిన ॰ సర్వము వశ్యము వాని కెంతయున్. 49

---

* 1 బుద్ధి, 2 పాపపుణ్యములు, 3 శత్రుమిత్రబాంధవులు, 4 సామదానభేదదండములు, 5 జ్ఞానేంద్రియములు, 6 సంధివిగ్రహయానాసనద్వైధీభావసమాశ్రయములు, 7 ద్యూతస్త్రీముఖ[illegible]వ్యసనములు; ‡ విషయము = దేశము.

సీ. తీక్ష్ణవహ్ని నిస్తృణ మగు • దేశమందుఁ, బడి యుపశమించునగిదిఁ గో • పవహ్ని పూర్ణుఁ
డగుచు క్షమ లేనిమనుజుఁ డి • జ్జగమునందు, దోషభూయిష్ఠుఁ డై చనుఁ • దుష్టి చెడఁగ.

తే. ధర్మమే మహాశ్రేష్ఠ మై • దనరు క్షమయె, యుత్తమం బగుశాంతియై • యొప్పు విద్య
యే పరమతృప్తి యై తగు • నింక నహింస, యే సుఖావహ మై యొప్పు • నెల్లనాఁడు.

క. ‡పాములు విలేశయములఁ బలె, నీ [illegible] యుద్ధంబు సేయ • నెంచనిరాజున్
సేమ[illegible] దేశ దిరుగని, భూమిసురున్ మ్రింగ నెంచు • భూమియె తెలియన్. 52

క. [illegible] లాడక [illegible], [illegible] తెరువు ప్రాణి • [illegible] బుష్టిం
బొ[illegible]చు మన సుండెడు, పురుషుం డుత్తముఁ డనఁగ • బొలుచు ధరిత్రిన్. 53

క. *[illegible] బడి [illegible] • నోరు[illegible], [illegible] బడినవారిఁ • గోర[illegible]
వీ రిరువు రెన్న • నిశ్చయింపఁగ నై న, [illegible] బుధులు • నలికి రెంచఁగ 54

క. కోరిక గలసిద్ధుఁ డధి, కారసు లే కోరు[illegible] • గలస్పృహు[illegible]
వీ రిరువ్వరు దేహాం[illegible], గారి చెపుకట్టికంట • కము లగుదు రిలన్. 55

తే. గేస్తు వయ్యు విరాగంభుఁ • డై స్తిమితతఁ, గలజనుండును భిక్షువై • కార్యపరతఁ
గడఁగి [illegible] ని • స్పృహమి చేస్మిఁ, గనఁ దలంచరు విపరీత • కర్మకముల. 56

క. చెల్లియు క్షమయింవెను ప్రభు, వల్లుఁడు దరిద్రుఁ డయ్యు • దాతయుఁ డై
పెల్లిచ్చునట్టి వురుషులు, దెల్లముగా నమరు లగుచుఁ • దివురుదు రధిపా. 57

క. న్యాయమాగతవిత్తమున క, పాయంబులు రెండు గలవు • పాత్రము [illegible]
వేయమియు నపాత్రమునకుఁ, జేయుటయు ననఁగ లోక • సిద్ధిత మగుచున్. 58

తే. †దాన మింతయుఁ జేయని • ధనికుఁ దపము, చేయకున్న దరిద్రుని • జేద్పడంగఁ
గుతికకుఁ గండశిలఁ గట్టి • యతలవారి, పూరమునఁ బాఱవేయంగఁ • బోలుఁ గాదె.

తే. తపసియై యోగముక్తుఁ డై • తనరువాఁడు
వ్యథనముఖమున నిహతుఁ డై • పడినవాఁడు
సూర్యమండలభేదు లై • సొంపు మీఱి
బ్రహ్మాదిలోకంబులఁ దూఁగి • మిసిమిఁ గంద్రు. 60

సీ. ఉత్తమాధమమధ్య • మోపాయములమూఁడు, విధము లై కర్మము • లెల్లయు చుండుఁ
బురుషులు నిజకర్మ • ములఁ ముత్తెఱఁగు లుత్త, మాధమమధ్యమా • ఖ్యలఁ దలిర్చి

‡ విలేశయములు = ఎలుకలు;

* లోకములో నితరులు కామించినవారిని కామించినకామితులను పూజించినవారినే పూజించుపురుషులను బరులనమ్మకమునకుఁ బాత్రమైనవా రగుదు రని తాత్పర్యము; అనఁగాఁ బదుగురు మెచ్చినవారినే మెచ్చుచుండువా రనుట;   † చేద్పఁడు = బాధకుడు.

దానజయంబును ♦ దనయులు భార్యయు, మనుజునకు న్మేటి♦ధనము సువ్వె
పరదారపరధన♦హరణంబులును సుహృద్రుల వీడుటయుఁ బెద్ద♦దోషము లగు

తే. నరకమునకు ద్వారంబులై ♦ నాసిరిల్లఁ, జేయు దక్షంబు లని చెప్ప♦నై యొనంగుఁ
గామమును గ్రోధలోభము ♦ ల్గాస హాని,మూఁటిని విడనాడినఁ ♦ బురుషుఁ డొప్పు.

తే. భక్తి గలవాని భజియింప ♦ నమ్మువాని, నేను నీవాఁడ ననువాని ♦ నగులు పుట్టి
నప్పుడైనను విడనాడ ♦ నొప్పదెట్టి,వారికే నను చెప్పిరి ♦ పూర్వబుధులు. 62

క. వరదానమ్మును రాజ్యము, వరపుత్త్రోత్పత్తి యనఁగ ♦ వఱలెడుమూఁడున్
శరణాగతశత్రు మోక్షణ, మరయం గావించుదాని ♦ కగును సమములై 63

చ.* అలసుఁడు దీర్ఘసూత్రుఁడును ♦ నల్పమనీషుఁడు చారణుండు నాఁ
బొలిచినవీరితో నెపుడుఁ ♦ బోలదు మంత్రము సేయ నేఁకిం
గలిమి గలట్టిగే స్తరముఁ♦గాఁ దగు వృద్ధగుజ్ఞాతి నిస్వుఁ డౌ
చెలి ననపత్య యౌ భగిని ♦ జేర్పడి పోనఁగ నాకులీనునిన్. 64

చ. అడిగినవిజ్ఞరేంద్రునకు ♦ నానతి యిచ్చె గురుండు తొల్లి యే
ర్పడ విను బుద్ధిమంతు లగు♦వారిప్రభావముఁ వేదవిద్యలం
బడసినవారిసద్వినయ♦భావము వేల్పులచిత్తవృత్తియున్
నడచెముఁ బాపకర్మలవి♦నాశము నాశుఫలప్రదంబులై. 65

క. మానాగ్నిహోత్రతంత్రము, మానాధ్యయనంబు మాన♦మౌనము మఱియున్
మానాధ్వరంబు సువిధిం, గానంబడి యభయ మవిధి ♦ గా భయ మొసఁగున్. 66

క. తల్లియుఁ దండ్రియు నగ్నియు, నల్లఁ డితాత్మయును గురువుఁ ♦ జర్చింపంగాఁ
నెల్లెడఁ బంచాగ్ను లనం, జెల్లుదు రర్చింప నగుచు ♦ క్షితితలమునందున్. 67

సీ. దేవతాతిథిపితృ♦దేవమనుష్యభిక్షుకులఁ బూజించి♦చో ననఘు
తన వెంబడిన్ మిత్త్రు♦లు నమిత్త్రులును మధ్యముఁ లుపజీవు లుపజీ♦వ్యులు నెసఁగుదు
రింద్రియంబులలోన ♦నెది పోయినన్ బోవు, జనుప్రజ్ఞ తిత్తిలో♦దలమునట్లు
భయము నిద్రయును దం♦ద్రియుఁ గ్రోధ మాలస్య,మును దీర్ఘసూత్రత♦యనఁగనారు

ఆ. దోషములును భూతి♦తో జగంబున నుండుఁ, బాదలఁ దలఁచినట్టి♦పురుషవరుఁడు
వినుము దగు నటంచు ♦ నుడివిరి పెద్దలై, పేరు పొందినట్టి♦వార లెల్ల. 68

మ. అనధీయానుని బుత్త్విజున్ దెలుప లే♦నాచార్యు నెల్లప్పుడున్
మనుపం జాలనిరాజు నప్రియములన్ ♦ భాషించుభార్యన్ బడిన్

* దీర్ఘసూత్రుఁడు = ఎక్కువగా సాలోచించువాఁడు; చారణుఁడు = బట్టువాఁడు లేక సంచారకుఁడు.

వనముం గోరెడునాపితృ న్నగరముఁ గామించుగోపాలుని
గని వీడం దగు నబ్ధి భిన్న మగునౌకం బోలె లీలాగతిన్. 69

క. క్షమ ధృతి యనసూయయు సత్య మనాలస్యంబు దాన మనునీయాఱున్
దమ కెంత లైనఁ గానీ, బ్రిమసియుఁ బురుషులకు వీడ రానివి తలఁపన్. 70

క. గోవులుఁ గృషియున్ భార్యయు, సేవయు విద్యయును వృషలు చెలిమియు విత్తమై
పోవు ననుష్ఠానమును దప్పై వగ వీక్షింప కున్న యంతటిలోనన్. 71

మ. *కృతిదారుండు జనిత్రి సిరి విగాత్రా మేచ్ఛంగను కాంతన్ సుశి
క్షితుఁ డైన శిష్యుఁడు దేశికోత్తము బనుల్ పద్ధింపఁ దద్ధేతువున్
స్థితికిం జేరినరోగి వైద్యవరు ని స్తీర్ణాటవీభాగుఁ డం
చితపాంథున్ నిరసింత్రు పూర్వకృతముం జింతింప కొక్కింతయున్. 72

తే. ఋణము లేకున్కి పరదేశమేగకున్కి, రోగములు లేమి సత్సంప్రయోగమును బ్రి
సిద్ధవృత్తియు వెఱ లేని స్థిరనివాస, మనెడునాఱును సుఖదమ్ము లగుఁ దలంప.

ఆ. ఊరసంబు రోఁత యొప్పును ననంతుష్టి, యనిశశంక క్రోధమును బరార్థ
జీవనంబు గలుగు జీవికి నగు దుఃఖ, మరయ నెపుడు విడువఁబట్టి దగును. 74

తే. సతత మర్థాగమము నరోగతయు వశ్య
సుతుఁడు ప్రియభార్య ధన మిచ్చు నతులవిద్య
ప్రియవచన మనునివి గల పృథివిజనుని
కగుసుఖంబును నైశ్వర్య మలఁతి యగునె. 75

క. జ్ఞానేంద్రియంబు లైదున్, మానసమును వశము గలుగ మనలెడువానిన్
గానంగ రా వనస్థము, లైనం బాపంబు లైన నన్యము లైనన్. 76

తే. చోరులు ప్రమత్తులందు వైద్యులును రోగులందుఁ బ్రమదలు కాముకులందు యాజ
కులును యజమానులందు రాజులును వివదమానులందును బేరొందఁ బూనియుంద్రు.

తే. మగువయు జూదము పానము, మృగయయు బెడఁదవు పలుకు మితి మీఱి ధనం
బు గణింపమియున్ జెట్టిద, మగుదండము రాజు విడువ నగువ్యసనంబుల్. 78

శా. †విప్రద్వేషము విప్రవిత్తహృతియున్ విప్రోత్తమాలంభమున్
విప్రేష్టవ్యతిరేకవర్తనము సద్విప్రాపవాదంబునున్
విప్రవ్రాతనిబర్హణం బెవఁడు గావించున్ జగత్ప్రస్తుతా
ర్థప్రాప్తిం దగువాఁడయే నతఁ డొకింతన్ జెల్లుఁ దెల్లంబుగన్. 79

* జనిత్రి = తల్లి; హేతువు = ప్రయోజనము; స్థితి = నిలుకడ.

† ఆలంభము = దూషణము; నిబర్హణము = వధము: చెల్లు = కడతేరు, చచ్చు.

మ.†ధనలాభంబు ప్రియమానుషంగమును సుమిత్రప్రాప్తి పుత్రోపగూ
హనముం జిత్తగతార్థసిద్ధియును విశిష్టాలాపసంపత్తియున్
జనసంసద్బహుమానమున్ స్వజనసంతుష్టప్రస్తుతౌన్నత్యమున్
గన నీయెన్మిది హర్షకంబు లగు లోకంబునం దెవ్వానికిన్. 80

తే. ప్రజ్ఞయుఁ గులీనతయుఁ బరాక్రమము దమము
శ్రుతము మితభాషితయుఁ గృతజ్ఞతయు దాన
మనెడు నెనిమిది గుణములు • మనుజు నెపుడుఁ
ఘనునిఁగాఁ జేయుచుండు నీధరణియందు. 81

తే.*స్థూణములు మూఁడు ద్వారముల్ • తొమ్మిదియును
గలిగి పంచసాక్షికమయి • వెలుఁగుచుండు
క్షేత్రి క్షేత్రజ్ఞునకు నునికి • యైనగృహము
నెఱిఁగినట్టిఁడు బుధుఁ డన • నెసక మెసఁగు. 82

తే. మత్తుఁడు ప్రమత్తుండు నున్మత్తుఁడును బు
భుక్షితుండు శ్రాంతుండు లుబ్ధుండు కాము
కుండు భీతుండును వ్యగ్రకుండు క్రుద్ధుఁ
డనుపదుగురు ధర్మజ్ఞు • లైనవారు. 83

ఉ. కామముఁ గ్రోధముం దొలఁచి • కల్గుకొలంది ధనంబు పాత్రులం
దేమియు నేని వైచి జగ • మెల్ల నెఱుంగ నొనర్చి సత్క్రియల్
నేమము మీఱ భూప్రజకు • శిక్షయు రక్షయు సంఘటించుచున్
భూమిధవుండు గాంచు [illegible] • [illegible] సిరి [illegible] వచ్చెడిన్. 84

తే. శ్రుతము శీలప్రచారిత్ర్యము • శుద్ధసత్త్వ
మును గలిగి యోగ్యు లగువారి • మనమునందు
విశ్వసించుచు నెప్పుడు • విశ్వమందు
సుప్రమాణుండు నైన రాజు • సొంపుఁ గాంచు 85

మ. బలవంతుం డని శోచితప్పు డరికిం • బ్రత్యర్థియై పోర్కునం
దలఁపన్ రాజు మహీధవుం డతనిమిత్రత్వం బపేక్షించుచుం

† జనసంసద్బహుమానము = బహుజనులుగలసభలో మన్ననము.

* స్థూణములు = స్తంభములు; ఇడాపింగళాసుషుమ్నలను నాడులు మూఁడు; ద్వారములు తొమ్మిది - దేహమునందలి రంధ్రములు; పంచసాక్షులు జ్ఞానేంద్రియములు; క్షేత్రజ్ఞుఁడు = జీవుఁడు. గృహము = ఇట శరీర మని గ్రహించునది.

* జెలిమిం గూర్చుకొనం దలంప వలయుం ♦ జిత్తమ్మునం గాలమున్
గలుగన్ దేజము విక్రమించి పగఱం ♦ గాఁ జేయ నా నేర్పునన్. 86

క. అంగద మైనం దుఃఖము,నం గుందక యుండెడి ఘ♦నం బగుబుద్ధిన్
బంగారి యప్రమాదము,నం గార్యముచక్కి నుండి♦నం గెలుచు నరిన్. 87

తే. కీడు గలుగు ప్రవాసము ♦ కితవుచెలిమి, పరసతీసంగమంబు దం♦భమును బైశు
న్యమ్ము చౌర్యము మద్యపా♦నమ్ము విడిచి, జనుఁడు చెన్నొందు నిహపర♦సౌఖ్య మంది.

సీ. సంరంభమునఁ బొందఁ ♦ జాలఁడు జనుఁడు త్రివర్గము శమమునఁ♦బడయు సుఖము
చెలికానితో నెప్డు ♦ కలహింపఁ జెల్లదు, ఘనుఁ డొరుల్ దిట్టినఁ ♦ గనలఁ బోఁడు
కనికరింపఁగ నైన ♦ జనునిఁ గోపించిన, జననాథునియశంబు ♦ సన్నగిల్లుఁ
గోపింపఁ దగువాని ♦ యూపించి సైరణ,సేయుభూపతి ప్రశం♦సింప నొప్పు

తే. వేషమును వేయరాదు గ♦ర్వింపరాదు, తనకుఁ దా మెచ్చుకొనరాదు♦ఘనులఁ దెగడ
రాదు మెచ్చియు నెప్పుడు ♦ ప్రల్లదములు, పలుకరా దట్టివాఁ డిహ♦పరము లొందు.

తే. శాంతుఁ డగువాని ద్వేషింప ♦ కంతరంగ,మందుఁ జూపక దర్పము ♦ నాప్తునియెడఁ
జెల్లియుండి యకార్యము♦సేయ కెపుడు, జగతి నగువాఁడె యుత్తముఁ♦డగును దలఁప.

క. తన కైనసుఖంబున క,న్యునిదుఃఖంబునకు హర్ష ♦ మొందక చిత్తం
బున నర్థి కిచ్చి వగవక, చనునాతని సుజనుఁ డనుచు ♦ జగ మగ్గించున్. 91

క. సమయము దేశాచారము, క్రమమును జాతియును ధర్మ♦గతియు విడక చి
త్తమునన్ బూర్వోత్తరచరి,త మెఱింగినజనుఁడు పూజ్య♦తముఁ డనిరి బుధుల్. 92

గీ. పైశునమ్ము నధర్మముఁ ♦ బాపకృత్య,మును మదమ్మును మత్సర♦మును గపటము
మోహమును సంఘవిద్వేష♦మును బ్రమత్త,జనవివాదము విడిచిన ♦ జనుఁ డెసంగు.

క. దమమున్ దైవతమున్ శౌ,చమునన్ మంగళము లోక♦చయవాదమ్మున్
శమమున్ బ్రాయశ్చిత్తము, నమరిననరుఁ డమరతుల్యుఁ ♦ డనిరి మనీషుల్. 94

తే. సఖ్యమును వివాదము కథా♦సంఘటనము,పరిణయము వ్యవహార మీ♦ధరణియందు
నెసఁగు సము లగువారికి ♦ హెచ్చుకుందు, లైనవారి కెసఁగ దని ♦ రార్యు లెఱిఁగి.

క. అతిథులకుఁ బంచిపెట్టుచు, మితభోజన మాచరించి ♦ మితి మీఱఁ బనిన్
బ్రతిదినముం బొనరించుచు, మితముగ నిద్రించువాఁడు ♦ మిసిమిం గాంచున్. 96

క. అడిగినశాస్త్రపునకునే, నిపుట కమన్ లెస్స లోక♦హిత మగుకార్యం
బెడసేయక నుష్ఠించుట, తపు మే లని బుధులు సెప్పఁ ♦ గా విన నొప్పున్. 97

---

* కాఁజేయు = చంప వగు నని భావము.

తే. తనపొసర్వంగఁ దలఁచిన♦దాని నొరుల, కెఱుఁగకుండెడువిధమున ♦ నెపుడు మంత్ర
గుప్తి సేయుచు నుండినఁ♦గువలయేంద్రుఁ,డోగునకుఁ గాక బాగునఁ♦దోఁగుచుండు.

తే. సర్వభూతప్రశమ మెంచి ♦ సంతతంబు, శుద్ధభావమును మృదూక్తి ♦ సూనృతంబు
గలిగి లోక మెఱుఁగ నుండు♦ఘనుఁడు జ్ఞాతి,మధ్యమున రత్నమన నొప్పు♦మనుజనాథ.

క.*తాన తగునంగద తాత్మం, గొనకొని దుఃఖంప కొరుల♦కుం గూర్చుమతిం
జనువాఁడు లోకగురుఁ డన, వినుతింపంబడి వెలుంగు ♦ వేవెలుఁగుబలెన్. 100

వ. అని పలుకుచుం బాండవేయులం జేకొని వెండియును. 101

చ. వనమున శాపదగ్ధుఁ డయి ♦ వమ్మయి పోయినపాండురాజు చే
సినసుకృతాతిరేకమునఁ♦జేసి లభించినవారు పుత్రులై
ఘను లగువారి నీ వరసి ♦ గారవ మారఁగఁ బెంచి పెద్దవా
రినిగఁ బొనర్చి తాత్మజుల♦రీతి విభేదము సేయ కింతయున్. 102

శా. నీ కాజ్ఞావశవర్తులై సతతమున్ ♦ విన్నించుచున్ భక్తిమై
నీకూర్మి న్మన నెంచుపాండుసుతులన్ ♦ నీ వంతరంగంబునన్
గైకొంచుం బిలిపించి రాజ్య మిటు మ♦క్కార్జంబున న్మే లగున్
మీ కెల్లన్ మిము వేల్పులైన నెదురన్ ♦ లే రింత నిక్కంబుగన్. 103

వ. అనిన ధృతరాష్ట్రుండు విదురుదెస మొగం బై యి ట్లనియె. 104

ఉ. నన్నును నాదుసోదరుని♦నందనులం గని నీ వెఱుంగు దో
యన్న! కురుప్రజావళి క♦హర్నిశముం గుశలంబు గల్గున
ట్లెన్ని వచించి నిద్ర యున ♦ నేమొ యెఱుంగక యిట్లు తాపముం
గొన్నననుం గృపారసము ♦ కొ మ్మని యిమ్ము శివమ్ము గల్గఁగన్. 105

తే. తప్పు శంకించువానికిఁ ♦ దప్పు గలుగు,ననుట నేఁ దప్పుఁ దలఁచుచు♦నడుగుచుంటి
నాకులాత్ముఁడ నై చెప్పు ♦ మయ్యజాత,శాత్రవునిచిత్తవృత్తి యే♦చంద మగునొ.

ఆ.‡అనిన విదురుఁ డనియె ♦ నరినేని మిత్రుఁ నేఁ, దప్పు గాని లేక ♦ యొప్పు గాని
యడుగకుండఁ జెప్పు ♦ టది యొప్పుఁ బ్రభుపరా,భవముఁ గోరఁ డట్టి♦పంచజనుఁడు.

క. కావునఁ జెప్పెద నిప్పుడు, నావచనము లెల్ల నయము♦నన్ ధర్మమునన్
గావింపఁబడును వానిన్, భావుకముం దలఁతు వేని ♦ పాటింపు మెదన్. 108

సీ. అప్రయత్నమునన ♦ యగు నెంత లెంతలు, పనులు గా వవి యెంత ♦ పడినఁ గాని
పురుషుఁ డప్పుడును న♦ప్పుడును సంతసమును, జింతయుఁ బొందంగఁ ♦ జెల్ల దాత్మఁ

---

* వేవెలుఁగు = సూర్యుఁడు. ‡ పంచజనుఁడు = మనుష్యుఁడు.

గర్త్రౌత్య మింతయుఁ ♦ గలుగదు జనున కీ, ట్లని తటస్థుం డగు ♦ టనుచితంబు
సానుబంధము లగు ♦ సందుసంబంధముల్, గలయఁ గార్యముఁ గూర్పఁ ♦ దలఁప వలయు
తే, శాంతమును జేయఁ దగుఁ గాని ♦ సంభ్రమంబు, చెల్ల దంపఁ గర్మపాక ♦ మెల్లఁ దెలిసి
సత్ప్రయత్నము గావించి ♦ సంతతంబు, ధీరుఁడై పూని యున్న సిద్ధించు నదియు.
క. జనపదము నందుఁ గోశం,బున వృద్ధియు క్షయ మెఱుంగఁ ♦ బోకున్నఁ జెడున్
జనపతి యెఱుక గలాఁడై, పోసరిచి మహారాజ్యసుఖము ♦ పొందెడు నెపుడున్.
సీ. అవినయంబ హానిచు ♦ నాథ్యునిసిరి యెల్ల, ముదిమి రూపంబును ♦ బోలె నెపుడు
లోభాభిభూతుండు ♦ ప్రాభవం బఱి కూలు, గాలంబునం జేప ♦ కూలినట్లు
గర్వాభిపాతియై ♦ కార్యగతిం జూడ, కయ్యుతెస్య వగునాని ♦ కయి నఁ జెడును
గా దగు నని లోఁ ద ♦ గం జూచి కర్జము, దెసవాఁడ యైనచోఁ ♦ బొసఁగు జయము
ఆ, పచ్చికాయఁ గోసి ♦ భక్షింపఁ జవులున్న, జెముటె కాక విత్తు ♦ చెడిన దగును
బక్వ మైన పిదప ♦ ఫలమించు రెంకీట, గార్యగతులు తెలిసెఁగు ♦ గలుగు నిట్లు. 111
ఆ. ‡పుప్వు నొవ్వకుండఁ ♦ బూఁదేనె లానెను, షట్పదంబురీతి ♦ జనవిభుండు
ప్రజల నెల్లవేళ ♦ బాధించి నొప్పింప, కుండఁ గరధనంబు ♦ నొందవలయు. 112
క. ఆరామంబున మాలా,కారుం డొకఁ డొకఁడు గాఁగఁ ♦ గలపుష్పంబులం
గోరికఁ గోసినతీరున, భూరమణుఁడు కప్ప మందఁ ♦ బోలు నరేంద్రా. 113
క. కాలిచి బొగ్గులు గై కొనఁ, జాలం గాయలను గోలుచు ♦ భూరుహము చెడన్
మూలచ్ఛేదము సేయఁగ, వ్రాలునరుం బోలి రాజు ♦ వర్తించి చెడున్. 114
సీ. చేసినఫల మేమి ♦ చేయకుండిన నేమి, యని చేయ నొనరు ♦ నౌను క్రియలు
జరుపుచున్నఁ గ ♦ర్జములు కొన్నగు నైన, బురువకారము ♦ బోలుఁ జేయ
దయయుఁ గోపము రిత్త ♦ యయిన భూపతిఁ బ్రజల్, పిడుగురు మంటి ♦ వెలఁదులట్లు
లఘుమూలముల మహాక్షలం బైనపనిఁ బూని, వలయుఁ జెచ్చెర జాగు ♦ సలుప రాదు
ఆ, కన్నులార రాజు ♦ గసినంతనే జను, లుపకరింప కున్న ♦ నుందు రిచ్చఁ
గానఁ ద్రికరణములఁ ♦ గలిగించి భూపతి, ప్రజల నరయు టొప్పుఁ ♦ బ్రాజ్ఞుఁ డగుచు.
ఉ. కాయదు లెన్న పూచియును ♦ గాచియుఁ బండదు పండి యెక్కఁగా
నీయదు తిక్తభూజ మటు ♦ లేర్పడు భూపతిఁ జూచి భూజనుల్
పాయఁగ నెంత్రు బోయఁ గని ♦ పాఱుమృగంబులరీతి భీతులై
శ్రీయును వైభవం బతని ♦ చెంత వసింపఁగ నెంత వెంచఁగన్. 116

‡ కరధనము = పన్ను:

క. పిత్రుపైతామహ రాజ్యప్రతిపత్తిం బరఁగు మనుజ♦రాజైన నయ
స్థితి నున్న వాఁడు వాయుప్రతిహత మగు మేఘమట్లు ♦ భ్రంశము నొందున్.

ఆ. †ధర్మమాచరించు♦ధరణీధవుం డైన, వసుసమృద్ధి వసుధ♦ నలరుచుండు
ధర్మహీనుఁ డైన♦ధరణి యొట్టినమంట, నేయి చర్మమట్లు♦ నేఁగిపోవు. 118

సీ. ‡ధర్మార్జితం బగు♦ధనరాశి ధర్మంబు, నేలుచుం డెడు నృపుం♦ డెపుడుఁ జెడఁడు
కాలఁ గాంచు మట్లు♦ బాలామిహార్కుల, యందు సారంబున్న♦ యదిగొనంగ
వసుధ శిలోంఛజీ♦వనుఁడు శ్రీమంతుఁడు ట్లు, వెదకి ముని గ్రహించు♦ వెరవు సువ్వ
వసి ంచినము శ్రుతిః ♦ బంతి... గిన్నగ ... రుంనును♦ గాంచినట్లు

తే. వేగుకన్నున నేఁ జెల్ల♦విషయములును, గరతలామలకంబుగాఁ♦ గాంచి మొదలు
ధర్మపరతంత్రుఁ డై న్యాయ♦తత్పరుఁ డగుచు, ధరణి బాలించు నృపుఁ డింపు♦దారి వరుగు.

చ. సులభము గాఁగఁ బాఁడి యిడఁ♦ జూచిన గోవును గట్టి కొట్టియున్
వలవఁగఁ జేసికొందు రిల♦ వంగనికట్టెలఁ గాల్చి వంతు ర
ట్టులు బలవంతులుం దమను♦మ్రొక్క విచారించు వారి నొంపఁగా
నాలియుదు రౌట దుర్బలుల♦ కొప్పను వారికి లోఁగి యుండఁగన్. 120

తే. పసికిఁ బర్జన్యుఁ డును భూమి♦పతికి మంత్రి, పద్మగంధికి నాధుఁడు♦ బ్రాహ్మణునకు
వేదములు బంధువులు గాన♦ భూదయితుఁడు, తగిన మంత్రిని గైకొనం♦దగును జెంత.

సీ. %సస్యమునఁ ధర్మ♦సంరక్షణం బగు, నభ్యాసమున విద్య♦ యలరుచుండు
వృత్తంబునఁ గులంబు♦ వెలయు నభ్యంజన, మునఁ జేసి రూపంబు♦ పొనరుచుండుఁ
గొలుచు మానంబునఁ♦ బొలుచు ననుకృతిము, మశ్వంబులఁ బొసంగ♦ నాచరించు
సత్తపద్ధానము నో♦ప్రతి బ్రోచు నత్తుకాళ్ళ, మలరుఁ బోండ్లకు భూష♦ణాధిక మగు

తే. వృత్తహీనునకుఁ గులంబు♦ వృత్తి వృత్త, వంతుఁ డగు నత్యధముఁ డైన♦ వాసి గాంచుఁ
బరుల వృత్తవిత్తముల♦ గాసి మాన్పఁ, జాలుఁడిఁ జెట్టి♦ మనుజుఁ డైన. 122

ఆ. చేయు పనులు♦ చేసియుఁ జేయనై, యున్న పనుల చేతు♦నర్థవాంఛ
గాని కాలమందుఁ♦ గలఁగుగు మంత్రి భే,దము నొనర్చువాఁడు♦ నరుఁడు దుర్వ.123

క. కులమును విద్యయు ధనమును, గలిగినకుజనుండు మదము♦ గలవాఁ డగు ని
య్యలఁ బరికింపఁగ వానిం, గలిగిన సుజనుండు దమము♦ గలవాఁడ యగున్. 124

ఆ. పని యొకప్పుడేని♦ పడి సజ్జనుఁడు పిల్వ, నిక్క దుర్జనుండు♦ నేనె మేటి
ననుచుఁ జెప్పుకొనుచు♦ నరయ దుర్జనులు సజ్జనుల కెపుడు సాయ మగుఁగఁ దగదు.

---

† ఒట్టినమంట = రగిల్చిననిప్పు, ‡ శిలము = గింజ లేఱికొనుట. వేగుకన్ను = చారదృష్టి.
% కొలుచు = ధాన్యరాశి: మానంబున = కొలతచేత;

సీ. *వస్త్రాద్యలంకారవంతుఁడు సభఁ జేరఁ, గలఁ డాలు గలవాఁడు చెలఁగు నిచ్చ
వాహనారూఢుఁడువడి నెంత తెరువైన, నడచు నాఢ్యుం డెల్లఁ బడయఁ జాలుఁ
బురుషునకున్ శీలము ప్రధాన మగుధర్మ, మని వేదశాస్త్రము లనుచునుండు
నది లేమిఁ బ్రాణంబు నర్థంబు బంధువుల్, వ్యర్థంబు లగు మది వలయు నెఱుఁగ

తే. ¶ధనికులకు బలాన్నమ్ము మధ్యముల కన్న
గోరసాన్నము నిస్వులకుం దిలాన్న
మబ్బు నట్టైన నిస్వులే యాఁకలిఁ గొని
రుచి గొని భుజింత్రు ధనికులు రోగు లెపుడు. 127

క. శ్రీమంతులకుఁ భోజనసామర్థ్యం బింతమాత్ర మను నిస్వులకున్
దా మెద్ది దిన్న నఱుగును, భూమండలమందు నిట్లు పొలుచుఁ దఱచుగన్.

తే. వృత్తి లే దని యధముఁడు వెఱచు చుండు
మరణమున కెద భయమందు మధ్యముండు
మానహానికి నుత్తముఁ డైనవాఁడు
తత్తఱించెడు ని ట్లుండు ధర్మ మెల్ల. 128

సీ. ఐశ్వర్యమదమున నగుఁ బెక్కుదోషముల్, కనుఁగానఁ జాలఁ డాజనుఁడు జగతిఁ
బడి లేచినం గాని పాటింపఁగ లేఁడు, వాఁ డింద్రియంబులు వడినయట్లు
పడుచుండు నింద్రియప్రతిబంధ మొనరింపఁ, గడఁగనివారల కిడుమ లడరుఁ
దనుదాన గెలువ నోపనివాఁడు పగఱ గెల్వఁగ లేనివాఁ డని తగును బలుకఁ

తే. దనమనమ శత్రు వగుఁ గాన దాని గెలిచి
నలిపి యింద్రియనిగ్రహ మెలమిఁ బొంది
తెలిసి కార్య మొనర్చు ధీరవరునిఁ
దవులు సంపద లరుదెంచి తమకుఁ దామ. 129

చ. ఒడలు రథంబు పూరుషున కుల్లము సారథి యింద్రియంబు లే
ర్పడినతురంగమంబు లగు వానిని జక్కఁగ నిగ్రహించినన్
బుడమి రథిప్రకారమునఁ బొందెడు మేల్గతి నిగ్రహింప నే
రఁడ యయినన్ బడల్పడు నిరంతరదుఃఖము లంది కుందుచున్. 130

క. తెలివి మనోబుద్ధీంద్రియ, ముల నెల్ల గుదించి తత్త్వముం దను దానే
తెలియఁ దగునట్టి దతనికిఁ, గలచుట్టము తెలివి సుఖము గావించు నొగిన్.

---

* ఆలు = పశువులు; ఆఢ్యుఁడు = ధనవంతుఁడు. ¶ బలాన్నము = మాంసాన్నము.
నిస్వులు = దరిద్రులు.

తే. కామమును గ్రోధమును బ్రజ్ఞఁ ◆ గడచి ద్రోహు
గాన వానిని దవులక ◆ [illegible]
తెలిసి ధర్మార్థముల మార్గ◆ తెరువు వట్టి
మెలఁగి సుఖపడు స్వర్గంబు ◆ గలిగి కొనును 132

మత్తకోకిలము *[illegible] బుల గెల్వఁ జాలక ◆ మొదం[illegible] నృపతుల్ [illegible]
[illegible] గెలు[illegible] [illegible]
[illegible] [illegible] బ్రతి[illegible] [illegible]
సా[illegible] లంది [illegible] గన్గొన [illegible]. 133

వ. [illegible] మహీ
రాజ్యంబు [illegible] నీచిత్తంబు [illegible]
[illegible] మార్జన
[illegible]
[illegible] పరివాద
[illegible] రాజులకు దండ
[illegible] బలంబు లై
[illegible] శాంతి వహించుట [illegible] బుచి
[illegible]
[illegible] 134.

క. [illegible] ధ[illegible]
[illegible] 135

క. మే[illegible] దూతి[illegible], [illegible] ◆ [illegible] హృదయ
[illegible] ◆ [illegible] 136

ఉ. [illegible] బ[illegible]
పాటి[illegible] భార[illegible] ◆ [illegible] పోవఁ గావున[illegible]
మేటి[illegible] ◆ మేదిని[illegible] [illegible] కే
పాటి[illegible] [illegible] 137

తే. [illegible] వాని [illegible] బుద్ధి◆[illegible]
[illegible] [illegible] పనులు.

* [illegible] = [illegible].

ఉ. నీవును జేటుకాలము గ♦ణింపక పాండుకుమారవైరముం
భావమునందుఁ గూర్చుకొని ♦ వారికిఁ జెడ్డ దలంతు వంకనే
నావగ వెల్లఁ దక్కి సుతు ♦ లాడినయట్ల యనంగఁబోక యో
భూవర పార్థులం బిలిచి ♦ ప్రోవుము దానన నీకు మేలగుం. 139

వ. అజాతశత్రుండు నీపై నీపుత్రులకన్న మిన్నయగు భక్తిం గలిగి భజించుచున్నవాఁ డతండు గుణగరిష్ఠుండు మీతప్పు లెల్ల నొప్ప యని తలంచువాఁ డనిన విని ధృతరాష్ట్రుండు విదురునిం గని పరమార్థములు నగునీవచనంబు లెంతవిన్నను శాంతంబు దనివోవకున్న దింకనుం గొన్ని ధర్మార్థసహితంబు లగువచనంబు లెఱింగింపు మనిన నతం డతనికి వెండియును. 140

తే. సర్వతీర్థాభిగమనంబు ♦ సర్వభూత, సంచయార్జవమును నొక్క♦చందమైన
నందు నార్జవ మధికత్వ♦మంది యుండు, ననుచుఁ బొడకట్టు నెంతయు♦నరసి చూడ.

చ. అనిశము నీవు పాండుసుతు♦లం దపు డార్జవముం బొనర్పు మం
దున నిహమందుఁ గీర్తి యగుఁ ♦ దోరపుఁగీర్తి ధరాతలంబునం
బొనరినయంతకాలమును ♦ బూరుషుఁ డేగి సురాలయంబునం
ఘనతరసౌఖ్య మందు ననఁ♦గా విని యుండవె నీవు భూవరా. 142

వ. ఈయర్థంబు దేటపడ నొక్కయితిహాసంబు గలదు తొల్లి కేశిని యనునొక్క కన్యామణి వరాభిలాషం జేసి స్వయంవరస్థితయై యున్నసమయంబునఁ బ్రహ్లాదపుత్రుండు విరోచనుం డనుదానవేంద్రుండు స్వయంవరార్థంబు వచ్చి వరింపు మని ప్రార్థించిన వానిం గని కేశిని యిట్లనియె. 143

క. ఓయి విరోచన బ్రాహ్మణు, లే యెక్కువొ దితిజులైన♦యీ రెక్కువొ నా
కీయర్థ మిపుడు తెల్లం, బై యున్న సుధన్వు విడిచి ♦ యర్థింతు నినుం. 144

వ. అనిన విరోచనుం డామె కిట్లనియె. 145

క. ప్రాజాపత్యుల మగుమే, మే జగముల నేలుదొరల ♦ మీ ద్విజులైనం
జేజేలైనం బోలం, గాఁ జాలరు మా కెఱుంగఁ ♦ గను వీ వెల్లం. 146

తే. అనుడుఁ గేశిని యిట్లను ♦ నట్లయేని, వచ్చు నల్లవాఁ డిట సుధ♦న్వద్విజుండు
నీవునుం బోయి వత్తువే ♦ నిన్ను వానిఁ, దగఁ బరీక్షించి వరియింతుఁ♦ దగినవాని.

వ. అనిన విరోచనుం డట్ల యగుం గావుత మని దాని వీడ్కొని చనియె నంత నిశాంతంబున సుధన్వుం డా కేశినీవిరోచను లున్నచోటికిం బోవుటయుం గేశిని వానికిం బ్రత్యుత్థానాభివందనంబు లాచరించి యర్ఘ్యపాద్యాసనంబు లర్పించి యిరువురం గూరుచుండ నెఱింగించినంతం దనతోడం గూరుచుండ నున్నవిరోచనుం గాంచి యతం డిట్లనియె. 148

సంజయుండు పాండవులవృత్తాంతం బెఱింగించుట.

తే. స్వర్ణమయమును దాంతము • సాధురత్న
మయము నగువరాసనంబునఁ • బ్రియ మెసంగ
నొక్కరుఁడుఁ గూరుచుండంగ • నొప్పుఁ గాని
యీవు నాతోడఁ గూర్చుండ • నెట్లు తగుదు. 149

వ. అనినం గనలి విరోచనుం డతని కిట్లనియె. 150

తే. ‡నీకు నర్హము పలక గా • ని బృసి గాని, కూర్చమే గాని నాతోడఁ • గూరుచుంట
కర్హుఁడవు గావ యీసువ • ర్ణాసనమున, కన సుధన్వుఁడు వానికి • ననియె మరల.

మ. §కొడుకుం దండ్రియు నన్నదమ్ము లొకచోఁ • గూర్చుండ నౌ జాతులం
దెడ లే కిద్దఱు నిద్ద ఱొక్కజతగా • నేకాసనాసీను లై
కడిమిం బొందఁగ వచ్చు నొండొరు లెఱుఁ • గం జాల వీ వింటిలోఁ
బుడుతం డైతివి నీదుతండ్రి యగునేఁ • బూజింపఁడే నన్నిటన్ 152

ఆ. నా విరోచనుండు • నానీదువాదంబు, దీర్ప నిపుడు మనము • ధీరు నొకని
వేఁడుకొందము • వేనవేలు ధనంబుఁ,బసియు నశ్వములును • బణము సువ్వె.

ఆ. నా సుధన్వుఁ డనియె • నా సెబా నీవు ధీ,రుఁడవు నీదుబాస • కడిమి మెఱయు
పణము చాల దీవు • పలికినట్టులు గాక, ప్రాణపణము చేయఁ • బాడి మనకు 154

వ. అనుడు విరోచనుం డట్లయేని ప్రాణపణంబు వెట్టుకొని మన మేనికడకుం బోవుద
మట్టిధర్మవిదుం డెవ్వండు నేను మర్త్యుల నమర్త్యులం గూడ నొల్ల ననిన నల్ల
నవ్వి సుధన్వుం డతని కిట్లనియె. 155

చ. మఱి కొఱగు లేల దేవతలు • మాతెఱఁగు చెప్పిన దేమి బ్రాఁతి నీ
జనకుఁడు చాలఁడో యుతఁడి • చక్కటికిం జని చెప్పవార మా
ఘనుఁ డనృతంబు లాడుటకుఁ • గాఁడు సుతార్థము పేరు నూఫుతో
మానముఁ బొనర్పఁ డి క్లెఱుఁగు • మర్త్యముఁ గోలె నను స్తలోకముల్ 156

వ. అని ప్రాణంబులు పన్నిదంబు సలిపి వారిరువురును బ్రహ్లాదునికడకుం జని తమవా
దెఱింగించి తీర్పు మనిన నతం డాసుధన్వున కర్ఘ్యపాద్యంబు లొసంగి సుఖా
సీనుం డై యున్నవానిం గాంచి యి ట్లనియె. 157

తే. ఒకఁడ పుత్త్రుండు నాకు వీఁ • డో మహాను,భావ నీవు భూసురుఁడవు • వచ్చి యిచట
మీవివాదముఁ దీర్పఁగా • మీఁద నుంచి, తే సమర్థుఁడఁ గాఁ జాల • నింతవట్టు.

‡ పలక = కఱ్ఱచెక్క; బ్రుసి - వ్రతులఆసనము; కూర్చము = దర్భకట్ట.
§ ఇంటిలోఁ బుడుతం డైతివి - అనఁగా నిల్లు విడిచి యెక్కడికిని బోనిపిల్లవాఁడ వని యభిప్రాయము.

క. అనుఁడు సుధన్వుం డను నో,యనఘా మావాదు దీర్పు ◆ టది హిత మగు నా
మనముం దానికిఁ బెర యగు,ధన మేదియు హితము గామి ◆ తలఁపు మెడందన్.

వ. అనినఁ బ్రహ్లాదుం డి ట్లనియె. 160

క. తన తెలిసినంత సాక్ష్యము, వినిపింపనివాని కెట్టి ◆ విప్లవ మగునో
విన నెంతు నాకుఁ జెప్పవె, యని యడిగిన నాసుధన్వుఁ ◆ డనియె నతనికిన్.

చ. సవతి గలట్టిచేడెయును ◆ జాల భరంబుగ మోచి కావడిన్
నవసినవాఁడు ద్యూతభవ ◆ నంబున నోడినవాఁడు కన్ను మో
డుప కెటు కుందు మందెద ర ◆ టుల్ వగి వాఁడనివాఁడు పాపసం
భవ మగుదుఃఖముల్ గుడుచు ◆ వాని కగుం బగయై జగంబులన్. 162

వ. మఱియుం బశువిషయానృతం బేవురను గోవిషయానృతంబు పదుగురను నశ్వవిషయానృతంబు నూర్వురను మనుష్యవిషయానృతంబు వేవురను హిరణ్యవిషయానృతంబు పలువురను భూవిషయానృతంబు సర్వంబునుం జంపు ననిన విని ప్రహ్లాదుండు విరోచనుం జూచి యి ట్లనియె. 163

తే. అరయ నాకన్న నంగిరుం ◆ డధికుఁ డితఁడు, నీకు నధికుఁ డీతనితల్లి ◆ నీదుతల్లి
కన్న నధికురా లోడితి ◆ వన్న నీవి,తఁడు ప్రభువు గాన సేవింపఁ ◆ దలఁపు మెడఁద.

వ. అని సుధన్వుం జూచి బ్రాహ్మణోత్తమా! పుత్రదానంబు సేయు మని ప్రార్థించిన నతండు నీ వనృతంబు పొందక బోక సత్యంబ పలికితివి కావున నీపుత్త్రునిం గాచితిం గైకొను మితండు కేశినియెదుట నాకుఁ బాదప్రక్షాళనం బాచరించు నది యని ప్రాణదానంబు చేసి చనియె నని చెప్పి విదురుండు ధృతరాష్ట్రుం జూచి. 165

ఉ. నీ వనృతంబు లాడకుము ◆ నీసుతపక్షమ పూని పాపపుం
ద్రోవలఁ బోకు మాత్మజులు ◆ ద్రోహులు వారల నుజ్జగించి నీ
భావము మంచిమార్గమునఁ ◆ బట్టి ప్రశంసకు నెక్కఁ జేయు మో
భూవర! నీకు శ్రేయ మగుఁ ◆ బోలఁగఁ జెప్పితి నాలకింపుమా. 106

క. మాయావి యైనవానిఁ, బాయును ఛందంబు లెల్లఁ ◆ బ్రజ్ఞాహీనుం
డై యట్టివాఁడు కులమున్, శ్రీయును సంపదయుఁ బోవఁ ◆ జెన్నఱి పోవున్.

తే. మద్యపానంబు సేఁత దంపతులకు నెడఁ,బా టొనర్చుట స్త్రీలతో ◆ వాదులాట
సంఘపిద్వేషమును నిజ ◆ జ్ఞాతిభేద, ముర్విపతితోడి కలహంబు ◆ నుప్ప దెవుడు.

తే. ఓడబేహారి జూదము ◆ లాడువాఁడు
వైద్యుఁడును జోరుఁడును బాట ◆ పాడువాఁడు

మిత్త్రుఁడును శాత్రవుండు నీ•ధాత్రిఁ బాత్ర
మున నుపకరింపఁ దగ రీశ్వ•రుండు మహీశ. 169

సీ. ఇల్లు గాల్చినవాఁడు • కల్లు ద్రావినవాఁడు, కొండెముల్ సెప్పంగ • నుండువాఁడు
గఁ దుండు పరదార•గమనంబు బొనర్చినవాఁడు సోమము నమ్మి • బ్రదుకువాఁడు
ఱంపమునియున్నము. • గుడిబిడి వాఁడు,నీచాత్ముఁడును వేద•నిందకుండు
నాస్తికుండును భ్రూణ•హత్యఁ జేసినవాఁడు, గురుతల్పగుం డతి•క్రూరబుద్ధి

ఆ. శరణ మన్న వాని • నరయుసవాఁ డాత్మ,ఘాతుకుండు వ్రాత్యుఁ • డాతతాయి
పిర తెల్లవారు • లారయుఁగ బ్రహ్మ,ఘాతుకులను సములు • భూతలమున. 170

తే. పుటమునం గాంచనము వృత్త•మునను యోగ్య
జనుఁడు వ్యవహారమున సాధు•వును భయము పొ
సఁగినపుడు శూరుఁ డర్థ్య•ర్థముల ధీరుఁ
డాపదల మిత్త్రుఁడు నెఱుఁగ • నగుదు రరయ. 171

తే. ఆశ ధైర్యము మృత్యువు • ప్రాణముల న
సూయ ధర్మము ఖలసేవ • శుద్ధశీల
ము దర రూపంబునుం గోప•ము సిరి కామ
ము మురుసిగ్గును మదము సర్వమును జెఱుచు. 172

తే. సిరి సుకర్మాచరణమునఁ•జేసి పొడమి
పుడమిఁ బ్రాగల్భ్యమున వృద్ధిఁ • బొంది దాక్ష్య
మునను మూలదార్ఢ్యము గల్గి • తనరి సంయ
మమున సుస్థిరత్వముఁ గాను • మనుజనాథ. 173

వ. ఇజ్యాధ్యయన దాన తపో దమ సత్యార్జ వానృశంస్యంబు లను నెనిమిదియు స్వర్గని
దర్శనంబు లిందు దాదిఁ దొడఁగి నాలుగుం జేసినవార నవ్వలి నాలుగు ననువర్తించు
గంభీర్యం బైన ననువర్తింప నేరవు మఱియును సత్య రూప శ్రుతి విద్యా కుల శీల
బల ధన శౌర్య చిత్రభాషణంబు లను పదియును స్వర్గమూలంబు లని యెఱుంగునది.

ఉ. కాంది కొల్వుకూటమెటఁ • గల్గరొ పెద్దలు వారు ధర్మసం
వాదము సేయకుండుదురొ • వారలు పెద్దలు గారు సత్యముం
గా దను నెద్ది ధర్మ మది • కాదు నిజంబున కాలవాల మై
యేది పొసంగ నుండు నది • యింతయు సత్యము గాదు భూవరా. 175

ఉ. పాపము చేయువాఁ డెపుడు • పాపముఁ దనురక్తుఁడై సదా
పాపమునాచరించెడిని • బ్రజ్ఞ నశించుటఁ జేసి పుణ్యవు

§ నోర్మీపరి యైనవాఁ డెవ్వఁడు ♦ పుణ్యమునం బడి పశ్చిమ హెచ్చఁ దా
నోపికఁ బుణ్యముల్ సలుపు♦చుండు నిరంతరముల్ ఫలార్థి యై. 176

తే. ‡ఇదుగడ గలాఁడు శఠుఁడు వాఁడి♦నుడులు నుడివి
పగఱ యగు లోకమున నది ♦ తెగులనిజనుఁ
డెల్లవారికి నిష్టుఁడై ♦ యెప్పుడు మంచి
పనులు పొనరించి సౌఖ్యంబు ♦ పడయనుఁడు. 177

సీ. ప్రాజ్ఞసేవఁ జేసి ♦ ప్రజ్ఞాధికుం డయి, పగఁ గెడునట్టిఁడే ♦ పండితుండు
పండితుం డగువాఁడు ♦ ప్రజ్ఞ ధర్మార్థముల్, రెండునుం గొని సుఖ♦ముండఁ గలఁడు
సౌ సుఖంపఁగ నెంచి ♦ రేపదానిప్రయత్న, మొనరింపఁ దగు నరుఁ ♦ డొనరునట్లు
వర్షకాలము సుఖ♦పడఁ దక్కునెనిమిది, నెలలు ప్రయత్నింప ♦ వలయుఁ గాదె

తే. వార్ధకమున సుఖంపఁ బూ♦ర్వవయసునను,తగఁగ జతనింప వలయు నీ♦జగతియందు
బ్రదికినన్నాళ్లు యత్నింప♦ వలయును బర,లోకమునయందు సుఖపడ♦లోఁ దలంచి.

తే. అఱిగినపదంపడిని దిన్న♦యన్నమును న
యస్సు చెల్లిన వెనుక భా♦ర్యను రణమున
విజయమును బొంది వచ్చిన♦ వెనుక శూరుఁ
బొర మందినంతఁ దపస్వి ♦ వలయుఁ బొగడ. 179

చ. అనయ మధర్మలబ్ధ మగు♦నట్టిధనంబునఁ జేసి తొల్లి చే
సినతనతప్పుఁ గప్పుకొనఁ ♦ జిత్తము చేసిన నట్లు కప్పుకో
ననువుపడంగఁ బోక నుఱి ♦ యందునఁ బొందఁగ వచ్చుఁ బెక్కులై
కనఁబడుతిప్పలట్లగుటఁ ♦ గా దొనరింప నధర్మకార్యముల్ 18·

తే. గురువు శిక్షించు నెఱుకమైఁ ♦ బరఁగువారి
రాజు శాసించు దుష్టులై ♦ గ్రాలువారి
యముఁడు దండించు ఘోరపా ♦ పమును జేసి
దానిఁ బ్రచ్ఛన్నగతిఁ గూర్పఁ ♦ బూనువారి. 181

క. †నదులయు ఋషులయుఁ బ్రభవము, సదసులమతు లైనవారి♦సత్కులముగతిన్
సుదతీకృతదుశ్చరితము, పద మెట్టిద యనుచు శంక ♦ వలవదు సేయన్. 182

తే. విప్రపూజాభిరతుఁడు సు♦విశ్రుతుండు, దాత జ్ఞాతుల ఋజుదృష్టిఁ♦దనుపువాఁడు
సాధుశీలుఁడు నైనభూ♦జాని సుచిర,కాల మేలుచు నుండు నీ♦క్ష్మాతలమున.

---

§ నోర్మీపరి = నోరుగలవాఁడు. ‡ ఇదుగడ = అనూయ. † పదము = చిహ్నము;

శూరుఁడు కృతవిద్యుఁడును, ధారుణి సేవింప నేర్చు • తఁ రెండు వాఁడున్
భూరిశ్రీసముపార్జకు, లై రమణింపఁగ నుందు • రధికయశోమునన్. 184

తే.%బుద్ధికౌశలమున నీతిఁ • బొసఁగఁ జేయు
కార్యము లనుత్తమంబులు • ఖడ్గమునను
మసలఁ జేసెడుకర్జముల్ • మధ్యమములు
శ్రమ సలుపఁ గూడుపను లధ•మములు తలఁప. 185

మ. విను మీయెల్లధరాతలంబు ఖలులై • వేష్టించి నిచ్చోటి యుం
డినదుర్యోధనకర్ణసౌబలులపై • నెయ్యంబునం బెట్టి మే
ల్గన నూహించెద వొప్పునే గుణయుతుల్ • పాండుక్షితీశాత్మజుల్
నినుఁ దండ్రించి బలెఁ జూతు నాత్మజుల్పపో•ష్కం జూడు మవార్యరిన్. 186

వ. ఇందుల నుదాహరణంబుగా సాధ్యాత్రేయసంవాదం బైనయొక్కయితిహాసంబు గల దాకర్ణింపుము తొల్లి సాధ్యు లొక్కనాఁడు శంసితవ్రతుండై హంసరూపంబునం జరించునాత్రేయమహామునిం గని మహాత్మా మేము సాధ్యులము నీ వెవ్వరో యెఱుంగం జాలము గాని నీతేజోమహిమంబునం జేసి నీ వొక్కశాస్త్రవేత్త వగుబుద్ధిమంతుండ వని మా కూహ వొడముచున్నయది గావున ధర్మార్థసంయుతంబు లగు నుదారవచనంబులు కొన్ని మా కెఱింగింపు మనిన నతండు వారి కిట్లనియె. 187

తే. సత్యధర్మానువృత్తియు • శమము దమము, నవుడునుం గొని హృద్గ్రంథి•నవనయించి
ప్రియము నప్రియముఁ ద్యజించి• పేర్మి సర్వ,మాత్మసమ మని భావింప•నగు జనుండు.

సీ.‡పరులు తిట్టిన దిట్ట • కోరిమిఁ బూనంగ, వలయు మన్యువును లో•పల నడంచి
యట్టిశాంతునిమన్యు • వాక్రోష్టృనిం గాల్చి, తత్సుకృతము వీనిఁ • దగులఁ జేయు
మదులు నొవ్వఁగ నాడు•మనుజుండు ధని యైన, సర్థుండై దుఃఖ•నిత్యుఁ డగును
దట్లమ్ముల ట్లయి • త్రెంచు నోరునిమర్మ,ములు నాటుకొని చిత్త•మున నను గాన

తే. నేరిని దూఱరా దెట్టి•యెడల నైనఁ, బరుల నవమానదృష్టిమై • నరయ రాదు
నీచులం గొల్వఁ గాదు తా • నీచవృత్తి, మెలఁగ రాదు మదివిపరా • టల జనుండు.

ఉ. శిష్టులసంగతిన్ జగతి • శిష్టగుణంబులు దుష్టసంగతిన్
దుష్టగుణంబు లంటుకొను • నూతనవస్త్రములందు రంగుల
ట్లిష్టపదార్థముల్ గలుగు•నేని జనుండు గణింప కెవ్వఁడున్
దుష్టులసంగతిం బడక • దుఃఖము లీఁగెడు శిష్టసంగతిన్. 190

% అనుత్తమములు=శ్రేష్ఠములు. ‡ ఆక్రోష్ట=క్రోధము గలవాఁడు, లేక దూఱువాఁడు.

క. అతివాదం బొనరింపక, మితి మీఱక యొరులు సేయు • మేలుం గీడుం
మతి నెంచ కరికి సవక్కృతి, హిత మన కున్నట్టివాని • నెంతురు విబుధుల్. 191

సీ. కల్లలు వల్కు టంతకన్నఁ బల్కక యుంట, పాడి పల్కినఁ బల్కు • పలుకు నిజము
నిజము నుదాహరింపఁ జనుఁ బ్రియముగఁ బేని, ప్రియము నునం గగు ధర్మ • విహితమేని
హృది నెట్టియెట్టికోరిక గల్గి యుండునో, పూరుషుం డట్టిద • పొందుచుండు
నేశే విమలుఁడగుల • నెద నిస్పృత్తిం గొను [illegible] ముక్తుఁ • డగుచు నుండు

తే. ముక్తుఁ డగువాఁడు దుఃఖంబు • పొందఁ బోఁడు
పగఱ నోడింపఁ దలఁపఁడు • పగయుఁ గొనఁడు
స్తుతికి నుబ్బఁడు నిందకు • నుక్కఁడఁ జెవుడు
వ్యసనములఁ దిరుగ వర్తించి • సౌఖ్య మందు. 192

వ. మఱియును నెవ్వనిచేతఁ [illegible] బును [illegible] కోరుచు
వ్యవాదియై [illegible] కొరుల [illegible]
[illegible] వాదంబు [illegible]
[illegible] కృష్ణుం డై [illegible] సేయుచు [illegible] డై [illegible]
బునం బ్రవర్తించుచుండఁ [illegible] వెకింగి [illegible] మెప్ప [illegible] త్తముల
సేవింప వలయుఁ బ్రాహ్మణులంబుఁ [illegible] మధ్యముల సేవించి [illegible] ధముల నెవ్వ
డును సేవింపరా దధమసేవ చేయు [illegible] మేలు [illegible] ద్విధం
బున [illegible] ధనంబు వడయుం గలంగు గాని మహాకులవృత్తప్రశంసాదులం బడయ
నేరం డని హంసరూపు డై [illegible] త్రే [illegible] సాధ్యులకుఁ జెప్పె [illegible] ధృత
రాష్ట్ర [illegible] మహాకులంబు ల ప్రశ
సింతు రని యొట్టిది చెప్ప [illegible] నిక్కిల్లనియె 193

తే. తపము బ్రహ్మచర్యంబును • దమము యజ్ఞ
కర్మమును న్యాయవిత్తముఁ • గ్రమవివాహ
మన్నదానము ననెడుమ • హాత్మగుణ
ములఁ జెలంగునట్టిది మహాకుల మనఁ బడు. 194

క. అన్నాచ్ఛాదక వృత్తం,బును విడువక ధర్మకర్మ • మును నడుపుచుఁ గీ
ర్తిని గాంత్రు మహాకులమున, జనియించినయట్టివారు • జగతి నరేంద్రా. 195

చ. నవముల నాచరింపమి యు • [illegible] స్త్రవివాహము ధర్మకర్మవి
ప్లవమును వేదసిందయును • బ్రహ్మధనాహరణంబు దేవతా

త్సవధనరాశినేష్టతము • దంభము భూసురదూషణంబు లో
నవునవి మనుజులోద్భవులందుం దగుదుర్గుణముల్ దలంపఁగన్. 196

క. ధనమును ధాన్యమ్మును గో,ధనమును దాసీజనమ్ము • దనరుచు నున్నన్
ఘనతర[illegible] [illegible] • [illegible] 197

తే. ధనము లేకున్న వృత్తియు • దనరెనేని
కులము లవి పొల్చు నుత్తము • కులము లగుఁగ
ధనము వోవును వచ్చును • ధరణిఁ గులము
పోయినన్ వెండి వచ్చుట • పొసఁగ దెపుడు. 198

చ.*[illegible] • [illegible]
గొనుచును మైత్రి మానము • [illegible]
దును బిసునుండు విప్రులఁ గనుంగను మాత్రమువాఁడు నేరికిన్
[illegible] దొక్కఁడే [illegible] • దీనవాఁడు లేకపోవుతన్ 199

క. కనలక విప్రులఁ గొంచెము,లను లే నజ్జనులు వారి • సదనము లెపుడున్
ధనధాన్యాదులతో నిం,డి నెఱిం గైకొంచు నుండెడిన్ ధరణీశా. 200

తే. అలసులై [illegible] • [illegible] • దైన్యయు మెంత
లెంత లైనను బనులు సహించి సేయఁ, జాలియుండును నక్కులంజాతు లధిప.

ఉ. కోపము వచ్చునం చెడఁద • గొంచెము గాని భయంబుఁ గాంచ కే
పీపని చేయుచుండు మది • యన్యుల [illegible] సుధీరుఁడే
భూపతిమిత్రుఁ డాతఁడు • భూమిజనులు [illegible] మైత్రి పల్కుల
ల్లోపిక విశ్వసింపఁ దగు • [illegible] శుభ [illegible] 202

క. ఉపకార ముపేక్షింపక, విపరీతము లేనిమైత్రి • వెంచుచు నెపుడున్
గృప నరయుచుండువాఁడె ని,రుపమానాప్తుఁడను జట్టు • మూహింపంగన్. 203

మ. చలచిత్తుం డగువాఁడు పెద్దలసమర్చా జేయఁగాఁ బూనఁడి
య్యిలలో వానికి మిత్రసంగ్రహము దొక్కింతేని లేకుండు న
చలు [illegible] బగునీటిచుక్కను బలెన్ • సగ్రంథముల్ వాసి పో
వు లటిన్ గూరను గోనివానికి నేర్పుం జూప గొక్కెంతలోన్. 204

ఆ. ఇంతలోనఁ గోప • మింతలోన ననుగ్రహంబు గలుగ నభ్రమాట్లు కంప
నంబు గలుగుమానవునిబున నుండరు, ఖలులు వారిఁ దడవఁ • గలుగు నఘము.

---

* పిసునుండు = కొండెములు చెప్పువాఁడు, దుర్జనుఁడు.

క. సత్కారము చేసిన,జనుఁడు సత్కార మూన్చఁ • జలువంగఁ దలం
పనపాపాత్ముఁ డేసనిఁ , గమ్యముగా శుక్కలును మెక్కఁగా రోఁతపడుగ. 206

శా. సంతాపంబును మోహముం జెడును విజ్ఞానంబునుఁ మాయు మే
నం జేఁ దల్లడమందు రోఁగ మొదవుగ, • హీనకృశారం భుఁడై
క్లాంతిం గొను చుండు వానిఁ బగ తెల్లాగాఁచి హాస్యంత్రు లో
నంతాపింపుచు రిత్తవోఁకు సుభితజ్ఞత్వంబునం బొందుమా. 207

తరు. చంచలము నైన బుద్ధియును వృద్ధి•సౌఖ్యసుఖములు యాచనయును దాన
ము శుభోదయము మోహ•ము లాభాలాభ•ములుప్రియా ప్రియములు•మొదలైన శెల్ల
దుఃఖము లవ•శ్యమును జర్యాయము•సంభవంబుల యందు • జగతిపై సవుసు
ఘనుఁ డంతులు నిర్వి•కారుండై యుండు • గాని శోకము గాని • గలుగక యుండు.

ఆ. ‡అతిచలాంచలంబు • లగుమతి ద్రవ్యములు, నడచు మన్నయట్లు • వరుఁడు దాను
నడచుచుండెనేని • వశము దమ్మబుద్ధియు, నోఁటికుండలోని•నీటిఁ బోలి. 209

వ. అని చెప్పిన ధృతరాష్ట్రుండు. 210

తే. †ఏను మిథ్యోపచారము • లెన్నియేని, ధర్మజున కాచరించితి • ధర్మ వరయ
కతఁడు గిత్తికి నత్తయి • కితవు లైన, కురుకుమారుల నందఱఁ • గూల్ప కున్నె.

వ. దానం జేసి నా చిత్తంబునం దగులు తత్తఱం బుడిగించి శాంతి గలిగించుమార్గంబు గల
దేని చెప్పు మనిన విదురుండును. 212

సీ. వినుము తపంబును • విద్య యుం ద్రియనిగ్రహము గుణ లోభసం•త్యాగ మనఁగ
నాలుగు శాంతికి • మార్గంబు లగు బుద్ధి,చేత భయంబు బడం•చి కొన నలయఁ
దపము చేతం మహత్త్వము నొందఁ గుగురు,శుశ్రూష జ్ఞానము • సాంఖ్య మిగులు
యోగంబునం జేసి • యొప్పు మనశ్శాంతి, శాంతి యన్నిటికన్న • జనువర మయి

తే. దాని మొనరింపనట్టిరు • తవిలి వేద
ములను జదువనియట్టిరుగ • బలసి యున్న
రాగమును ద్వేషమును వీడి • యోగమునను
శాంతు లగుచుండరయేని మోక్షమును గొందు. 213

వ. వేదాధ్యయనంబు చేసియు యుద్ధంబు లొనరించియు సుకృతకర్మంబు లెన్నియే
నాచరించియు క్షత్రియుం డగువాఁడు తుదిని రణంబు గాసియే సుఖంప వలయు
వలె లేక ప్రవర్తింపఁ బాంసుతూలికాతల్పంబులం బడియు నుత్తమాంగనలతోడ
సంగమించియు పోరి వగ్ని నారాగిధజన స్తూయమాను నతం డయ్య గౌరవంబు నొంద

‡ చలాంచలము = కదలునది. † కిత్తి = అగ్ని.

నోపంచు సుఖంపఁ [illegible] లంచు ధర్మనందను పాదను బు చేయ నేని డట్టివాఁ డెన్ని చెప్పి
నను వినక చెముం గాని [illegible] నేరఁ డని వాడియును. 214

క. గోవులకడ సంపద బూ, దేవులమొడ శ్రుతియు స్త్రీల [illegible] జూచి నాఁ
భావించి [illegible] [illegible] 215

క. నమ్మినిశంతువు లోకమునఁ, బ[illegible] బడి [illegible] [illegible]
నమ్మి [illegible] లకు వారి [illegible] చే [illegible] గాను [illegible] 216

తే. విడిచి బాగ రాజ కలసిన [illegible]
లట్లు దాయాదు లెడ [illegible] [illegible]
కలసి మెలసి [illegible]
రను దలపోసి [illegible] యనుజులు. 217

తే. *అతివల ను బ్రాహ్మణులు [illegible] జ్ఞాతి, [illegible] గోవుల [illegible] [illegible] [illegible]
ము డనే వారు [illegible] [illegible] పడిన [illegible] [illegible] కోత్యాంతలేశ. 218

తే. ఎంత బలవంత మైన [illegible] నేని యుంటి, మ్రాని పెనుగాలి గూలు జోక యైన
చెట్లు పడ నట్లు జ్ఞాతులు చేరియున్న, బగతురుం గాక పేర్మిమై బరఁగు చుండ్రు.

తే. ద్విజులు గోవులు జ్ఞా[illegible] స్త్రీలు శిశువు, ల[illegible] బెట్టి పెంచిన [illegible] వ రు
శరణము బొందిన ట్టిరు [illegible] వారి వారి [illegible] చేసిన వసుమతీశ. 220

వ. కావున నీవు [illegible] గాక క్రోధంబు దిగఁ [illegible] జూదంబునాఁడు
వలెం గాక నేఁ [illegible] [illegible] పాటించి కురుపా డవు [illegible] యుండు పాడి
యని తలఁచి దుర్యోధనా [illegible] [illegible] [illegible] లగు
పాండుపుత్రులం [illegible] బుచ్చి [illegible] [illegible] లిచ్చి లాలించి పాలింపు
మని మఱియును. 221

తే. కురుకులంబు [illegible] నోర్చ [illegible], [illegible] మూలముగ
యిత [illegible] నీ [illegible] లో [illegible] బూని, సంధి గావింపు మది సర్వసమ్మతంబు.

వ. సామర్థ్యం [illegible] [illegible] కర్షింపు తొల్లి స్వాయంభువు
[illegible] [illegible] [illegible] [illegible] యున్న దానవేంద్రుం
గాంచి యశిష్టు [illegible] శిక్షిం [illegible] వాని కి సంతసించి వాఁడు బగవానిం గొలిచి
బ్రతుకువాఁడును స్త్రీరక్షణం బవశ్యకర్తవ్యం బని భావించువాఁడును నది మే లని
యొంచువాఁడును స్త్రీలతోడ [illegible] [illegible] రాని వాని యాచిం

---

* వృంతము = తొడిమ.

చువాఁడును నాత్మస్తుతి గావించుకొనువాఁడును నభిజాతుం డయ్యు నకార్యంబు సేయువాఁడును బలహీనుం డయ్యు బలవంతులతో నిత్యవైరం బూనువాఁడును గోర రానిదానిం గోరువాఁడును మానభయంబునకుం గాక కోడలితో మేల మాడువాఁడును బరక్షేత్రంబున బీజావాపంబు సేయువాఁడును జేసినమేలు తలంపునకుం దేనివాఁడును యాచకుల కిచ్చి మెచ్చుకొనువాఁడును దుర్జనునకు సద్గుణంబు లుపదేశింప నెంచువాఁడును ననుపదునేడుగురును నాకసంబు పిడికిటం బొడువం బూనిన వారికిని దరణికిరణంబులం గిరణంబులఁ బట్టం దలంచినవారికిని బోలినవారై యధోగతిపా లగుదురు గాని పారం బంద నేర రని పచించె నని మఱియును. 223

క. %లోకప్రవర్తనంబుం, గైకొని వర్తింపవలయుఁ ♦ గపటిఁ గపటమున్
మేకొని గెల్వం దగు సుశ్లోకుని సేవింప వలయు ♦ సూనృతరతుఁ డై. 224

వ. అనిన ధృతరాష్ట్రుం డను. 225

క. శతవర్షపరిమితాయువు, ప్రతివేదమునందుఁ జెప్పఁ ♦ బడెఁ బురుషునకున్
గత మేమి బ్రతుక రంతకు, క్షితిజను లెల్లరును వినఁగఁ ♦ జెప్పుము నాకున్. 226

వ. అని యడిగిన విదురుండు. 227

క. ‡అతిమానం బతివాదం, బతికోప మపాత్రదాన ♦ మాత్మవిధిత్సా
గతి మిత్రద్రోహము నివి, క్షితిజనునాయువు హరించు ♦ శితశస్త్రము లై. 228

ఉ. †నమ్మినవానిభార్యను గొనం గమకించినవాఁడు మద్యపా
న మ్మొనరించువాఁడు శరణమ్మనఁ గావనివాఁడు విప్రవి
త్తమ్ము హరించువాఁడు గురుతల్పము నొందినవాఁడు శూద్రికిన్
సామ్మయి పుట్టినవాఁడు ద్విజుం డగువాఁడును బాపు లారయన్. 229

తే. బ్రహ్మహత్యాదిపాపులకు బలె, [illegible] ప్రాయశ్చిత్తవిధి సమాన
మాని ... దెప్పు ♦ ధూర్తులకు

తే. [illegible] ... విభుఁ ... భోక్త
[illegible] ... స్వర్గ మొందు.

క. §సులభులు ప్రియము పల్కెడువా, [illegible] ప్రియ మైన హితము ♦ నెఱిఁగించెడువా
రలు నెఱిఁగించిన వినువారలు దుర్లభు లనుచు నెఱుఁగు ♦ రాజబిడౌజా. 232

ఆ. అధిపుఁ డలుగు మెచ్చు ♦ నని తలంపక ధర్మ, మాశ్రయించి యప్రియంబ యైనఁ
బథ్య మైనదానిఁ బలికెడు వాని సాహాయ్యు మొవును వలయు ♦ నవనిపతికి. 233

% మేకొను = పొందు; ‡ ఆత్మవిధిత్స = తోఁచినట్టు చేయుట. † సామ్మ = అధీనవస్తువు.
§ రాజబిడౌజా = రాజేంద్రా.

వ. అని మఱియును. 234

ఉ. ద్యూత మనర్థదాయకము ♦ ద్యూతమునం బ్రభవించు వైరముల్
ద్యూతము పాపకారణము ♦ ద్యూతము సెల్లదు మాన్పు మంచు నే
ద్యూతమునాఁడ చెప్పితిని ♦ దొప్పలుదోరలుగాన వెల్ల నీ
ప్రీతికిఁ గాకపోయెం బృథివీధవ రోగికి నౌషధక్రియన్. 235

తే. కేకులఁ ద్యజించి కాకులఁ ♦ గైకొనుగతి, సింహములఁ ద్రోలి నక్కలఁ ♦ జేకొనినటు
పాండవులఁ గొట్టి కొడుకులఁ ♦ బట్టితొంటి, ప్రాప్తకాలంబు గా నిప్డు ♦ వగచుచుంటి.

మ. హితముం గోరుచు భక్తుఁడై సతతమున్ ♦ వృత్తంబు నందిల్ల నం
భృతచిత్తంబునఁ గొల్చుభృత్యునియెడన్ ♦ బ్రేమింప నొం గాని భూ
పతి కోపింపఁగ రాదు వృత్తులు హరింపన్ రా దిటుల్ స్వప
ద్గతియందైనను బాయఁడండ్రు నృపతీ ♦ దానట్టిభృత్యుం డిలన్. 237

క. న్యాయము దప్పక యెప్పుడుఁ, బాయక వర్తించుప్రకృతివర్గంబు వృథా
నూయఁగొని తమకు వంచనఁ, జేయుమహీజాని విడుచుఁ ♦ జేసి మది పగన్. 238

ఉ. పూర్వకృతోపకారముల ♦ బుద్ధి నెఱింగి మహీశ్వరుండు లో
గర్వము వీడి రాఁబడిఁ దగం గని వృత్తి నొసంగి భృత్యులన్
నిర్వృతి గల్గ నిల్పుకొని ♦ నీతి పొసంగ హితోపదేశముల్
నిర్వచనంబు సేయుటకు ♦ నేర్చినమంత్రులఁ గూర్చుకోఁ దగున్. 239

క. చెప్పినయది చేయక తా, నెప్పుడు ప్రతికూలవచనమే పలుకుచు లో
నొప్పు వా[illegible] ♦ [illegible]. 240

తే. [illegible]రుణ గలవాఁడు స్నిగ్ధుఁడు ♦ [illegible] ♦ [illegible] దనవ
[illegible] ♦ [illegible] మొనఁగు.

[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] కేంద్ర బింబాన[illegible], [illegible]
మంతనం బుండిన మనుజులతో నపలాప[illegible] ♦ దేవు మీఱి

తే. విశ్వసించినవారి నే♦వేళఁ గాని
వంచనము చేసి పలుకరా ♦ దెంచినట్లు
హేతుయుక్తంబుగాఁ బల్కి ♦ యిచ్చ సేయ
వలయు మతిమంతుఁ డగువాఁడు ♦ వసుమతీశ. 242

తే. ఘృణి యయినరాజు స్వభివాని • ధర్మతత్వజను డు
భ్రాతృరహితుండు పుత్రుండు • బాలవృ ద్ధ
యగువిధవ యుద్ధవిధూతి • దైన్యమైన
జీవియును వ్యాధియులు • క్షితి నగవారు. 243

క. పురుషుండు దేశ మొుక్కడి... గలవ్వ • వానికి నెల్ల
బురు... పరికించుచు రాజు ప్రజలు • పాలించుటయున్. 244

తే. బలము రూపము స్వరశుద్ధి • వర్ణశుద్ధి, స్పర్శమును గంధమును శ్రీయు • సౌకుమార్య
మును విశుద్ధయును వర • వరజనుతయు, గలుగు నిర్మలత్వంబు • గలజనునకు.

తే. ఆయు ... బల ము • నాదిలయు, ... తాపము మనానా • సద్గుణములు
... • మితముగా భుజించు నుండెడువానికి • క్షితితలమున

ఆ. ఇంట ... దంష్ట్ర... పోతుం బహులవంశ • బోధివాని
దేశకాలములను • దెలియనివాని ... శ్రోతను • సకలవైరి. 247

తే. పిసినిగొట్టు నాక్రోశకు • విపినవాస, నిరతు సత్శత్రు ధూర్తు నింద్యురుని నిరత
సిద్ధవైరుc గృతఘ్ను యాచింపరాదు, మూనవున కెంతయూనడి • దైనc గాని. 148

తే. క్లిష్టకర్మప్రియుండు వింపన్నరాగు, దన్యవాది ప్రమత్తుండు • వినుత భక్తి
శూన్యుండున్ ధరణీశ్వర • మాన్యు ... నారుగురు నరాధములు వారి • నరయరాదు.

తే. అర్థమునc గాని కాదు సం• హాయ మర్థ,ములును గావు సహాయము • వలనc గాని
వాని కన్యోన్యసంబంధ • మౌను గాన, తెలిసి మనుజుండు చేకూర్చ • వలయు వాని.

చ. లలనలc బెండ్లియాడి సుతు • లం గని వారల కిచ్చు లేనివ్వ
తులc గలిగించి వృత్తికలు • దొడ్డవ ప్రదేశములందుc జేర్చి లో
నెలమి వహించి కానలకు • నేగి మహాముని యై తపించు మర్
జ్వలనము పోలె వెల్గు ... దర్మము నూవె భూవరా 251

క. సురుచిరబుద్ధి ప్రభావము, వర ... పౌరుషంబు • వ్యవసాయంబున్
గురుతరసత్వము గలిగిన, పురుషునకున్ వృత్తిభయము • పొడమదు పుడమిన్.

చ. వినుము ... • ... వారికో
ఘనతరవైరము ... కార్యము ... నెప్పుడు
దనయున కెట్టియి... ము వి...బడున ... యుశం
బునకు ... పునః మూ... ... వాటిలెన్. 353

తే. భూ ...
కోపమును గూడి ధూ... కేతూ... ముయి, ధరణికిం జేటు దే నుండు • దత్య ... గను

క. కావున సినూర్యవరసుతు, లేవురు పాండవులుఁ గర్ణుఁ • డిందఱు నొక్కం డై
జీవించి రాజ్య మేలఁగఁ, గావలెఁ జేయుట యొప్పుఁ • గౌరవనాథా. 255

క. పాపాత్ముఁడు పరదోషము, లేపారఁ బూరిఁ జూచుఁ గాని • లేశం బైనన్
రూపింపఁడు పరగుణములు, నీపగిదిం గాల మేఁగు • నే యెడ వచ్చున్. 256

ఆ. అర్థసిద్ధిఁ గోరునంత ధర్మ మొనర్పఁ, జను నుప్పుడును సత్పథము • మును విడువని
యట్లు ధర్మము విడక • దృఢంబు కామమునన్, జనుఁడు త్రివర్గసిద్ధిఁ • గాంచి సుఖించు.

ఆ. చలఁగుఁ గ్రోధహర్ష • ముల వేగ మడఁచి, సహాయు సుందరులను • భావమయి
మాహా మనసు నయ్యాట • పోవ గానీక కాండలు కొలువుల నెట్టి • కార్యముల నైన. 258

మ. బలముల్ పంచవిధంబులు లొప్పు నతిశ్రీ • బ్రహ్మబలంబే యహో
బల మందులఁ సచివామాత్యభృత్యబల మాపై • పుత్రపౌత్రుల్లన
ద్బల మాపైఁ గులమిత్రబంధుబల మాపై • ప్రస్తుతి బాహుదర్పయు
బల మం దిద్ది ప్రకృష్ట మప్పదము నాల్గవి • స్వైర్య ల్పాచిం త్రేప్పహున్. 259

క. బలరూప మెుఱిఁగి ప్రజ్ఞా, బలమును దూరస్థుఁ డయ్యుఁ • బగతు జయింపం
గలఁడు జనుం డాతఁ డిఁకన్, సులభం బగుఁ గార్యసిద్ధి • చూచుచునుండన్. 260

క. అవనిం బ్రజ్ఞాశరహతుఁ, డవుహానిం దేర్ప మన్ర • తంత్రయంత్రాదులు చా
లవు వైద్యులవైద్యము పిత, యవు నారోగం బసాధ్య • మె హాని కరున్. 261

తే.*అతివలందును ధనపంక్తులందు రాజులందు శత్రువులందు స్వాధ్యాయమందు
నాయకులందును భోగులందు భోగులందు విశ్వాస • మూరింప • నెందుఁ దగదు.

క. కాలాహితముఁ గులపుత్రకుఁ, గెలియు సింహాయు వడ్డ • కించినామాత్రన్
బోలింపక పాలింపఁ, జాలినరుఁ గినిసి కూల్చు • బాలుఁ డయ్యున్. 263

చ. దారువులందు గూఢగతి • దాఁగినవహ్ని మథింప నుద్భవం
బై రహిఁ గాంచి కాననము • లన్నియుఁ గాల్చునరీతి గా సుతు లై
ధారుణి నెప్పువారలయెడం గలతేజము పహ్నివోలె నై
వైరులతోడనం బ్రబలి • వారలఁ గాలిచిపుచ్చు ద్రేస్మడిన్. 264

తే. పెద్దలరు డెందిఁ బ్వ్యఁడు • పిన్నతెల్ల, భయము భక్తియుఁ గలిగి వి • నయము హెచ్చ
నఘ పాగ్యాదులం గొల్చి • నన్నవారి, గలఁ నిసిఁగ • గని యా • వాస్తు • ఘనతుఁ దగఁగ.

క. ఏవాని యింట నిధుఁ, కేశిళ గానీ యింతి • యింకేం నాదరమున్
గాపింపఁబడిన యింటను, గాంపాసిక నుసిగు • మంచి గను నధిపా. 266

---

* భోగులు = పాములు.

తే. చోరుఁడును వ్రతత్యాగియుఁ • గ్రూరుఁ డాయు,ధోపజీవి వైద్యుఁడును సు•రాపి వేద
విక్రయియు భ్రూణహత్య గా•వించినాఁడు, హింసకుఁడు దగ రాతిథ్య • మిచ్చుటకును.

తే.‡లవణ మన్నము పెరుఁగు పా • ల్మధువు నూనె
గుడము ఫలమూలములు తిలల్ • కూరలును
వస్త్రములు నేయి మాంసము • వసుధ ద్విజుఁడు
విక్రయింపఁగ రాదెట్టి • వేళ నైన. 268

మ. సతతంబుల్ సములోష్టకాంచనుఁడు సం•తృప్త్యాదికారుండు ని
ర్గతనిందాస్తుతినిత్యచిత్తుఁ డయి వై•రాగ్యంబుఁ బొల్చున
న్నుతచారిత్రుఁడు భిక్షుకుం డగుచు పు•ణ్యక్షేత్ర నారణ్యభూ
గతుఁడై కందఫలాశనుం డగుచు నే•కస్థుం డుమ్ము నిత్యాలయుల్. 269

తే. బుద్ధిమంతున కపకార•ముం బొనర్చి, దూరముననుంటి నా కేమి•దోసఁ గటంచు
నెనఁగ రాదు తద్బాహువు • లెంతదూర మైనఁ జనుదెంచి హింసించు • నరులఁ బట్టి.

సీ. నమ్మిన నొక్కింత • నమ్మంగ నగుఁ గాని, నమ్మనివానిని • నమ్మ రాదు
కోప మింతయు లేక • గుప్తదానము చేసి, గుణగరిష్ఠుం డయి • కుదర వలయు
మధురంబు ప్రియమును గా • మాటలాడుచు నెప్డు, నెలఁతల వశమున • నిలువ రాదు
గృహలక్ష్ములగుటచేఁ • గినియక సతతంబు, కులకాంతలను బ్రోవఁ • దలఁప వలయుఁ

తే. దండ్రి నంతఃపురంబునఁ • దల్లి నంట,యింట గోవులఁ దనుఁ బోలు•నిష్టసఖుని
దాను గృషి వర్తకంబునఁ•దగినభృత్యుఁ,బుత్రు ద్విజసేవ నియమింపఁ•బోలు నృపుఁడు.

తరువోజ. రాజులకు సంతోషి•రక్షణ మొప్పు • పరిస్తుతింపఁగను ధ•ర్మస్తంబ మైన యొప్పు
రాజన్యసాధ•రాజ ముద్రికలు న•రేణ్య మరి న • ముద్రస్థానములు
పూజింపఁ దగువిద్యఁ • బొదలి మిత్రత్వ•మును నున్నవానితోఁ • బోలు మంత్రంబు
తేజరిల్లుర్ రాజు • స్థిర నట్టిమంత్రి•దివ్యబుద్ధిం జేసి • స్థిర వైభవమున. 272

ఆ. అప్రశస్తకార్య • మాచరించినవాఁడు, భ్రష్టుఁ డగుచుఁ దుదకు • నష్టుఁ డగును
సుప్రశస్తకార్య•శోధకుం డగువాఁడు, విపులసౌఖ్య మందు • విపులయందు. 273

క. మంచిపనుల్ సేయనివాఁ, డెంచం దుష్టుం డగుచుఁ గాన • నెప్పుడు మనము
న్నెంచి పౌనర్పం దగు నది, పెంచుర్ సిరి సుగము నసము • పృథ్విఁ జనులకున్.

ఆ. వేదహీనుఁ డైన•విప్రుండు శ్రాద్ధభో, క్త్రృతకుఁ గానియట్లు • క్షితితలమున
సంధివిగ్రహాది•షాడ్గుణ్యహీనుఁడై, మంత్రి తగఁడు కార్య•తంత్రములకు. 275

‡ పరిమళములు = సుగంధ ద్రవ్యములు.

క. ఆయవ్యయంబు లెఱిఁగియుఁ, బాయక మంత్రంబు కార్య♦పరతంత్రుండై
యేయెడ వర్తించెనురా, జేయుర్విం రాజ్యలక్ష్మి ♦ నెల్ల భజించున్. 276

ఆ. రాజు ననుచుఁ దాన ♦ రాఁబడి నంతయు, మ్రింగికొనక తనదు♦భృత్యజనుల
కెల్లఁ బంచి పెట్టు♦నిర్ధనుఁ డగునృపుఁ, డేర్మిఁ గాంచు నతఁడు ♦ పృథివిలోన. 277

ఆ. బ్రాహ్మణుండ యెఱుఁగు ♦ బ్రాహ్మణవర్తనంబు, భర్త యెఱుఁగు ♦ భార్యావర్తనంబు
నృపతి యెఱుఁగు మంత్రి♦ప్రతిభానము, రాజె యెఱుఁగు రాజు♦తేజ మెల్ల. 278

సీ. వధియింప దగినట్టి♦వైరి చేఁ జిక్కిన, విడనాడఁ దగదండ్రు ♦ వినుము నమ్ము
వృద్ధబాలాతుర♦వృద్ధిసురాదులఁ, గలహింప రా దెట్టి♦కాలమునను
నగుదన్క వెలయింపఁ ♦ దగదు కోపప్రసాదములు న మిత్రుల భేదములు వచ్చుఁ
గలిమిలేముల కెప్డుఁ ♦ గలఁగింపఁగఁ జెల్ల, నొకని మిక్కిలి ♦ కుందఁ జెప్ప

తే. లోకవృత్తము ప్రాజ్ఞుఁడు♦లో నెఱుంగు, నెఱుఁగఁ డితరుండు మూఢుండై ♦యెల్లవంటఁ
దగదు మందును ధనకుల♦ద్విజుల నెల్లఁ, జేసినప్పు డవును వానికి♦ చేటు మఱియు.

మ. ధనహీనుం డయినం గృతజ్ఞుఁడును వి♦ద్వాంసుండు దక్షుండు న
జ్జనమాన్యుండు ఋజుస్వభావుఁ డగు రా♦జన్యుం బరివేష్టించు భూ
జన మెల్లం ధృతి శాంతి దాంతియును శౌ♦చంబున్ సువక్తృత్వమున్
ధనలాభంబున కాకరంబు లగుచున్ ♦ దళ్కొత్తు నవ్వానికిన్. 280

తే. పాపుఁడుం గృతఘ్నుఁడు నిర♦పత్రపుండు, పరుల కింతయుఁ బెట్టని♦పామరుండు
రాజుకడనుండ నొప్పదు ♦ రాజ! వారి, పొత్తు కాలాహిపొత్తన♦ బోలుఁ జూడ.

తే. అంతరంగికజనులకు ♦ నలుక వొడము, నట్లు గావింప నా దోకం♦బైన తప్పు
లేనియప్పుడు తనకు ము♦ప్పును దాన, వారి దేవతలంబోలె ♦ వలయు వేఁడ.

తే. బాలురును స్త్రీల్ పరిముక్తులు ♦ పతితులు కిత
వులును మూర్ఖను లగువారు ♦ కొలువుఁ దీర్ప
రులుగ నుండఁగఁ గర్జముల్ ♦ నలువురాజు
వడి మునుఁగు నేట నశ్మప్ల♦వంబు వగిది. 283

ఆ. మిట్టిపడక తగిన♦యట్లు లుండెడువాఁడె, పండితుండు నాఁగఁ ♦ బరఁగు మిట్టి
మిట్టిపడెడువాఁడు ♦ మేదినిపైఁ గిత, వుండు నాఁగఁ బరఁగు♦చుండు నధిప. 284

చ. కితవులు జారిణుల్ పొగడఁ ♦ గేవలగర్వములో మెలంగుదు
వ్వతముఁ దజస్రమున్ సుఖ మొ♦నంగ నిల న్మనఁ జాలఁ డట్లు నీ
సుతు డధముండు పాండునృప♦సూనులఁ గా దని పీనిన క్షితి
క్షితి నిడి తింతలోఁ గనము ♦ చెల్లినవానిని గాఁగ పీనినిన్. 285

వ. అనిన విని ధృతరాష్ట్రుండు. 286

క. పురుషుండు బొమ్మ తెఱంగునఁ, దిరుగాడుచు నుండు బమ్మ త్రిప్పలఁ బడుచున్
జరుగునది జరుగక యుండదు, పరిదేవన మేల మనకు వలయునొ చెపుమా. 287

వ. అది యట్లుండనిమ్ము నా కింకను నీమాటలు విన మనంబు ఉవ్విళ్లూరుచున్నయది నవ
హితుండవై యున్నవాఁడం జెప్పు మనిన నతం డిట్లనియె. 288

క. అనుభవకాలము రాకుం, డిన వ్యుత్పత్తి యేగుదెంచి నీతి మెయిం జె
ప్పినదాని హిత మటంచున్, జను లింతయు నే గ్రహింపఁ జాలరు కాదే. 289

క. ప్రియుఁ డగు ధనదానంబునఁ, బ్రియవాదమునన్ జనుండు ప్రియుఁ డగు వీరిన్
బ్రియు లనఁగ రాదు మంత్రి, ప్రియుఁ డగునా డే ప్రియుండు పృథ్వీనాథా.

క. సాధువులుం బండితులున్, మేధావులు తగరు వేరమిం జేయఁ దగం
బోధించువారు ప్రియులా, బోధకులకుఁ బ్రియము సేత పోలు నరేంద్రా. 291

ఉ. పుట్టిననాఁడ చెప్పితిని గొలిచి దుశ్శకునంబు లెల్ల నీ
చెట్ట సుయోధనున్ విడువఁ జిత్తము చేయుము శేషనంతతిన్
నెట్టనఁ గాచికొ మ్మనుచు నీ వటు సేయమి నెల్లవారికిన్
మట్టి మొనంగ నయ్యెఁ గద మానవనాథ! యిఁ కేమి చెప్పుదున్. 292

తే. అధికవృద్ధిమూల మైనక్షయం బది, క్షయము గాదు మిగుల క్షయము మూల
మైనవృద్ధి వృద్ధి యనఁగాదు సుమి యింత, తెలియవైతి కొడుకు తిరిసి చేసి. 293

క. ధనవృద్ధులు గుణవృద్ధులు, నన నిరుదెఱఁ గందు మేటి యా గుణవృద్ధుల్
గనుఁగొన గుణహీనులు నీతనుజన్ములు వారి విడువఁ దగు నీవు దైనన్. 294

తే. అనుడు ధృతరాష్ట్రుఁ డిట్లను నయ్య నీవు రాఁ గలుగుదాని నంతయుఁ బ్రాజ్ఞ లెస్స
నోజఁ జెప్పితి నను విడ నోప సుతుని, ధర్మ మెందందు జయ మని తలఁచుచుందు.

వ. అనిన విదురుండు వెండియు. 296

మ. గుణసంపన్నుఁడు భూతకోటి కెపుడుం గోరుం డు కీడింతయున్
గుణహీనుండు పరాపవాదపరుఁ డై కూర్చున్ మహాదోషముల్
గణుతింపం దగ గట్టివానిఁ గడు నిక్కంబైన దత్సంగతిన్
గుణమానేళ్ళి బరిత్యజింపఁ దగు యోగ్యుం డైన వాఁ డెమ్మెయిన్. 297

ఉ. బూతికి లేక పేదపడి పొల్పఱి పోయి దీనభావునిన్
జ్ఞాతి నను గ్రహించినను సంపద పెంపగు నంత్రు గాన నీ
జ్ఞాతులు పాండవుల్ పరమశాంతులు దాంతులు వారి పృథ్వికిన్
బ్రాతిగఁ గొన్ని యూళ్ల నలఁతి పల్లియ లైన నొసంగి ప్రోవవే. 298

ఆ. పెద్దవాఁడ వీవు • పేర్మి వారును వీరుఁ, గూడి మాడి కోర్కి • కొనలు సాఁగ
నుండునట్లు సంధి • నొనగూర్ప యత్నింపు, మధికయశము వచ్చు • నందువలన. 299

క. హితముం గోరినవాఁడను, హితుఁడను నీ కివుడు నేను • హిత మెఱిఁగింతున్
మతి నిలిపి నాదునొడువులు, సుతు లెల్లరు మనెదుపథముఁ • జూడుము వేగన్. 300

సీ. జ్ఞాతివైరం బెప్డు • చనదు జ్ఞాతులఁ గూడి, సౌఖ్యంబుఁ బొందుట • చనుముఁ గదవె
జ్ఞాతు లుత్తము లైన • జను నుద్ధరించెద, రధము లైనను ముంతు • రధినముమ
నుత్తముల్ పాండవు • లోము వారలఁ దెచ్చి, తపులదు నీకు శాత్రవులభయము
శ్రీమంతుఁ డగుజ్ఞాతిఁ • జెంది యన్యజ్ఞాతి, వగచిన వానికి • వచ్చుఁ గీడు

తే. కాన పాండవు లట్టుంట • కాదు నాదు,పలుకు వినవేని రణమందు • వారో వీరో
మడిసినప్పుడు వగచుచు • మంచ మెక్కి, కుందునం జేసి పోదువు • కుమిలి కుమిలి.

తే. అట్లు రాకుండఁ దొలుదొల్త • నరసి యరసి
తగినగతి వోవ నగు నీదు • తనయునకును
దవ దనుచు బుద్ధి సెప్పి పాం • డవులఁ బిలిచి
రాజ్యమున నిల్పు మింతయుఁ • బూజ్యుఁడ వయి. 302

చ. తెలిసినవారు చెప్పినగ • తిన్ గమనించి కృతార్థుఁ డయ్యెనే
నిలవయిఁ గీర్తిమంతుఁ డగు • నెంత ప్రవీణుఁడు నేని జ్ఞానమున్
గలియాఁగఁ గూర్పకున్న నొక • కార్యమునుం బొనరింపలేక మి
క్కిలి వగ లంది కుందెడిని • గించుతెఱంగున నైన రేశ్వరా. 303

ఆ. పాపపంకమునకుఁ • బడి పార మందఁ డ,కార్య మాచరించు • కష్టుఁ డిష్ట
సిద్ధు లంది మీఁద • శివలోకమున కేగుఁ, బుణ్య మాచరించు • పురుషుఁ డరయ.

తే. *మదము స్వప్న మవిజ్ఞాన • మునితహృద్వి,కారము కుమంత్రి విజ్ఞాను • గానిదూత
యనెడునాఱును మంత్రభే • దానునములు,నీనిఁ డిగ్రవ్వముఁ గూడి • విజయ మందు.

క. చదువక వృద్ధులసేవం, బొదలక నీతికిఁ బోలు • పురుషుం డైనన్
మది నెఱుఁగి లేఁడు ధర్మార్థదశం దా నిట్టి దనుచు • ధరణీనాథా. 306

తరళము. ‡వినఁగ నొల్లనివానికిం బొది • వించుబోధన యంతయున్
వనధిమధ్యమునందు వైచిన • వస్తువట్టు లనాత్ముఁ డౌ
జనునియం దిడువిద్యయట్లు ప్ర • శాంతవహ్నిపదంబునం
దనఁగ వేల్చినహోమ మట్లు ని • రర్థకం బగు వింటివే. 307

* అయనము = మార్గము. ‡ అనఁగు = కలయు.

ఆ. బుద్ధిమంతుఁ డైన • పురుషుండు మది నెంచి, బుద్ధిబలమువలనఁ • బోలఁ గాంచి
వినియుఁ గనియుఁ బ్రాజ్ఞుఁ • డని తోఁచెనేనియు, వానితోడ మైత్రి • వలయుఁ జేయ.

తే. వినయ మయశంబును హరించు • విక్రమం బ
నర్థమును ద్రుంచు క్షమ క్రోధ • మపనయించు
విమల మాచార మవలక్ష • ణములఁ ద్రుంచు
ననుచు నెఱుఁగుము నీవు నెమ్మనమునందు. 309

తే. ధరణి రాజోపసేవితు • ధార్మికుఁ బ్రియు, దర్శనుని బహుమిత్రులఁ • దగులువాని
వైద్యు సువచను మిత్రుఁగా • వలయుఁ గొనఁగ, ననుచు నీతిజ్ఞ లగువార • లనిరి వింటె.

క. అకులీనుఁ డైన మర్యా, దకు నై దుష్కార్యగతికిఁ • దగులక ధర్మా
త్మకుఁ డైనజనుఁడు ఘనుఁ డని, పరికటింపంబడుఁ గులీన • వర్గమునందున్. 311

క. మతిగాని ప్రజ్ఞగానీ, స్తుతవిశ్వాసంబుగాని • తుల్యము లయినన్
క్షితి వారిమైత్రి కెప్పుడు, చ్యుతి గలిగెడుమాట విసము • నూవె నరేంద్రా. 312

తే. గర్వి దుర్బుద్ధి కపటి మూ • ర్ఖప్రియుండు, క్రూరకర్ముఁడు నిజధర్మ • రహితుఁ డధిక
సాహసప్రధానుఁడు నగు • జనునితోడఁ, జనదు మేధావి కెపుడు మైత్రిని బొనర్ప.

తే. ధార్మికుఁడు సత్యవాది కృ • తజ్ఞుఁడు దృఢ, భక్తి గలవాఁడు భవ్యప్ర • వర్తనుం డ
నీచుఁడు జితేంద్రియుండును • నిరత మైత్రి, కర్హు లగుటఁ దృజింపరా • దట్టివారి.

తే. క్షమయు ధృతియును సర్వభూ • తములయందు
మార్దవ మసూయయును మిత్ర • మానసయును
ననఁగ నీయేను నరులకు • నాయు వొసఁగు
నని వచించిరి పెద్దలు • మనుజనాథ. 315

చ. చెడిరెను నన్నవాని దృఢ • చిత్తముతోఁ జెడకుండఁ గార్యముల్
నడపుచు నీతివర్తనము • నం బయి పశ్చిమదానికిన్ బదుల్
వడయ నెఱింగి కాలగతి • వట్టి మెలంగుచుఁ గార్యశేషమున్
గడఁగొనురీతిఁ జేయఁ గడ • కట్టుజనుండు చెడం డెపుడున్. 316

క. మనమున వాక్కునఁ గర్మం, బునఁ బాపము లాచరింపఁ • బోవక శుభవ
ర్తనమునఁ బోయెడువానికి, ననిశము కళ్యాణ మబ్బు • నండ్రు మునీంద్రుల్. 317

తే. శ్రుతము నార్జవ ముద్యోగ • మతిధృతియును, మంగళాచరణం బప్ర • మాద ముచిత
వర్తనంబు పూర్వోత్తర • వరవిచార, మివి లభించిన సంపద • లవి లభించు. 318

సీ. శుభలాభసంపదల్ • సొంపొందుటకు నని, ర్వేదమే మూలమై • వెలయుచుండు
ధర ననిర్విణ్ణుఁడు • గురుతరసౌఖ్యంబు, నొందు సంకటముల • డిందుపడక

మదిలోన నుత్తమంపదముఁ గోరెదునృపునకు శాంతియే ప్రధానమ్ము నూవి
షమునకు మించినతేలు ♦ షమ నొండులేదు, క్షమికి సర్వంబు వశంబు యగును
ఆ. దానవులకు బలము ♦ తపమును బ్రిహ్మవే, త్తలకు బలము శ్రుతియు ♦ ఖలులబలము
ప్రాణిహింస సుగుణ ♦ వంతులకు బలంబు, శమ మటంచు నెఱుఁగఁ ♦ జను మహీశ.
చ. తనకు బలంబు గల్గినను ♦ ధర్మవిరుద్ధముయే నశక్తున
ట్లనయము నోర్చి యుండ నగు ♦ సర్థవిచారణ మాచరించుప
ట్టున నగుకీడుమేళ్ల కెవ్వం డనుఁ జ్ఞానవివేకికే శమం
బొనరెడు ధర్మమ్ముం జెడక ♦ యుండఁగఁ గామము నొంద నొప్పెడుఁ. 320
ఉ. ఏమువుగొట్టువానికడ ♦ నెప్పుడు లే దనువానిచెంత నే
నాఁడు నొకండు యత్నము నో ♦ ర్పనివానియెడన్ శమంబునం
బూనినివానిపొంత పలంనుం డగునాతనియొద్ద దాంతి నా
నోడమువానిదండ సిరి ♦ యుండదు యుండిన రెండునాళులే. 321
క. ఋజుమార్గమందు నుండుట, వృజినము లగుపనులు సేయ ♦ వెఱచెడువానిన్
గుజను లశక్తునిఁగా నెంచి జగంబున నెపుడు గేలి ♦ సేయుదు రధిపా. 322
క. అతిసాధువు నతిదాతను, నతిశూరు నతివ్రతున్ భంయాబునఁ జేరన్
మతి సేయదు శ్రీ గావున, నతిమాత్రము సెల్ల దెల్లంయందు నరేంద్రా. 323
మ. తనకుం దోఁప కొకళ్లు సెప్పిన వినం ♦ దాత్పర్యముం జేయ కే
ఘనుఁడన్ నానరివాఁడు లేఁ డని మహాంగర్వంబునం దోఁగువా
నిని రోయున్ సిరి వెఱ్ఱిగొడ్డుపగిదిన్ ♦ నిల్వంగఁబో కెక్కుడేఁ
జను భూయిష్ఠగుణాగుణంబులను మెంచ్చంబోదు త్రా నెప్పుడున్. 324
చ. శ్రుతులు పఠించినందులకు ♦ సోమమునం గగ వహ్ని వేల్చుటల్
శ్రుతము లెఱింగినందులకు ♦ శుద్ధచరిత్రము నొందఁ గల్గుటల్
సతులను బొందినందులకు ♦ సంతతసంతతిసౌఖ్య మందుటల్
తతధన ముండినందులకు ♦ దానము భోగమునున్ ఫలం బగున్. 325
ఉ. లోకమునం దధర్మమున ♦ లోఁగొని యుండినవిత్తరాసులన్
దేకువఁజేసి పుణ్యగతిఁ ♦ దేరెద నంచుఁ దలంచి సత్క్రియా
నీకమునందు వెచ్చపడ ♦ నిల్చినదాన ఫలంబు మృగ్య మాఁ
గాకులఁ గొట్టి గ్రద్దలకుఁ ♦ గా నిడిన ట్లగు నూవె భూవరా. 326
తే. పాలు నీళ్లును దుంపయుఁ ♦ బండు నౌషధము హవిస్సును గురునివాంక్యమును ద్విజుని
కోర్కి దీర్చుట యనునివి ♦ కొంచెమేని, వ్రతవిఘాతము సేయవు ♦ వసుమతీశ. 327

* భూయిష్ఠగుణాగుణంబులు = అనఁగా నెక్కువ గుణమై నను ఎక్కువ యగుణమైన నని తాత్పర్యము.

క. తనయాత్మకుఁ బ్రతికూలం, బని తోఁచినదానిఁ బరుని ♦ కనుసంధానం
బొనరింప రాదు మిక్కిలి, యును నావశి యగున యేని♦యును గురునాథా. 328

తే. వసుమతీశ! యక్రోధము♦వలనఁ గ్రోధ,మును నసాధువుఁ గా సాధువు♦పొత్తువలన
దానమునఁ జేసి కృపణుని♦నూనృతమున,ననృతముం గెల్చు మే లంద♦నగు నరునకు.

తే. స్త్రీలు ధూర్తులు సోమరుల్ ♦ బాలిశులును,భీరువులును కృతఘ్నులుఁ♦జోరులు నతి
కోపనులు షండులును నాస్తి♦కులును బరువ,మానులును విశ్వసింపఁగ ♦ రానివారు.

క. అనిశము పెద్దలఁ గొలిచెడు,జనునకు నాయువును శ్రీ య♦శంబును బలముం
గనుఁగొన వృద్ధిం బొందెడు, నని వేదములు చెప్పుదు వినఁగ ♦ నయ్యో నరేంద్రా. 331

క. గురువిక్లేశమువలనం, వరధర్మాతిక్రమంబు♦వలనం విద్వ
ట్పరిచర్యవలన నగుదు,ర్భరకార్యము సేయఁ బూన ♦ రా దెవ్వనికిం. 332

క. చదువనిపురుషుఁడు సంతతి, పొదలనిసంగమము రాజుఁ ♦ బొందనిరాష్ట్రం
బెదియును నాధారము లే, కొదవిన వ్రజ శోచ్య మగుచు ♦ నుర్విం దనరుం. 333

తే. ముదిమి దేహికి నెపుడు మార్గ♦మున నడచుట
ముదిమి జల మూరి పాఱుట ♦ భూధ్రములకు
ముదిమి సురతంబు లేమి పూఁ♦బోఁడులకును
ముదిమి వాక్శల్య మాత్మకు ♦ సదమలాత్మ. 334

సీ.* శ్రుతులకనామ్నాయ♦గతి దోష మవ్రతం, బవనసుపర్వుల ♦ కథికదోష
మిలకు దోషమ్ము వా♦హీకదేశము లసృతము పూరుషునకు దో♦షము తలంప
సతికిఁ గౌతూహల ♦ మతిదోష మతిథికిఁ, బరదేశగమనంబు ♦ బహ్వాలదోష
మపరంజికిం దోష ♦ మగు రజతము రజ,తమునకు దోషము ♦ తగర మగును

తే, దగరమునకు దోషము సీస ♦ మగును సీస
మునకు దోషము చిలు మగుఁ ♦ బూరుషునకు
ననృత మది దోష మగుఁ గాన ♦ మనమునందు
దానికిం జంక వలయు నో♦మానవేంద్ర. 335

తరలము. నిదుర వోయి సమాప్తి నిత్తుమె ♦ నిద్రికుం సతితో రతిం
బొదలి కామముఁ బుత్తుమే సురఁ ♦ బొంది త్రాగుముఁ దీర్తుమే
చిదుగు లేసి కృశాను నాఱఁగఁ ♦ జేయఁ జాలుదుమే సుఖం
బెసియును న్విడ లేము దానికిఁ ♦ దృప్తి లే దొకనాఁటికిం. 336

* వాహీకదేశము — పడిటిసట్లు

క. ఎప్పటికేని విపత్తులు, ముప్పని తత్సుఖమునన్ విముక్తుఁడు గాఁడే
నప్పురుషుజీవితం బది, నిష్ఫలఁ బశుప్రాయ నాఁగ • నెఱిఁ దొలఁగు నృపా. 337

ఉ.*శాత్రవులన్ జయించి విలసత్క్రియలం బొదలించి దారలన్
మిత్రులఁ గోర్కిఁ దీరనటు • మిక్కిలి రొక్క మొసంగు పట్టిఁడే
ధాత్రిఁ బ్రశస్తజన్ముఁ డయి • తాఁ బొలుపొందు సహస్రజీవియై
పాత్రత నొంచినం జనుఁ డనర్థను చావఁగ నైన వాఁడె పో. 338

క. ధనకోశవస్తువాహన,వనితాజనగణము తనకు • వలసినయంతం
దినఁ జాల దనెడుచిత్తమె, హీనరేపు నని తెలిసి నీవు • మోహము విడుమా. 339

తే. పాటియు జెప్పఁదరాదు • మానసమున, సహజ నీకు జనించిన • చంద మైనఁ
బుత్రులకు బోరెనలపాటు • పౌత్రులకును, జెలిమిఁ బొవును మొత్త నై • చిత్త మమర.

ఉత్సాహము. ఎందుఁ జెడ్డ తగులఁ బోవ • కెల్లరున్ గణింప లోఁ
బొందుపఱిచి కార్యములను • బుద్ధి చేసి ధర్మవుం
గందువలకుఁ దవిలి యున్న • ఘనుఁడు విడిచి కుబుసమున్
బొందుపడినపాముపగిదిఁ • బొదలు వదలి దుఃఖముల్. 341

తే.†అనృతమాడుట రాజుచెంతను వసించి
కొండెములు చెప్పుచుంటయు • గురు నలీక
మున నిరోధించుటయు ననుమానగతులు
బ్రహ్మహత్యకుఁ దుల్యముల్ • పార్థివేంద్ర. 342

క. తలఁప నసూయయు మృత్యు,స్థల మతివాదంబ సిరికి • శస్త్రము గురువుం
గొలువమి త్వరయున్ శ్లాఘయుఁ, దలపోయఁగ విద్య కరులు • ధరణీనాథా. 343

తే. చాపలంబును మోహము • స్తబ్ధతయును
మదము నాలస్యమును నభిమాన మనిశ
గోష్ఠియును ద్యాగమును విద్యఁ • గోరువారి
కగుచుఁ దోషములు నాఁగ • నలరుచుండు 344

వ. విద్యార్థికి సుఖంబును సుఖార్థికి విద్యయుం గలుగ నేరవు గావున సుఖార్థి విద్యయును
విద్యార్థి సుఖమునుం ద్యజింప వలయు. 345

తే. అగ్ని కాష్ఠములకు సింధు • వాపగలకు, నంతకుఁడు భూతములకు న • బ్జాక్షు లెల్లఁ
బూరుషులకును సంతృప్తి • పొంద రనుచు, నుల్లమందుఁ దలంపు మో • యుర్వినాథ.

* సహస్రజీవి = ఇట సంవత్సర మధ్యాహారము. † అలీకము = అప్రియము;

తే. ఆశ ధైర్యమును హరించుఁ ♦ నంతకుఁడు న
మృద్ధిని హరించుఁ గ్రోధము ♦ శ్రీ హరించుఁ
గృపణత హరించు యశము హా♦రించుఁ బని న
రయుమి క్రుగ్గవిప్రుఁడు రా♦ష్ట్రము హరించు. 347

వ. అజోష్ట్రాశ్వాదిపశుకాంస్యరజతవీణాదర్పణధనుస్స్మృతవృషభాదు బహుశంఖస్వర్ణనాభిరోచనా
దిశోభనద్రవ్యంబులు దేవబ్రాహ్మణాతిథిపూజార్థంబు లిల్లుగృహంబుల సంపాదించి
యుంచుకొనవలయు నని శాస్త్రసమ్మతం బని మఱియును. 348

మ. అపకృష్టిన్ భయశోకమోహములఁ బ్రా♦ణాపాయముం గల్గ నా
నవు దైనన్ విడరాదు ధర్మ మది ని♦త్యం బాత్మ యుం గాదె న
ల్లవు నీ సౌఖ్యము దుఃఖముల్ గన నని♦త్యంబుల్ ప్రకృత్యర్థముల్
స్వవశోద్భాగ్రణి నీ వనిత్యముల కిం♦కే నాస వీడం దగున్. 349

తే. నిత్యములయందు నీబుద్ధి ♦ నిలువఁ జేసి, నిత్యసంతోషి వగు మది ♦ నీకు లాభ
హేతు వగు నట్లు గా కిట్లు ♦ హేయ మాని, నిత్యసుఖ మొంచి తపియింప♦నీతి యగునె.

మ. ధనధాన్యంబుల నిండి యున్న ధరణిన్ ♦ ధైర్యం బవార్యంబుగా
మును పాలించి సుహాసుభావు లగుచుం ♦ బొల్పొందుభూమీంద్రు లె
ల్లను నానావిధభాగ్యభోగ్యములు సెం♦ల్లన్ రాజ్యముల్ వీడి పో
వని కాలాంతకుచేతఁ జిక్కి [illegible] సనాతనమో భూవరా. 351

చ. కని పెనుఁ గాంచి పెంచి కడుఁ ♦ గష్టములం బడి పెద్దవానిఁ గా
నొనరిచినట్టిపట్టి మృతి ♦ నొందిన నేడ్చుచు వల్లకాటికిన్
గొని చని చిచ్చు వెట్టి యొక♦కొంచెము కొంచక కట్టెయుం బలెం
గనుఁగొని కాల్చి వత్తు రిది ♦ కాలమహత్త్వము నాఁగఁ బోలదే. 352

ఉ. అక్కట మిత్రవారతఁ బను♦నాతనివిత్తము లాఁతు లెల్లరున్
మెక్కుదు రక్కళేబరము ♦ మీఁదికి నేగదు దాని నగ్నియో
కుక్కలొ నక్కలో మెసవుఁ ♦ గూడి యొకండును బోఁడు వానితో
నిక్కడిపుణ్యపాపముల ♦ యోగును మూఁగికొనంగ నై వడిన్. 353

తే. వంధ్యవృక్షంబులం బక్షి♦వార మెల్ల, నదలినట్టులు మృతకళే♦బరము విడిచి
పుత్రమిత్రకళత్రముల్ ♦ పోదు రవలఁ, గర్మ మొక్కఁడు వెన్నంటిఁ ♦ గదలు వింటె.

క. జతనించి ధర్మకర్మము, క్షితితలమున జనుఁ డొనర్చఁ ♦ జెల్లును దానన్
వితతయశం బిచ్చట నై, సతతసుఖం బచట నగును ♦ క్ష్మాతలనాథా. 355

క. ఈలోకంబునకుం బై, నాలోకంబునకుఁ గ్రింద • నంధతమం బై
క్రాలునది మోహ మింద్రియ,జాలంబున కీవు దానిఁ • జతఁ బడకు మటన్. 356

క. నాయీవచనము విని నీ, పేయెడ నమ్ముక్రకార • మెఱిఁగితి వేనిన్
బాయనికీర్తియు నిచ్చటఁ, బాయనిసౌఖ్యంబు నచటఁ • బడయుదు వనఘా. 357

చ. పొలుపగునాత్మ యన్ననది • పుణ్యము దానికి రేవు సత్యమే
సలిలము ధైర్యమే తటము • సత్కృపయే సుతరంగపంక్తి యై
వెలయును దానిలో మునిఁగి • విశ్రుతపుణ్యుఁడు పూతగాత్రుఁడై
పొలిచెను నూర్ధ్వలోకముల • పొంత ననంతసుఖప్రసంగతిన్. 358

తే. *మఱియుఁ బంచేంద్రియములు లను • మహితజలము
గలిగి కామము క్రోధ మన్ • గ్రాహములకు
నిలయ మగు నొంటునది దాని • ములుగక ధృతి
యనెడుతరి దుర్గములు దాఁటి • చనఁగ వలయు. 359

తే. ప్రజ్ఞచే విద్యచేత ధ • ర్మంబుచేత, వయసుచే వృద్ధు డగువాని • బంధుజనుని
గౌరవించి ప్రసాదంబుఁ • గాంచి వానివలనఁ గార్య మకార్యముఁ • దెలియ వలయు.

క. ధృతిచే శిశ్నోదరములు, మతిచేఁ గన్నులును జెవులు • మఱి కన్నులచే
సతతము కాళ్ళేతులు కర్మతతులచే మనను వాక్కు • మనుపఁగ వలయున్. 361

ఉ. స్నానము సంధ్యయున్ జపము • సల్పుచు సత్యమ పూని పల్కుచున్
మానుగ వేదశాస్త్రముల • మధ్యమునందుఁ జరించుచున్ గురు
ధ్యానముఁ జేయుచుం బతితు • లై పనువారిమరాన్నముం దినం
బూనక నిత్యకర్మతతిఁ • బొంది మహీసురుఁ డుండు బ్రహ్మమున్. 362

చ. శ్రుతులఁ బఠించి జన్నములు • చొప్పడఁ జేసి తదీయవహ్నులన్
సతతము గొల్చి పెల్చనఁ బ్ర • జాపరిపాలన మాచరించుచున్
క్షితిసురరక్షణార్థముగఁ • జేకొని శస్త్రము సంగరంబునన్
హతుఁ డగుపార్థివుం డెపుడు • నాకమునందు సుఖించు నెంచఁగన్. 363

ఉ. విద్దెలు నేర్చి క్షత్రియుల • విప్రులఁ గొల్చుచుఁ గాలమందు సం
పద్దశకుం దగన్ ధనము • పంచి సమాశ్రితకోటి కిచ్చుచున్
బెద్దలభక్తి నేమఱక • పీల్చి త్రివేదపవిత్రగంధమున్
బొద్దులు పుచ్చు వైశ్యనకుఁ • బొందఁగ నయ్యెడుఁ బుణ్యలోకముల్. 364

---

* ముఱుగు = మునుఁగు.

ఉ. ద్విజుల నజస్రముం విధివి ♦ ధిం గొని కొల్చుచు నాలఁ గాచుచున్
నిజకులధర్మతత్పరత ♦ నిచ్చలు సత్క్రియ లాచరించుచున్
సుజనులతుష్టికిం దగిన ♦ చొప్పున నొప్పుచు ధూతకల్మష
వ్రజుఁ డయి పాదజుం డొడలు ♦ వాసినపై దివి సౌఖ్య మందెడున్. 365

తే. నాల్గుజాతులధర్మముల్ ♦ నా యెఱింగినట్లు చెప్పితి ధర్మజుం ♦ డట్టిరాజ
ధర్మమునఁ గాక యుండుట ♦ తగవు గాదు, చెప్పితిని వానిఁ బిలిపించి ♦ చేయు మట్లు.

వ. అనిన విని ధృతరాష్ట్రుండు విదురుదిక్కు మొగంబై యి ట్లనియె. 367

తే. నీవు చెప్పిన దంతయు ♦ నిక్క మగును, బాండవులపట్ల నా కిట్లు ♦ పరఁగు నైన
మా సుయోధనుఁ గనినప్డు ♦ మాఱు నిద్ది, కాలసూత్రము గా కేమి ♦ కలదు తెలియ.

క. దైవమును గడవ నేరఁగ, నేవానికిఁ దరము గాద ♦ యే నెంతు మదిన్
దైవము బలవత్తర మని, యేవేళం బౌరుషంబు ♦ హీనం బనియున్. 369

వ. అని మఱియును. 370

సనత్సుజాతపర్వము.

తే. తెలిపితివి సర్వధర్మముల్ ♦ తేటపడఁగఁ
దెలియఁ జెప్పుము మఱియును ♦ దెలుపఁ గలవి
యుండెనేనియు నీపల్కు ♦ లొప్పుచుండు
నతివిచిత్రంబు లనుడు ని ♦ ట్లనియె నతఁడు. 371

తే. అవనినాథ! సనాతనుం ♦ డగు సనత్సుజాతుఁడు పురాణుఁడు కుమారుఁ ♦ డై తలిర్చు
బుద్ధిమద్వపస్యుఁ డతఁడు సమిద్ధతేజుఁ, డెపుడు మృత్యువు లే దని ♦ యే వచించు.

వ. అమ్మహాత్ముండు గుహ్యంబులుఁ బ్రకాశంబులు నగు నీహృదయసంశయంబు లెల్లం దీర్చు ననిన ధృతరాష్ట్రుండు. 373

ఆ. విదుర! నీ వెఱుంగ ♦ వే పురాణుం డమ్మ, హాత్ముఁ డెఱుఁగఁ ♦ జేయునట్టి దెల్ల
నెఱుక గలిగెనేని ♦ నీవ నా కెఱిఁగింపు, మనుచుఁ బలుక విదురుఁ ♦ డనియె నిట్లు.

ఆ. శూద్రయోనియందుఁ ♦ జూపట్టుటం జేసి, నాకు నింతకన్న ♦ వాకొనంగఁ
దగదు నే కుమారుఁ ♦ డగు నమ్మహామహాత్ముల బుద్ధి నెఱిఁగినట్టివాఁడ. 375

క. విను బ్రహ్మజాతిఁ బొడమిన, ఘనుఁ డంతరహాస్య మైనఁ ♦ గాని వచింపం
జను నట్టివాని గర్హింపను దలఁపరు వేల్పు లిట్లు ♦ పలికితి దానన్. 376

ఉ. నావుడు నాంబికేయుఁ డను ♦ నాకు సనాతనుఁ డైన యమ్మహా
భావునిఁ జూచుభాగ్య మది ♦ పట్టునె యీప్రభవంబునం దిటన్

నీవు వచింపవే యనుడు • నిర్మలచిత్తమునం దలంచె న
ప్పావిదురుండు లోకవినుత • తాత్మకుఁ డైన సనత్సుజాతునిన్. 377

ఆ. తలఁచునంతలోనఁ • దెలిసినవాఁ డయి, తనదు మ్రోల నయిన • మునివరేణ్యు
వెలయఁ గాంచి మ్రొక్కి • విధిదృష్టవిధమునఁ, గొలిచి నేవ దేఱఁ • బలికె నిట్లు. 378

మ. భగవంతుండవు నీవు నీకరుణకుం • బాత్రుం డితం డయ్యె ని
జ్జగతీనాథునకున్ వచించుటకు నేఁ జాలన్ జరామృత్యువుల్
సుగముల్ దుఃఖము క్షుత్పిపాస లరతుల్ • లోనైన సదోషంబులం
దగులం బోక సుఖించుమార్గమునఁ ద • త్త్వం బానతీ వేఁడెదన్. 379

తే. అంత ధృతరాష్ట్రుఁడు మనీషి • యలవిదురుని
వాక్యమును గౌరవించి యో • వ్వారు ప్రకృతి
జనులు లేనవ్వ బ్రహ్మవి • జ్ఞాన మొంద
నెంచుచుఁ సనత్సుజాతునిఁ • గాంచి పలికె. 380

ఆ. ఓసనత్సుజాత! • యుపదేశ మొనరించితి వఁట లేదు మృత్యు • వనఁగ నని
తివిరి దాని గెలువ • దేవాసురుల్ బ్రహ్మ, చర్య మాచరింత్రు • నక్క మెద్ది. 381

వ. అని యడిగిన సనత్సుజాతుం డిట్లనియె. 382

సీ. కర్మమునన్ ముక్తి • గలుగ దందురు కార్మ, లది లే దటం డ్రు తత్త్వార్థవిదులు
వినుము చెప్పెద రెండు • విధముల నవిరోధ, ముగ నట్టు లని శంక • తగుల నీక
కలదు లే దనురెండు • గతులును సత్యము, లై ప్రవృత్తిం జేసి • యలరుచుండుఁ
గవులు మోహ మెమృత్యు • వవునందు గ్రప్రమాద, మృతియనుచున్ బ్రమాద మమృత

తే.*మనుచు నే నందుఁ బ్రమాద • ముచే నసురులు
మహిం బరాభూతులైరి గప్రమాదమునను
బ్రహ్మభూతులై రెల్లసు • రలును దలఁప
బులివలెన్ మృత్యు జనులఁ జం • పుట హుళక్కి. 383

క. అది చంపి జనుల మెసఁగెడు, నది యేపిం బులికిఁ బోలె • నాకృతిఁ గవ నా
నది లేదు గాన మృత్యువు, మది నరయఁగ లేనియదె ప్ర • మాదము దక్కన్. 384

చ. అనుగుఁడు బ్రహ్మచర్యఁ దఖి • లాత్మనివాసుఁడు ధర్మమూర్తి యా
యమునివచింత్రు మృత్యు వని • యజ్ఞులు కొంద రెఱుంగలేమి నం
యమనిఁ బరేతరాట్టగుచు • నాతఁడు రాజ్యము సేయుచుండు ను
త్తములకు నెల్ల నుత్తముఁడు • తా నయి దుష్టుల కెల్ల దుష్టుఁడై. 385

* ప్రమాదము=బ్రహ్మభావప్రచ్యుతి. అప్రమాదము=స్వాభావికబ్రహ్మరూపావస్థానము;

మ. విను కామంబునఁ జేసి మానవున కాఁ♦విఖ్యాత మౌఁ గ్రోధ మం
దున లోభాత్మక మై ప్రమాద మిరవొం♦దున్ మిత్తి నా నద్ది యే
యున నా నే ననుభ్రాంతి వేఁడును విమూ♦ఢాయత్తచిత్తంబునం
జనుచుం దాఁ బరమాత్మయోగమును నెం♦చం గాంచ లేఁ డెప్పుడున్. 386

చ. ‡జనులు విమోహితాత్ములయి ♦ సంతత మట్టిప్రమాదమృత్యుకా
ననమునఁ జిక్కి ప్రేతలయి ♦ సారెకు నిచ్చటనుండి యచ్చొటున్
జని పొగదారిఁ గర్మము పొ♦సంగెడుదాఁక వసించి వెండి మే
నన గగనాదికక్రమము♦నం బడుచుండ్రు పరిభ్రమించుచున్. 387

ఆ. అంతటన్ శరీరు ♦ లగువారి సింద్రియ, దేవతల్ గ్రసించి ♦ త్రిప్పుచుండ్రు
దానఁ జేసి తద్గు♦ణానుసారముగఁ జా, వెనఁగుచుండు నదియె ♦ మృత్యు వరయ.

మ. జననంబున్ మరణంబు లేక తిరమై ♦ సౌరందుజీవుం డిటుల్
జననంబున్ మరణంబు నొందు ననుచుం ♦ జర్చింప నా వింటివే
జను లిప్పాటఁ బ్రవాహరూప మగుసం♦సారాబ్ధినిర్మగ్నులై
ఘనతాపత్రయముహ్యమాను లయి మో♦క్షం బంద లే రెన్నఁడున్. 389

ఉ. కర్మఫలానురాగు లయి ♦ కర్మములం బొనరించి కర్మఠుల్
కర్మగుణానుసారముగఁ ♦ గ్రాలుచు సంసృతిఁ గూలుచున్ సదా
నిర్మలతత్త్వయోగమున ♦ నిల్వఁగ నేరక నెమ్మనమ్మునన్
ధర్మము భోగయోగ మని ♦ తల్చి తరింపఁగ లేరు మృత్యువున్. 390

సీ. విను మఖిలేంద్రియ♦విషయపరవశత్వ, మదియె మహామోహ ♦ మనఁగ నెప్పు
మోహికి సంసార♦మునయందు గతి నిత్య, మౌఁ గాదె మిథ్యార్థ♦యోగమునను
స్వాభావికబ్రహ్మ♦భావంబు చెడ నెప్డుఁ, దలఁచుచు విషయాళిఁ ♦ గొలుచు నాతఁ
డదియె వాని నడంచు ♦ నాది నవలఁ గామ,మును గ్రోధమును బట్టి ♦ పొడవడంచు
తే. §సట్టిమూఢుల విషయాదు ♦ లప్పనంబు, సేయు మిత్తికి ధీరులై ♦ చెలఁగువారు
విషయముల గెల్చి పరమాత్మ♦విషయమందు, నిల్చి ధైర్యమునన మిత్తి♦నిం దరింత్రు.

చ. తెలిపెదయిం ప్రవర్తిలి మ♦దిం గలకామములం దొలంచుచుం
దలఁపక మిట్టిమిట్టిపడు♦తద్విషయంబు లనాదరంబునం
దలఁగఁగఁ ద్రోచి ధీరుఁ డగు♦తత్త్వవిదుం డొగి మృత్యువో యనం
దలఁకక మ్రింగు మృత్యువు ను♦దగ్రత మృత్యువు మ్రింగ దాతనిన్. 392

---

‡ పొగదారి = ధూమాదిమార్గము జ్యోతిరాదిమార్గము నని రెండువిధములు;

§ ధీరులు = చిత్తవికారము లేనివారు.

క. కామానుసారి యగుచుం, గామంబులతోడ జనుఁడు ♦ కడకేఁగి చనుఁ
గామముల ననుసరింపక, తా మహిమఁ గర్మగతులఁ ♦ దఱిగి తరించుఁ. 393

ఆ. భూతదేహ మరయఁ ♦ బూయు విణ్మూత్రాది,కమున నపవిత్ర♦ మగుసరక
మట్టిస్త్ర్యాదిదేహ ♦ మాసించి చీఁకు కూపమునఁ బడినయట్లు ♦ బడలుపడును.

ఆ. ఇంత ప్రత్యగాత్మ ♦ నెఱుఁగ కధ్యాత్మశాస్త్రంబుఁ జదువవకుండు♦జనుఁడు వేద
వేత్త యైన వాని♦విగ్రహమో ప్రాణ, వ్యాప్తిమ ట్లగుఁ ని♦రర్థకంబు. 395

తే. క్రోధలోభంబులం జేసి ♦ కూడి మోహ,భయసమన్విత మగు నీదు♦వర్త్మమందు
నలరుసంతరాత్మయెమృత్యు♦వగుసట చుఁ, దెలిసికొను మోహమూదవ్యహ♦తెల్లముగను.

ఉ. †మృత్యు వనంగ నిట్లని గ్ర♦హించినవాఁడు వివేకవంతుఁడై
మృత్యుభయంబొకింతయు వ♦హింపక పొల్చెను నట్టివానికిఁ
మృత్యువు జంకి డొంకు విమ♦యేచ్ఛల కంకియ యైనవాని నా
మృత్యువు మోహమూల మయి ♦ మ్రింగు ననఁ ధృతరాష్ట్రుఁ డిట్లనుఁ. 397

ఉ. జన్మము లాచరించినద్వి♦జాతికిఁ బుణ్యతమంబులుఁ సుఖా
భ్యున్నతముల్ సనాతనము ♦ లుత్తమలోకము లబ్బు నందునఁ
సన్నుత మై పరార్థము పొ♦సంగెను నంచు వచించు వేదముల్
విన్నను వొప్ప నిట్లు విని ♦ విజ్ఞుఁడు కర్మము సేయ కుండునే. 398

వ. అని యడిగిన సనత్సుజాతుం డిట్లనియె. 399

మ. తలఁపం గర్మఫలస్వరూపము నెడం♦దం గానఁగా లేనివాఁ
డలరుం గర్మమునంద వాని కగున ♦ ట్లావేదముల్ సెప్పు వి
జ్ఞులకుం జెప్పవు వేత్త కర్మములలోఁ ♦ జొచ్చిల్ల కేఁ బ్రహ్మ మం
చు లసజ్ఞానగతిం గుమార్గములఁ ద్రుం♦చుం దత్త్వమార్గంబునఁ. 400

వ. అని చెప్పిన ధృతరాష్ట్రుండు వెండియు. 401

తే. అంతటఁ నింకుకొనినప♦రాత్మ నెవఁడు, సంసృతిం బ్రవర్తింపఁగాఁ ♦ జరిపె నిట్లు
కాక తానె ప్రవర్తించె♦నో కదయ్య, దాన ఫల మేమి లేకున్న ♦ దైన్య మేమి? 402

వ. అది యంతయు నన్క్రమంబునం జెప్ప నను గ్రహింపు మనినం గుమారుం డిట్లనియె.

సీ.*ఒకఁడై నకూటస్థు♦నకు నియోజ్యనియోజ,కత్వాదులఁ భేద♦కల్పనంబు
పెద్దదోషం బని ♦ పేర్కొనంబడు నవి,ద్యం జేసి జలచంద్రు♦లట్లు జీవ
జాలంబు నిత్యమై ♦ చను నది పరమేశు,ప్రకృతిసంభవ మని ♦ భావమందు
నరయంగఁ దగు దాన ♦ నాధిపత్యం బటఁ, బొదల దయ్యె ననాది♦మూలమునను

---

† అంకియ = వశము. * అనాది = మాయ.

తే. నిజము గనుఁగొనఁ బరమాత్మ ♦ నిత్యుఁ డతఁడు, నిజవికారంబునం జేసి ♦ నిఖిలజగము
కల్పనము చేసె నది తద♦నల్పశక్తి, యని యెఱుఁగు మట్లు వేదముల్ ♦ తనరఁ బలుకు.

వ. అనిన ధృతరాష్ట్రుండు. 405

క. ధర్మముఁ గొందఱుఁ గొంద ఱ, ధర్మముఁ గావింతు రం ద♦ధర్మంబున నా
ధర్మము ధర్మంబునను న, ధర్మము పోఁగొట్టుకొనఁగఁ ♦ దగునె మునీంద్రా. 406

వ. అనిన సనత్సుజాతుండు. 407

తే. పుణ్యపాపఫలద్వయం♦బును బొసంగు, చుండు విద్వాంసుఁ డందుండి♦యుం దలంప
జ్ఞానమునఁ జేసి త్రెంచు న♦వ్వాని జ్ఞాన, హీనుఁ డొందుచుండును సిద్ధ♦మిది నరేంద్ర.

తే. ఈశ్వరార్పణబుద్ధిమై ♦ నెపుడు కర్మ, ముల నొనర్చెడువిద్వాంసుఁ ♦ డలర నందుఁ
దత్ఫలం బింత పొందియు♦ధర్మమున న, ధర్మమును గొట్టు నన హెచ్చు♦ధర్మ మరయ.

చ. అనవుడు నాంబికేయుఁ డను ♦ నార్య! స్వధర్మమ్ము నాచరించున
జ్జనునకుఁ బుణ్యలోకము ల♦నంగెడు నంచు వచింత్రు తత్క్రమం
బును నితరప్రకారమును ♦ బోలఁగ నా కిపు డానతీయవే
వినియెదఁ గర్మమార్గ మన ♦ విద్వదభిష్టుతుఁ డాతఁ డిట్లనున్. 410

మ. *బలమందున్ బలవంతుల ట్లధికవి♦స్పర్ధన్ ద్విజన్ముల్ ధరా
తలమందున్ బొనరించి యజ్ఞముఖస♦త్కర్మంబు లెన్నేనియున్
గలుగం బ్రేతత ధూమమార్గమున స్వ♦ర్గం బంది యం దిన్నినా
శైలమిన్ గాంతురు కాంతిమై వెలుఁగుచున్ ♦ ఋక్షస్వరూపంబులన్. 411

ఆ. ¶స్పర్ధ లేక జ్ఞాన♦సాధనంబుగఁ గర్మ, మాచరించునట్టి♦యమలమతులు
ముక్తదేహు లగుచుఁ ♦ బోయి త్రివిష్టప, స్వర్గ మొంది సుఖము ♦ పడయఁ గలరు.

సీ. †అమ్మహాత్ములను బా♦హ్యాభ్యంతరజనం బెఱుఁగదు వేదవిదుం డెఱుంగు నింత
వారన్నపానముల్ ♦ వర్షఁ దృణోదకములు ప్రోలె నగుచోట ♦ నిలువ వలయు
దాన నై దేహయా♦త్రాసిద్ధి తాపంబు, దెగు యోగసిద్ధికి ♦ దెరు వగు నది
జడమూఁకల ట్లున్న ♦ జను లవమానింతు, రది మేలు స్తుతికన్న ♦ నట్టివారి

తే. కరయ బ్రహ్మస్వము హరింప♦నట్టివారి, యన్నము మెసఁగ నగు నంగ♦మెన్న కాత్మఁ
[illegible]హాత్మ్యము [illegible]కటింపఁ♦[illegible] కుండు వారు తాపత్రయముమువం[illegible]బోరు సువ్వె.

---

* ఋక్షస్వరూపంబులన్ = నక్షత్రరూపమున. ¶ త్రివిష్టపస్వర్గము = తాపత్రయవిముక్తమైనమోక్షస్థానము, అని శంకరభగవత్పాదాచార్యులవారివ్యాఖ్యానము.
† వర్ష = వానకారు.

తే. పుత్రమిత్రాదిసన్నిధి ♦ పాసి యున్న, నచలమును ద్వంద్వరహితము ♦ నమల మైన
యంతరాత్మ నెఱింగిన ♦ యట్టిఁ డైన, క్షత్రియుండును బ్రాహ్మణుం డనఁ ♦ జను ధరిత్రి.

తే. ఎవ్వఁడు జీవాత్మఁ బరమాత్మ ♦ నెఱిఁగికొనఁగ, లేక కర్త భోక్త యటంచు ♦ లేనిపోని
దారులం బడి యాత్మాప ♦ హారి యైన, వాఁడు చోరుఁ డానర్పని ♦ కీడు గలదె. 415

ఆ. బ్రహ్మవేత్త యయిన ♦ వాఁడు సాంసారిక, శ్రమము లొంద కర్థ ♦ సంగ్రహమునఁ
గాక శిష్టుఁ డయ్యుఁ ♦ గానట్టు లున్న స, మ్మతుఁ డుపద్రవవిర ♦ హితుఁడు నగును.

క.% విడిచినవిషయములం గొస, జనుఁడై వాంతమును మెసఁగు ♦ శ్వానమురీతిన్
గడిమిన్ నేనె బ్రహ్మవి, దుఁడ నని భాషించువాఁడు ♦ దొసఁగుల నొందున్. 417

తే. మానుపార్థమునం దాస ♦ మాని వేదవిహితశౌచాదికర్మముల్ ♦ విడక యున్న
ఘనుఁడు దుర్ధర్షుఁడున్ దుష్ప్ర ♦ కంప్యుఁ డగుచు, బ్రహ్మభూతుఁ డనాఁ బడుఁ ♦ బార్థివేంద్ర.

క. వేల్పుల నెల్లన్ వేల్మి న, నల్పమతిన్ గొల్చినట్టి ♦ రావేల్పులునున్
బోల్పం బ్రహ్మజ్ఞానికి, స్వల్పముగా నైనఁ దౌల్య ♦ మందరు జగతిన్. 419

శా. సమ్మానించు నెఱింగి నెమొక్కఁ జౌకఁ ♦ డజ్ఞత్వంబునం దూఱు లో
కమ్మం దియ్యవి తప్పపాటులవలెన్ ♦ గన్పట్టు లోకస్వభా
వమ్ముల్ పో మ్మని గూఢవర్తనమునన్ ♦ భాసిల్లు బ్రహ్మజ్ఞుఁ డు
ల్లమ్మం దుబ్బక ప్రొబ్బకుండు నెపుడున్ ♦ లబ్ధార్థలగ్నాత్ముఁడై. 420

క. మానము మౌనం బేకస్థానంబునఁ గూడి యుండఁ ♦ జాలవు తలఁపన్
మానమునకు నిహమందున్, మౌనమునకుఁ బరమునందు ♦ మాన్యత గలుగున్.

తే. మౌనగోచర ముగునది ♦ మనలుచు మను, జుండు స్వర్గసాధనకర్మ ♦ శోధకుఁ డయి
బ్రహ్మవిజ్ఞానసౌఖ్యంబుఁ ♦ బాయఁ జేయు, శ్రీ నెసంగెడు ప్రజ్ఞావి ♦ హీనుఁ డగుట.

తే.† మానమోహములం జెడిం ♦ పో నొనర్చి, శాశ్వతానందసౌఖ్య మొ ♦ సంగఁ జేయు
సత్యమును హ్రీయుదమమునా ♦ ర్జవమువిద్య, శౌచమును నాఱు సుందరా ♦ సదములగుచు.

వ. అని విని ధృతరాష్ట్రుం డట్టివారికి మౌనం బగు నది యట్టిది తూష్ణీంభావమే
మౌన మగునేని దాన బ్రహ్మనందం బగునే? కాకున్న నెట్లగుం జెప్పు మనిన
సనత్సుజాతుండు వెండియును. 424

తే. మనసుతోఁ గూడి వేదముల్ ♦ చనియు బ్రహ్మ
మును బ్రవేశింపఁగా లేమిఁ ♦ బొలుపు మీఱ

% వాంతము = కక్కు. † సత్యము = యథార్థభాషణము: హ్రీ = అకార్యకరణమందు సిగ్గు దమము = అంతఃకరణోపరతి; ఆర్జవము = అకౌటిల్యము; విద్య = బ్రహ్మవిద్య; శౌచము = మలకల్మషనాశనము;

మౌన మని చెప్ప నై బ్రహ్మ • మానిమిత్త
మునన పుట్టెను సుమి వేద•ములును దలఁప. 425

వ. అవాఙ్మానసగోచరం బగునట్టిపరమాత్మ జ్యోతిర్మయం బని పలంతు మనిన ధృతరాష్ట్రుం డి ట్లనియె. 426

క. వేదాధ్యయనము చేసిన, భూదేవుఁడు పాపకర్మ•మునఁ బోయినయే
వేదము వానిఁ బునీతునిఁ, గాఁ దెలుపం గలదొ లేదొ • కరుణం జెపుమా. 427

చ. అనిన సనత్సుజాతుఁ డను • నానిగమంబులు పాపకర్మముం
బొనరుచువానిపాపమును • బోకడఁ బెట్టి పునీతుఁ జేయఁ జా
లవు వని నీ వెఱుంగు మవి • లా వఱి పోయెడునప్డు వీడి పో
వును వడి వాని తొక్కఁ దుగ • పుట్టినపుల్గులు గూటినిం బలె౯. 428

క. అనిన౯ ధృతరాష్ట్రుం డను, మునివర వేదములు వేద•ముల నెఱిఁగినవా
నిని బ్రోవఁ జాలవేని౯, విన నేటికి మేటు లనెను•ద్విజవాక్యంబుల్. 429

వ. అనుడు సనత్సుజాతుండు. 430

శా.%తన్నామాదివిశేషరూపముల నే•తద్విష్టపం బొప్పఁ ద
ద్భిన్నం బాపరమాత్మ యంచు శ్రుతులు౯ • దెల్పు న్మను న్దెల్పుచుం
డె న్నం దత్ప్రియవృత్తిఁ బూనఁ దగు నిం • దిజ్యాతపోయోగ మా
పున్నం బూడిచిపుచ్చు నెల్లకలుషం•బు౯ జ్ఞాని యా సవ్వల౯. 431

తే. జ్ఞానమునఁ జేసి విద్వాంసుఁ • డైనవాఁడు, బ్రహ్మవిద్వర్యుఁడై సుఖ•ప్రాప్తిఁ దనరు
నట్లు గాక స్వర్గఫలంబు • నానఁ జేసి, కర్మ మొనరించువానికి • గతులు మెండు. 432

క. ఇమ్మహిఁ గావించినకర్మమ్ముల ఫల మందుఁ గుడిచి • క్రమ్మఱఁ దచ్ఛే
షమ్మున నిట సంసృతిమార్గమ్మునను బరిభ్రమింపఁ • గలఁ డరయంగ౯. 433

తే.‡బ్రహ్మవేత్త పొనర్చిన•భవ్యతపము, మిగుల ఫలవంత మగు నన్యుఁ • డగునతండు
తగ నొనర్చినతపము తత్•క్షణము గాక, యించుకింమక యై ఫల•మిచ్చు ననుడు.

వ. ధృతరాష్ట్రుండు సనత్సుజాతునిదిక్కు మొగంబై బ్రహ్మవేత్తలతపం బేల కేవలంబై సమృద్ధం బగుచుండు నెఱుంగం జెప్పు మనిన నతం డతని కి ట్లనియె. 435

తే. వినుము నిష్కల్మషం బయి • వెలయుతపము
పెరుఁగుచుండుఁ గేవల మనఁ • బేర్మిఁ గాంచి
యట్టితపము జగన్మాల • మరయ దాని
వలన విద్వాంసు లమృతంబు • వడసి రనఘ. 436

% ఇజ్య = యజ్ఞము. ‡ అన్యుఁడు = బ్రహ్మవేత్త కానివాఁడు;

వ. అని చెప్పిన ధృతరాష్ట్రుండు తపంబునకుం గల్మషం బెద్ది? యకల్మషతపం బెట్టియది దానిం జెప్పి బ్రహ్మజ్ఞానంబు గలిగింపు మనిన నతండు వెండియును. 437

తే. క్రోధ మాదిగఁ బండ్రెండు • గొప్పదోష,ములు నృశంసము లేడును • గలుషము లని
జ్ఞాన మాదిగఁ బండ్రెండు • సద్గుణములు,నిర్మలము లని వేదంబు • నిగిడి పలుకు. 438

వ.*క్రోధము, కామము, లోభము, మోహము, విదిత్స, యకృప, యసూయ, మానము, దోషము, స్పృహ, యీర్ష్య, జుగుప్స, యనునివి పండ్రెండును మహాదోషంబులు సంభోగము నందిచ్ఛ, పరోపద్రవము సేయుట, యిచ్చి వగచుట, కృపణత్వము, జ్ఞానబలరాహిత్యము, నింద్రియవర్గప్రశంస, భార్యపై నూరక కలహించుట, యనునివి యేడును నృశంసము లిం దొక్కొక్కఁడ యైన మృగయుండు మృగములం బోలె మనుష్యులరంధ్రాన్వేషణంబు గావించి యనర్థం బాపాదించు జ్ఞానము, సత్యము, దమము, శ్రుతము, నమాత్సర్యము, హ్రీ, తితిక్ష, యనసూయ, యజ్ఞము దానము, ధృతి, శమము, నివి పండ్రెండును మహాగుణంబులై బ్రాహ్మణులకు మహావ్రతంబు లయ్యె వీనిం గలిగినవారు సర్వప్రపంచంబు నాత్మవశంబునం గావించుకొందు రొండు రెండైనవారునుం గ్రమంబునం జ్ఞానులై బ్రహ్మభూతు లగుదు రిందు దమం బత్యంతదుష్కరంబు దానికి ననృతంబు, పైశునంబు, తృష్ణ, ప్రాతికూల్యము, తమము, నరతి, లోకద్వేషము, నభిమానము, వివాదము, ప్రాణిపీడనము, పరివాదము, నతివాదము, పరితాపము, నక్షమము, నధృతి, యసిద్ధి, పాపకృత్యము, హింస, యనుపదునెన్మిదియును దోషంబులై దమంబునకుఁ బ్రతికూలంబు లయ్యె నీదోషంబులే మదంబునకు సాధనంబులై మదదోషంబులు నాఁబడు వీనిం ద్యజించినం గాని దమంబు సిద్ధింప నేరదు మఱి త్యాగంబు షడ్విధంబు సిరి వచ్చిన నుబ్బకుంట ప్రథమంబు వైరాగ్యయోగంబున నిష్టాపూర్తంబు లాచరించుట ద్వితీయంబు కామత్యాగంబు తృతీయం బిది దుర్లభంబు ధనత్యాగంబునకు దుఃఖింపమి చతుర్థం బప్రియంబు వొసంగినప్పుడు వ్యథఁ బొందమి పంచమం బర్హం బైనయాచకునకుఁ బుత్రదారాదులనేని యొసంగుట షష్ఠంబు మఱియు మహాప్రియంబునకు హర్షంబును, నప్రియంబునకు వ్యథయు, నడిగినదాని లే దనకుంటయు, మేలు చేసి చేసితి ననకుంటయు, స్వార్జితధనంబ యనుభవించుటయుఁ దనకార్యంబు చెడినఁ మిత్రకార్యంబు దీర్చుటయు ననునాఱును సౌహార్దంబునకు ముఖ్యగుణంబులు సత్యము, ధ్యానము, సమాధానము, చోద్యము, వైరాగ్యము

* పండ్రెండు — ఒకటిరెండు;

నస్తేయము, బ్రహ్మచర్యము, సంగ్రహము నను నెనిమిదియు నప్రమాదంబునకు గుణం బులు గుణంబులం దెల్ల సత్యంబు సర్వోత్తమంబు సత్యంబునంద సర్వలోకంబులును సుప్రతిష్ఠితమ్ములు నమృతంబు సత్యసమాహితం బీచెప్పినగుణదోషంబు లెల్ల నప్రమాదంబునం దెలిసి దోషంబులం బరిత్యజించి గుణంబులం బరిగ్రహించి చేసిన తపంబు నిష్కల్మషంబును సమృద్ధంబు నై కేవలంబు నాఁబడు నని వెండియును.

తే. చెప్పితిని నీకు నిట్లు సం♦క్షేపముగను, దెలియ వినుము రాజేంద్ర! యిం♦ద్రియవినిగ్ర
హము విశుద్ధము కల్మష♦హరము జన్మ,మృత్యురోగజరాపహ ♦ మెన్ని చూడ.

వ. నిగృహీతేంద్రియుండు నిత్యసుఖి యనిన విని ధృతరాష్ట్రుండు కుమారుం జూచి వెండియును. 441

సీ. ఆఖ్యానములతోడ ♦ నైదైన వేదము, లారఁ బఠించిన♦యట్టివారు
మఱి నాల్గువేదముల్ ♦ నెఱి నెఱింగినవారు, వేదత్రియము నేర్చి ♦ వెలుఁగువారు
రెండువేదమ్ముల ♦ దండి కెక్కినవారు, నొక్కవేద మెఱింగి♦యున్నవారు
నొకవేదమేఁ జదు♦వక యున్నవారును, బ్రాహ్మణజాతిలోఁ ♦ బరఁగుచుండ్రు

తే. వారిలో వేరు ఘను లైన♦వారొ నాకుఁ, దెలిసికొనఁ జిత్తమయ్యె నో♦నలలితాత్మ
తెలియఁ జెప్పవె నావుడుఁ ♦ దేటపడఁగఁ, జెప్పె నిట్లు కుమారుఁడు ♦ చెలిమిఁ జేసి.

సీ. *అద్వితీయుఁడు వేద్యుఁ ♦ డనవద్యుఁ డగుపరు, నెఱుఁగఁ జాలమి వేద ♦ మిట్లొకండ
బహువిధంబుల భిన్న♦భావంబు నొందె నీ,విధ మెఱుంగక వేద♦విదులు దారు
ప్రాజ్ఞుల మని యెంచి ♦ ప్రచ్యవమానులై, వ్యర్థసంకల్పులై ♦ బడలువడుచు
సత్యనిష్ఠులు గాక ♦ నతము లోభంబున, యజ్ఞాదికర్మము ♦ లాచరింత్రు

తే. వారు సంసారమునఁ బడి ♦ స్వర్గసౌఖ్య, మభిలషించుచు వేద్యత♦త్త్వావబోధ
మందఁ జాలక బ్రాహ్మణు♦లయ్యుఁ జాలఁ,జదువుటం జేసి బహువాక్య♦సంజ్ఞఁ గొండ్రు.

తే. ఎవ్వఁడు సత్యాదిలక్షణం♦బెఱిఁగియుండు, వాఁడె బ్రాహ్మణుఁ డని సిద్ధ♦సాంఖ్యమునను
నెఱుఁగు మితరుండు బ్రాహ్మణుఁ♦డేని వాఁడు, బ్రాహ్మణుం డన నొప్పఁడు♦పార్థివేంద్ర.

తే. *శ్రుతులు స్వచ్ఛందయోగసం♦గతిని జేసి, బ్రహ్మమంగుఁ బ్రమాణమై♦పరఁగుచుండు
దాన వానిఁ బఠించి వి♦ద్వాంసు లెల్ల, నెఱుఁగ రీశ్వరు దృశ్యము ♦ నెఱుఁగ రైరి.

తే. వేదములలోన నొకటియు ♦ లేదు తత్త్వ,రూపము నెఱింగినది జడ♦రూప మైన
వేదమునఁ జేసి యీశుని ♦ వేద్య మైన,జగము నైనను దెలియంగ♦జాల రెవరు.

తే. ఈశు నెఱిఁగిన జగ మెల్ల ♦ నెఱిఁగి కొనుచు, జగ మెఱింగిన నీశు నె♦ఱిఁగికొనఁడు
వేదవేత్తయు తా నొక్క♦వేద్య మెఱిఁగి, యెఱుఁగఁ డీశ్వరు వేదము♦లెఱుఁగ లేవు.

---

* దృశ్యము = ప్రపంచము.

ఆ. అది యట్లైన వేద◆విదు లీశ్వరుని వేదముల కవిషయ మైన◆వెలుఁ గని యెఱిఁ
గినకతమున నీశుఁ◆గన శ్రుతుల్ హేతువుల్, శశికళఁ గనఁ జెట్ల◆శాఖలట్లు.

సీ. ఆఖ్యాత మై పరు◆నరసినట్టిఁడు బ్రాహ్మణుం డన నొప్పు నా◆తం బ్రాకృత
విషయాసక్తుఁడు గాక◆వేదాంతములఁ బరా,త్పరు వెదకుచు నొందు◆తెరువు చనక
మిన్నకుండి చలింప◆కున్నమనంబునఁ, దన్నుఁ దాఁ జూచుచు◆నెన్నికొనుచు
నున్నయే బ్రహ్మంబు◆త న్నెదుర్కొన వచ్చు, నంతఁ దా నీశ్వరు◆నంద వచ్చు

తే. మౌనమునఁ జేసి ముని యయ్యెఁ◆గాని ఘోర
కాననాంతరమం దుంటఁ◆గాదు వినుము
క్షరము లేనిపరేశ్వరు◆నరసినతఁడు
నమ్మునిశ్రేష్ఠుఁ డని చెప్పఁ◆జను నరేంద్ర. 449

వ. సర్వేశ్వరుండు సర్వార్థవ్యాకరణంబునం జేసి వైయాకరణుం డనియు నక్షత్రాదినామ
రూపప్రపంచంబు వ్యాకరించుటం జేసి వ్యాకరణంబును దన్నామలం బనియు
నెఱుంగునది. 450

తే.*తలఁపఁ బ్రత్యక్షముగ లోక◆ములను నరసి,నట్టివిద్వాంసుఁ డీశ్వరు◆నరసినట్టి
జనుఁడు సర్వజ్ఞుఁ డై యొప్పు◆సత్యమందు,నిలిచి బ్రాహ్మణుఁ డయ్యె నో◆నృపవరేణ్య.

తే. అనుపూర్వముగా శ్రుతు◆లభ్యసించి, జ్ఞానశౌచాదులం దుండి◆మానవుండు
బ్రహ్మము నెఱిఁగినట్టిఁడై◆పరఁగునాతఁ,డొప్పు విద్వాంసుఁ డని పేరు◆నొందుటకును.

వ. అనిన విని ధృతరాష్ట్రుండు 453

తే. ఈవు పరమార్థ మగు బ్రహ్మ◆మెఱిఁగికొనఁగ, సాధనంబులఁ జెప్పితి◆సంయమీంద్ర
కరుణతో వెండియుఁ గా నా◆కుఁ గలతెఱంగు,లోకదుర్లభ మగుదాని◆వాకొనఁ దగు.

వ. అని యడిగిన సనత్సుజాతుండును. 455

తే. బ్రహ్మముం ద్వరపడువారు◆పడయ లేరు
విషయములఁ దోలి మది బుద్ధి◆వెలయ లవ
ముగ నొనర్చినఁ బడయంగఁ◆దగును దానిఁ
దలఁప బ్రహ్మచర్యమ్ము త◆త్సాధనంబు. 456

వ. దాన నమృతత్వంబు సిద్ధించు ననిన ధృతరాష్ట్రుండు బ్రహ్మవిద్యాప్రబోధకం బైన
బ్రహ్మచర్యం బె ట్లగుం జెప్పు మనిన సనత్సుజాతుం డి ట్లనియె. 457

సీ. మనుజేంద్ర చెప్పెద◆విను బ్రహ్మచర్యంబు,క్రమమెల్ల నాచార్యు◆కడకు నేగి
శిష్యులై శుశ్రూషఁ◆జేసి విద్వాంసులై, దేహాభిమానంబు◆తెఱలఁ జేసి

* సత్యము = బ్రహ్మము.

కామంబులఁ రోసి ♦ ఘనులై చరించుచు, ధీరభావమున శ♦రీర విడ్వఁగి
నిత్యమై సత్యమై ♦ నెగడొందుబ్రహ్మంబు,నొందఁ జాలెదరు మ♦హాత్మతగతి

తే. మాతరపితృప్రదత్తజ♦న్మంబు జన్మ
మనఁగ రాదు సద్గురుదత్త ♦ మైనజన్మ
ముత్తమోత్తమ మమృతమై ♦ యొప్పుఁ గాన
గురుని శిష్యుఁడు భక్తిమైఁ ♦ గొలువవలయు. 458

చ. గురునకు నెగ్గు సేయ కొక♦కొంచెముగాని నయక్రమంబునన్
నిరతము విద్య నేర్పుటయు ♦ నేర్చినదానఁ గృతజ్ఞుఁడై గురున్
గురుతరభక్తి నెంచుటయుఁ ♦ గోరికకుం దగ నిచ్చుచుంటయున్
గురుసతినిం గురుం బలెను ♦ గొల్చుచు నుంటయు నాల్గుమార్గముల్. 459

క. ఈనాల్గు బ్రహ్మచర్య,స్థానమునకు మెట్లు వాని ♦ ధాత్రిఁడు పొందన్
గా నగుఁ గాలమున గురు,ధ్యానమున స్వబుద్ధిగతి న♦హాధ్యాయకృతిన్. 460

వ. మఱియు జ్ఞానాదులిరాఱును నాఱువిధంబు లైనత్యాగంబును నెనిమిదివిధంబు లైనప్రమాదంబును ధర్మాగ్రపరిపాలనసహం బయినసామర్థ్యంబును మొదలగు నన్నియుఁ నాచార్యయోగంబునం జేసియు బ్రహ్మార్థయోగంబునం జేసియు బ్రహ్మచర్యంబును ఫలించు బ్రహ్మచర్యంబున ఫలింపని దెద్దియును లేదు దేవతలు దేవత్వంబు గాంచుటయు ఋషులు మహాభాగు లగుటయు గంధర్వులు నప్సరసలు నుత్తమరూపంబులం బడయుటయును సూర్యుండు జగత్ప్రకాశకుం డగుటయు బ్రహ్మచర్యంబుననే యని యెఱుంగునది బ్రహ్మచర్యం బెవ్వరి కెయ్యది యభీప్సితం బయ్యది వారికి సిద్ధింపఁజేయు నట్టిసర్వార్థసాధకం బైనబ్రహ్మచర్యంబున నిట్టిఫలంబులం బొందఁ నపేక్షింప కున్నతజ్ఞానంబుం బొంద నపేక్షించు టుత్తమంబు జ్ఞానంబునం గాక జ్యోతిర్మయుం బుత్తమోత్తమం బైనపరతత్త్వంబు నొందుటకు నొండుమార్గంబు లే దని చెప్పిన విని ధృతరాష్ట్రుండు. 461

తే. అమృత మక్షర మగుబ్రహ్మ ♦ మరయఁ దెలుపొ
నలుపొ యెఱుపొ పచ్చనయో క♦పిలమొ రూప
మెవ్విధంబున నుండునో ♦ యెందు వెలుఁగు
చుండునో నా కెఱింగింపు ♦ మో మునీంద్ర. 462

వ. అనిన సనత్సుజాతుం డతని కిట్లనియె. 463

తే. శుక్లకృష్ణాదివర్ణముల్ ♦ చూడ బ్రహ్మ,మునకు లేవు పృథివ్యాది♦భూతపంచ
కమునయందు ఋగాదివే♦దములయందుఁ,గానఁబడ దెంత వెదకినఁ♦గాని వింటె.

ఉ. ఆ పరమాత్మరూపము మహావ్రతులై తగువారియాత్మలం
దేపగుచీకటిం దొలఁచి • యెప్పుడు నొప్పుచు నుండు నింత కిం
తై పరికింప నంతకును • నంతయి వెల్గుచు లోక మెల్లఁ ద
ద్రూపమునంద లీన మయి • తోఁచెను సూవె విపాకవేళలన్. 465

ఆ. ఆత్మవేత్త దీని • నరయంగఁ జాలెను
జ్ఞానయోగమునను • దాన నాతఁ
డమృతుఁ డగుచు నమృత • మగుబ్రహ్మమును బొందు
ననుచు మఱియు నిట్టు • లనియె నతఁడు. 466

వ. మఱియు నింతకుమున్న చెప్పినక్రోధలోభాదిద్వాదశమహాదోషంబులం దగులక పారుష్యాదినృశంసధర్మంబు లాఱును గృపణత్వాదు లేడును విడిచి మూఢసంజ్ఞుండు గాక సత్యాదిద్వాదశమహావ్రతంబులం దగిలి దమ త్యాగాప్రమాదాదులం దప్పూతంబు గల దని తలంచి బ్రాహ్మణపరీవాదంబు గావించి నరకంబుపాలు గాక మషీష్టియై యర్థికిం దారపుత్త్రాదుల నైన నొసంగుచు మిత్త్రార్జితధనంబు ముట్టక స్వార్జితార్థంబ మెసంగుచుండువాఁడు నిజాత్మయందు పరమాత్మం జూచుచుండు. 467

ఆ. తలఁప నట్టివాఁడె • ద్రవ్యవంతుఁడు గుణవంతుఁ డతఁడు విషయవంచితుండు
కాక యుండు నదియె • ఘనతపం బూర్ధ్వగతిప్రదంబు నాఁగఁ • దెలియ నొప్పు.

వ. సత్యప్రచ్యుతమానులైనవారికి సత్యావధారణంబునం జేసి సంకల్పంబునన సర్వయజ్ఞంబులుం బ్రవర్తించు నవి మనోవాక్కాయకర్మకృత్యంబులై యూర్ధ్వగతిప్రదంబు లగు నిర్గుణబ్రహ్మవిదుం డగుబ్రాహ్మణున కైనమనోయజ్ఞంబు కైవల్యకారణం బని వేదవిదులు వక్కాణింతు రదిగావున విద్వాంసు లగువా రితరార్థంబులం బోధింప కీయర్థంబ యెల్లశిష్యులకును బోధించునది యోగంబునంద సర్వంబును బ్రతిష్ఠితం బని యెఱింగినవా రమృతత్వంబు నొందుదు రాకర్ణింపుము. 469

తే. సుకృతకర్మమునం జేసి • శుద్ధతత్త్వ, మరయ నోపఁడు యజ్ఞక • ర్మాదికమున
జనుఁడు విద్వాంసునట్లు మోక్షంబు నంది, శాశ్వతానంద మొందఁగఁ • జాలఁ డధిప.

మ. అదిగానం జలనంబు లేనిమదితో • నై యొక్కరుం డొక్కచో
నుదయం బస్తమయంబు లేనిపద మెంతో భక్తి భావించుచున్
జిదచిజ్ఞానమునన్ మహోన్నతగతిం • జెందు న్మహామౌని యై
యిది వేదోక్తము నిందకున్ స్తుతి కతం • డిం తేని కాఁడుం జుమీ. 471

తే. దేని వేల్పులు సేవింత్రు • దేనివలన
సూర్యుఁడు వెలుంగు నది పరిశుద్ధ మిద్ధ

మగుమహాజ్జ్యోతి యై యొప్పు ♦ నట్టి బ్రహ్మ
మును మహాయోగు లీక్షింత్రు ♦ మనమునందు. 472

తే. అట్టి బ్రహ్మంబువలనఁ జా ♦ పట్టు నా హి,రణ్యగర్భుఁ డాతండు వి ♦ రాట్టు నాఁగ
నతిశయిల్లి జ్యోతిర్మధ్య ♦ మందుఁ దనరుఁ, దాఁ దపించుచుండు ననన్య ♦ తప్త మగుచు.

తే. అరయఁ బరమాత్మవలన జీ ♦ వాత్మ యెసఁగుఁ
గాన జీవాత్మఁ బరమాత్మ ♦ గా నెఱింగి
తవులు జీవాత్మచే నాత్మఁ ♦ గట్టికొందు
రవలఁ బరమాత్మ యొక్కఁడే ♦ తవుల నుండు. 474

తే. ఆదిఁ బంచభూతములు ప ♦ రాత్మవలన, నయ్యె నాభూతములనుండి ♦ యవల స్థూల
దేహములు పుట్టె నా స్థూల ♦ దేహమధ్య,మందు జీవుఁడుఁ బరమేశుఁ ♦ డధివసింత్రు.

తే. దిక్కుల విదిక్కులను నిండి ♦ తేజరిల్లు, బీజమున నొప్పుచుండు నా ♦ దేవయుగ్మ
మందు జీవుఁడు భూతదే ♦ హమున భువిఁ బ,రాత్మ పరిశుద్ధమై దివి ♦ నలరుచుండు.

తే. అధ్రువ మయ్యును నవ్యయం ♦ బైన దేహ,మను రథంబున భ్రమణము ♦ నందు కర్మ
చక్రమున నెప్పి జ్ఞానధ్వ ♦ జయుత మైన,జీవు నింద్రియాశ్వములు మో ♦ చికొనుదివిని.

ఉ. ఎవఁడును గాని పొల్పుట కొ ♦ కింతయు శక్యము గాని యాత్మఁ గ
న్గవఁ గన లేరు తాత్త్వికులు ♦ గాఢవినిశ్చితచిత్తవృత్తి న
ధ్యవసిత మైన చూపున ని ♦ జాత్మఁ గాంచి భజింత్రు వారికిన్
ధ్రువముగ నొందఁ గల్గెడిని ♦ దొప్పలు దొరలు ముక్తిభామినుల్. 478

తే. మనము బుద్ధియు నింద్రియ ♦ మండలంబు, దేవరక్షితము లయి ♦ తేజరిల్లియు
విషయములఁ జిక్కి సంసార ♦ విధులఁ గూర్చు, వాని గెల్చిన యోగి యే ♦ బ్రహ్మ మగును.

తే. మధుకరము లర్ధమాసము ♦ మధువుఁ జేర్చి,యర్ధమాసము భుజియించు ♦ నట్లు పూర్వ
సంచిత మగు కర్మముఁ బర ♦ జన్మమందు, ననుభవింతు రీశానాజ్ఞ ♦ యగుటకతన.

ఆ. జ్ఞానపక్షరహితు ♦ లైనవారు హిరణ్య,పర్ణవృక్ష మంది ♦ ప్రజ్ఞ కలిమి
జ్ఞానపక్షు లగుచుఁ ♦ బూసి యథాసుఖం,బుగను ముక్తు లగుదు ♦ రెగిరి పోయి. 481

క. యోగి సమాధి నవానముఁ, బాగుగఁ బ్రాణమునఁ గట్టి ♦ ప్రాణము మనమం
దాఁగి మనంబును బుద్ధిన్, దాఁ గనుఁగొని సత్యమూర్తిఁ ♦ దగ ముక్తుఁ డగున్.

ఆ. *హంసవోలె హంస ♦ మయ్యది సంసార,సలిలమందు నుండి ♦ చరణ మొక్కఁ
డెత్తు నొక్కచరణ ♦ మెత్త దెత్తినయేని,యమృత మనఁగ మృత్యు ♦ వనఁగ నున్న.

తే. సచ్చిదానందరూపుఁ డై ♦ సర్వభూత
యుతుఁ డయిన పురుషుఁడు లింగ ♦ యోగమునను

* అనఁగాఁ బరమాత్మ భౌతికదేహమందు జీవాత్మభావము నొందియుఁ దాను స్వభావికాశము నొందియుండు నని భావము.

సంచరించు నంగుష్ఠమాత్రాంచితుఁ డయి
మాధవు లెఱుఁగలే రాదివ్యమూర్తిమహిమ. 484

ఉ. పాములు వచ్చి మర్త్యులను • బట్టి స్వవృత్తి విమప్రధానముల్
వేమఱు చేసి లాఁగలఁ బ్రవేశ మొనర్చెడురీతి నింద్రియ
గ్రామము ముట్టి దుర్విషయరాశి బద్ధల్పడఁ జేసి పోవు నా
సామఖగహ్వారంబులకుఁ • జత్తురు వారలు మోహితాత్ములై. 485

తే. శమదమాదిసహితులందు • శమదమాదిరహితులందును నిర్వికారముగ నీశుఁ
డతికి యుండును విషయములతుకికున్న, నమృత మతికిన నంసృతియగుఁ దలంప.

తే. వేల్పునను వేల్పకుండిన • విద్యవలన, నిహపరంబులఁ బేరంది • యీశు నొందు
జనుఁడు బ్రహ్మవిద్యలఘుత్వమునుబొనర్చు, దట్టిపరిజ్ఞానమును ధీరు • లందఁగలరు.

ఆ. ఎవ్వఁ డట్టియాత్మ • నెఱిఁగి జీవాత్మలో, నైక్య మొందఁ జేయు • నతఁడు పురుషుఁ
డనఁగ నొప్పు వానియాత్మ వినాశన, మొందదనుచు నెఱుఁగు • మోనరేంద్ర.

ఉ. కావునసత్కృతుం డగుచుఁ • గ్రాలెడువానికి మృత్యుభావముల్
లేవన బంధమోక్షములు • లేవని చెప్పఁగ నేల పాపముల్
లేవనృతంబు సత్యమును • లేదశుభం బమృతప్రసక్తియుఁ
భావన సేయఁ గారణము • పట్టదు బ్రహ్మము తాన కావునన్. 489

చ. కనుఁగొన రానియాపమునఁ • గ్రాలుచు నుండెనునట్టి బ్రహ్మముల్
ఘనులు సమిద్ధసాక్ష్యలు వికారవిదూరులు పండితోత్తముల్
గనుఁగొనఁ జాలి కష్టములఁ • గన్గొనఁ జాల కొకప్డు తాను నే
నని యెఱుఁగుదు రెఱిఁగి యాత్మలు కావున వారు ముక్తులే. 490

ఆ. సర్వభూతకోటి • సాక్షాత్కరించెను, నట్టి యాత్మ నెఱుఁగు • నట్టివాఁడు
బ్రహ్మ మొందు నెందుఁ • బరఁగు మనుజుఁడు నటు మ, సంశయింపఁ జెప్పుడు • స్వాంతమందు.

తే. స్నానపానాదులకుఁ జాలు • జలముగలుగు, జనులకు నుదపానవిధి నుప్రయోజనంబుగాని
యట్లు బ్రహ్మజ్ఞునకుఁ బ్రపంచాదికము ర, నంతయుఁ బ్రయోజనము లేనిదగునుజూవె.

వ. అని యిట్లనేకప్రకారంబుల ననత్సుజాతుండు జీవేశ్వరతత్త్వం బుపన్యసించి తద్దృ
ఢీకరణార్థంబు స్వానుభవప్రకారంబుం బ్రదర్శింపఁదలఁచి మఱియు నిట్లనియె. 498

తే. ఏన తల్లియుఁ దండ్రియు • నేన తాత, నేన పుత్త్రుఁడఁ దలపోయ • నేన సర్వ
మునకు నాత్మను మీ రెల్లరును మదీయు, లైన నా కీరు గారు నేఁ • గాను మీకుం.

మత్తకోకిలము. నాదుజన్మము నానివాసము ♦ నావ్రతిష్ఠయు నాత్మయే
కాదు నా కితరంబు మాపులు ♦ గాని రేపులు గాని న
మ్మోహముం గొని తొట్రుపాటును ♦ బొంద కుండుదు నాత్మయై
నాదురూప మెఱింగి వందిత♦నాథుఁడై నరుఁ డొప్పెడున్. 495

ఆ. అణువు కన్న నణువు ♦ నై సుమనస్కుఁ డై, సర్వభూతకోటి♦జనకుఁ డగుచు
నమరుసర్వభూత♦సమితిహృత్పుండరీ♦కముల నుండునాత్మ ♦ గనుము నీవు. 496

వ. అని బ్రహ్మపరోక్షసాక్షాత్కారంబు గావించుచు నుపన్యసించి ధృతరాష్ట్రునకుం గల సంశయంబు లెల్లం దీర్చుచుండె నంత నిశాంతం బగుటయు సనత్సుజాతుండు ధృతరాష్ట్రవిదురుల నామంత్రణంబు చేసి యంతర్ధానంబు నొందె విదురుండును నిజ నికేతనంబునకుం జనియె నని చెప్పిన విని నైమిశారణ్యవాసు లవ్వలివృత్తాంతంబు చెప్పు మని సూతు నడుగుటయును. 497

—ఆశ్వాసాంతము.—

ఉ. నే నన నెవ్వరో తెలియఁగ ♦ నేరక కోరిక లెన్ని యేనియున్
మానసమందుఁ బెట్టుకొని ♦ మానక మాటికిఁ జచ్చి పుట్టనై
కానఁగ నైనసంసృతి సు♦ఖం బనుదుఃఖము నొందుచుంటి న
జ్ఞానము వాపి యిం కయిన ♦ శాశ్వతసౌఖ్య మొసంగవే ప్రభూ. 498

క. నే నొక్కఁడు నీ వొక్కఁడ, వైనపు డని యెట్టు లైన ♦ నగుఁ గాని యిఁకన్
నేనే నీవును నీవే, యే నయినపు డైనఁ బ్రోవ ♦ నేటికి దేవా! 499

గద్యము.

ఇది శ్రీమదధునాతనోభయకవిమిత్ర వేంకటయజ్వాగ్రిపుత్త్ర
సమారాధితవిబుధరాజ శ్రీపాదకృష్ణమూర్తికవిరాజ
ప్రణీతంబయిన శ్రీకృష్ణభారతంబునం దుద్యోగ
పర్వంబునఁ ద్వితీయాశ్వాసము.

శ్రీ. శ్రీ. శ్రీ.



శ్రీ

బాలాత్రిపురసుందర్యై నమః.

శ్రీకృష్ణభారతము

ఉద్యోగపర్వము—తృతీయాశ్వాసము.

—— o ——



విజ్ఞానమయాత్మున
మావిష్టుం డగుచు నమృతుఁ ♦ డవ్యయుఁ డగునా
దేవుండు నన్నుఁ దనలో
నేవేళం గూర్చుకొనఁగ ♦ నే నర్థింతున్. 1

యానసంధిపర్వము.

వ. అక్కథకుండు శౌనకాదిమహామునుల కిట్లనియె నట్లు సనత్సుజాతుండు సనినంత నిశాంతం బగుటయు నాంబికేయుండు కాల్యకరణీయంబులు సాకల్యంబుగం దీర్చి మంత్రిసామంతహితపురోహితపరివారపరివృతుండై భీష్మ ద్రోణ కృ పాశ్వత్థామ శల్య కృతవర్మ జయద్రథ కర్ణ శకుని సోమదత్త బాహ్లిక విదుర యుయుత్సు ప్రభృతు లైన బంధుబృందంబును దుర్యోధనదుశ్శాసనాదికుమారసందోహంబునుం గొలువఁ గొలువు దీర నప్పుడు. 2

చ. సురుచిరరత్నజాలపరి♦శోభితరుక్మమయాసనంబులన్
దొరలు సభాస్థలంబునను ♦ దొరవువైభవ మొప్ప భూషణాం
బరరుచి యొల్లెడం గలయఁ ♦ బర్వఁగఁ బార్వణచంద్రులో యనం
బరఁగుచు నుండి రెంతయును ♦ బాహుబలార్జితకీర్తిమూర్తులై. 3

వ. ఆసమయంబున సంజయుండు వచ్చి ప్రతీహారులవలనం దనరాక రాజున కెఱింగించి పుచ్చి సభాప్రవేశంబు గావించి సముచితాసనంబునం గూరుచుండి నే నుపప్లావ్యపురంబునకుం బోయి పాండవులతోడం బ్రసంగించి వచ్చితి వారు కౌరవుల నెల్ల వేర్వేఱ నడిగి పెద్దలకు నమస్కారంబులుం బిన్నల కాశీర్వాదాభినందనంబులునుం గావించి రని చెప్పుచుండ ధృతరాష్ట్రుం డతనిదిక్కు మొగం బై యి ట్లనియె. 4

తే. అర్జునుఁడు రాజమండలి యరయుచుండ, నన్నుఁ గని యెట్లు పల్కెనో మున్న నాకు
నెఱుఁగఁ జెప్పు మాతనిచిత్త వృత్తి యెట్టి,చందమున నున్నదో విందు రింద టిచట.

వ. అనిన సంజయుం డాధృతరాష్ట్రమహీశ్వరుం డడిగినదానికిం జెప్పెద నప్పార్థునిపల్కు
లివిదుర్యోధనుం దొట్టివార లెల్లరుం దెల్లంబుగ నాకర్ణింతురు గాక యని యిట్లనియె.

తరువోజ. వినుఁడు పార్థివులార విజయుండు నన్ను వేడ్కమైఁ బిలిచి యా వృష్ణివీరుండు
వినుచుండ ధర్మజు వెన్నడి నుండి విహితక్రమంబున విసువక నీవు
చని కురుసభలోన జనులును దుష్టసంభాషణము సేయఁ జాలినసూత
తనయుండు వినుచుండ ధార్తరాష్ట్రునకుఁ దగఁ జెప్పు మని చెప్పెఁ దవిలి నాతోడ.

తే. దేవతలు దేవరాజోక్తిఁ దీరినట్లు, తేరి సృంజయపాండవుల్ తివిరి వినఁగఁ
గన్నుఁగవఁ గెంపు దోఁప నాఖండలాత్మ,భవుఁడు నాతోడఁ బలికినపలుకు లిట్లు.

సంజయుండు ధృతరాష్ట్రున కర్జునుఁడు చెప్పినమాటలు చెప్పుట.

తే. కాలపరిపాకమునఁ జేసి కానలేక, ధర్మసుతునకు రాష్ట్ర మాధార్తరాష్ట్రుఁ
డిడక ననుఁ బోరికిం బిల్వఁ దొడఁగె నకట!, కర్మఫల మిట్లు వారికిఁ గాన నయ్యె.

వ. వాసుదేవాభిరక్షితు లగుభీమార్జుననకులసహదేవులయు శైనేయ ధృష్టద్యుమ్న
శిఖండి ప్రముఖశూరవర్యులయు బాసటం జేసి భాసిల్లునీయుధిష్ఠిరుం బోర మార్కొన
నేరికిం దరంబు గామి నిక్కంబు వా రజాతశత్రు నెడం జేసినమిథ్యాపచారం బది
ఘోరాగ్నిరూపంబై నింగియు నేలయుం గాల్పకుండ దని వెండియును. 10

శా. మాకార్యంబు ఫలించె నంచుఁ దలఁతుర్ మాపై విరోధంబునన్
గైకో నిష్టము సేయునేని రణ మాకౌరవ్యనాథుండు మా
కాకానం బొనరించుదుఃఖమున కీడైనట్టిదుఃఖంబునం
బోకుండన్ మఱి చాక యుండ నగునే పోరైన మీవారికిన్. 11

చ. దమము శమంబునుం దపము దానము ధర్మము జ్ఞాన మానృశం
స్యము విడనాడ కెల్లపుడు సత్యపథంబున నిల్చి యుండె బ
న్నములకు నోర్చి ధర్మజుఁ డనారత మాతని కల్క వుట్టెనేఁ
గ్రమ మఱి కాల్చిపుచ్చు నది కౌరవవంశము నెల్ల నగ్నియై. 12

మ. విచలచ్చండభుజద్వయంబున గదం బేరెమ్ములం బాఱఁ ద్రి
ప్పుచుఁ గాలాంతకుఁడో యనంగఁ గదుఁ బెంపుం బూని మాభీముఁ డా
ర్చుచు నాగాశ్వరథాళులం జదుపుచుం గ్రూరాహవక్రీడకుం
బ్రచురప్రక్రియఁ జొచ్చి యున్నపుడునే రారాజు గాఁడో వగన్. 13

సీ. కోడత్రాఁచులు నాఁగఁ గ్రుద్ధులై నకులుండు,సహదేవుఁడును మూఁకఁ జదుపునపుడు
గోల్పులులో యనం బొల్పు మీఱుచు ద్రావ,దేయు లరుల ద్రుంగి వేయునపుడు

మిత్తి కై త్తయి మహో•ద్వృత్తిమై నభిమన్యుఁ, డంపవానల సేన • నార్చునపుడు
మృగరాజవిక్రమ • లగుద్రుపదవిరాటు, లెల్ల దండులతోడ • నేచినపుడు
తే. నుత్తరుఁ డుదాత్తగతి నని • కెత్తినపుడు, ఖరుఁ డయి శిఖండి భీష్మతోఁ•గదిసినపుడు
నాజిముఖము ధృష్టద్యుమ్నుఁ•డాఁగినపుడు, పరితపింపక పోఁడు మీఁ•కురువిభుండు.

మ. విలసచ్ఛౌర్యము విస్తరిల్ల సమరో•ర్విన్ సాగరానూపవా
నుల నో నేసిననాఁటితేజ మెసఁగన్ • జూపట్టి సైన్యంబునం
గలగుం డిట్టలమై పడన్ నకులుఁ డు•గ్రుంపశ్యుఁడై వచ్చినన్
గలఁగం బాఱక కౌరవేశ్వరునకుం • గా లూఁదఁగా శక్యమే. 15

ఉ. నీలుని నేయుచో ననలు•నిన్ స్వవశంబున నిల్పి పొల్పునం
దేలుచుఁ బేరుగొన్నసహ•దేవుఁడు దేవసమానవైభవుం
డాలమునం దలాతగతి • నట్టిటు మెట్టుచు దిట్టయై భుజా
స్ఫాలన మాచరించుతఱి • బమ్మరిలుం జుమి మీనృపుం డెదన్. 16

మత్తకోకిలము. కోపఘూర్ణితరక్తనేత్రులుఁ • గ్రూరశస్త్రులనద్భుజా
టోపదీపితతేజులున్ సుక•రోరకర్ములు శూరులున్
ద్రౌపదేయులు నేవురున్ రణ•ధారణిస్థలిఁ గ్రుమ్మరం
దోఁపకుండునె ధార్తరాష్ట్రుని•దొడ్డబుద్ధికి దోషముల్. 17

మ. అనిఁ గృష్ణప్రతిమానుఁడై పరసమా•హార్యాత్మజుండై శరా
సనహస్తుం డయి ప్రస్తుతిం గనినమా•సౌభద్రుఁ డుద్రేకముం
గొని సైన్యావళిమధ్యవర్తి యగుచున్ • ఘోరక్రియ న్మిత్తియో
యన నై రౌద్రము నూపునప్డు కురురా•జౌ నంచు మ మ్మెంచెడున్. 18

ఉ. ఉత్తరముఖ్యయోధులు మ•హోత్తరకీర్తులు మత్స్యసైనికుల్
హత్తికొనన్ మహాబలస•ముంచితుఁడై నవిరాటభూవిభుం
డత్తినపౌరుషంబున మ•హీధరకోటులఁ గుప్పగూల్చుచో
నత్తఱి మీనృపాలుఁడు భ•యంబున డం బఱి తత్తఱించెడిన్. 19

చ. అనుజతనూజబంధుసచి•వాప్తభటావలి వెంట నంటి రా
నని మొన వాసవుం డెదురు•నట్టిఁడ యైనఁ జలింపనట్టి పెం
పునఁ జనుయజ్ఞసేనుఁడు ప్ర•భూతచమూసమవేతుఁడై రయం
బున రణరంగమం డయిన • బుద్ధి నెఱింగెదు వాఁడు మమ్ములన్. 20

చ. పగ మొదలంటఁ దీరుపఁ ద♦పం బొనరించి మహేశునానతిన్
జగతి జనించి మించి సువి♦శాలపరాక్రమనిర్జితారి యై
పొగడిత కెక్కి భీష్మునకుఁ ♦ బోనిమహారథుఁ డాశిఖండి మా
మొగఁ గనిపింప మీప్రభువు ♦ మోహవశమ్మున బమ్మరించెడిన్. 21

శా. ద్రోణాచార్యులతోడ నస్త్రమున నే♦ర్పుం గాంచి విద్వాంసుఁ డై
క్షోణీనాథుల కెల్ల మేటి యన నై ♦ శోభించి యుద్ధావనిన్
స్థాణుం బోనిపరాక్రమంబు గలధృ♦ష్టద్యుమ్నుఁ జేత నరిన్
ప్రాణాపాయము గల్గి మీదొర మముల్ ♦ ప్రార్థించెదుర్ సంధికై. 22

సీ. తాలమాత్రాయుధో♦త్తాలపరాక్రముం, డాభీలదీర్ఘబా♦హాబలుండు
సింహసంహననుండు ♦ రంహఃప్రచారుండు, సమరాద్వితీయుండు ♦ శౌర్యమూర్తి
సకలధనుర్ధర♦స్తవనీయచరితుండు, వీతభయుఁడు లో♦కభీకరుండు
వృష్ణివంశజుఁడు శ్రీ♦కృష్ణానుజుఁడు శిని, మునిమనుమఁడు సర్వ♦జనవిదితుఁడు
తే. నాకు శిష్యుండు సాత్యకి ♦ వీక నుర్వి, ధరములం గూల్చుచాడ్పున ♦ ధరణిధవులఁ
గుప్పగూల్చి శరవర్ష♦మొప్పఁ జేయు, నపుడు మీరాజు మాబలం♦బరయఁ గలఁడు.

క. నాలుగు శ్వేతాశ్వంబులు, గ్రాలఁగ రుక్మమున నొప్పు♦కంసారిరథం
బాలమున నెక్కి వచ్చెడు, ధీలలితుని వానిఁ జూచి ♦ తెరలరె జోదుల్. 24

సీ. కపికేతనంబునఁ ♦ గ్రాలుభూతంబుల, యులి వెల్లబ్రహ్మాండ ♦ మొలమిఁ గ్రమ్మ
గాండీవగుణభవా♦ఖండారవమ్మున, దిక్కు లీరైదును ♦ బిక్కటిల్ల
జవనాధికాతీత♦పవనాశ్వఖురఘట్ట,నారవ మొండొండ ♦ నలుము కొనఁగఁ
జక్రనేమిచ్యుతా♦వక్రనిస్వనమున, భూమండలం బెల్ల ♦ బూరటిల్ల
తే. నాగల సర్వేశ్వరుఁడు సాది ♦ యగుచు నిలువఁ
బాదుల నక్షయాంబకములు ♦ ప్రిదులుచుండ
నెత్తురేరులు ప్రవహింప ♦ హత్తి వచ్చు
నన్నుఁ గని కాని మీరాజు ♦ తిన్నఁ బడునె. 25

మత్తకోకిలము. దేవదత్తము పాంచజన్యము ♦ దిక్తటంబుల మ్రోయ నీ
దేవదేవునిసారథిత్వము ♦ దేవతల్ వినుతింప గాం
డీవముక్తశరాహతిం దెగి ♦ నేలఁ గూలఁగ సైన్యముల్
దేవరించుచు మీనృపాలుఁడు ♦ దిక్కు లేక చెడుం జుమీ. 26
వ. అని మఱియును. 27

తరు. వినుము సంజయ నాకు ♦ వినిపించె నొక్క ♦ విప్రుండు చనుదెంచి ♦ విజయ! నీ వెంత
యును దుష్కరం బైన ♦ యొక్క కార్యంబు ♦ నొనరింపఁ గల వది ♦ యుద్ధంబు చాన
వినిహతు లగుదురు ♦ వేనవేల్ నీదు ♦ విమతులు నీ కందు ♦ విజయంబు గలదు
నినుఁ గాచు నీతోడు ♦ నీడయై దేవ ♦ నేతయో సర్వని ♦ ర్ణేతయో యనుచు. 28

ఉ. ఏనును దేవలోకమున ♦ కేగినయప్పుడు వజ్రహస్తునిన్
మానుగఁ జూచి పల్కితిని ♦ మాకు సమీక మొకండు భీకరం
బై నమువంగ నుండె నిల ♦ నందు సహాయునిగా ముకుందు సం
ధానము సేయఁ జూడు మని ♦ తద్వరముం గొనియుంటి వింటివే. 29

తే. నేను గోరినయట్లు గా ♦ నీరజాక్షుఁ, డీసమీకమునందు నా ♦ కెడ్డడ యయి
యుండ వర మిచ్చె నటు దైవ ♦ యోగమునను, నాకు నోరథసిద్ధి యై ♦ నదియ తలఁప.

ఉ. చేతుల సంద్రి మీఁద మతి ♦ చేసినయట్లును జంద్రసూర్యులన్
బ్రీతిని బట్ట నెంచినటు ♦ శ్వేతగిరిం దెమలింపఁ జూచిన
ట్లాతతవహ్ని నార్పుటకు ♦ నాయిత మైనటు నూవె కృష్ణునిన్
భూతలమం దెవం డయినఁ ♦ జోరి జయింపఁ దలంచు టారయన్. 31

అర్జునుఁడు చెప్పిన శ్రీకృష్ణప్రభావము.

వ. అమ్మహామహునిమహాప్రభావంబు సెప్పెద నాకర్ణింపుము. 32

సీ. ఎవ్వాఁడు భోజుల ♦ నెల్ల నుక్కడఁగించి, పేర్మి రుక్మిణిఁ దెచ్చి ♦ పెండ్లియాడె
నెవ్వాఁడు గాంధార ♦ పృథ్వీనాథుల గెల్చి, దయ సుదర్శనుని బం ♦ ధంబు వాపె
నెవ్వాఁడు సర్వభూ ♦ మీశ్వరసేవ్యుఁడై, కంసునిఁ బరిమార్చి ♦ కాచెఁ గులము
నెవ్వాఁ డజయ్యుఁ డౌ ♦ నేకలవ్యుని రూపుమాపి లోకంబుల ♦ నోపి కాచె

తే. నెవఁడు సాల్వునిసౌభము ♦ నింత లింతలు చిద్రుపలు గాఁగఁ జేసె నా ♦ లోకనమున
నెవఁడు ప్రాగ్జ్యోతిషముఁ గూల్చి ♦ యేలె భువన,మిట్టికృష్ణుని గెలువంగ ♦ నెవనితరము.

క. మురనరకజంభముఖ్యుల, సురమున నిర్జించి మించి ♦ దోర్దర్పమునన్
గురుతరమహత్వగరిమన్, బరఁగెడు శ్రీకృష్ణు నెదురఁ ♦ బరులకు వశమే. 34

ఉ.*భౌముని సంహరించి మును ♦ వాఁడు హరించినకుండలంబులం
బ్రేముడి వేల్పుమాత కిడ ♦ వేల్పులు మెచ్చి వరంబు లిచ్చి రీ
స్వామికి మేన నస్త్రమును ♦ శస్త్రము నాఁటకయుండ నీటిలో
వ్యోమములోఁ జరించునటు ♦ యుద్ధములోఁ గ్లమ మందకుండఁగన్. 35

* భౌముఁడు = నరకుఁడు.

తే. ఇట్టిమహనీయమూర్తి నా♦యెదుట నుండ, వట్టియభిమానమునఁ జేసి ♦ మిట్టిపడుచు
ధార్తరాష్ట్రుఁడు మార్కొనఁ♦దలఁచు మమ్ము, జేటెఱుంగఁడ యిపు డేమి♦చెప్ప దాని.

సీ. సంజయా! వినుము మా♦సమయంబు మునుమున్న, ద్రోణభీష్మాదియో♦ధులకు మ్రొక్కి
వనవాస మజ్ఞాత♦వాసంబు గావించి, వచ్చితి మని చెప్పి ♦ వారితోడ
రాజ్య మి మ్మందు మా♦రాజరా జీకున్నఁ, జెడుఁ బోర నందుము ♦ చెప్పచుంటి
వానికై మార్కొన ♦ వచ్చినవారల, నెల్లఁ గొంచక మడి♦యింతు మాజి

తే. నిందు మాతప్పు నుంత లే ♦ దీ వెఱుంగు, దిందఱిముఖ్యులు తోడ్పడి♦రేని వారి
నేము గెలుతుము మము వార♦లే గెలిచిన,ధర్మమునకన్న హెచ్చున♦ధర్మ మగు. 37

మ. ధృతరాష్ట్రాత్మజుఁ డిప్పుడేని తనత ♦ ప్పెల్లన్ మదిం గాంచి మా
క్షితి మా కిచ్చినఁ గాక పీఁకమెయి నే♦క్షేమంబు లేకుండఁ ద
ద్వితతానీకినితో సహోదరులతో ♦ భృత్యాళితో వానినిన్
బితృలోకాతిథి గా వెసం బనిచెదన్ ♦ విఖ్యాతశౌర్యంబునన్. 38

శా. జ్యోతిశ్శాస్త్రవిదుల్ మదీయజయమున్ ♦ శోధించి బోధించి రా
పూతోక్తుల్ వితథ గావు కౌరవులకుం ♦ బోఁ గాల మేతెంచె నో
సూతా! చెప్పుము వారితోడ నిపుడే ♦ చొత్తిల్లి భోగంబులం
బ్రీతిం బొందుఁడు వేగిరింపుఁ డనుచున్ ♦ రేపాడిమాపాడియున్. 39

చ. శకునము లెల్ల మావిజయ♦సంగతికిం దగియుండె ధర్మజుం
డకుటిలచిత్తుఁ డాహవము♦నంచు మతిం బొనరించెఁ గానఁ ద
క్కక సఫలం బగున్ దలఁపు ♦ కార్య మెఱింగి జనార్దనుండు నా
కొకతతి విన్చెఁ గౌరవుల ♦ కో గరుడెంచు నటంచు వింటివే. 40

తే. బుద్ధిమై భావిరూపంబుఁ ♦ బోల్చి చూడ, నాకునుం దోఁచుచుండె నీ♦లోకమందు
ధార్తరాష్ట్రులు ధర వాసి ♦ తరలుదు రని, తప్పనే సూత! మాతలం ♦ జెప్పుడేని. 41

వ. మఱియు నాకర్ణింపుము. 42

సీ. గాండీవంబు తనంత ♦ నిండి సజ్యం బగు, నెూరగింపకయె మ్రోగు ♦ మొనసి నారి
తూణముఖమునుండి ♦ బాణముల్ వెలి వచ్చు, నొఱఁ బాసి ఖడ్గంబు ♦ వఱలు నివలఁ
బడగపై వినవచ్చుఁ ♦ బల్కు ని మొ వ్వని, దివినుండి రాక్షసుల్ ♦ దిగుచు నుంద్రు
శేల్లూాయు గోమాయు♦గృధ్రకాకాదులు, స్వర్ణపత్రములు నా♦వలనఁ బడును

తే. నింత సూచిన రణ మగు ♦ నే నొకండ, బ్రాహ్మ్యపాశుపతాద్యస్త్ర♦పంక్తి వఱపి
కురుచమూనమూహములను ♦ గుప్పగూల్చి,మిత్తి కర్పింతు నొకఁ డైన♦మిగులకుండ.

వ. అట్లయినను మీ మాశాంతనవద్రోణకృపాశ్వత్థామవిదురులు చెప్పిన ట్లిప్పటికిం జేయ కున్నవారము కౌరవు లెల్లరు నాయుష్మంతులై యుండు తెఱంగునం బ్రవర్తింపు మని నేఁ జెప్పినట్లు మీరాజునకుం జెప్పు మనియె నని సంజయుండు చెప్పిన విని రాజలోకంబు వినుచుండ భీష్ముండు దుర్యోధను నుపలక్షించి యి ట్లనియె. 44

భీష్ముండు కృష్ణార్జునుల ప్రభావంబు చెప్పుట.

సీ. మున్నొకనాఁ డింద్ర • ముఖదేవతలు బ్రహ్మ,సదనంబునకు వేడ్కఁ • జనినయప్డు
సర్వాతిశాయితే•జంబున వెలుఁగొందు,నిద్ద ఱచ్చోటు వాసి • యేగుచుండ
వీ రెవ్వరయ్య మి • మ్మరయ కేగెద, రనుచు గీష్పతి నల్వ • నడుగ నతఁడు
వెలుఁగులదొరలట్లు • వెలుఁగువీరలు నర,నారాయణాఖ్యుల • నవ్వలి మునులు

తే. తేజ మెక్కుడైన నిటు రెండు• తెఱఁగు లగుచు, శిష్టరక్షణమును దుష్ట•శిక్షణంబు
సలిపి జగములఁ గరుణింపఁ•దలఁచియిట్లు, వెలయుచుందురు ఘను లని• తెలిపెఁ జూవె.

వ. అంతఁ గొంతకాలంబున కసురభయం బమరావతికిం బొసంగిన నమరేశ్వరుం డమర గణపరివృతుండై చని తోడ్పడం బ్రార్థించినం బరమకారుణికాగ్రగణ్యు లగునానర నారాయణులు వారితో నరిగి దైత్యదానవసంహారంబు గావించి దేవతలకు జయం బాపాదించి వచ్చిరి వారె యిట్లు కృష్ణార్జునులై దుష్టసంహారంబు గావింప నావిర్భ వించి రని తొల్లి నారదుండు వృష్ణిచక్రంబున కెఱింగించె నందు నారాయణుం డపారప్రభావసంపన్నుండు నరుండు నంతటివాఁడ యా నతండు హిరణ్యపురవాసు లగుపౌలోమకాలకేయనివాతకవచాదులం గూల్చుటయు నింద్రాదులం గెల్చి ఖాం డవం బగ్ని కర్పించుటయు లోనగువానియమానుషచరిత్రంబులు జగత్త్రయ పవిత్రంబు లాకర్ణింపుము. 46

క. ఆనరనారాయణు లుగ్రానలయుగ్మంబుపగిది • సలరొందుచు నొం
డైనరథ మెక్కి రణమున, నైనఁ మార్కొనఁగ వేల్పు • లైనం గలరే. 47

తే. ఇపుడు పెడచెవిఁ బెట్టెద • వేను జెప్పినట్టి దెల్లను నీవారి • నందఱఁ గొని
వా రనిం జంచి చెండాడఁ • దీరినపుడు, తలఁతువట్టి పశ్చాత్తాప•తప్తుఁడ వయి. 48

చ. పెడతలఁ బట్టి నీదుమతి • పెద్దలమాట దలంప నెంచవో
వెడఁగ! మహాహవం బనెను•వెచ్చనిపి ద్దది వచ్చి నెత్తిపైఁ
బడి భవదీయు లెల్లరును • భస్మముగాఁ గని బిమ్మిరింతు వ
ప్పుడు పొనరింప నొండొకఁడు • పుట్టదు గావున నిట్టు చెప్పితిన్. 49

తే. శకుని సూతసుతుండు దు•శ్శాసనుండు, చెప్పిన ట్లీవు చేయుదు • చేయ వొకఁడు
వారు మువ్వురు పాపప్ర•కారు లకట, చేటుకాలము రాఁ బోలుఁ • జెప్ప నేల. 50

వ. అని పలుకుచున్నగాంగేయుం గని రాధేయుం డిట్లనియె. 51

క. ఏమి చేసితి మేము నీ ♦ వింతలేసి,మాట లాడితి తగునయ్య ♦ మావలఁకున
నేమి త ప్పయ్యెఁ జెప్పితే ♦ యేము క్షత్రి,ధర్మమున నుంటి మనునొక్క ♦ తప్పు గాక.

తే. ధార్తరాష్ట్రులు నాతప్పు ♦ తలఁపఁ గలరె, పాండుపుత్త్రుల నందఱ ♦ భండనమున
నొడ్డి చంపఁగఁ దలపోయు♦చుంటి నృపతి,హిత మొనర్చుటె నాకున♦మ్మతము వింటె.

క. మునుమున్న పోర నెత్తిరి, ఘనులము మే మనుచు వారి♦కడఁ బొందు పొసం
గు నొకో మన కని దుర్యో,ధనునకు మే లగుటెఱుంగుఁ ♦ దలఁచుచు నుందుగా.54

వ. అనినం గటకటం బడి గాంగేయుం డాంబికేయుదిక్కు మొగంబై. 55

భీష్ముఁడు కర్ణునిదుర్నయంబు చెప్పుట.

ఉ. నే నొకపోటుమానిసి న♦నిగా గెలిపించెదఁ బాండుపుత్త్రులం
బూని జయింతు నంచుఁ గడుఁ ♦ బొల్లులు వల్కెడు వీఁడు వారిలో
నై ననిసుంగుగోటిమొన ♦ కై నను జాలఁడు సిగ్గు లే దయో
వీనిని నమ్మి నీకొడుకు ♦ వీత్రిఁడి యై కలహించె వారితోఁగా. 56

తే. దేవపుత్త్రు లరిందముల్ ♦ దివ్యతేజు,లైనపాండుకుమారుల♦లోన నొక్కఁ
డొకఁడు చేసినచేత లీ♦యున్నవీడు,జోదులే కాదు చేయు నిం♦ద్రాదు లుండ్రె.57

సీ. గోగ్రహంబునయందు ♦ నాగ్రహంబునమారెఁ, జిందఱ వందఱ ♦ చేసినపుడు
మనలఁ జీరికి నైనఁ ♦ గొనక పసుల నెల్ల, నించుకలోనఁ బె♦ట్టించినపుడు
తనతమ్మునిం బట్టి ♦ కనుచుండ దండధ,రునిపోలి కతిథిగా ♦ ననుచు నపుడు
తలమానికములు నాఁ ♦ దనరుమేటులతల,చుట్లు నెల్లం గొని ♦ నురుగునపుడు

తే, నేమి చేసె నీరజ్జులాఁ ♦ డింద్రతనయు, నెఱుఁగఁడో లేఁడొ తా నందు ♦ నింద నందఁ
దిరుగుచుండెను నిద్రమైఁ ♦ దెలివి దప్పి,యుండెనో లేక యే మయ్యె♦నో కదయ్య.

చ.*వల దన ఘోషయాత్ర కను♦వంకను వారికి వంక పెట్టి రాఁ
దులువలతోడ నీకొడుకు ♦ తుందుడుకై చని తాను దేవయో
నులవలఁ జిక్కి పొక్కుచుఁ గ♦నం గొని పాండుకుమారు లెల్ల వా
రలచెఱ వాపి రక్షు సేన♦రాధకుమారుఁడు లేకపోయెనో. 59

ఆ. కర్ణ మెఱుఁగఁ డెవుడు ♦ కయ్యంబునకుఁ గాలు, ద్రవ్వుచుండు వీఁడు ♦ ధార్తరాష్ట్రు
తెలన లేనిపోని♦పలుకులు పలుకుచు, మోసపుచ్చుఁ దానుఁ ♦ బోటరి యని. 60

వ. అని పలుకుచున్నంత భారద్వాజుండును. 61

* వంక = మిష, వంకర.

మ. భరతశ్రేష్ఠుఁడు భీష్ముఁ డితఁడు దగన్ ♦ భాషింప భాషించి త
ద్వరమార్గంబునఁ బొందు పాండవులతో ♦ వైరంబు మీ కొప్ప దా
నరుఁ డీనంజయుతోడఁ జెప్పినటు లం♦తం జేయు నొక్కింతయే
నరవాయిం గొనఁ డగ్గిఁ బోలెఁ గురువం♦శారణ్యముం గాల్చెడున్. 62

క. వానికి నెన వచ్చెడువిలు,కానిన్ ముజ్జగములందుఁ ♦ గానమి తెల్లం
బానీలకంఠుఁ డొకఁడు, మానవులం దడవ నేల ♦ మానవనాథా. 63

వ. అట్లు బోధించుభీష్మద్రోణులవాక్యంబు లాదరింపక వారితోడం దగునట్లు లాడ
కాంబికేయుండు సంజయుదిక్కు మొగంబై యుధిష్ఠిరుండు మనకు బహుళసేనాన
మావేశం బగుట విని నీతో నేమి యని యేమి చేయుచుండె భ్రాతృపుత్త్రాదులలో
నెవ్వా రాతనియాజ్ఞ ననువర్తించుచుండు రిందు మనవారు నిక్కృతిం జేసి చేసినదాని
కిసుపడువాని కెవ్వారు శాంతి బోధించుచుందు రెట్లుంగం జెప్పు మనియె దాని కప్పు
డప్పేరోలగంబునం గలరాజు లెల్లరుం దమతమచిత్తంబులపై నిరాశం జెంది యుండి
రంత సంజయుం డాంబికేయుం గని యి ట్లనియె. 64

సంజయుఁడు ధృతరాష్ట్రునకుఁ బాండవపక్షవీరులం జెప్పుట.

మ. అయ్యముం గోరెడుతమ్ములం దడవ నే♦లా మత్స్యపాంచాల కే
కయభూనాథులు గోరి గొల్లవబిరుల్ ♦ గన్పట్టువా రెల్లరున్
నయవిద్వర్యుఁడు ధర్మనందనునియా♦నం బూనఁగా వేచి వా
నియుదీర్ణాననమంద చూడ్కి నిడి ని♦ర్నిద్రాప్తినుం జెప్పెడున్. 65

క. ఉదయించునినుని నభమువ,గిదిఁ బాంచాలాదు లెల్లఁ ♦ గీర్తితదీప్తిం
బొదలుచు నని కర్తమున,మ్మదితాత్మునిఁ గాంచుచుంద్రు ♦ ముద మెదఁ బొదలన్.

వ. అనిన నాంబికేయుండు వెండియుం బాండవులు వేరిసాహాయ్యంబుఁ గొని మనపై
నెత్తివచ్చువారు ధృష్టద్యుమ్నుం గొనినతో చెప్పు మనిన సంజయుండు పెద్దయుం
బ్రొద్దు నిట్టూర్పు నిగిడించి మాటిమాటికి గ్లుటిక కడుగుచుండె నని చింతించుచుం
జేష్టలు దక్కియున్నం గని విదురుండు ధృతరాష్ట్రుం బిలిచి సంజయుండు మాటాడ
జాలక మూర్ఛితుండై పడియుండె ననుచుండ ధృతరాష్ట్రుండు. 67

చ. కటకట సంజయుండు దృఢ♦గాత్రమనస్కుఁడు గామిఁ బాండవో
త్కటసమరప్రయత్నము మటఁ ♦ గాంచినవాఁ డయి వచ్చెఁ గావునన్
దిట చెడి నేఁడు నే నడుగు♦దీనికి నుత్తర మీయ నోపమిన్
దటుకున నేల వ్రాలె నని ♦ నాదుకలం పడుచుండె నంతలోన్. 68

వ. సంజయుండు లబ్ధచేతస్కుండై సేదదేఱి ధృతరాష్ట్రుం జేరి వారు వేఱిం గొని మున్నపై
నని కెత్తివత్తురో తెలియునట్లు చెప్పు మంటివి గావునం జెప్పెద నాకర్ణింపు మని
యి ట్లనియె. 69

తే. హేతువాదంబునం గాని • భీతివలనఁ, గాని లోభమునం జేసి • కాని రోష
వశమునం గాని సత్యమున్ • వదలఁ డెపుడు, ధర్మభృద్వరిష్ఠుం డగు • ధర్మసుతుఁడు. 70

క. ఆతనినీతి త్రిభువన,ఖ్యాతం బద్దానిఁ దోడు • గాఁ గొని పాండు
క్ష్మాతలనాథునినందను, లీతఱి మీతోడఁ బోర • నేతెంతు రొగిన్. 71

వ. మఱియును. 72

సీ. *రక్షించె నెవ్వాఁడు • లాక్షాగృహంబున, నన్నదమ్ములఁ దల్లి • నగ్నినుండి
భక్షించె నెవ్వాఁడు • పట్టి జటాసుర,బకహిడింబాదుల • బాహుశక్తి
శిక్షించె నెవ్వాఁడు • సింధురాజుం గిట్టి, కాంతఁ జెఱంగొన్న • కారణమున
వీక్షించె నెవ్వాఁడు • యక్షరక్షోబల,మల్లసౌగంధికా • హరణమందు

తే. నట్టినాగాయుతప్రాణు • నఖిలరాజ,లోకసన్నుతవిక్రము • లోకపాల
తుల్యతేజస్కునిం భీముఁ • దోడు గొంచుఁ, బాండునందను లని కెత్తి • వత్తు రిందు.

చ. కొలఁది యెఱుంగఁ జెప్పుటకుఁ • గొంత పొసంగెడు వారి వీరినిన్
గెలిచె ననంగ దిక్పతుల • గెల్పొకె కాక పినాకపాణి యై
విలయము ల న్వొలుంగునల • వేలిమికంటిదొరం దురంబునన్
గెలిచెఁ గొలంది లే దనఁగఁ • గేవలుఁడే నరుఁ డందుఁ గల్గఁడే. 74

ఆ. వానితోడు పాండు • సూనుల కనిఁ గల్గ, వారు కోలుపులుల • వలెను వచ్చి
మ్రింగికొనరె నీదు • మిత్రులఁ బుత్రుల, నెల్లవారిఁ బట్టి • యింతలోన. 75

చ. §పడమట మ్లేచ్ఛులం గెలిచి • బాహుబలంబునఁ జిత్రయోధి. నా
నొడువఁగ నై కిరున్ వడిఁ గ • నుంగొన నౌనకులుం గళింగులం
బొడిచియు వంగముఖ్యులను • బోర జయించియుఁ బేరు గొన్నది
ట్టఁడు సహదేవుఁ డాతనిఁ గ • డం గొని వత్తురు వారు పోరఁగన్. 76

తే. ఉక్కుతునుకలు ద్రౌపదే • యులును హరికి, దీటు వచ్చుసౌభద్రుఁడు • దేవదేవు
ననుజుఁ డర్జునసఖుఁడు సా • త్యకియు వీరు, బాసటగ నెత్తివత్తురు • పాండుసుతులు 77

తే. భీష్మునిం జంపఁ బుట్టిన • బిరుదుమగఁడు, ద్రుపదసుతుఁ డగ్నిముఖమున • ద్రోణున కయి
నట్టిదిట్ట ధృష్టద్యుమ్నుఁ • డనెడువాఁడు, తోడుగా నెత్తివత్తురు • తొడరి వారు. 78

---

* భక్షించె = సంహరించె. అనిలతజార్థము;   § కడ = సమీపము, పార్శ్వము;

సీ. ద్రోణునిసహపాఠి ♦ ద్రుపదుం డపరిమిత,పరాక్రముఁ డగుమత్స్య♦రాజవరుఁడు
ఘనశస్త్రవిదులు కే♦కయు లేవురుఁ ధృష్ట,కేతుండు యుయుధానుఁ ♦ డాతతమతి
కాశీశ్వరుండును ♦ గాంభోజుఁడును శైశు,పాలియు శరభుఁ డా♦భీలమూర్తి
మగధదేశాధీశుఁ ♦ డగుసహదేవుండు, శివక్రోధుఁడు జయ♦త్సేనవిభుఁడు
తే. చేకితానుండు శైబ్యుండు ♦ లోకవిదితుఁ, డైనహైడింబుఁడుం దొట్టి♦యఖిలదేశ
వల్లభులు పాండుసుతులకుఁ ♦ బక్షమగుచుఁ, జిచ్చుఱుగ్గైనఁ దలఁకని♦మచ్చువారు.
క. దేవతలకు దేవేంద్రుఁడు, దావల మగునట్లు పాండు♦తనయుల కెల్లన్
దావలమై ప్రోవఁగ వసు,దేవాత్మజుఁ డుండ వారి♦ దెసఁ దెలియవొకో. 80
వ. అనిన విని చింతాశోకవేపమానమానసుండై సూతపుత్త్రున కంబికాపుత్త్రుం డిట్లనియె. 81

ధృతరాష్ట్రుఁడు భీమసేనుపరాక్రమంబు దలంచి దుఃఖించుట.

ఉ. అక్కట నీవు చెప్పినమ♦హారథు లందఱు నొక్కయెత్తునన్
మిక్కిలి సత్త్వముం గలిగి ♦ మిత్తికి లోఁగనిభీముఁ డొక్కయె
త్తిక్కడ నున్న నామనమ ♦ మెప్పుడు నాతనిమీఁదఁ బాఱుచున్
దిక్కటమక్కటం బడెడు ♦ దేవురులాడెడుఁ దల్లడిల్లెడున్ 82
తే. కోలుపులిఁ గాంచినమృగంబు♦వోలెఁ గ్రోధ,శీలుఁ డగుభీమసేనుని♦లీల లరయ
నరయ నాగుండె లవియు శో♦కైన నింత,కుసుకు పట్టదు నిట్టూర్పు♦కొనలు సాగు.
చ. హరిహయతుల్యవిక్రముఁ డ♦నంతపరాక్రముఁ డైనయావృకో
దరు నెదిరించి పోరఁ గల♦దర్పము గల్గినవాని నొక్క నిం
గురుబలమందుఁ గన్గొనుట♦కున్ మన మెవ్వరు నోచియుండ మ
క్కరువలిపట్టిమోమునను ♦ క్రౌర్య మవార్యమ యై కనంబడున్. 84
తే. వానికోపంబునకు మహా♦వైరమునకు, శాంతి యొకనాఁటికిని లేదు ♦ సర్పసదృశుఁ
డార్చినన్ గుండె లవియు సిం♦హంబు వనంగ, నతఁడు శాత్రవలోకభ♦యంకరుండు.
ఉ. కాంచనభూషణాంచితము ♦ కాలభుజంగమసన్నిభంబు నై
కాంచఁగ నైనయిన్పగుదెఁ ♦ గైకొని దండధరుండు నాఁగ నా
సంచితశౌర్యుఁ డాఘనభు♦జాబలవర్ధితధైర్యుఁ డించుకేఁ
గాంచక కౌరవాన్వయముఁ ♦ గూల్చకపోఁ డని నేఁ దలంచెదన్. 86
తే. అమ్మహాబలనందనుం ♦ డాజి బ్రహ్మ,దండమును బోనిఘనగదా♦దండ మూని
మృగసమూహమునడుమ మృ♦గేంద్రుఁ బోలి, సంచరించెడుఁ గౌరవ♦సైన్యమందు.

ఉ. పరిమితిలేనితిండిఁ దిని ♦ బాహుబలంబున నుండి శైశవాం
తరమునయంద నామదికిఁ ♦ దాపముఁ గోపము గా మెలంగుచున్
గురుకులముం గలంచుచును ♦ కుంజరమట్టులు పిండివెట్టుచున్
నిరతము ఖేదహేతువయి ♦ నిల్చెను నేఁటికి దుఃఖహేతువై. 88

క. వానిబలంబు ఫలంబున్, మానసమునఁ దలఁప నిపుడ ♦ మామూఁకలతోఁ
దానై హరులన్ గరులన్, మానవులన్ మ్రింగునట్లు ♦ మఱి మఱి తోఁచున్.

తే. అస్త్రమున ద్రోణవిజయుల ♦ నతిజవమున
ననిలుఁ గ్రోధమున మహేశ్వ♦రుని దొరయువృ
కోదరునిఁ బోరఁ మార్కొను♦జోదు గలఁడె
వెదకి చూచిన జగమందు ♦ వెనుక ముందు. 90

మత్తకోకిలము. యక్షరాక్షసగుహ్యకాదులు ♦ నావృకోదరుకోల్తలన్
బక్షముల్ దెగుపక్షులట్లు ప్ర♦భావముం జెడి రన్నదో
నీక్షితిం గలవారిఁ జెప్పఁగ ♦ నేల నిప్పటిదాఁక నా
పక్షమం దగువారిఁ జంపమి ♦ భాగ్య మంచుఁ దలంచెదన్. 91

ఉ. ఓటమి నా నెఱుంగ దతఁ ♦ డొక్కపరిన్ గనులెత్తి చూచినా
మేటులు దేవదానవులు ♦ మే లఱి పోవుట తప్ప దన్నఁ డా
టోటులు వన్నుదుర్జను లెంటుల్ గడతేఱక పోదు రట్టె నా
మాటలు మందభాగ్యు లగు♦మామకు లయ్యరయొ విశ్వసింతురే. 92

తే. మీఁదు లరయక నాసుతుల్ ♦ మేర మీఱి, చిన్ననాఁటన వానికిఁ ♦ జేసిరి యప
చార మాతఁడు పెనుఁబాము♦చందమునను, వీరిపైఁ బడి చంపక ♦ వెడలు నెట్లు. 93

చ. అడుగక చెప్ప బాల్యమున♦యం దొకనాఁడు పరాశరాత్మజుం
డడరెడువానిఁ గాంచి యితఁ ♦ డర్జునుకన్నను మేనిలావునన్
లోడి తేఁడు హెచ్చు వేగమున ♦ లో చ్చగు వీనికి వాజి వారణం
బౌడల్‌బలంబునన్ వెనుక ♦ నుండు నటం చని నాకు వేడుకన్. 94

తే. నూఱుపిడుగుల కెత్తయి ♦ నూఱుచే ల,యినశతఘ్నులకుం బోలి ♦ ఘనతర మగు
వానిగద కెట్లు సైఁతురో ♦ నే నెఱుంగ, వైరమును బెట్టుకొన్నమా♦వార లకట.

క. పారము లేక మహాగం,భీరం బై నొప్రచార♦విరహితమై వి
స్తారం బగు భీమాహ్వయ, పారావారముఁ దరింపఁ ♦ బరులకు వశమే. 96

తే. పండితంమన్య లగునాదు♦బాలు రకట, యెంత మొఱవెట్టుకొన్న నొ♦క్కింతయైన
వినరు నే నేమి సేయుదు♦విషమతలగ,త మ్మయినజన్నుబలె నొందఁ♦దలఁచిరి సిరి.

సీ. నరరూపమృత్యువు•నకు వీరు పోలి యయి, పోవుటకుఁ విధి • పొనఁగఁ బోలు
వీఁక నిప్పులు రాల • నాకుచు సెలవులు, ప్రళయాంతకుండట్లు • వసును వాఁడు
ఘనగదం ద్రిప్పుచుఁ • గవిసి సింగము లేళ్ల,భంగి మూఁకల నెల్లఁ • బాఱఁ దోలు
రథహాస్తిపత్తితు•రగపంక్తు లాతని,వడిఁ దెళ్లిన ప్లని • వహ్నిఁ బోలు
తే. మిడుతలం బోలి మావాని•దడము లెల్ల, నీఱగుం గాని తప్పింప • నేరఁ డొకఁడు
రౌద్రమున రుద్రుఁడో యన•మాద్రి మీఱి, వీరనృత్యము సేయు నా•వీరుఁ డపుడు.
క. గంగావేగము తీరము,నం గలవృక్షముల నెల్ల • నదిలోఁ బడి పో
వం గావించెడుభంగిన్, బాంగి యతం డెల్లవారిఁ • బాడ వడఁగించున్. 99
ఉ. వానిపరాక్రమంబు లిటు•వంటివె వింటివె నాఁగ నేటికిన్
బూని సమస్తలోక మొక•పోఁగునఁ గట్టి పరాక్రమంబునన్
గానఁగ నైనమాగధుని • గండరగండఁ డతండు వెం డనం
గా నొకయింతలో విఱిచెఁ • గైకొన శస్త్రము రిత్తచేతులన్. 100
ఆ. ఇంతకన్న నొక్కఁ • డేమిటి కన వాఁడు, వాఁడిమగఁడు తనదు•వేఁడిమియెయి
వజ్రపాణి దైత్య•వర్గంబునుం బలెఁ, గౌరవాళి నెల్లఁ • గాల్చిపుచ్చు. 101
క. అరథుం డగదుం డధనుర్ధరుఁ డై తామ్రాక్షుఁ డగుచుఁ • దనచేతులతో
న రణంబున కగునపుడుం, దిరుగఁగ లేఁ డతనియెదుటఁ • దెగి యెవ్వాఁడున్. 102
క. ఆభీమసేనుభుజబల, మీభీష్ముఁడు ద్రోణకృపులు • నెఱుఁగుదు రైనన్
మాభక్తిఁ జేసి మాకుం,గా ఖండనమందుఁ బడఁగఁ • గల రకట కటా. 103
ఆ. ఎఱిఁగి యెఱిఁగి యిట్టు•లే వీరి వారింప, నోప నైతి దైవ • మీపగిదిన
కలదు దానిచెయిది•కడుపఁగ రా దొండు,గతిగ నేమి చేయఁ • గలుగు నింక. 104
చ. విదురుఁడు కాదు కూడ దని • వేమఱుఁ నీతులు గట్ట నాచెవుల్
మొదలన చెప్పెఁ జెప్పినది • మోహవశంబున విశ్వసింపఁగా
మదిఁ బొనరింప నైతి పగ • మాన్పు వివేకము నక్కటా మునిన్
వదలవు శమసౌఖ్యము ల•నన్ మముబోటులఁ జెప్ప నేటికిన్. 105
వ. మందమతి నైనయాదుర్యోధనునికారణంబునం జేసి కౌరవకులంబున కిట్టిచేటు వాటిల్లెఁ బుత్రమిత్రాదు లెల్లఁ బ్రాణంబులు గోల్పోవువా రైన వారిదారలరోదనారావంబు విన నిట్లు మొండికట్టె నై యుండుదుం గాఁబోలు నక్కటా నాకుఁ జావు రాదయ్యె నే నం దేగుదు నెందుఁ జొత్తు నేమి సేయుదు నద్దిక్కని పొక్కుచు నక్కిరీటి తలంపునకు రా మఱియును. 106

ధృతరాష్ట్రుఁడు సవ్యసాచిం దలంచి దుఃఖించుట.

శా. హా హా! సంజయ! సర్వభక్షకునితో • డై గాడ్పు తోఁతెంచున
ట్లాహార్యశ్వసుతుండు మారుతికిఁ దో•డై సంయుగంబందు సం
దేహం బింతయు లేక తా ననివరీ•తిం జేయు నిక్కంబుగా
బాహాశక్తి జగత్త్రయప్రణుతమై • భాసిల్లఁగాఁ జేయుచున్. 107

క. మూఁడుజగంబుల నాఁతని, తోడం బ్రతి వచ్చువాఁడు • తోఁపఁడు నా కే
వాఁడును గాండీవము గల, వాఁడును బాశుపతము గల•వాఁడును వాఁడే. 108

తే. ద్రోణకర్ణులు వానితో • బాణమందుఁ
బురుడు వత్తురు గాని స్థ•విరుఁడు గురుఁడు
ద్రౌణుఁడు ప్రియమాది ఘృణియుఁ గ•ర్ణుండు గాన
గెలువఁ జాల రటంచు నేఁ • దలఁతు సూత. 109

ఉ. ఎందరు విల్లు వట్టుకొన • రెందఱు పోర జయాజయంబులం
బొందరు కొందఱేనియును • బొందిరఁటే విజయాహ్వయంబు సం
క్రందననందనుం డనిఁ బ•రాజయ మందమిఁ గాదె లోకమం
దుం దనరారు నట్టిబిరు•దుం గలఁడై జగదేకవీరుఁడై. 110

ఉ. ముప్పదిమూఁడుకోటు లయి • మూఁగి సయిం బహువేల్పుమూఁకలన్
దప్పిగొనంగఁ జేసి యొక•తాఁకున ఖాండవమందు వహ్నికిన్
ముప్పదిమూఁడువర్షములు • భోజనముం బొనఁగించెఁ గైవడిన్
ముప్పిరి యయ్యె నానరుని•ముందఱ లోకము లెల్ల నోవునే. 111

మ. శరధుల్ వట్టని వంట పాశుపత మ•స్త్రంబంట గాండీవ ము
ద్ధురచాపం బఁట కేతనంబు కపినా•థుం డంట తే ర్దేవశే
శ్వరదత్తం బఁట దానిపైన రథియున్ • సవ్యేష్ఠయున్ శ్రేష్ఠు లా
నరనారాయణు లంట వారి నెమరన్ • ఫాలాక్షుఁడున్ దక్షుఁడే. 112

తే. అశనిపాతంబు శిరమునం • దయ్యెనేని, బ్రతుకు నొక్కొ కతతి నెట్లో • క్షితిజనుండు
పార్థబాణప్రహారము • పర్వెనేని, బ్రదుకు టెక్కడిమాట నిర్జరులకైన. 113

చ. తలఁచినఁ దోఁచు నామదికిఁ • దామరసాక్షునితో రథస్థుఁడై
యలుకమొగంబుతో విజయుఁ • డాలమునం దిగి చిచ్చుటంపలన్
బిలుకుఱఁ జేయుచున్నటులు • విస్మృట నొంది చమూసమూహముల్
పలపల నైనయట్లు విడి • పాఱినయట్లును ద్రెళ్లినట్లునున్. 114

క. నరుచే నిట్లు పరిభూతియు, మరవాయి యొకింత లేక • యగుటకుఁ గల దీ
శ్వరసంకల్పం బిది నే, నిరతికిఁ గా కెట్టిమాట • విన నుండు నృపా. 115

వ. అని మఱియును. 116

తే. పాండవులఁ బోలి పాంచాల•వత్సమత్స్య,మగధకేకయముఖదేశ•మనుజపతులు
శినివరుండు ధృష్టద్యుమ్నుఁ•డును మొదలగు,జోదులును జంపఁ జాలంగఁ•జాతురకద•

క. పదునాలుగుభువనంబులఁ, బొదలింపఁగఁ జాలునట్టి•పురుషోత్తముఁ డా
కదనమున వారి గెలిపింపఁ దలంచినవాఁడు జయము • వారిద కాదే. 118

ఉ. పాండుకుమారశేఖరుని•బాహుబలంబునకన్న గ్రోధమే
మిం డది నామదిం బడిన • మేను వడంకెడు వానితమ్ము ల
ట్లుండిన నింతబీ తగుట • యుండదు మెం డయి సాధుకోప మా
ఖండలునంతవానికిని • గష్టము దెచ్చెడు నంచు నేడ్చెదన్. 119

వ. అయ్యజాతశత్రుండు దృఢచిత్తుండు జితేంద్రియుండు బహుశ్రుతుండు ధర్మాత్ముండు
సత్యపరాక్రముండు శాంతుండు దాంతుండు నట్టిమహామహునిచిత్తం బేను మిథ్యో
పచారంబులం జేసి కలంచితి భ్రాతృపుత్రమిత్రాదిసహాయసంపత్తి గలయాతం డెల్లవారిం
గనపట్ల భయభక్తివినయవిశ్వాసంబులం బ్రవర్తిల్లం జేసికొనం జాలి మనవారి నెల్ల
నొల్లఁ బోఁ జేయకుండువాఁడు గాఁడు వానితోడివైరంబు కులక్షయకారణం బని
తలంతు నెల్లభంగుల మనవా రెల్లరమతం బిట్టిద యగునేని సంధికిం బ్రయత్నింతు
నక్కుంతీసుతుండు పరమశాంతుండు గావున నామాట నిరాకరింపక కార్యంబు
దెలవాఁడ యగు ననిన సంజయుం డి ట్లనియె. 120

సంజయుఁడు ధృతరాష్ట్రునిం దెగడి పలుకుట.

క. నీచెప్పినట్ల యగు నది, చూచెద వానవ్యసాచి • చూడఁడు వెను ము
న్నేచి నిజగాండీవంబున, రాచకొలం బెల్ల మాపు • రణరంగమునన్. 121

ఆ. సవ్యసాచిశౌర్య•సారం బెఱింగియుఁ, జెనకఁ గొడుకుమాట•బడిని జెడక
కాల మెఱిఁగి వారి • లాలింపు మెప్పటి, నిక్కృతి వారిపట్ల • నీకుఁ దగదు. 122

ఉ. తండ్రియు మిత్త్రుఁడుం దగ హితంబొనరించెడు నండ్రు వారికిం
దండ్రిని బోనితండ్రి వయి • తప్పొనరించితి వీవు నాఁడు నీ
వాండ్రిది గెల్చినార మిది • వచ్చెను మా కనినంత నవ్వుచున్
దీండ్రము గాఁగ బాలకుల•తీరునఁ జైదము చేసి తక్కటా. 123

చ. పరువము లెల్ల నీసుతుఁడు • పల్కుచు నుల్లస మాడి పాండుభూ
వరవరపుత్త్రులం దెగడి • పంపెను నిద్దది కూడ దంచు నా

ఖరమతి మండలింప విది • గాక ధరావలయంబు సర్వముం
దొరకిన దంచు సంతసము•తోఁ గను గానవ యేమి చెప్పదున్. 124

క. అసంతోసముతో నవు, డీసంతోసంబు గాన • వే మందు నిసున్
దోసము కొడుకులపై నిడి, గాసిల్లుచు నుంటి విభుడ • కౌరవనాథా. 125

క. కురుజాంగలములు పిత్ర్యము, లరయఁగఁ బాండవులు విక్ర•మాతిశయమునన్
ధర గెలిచి తెచ్చి యిచ్చిరి, హరించి నీ వదియు నాద • యందువు కాదే. 126

వనమయూరము. గర్వమున మీరు తమ•గౌరవముతో నీ
యుర్విఁ బెడఁబాపినమ•హోర్మిఁ గలరై గం
ధర్వులకుఁ జిక్కి కొను•త్వత్సుతుల నెల్లన్
బర్వ మొనఁగించి రల•పాండవులు పేర్మిన్. 127

వ. మఱియు నాకర్ణింపుము ధరణిం గలధనుర్ధరులలో ధనంజయుండును ధనుర్వరంబు
లలో గాండీవంబును భూతచక్రంబునం జక్రియుఁ జక్రంబులలో సుదర్శనంబును
దర్శనీయంబు లగుకేతనంబులలోఁ గపికేతనంబును బ్రఖ్యాతిం గాంచు నిట్లున్నియు
నెన్ని యొక్కచోటం గూడి క్రీడించిన నీవా రెల్ల నీ యగుట నిక్కం బిట్లెఱింగి కాక
మత్స్యపాంచాలసాల్వేయకేకయశూరసేనాదు లయినశూరు లెల్ల నీవారిం జేరి పోర
నుండి రిట్టినీ వెల్లకులక్షయంబునకు శంకించుచు నిశ్శంకుండవై దుష్టుం డైనదుర్యో
ధనుం బట్టి నిగ్రహించి కులంబు రక్షించుకొను మిట్లు జూదంబునాఁడ నేను నీవిదు
రుండును జెప్పితి మప్పు డీ వుపేక్షించుటం జేసి కదా యిప్పు డింత ముప్పయ్యె
నిప్పటి కైన నొప్పరికింపక మాచెప్పినచొప్పునం జేసి వాసిం గాంచు మని పోరిఁ
బోరిం బలుకుచున్నసంజయు నిరాకరించి దుర్యోధనుండు తండ్రి కి ట్లనియె. 128

దుర్యోధనుఁడు తండ్రితో స్వపక్షవీరుల సామర్థ్యంబుఁ జెప్పుట.

ఉ. భయపడ కయ్య లోన నిటు • బాయనవుం బనికై భజించు సం
జయుఁడును గిం జయుం డనిన • సాకులకు న్నము గెల్వ నెట్టివా
రయినను జాల రీజగము•నందు సముత్థుల మేము శత్రుసం
చయముల నుక్కడంచుటకుఁ • జాలినవారము గా నెఱుంగుమా. 129

మత్తకోకిలము. ఆ కలంబున నొక్క యుక్కటి•నట్టిచెట్టలఁ బార్థులన్
వీకఁ గైకొని కొన్ని మూఁకలు • వెంటఁ నంటఁగఁ గూటువై
నాకుఁ జాలినవాఁడు లేఁ డని • నాలిమ్మి చ్ఛగునచ్యుతుం
డాక లే కరుదెంచినన్ వెఱ • పంద నేటికి నీ కిటన్. 130

మ. *నడినస్సం బడ నెంచి పాండవులు ధృష్టద్యుమ్నుఁడుం ధృష్టకే
తుఁడు లోనైన తగువారాధులం గొని యెంచం ♦ దూబూచులాడంగ నా
నిడికొంచుర్ నలనయ్య రాజ్య మిదు లేదే యుద్ధ మన్నర్ భయం
పడి ప్రార్థించుచు వారిపాదములపై ♦ వ్రాలంగఁ బో మెప్పునర్. 131

క. ఏనును భీష్మాదులఁ గొని, దానికిఁ దగ నెదిరి నడువఁ ♦ దలఁచితిఁ గాకో
మానవనాయక క్షత్రియ,మానము విడువంగ నోప ♦ మానసమందున్. 132

చ. విదురునిఁ గాక యిందుఁ గల♦వీరుల నెందఱు మందఁ జేసి మా
పదమున ధర్మరాజునకుఁ ♦ బట్టము గట్ట యదూద్వహుండు తా
నెదఁ దలపోసె నంట నిట ♦ నెందఱు రాజులు పొందియుండిరో
కదనము వారి కోర్కియె ♦ కానఁ దొలంతయుఁ గానఁ జేసెదన్. 133

ఆ. యుద్ధమందుఁ జత్తు♦ మొండెఁ జంపుదు మొండె, యనుచు నున్నవార ♦ లస్మదీయు
లిట్టిమ మ్మలంతు♦ లే గెల్వఁ జాలరు, బ్రాహ్మణాల మనఁగ♦ నన్ను దాఁ. 134

చ. కడిమి గలారు నీసుతులు ♦ కాని యలంతులు గారు వారరిం
బొడుచుట పెద్దగా దిటులు ♦ మోహవశంబునఁ బొంది కుందుచు
న్నుడుపుట పెద్ద యన్న్యో విం♦తో కద నీ విల వీర లెన్నియో
తడవలు సంప్రహారముల ♦ దాయల నేర్చుట లెల్ల నేర్చుటల్. 135

క. ద్రోణుఁడు భీష్ముఁడు కృపుఁడును, ద్రౌణియుఁ దా రొక్కనాఁడు ♦ దయ దయివారల్
ప్రాణము లిత్తుము నీ కని, స్థాణుఁడునుం జాలఁ డెదిరి ♦ సారెకు నాతోన్. 136

తే. బాస చేసిరి వారని ♦ బాసట యయి, నాకు విజయంబు గలిగింప ♦ లోకవిదితు
లైనవా రన్యథా కారు ♦ మానసమున, శంక విడువుము వారలశక్తి వినుము. 137

ఉ. ఏకరథుండు భీష్ముఁ డొక♦యింతటిలో జగ మెల్ల గెల్చి ము
న్నేకడ నున్న తేజ్ఞ తన♦యింటికడన్ శరణార్థులై పడం
గైకొని కాచె భార్గవుని ♦ గం డడఁగించిన బల్లిదుం డనిన్
మాకయి యుండె నిట్టిమము ♦ నారొక్కన నేసెర మార్తు రిద్దరన్. 138

తే. చాపగురువు లయోనిజుల్ ♦ శౌర్యనిధులు, సకలశస్త్రాస్త్రవేదులు ♦ శాస్త్రమతులు
కృపుఁడు ద్రోణుండు మాకుఁ దో♦డిపుడు మఱ్ఱియు, జనకనింద్రాదులకు నైన ♦ నఁజేవ గలదె.

క. హరవరసంజనితుఁడు గురు,తరబాహాబలవినిర్జి♦తవిపక్షమహీ
శ్వరుఁ డశ్వత్థామ రణాం,తరమున మావంక నుండఁ ♦ దక్కువ గలదే. 140

* నలనయ్య = శ్రీకృష్ణుఁడు.

ఉ. పుట్టుకతోడ బొందళముఁ • బొందఁగ నుండియుఁ గుండలమ్ములన్
గట్టియు దానకర్ణుఁ డనఁ•గాఁ దగి రామునితోడ సస్త్రముం
బట్టి యమోఘమై తనరు•వాసవశక్తి గ్రహింపఁ బాత్రమై
నట్టిమహానుభావుఁ డని • కైనఁ గొఱంత యొకింత యుండునే. 141

వ. మఱియు భూరిశ్రవస్సోమదత్తబాహ్లీకశల్యప్రభృతియోధవరులును నానాదేశాగతరాజన్యులు నొక్కొక్కఁడ పాండవుల నెల్ల నుక్కడఁగింపఁ జాలుదురు వీ రెల్ల నాపక్షంబునం దుండి నాతోఁబాటు సుఖదుఃఖంబుల కై యుద్ధంబు సేయుటయ కాదు సమిద్ధాగ్నిం బ్రవేశంబు సేయను సముద్రంబునం బడిపోవను సంసిద్ధులై యున్నవారు సారవంతం బైనమాబలం బేకాదశాక్షౌహిణులు నిస్సారం బగువారి బలం బేడక్షౌహిణులు నిపుడు పూజ్యసామ్రాజ్యం బంతయు నావశంబున నున్నయది రాజ్యహీను లగుటం జేసి ఱెక్కలు విరిగినపక్కులపలెం బొక్కుచున్నవారు వారిం జయించుట మాకు దుర్భరంబు గాదు మానేనం గ్రహించి కన్నెత్తి చూడ బ్రహ్మేంద్రాదులకుం గానిపని నీచిత్తంబునం భయంబు దక్కు మున్మత్తునిచందంబున లేనిదాని నత్తికొని తత్తఱించుచున్నుఁ గని వీ రెల్లరు నవ్వుచున్నవారు వారి కేపాటిపాటరికం బున్న నన్నుఁ బోరం జూతుర కాని బూతికై తమ కేవ్వర కేనూల్లిచ్చినం జాలుఁ బుచ్చుకొందు మందురే! బేలవై నీ వేల యిట్లు జాలిం బడి మమ్ము వారిపాలం బడవేయఁ జూచెదవు మేము మాక్షాత్రంబునం జేసి వారిఁ జంప నొండెఁ జావనొండె నుండితిమి గాని బెండుపడి వారిపాదంబు లొత్తను బరిచర్య సేయనుం దలంచియుండ మిది మానిశ్చయం బని మఱియును. 142

ఆ. బూతువోలె వాయు•పుత్రునిఁ బొగడిన,పీనిమాటఁ బట్టి • విడి విధంబు
వాఁడు గదకు నేర్పు • వాని కెవ్వరు నోప, రనుచు రిత్త పగ తు•వయ్య నీవు. 143

మ. గద నా కెట్టిమహాప్రభావ మగునో • కన్గో వాకింతేని నీ
వెద శంకించెదు వానిచేయి పయిపై • హెచ్చిల్లు నం దంచు న
య్యాది దా నెంతటిదవ్వ మాట తలపో•యు న్నాకు లోకంబునం
గదకుం బోలినవానిఁ గల్మి విన మొ•క్కాలంబునన్ భూవరా. 144

మ. బలభద్రుండు గదాప్రవీణుఁ డనుచుం • బ్రఖ్యాతిఁ గాంచె న్మహీ
తలమం దాతనిఁ గొల్చి పొల్చితిని ద•త్పాండిత్యముం గాంచి నా
కలభీముం డొకయింతకైనఁ గొనఁగా • నర్హుండె నే వానిఁ గం
దలఁకం బోవుదు నట్టె యిట్టిఁ డన నై • తల్కొత్తి చిత్తంబునన్. 145

మ. చిరకాలప్రియ మావృకోదరునితోఁ ◆ జేతీఁట దీరం గదా
స్ఫురదాస్ఫాలన మాచరించుట మదిం ◆ బొల్పొందుసంకల్ప మి
వ్వరుసన్ నేటికి సిద్ధిఁ బొందె ననుచున్ ◆ భావించి సంతోషసా
గరమందుం బడి కేలి యాడెదను నిశ్శంకం బిట్లు వాక్రుచ్చితిన్. 146

మహాస్రగ్ధర. శతకోటిం బూని వైరన్ ◆ శతవిధశకల◆స్ఫాయదద్రీంద్రిమ ట్లీ
క్షితిపైఁ గూలున్ మదీయాం◆చితఘనగదకున్ ◆ జిక్కి భీముండు వానిన్
హితు లెల్లం గాంచి దుఃఖా◆హితమతు లయి నా◆యేపు గూపించి నన్నున్
స్తుతియిం శ్లాఘ్యనుండున్ ◆ నుడివడి వశుఁడాఁ ◆ జూవె నీవారి కాజిన్. 147

తే. భీమసేనుఁడు నాచేత ◆ బిట్టు గూల, భీష్మకర్ణాదు లర్జును ◆ బిట్టు గూల్తు
రవుడు కూల్తురు ద్రోణాదు◆లవలివారి,మాకు విజయంబు కరతలా◆మలక మరయ.

మ. విజయుం బెద్దగ నెంచుచుంటివి జగ◆ద్విఖ్యాతకీర్తుల్ మహా
భుజు లింద్రాశనికల్పు లంచితకళా◆పూర్ణుల్ నదీజుండు కుం
భజుఁడుం గర్ణుఁడుఁ దొట్టియోధవరు ల◆భ్యామర్దమం దానరున్
నిజశస్త్రాస్త్రమహాగ్ని కింధనముగా ◆ నిర్మింతు రంతే వడిన్. 149

క. ఎంతకుఁ జాలరు కర్ణుం,డంతటివా డస్మదీయుఁ ◆ డై యుండ జయం
బెంతటిపాటి రణంబున, కింతయుఁ జింతింప కుంము ◆ మెంతయు దృఢతన్. 150

వ. అని దుర్యోధనుండు తండ్రికిం దనవారిసామర్థ్యంబు నిరూపించి మఱియు వారి
వర్తనం బెల్లఁ దెలియం దలంచి సంజయుం గాంచి సంజయా యేడక్షౌహిణులం
గ్రహించి మాతో యుద్ధంబు సేయ నెంచినయుధిష్ఠిరుం డివు డెట్లుండెం జెప్పు
మూత మనిన నతం డతని కిట్లనియె 151

సంజయుండు దుర్యోధనునితోఁ బాండవులప్రయత్నంబు చెప్పుట.

ఉ. తమ్ములు నల్వురున్ హరియుఁ ◆ దాను యుధిష్ఠిరుఁ డెంతయేనియున్
సమ్మతితోడ సైన్యములు ◆ సంతతముం దనచుట్టు వాఱ మో
దమ్మునఁ బెండ్లి కేగెడువి◆ధ మ్మలరారఁగఁ బోరి కేగుదే
నమ్మెయిఁ జూడనయ్యె నట ◆ నన్నియు నాయితపెట్టినట్టిఁడై. 152

చ. తెలువఁగ నెంచినన్ బిలిచి ◆ ధైరివయిం బొలుపొంది నల్లడన్
మెలఁగుచు పెర్మనం దనరు◆మేఘ మనం దగి సవ్యసాచి నా
వలన హసన్ముఖుం డగుచు ◆ వర్తిలి సంజయ సంగరంబునన్
గెలు పది మాది సూవె యనె ◆ నేనును నట్ల తలంచితిం జుమీ. 153

తే. అనుచు దుర్యోధనుఁడు కోప ♦ మడఁచికొనుచు
సంజయునిఁ జూచి నీ వెట్టి ♦ సమయమందుఁ
బొగడుచుందువు వారినే ♦ బూతువగిది
నిన్ను నే మనవచ్చు నో ♦ యన్న నేఁడు. 154

క. ఐనం గాని మ్మాతని,వ్వానిసరథరథ్య కేతు ♦ ముఖ్యము లెల్లన్
మానొందుచుండు సెప్పుము, సానందము గాఁగ విందు ♦ రందఱు ననుడున్. 155

వ. సంజయుం డిట్లనియె 156

ఉ. చెప్పెద నాలకింపు మిటు ♦ చిత్తము మెత్తనఁ దప్పనీక నీ
వొప్పవు గాని వానిరథ ♦ ముత్తము మా నది విశ్వకర్మ పెం
పుప్పతిలన్ రచించెఁ బురు ♦ హూతుఁడు తోడ్పడ దానిమీఁద నేఁ
జెప్పఁగ లేను భూమిఁ గల ♦ చిత్రము లన్నియు నున్న వారయన్. 157

క. మాయాబలమున భౌమనుఁ, డాయరదమునందుఁ డెక్కె ♦ మతిమాత్రంబై
స్ఫాయత్తేజంబునఁ జిత్రాయితమై తనరఁ జేసెఁ ♦ దద్దయుఁ బ్రీతిన్. 158

తే. అమ్మహోన్నత కేతనం ♦ బగములందుఁ,దవిలి తప్పించుకొని వచ్చుఁ ♦ దత్ప్రకాశ
మెందునుం దిర్యగూర్ధ్వము ♦ లందు నొక్క, యోజనముదాఁకఁబర్వు న ♦ వ్యాజమహిమ.

సీ. హనుమ భీమున కిచ్చి ♦ నట్టివరంబున, నావైజయంతిపై ♦ నమరియుండు
నిదమిత్థ మనరాక ♦ యడ శక్రధనువట్లు, వివిధవర్ణంబుల ♦ వెలుఁగుచుండు
నల్లకాంతుల నాఁగి ♦ యేగు ధూమమువోలె, నటఁ దేజ మప్రతి ♦ హతము నూవె
యధికరూపంబున ♦ నగపడు నట్లైనఁ, భారవంతము గాక ♦ పరఁగు నద్ది

తే. చిత్రరథుఁడు ముస్నిచ్చిన ♦ శ్వేతహయము, లారథంబునఁ బూన్తు ర ♦ య్యవి నిరర్గ
ళప్రచారము గావించు ♦ లలి దివమున, నంతరిక్షమునన్ భూమి ♦ యందు నెందు.

వ. మఱియుం జిత్రరథదత్తశ్వేతహయశతంబున నెద్దియేని హతం బయిన నది వరప్రభావంబున సంఖ్యాపూరణం బగుచుండు వీనిం బోలినవీర్యంబు గలిగి దంతవర్ణవర్ణితంబు లగునుత్తమాశ్వంబుల భరతవంశోత్తరుండగుధర్మజుండును ఫాల్గునుం డిచ్చినకల్మాషాంగతిత్తిరిచిత్రపృష్ఠంబులు వాయువేగంబులును ఋశ్యప్రఖ్యంబు లగునాజానేయాశ్వంబులు భీమసేనుండును మహేంద్రదత్తంబులును దత్తుల్యంబు లగుమహాహయంబుల నకులసహదేవులును బలవంతంబులు వేగవంతంబులు నై పితృరథ్యతుల్యంబు లగుదేవదత్తోత్తమాశ్వంబుల ద్రౌపదేయసౌభద్రులును దమతమరథంబులం బూన్చుకొందు రనిన ధృతరాష్ట్రుండు సంజయా! మనవారితోడం బోర వచ్చినవారి నందు నేరి నేరిం జూచితి వారివారికొలందు లెట్టివి చెప్పుమనుటయును. 161

సంజయుఁడు ధృతరాష్ట్రునితోఁ బాండవవీరులఁ గొలందు లెంకించుట.

ఆ. సూతుఁ డాంబికేయుఁ • జూచి పాండవులను, జేర వచ్చినట్టి•వీరవరుల
వేఱు వేఱ నీకు • వివరించి చెప్పెద, నాలకింపు మనుచు • ననియె నిట్లు. 162

ఆ. వృష్ణివల్లభుండు • కృష్ణుండు సర్వలో,కాధినాథుఁ డైన•హరి యతండు
పాండురాజసుతుల•పక్షమై రక్షకుఁ, డై కడంగుచుంట•నీక తెలియు. 163

వ. మఱియు మహారథుం డగుసాత్యకి యొక్కయక్షౌహిణితోడను సత్యజిత్ప్రముఖు
లగుపదుగురుపుత్త్రులం గూడి పాంచాలుం డొక్కయక్షౌహిణితోడను, శంఖోత్త
రాదితనుజులును సూర్యదత్తమందిరాశ్వపురోగమాద్యనుజులుం గూడిరా విరాటుం
డొక్కయక్షౌహిణితోడను, మంత్రిసామంతాదులం గూడి మగధనాథుం డైన
సహదేవుండును జేదినాథుం డైనధృష్టకేతుండు నొక్కొక్కయక్షౌహిణితోడను
సోదరు లగుకేకయు లేవురు నొక్కయక్షౌహిణితోడను బాండ్యచేకితానముఖ్యు
లగుభూపతు లెల్లరుం గూడి యొక్కయక్షౌహిణితోడను వచ్చి వారికిం దోడుపడి
నీవారిం బోర నున్నవా రవధరింపుము. 164

తే. దైవమానుషగాంధర్వ•దైత్యదాన,వాదినానావిధవ్యూహ•యంత్రణము
దక్షుఁ డైనధృష్టద్యుమ్నుఁ•దీక్షణమును, విడక సేనాముఖంబున•వెలయు నఁటవె.

సీ. గురుఁడు ధృష్టద్యుమ్ను•వరసైన్యపతివంతు, గంగాసుతుండు శి•ఖండివంతు
శల్యభూనాథుఁ డ•జాతశత్రునివంతు, కురుకుమారులు వృకో•దరునివంతు
రాధేయసైంధవ•ప్రభృతు లర్జునువంతు, మనుమ లెల్లరు నభి•మన్యువంతు
కైకేయసాల్వు లా•కేకయేశులవంతు, హార్దిక్యుఁ డచ్యుతు•ననుజువంతు

తే, శకుని సహదేవువంతు బా•హ్లీకుఁడు చేకి
తానువం తులూకుఁడు మాద్రి•తనయువంతు
మఱియు నేఁ డేని కెదు రయి • మలయు వాఁడు
వానివం తని నిశ్చయ • మైన దచట. 166

వ. మఱియు నేరికి నేయు శిక్యంబు గాంచియశ్వత్థామను ద్రిగర్తముఖ్యు లగుసంశ
ప్తకుల నర్జునుండును బ్రాచ్యోదీచ్యదాక్షిణాత్యుల నెల్ల భీమసేనుండును బోరున
ట్లును భీష్మునితోడం బోరుశిఖండికి నిజబలంబులతోడ విరాటుండును ద్రోణుని
తోడం బోరుధృష్టద్యుమ్నునకు బాంచాలబలంబులతో ద్రుపదేయులును దోడు
పడునట్లును నిర్ణయించుకొని వారు నీవారితోడం బోరనున్నవా రిఁక నీకును
నీకొడుకునకును దోఁచినట్లు చేసికొనం దగు ననిన నంబికానందనుండును. 167

సీ. సంజయ! వారలసంగరోత్సాహము, వినినంత నెంతయు వెఱపు గలిగె
భీమునితోడ సంగ్రామంబు పొనఁగిన, దుర్యోధనాదులు త్రుంగినట్లు
కాలవశమున భూపాలు రెల్లరు గాండి,వాగ్నికి శలభంబు లగుదురు కద
వారిచేఁ జావెదువారిని మనవారి, వారించి మరలింప వేరు గలరు

తే. వార లెల్లరు శూరు లవార్యశౌర్య,ధుర్యు లతిరథవర్యులు ధైర్యనిధులు
సూర్యపావకతేజులు శుద్ధయశులు, యుద్ధదుర్ధర్షు లూర్జితు లిద్ధమతులు. 168

మ. *యమరాణ్ణందనుఁ డెల్లవారి కొడయుం డై యిద్ధబుద్ధిన్ రణ
క్రమ మెల్లన్ నడపించువాఁ డటు జగత్ప్రఖ్యాతశౌర్యోజ్జ్వల
భ్రమణుల్ భీమధనంజయుల్ భటు లటే త్రైలోక్యనాథుం డజ
స్రము రక్షించుచు నుండువాఁడయు టె తజ్జన్యంబు సామాన్యమే. 169

వ. మఱియు నకుల సహదేవ ద్రుపద ధృష్టద్యుమ్న సాత్యకి విరాటోత్తమౌజ యుధామన్యు శిఖండి చ్ఛత్రదేవోత్తర కాశిరాజ చేదిరాజ బభ్రు ప్రభద్రక ప్రముఖవీరలోకం బెల్ల వారికిం జోరునం బాసట యైన వారి నాఖండలుండుం గన్నెత్తి చూడఁ జాలం డాలంబు పోల దని నే నెంత మొత్తుకొనినను నీబాలిశుండు వినఁ డెట్లు చత్తు నని నెత్తిఁ గొట్టుకొనుచున్నతండ్రిం గని కొడుకి ట్లనియె. 170

——— సంజయునిమాటలన్ జడియుతండ్రిని దుర్యోధనుఁ డుచశమింపఁ జేయుట. ———

ఉ. వారును మేము నొక్కఁ దగువంశమునం దుదయించినార మీ
ధారుణి నొక్కదేశికునిదగ్గఱ విద్యల నేర్చినార మా
చారవిహారకర్మ మొకచక్కన యుండును మాకు వారికిన్
గారణ మేమి వారలకు గల్గు జయం బని నిశ్చయింపఁగన్. 171

ఉ. వారిని వారిఁ జూసికొని నచ్చినవారిని నీవు వీరునిన్
వారక సన్నుతించెదరు వాసి నెసంగుచు నున్నమమ్ము మా
వారిని మాటకైన నొకవారముసుం దలపోయ నెంచ రే
కారణ మన్న నా నసరు కా దన రేమన నేతు మిమ్మికన్. 172

మత్తకోకిలము. ద్రోణభీష్ములు కర్ణశల్యులు ధూర్జటిప్రియుఁ డైనమా
ద్రోణపుత్త్రుఁడు సోమదత్తుఁడు దోర్బలసత్పురుమిత్రుఁడున్
క్షోణినాథులు నాకుఁ గా నని గొంచెమేనియుఁ గొంక రా
స్థాణుఁ డైనను వారి మాకొకనఁ జాలఁ డన్నను బోలెదున్. 173

క. నన్నుం గైకొని విజయము, సన్నుచు నున్నట్టియోధు లెందఱొ గల రా
సన్నుతమూర్తుల నని మొనఁ, గన్నెత్తి కనంగ నైనఁ గలరే వారల్. 174

* జన్యంబు = యుద్ధము.

శా. కోలాఁదుల్ సెప్పఁగొనంగ నేమిటికి నా◆కుం జాలువాఁ డొక్కఁడుం
గలఁడే మూఁడుజగంబులం దలుక రాఁ◆గాఁ గాలదండంబుతోఁ
దులఁదూఁగం గలపెన్గదన్ భుజములం◆దుం బూని నే నొక్కఁడన్
గలఁగింపం గలఁ బాండురాజసుతవ◆ర్గంబు న్మఖాగ్రంబునన్. 176

వ. అని బీరంబులు వలుకుచున్నంతఁ గౌరవేశ్వరుండు గావల్గణిం గాంచి యిట్లనియె.

మ. ప్రలపించున్ వినుచుంటి కాదె వెడఁగై ◆ పాంచాలి నాపుత్రుఁ డి
ట్లలుకం గన్నిఱసేయు ధర్మసుతు సం◆ఖ్యామర్దమం దేరికిం
గెలువన్ రా దని ద్రోణభీష్ములన నీ◆క్షించిద్దుఁ డే గెల్తు నే
గెలుతుం బో మ్మను నేటిమాట లొకమాం◆డ్కి న్నేటిమాటల్ సుమీ. 177

వ. అది యట్లుండె మాఁకుచుండునగ్నిపై నాజ్యంబు వ్రేయునట్లందు నెవ్వారు వారిం బ్రేరేచి పోరునకుం బురికొల్పుచుందురో విందుం గాని చెప్పు మనిన సంజయుండు. 178

సంజయుఁడు ధృతరాష్ట్రునితో ధృష్టద్యుమ్నునివచనంబులు సెప్పుట.

చం. ‡ఇకఁ దని చెప్ప నేమిటి క◆యో ధృతరాష్ట్రుఁడ యెల్లవారు సం
దకలుషకీర్తి పార్షతుఁ డ◆హంకృతి మీఱఁ బృథాతనూజుచెం
తకుఁ జని నేను వేలవలెఁ ◆ దద్బలసాగర మూఁగి ధార్త రా
ష్ట్రకులఁ దిమింగిలం బలఁతి◆జంతువులం బలె మ్రింగివైచెదన్. 179

తే. యుద్ధ మొనరింప నెంచు మో◆యుద్ధచరిత, సాధ్వసం బింత యేనియు ◆ సంభవింప
దనుచు సందీపనము సేసె ◆ ననుదినంబు, ద్రుపదపుత్రుఁడు పాండుపు◆త్రులను జేరి.

సీ. అని పల్కుచావతో ◆ ననియె ధర్మసుతుండు, నీ వెంత కైనను ◆ నిలుతు చాలి
నీవీర్య మెఱుఁగుదు ◆ నేను క్షాత్రంబున, నుండి శత్రుల నెల్ల ◆ నుక్కఁడంతు
భార మంతయు నీద ◆ ఘోరసంగ్రామంబు, గలుగ నున్నది నీవు ◆ ఘనభుజుఁడవు
నీయట్టిపోటుమా◆నిసి మాకుఁ గలిగినఁ, బృథ్వి జయం బెంత◆పెద్ద చెపుమ

తే. యుద్ధమునఁ గాలుద్రవ్వెడు ◆ యోధు లెవరొ
నెఱిగొనినవార లెవ్వరో ◆ వెఱచి పఱచు
వార లెవ్వరొ శరణన్న◆వార లెవరొ
తెలిసి నీవు క్రమంబున ◆ మెలఁగు మయ్య. 181

‡ పార్షతుఁడు = ధృష్టద్యుమ్నుఁడు.

వ. అని పలికె నంత ధృష్టద్యుమ్నుండు నన్నుం గని సంజయా! నీవు శీఘ్రంబుగం జని భీష్మద్రోణకృపాశ్వత్థామ ధృతరాష్ట్ర దుర్యోధన భూరిశ్రవశ్శల్య దుశ్శాసన కర్ణ వికర్ణ జయద్రథ సౌబలాదులు వినుచున్న సమయంబున. 182

చ. చెలిమిని గోరి ధర్మసుతుఁ•డెంతటికిం జనుదెంచి వేఁడుచున్
వెలయఁగ వారిరాజ్య మిడి ♦ వేయివిధంబుల విన్నవించి మీ
రిలఁ గృతకృత్యులై మనుఁడు ♦ పృథ్వీసురేశ్వరులార! కాని చోఁ
గలుగును మీ కకాలమృతి ♦ కల్గినమాట వచించితిం జుఁడీ. 183

క. నరుఁ డెంత లేఁడు వానికి, సుర లీడనరాదు శస్త్ర•శోభితహస్తుం
డరవాయిఁ గొనఁడు మిమ్మెల్లర మూఁకొని నొంచుఁ ద్రుంచు•లఘుమార్గమునన్.

వ. అని చెప్పు మనియె నని చెప్పిన విని ధృతరాష్ట్రుండు గావల్గణీ! గాండీవపరాక్రమంబు నే నెఱుంగుదు నతండు చిన్నటినాఁటనుండియు బ్రహ్మచర్యవ్రతపరాయణుండై క్షత్రతేజంబునం దేజరిల్లుచున్నవాఁడు నాకొడు కెంత చెప్పినను శాంతి వహింప కంతరంగంబున సంగరంబ కోరుచున్నవాఁ డేమి సేయుదు నని దుర్యోధనుదిక్కు మొగంబై యిట్లనియె. 185

తే. అన్న నామాట విని మల్లు ♦ మనికిఁ గాక, లోక మెంచదు దానిని ♦ శ్రీకర మని
నీకు నీవారి కరపాలు • నేల చాలు, నొసఁగుమా పాండవులకు య•థోచితముగ.

చ. ఎఱుఁగవు మోహపాశమున ♦ నెంతయు బద్ధుఁడ వౌట యుద్ధమున్
నెఱపుదు నందు వందున న•నేకము లైనవిపత్పరంపరల్
వఱలును దానిఁ గౌరవకు•లంబున నెవ్వరు నియ్యకోలుగా
దొఱయుగఁ బాండుపుత్త్రకుల•తోడిసమాగమ మొప్పు నెప్పుడున్. 187

మ. అని కేనొల్లను బాహ్లికుండు తెగడున్ ♦ హార్దిక్యుఁడున్ దూఱెడున్
మనగాంగేయుఁడు నియ్యకోఁడు గురుఁడున్ ♦ మన్నింపఁ డీసంజయుం
డును గేరున్ గురుపుత్త్రుఁ డొప్పఁడు కృపుం•డున్ మే లనం డాశలుం
డును జాల్బాలనఁ బెద్దలెల్లరును ని•న్నున్ నన్నుఁ గాదం డ్రయో. 188

క. ఇందఱు కాదనుదానికి, డెందంబున నియ్యకొన్న ♦ డెవ్వర మానో
నందన నీకొఱగామికిఁ, దుందుడుకులు కర్ణశకుని•దుశ్శాసను లే. 189

వ. అనిన దుర్యోధనుండు తండ్రిం గని గర్హించుచు 190

దుర్యోధనుఁడు తండ్రిం గర్హించి పలుకుట.

మ. *గురుపై భీష్మునిపైఁ గురూద్భవునిపై ♦ గుర్వాద్యుపై క్షత్తపైఁ
బురుమిత్రాఖ్యునిపై శలాధిపునిపై ♦ భూరిశ్రవోబాహ్లికే

* గుర్వాద్యుఁడు = మొదటిగురువు, కృపుఁడు;

శ్వర కాంభోజజయాదిభూపతులపైఁ ♦ బై నైననీవారిపై
భరముం బెట్టి దురంబు సేయఁగఁ దలం♦పన్ లేదు నే నిమ్మెయిన్. 191

సీ. వినుమయ్య తండ్రి నే♦నును గర్ణుఁడును దుస్సాసనుండు నిపుడు దీ♦క్షితుల మఱియు
రణయజ్ఞమును బూన♦ర్పఁగఁ బూనినారము, యమరాట్టునకును స♦మర్పణముగ
నందు యుధిష్ఠిరుఁ ♦ డనుపశువును బట్టి, వేలుతు మఱదంబు ♦ వేది యగును
గత్తి స్రువంబును ♦ గద స్రుక్కు కవచంబు, వరసదస్యంబును ♦ శరము దర్భ
తే. యానముఖము చాతుర్హోత్ర ♦ మధికయశము
విమలతరహవిస్సును నయి ♦ వెలయ మీరు
నెల్ల నుపదర్శకులు గాఁగ ♦ నేము రాజ్య
సౌఖ్య మందఁ గలము స్వర్గ♦సౌఖ్యమట్లు. 192

ఆ. పాండవులను మేమొ ♦ పాండవులే మమ్ము, భండనమున గెలువ ♦ నుండినార
మంతె కాక వాఁడి ♦ యగుసూదిమొనమోపు,నంత యైన వారి ♦ కవని నీను. 193

వ. అనిన ధృతరాష్ట్రుండు కొలు వెల్లం గలయ మొగంబు త్రిప్పుచు. 194

శా. ఈదుర్యోధనునిం ద్యజించితిని నే ♦ నీమందునిం బొందుమీ
రీదేహంబులతోడ నుండ రని లో ♦ నెంతేని చింతించెదన్
మీఁదుం గ్రిందును జూడఁ డావిజయుఁ డూ♦ర్మిన్ లేక వ్యాఘ్ర్యంబు నా
మీఁదంతుం గలఁగించి కొంచు ఘనులన్ ♦ మే లెంచ కీర్తించుచున్. 195

చ. నరునకుఁ దోడు నూవుచు ర♦ణాంబునఁ గృష్ణసహాయాదరుం డిలన్
విరళము లేనిమార్గమున ♦ విత్తులఁ జల్లెడుకాఁపు పోలె మేల్
శరములఁ జల్లి కౌరవబ♦లంబుఁ జలంబున నిగ్రహించెడిన్
నిరత మనార్యధర్మమున ♦ నిల్చెడుభార్యను భర్తయుం బలెన్. 196

చ. అనిమొన శత్రుసైన్యముల♦యం దయి భీముఁడు భీమవిక్రముం
డనితరసాధ్య మైనగద ♦ హస్తయుగంబునఁ దాల్చి పెల్చనన్
గానకొని మొత్తినన్ ధరణిఁ ♦ గూలెదునేన్గులు భిన్నకుంభముల్
మునిఁగిన దంతముల్ గలిగి ♦ తోఁచెడు నెత్తురుఁగొండలో యనన్. 197

వ. అంత దుర్యోధను సంబోధించుచు. 198

చ. విన విపు డేమి సేయుదును ♦ భీముఁడు భీమపరాక్రముండు ని
న్ననిమొనఁ దాఁకి నీదగుమ♦హాబల మంతయుఁ జెందు వండు గా
నానరుచుచున్నయప్పుడు మ♦హోగ్రదవానల మంచు నాతనిన్
గనుఁగొని భీతిఁ గొన్నపుడు ♦ గాని స్మరింతువ యేమొ నానుడుల్. 199

క. భీమగదాఘాతంబున, భూమిం బడునపుడు భయము ♦ పుట్టినయపుడున్
నామాటఁ దెలిసి సంధిక్, గా మతి గావింతు విభుఁడు ♦ కావింప వయో. 200

వ. అని కొడుకుం గిఁసి పలికి కా నున్నది కా కుండదు కా నిమ్మని గాంధారీవల్లభుండు గావల్గణిం గని యి ట్లనియె. 201

తే. ఈ యుపప్లావ్యపురమున ♦ కేగినపుడు, ఫాల్గునుం డన్నమాటలు ♦ పట్టి వింటి
నవుడు శ్రీకృష్ణుఁ డే మనె ♦ నదియు వినఁగఁ, దలఁతు నేనయ్యమ వానిఁ ♦ గలసికొంటె.

సంజయుఁడు ధృతరాష్ట్రునితో శ్రీకృష్ణునివచనంబులు చెప్పుట.

వ. అని యడిగిన సంజయుం డి ట్లనియె నయ్యా! నే నందు ముందు మాధవుమందిరంబు నకుం జని నారాక యెఱింగించి పుచ్చి యభిమన్యుప్రభృతికుమారుల కైనం జేర రానిశుద్ధాంతంబుఁ జేర నరిగి యట సత్యాద్రౌపదు లిరువురునుం బరిసరంబునఁ బరిచరించుచుండ దివ్యాంబరాభరణభూషితులును జందనరూషితులు నగునరనారాయణులు నానావిధచిరత్నరత్నచిత్రింబును గనకమయంబు నగునేకోన్నతవిశాలాసనంబున నాసీనులై సరసనల్లాపంబులం దేలుచున్నం గని మోడ్పుఁగేలు ఫాలంబునం గీలించి వినమ్రుండనై యుంటి నప్పుడు నరుండు నారాయణునిపాదంబులు తనతొడలపై నిడికొని యున్నవాఁడు గావున నూర్ధ్వరేఖావిలసితంబులును శుభలక్షణలక్షితంబులు నగునిజచరణంబులకు శరణం బగుస్వర్ణపీఠంబు నాకై పాదంబులం ద్రోసిపుచ్చిన దాని సత్యాద్రౌపదులు దెచ్చి యిచ్చినఁ గరతలంబున స్పృశించుచు భూతలంబునం గూరుచుండి నీలవర్ణులుం దరుణవయస్కులు నగునమ్మహామహులం జూచునప్పుడు నాకు హర్షంబును భయోత్కర్షంబుమం బుట్టిన నే నంతరంగంబున.

శా. మందాత్ముండు సుయోధనుండు గొని భీష్మద్రోణకర్ణాదులన్
సందేహింపక విష్ణుజిష్ణుసములై ♦ సౌరందునీకృష్ణులన్
బ్రమందింపం గల నంచు నెంచుచు నవిన్ ♦ మార్కొఁగ నుంకించెడున్
దెందంబందుఁ బతంగ మగ్నిశిఖపై ♦ డింకంగఁ బడ్డట్టుగన్. 204

తే. ఇమ్మహామహు లిర్వురు ♦ నెమ్మి మీఱి, ధర్మజునిమానసముఁ బట్టి ♦ తన్ని దేశ
మాచరింపఁగ నుండి రం ♦ చనఁగ నతఁడు, సిద్ధసంకల్పుఁ డగు ననఁ ♦ జెల్లుఁ గాదె.

వ. అని తలంచుచుంటి నంత వా రన్నపానంబుల న న్నాదరించినఁ గృతాంజలినై నేను నాపోయినకార్యంబు విన్నవించి కౌరవుల కేసందేశంబు చెప్పిపుచ్చెద రని యడిగిన విని ధనంజయుండు ధనుర్గుణకిణాంకం బగునిజపాణితలంబునం జక్రపాణి పాదతలం బంటి సన్నచేసినం జన్నగశయనుండు లేచి కూరుచుండి నన్నుఁ జూచి

నీవు పోయి కౌరవుల కెల్ల నానమస్కారాశీర్వచనాలింగనంబు లెఱింగించి పిదప భీష్మద్రోణాదులు వినుచుండ ధృతరాష్ట్రునితో నిట్లను మని కొన్ని పలుకులు పలికె నవి. 206

క. లోకమునకు నాహ్లాదము, నీకురుజాతికిని ఖేద • మొనఁగించుచు శ్రీ
తాకరములు మృదుపూర్వము, లై కనఁబడి దారుణంబు • లట్లగు నవలన్. 207

వ. చెప్పెద నాకర్ణింపుము. 208

ఉ. జన్నము లాచరించి ద్విజ•జాతికి దక్షిణ లిచ్చి వేనవే
లున్నకొలందిఁ బాత్ర మగు•నుర్విజనాళికిఁ బెట్టి చుట్టలన్
మన్నన చేసి యాశ్రితుల • మన్చి మనోరథసిద్ధి గా సుఖా
భ్యున్నతి దారపుత్త్రులను • బొంది భజింపుఁడు మీరు కౌరవుల్. 209

క. ఎడ సేయ వలవ దింతటి,కెడపునఁ గను భయము మీకుఁ • దారసిలఁగ నై
నడిని త్రిఁ బడఁగ నుండెను, వడి వడి మా రాజు జయము • వడయుఁ దలంచన్.

మ. అపు డాద్రోపదికొప్పు వట్టి సభలో • నాదుష్టుఁ డీడ్వంగ నే
డుపుతోడం బమునాఁడు గోడి చెడి తో•డ్తో దూరమం దున్నన
న్నుపసర్పించుచు దేవదేవ దయ న • న్నోమంగదే యంచు మొ
ఱ్ఱ పచారించె ఋణంబు వోలె నది తీ•ఱన్ రాని దయ్యెం జుమీ. 211

మత్తకోకిలము. ఇట్టినే ఋణ మీఁగ సారథి•కృత్యముం బొనగించుచున్
బట్టు నై తనపజ్జ నుండ న•పార తేజముతోడఁ జా
పట్టి గాండివ మూని పార్థుఁడు • భండనం బొనరించుచోఁ
జట్టువల్ తెగఁగొట్టుజెట్టియుఁ • జాలఁ డాతని మార్కొనన్. 212

సీ. ఇమ్మహిం బావకుయు•గ్మమ్మున నతెడు,వాఁడు జగము నేర్పు•వాసివాఁడు
త్రిదివంబునం దుండి • దేవళ్లఁ బడఁద్రొబ్బు, నోపువాఁ డుండిన • నుండుఁ గాక
మార్కవ్వడిం బోర • మార్కొనఁ గలవాఁడు, దేవదానవులలోఁ • దెలియఁ బడఁడు
గోగ్రహంబుననాఁ డొ•కొండ చేసినచేత, యది నిదర్శనము మీ • కగును గాదె

తే. బలము వీర్యము తేజము • చలము శీఘ్ర
తయును హస్తలాఘవశౌర్య•ధైర్యములును
బార్థునకుఁ గాక వేరొకఁ • బడయ రాదు
వీనితోఁ బగ వజ్రికి • నైనఁ దగదు. 213

వ. అని హృషీకేశుండు గుడాకేశునుల్లంబు పల్లవింపం బలికె నంత నగ్గుడాకేశుండునుం బలికె నవియెల్లం జెప్పియుంటి నని చెప్పినం బ్రజ్ఞాచక్షుండు వారికిం దమవారికిం గలబలాబలంబు లారయ నెంచియు నంతలోనం దనలో వారిబలంబు దైవబలం బనియు వీరిబలంబు మానుషబలం బనియు నిశ్చయించి కొడుకుం గాంచి యిట్లనియె.

ధృతరాష్ట్రుండు తనకొడుకుం బతిమాలుట.

తే. తండ్రి నామాట వినుకొయ్యతనము మాని, నాకు నీచింతయే రోగ ♦ మై తనఁబడు
సర్వభూతంబులుం గన్న ♦ జనులపట్లఁ, బ్రేముడించుట సహజమై ♦ వెలయుఁ గాదె.

క. యమవాయ్వింద్రాశ్వులు వా, రమరులు పార్థులకుఁ దండ్రు ♦ లట్టిరు తలఁపన్
సమయములఁ బొల్చి వారల, కమరినదెవ్వరము లుడుఁప ♦ నగుదురు వింటే. 216

క. ఉపకర్తల కెన్నం బ్రత్యుపకారముఁ జేయ నెంతు ♦ రుత్తము లవనిన్
గృపసేయ ఖాండవాశనుఁ, డెపు డవ్వారలకు వరము ♦ లిచ్చుచు నిచ్చన్. 217

క. ఈపగిది దివ్యశక్తుల, దీపించెడుపాండుసుతులు ♦ దివిజులతో రా
నోపుదురే భీష్మాదులు, నీ పెనఁకువలందు ♦ వారి కేటికి మాటల్. 218

క. అడియాన పడకు మర్జును, కడ నెదురుగ నిల్చిపోరఁ ♦ గలమానిసి యొ
క్కఁడు మనలో నుండం డోకొడుకా నామాట వినుము ♦ కొలఁదు తెలుఁగుచున్.

సీ. లాఁతుల కెత్తరా ♦ దాతనిచాపంబు, పొదు లక్షయంబు లై ♦ పొదలుచుండుఁ
బడగపై వానర ♦ ప్రవరుండు దీపించు, నప్రతిహతగతం ♦ బరద మొందు
నేమినిర్ఘోషంబు ♦ నిభృతగర్జానిభం, బశనిపాతసదృక్షు ♦ మతనినంకు
బ్రహ్మశిరంబులు ♦ పాశుపతంబులు, బాణముల్ సారథి ♦ వాసుదేవుఁ

తే. డతఁడు కార్తవీర్యునియట్టు ♦ లంతలోన, రెండుచేతుల నేనూఱు ♦ కాండములను
విసరఁ గలఁ డొక్కపరి శత్రు ♦ విసరములకు, నతనిఁ గన్నెత్తి చూచుట ♦ కైనఁ గాదు.

వ. మధ్యస్థులైన భీష్మద్రోణకృపాశ్వత్థామమద్రరాజాదు లర్జునుం గెలుచుట యసాధ్యం బనుచున్నవా రింతయు నెఱింగి నేను కౌరవజాతికిం గానికాలం బయ్యెనో యని నితాంతంబుఁ జింతించుచు నహోరాత్రంబు లాహారనిద్రలు లేక డెందంబునం గుందుచున్నవాఁడం గావునఁ గులరక్షణోపాయంబు చింతించుచుం గౌంతేయులతో శాంతి గావించుకొని సుఖంబుండు మనిన నత్యంతక్రోధఘూర్ణమానమానసుండై దుర్యోధనుండు తండ్రి కిట్లనియె. 221

దుర్యోధనుండు తండ్రితోఁ దనబలపరాక్రమంబులు చెప్పుట.

శా. దేవ ఫల్గునపక్షపాతు లగుచున్ ♦ దీపింపఁగాఁ జేసి మ
మ్మీర్ష్యావేశం బగపట్టి యుందు రనరా ♦ దెల్లప్డు విద్వేషరా

గావేశంబులు లేమి దేవతలు నా ♦ నై రంచు వ్యాసాదు లె
న్నో వారంబులు సెప్పి రందున భయం ♦ బొందంగ నీ కొప్పునే. 222

క. ఆవేల్పులె రక్షకులై, కావఁగ నున్నట్టి రేని ♦ కానలయం ద
ట్లావార లిడుమ గుడువం,గా వలయునె దీని కింత ♦ గావలయు నఁటే. 223

వ. నీ వంతరంగంబునం జింత దక్కి యుండు మొక్కవేళ మోహావేశంబునం జేసి పాండ
వులకుం దోడ్పడ వచ్చిరేని వారికి దేవత్వంబు సిద్ధింపదు దేవత్వంబు సిద్ధింపని దేవ
తలరక్షణంబు నిరర్థకం బాకర్ణింపుము నాకు దేవతలకుం గల తేజంబు గలదు నే నభి
మంత్రించి పుచ్చితినేని లోకంబు లేర్చు కార్చిచ్చు చల్లార్చుటకును జెల్లగిల్లు భూతలం
బెల్ల నిలువరించుటకును బ్రేలి చీలిక లగు పర్వతం బెప్పటి యొప్పించుటకును బ్రపం
చవినాశహేతుభూతంబు లైన పాషాణవర్షంబును ఝంఝూవాతంబును వారించుటకును
జలంబులు ఘనీభవింపఁ జేసి దానిపై రథహస్తిపత్తితురగాదుల నడిపించుటకును
నాకు సామర్థ్యంబు గలదు నేను సేనాసమేతుండనై పోయినచోట నాకుఁ గావల
యునన్ని వాపురంబు లుత్పన్నంబు లగుచుండు మంత్రరక్షణంబునం జేసి నాపాలించు
దేశంబునం గలభూతంబులకు దుష్టసత్త్వబాధ దొలంగుఁ బర్జన్యుండు కాల
వర్షముం గురియుఁ బ్రజ లీతిబాధం బాసి ధర్మనిష్ఠులై సుఖింతురు దేవదానవుల
కేన ప్రవర్తకుండ దేవాసురయక్షరాక్షసగరుడగంధర్వకిన్నరకింపురుషాదులు నింద్రా
గ్నియమవరుణవాయుప్రముఖు లేకమయ్యును నాకుఁ బగఱ యగువారినిం గావఁ
జాలరు నే నెట్లు తలంతు నట్ల కాకుండు నది కల్లమాట నాది సత్యవాక్యంబ యసామా
న్యంబగు నామహత్త్వంబునకు లోకమే సాక్షియై యుండు నాయంత నే నింత చెప్పకో
నుట యొప్పదైనను నీచింత వాపుట కిట్లు సామర్థ్యకథనంబు గావించితి నింక
నైన నే నింతవాఁడ నని నీ వెఱింగి డెందంబునఁ గొందలం బందకుము పాండవపక్ష
పాతు లైన పాంచాలమత్స్యకేకయాదులతోడ వాసుదేవసాత్యకిప్రభృతుల నే
నొక్కరుఁడం గెలుతు వారిసైన్యంబు లెల్ల దైన్యంబు నొంది సాగరంబున స్రవంతుల
చందంబున నాలోనం బడి యడంగు నిది యంతయు నీ వింతలోన విని సంత
సింతువు విద్యావీర్యతేజఃప్రజ్ఞాయోగంబున నా కీలోకంబున నెవ్వండు నోపఁ జాలండు
గాంగేయకుంభసంభవశారద్వతశల్యశలాదు లెఱింగిన శస్త్రవిద్య లెల్ల నేను నెఱుం
గుదు నని పలుకుచున్న సమయంబున నాంబికేయుండు సంజయుం జూచి యుయు
త్సువు లగు పాండవేయుల ప్రయత్నం బంతయు సవిస్తరంబుగం జెప్పు మనునంత
రాధేయుండు లేచి గాంధారేయునకుం బ్రియంబుగా నెల్లరు విన నిట్లనియె. 224

మ. భృగురాముం డిడె మున్ను బ్రహ్మమయమై ♦ వెల్గొందునస్త్రంబు వో
వఁగ దానిన్ విదపన్ శపించె నని యొ♦వ్వారుం బ్రలాపింతు ర
ట్లగునే కిన్కకు లోక మెర్పఁగలవాఁ ♦ డమ్మౌని నాప్రార్థనన్
దగి నాశాస్మరణంబు నిల్పె మరలన్ ♦ దాత్పర్య మొప్పారఁగన్. 225

మ.*కల దస్త్రం బది నాకుఁ దేజము నొసం♦గం జాలి నే నమ్మహా
త్ములకారుణ్యకటాక్షవీక్షణమునం ♦ దోరంబు భారంబు నా
తలపైఁ గైకొని భీష్మముఖ్యు లనుసం♦ద్ధం గూరుచుండన్ మహా
బలమొప్పం జని పార్థులం జిదిమెదన్ ♦ బాంచాలమాత్స్యాదులన్. 226

వ. అని పలికెడువాని సదల్చి భీష్ముం డి ట్లనియె. 227

భీష్ముండు దంభములు పలుకుకర్ణునిం దూలనాడుట.

క. నోటికి వచ్చినయ ట్లిటు, లేటికిఁ బ్రేలెదవు నిన్ను ♦ నెఱుఁగరె లోకుల్
పోటరివి కాలగతికై, పా టందఁగ నుంటి వకట ♦ పరికింపంగన్. 228

ఉ. పాండవులం జయింతు నని ♦ పల్కెదెఱుంగ వాకింత యేనియున్
భండనమందు నీ వయినఁ ♦ బంధువు నాఁ దలపోసి నిన్ను నీ
కుండిన సైన్యమున్ జదర ♦ గొండొకమేరకుఁ బాఱ నీ కొగిన్
బిండిగఁ జేసి పుచ్చెదరు ♦ వీరులు వారలు కాఱు లేటికిన్. 229

తరళము. తలఁప వైతివి నీవు ఖాండవ♦దాహ మాదిగ నొడ్లకుం
దలము గానిపనుల్ ఘొనర్చెను ♦ దర్ప మేర్పడఁ బార్థుఁ డీ
కొలఁది మీఱినకూఁత లొప్పెనె ♦ కూళ నీ కిటు కూడ దీ
చలము పూనితివేని నేనలఁ ♦ జంపుకొందువు చత్తువున్. 230

చ. త్రిదశవిభుండు నా కిడెయెఁ ♦ దీవ్రతరం బగుశక్తి దానిచేఁ
ద్రిదశుల నైన వ్రేల్మిడిని ♦ ద్రెంచెద నంచుఁ దలంతువేని చె
ప్పెద విను మద్ది మాధవుఁడు ♦ పేరిమి నే సిసచుట్టువాలునన్
జమరుపలై విశీర్ణ మయి ♦ చింది రజం బయి భస్మమై చెడున్. 231

తే. కలదు సర్పముఖం బగు♦ఘనశరంబు, పుష్పమాల్యాదులం దానిఁ ♦ బూజ సేయు
చుంటి వది పార్థబాణాగ్ని ♦ యంటికొనిన, నీ అగుచు నాశనం బగు ♦ నిన్నుఁ గూడి.

వ. మఱియు దుష్టశిక్షకుండు శిష్టరక్షకుండు నగుపుండరీకాక్షుండు పాండవులపక్షంబై
రక్షించుచుండుఁ గావున నట నీయాట లేమియుం బాటికి రావు పొ మ్మని ధృతరా
ష్ట్రిదెసం గాంచి యి ట్లనియె. 233

* ఇనుఁడు = రాజు, ధృతరాష్ట్రుఁడు.

తే. వింటె ధృతరాష్ట్ర రాధేయు ♦ విధ మ దిట్టు, లుండె నదియాన విడుముపో ♦ రొప్ప దెవుఁడు
పాండు జ్ఞాతులకు నెమ్మిలు ♦ పొసఁగఁ జేయు, నాశ చేటున కగు విను ♦ మవధరించి.
వ. అంత బాహ్లికుం డి ట్లనియె. 235
చ. అమరనదీసుతుండు గురుఁ ♦ డావిదురుండును సంజయుండునున్
గ్రమ మిది యంచుఁ జెప్పినను ♦ గైకొన నేరవు కౌరవేంద్ర కన్
బ్రమసిన బాటసారి యన ♦ పాయపథం బిది యన్న దానియం
దమరగ నియట్లు నీచరిత ♦ మంతయు వింతగ నయ్యె నయ్యయో. 236
వ. అనిన విని వైచిత్రవీర్యుండు దుర్యోధనుం జీరి. 237
మ. కురుడుం భీష్ముఁడు బాహ్లికుండుఁ గృపుఁడున్ ♦ కుర్వన్వవాయస్థితిన్
బరిరక్షింపఁగఁ గోరి నీకుఁ దగఁ జెప్ప న్వచ్చి రమ్మాటలం
బరికింపం దగు వీరు నల్వురును నీ ♦ పట్లం గుమారప్రియం
బరయం జేసిరి నేను వేఁడితిని మే ♦ లందంగ నూహింపుమా. 238
ఆ. పోరు వలదు ధర్మ ♦ పుత్త్రుని రావించి, రాజ్యభాగ మిచ్చి ♦ పూజ్యుఁడ వయి
సతులు సుతులు హితులు ♦ శతసహోదరులును, గలసి మెలసి మెలఁగ ♦ నెలమి గానుము.
ఆ. కర్ణుఁ డొకఁడు నీకుఁ ♦ గలఁ డని గర్వింతు, కాని వాఁడు చేతఁ ♦ గానివాఁడు
నాఁడు విరటువీట ♦ నరుఁ డొక్కరుఁడ నిన్నుఁ, గసరి కొట్ట లేఁడె ♦ కర్ణుఁ డచట.
వ. అని యెల్లరు విన నాడి రాధేయుదిక్కు మొగం బై. 241
తే. ఓయి రాధేయ విందువం ♦ టోయి నాఁటి
నరుఁడు గాఁ డని యెఱుఁగు మా ♦ మురహరుండు
నొగల నిలువఁగ భీముఁడు ♦ దగిలి నడప
వచ్చుఁ గార్చిచ్చు నా వాని ♦ వశమె చెనక. 242
ఉ. నే నని యొమ్ముఁ గొట్టుకొని ♦ నీవు నిసుంగుతెఱం గెసంగఁగాఁ
గానని వాఁడవై కలనఁ ♦ గవ్వడిక్రొవ్వడఁగించి నొంచెదన్
నానుడి నమ్మ మం చనెదు ♦ నాతనయుం డిది నమ్మి పోరికిం
బూనెను నీదుమూలమునఁ ♦ బోకడ గల్గెడుఁ గౌరవాళికిన్. 243
వ. అనినం గానీనుండు గినిసి మొగంబు బిగించి పలుకుచు గాంగేయు నుద్దేశించి
యెల్లరు విన ని ట్లనియె. 244

కర్ణుండు భీష్మునిపైఁ గలహించి యస్త్రసన్యాసంబు చేయుట.

ఆ. వాసుదేవుఁ డట్టి ♦ వాఁడయే నవుఁ గాక, న న్నెఱుంగ లేక ♦ నదిసుతుండు
నొవ్వ నాడె నిట్లు ♦ నోటికి వచ్చిన, యెల్లవారిమదికి ♦ నేవ పుట్ట. 245

క. ననుఁ దూలనాడినందుల,కు నదీసూనుండు ఫలముఁ ♦ గుడిచెడుఁ గాకే
ననిలోన నితం డగుదను,కను నేఁ గా కస్త్ర మందుఁ ♦ గైకొన కుందున్. 246

ఆ. ఇతఁడు పడినవెనుక ♦ నే ననిమొన నయి, కత్తి వట్టినపుడు ♦ గాదె నన్ను
నాపరాక్రమంబు ♦ నాలావు బీరంబు, నెల్లరాజలోక ♦ మెఱుఁగుఁ గాక. 247

వ. అని పలికి యలుక గదిరినవదనంబు దోఁప సతం డానభాభవనంబునం దుండ నోపక కోపించుచు లేచి యస్త్రంబు విడిచి నిజభవనంబునకుం బోయె నంత శాంతనవుండు నవ్వుచు దుర్యోధనుం జూచి యి ట్లనియె. 248

ఉ.*బొంక నెఱుంగఁ డెన్నఁడును ♦ మున్ దనచేసినబాస వాసి పో
నంకిలి నొంద డిందఱకు ♦ నైనఘనుం డిటు వోయె నక్కటా
యింకిట నస్మదాదులకు ♦ నేడ్గడ యెవ్వఁడు కవ్వడిన్ వడిన్
గొంకక తాఁకువాఁ డెవఁడు ♦ కోఁతలు గోసెడువాఁ డెవం డొకో. 249

క. వ్యూహములు పన్ని శత్రు,వ్యూహమ్ములఁ బగుల సేయ ♦ నుండెను భీముం
డాహవమున బ్రదుకుట నం,దేహం బని యిట్లు పన్నఁ ♦ దెలియఁగ నిహిహీ. 250

ఆ. పరశురామమూర్తి ♦ గురునిఁగాఁ గొని మోస,పుచ్చి యస్త్రములను ♦ బొందినపుడె
వీనిమహిమ యడఁగె ♦ విత యయ్యె విలువిద్య, వీనిలెక్క యేమి ♦ వినుము వత్స.

క.‡పసిబాహ్లికముఖ్యులు, భూనాథులు చూచుచుండ ♦ భూరిబలమునన్
బూని జయించెద రిపులన్, నో నేయుచు వేలకోలఁది ♦ నుగ్గులు వాఱన్. 252

వ. అని పలుకుచున్నగాంగేయున కల్పబుద్ధి యగుగాంధారేయుండు. 253

శా. వారు న్మేముఁ బరాక్రమంబున వయఃప్రజ్ఞాశ్రుతాస్త్రంబులన్
సారూప్యంబును బొంది మర్త్యజని కై ♦ సంతుష్టి నుండంగ నీ
వీరీతిన్ మముఁ బెట్టి వారి గెలుపే ♦ యేవేళ వర్ణింతు వౌ
రౌరా యేమి యెఱింగి యిట్లు పలుకన్ ♦ హర్షించితో చెప్పుమా. 254

వ. అని మఱియును. 255

శా. నిన్నుం ద్రోణుని బాహ్లికుం గృపు నెద ♦ న్నే నమ్మి యుద్ధమ్మున
ర్ప న్నర్తించుట లేదు చెప్పెద వినం ♦ బాటింపు మీకర్ణునిన్
నన్నుం దమ్ముని దుస్ససేనుఁ దలఁపన్ ♦ వచ్చుం గదే నీకు మే
మెన్నన్ వారల నొంప నుంటి మని యూహింపం దగు న్నీ కదన్. 256

---

* కోఁతలుకోయు = డంబములు పలుకు అనుట కిట్లు గోదావరీమండలమున వాడుదురు.

‡ నుగ్గు = చూర్ణము, ఖండము.

తే. కాంచుచుండుము నీ వని • కలుగఁ జందు
వాసుదేవునితోఁ బంచ•పాండవులు మృ
గము లుఱులఁ బడినట్లు మా•కరములఁ బడి
త్రెళ్లెదరు వారు సేనలు • ద్రెళ్లునంత. 257

వ. మే మిట్లు పాండవుల భండనంబునం గెలిచి బహువిధాధ్వరంబులు భూరిదక్షిణంబులు గా నొనర్చి దేవభూదేవతర్పణంబు గావించి సుఖంచుచుండు మీవు చూచుచుండు మనిన విదురుండు వారించి గాంధారీవిభుం గాంచి యి ట్లనియె. 258

— విదురుండు ధృతరాష్ట్రునకుఁ గొన్ని నీతులు బోధించుట. —

తే. సర్వనిశ్చయము లెఱింగి •సనమలమతు, లైన పెద్దలు తా రిట్టి•యవసరమున
శ్రేయ మిచ్చుచు లెఱుఁ గిట్లు • చెప్పి రేను, దాని జెప్పెద విను మవ•ధానముగను.

సీ. దమము సనాతన•ధర్మము ద్విజులకు, నది తపోదానక్ష•మాదుల నగు
దమము తేజముఁ బవి•త్రతయును గలిగించు, దమికి నుత్తమగతుల్ • దవిలి యుండుఁ
గ్రవ్యాదగణములఁ • గాంచినట్టులు దాంతుఁ, గని సర్వభూతముల్ • గడగడ మను
దమి గానివానిని • దండింప క్షత్రియ,జాతి జన్మించె నీ•భూతలమున

తే. క్షమయు ధృతియు నహింసయు • సమత సత్య
మార్జవంబు నింద్రియనిగ్ర•హంబు మార్ద
వం బసంరంభము నచాప•లంబు హ్రీయు
దమము నిల్చుటకును సాధ•నములు తలఁప. 260

వ. కామక్రోధలోభదర్పమన్యునిద్రావికత్థనమానేర్ష్యాశోకాదులు దాంతు లగువారిం దవులఁ బోవు వారి కకౌటిల్య మశౌర్యము పరిశుద్ధము ననుమూఁడుముఖ్యలక్షణంబులు. 261

కం. అతితృష్ణ మాని కామము,గతిఁ బడక సముద్రమట్లు • గంభీరుండై
సతతసువృత్తసుశీలము, లతిశోభనగా వాఁడు దాంతుఁ • డనఁబడు నధిపా. 262

వ. ఆతండు భూతంబులవలనఁ దనకును దనవలన భూతంబులకును భయంబు లేనిచందంబునం బ్రవర్తిల్లుచు సర్వభూతహితుండును బరిణతప్రజ్ఞావిభవుండును నిత్యతృప్తుండు నై పెద్ద లాచరించినమార్గంబు పట్టి మెలంగుచు జితేంద్రియుండును విజ్ఞానఖనియు నై ప్రసన్నాత్ముండు నై యాత్మానాత్మవిచారంబునం గాలంబు గడవ నీఁదుచు నిందు నందు సుఖంచుచుం దుదకు నిర్వాణంబు నొందు రాజేంద్రా నీసంతానం బింతయు శాంతి లేక జ్ఞాతులతోడఁ బోరితంబు పెట్టుకొనియె జ్ఞాతివైరం బెవ్వడుం జేయ నొప్పదు దీయర్థంబు తేటపడ నొక్కయితిహాసంబు గల దాకర్ణింపుము.

ఉ. మున్నొకబోయ పక్షులకుఁ • బోయి యొకానొకకాననంబునం
బన్ని వలం దొలంగి యొక • పట్టున నుండఁగ రెండుపక్షు లా
పన్నపదానిలోనఁ బడి • పాశముతోఁ బయి కేగి పాఱుచుం
గన్నులఁ గాంచి వెంటఁబడి • కాల్కొలఁదిం జనె వాఁడు క్రిందుగన్. 264

వ. ఇట్లు చనం జన నొక్కచో నొక్కయాశ్రమంబునఁ గృతాహ్నికుం డగునొక్క మహర్షి వానిం జూచి యి ట్లనియె. 265

ఆ. ఆకసమునఁ బాఱు • నవి పతత్త్రులు నీవు, నేల నడచువాఁడ • వేల యిట్లు
బేల వగుదువయ్య • జాలియు నాశ్చర్య, మొదవుచుండె నాదు • హృదయమందు.

వ. అనిన నాశాకునికుం డివి నాపన్నినవలం గొనిపోవుచున్న వెట నైనం దానిఁ బాఱవైచి పోకుండునో యని వెంబడించితి నని కడచి పోవం బోవ నవియుం గొంత వడికిఁ దమలోఁ దాము కలహించి వలతోడం గ్రిందఁ బడి పోరుచున్నం దఱియ వచ్చి వాఁ డారెంటినిం బట్టి గిట్టించి వలం బెట్టుకొని పోయె నిట్లు దాయాదులొక ళ్లొకళ్లు పోరు పెట్టుకొనినఁ బరులకుం బట్టుపడుదురు గావున జ్ఞాతివైరం బెప్పుడును జొప్పడనేర దడియాన యెప్పటికి ముప్పు దెచ్చు నాకర్ణింపుము. 267

చ. నరవర యొక్కకొండ కొక • నాఁ డొకకార్యముమీఁద నేగి నేఁ
బరిసరమందు నున్నతఱిఁ • బజ్జ నొకానొక పెందటంబునం
బఱఁగెడుజున్నుఁ జూచి వెను • వచ్చెడు బోయలు దాని నానినన్
జరయును రోగముం దృషయుఁ • జావును లే దని వించుఁ గించుచై. 268

వ. సిద్ధర్షిగణసేవితం బైనయగ్గంధమాదనంబునందలి విషమప్రపాతంబునఁ గుంభసమ్మితం బై సర్పగణసేవితం బై కుబేరదయితం బయి మర్త్యుల కమర్త్యత్వంబు నంధుల కనంధత్వంబు నొసంగెడునట్టి. 269

తే. జుంటితేనె మీఁది కేగిరి య • వ్వెంటన చఱి
నుఱుకఁ బడి చచ్చి రట్లె నీ • మొఱకుఁగొడుకు
తలయుఁ దోఁకయుఁ దెలియని • తులువలవలఁ
జిక్కి పార్థుల ద్వేషించెఁ • జే టెఱుఁగక. 270

వ. కావున నీవు నీవారికిం గీడు రాకుండఁ బాండవులం దెచ్చి నీలోనం బెట్టుకొనుటయె కర్జం బని మఱియును. 271

ఆ. సవ్యసాచి యనఁగ • సామాన్యుఁడే నీదు, పుత్త్రుఁ డతనితోడఁ • బోరు పెట్టు
కొనియె జీవితాశ • కొండ యెక్కెడుఁ గౌరవులకుఁ గాన సంధి • కెలమిఁ గొనుము.

వ. అని చెప్పిన ధృతరాష్ట్రుండు దుర్యోధనునకు వెండియును. 273

ధృతరాష్ట్రుఁడు దుర్యోధనునకు హితముఁ జెప్పుట.

సీ. ఉత్పథంబునఁ బోవ ♦ నూహింపకుము నాదు, నుడికారమునుఁ బట్టి ♦ నడచుకొనుము
కుంతీసుతులతేజ ♦ మంతయును హరింప, నెంతువు నీచేత ♦ నింత గాదు
ధర్మజుఁడు పరమ♦ధర్మాత్ముఁ డాతని, గెలుచుట యమరాట్టు ♦ గెలుచునట్టు
భీమపరాక్రముల్ ♦ భీమార్జునులు వారి,తోఁ బోరు మృత్యువు♦తోడిపోరు
తే. నకులుఁడు సహదేవుఁడును సా♦త్యకియుఁ బార్ష
తుఁడును దక్కనుం గలుగుయో♦ధులును వజ్ర
సదృశసారులు వారితో ♦ సమరమందు
నెదురఁ జాలినవాఁ డిందుఁ ♦ బొదలఁ డకట. 274

క. త్రైలోక్యాధారుం డై, పాలింపఁగ నైనవాసిఁ ♦ బురుషోత్తమునిం
జాలి యెదుర్కొనుయోధుం, డేలోకమునందు నైన ♦ నెసఁగునె చెపుమా. 275

తే. అతనికిం దారపుత్త్రకు ♦ లాత్మబాంధవులును జ్ఞాతులు జగతియుఁ ♦ దలఁప నొక్క
యెత్తు నరుఁ డొక్కరుం డొక్క♦యెత్తు గాన, వాని కెడ్గడ నై యుండు♦వాఁ డతండు.

వ. వాసుదేవాభిరక్షితు లగుపాండవేయుల జయించుట భూమండలంబునం దెవ్వరికిని దరంబు గామి నిక్కంబ నీ వీకొఱమాలినబుద్ధిం బరిత్యజించి కార్యాలోచనపరుం డవై నీమేలుఁ గోరుగాంగేయ కుంభసంభవ బాహ్లీక కృప విదుర వికర్ణ సంజయాదులమాట పాటించి పాండవులతో సంధిఁ గావించుకొని కులంబు రక్షించుకొనుము అని బోధించి ధృతరాష్ట్రుండు వెండియు సంజయుదెస మొగంబు వెట్టి సూతనందనా వాసుదేవుండు చెప్పినవెనుక సవ్యసాచి మఱియుం జెప్పె నంటివి యమ్మాటలు విన వలతుం జెప్పు మనిన నతం డతని కిట్లనియె. 277

తే. వినుము ధృతరాష్ట్ర కృష్ణుని♦వెనుక నరుఁడు, నన్నుఁ గని నిండుకొలువున♦నున్నయట్టి
రాజు లెల్లరు విన ధార్త♦రాష్ట్రుతోడఁ, గట్టకడపటిమాట గా♦ నిట్టు లనుము. 278

శా. మా రాజేంద్రునిఁ బిల్చి గారవమునన్ ♦ మా రాజ్య మీకున్న నేఁ
గ్రూరాజిన్ రథమారుతోద్ధతమహా♦రోషానలజ్వాలలన్
ఘోరేష్వాసవరస్రువంబునను లో♦కుల్మెచ్చ శ్రాద్ధేట్ప్రియం
బై రాజిల్లఁగ వేల్చువుత్తు ధృతరా♦ష్ట్రోద్భవవ్రాతమున్. 279

క. ఇది తప్ప దనుమఁ జెప్పుము, సదమున వా రెల్ల వినఁగ ♦ సంజయ యనుచున్
బొదలించి పుచ్చె నే నా, సదయాత్ముల కెఱిఁగి యంతఁ ♦ జనుదెంతు నిటన్. 280

వ. అని చెప్పిన దుర్యోధనుం డామాట లాదరింపక పెడచెవిం బెట్టె నం దున్నవా రందఱు నేమియుం బలుక కూరకుండి కొంతొకవడికి లేచి నిజనివాసంబులకుం

బోయి రంతఁ బుత్రవశానుగుం డగుధృతరాష్ట్రుండు నిజపుత్రవిజయం బపేక్షించుచు నుభయబలతారతమ్యం బెఱుఁగం గోరి జనరహితం బైనసభాంతరంబున సంజయుం జీరి యి ట్లనియె. 281

తే. మనబలంబును బాండుసం♦దనులబలము, నీ వెఱుంగుదు వెది సార♦ మెది యసార
మెవరు గెలుతురు పోరైన♦ నెవ్వ రోడు,దురు వచింపుము నీమది♦ నరసి యరసి.

వ. అనిన సంజయుం డి ట్లనియె. 283

సంజయుండు ధృతరాష్ట్రునితో నుభయబలతారతమ్యంబు నిరూపించుట.

ఉ. నీకు నసూయ యెం దగుట♦ నే నిపు డే మన నేమి తోఁచి నీ
వాకుల వెచ్చనై నగితి♦ వచ్చునొ నొచ్చునొ చిత్త మందునన్
వాకొన నెంచ నిట్టితఱి♦ వాకొన నెంచెదఁ బెద్ద లున్నచోఁ
గాఁక వహింప కీనుడికిఁ♦ గజ్జె మెఱుంగుట నిట్టు చెప్పెదన్. 284

తే. నీజనకుఁ డైనవ్యాసుని♦ నీనెలంత,యైనగాంధారి రావింపు♦ మయ్య వారు
నిపుణులును నిశ్చయజ్ఞులు♦ నీతివిదులు, వారలసమక్షమునఁ జెప్ప♦ వలతు దాని.

వ. అప్పుడు నీవు నాపై నసూయపడినను నిశ్చయజ్ఞు లగువారు వారింపఁ గలవార లనిన నతం డొఁగాత ముని విదురుం బుచ్చి గాంధారీపారాశర్యుల రావించి ధృతరాష్ట్రుండు తనసమక్షంబున నైనవానిం బరమభక్తి నారాధించె నంత నమ్మానివర్యుండు వానిచిత్తవృత్తు లెఱింగినవాఁ డగుటం జేసి సంజయుం బ్రసన్నదృష్టి నవలోకించి యి ట్లనియె. 286

శా. *యాథాతథ్యముగా నెఱుంగుదువు నీ♦ వావాసుదేవార్జున
ప్రోథప్రాభవవైభవోన్నతభుజా♦భూరిప్రభావోచ్చల
ద్గాథాధిక్యము నచ్చఁ జెప్పు మిదమి♦త్థం బంచు నిర్ధారణీ
నాథుం డెంచి వినిశ్చయాత్ముఁ డగుచున్ ♦ వర్తించు సద్వర్తనిన్. 287

వ. అనినం బ్రసాదం బని సంజయుం డాంబికేయునిదిక్కు మొగం బై. 288

మ. గరిమన్ దుష్టుల రాచి శిష్టులను వే♦డ్కన్ గాచి రక్షించుచున్
ధరణీమండలమందు ధర్మమును సం♦స్థాపింపఁగాఁ బూని య
న్నరనారాయణు లర్జునాచ్యుతు లనన్ ♦ జన్మించి రవ్వారితో
సరిపోవం దగువాఁడు లేఁ డఖిలభూ♦చక్రంబునన్ భూవరా. 289

ఆ. వాసుదేవుగుణను♦వాలు మాయాబలం,బునను సూక్ష్మరూప♦మునఁ జెలంగి
పోరునందుఁ బాండు♦పుత్రులశస్త్రాస్త్ర,ములను బొందియుండుఁ ♦ దెలియకుండు.

* వర్తని = మార్గము.

క. అనిఁ బార్థుల గెలిపించెద, నని యుండినవాఁడు కృష్ణుఁ ♦ డంతటఁ దానై
వినువారి గెలువ నొనటం,గను గలిగినవాని కైనఁ ♦ గాదు తలంపన్. 291

తరళము. కురుమహీశ్వర! సారెసారెకుఁ ♦ గోరుచుండుదు కొలందు లం
తర మెఱుంగఁ దలంతు వెంతయు ♦ దానిఁ జెప్పెద విన్మిగన్
నరకశంబరచైద్యముఖ్యుల ♦ నామమాత్రమె శేషమై
ధరణి నిల్వఁగఁ జేసె నాతఁడు ♦ తన్మహత్వ మలంతియే. 292

శ్రీకృష్ణప్రభావాభివర్ణనము.

వ. అమ్మహానుభావుని మాహాత్మ్యం బెట్టి దంటి వేని. 293

క. అతఁడు తలంచినమాత్రన్, క్షితియును నాకసము దెసలు ♦ నీ ళ్లగ్గియు నం
తత మాత్మవశంబున ని,ల్చు తెఱంగునఁ జేయఁ గలఁడు ♦ చోద్య మెనంగన్. 294

క. ఒక్కయెడ సర్వలోకము, లొక్కయెడన్ వాసుదేవుఁ ♦ డుండినరైనన్
దక్కువ యగు లోకంబులు, మిక్కిలి యగు నతఁడు సార♦మేదురుఁ డగుచున్. 295

క.*ముజ్జగము లొక్కఁడై నను, సజ్జనసేవితుని గెలువఁ ♦ జాలవు హరిఁ దా
నుజ్జగొని కినియ నయ్యవి, మజ్జాకె భస్మ మగుచు ♦ మాఱు నరేంద్రా. 296

తే. సత్యధర్మార్జవంబు లే♦చక్కి నుండు, నుండు నాచక్కి వాసుదే♦వుండు విడక
వాసుదేవుఁ డుండినచక్కి ♦ వఱలుచుండు,జయ మని వచింతు రార్యులు♦జనవరేణ్య.

క. శిష్టులఁ బాండవులం గొని, దుష్టుల నీసుతుల నెల్లఁ ♦ ద్రుంగింపఁగ లో
నిష్టపడి వారిచే నమ,రేష్టిం గావింప నుండె ♦ నిట్లు మహేశా. 298

తే. ఆత్మయోగమునం జేసి ♦ యమ్మహాత్ముఁ, డోలిఁ ద్రిప్పుచు నుండు నీ♦కాలచక్ర
లోకచక్రంబుల నతండె ♦ లోఁ దలంప, నఖిలమున కీశ్వరుఁడు నిక్క ♦ మరయు మధిప.

క. సర్వేశ్వరుఁ డయ్యున్ మఱి, సర్వాత్మకుఁ డయ్యె నతఁడు ♦ నతతము లీలన్
నిర్వచనము సేయంబడు, నుర్విం గర్మము లొనర్చు♦చుండెడువాఁడై. 300

వ. వానిచే నెల్లజగంబు వంచింపంబడు వానిమాయ నెవ్వరికి నెఱుంగఁ దరంబు గా దనిన ధృతరాష్ట్రుండు సంజయా! సర్వలోకమహేశ్వరుం డగునమ్మాధవు నీ వె ట్లెఱింగితి వేన ట్లెఱుంగఁ జాల నైతిం జెప్పు మనిన నతండు వెండియు. 301

తే. విద్యయు నవిద్య యను రెండు♦వలయుచుండు,విద్య గలవాఁ డెఱుంగును ♦ విద్య లేని
వాఁ డెఱుంగఁడు నే విద్య♦వలన వాని, నెఱుఁగఁ గలిగితి నెఱుఁగలే ♦ వీ వవిద్య. 302

తే. అనుడు ధృతరాష్ట్రుఁ డి ట్లను ♦ నయ్య భక్తి,యోగమునఁ జేసియే కద ♦ యోగివర్య
వాని నెఱిఁగితి నీ వట్టి♦దాని నాకు, నెఱుఁగఁ జెప్పుము నా నతం ♦ డిట్టు లనియె. 303

* ఉజ్జగొని = ఊహించి;

తే. మాయఁ దవులక నేనధర్మములపొంతఁ, బోక భక్తియోగంబును బొంది శుద్ధ
భావమునఁజేసి శాస్త్రంబువలన విద్య,వలనఁ దెలియంగఁ గలిగితి వాసుదేవు. 804

వ. అని చెప్పిన ధృతరాష్ట్రుండు కొడుకుం జేరఁ జేరి తండ్రీ! మన కీసంజయుండు పర
మాప్తుం డితండు జెప్పినచొప్పున నప్పుండరీకాక్షు నాశ్రయించి నిరామయుండ వగు
మనిన నతండు తండ్రి కి ట్లనియె. 805

శ్రీకృష్ణు నాశ్రయింపు మని ధృతరాష్ట్రుఁడు కొడుకునకు బోధించుట.

మ. భగవంతుం డగుదేవకీతనయుఁ డీభక్తుండు వ్రాకుచ్చిన
ట్లగుఁ గా కాశ్రయణీయుఁ డైన నగుఁగా కాతండు భీభత్సునిం
దగఁ బ్రేమించెడువాఁడు మావలనఁ గ్రోధంబుం బ్రదర్శించువాఁ
డగుటన్ ధారణి తల్లక్రిం దయిన నే నై యాశ్రయింపం జుమీ. 806

గీ. అనుచుఁ దెంపరి యై యిట్టు లనిన నుదరి,పడి విచిత్రవీర్యసుతుండు పత్నిఁ బిలిచి
దేవి! నీవైన దుర్మార్గునిఁ జేర్పు మనుడు, నామె యిట్లని బోధించె నాత్మజునకు.

ఉ. కాదుర తండ్రి! యిట్టికొఱగాములకుం గడకట్టి యుండుటల్
నీదుగురూత్తముల్ తెలుపునీతులు నీచెవి సోఁకనిమ్ము నీ
వాదటవోవు మొండ్లసిరి కాన యొనర్పకు మెల్లచుట్టలున్
బోఁ దుద మమ్ముఁ బాసి తెగిపోకుము భీమమహాగదాహతిన్. 808

తే. కిన్నకడు పొటఁ జెప్పితి నన్ను నీకు, నన్ను నీతండ్రి శోకమునం బడల్ప
డంగఁ జేయుట పాడిగా దంగదలకుఁ, గాక నామాట విని శాంతిఁ గైకొను మద.

వ. అనంతరంబ కృష్ణద్వైపాయనుండు ధృతరాష్ట్రున కి ట్లనియె. 810

ఉ. సంజయు నందుఁ బుచ్చి తది చక్కనిమార్గ మితం డెఱుంగుఁ గృ
ష్ణుం జని నిన్నుఁ జెప్పుటను జూవె యతండు నినుం దయామతిన్
రంజిలి నీకుఁ గూర్పఁగ నిరంతరముం దలపోయుచుండుఁ గా
నం జగ మెన్ను వానిచరణంబులకున్ శరణంబు వేఁడుమా. 811

వ. అని మఱియుం గామమోహితు లగువారు స్వధనంబునం బ్రతుష్టి నొందక క్రోధ
లోభాదిమహాఘోరపాశసంబద్ధులై యంధులచందంబునఁ దెలియం జాలక జననమర
ణాదిరూపంబై ఘోరం బైనసంసృతిప్రవాహంబునం బడి పారంబుఁ గానక క్లేశం
బులం బొందుచుండు రీ పట్లు గాక పరాత్పరుం డగునవ్వాసుదేవు నాశ్రయించి
విగతక్లేశుండవై ముక్తుండవై యుండు మని సాత్యవతేయుం డుపదేశించిన నాంబికే
యుండు ప్రసాదం బని నూతనూతిదిక్కు మొగంబై నాకు వాసుదేవుం బొంది
సుఖం బందుమార్గంబు నెఱింగింపు మనిన నతం డి ట్లనియె. 812

సీ. అపరిశుద్ధాత్ముండు ♦ సుపరిశుద్ధుండైన, పరమాత్మ నెఱుఁగలేఁ ♦ డరయ నెవ్వఁ
డింద్రియనిగ్రహం♦బే చిత్తశుద్ధికిఁ, గాని యుపాయంబు ♦ గలుగ దొకఁడు
నరయఁ గామత్యాగ ♦ మప్రమాద మహింస,యును జ్ఞానమునకు సా♦ధనము లగును
జ్ఞానంబునం జేసి ♦ జనుఁడు జితేంద్రియుం, డై వడయును వాసు♦దేవుకరుణ
తే. *నక్షముల గెల్చినట్టివా ♦ రతనిఁ బొంది, రక్షముల గెల్వనట్టివా ♦ రతనిఁ బొంద
లేక దుర్గతులం బొంది ♦ రోకురుక్షి,తీశ విజితేంద్రియుఁడ వయి ♦ యావు మనుము.
క. §నావుడు ధృతరాష్ట్రుం డా, గావల్గణిఁ జూచి నాకుఁ ♦ గలరూపముతో
నావాసుదేవునామము, లేవిధమున నైనయదియు ♦ నెఱిఁగింపు మిటన్ 314

సంజయుఁడు భగవన్నామ నిర్వచనము చేయుట.

వ.† అనిన సంజయుండు వెండియు నతండు సర్వభూతంబుల వసించుటం జేసి వాసుదేవుం డనియు సర్వవ్యాపకుం డగుటం జేసి విష్ణుం డనియు మౌనధ్యానయోగలభ్యుం డగుటం జేసి మాధవుం డనియు సర్వతత్త్వమయుండై మధుసంహారంబు గావించుటం జేసి మధుసూదనుం డనియు భూవాచకం బైన కృషిశబ్దంబునకును నిర్వృతివాచకం బైన నకారంబునకును సంయోగకారణంబునం జేసి కృష్ణుం డనియుఁ బుండరీకంబు పరంధామం బం దక్షయుం డగుటం జేసి పుండరీకాక్షుం డనియు దుర్జనులఁ బీడించుటం జేసి జనార్దనుం డనియు సత్త్వగుణసంస్థితుం డగుటం జేసి సాత్త్వతుం డనియు నార్షభం బన శ్రేష్ఠ్యము దానం జేసి ఋషభుం డనియు జనింపమిం జేసి యజుం డనియు దమప్రకాశంబునం జేసి దామోదరుం డనియు హర్షసుఖైశ్వర్యంబులం జేసి ఋషీకేశుం డనియు బాహువుల రోదసీకుహరంబు భరించుటం జేసి మహాబాహుం డనియు నొకప్పుడేని క్రిందికి క్షయంబు లేనివాఁ డగుటం జేసి యధోక్షజుం డనియు నారము లయనంబుగ నుండుటం జేసి నారాయణుం డనియు జగంబుల నిండి వానికి శరణం బగుటం జేసి పురుషోత్తముం డనియు సర్వమయుం డగుటం జేసి సర్వుం డనియు సత్యంబునం దానును దనయందు సత్యంబు నుండుటం జేసి సత్యుం డనియు జయశీలుం డగుటం జేసి జిష్ణుం డనియు నంతంబు లేనివాఁ డగుటం జేసి యనంతుం డనియు గోవేదనంబునం జేసి గోవిందుం డనియుఁ బ్రసిద్ధిం గాంచె నట్టి మహానుభావుం డైన వాసుదేవుండు వారికిని వీరికిని సంధిం గావింప నిట వచ్చువాఁడు. యఁట వాని సేవించి నీవు కృతార్థుండ వగు మనిన ధృతరాష్ట్రుం డత్యంతభక్తితాత్పర్యంబున నిట్లనియె. 315

* అక్షము = ఇంద్రియము. § గావల్గణి = సంజయుఁడు; † ఈవ్యుత్పత్తులు పెక్కువిధములుగా గ్రంథములందు నిర్వచింపఁబడి యున్నవి.

చ. ఘనుఁ డగువాసుదేవుఁ గనఁ • గాంచినవా రెవ్వ రెంతపుణ్యముం
బొనరిచినట్టిజన్మమును • బొందినవారలొ వారు నిర్జరేం
ద్రునకును వందనీయు లని • తోఁచెడి నోపురుషాగ్రగణ్య నీ
జననము పావనంబు నిను • సన్నుతి సేయఁగఁ జాల రెవ్వరున్. 316

క. ‡భారత్యభిజనశమమునుం, గోరి యుతం డరుగుదెంచి • కోరిక మీఱన్
దీరిచి చెప్పినమాటలు, వీరును నేఁ దవినరీతి • విని యొద మిచ్చన్. 317

వ. అని నిధ్యాననిశ్చలచిత్తుండై చేదోయిం దోయిలించుకొని. 318

చ. హరిహరవందనీయచర • ణాంబుజు నంబుజసంభవాదిని
ర్జరవరవర్ణితార్ణవవి • శాలగుణాంచితు నంచితప్రభా
వరునిఁ బరాత్పరుం బరమ • పావననాము హరిం బురాణునిం
బురుషు సహస్రశీర్షుఁ బరి • పూర్ణుఁ బరేశ్వరు నాశ్రయించెదన్. 319

వ. అని ప్రార్థించుచుండఁ బరాశరాత్మజుం డావిచిత్రవీర్యాత్మజు నామంత్రణంబుఁ జేసి యంతర్ధానంబు నొందె నంత ధృతరాష్ట్రుండు సంజయసుయోధనుల నంపిపుచ్చి గాంధారీసహితుండై తా నభ్యంతరగృహంబునకుం జనియె నని చెప్పిన విని జనమేజయుండు సంతుష్టాంతరంగుండై యనంతరకథాక్రమం బానతి మ్మని వైశంపాయను నడిగినవిధంబున. 320

—— ఆశ్వాసాంతము. ——

ప్రభావతి. చీమ మొదలుగ బ్రహ్మవఱ కగు • జీవజాలము తాన యై
భూమి భువనము నాది యయి తగు • భూతకోటికి మేటి యై
కామితములనుఁ దీర్చ హరిహర • కంజజాద్యవతారముల్
ప్రేమఁ గయికొని పొల్చు పరమునిఁ • బేరుకొందు మనంబునన్. 321

గద్యము.

ఇది శ్రీమదఘునాతనోభయకవిమిత్ర వేంకటయజ్వాగ్రపుత్ర
సమారాధితవిబుధరాజ శ్రీపాదకృష్ణమూర్తికవిరాజ
ప్రణీతంబయిన శ్రీకృష్ణభారతంబునం దుద్యోగ
పర్వంబునం దృతీయాశ్వాసము.

శ్రీ. శ్రీ. శ్రీ.



‡ అభిజనము = వంశము.

శ్రీ

బాలాత్రిపురసుందర్యై నమః.

శ్రీకృష్ణభారతము

ఉద్యోగపర్వము—చతుర్థాశ్వాసము.

— o —



దేవదేవుఁ డదయకుం
బాదగు పురుషుండు సకల ◆ బాధల నీఁగం
గాఁ దగి వివిధైశ్వర్య
ప్రాదుర్భావమున నొప్పఁ ◆ బండితుఁ డగుచున్. 1

భగవద్యానపర్వము.

వ. అక్కథకుండు శౌనకాదిమహామునుల కిట్లనియె నట్లు సంజయుండు రాయబారంబు నడపి చనినయనంతరంబ కౌంతేయాగ్రజుండు గదాగ్రజుం గాంచి వినుతించి యిట్లనియె. 2

ధర్మరాజు శ్రీకృష్ణునితోఁ గార్యాలోచనము సేయుట.

శా. ఆపన్మగ్నుల నుద్ధరించుటకు లేఁ ◆ డన్యుండు నీకన్న మే
మాపన్మగ్నుల ముద్ధరింపు మిదె సం◆ప్రాప్తించెఁ గాలంబు నీ
ప్రాపుం గైకొని ధార్తరాష్ట్రులవలన న్ ◆ బా లందఁగా నెంతు మీ
వీవట్లం గొని కార్యభారమును మా ◆ కిం పొప్పఁగాఁ జేయవే. 3

క. యాదవులు వొ్రాలెఁ బాండవు,లో దేవాధీశ నీకు ◆ నో మఁగ నగువా
రేఁ దెలుప నేమి యుండెను, నీదే భారంబు గాదె ◆ నిఖిలంబునకున్. 4

వ. అనిన భక్తవత్సలుం డయిన భగవంతుం డతని కిట్లనియె. 5

క. ఏ నిదె సంసిద్ధుఁడనై, నీనాడిన పనుల నెల్ల ◆ నెఱవేర్పంగాఁ
బూనుకొని యున్నవాఁడన, కానన్ వచియింపు మెల్లఁ ◆ గలరూపు మెయిన్. 6

వ. అనిన నజాతశత్రుండు రుక్మిణీకళత్రుని దెసం గని యిట్లనియె. 7

తే. ఆంబికేయునిమతము త◆దాత్మభవుల,భావమును సంజయునిమాట◆బడిన నీకుఁ
దేటపడియెఁ గదా వాసు◆దేవ యినకు, నేమి సేయంగఁ దగు నింక ◆ నీవ చెపుమ. 8

క. దూతుఁడు గాఁ డుండినచోఁ, నాతఁడె సంజయుఁడు నన్ను ♦ నన్నందులకున్
ప్రేతలమార్గమునందుం, దాతలఁ దండ్రులను జూడఁ ♦ దాఁ దరలఁడొకో. 9

వ. మఱియును. 10

ఉత్సాహము. మాకు రాజ్య మీక శాంతి ♦ మంచి దంచుఁ గించు కై
వాకొనంగఁ బుచ్చి రకట ♦ వారు మేర యింతయున్
లేక వృద్ధరాజు ధర్మ♦లేశముల్ మనంబునన్
జేకొనంగఁ జోఁడు కొడుకు♦చెప్పినట్టివాఁడ యై. 11

మ. ధృతరాష్ట్రుం డెటువంటిదుష్టమతియో ♦ యేఁ జెప్పఁగాఁ జాలఁ గా
సి తదాజ్ఞం గొని మేము కాఱడవిఁ బం♦డ్రెండేండ్లు గాఢవ్రతా
రతి నొక్కేఁడును గష్టపాటులకు నై ♦ ప్రార్థించుచున్ వచ్చి మా
క్షితి మాకిమ్మన నీక మిథ్యలఁ బొసం♦గించుం గడున్ లుబ్ధుఁడై. 12

క. తనధర్మము పాటింపక, తనయునిపైఁ బెట్టి యెల్లఁ ♦ దద్వశుఁ డగుచున్
బొనరించు మాకు నప్రియ, మనయము ధృతరాష్ట్రుఁ డేమి ♦ యందును వానిన్.

తే. కన్నతల్లిని జుట్టాల ♦ నున్నమిత్రకోటిఁ బోషింపఁగా లేక ♦ కూటిపేద
కరణి నిట్లుంటి నే నింత♦కన్న దుఃఖతర మయిన దొండు గలుగునే ♦ పరమపురుష.

శా. ఈదుఃఖంబునఁ గాక బంధుమరణం ♦ బే నోర్వఁగా లేక మా
కై దూలించినఁ జాలుఁ బుచ్చుకొని మే ♦ మత్యంతహర్షంబునన్
బోఁ దాత్పర్యము చేసినార మని మీ♦బోం టెన్నఁగా నంటి నే
నాదుష్టాత్మకుఁ డంతమాత్రయును ♦ జే♦యం జూడఁ డే మందునో. 15

తే. కులజుఁ డగువృద్ధు పరవిత్త♦ములకు లోభ, మొనరిచిన యేని తల్లోభ♦మానను బ్రజ్ఞ
చెడును దాన హ్రీ యడఁగు హ్రీ♦యడఁగ నేని, ధర్మము నశించు నద్దాన♦ధనము వోవు.

ధర్మరాజు దారిద్ర్యదుఃఖ మభివర్ణించుట.

క. ధనహీనుఁ డైన పురుషుఁడు, మని వెతలం గుందుచుకంటె మరణించుటె మే
లనఁ దగు వానిం బీనుఁగుఁ, గనినట్టులు గని జనంబు ♦ కడు రోయు నెడన్. 17

తే. ధరణి నిప్పచ్చరముకన్న ♦ గురుతర మగు,దుఃఖ మొక్కఁడు గలుగదు ♦ దుష్ట మైన
దాన జీవించెదు నవస్థ ♦ మానవునకుఁ, జావునకు మించి వేధించు ♦ సంతతంబు. 18

చ. ధని యగునేని యొద్ద కిడి ♦ తాఁ దిని సర్వసుఖంబు లొందఁగాఁ
జను ధనహీనుఁ డై బ్రదికి ♦ చచ్చినవాఁ డగువాఁడు గొడ్డుచె

* ట్టనఁబడి పక్షికేని కాఱి ♦ కైనగతిం బడ కొక్కపూఁటకుం
దినుటకు లేక లేకి యయి ♦ దేవురుగొట్టయి వాజదేఱెడిన్. 19

కం. ధనమందు ధర్మ మర్థం,బును గామము మఱియు సర్వ♦మును నిల్చు జగం
బున దాని మించుబల మే,జనునకు నెద్దియును లేమి ♦ సత్యం బరయన్. 20

సీ.‡ లేవడిం గొందఱు ♦ దేవురించుచు నిల, దేశదేశంబులు ♦ దిరుగుచుంద్రు
దారిద్ర్యమునఁ జేసి ♦ తబ్బిబ్బు నొందుచుఁ, గొందఱు వనులందుఁ ♦ గుందుచుంద్రు
నివ్వచ్చరంబున ♦ నెంజిలిం బడి కొంద, ఱిమ్మహి వెఱ్ఱులై ♦ బమ్మరింత్రు
పేదఱికంబున ♦ నేదియుం గానక, కొందఱు పగవారిఁ ♦ గొల్వ నుంద్రు

తే. నిస్వు లగువారు తా రిట్లు ♦ నెగులు గుడుచు
నట్టివా రయి బ్రదికి స♦ర్వావమాన
ములకుఁ బాత్రము లగుకంటెఁ ♦ దలఁపఁ జావ
పెక్కుమడుఁగులు శ్రేయమై ♦ పేర్మిఁ గాంచు. 21

తే.† ఎద్దడి మరణమునకంటెఁ ♦ బెద్దది యది, ప్రాణములఁ దీయకయ చంపు ♦ భార మగుచు
సర్వసాధారణం బయి ♦ శాశ్వతి మగు, మరణ మెట్లైన నగు నది ♦ భరము గాదు. 22

ఉ.¶ నిస్వనిదుఃఖ మింత యని ♦ నేర జనార్దన తొంటినుండియున్
నిస్వుఁడ నైన నొక్కకర♦ణిన్ సయిరించుట లైన నాను మున్
భాస్వదఖండవైభవము♦నన్ జని నెక్క దరిద్రుఁ డైనచో
నస్వులతోడివాఁ డయిన ♦ నంతము నొందినవాఁడ చూడఁగన్. 23

ఆ. కాసు లేనివాఁడు ♦ గవ్వయుఁ జేయఁడు, వాని కొండుగతులు ♦ వడయరామిఁ
దన్నుఁ దిట్టుకొనును ♦ దనవారిఁ దిట్టును, వేలుపులను దిట్టుఁ ♦ బాలుమాలి. 24

ఉ.§ కాపురుషుండు వాని కొక♦కాచము గల్గమిఁ జేయుఁ గోపముం
బాపము వానినిం దెలియఁ ♦ బల్కఁగఁ జాలవు సర్వశాస్త్రముల్
కోపి యతండు మోహమున♦కుం దగఁ జేయును గ్రూరకర్మ మా
పాపికి నారకవ్యధలు ♦ పట్టఁగవచ్చు ననంతరంబునన్. 25

ఆ. అట్లు గాక కొంత ♦ యగునేఁ బ్రబోధము, దానఁ బ్రజ్ఞ యగును ♦ దాన శాస్త్ర
మరయు దాన ధర్మ ♦ మాచరించును దాన, హ్రీ దలిర్చు దాన ♦ నేగు దొనఁగు.

---

* కాఱి = అక్కఱ; లేకి = అప్రయోజకుఁడు, దేవురుగొట్టు = దీనుఁడు, వాజదేఱు = కోరయగు.

‡ లేవడి, నివ్వచ్చరము = దారిద్ర్యము, నెంజలి = దుఃఖము; నిస్వుఁడు = దరిద్రుఁడు.

† ఎద్దడి = దారిద్ర్యము. ¶ అస్వులు = ప్రాణములు. § పాపము = ఇది యిట సంతాపార్థకము.

క. స్త్రీమంతునకుఁ శ్రీ యగు, శ్రీమంతుఁడు పురుషుఁ డనఁగఁ • జెన్నలరారున్
భూమి నతండు పరిశాంతుం,డై మహిమన్ ధర్మకార్య•మం దై యుండున్. 27

ఆ. సిగ్గు లేనివారు స్త్రీపురుషులలోనఁ, బేరు వడయ రెవ్వరు • వారి కరయ
హీనజాతి కట్టు•లే లేదు ధర్మాధి,కార మనిరి తొంటి•వార లెల్ల. 28

క. దేవతలకు హవ్యము పితృ,దేవతలకుఁ గవ్య మొసఁగఁ • దివురుచు ధరణిన్
దా వెలయున్ స్త్రీమంతుఁడు, భావింపఁగ సుగతి కరుగు•వాఁ డై యింటే. 29

ధర్మరాజు యుద్ధము శ్రేయస్కరము గా దని చింతించుట.

చ. పుడమియు రాజ్యమున్ విడిచి • పొల్లులు వోవఁగ వైభవంబు మే
మడవులఁ బెద్దకాలము మహా•శ్రమముం బడి యుంటి మెల్ల నీ
వెడఁద నెఱింగియుందు వది • యేటికి మాటికి నీకుఁ జెప్ప ని
ప్పుడు సిరిఁ గోరుచున్ జలుపఁ • బోఁ దగు నెయ్యది యంచు నెంచెదన్. 30

క. మారాజ్యము మా కిమ్మని, కోరుట న్యాయంబు కా దొ•కో తత్క్రియలన్
దీరి మెలంగుదుమాకున్, బోరున వధ మైన మేల • పో తలపోయన్. 31

ఆ. పోరి శత్రుకూటు • పొంద నెంచక మేము, వారుఁ బొంది పొనఁగి • వసుధ మనుట
మొదటివత్తు మట్లు • పొనఁగ కుండిన నట్టి, దైనఁ గాని పోరి • యగున నూవె.

తోటకము. అని మిక్కిలి రౌద్రమ • యైనను దా
నిన పూనఁగ నౌ ధర•ణిం గొన ని
చ్చ నొనర్చినవారి కె•వంగ దొకం
డని నే వగతున్ మన•మం దెపుడున్. 33

శా. ఏసంబంధము లేనిశాత్రవులనే • హింసింపఁగా రాదు నా
నే సందేహము నొందకుండు టెటులో • యీయుద్ధమం దెల్లరున్
మాసంబంధులు మాసహాయులు గురుల్ • మాజ్ఞాతు లం దున్నవా
రీసంగ్రామము శోభనం బనఁగ నౌ•నే మాకును న్యారికిన్. 34

క. క్రూరము క్షత్రియధర్మం, బౌరయ క్షత్రియుల మగుట • నని సేయుట కే
లీరితిమి లాఁతిధర్మము, వేరికినిం బూనరామి • విహితం బకటా. 35

తే. బిచ్చ మెత్తుట బ్రాహ్మణు•వృత్తి వర్తకంబు వైశ్యునివృత్తి ని•మ్కపటసేవ
శూద్రునకు వృత్తి యైనట్లు•చూడ శత్రు,వధము క్షత్రియవృత్తి యై•వఱలె నకట.

ఉ. చేవ లలంతిచేవలను • జేకొని మ్రింగెడురీతి భూపతుల్
భూపతులన్ వధించి ధరఁ • బొంపెసలారుట ధర్మ మయ్యె న

యొవ్వఁ బరికింపఁ బ్రాణముల ♦ నొడ్డి జయాపజయంబు లొందఁగా
నోపెడువృత్తి గర్వ్య మన ♦ నొప్పియుఁ దప్పని దయ్యె నయ్యయో. 37

క. తనచిత్తము వచ్చినగతి, జనుఁ డిల జీవించుటకును ♦ జచ్చుటకును జా
లనివాఁ డగునట్లు సుఖం,బును దుఃఖము దైవఘటనఁ ♦ బొందఁగవచ్చున్. 38

మానిని. ఒక్కఁడు పెక్కుర నుక్కడఁగించెను ♦ నుక్కడఁగించెద రొక్కరునిం
బెక్కు రలంతిజనుండును బల్లిదు ♦ బిట్టగలించును బల్లిదుఁడున్
జక్కడఁచున్ రణమందు నలంతిని ♦ సాహసమున్ మఱి సాధ్వసమున్
బెక్కువ తక్కువ లయ్యెడు నెయ్యెడఁ ♦ బ్రీతి నొసంగవు సంగరముల్. 39

చ. జయము పరాజయంబు ననిఁ ♦ జచ్చినవారికిఁ దుల్యముల్ పరా
జయమును బొంది యుండుటది ♦ చావున కెచ్చనవచ్చుఁ బోరునన్
జయ మయినన్ స్వకీయజన♦సంఘవినాశనముం బొసంగుటన్
జయము పరాజయంబువలె ♦ సంతసముం గలిగింప దింతయున్. 40

వ. మఱియును. 41

సీ. దైవంబుచెయ్వున ♦ ధైర్యశాలియు నోడు, గెలుచు హీనుం డైనఁ ♦ గలనువడినఁ
బగఱ నోర్చియును నృ♦పాలుండు లోన ని,ర్వేదంబు నొందుచు ♦ విడిచెనేని
యొక్కరుఁడే వాఁడు ♦ నుక్కు మిగిలి వెన్క, బలవంతుఁడై తన♦వారిఁ దలఁచి
పగఁ దీర్చుకొన వేచి ♦ వచ్చి నిజాన్వయ,శత్రుసంహాతులను ♦ జక్కుపఱుచు

ఆ. జాతవైరుఁ డైన♦జనుఁ డెల్లకాలంబు, కంటినిండ నిద్ర ♦ కడుపునిండఁ
దిండి లేక లోన ♦ దేవురించుచు నుండు, నిసుపఁ దున్నయింట ♦ నిలిచినట్లు. 42

తే. వైర ముడిగించుకొన నెంచు♦వాఁడు శాంతి,నొందు టుత్తమ మట్లు గా♦కున్న శత్రు
మూలవిచ్ఛేద మొనరించు♦టో లలిఁ దన,యుసురు వాయుటో గాక వే♦ఱొండు లేదు.

ధర్మరాజు కృష్ణునితోఁ దనయభిప్రాయం బెఱింగించుట.

శా. నాదాయాదుల నెల్లఁ గూల్ప మనముం ♦ గావింతునే వంశవి
చ్ఛేదంబై యెడ రావహిల్లెను సమీ♦చీనంబు గా దద్ది నా
కో దామోదర యెట్లు చూచినను నా♦యుల్లంబునన్ శాంతి గొం
టే దైవారెను నంచుఁ దోఁచు నది యెం♦తే నయ్యెడుం గీర్తికిన్. 44

ఉ. పోరిత మెల్లభంగులను ♦ బోలదు గావున సంధిసేతకై
కోరుచు వారికిన్ మనము ♦ గూర్తుము దానికి నియ్యకోలుగా
వారలు రారయే నపుడు ♦ వారని దయ్యెడుఁ బోరు పోరు గా
కూరకయుంట మే లయిన ♦ నొప్పదు లోకము నన్నుఁ దప్పనున్. 45

వ. అది యట్టిద కావున. 46

మానిని. కోపముఁ గ్రుక్కుచుఁ • గోటలు పైఁ బడఁ • గ్రోయుచు నాల్కలు గూయుచు లో
నోపనితాపము • నొయ్యనఁ జూపుచు • నుద్ధతి పెంపున • నొండొరువుల్
పావపుఁదిండికిఁ • బాల్పడి పోరఁగఁ • బాతఁడుకుక్కల • భంగి నిలన్
గావురుమల్ పగఁ • గైకొని పోరఁగఁ • గ్రాలుదు రెంతయుఁ • గ్రౌర్యమునన్. 47

ఉ. మాకును బట్టనున్నగతి • మాధవ యిట్టిద కాఁ దలంచుచున్
శోకము నొందుచుందు నెదఁ • జూడఁ బితృప్రతిమానుఁ డౌట మా
కౌరవరాజు మాన్యుఁ డగు • నైన నతండు కుమారవశ్యుఁడై
చేకొనఁడయ్యె శాంతిఁ దన • చిత్తమునం దిఁక నేమి చెప్పఁగన్. 48

తే. ఏము ధర్మార్థముల కింత • యేని హాని, లేకయుండుట యెట్టులో • యేకరణి మె
లఁగిన నీయర్థకృచ్ఛంబు • దెగ నుఖంబు, గందుమో చెప్ప నీకన్నఁ • గలఁడె మాకు.

మత్తకోకిలము. ఈ వెఱుంగుదు వెల్లయర్థము • లిట్టిచో నినుఁ గాక నే
నీవసుంధరలోన నెవ్వని • నేని వేఁడఁగఁ బోదు నే
నీవు నిశ్చయతత్త్వవేత్తవు • నీతివిత్ప్రవరుండవున్
దేవకీసుత నీకుఁ బోలిన • తీరునన్ నడపింపుమా. 50

వ. అనిన శ్రీకృష్ణుఁడు ధర్మరాజున కిట్లనియె. 51

మ. విను మో ధర్మజ మీకు వారికిని గా • వింపంగ సంధిన్ మనం
బునయందుం దలపోయువాఁడ నగుటన్ • బో నెంచితిం గౌరవేం
ద్రునకుం బోల వచింప హస్తిపురికిన్ • దుర్యోధనాదుల్ మదీ
యనయోక్తుల్ విన నెంతుకో యనుచు నా • స్వాంతంబునన్ దెంచెదన్. 52

తే. విందురే వారు నామాట • లిందు నందుఁ, గలుగువారెల్ల మిత్తికిఁ • గాకయుందు
రెలమిఁ గాంచెదం నీజగం • బెల్ల నేను, బుణ్యమునఁ బోవువాఁడనై • పొదలుచుందు.

ఉ. నావుడు ధర్మజుండు యదు • నందనుఁ గన్గొని యిట్లు పల్కు నో
దేవ భవత్ప్రియంబె మది • తెల్లముగాఁ దగ దంచు నెంచెదన్
గావరుఁ డా సుయోధనుఁడు • కానఁడు నిన్నెద నీదుబుద్ధులన్
బోవఁడు వాని కిష్టు బల • ముం జలముం గల దెచ్చి యచ్చటన్. 54

ఆ. వారినడుమ నీవు • గూరుచుండి ప్రసంగ, ముచకు దిగుట తగని • పనియ యనుచుఁ
దలఁతు నీకు నగ్గు • గలిగిన సురరాజ్య, సౌఖ్య మైన నొల్ల • సారసాక్ష. 55

వ. అనిన నవ్వాసుదేవుండు వెండియు. 56

శ్రీకృష్ణుఁడు ధర్మరాజునకు ధార్తరాష్ట్రుల కార్యం బెఱింగించుట.

ఉ. కూటరి యైన సుయోధనుఁడు • క్రుళ్ళుచు నుండెడువాఁడు గాని నా
మాట వినం దెలుంగుదును • మాదృశు లిట్లని యూరకుండ రా
దేటికి సంధి సేయుటకు • నెంచెఁడు మాధవుఁ డంచు నన్ను నో
నాట కుపక్రమించు జగ • మందున కీడును నింద యయ్యెడున్. 57

క. హిత కాదు నాప్రయాణము, హిత మని నామాట నిలుతు•రే వా రఖిల
క్షితికిని శ్రేయోదాయక,గతి గలుగున్ మనకు నింద • గా దొం డైనన్. 58

క. మనలోపము లేకుండం, బొనరింతున్ సంధికార్య•ముం గురుసభలోన్
మన నెంతురేని వారలు, విన నెంతురు నాప్రసంగ•విధ మది యెల్లన్. 59

మ. అటు గాకె గ్గినుమంత నాకొనరుపన్ • స్వాంతంబునం దెంతురేఁ
గుటిలుల్ వారలు వారి నెల్లరఁ గనుం•గో జాడ రాకుండ నిం
తటిలోనన్ మృగరాజ మల్పమృగయూ•థంబున్ బలెం జేయనే
పటుతేజంబున శంక దక్కి మెడఁదన్ • భద్రం బగుం బోయెదన్. 60

వ. అనిన యుధిష్ఠిరుండు మఱియును. 61

తే. అట్ల యగుఁ గాక నీపోలి•నట్ల సేయు, మరుగు మిభపురికిన్ స్వస్తి • యగుత నీకుఁ
గాంచెదము గాక మేము మే•ల్గలుగ నింత,లో మరలి వచ్చు నిన్నిందు•నో మహాత్మ.

చ.* కరిపురి కేగి కౌరవుల • గారవమారఁగఁ గాంచి వారికిన్
గరము హితంబుగాఁ బలికి • కట్టుపకానుతనమ్ము నెమ్మదిన్
బరఁగ శమంబ యావిధము • పన్నితివేనియు నీదుచట్టమున్
గురుతరవైభవార్థములు•ఖుం గుదుర్చి బ్రదికించు నెల్లరన్. 63

శా. మాకుం గూర్చుహితుండవుం బ్రియుఁడవున్ • మాకార్తిఁ బాపింపవున్
నీకు న్నాఁగొవ రెల్లఁ జెప్పఁ బని యు•న్నే మమ్ము మాదాయలన్
మాకార్యంబు నెఱింగి యుంచువు మహా•త్మా పోలిన ట్లీ వటన్
వాకో నొప్పను ధర్మయుక్త మని యే•వారున్ బ్రశంసింపఁగన్. 64

ఆ. నీవు పల్కినట్లు • నేర్చి యొక్కఁడు పల్క,లేనిమాట నిజము • గాన సాంత్వ
పూర్వముగనొ మాఱు•పుంతనో పోవుము, మాను సుయోధనుని న•మఱు మందు. 65

వ. అనిన విని జనార్దనుండు. 66

శ్రీకృష్ణుఁడు యుద్ధమె కర్తవ్య మని చెప్పుట.

తే. వింటి సంజయుమాటలు • వింటి నీదు
మాటలును రెంట నామది • నూటె పడియె

* కట్టుపకాను = అచలత్వము.

వారిదియు మీయదియు నభిప్రాయ మెల్ల
నరయ వైరాశ్రయులు వార లనుట నిజము. 67

ఉ. నీమది ధర్మనిష్ఠితము నిశ్చలశాంతి వహించి యుండు నీ
వేమెయిఁ బోరు లే కయిన దింతయె చాలు నటంచు నెంచె దో
హో మహి నిట్లు రాజులకు నొప్పదు చెప్పెద రాశ్రమస్థులై
గోమతి యుండుతాపసుల కుం దగు శైత్య మటంచు వింటివే. 68

తే. క్షత్రియుం డగువాఁ డని జయమొ వధమొ
పొంద నగు నిట్లు పరమేష్ఠి పొసఁగఁ జేసె
నిది సనాతనధర్మ మై పొదలుఁ గాని
దైన్య మెప్పటికిం గాదు మాన్యచరిత. 69

చ. వగచి నిశ్శృష్టవృత్తికిని బాల్పడ కీవు పరాక్రమించి నీ
పగఱ జయింప నెంచు మెద వారు నదీసుతకుంభజాదులన్
దగఁ గొని వారిప్రాపునను దాము బలాఢ్యుల మంచు నెంచుచున్
మగఁటిమి నూపి నిన్ గెలువ మార్గ్యాన నుందురు డింద రెందునున్. 70

ఆ. ఎంతదాఁక నీవు స్వాంతంబునన్ మార్దవంబు గలిగి యుందొ వారు నంత
దాఁక రాజ్య మీక వీఁకఁ జూపుచు నుందు,రనుట నిక్కువంబు మనుజనాథ.

ఆ. దయయు మార్దవంబు దైన్యంబు ధర్మంబు, వారివట్లఁ జూప వమ్మ యగును
గార్యసాధనంబు గా దిసుమంతయు, నమ్ము మింతవట్టు నెమ్మనమున. 72

క. పరునందనముం బూనక, పరులయెడన్ మెత్తఁబాటు పాటించినచో
ధర నీకతమునఁ బాండవు, లరయఁగఁ గౌపీనవంతు లగు టచ్చెరువే. 73

మ. కురుముఖ్యుల్ గనుచుండ నాఁడు సభలోఁ గ్రూరాత్ములై వారు ధ
ర్మరతిం దాంతుఁడ వైనని న్ననుచితప్రారంభమం దుంచి చ
చ్చెర వంచించిరి దానికిన్ మనమునన్ సిగ్గొంద రవ్వారిపై
ధర యెల్లం గినియంగ నైనఁ గరుణం దాఁకింతు వీ వేటికో. 74

వ. మఱియు నానాఁడు దుష్టాత్ముఁ డైనదుర్యోధనుండు మీధనం బవహరించియు మిమ్ముఁ బరాభవించియు నుల్లసంబాడె దుశ్శాసనుండును భీష్మద్రోణాదులు నూచుచుండ ద్రౌపదిం బట్టి ఱిగిచి పశువా యని పలుకుచుం బరిభర్త్సించె నట్టియెడ నీ తమ్ములు కృద్ధులయ్యు ధర్మపాశబద్ధులై యున్నవార కాని తెగువకుం జొచ్చిన వారు కా రప్పు డం దున్నవా రెల్ల నక్రికంఠులై వారిం దూఱిరి మానసంబు గల

వాని కట్టిడూఱు మరణంబుకన్నఁ బెద్ద యగు నద్దానం జేసి క్రూరకర్ము లగుకౌర
వాధము లింతకుమున్న సాఁబాలు నచ్చియున్నవా రట్టివారిం బట్టి చంపుట మీ
కిపు డీమత్కార్యంబు గాని మహత్కార్యంబు గాదు కావున నిర్విచారంబుగా
దుర్యోధనాదులం బట్టి గిట్టించుట కర్తవ్యం బని నిర్ణయింపుము నీకు నీతండ్రియం
దును దాతయందునుం గలభక్తివిశ్వాసంబులం జేసి పరితపించుచుండు వందునం
గదా పొందు గా దని యెఱింగియు నే నందుఁ బోయి సర్వరాజసమక్షంబున మీగు
ణకీర్తనంబు చేసి కార్యంబు ప్రసంగించెద దానంజేసి యెల్లవారును ధర్మరా జెంత
పడియు నిప్పటికిని శమంబ కోరుచున్నవాఁ డనియు ధర్మాత్ముం డనియు నిన్నుఁ
బ్రశంసించి వారిం గర్హింతు రవుడు మనదోషం బీషన్మాత్రంబును లేని దయ్యెడు నని.

క. కయ్యము కాకుండు తెఱం, గెయ్యనువున నైనఁ జేయ • నెంచెద నటు గా
కయ్యది యయ్యెడు నదియే, నయ్యెడ యుద్ధప్రవృత్తి • నారసి వత్తున్.

తే. యుద్ధమే సర్వవిధముల • సిద్ధ మగుచుఁ, దెలుపు సర్వనిమిత్తముల్ • గలదు నీకు
విజయ మందు మహారాజ • వేడ్కఁ జేసి, సమరసన్నాహ మొనరింపు • మమరునట్లు.

వ. అనుయోధనుండు బాల్యంబునాఁటనుండియు మీరాజ్యంబు చవిగొన్నవాఁడు గావున
వాఁడు వానిమేనిలోనం బ్రాణంబు లున్నంతకు మీకు మీరాజ్యం బీయఁ డనుట
నిస్సందేహం బని పలుకుచున్నంత భీమసేనుం డి ట్లనియె. 78

భీముఁడు శ్రీకృష్ణునితోఁ దనయభిప్రాయముం జెప్పుట.

క. మధుసూదన నీ వట నేవిధమున భాషింప సంధి • వొందుఁగ నౌ న
వ్విధమున భాషింపుము మనుమఁ, బ్రథనం బగు ననుచు నాడికి • భయపెట్టకుమా.

శా. *శ్రీమోదద్వేషియుఁ బాపవర్తనుఁ డమర్షిప్రాగ్రహారుండు గ
ర్వాయత్తాత్ముఁడు దస్యుతుల్యుఁడు ఖలుం • డైశ్వర్యమత్తుండు మూ
ర్ఖాయుద్ధప్రియుఁ డిద్ధధర్మవిముఖుం • డాధార్తరాష్ట్రుండు నీ
న్యాయోక్తుల్ విన నిచ్చగింపఁ డమల • వ్యాంతంబు గా కుండుటన్. 80

క. వాఁడు తృణచ్ఛన్నోరగ, మోడఁడు నేనికిని వాని • యుపకంఠమునం
బాడఁ దగు సామవాక్యం, బాడం దగ దుగ్రవాక్య • మని యెన్నటికిన్. 81

చ. అనుమానింపఁడు మిత్రకార్య మయినన్ • హాసించుచుం ద్రుంచు వం
చనయే వానికి భూషణం బనృతమే • శౌల్యన్న మెన్నంగ దు
ర్జనుఁ డాతం డెవ రెన్ని చెప్పిన వినం • జాలండు లోభంబునం
జనుఁ దచ్ఛీలపరాక్రమాదులు భవత్స్వాంతం బెఱుంగుం గదే. 82

* అమర్షిప్రాగ్రహరుఁడు = కోపము గలవారిముందు నడచువాఁడు.

ఉ. నిమ్మకు నీరు వోసినటు ♦ లెమ్మెఁ దలిర్చెఁ గౌరవాన్వయం
బిమ్మెక చెల్ల నీచుఁ డగు ♦ నట్టి సుయోధను కారణంబునన్
ముమ్మర మైన గ్రీష్మమున ♦ ముట్టిన తాపమున న్వనంబు నా
నిమ్మహి నాశమందు నని ♦ నే దిగులొందుచు నుంటి మాధవా. 83

మత్తకోకిలము. పాలు నీరును బోలె మేమును ♦ వారు నొక్కటి యై మహిం
బోల నుండిన నెంత యొప్పెడుఁ ♦ బో మురాంతక యిట్టిచోఁ
బాలసుండు సుయోధనుం డొక ♦ పాటివాఁ డయి పుట్టి తాఁ
బాలలోపల వేయును ప్పను ♦ భంగి నొప్పను జెప్పఁగన్. 84

వ. జగత్ప్రఖ్యాతంబు లైన యష్టాదశరాజవంశంబులందు హైహయులలో నుదావర్తుండును నీపులలో జనమేజయుండును దాళజంఘులలో బహుళుండును గ్రమ్ములలో నుద్ధతవనుండును సువీరులలో నజబిందుండును సురాష్ట్రులలో రుషర్ద్ధికుండును బలీహులలో నర్కజుండును జీనులలో ధౌతమూలుండును విదేహులలో హయగ్రీవుండును మహౌజసులలో వరయుఁడును సుందరవంశులలో బాహుండును దీప్తాక్షులలోఁ బురూరవుండును జేదిమత్స్యులలో సహజుండును బ్రవీరులలో వృషధ్వజుండును జంద్రవత్సులలో ధారణుండును ముకుటులలో విగాహనుండును నందివేగులలో సముండును గులపాంసను లై పుట్టినట్లు మాకులంబునం గులాంగారుండై పాపపరుండు దుర్యోధనుండు కాలవశంబునం బుట్టినట్టి పురుషాధమునితో వైరంబు పెట్టుకొని కులంబునకుఁ గీడు మూడింపఁ దలంపు పుట్టమిం జేసి చెట్ట యయినను వాని ననుసరించి సేవించి మేము జీవించుచుంటయుం బోలునో యని తలంతుం గావున.

క. పరుసములు దోషరనీయక, విరసం బొక యింత లేని ♦ విధమున శాంతిం
బరికించి మాటలాడుము, కురుముఖ్యులు వినఁగఁ గొలువు ♦ కూటమునందున్. 86

తే. అల సుయోధనుతో నాడు ♦ పలుకు గాఁగ
ననుము మన మన్నదమ్ముల ♦ మయ్యు నిట్లు
వైరమున నుండఁ దగదు సౌ ♦ భ్రాత్ర మంది
యుండఁ దగు నంచు నుడి వాఁడి ♦ నొందకుండ. 87

శా. శాంతిం గోరు నజాతశత్రుఁడు స ♦ క్రాంతంబు స్వాంతంబునన్
జింతింతు న్మనమందు నే నటులు మా ♦ శ్వేతాశ్వుఁడుం జివ్వకున్
సంతోషింపఁడు మాద్రినందనులు నీ ♦ చక్కిం జనం జూతు రీ
వింకే నేర్పున సంధి చేసికొని రా ♦ నిష్టంబు నా కియ్యెడన్. 88

వ. § అనిపలికి మందహాససుందరవదనారవిందుండై గోవిందుండు కృపాపరిపూర్ణుం డగు వృకోదరుం దఱియ వచ్చి పృషదశ్వుండు వైశ్వానరుం బోలె వాని నుద్దీపింపఁ జేయువాఁడై యి ట్లనియె. 89

శ్రీకృష్ణుఁడు భీముని సంగ్రామంబునకుం బురికొల్పుట.

ఉ. అద్దిర భీమసేన పర◆మాద్భుతముల్ వినవయ్యె మాకు నీ
సుద్దు లభూతపూర్వములు ◆ సు మ్మనల మ్మది చల్ల నై నటుల్
పెద్దశిలోచ్చయంబు చెడి ◆ తెం డయినట్టులు పోలఁ దోఁచె నీ
వద్దది యెందుఁ డాఁగికొన ◆ బ్రహ్మవిదుల్ నిను మెత్తు రిత్తఱిన్. 90

వ. అని మఱియును. 91

అశ్వగతి. ము న్నపుడు ధృతరాష్ట్రుని◆పుత్రులు క్రూరులు మా
కెన్నిరొ చేసిరి వారల ◆ నే నని ద్రుంచెదనం
చు న్నను లెల్లజనుల్ వినఁ ◆ జా ట్టనివించెకున
న్నెన్నుదు వెన్నుడు నాల మి ◆ దెక్కడిచక్కిఁదియొకో. 92

తే. క్రోధతామ్రాక్షుఁడై నీవు◆ఘోరవహ్ని,యో యనఁగ నుండి నిట్టూర్చు◆చుందు వప్ప
శాంతచిత్తుఁడ వై పగ ◆ సంతతంబుఁ, జింతసేయుదు విది యెంత ◆ వింతయొకో. 93

ఉ. అప్పటిని న్నెఱింగినమ◆హాజను లందఱు నందియంబునన్
జెప్పకొనంగ సాగుదురు ◆ చేతులు మూతులఁ జేర్చి చేర్చి యా
చొప్పునఁ గాఁడు భీముఁ డిది ◆ చోద్య మతం డితఁ డౌనొ కాఁడొ తా
నిప్పుడు శాంతుఁ డయ్యె నిట ◆ లెప్పటి వ్రేఁతయటంచు నవ్వుచున్. 94

సీ. మ్రాకుల నగలించి ◆ వీఁకఁ జూపెదు మద,గజపట్లు మొట్టుదు ◆ శౌర్య మెసఁగ
రేలుం బగళ్లు మోఁ◆కాళ్లులపైఁ దల, నిడికొని చింతింతు ◆ వెట్టు లనుచు
నబ్బురపాటుతో ◆ డబ్బాటు వగి పల,వింతువు మ్రాఁగన్ను ◆ వెట్టినపుడు
క్రోధ ముద్ధతముగా ◆ భ్రూకుటుల్ వశ నొసఁ,గణఁచి హుంకారంబు ◆ పఱపఁ జూతు

తే. సూర్యగతి దప్పినం దప్పఁ◆జూడ నేను, నిజము చెప్పెద రాజాజ్ఞ ◆ నిజగదాభి
ఘాతమునఁ గూల్తు నంటి నీ◆భ్రాతలు విన, నట్టి దంతయు మఱచి యి◆ట్లయితి వపుర.

క. అని యస్సఁ బంతువో యని, మనము నహర్షింపఁ గోరు◆మానవులకు న
య్యని మొనసినపుడు శనుకని, జనియించుట నైజ మిట్లు ◆ సమకురె నీకున్. 96

సీ. కలఁగోన విపరీత◆ములు నిమిత్తమ్ములు, కాంచితే శమ మిట్టు ◆ లెంచుచుంటి
కశ్మలం బగుమనః◆కమలంబునన్ నీకు, విశ్మృతభావం బిట్లు ◆ వెలసె నేమొ

§ పృషదశ్వుఁడు = వాయువు.

పౌరుషం బఱిపేడి ♦ వగిది నొం దెఱుఁగక, వెఱచెఱచినమాట ♦ వినుచు నుంటి
పవనాహతిం జేసి ♦ పవిలినబూరుగుపం డయ్యె నీప్రతా♦పం బ దెల్ల

ఆ. నిన్ను నమ్మి కాదె ♦ నీభ్రాత లెల్లరు, ధార్తరాష్ట్రులోడఁ ♦ దవిలి రనికి
వారియాన లెల్ల ♦ వ మ్మయ్యెఁ దల్లక్రిం,దునకు నెల్ల హేతు♦భూతుఁ డీవ. 97

మ. †బకవిధ్వంసక నీమనంబున భయ♦భ్రాంతుల్ ప్రవర్తించుటల్
త్రికకృద్గ్రావము సంచలించునటు లై ♦ దీనత్వముం గూర్చె లె
మ్మిఁక నిట్లుండుట కాదు వంశగరిమన్ ♦ వీక్షించి ధైర్యంబునన్
సకలక్షత్రియులోక మెన్నువిధమున్ ♦ జాగింపఁగా నెంచుమా. 98

వ. అని జనార్దనుం డుత్తేజంబు గావించి పలికినన్ విని వృకోదరుం డత్యంతమన్యునమ న్వితాంతరంగుండై తురంగంబు తెఱంగునం బరవళ్లు ద్రొక్కుచు నక్కేశవుదిక్కు మొగంబై. 99

శ్రీకృష్ణుఁ డుద్రేకించి పలికినభీముని సంభావించుట.

క. నే నొకతెఱఁగున నన్నన్, దానికి నీ వొక్కతెఱఁగు ♦ దగిలించి ననున్
హీనబలుఁ గా గణించుచు, నోనాడితి విట్లు నెల్లు♦నో చెప్పఁ గదే. 100

శా. ఎన్నోనాళ్లలనుండి న న్నెఱిఁగి నా♦యుద్ధప్రతాపంబు నీ
వెన్నం జాలవు జేల వం చనఁగ వా ♦ యెత్తంగ శంకింప వే
నౌన్నత్యంబునఁ జేసినట్టిపనులన్ ♦ స్వాంతంబునం దెంచవో
చన్నే నీ కిటు వాసుదేవ పలుకుల్ ♦ సంధింప సంధక్రియన్. 101

ఆ. తనకుఁ దాన పొగడు♦కొను టార్యధర్మమె, యొప్ప దట్టు లైన ♦ యిప్పు డీవు
నన్ను నన్న దాన ♦ నాపరాక్రమ మిట్టి, దనుచుఁ జెప్పుచుంటి ♦ నరయు మయ్య.

సీ. నేలయు నింగియుఁ ♦ దాళఁబులట్టు లే, నింపుగాఁ బట్టి వా♦యింప నేతు
మద్బాహుపంజర♦మధ్యంబునం బడి, పిండి గాకుండువీ♦రుండు లేఁడు
నాబారిఁ బడినవాఁ ♦ డేబకినేనియుఁ, దప్పించుకొని పోవు♦దారిఁ గనఁడు
నాయుల్క కెర యైన♦దాయ నింద్రాదులేన్, విడిపింపఁ జాలరు ♦ విక్రమమున

తే. మాకుఁ బ్రతిఘటించినవారి♦మస్తకములఁ,గాలు మోయఁగఁ బెట్టి నే ♦ లీల సమర
కేళిఁ దేలెద నెండఱ ♦ కే లయాంత,కుండ నైతినో తెలియలే ♦ కుండితయ్య. 103

సుముఖి. ఉదయాచలమందు వెలుంగుచు♦నూరునియంత యనన్
గదనం బగుదెంచినకాలము ♦ కన్నులపండువు గా

† త్రికకృత్తు = ఇది యొకపెద్దకొండ.

ముదితాత్ముండ వై భుజవిక్రమంబున౯ జను లెన్నఁ గరా
గ్రదితారిచయుం డగున న్నెఱుఁగం గలవే పలుక ముర౯. 104

మ. రథులుం సారథులుం బదాతులును వా♦ర్వంబుల్ గజంబుల్ మహా
రథముల్ కేతనముల్ రథాంగములు శ♦స్త్రంబుల్ వడి౯ నాగదా
ప్రధనక్షోణిఁ బడల్పడం జిద్రుపలై ♦ పరిత్యక్తమం చీవు నీ
పృథివీశుల్ గనుఁగొందు గాక బళిరే ♦ భీమా యటం చెంచుచు౯. 105

చ. వెఱతున ధార్తరాష్ట్రులకు ♦ పీఱిఁడినే యటు లేటి కంటినో
యెఱుఁగవె జ్ఞాతివైరమున ♦ కెంచవియగ్రజుచిత్తవృత్తికి౯
వెఱచియ కాదె నాకోలఁది ♦ నీ విసుమంతయుఁ జింతసేయ కి
త్తెఱఁగునఁ జెందనాడఁ దగు♦దే యిది నీమది కొప్పియుండునే. 106

వ. అనినం దరహసిత వదనారవిందుం డై గోవిందుం డా పాండునందనుం దిలకించి
యి ట్లనియె. 107

ఉ.*భావ మెఱుంగఁ గోరి యిటు ♦ పల్కితి నేఁ బ్రణయంబు పెంపున౯
దేవసదృక్షుఁ డీవు నినుఁ ♦ దిట్టఁగఁ గాని మదీయపాండితి౯
బ్రోవఁగఁ గాని క్రోధ మొదఁ ♦ బొంపిరివోవుటఁ గాని కాదు వో
పావని నీకులోన్నతికిఁ ♦ బాపటవోవక యుంటి వున్నతి౯. 108

మత్తకోకిలము. నీదుబీరము నీదుతేజము ♦ నీబలంబును జేవయు౯
నీదుచేఁతలు నే నెఱుంగనె ♦ నీవుచెప్పిన దంతయు౯
నాదుచిత్తము వేమఱుంగులు ♦ నాఁడు నేఁడును హెచ్చుగా
నే దలంచి ముదంబు నొందెదు ♦ నేల పెక్కులు సెప్పఁగ౯. 109

వ. అని చెప్పి మఱియును. 110

తే. పురుషయత్నంబు లేకుండఁ ♦ బూనర దెపుడుఁ
గార్య మది దైవ మనుకూల♦గతిఁ దలిర్ప
మన్నఁ జెను దానఁ గుందరా ♦ దెన్నఁడుఁ దన
పూన్కి విడుచుట చెల్లదు ♦ పూరుషునకు. 111

వ. అని యాజడం బలికి మఱియును. 112

ఉ. పా త్తోడఁగూర్చునిచ్చమెయిఁ ♦ బోయెద నెల్లి ప్రయాణమై గజేం
ద్రోత్తమరాజధాని కటఁ ♦ దోఁచినరీతి శమంబ కోరుచు౯

* పాపటవోవు=దారి విడిచి తొలఁగు;

మెత్తనిమాట లాడెదను • మీఁదట తండ్రియు వానిపుత్త్రులున్
మెత్తురయేని మేల యగు • మీకును వారికి నెల్లవారికిన్. 113

మ. అట నామాటబడిన్ మెలంగుటకు వా • రర్థింపరే దారుణో
ద్భటసంగ్రామము కాక తప్పనిద యై • దాపించు దద్భార మి
చ్చోట నీమీఁదను గట్టిమీఁదఁ బడనై • చూపట్టు మీయిద్దఱున్
బటుశౌర్యంబున దాని మోయవలయున్ • బాహాబలం బేర్పడన్. 114

క. అనిఁ దేరు గడపువని తన, కొనరువు మని నరుఁడు గోర • నొడఁబడితిన్ గా
వున నా కది కర్తవ్యం, బని నీవో పాసపడఁగ • నగు నెల్లరకున్. 115

ఆ. మేటివిలుకాఁడ వైనని • పాటి దెలిసి, శౌర్యసంధుక్షణము చేయు • స్వాంతమునను
గ్లీబవచనంబు లిట్లాడి • కేరడించి, తిని మనంబునఁ గినియకు • దీని కనఘ. 116

వ. అని యనునయించుచున్నంత నర్జునుండు నమ్మురాంతకుదిక్కు మొగంబై
యి ట్లనియె. 117

అర్జునుండు శ్రీకృష్ణునితోఁ దనయభిప్రాయ మెఱింగించుట.

ఆ. ధర్మజుండు సెప్పఁ • దగినంతవట్టును, జెప్పె మఱియు నాకుఁ • జెప్ప వలదు
సుంత యైన లేదు • చూడ నీవాకుల, సంధి గలుగవట్టె • జాడ తెలియు. 118

మ. శమనం బెంచదు నీమనంబు ధృతరా • ష్ట్రీభ్రాతలాధీశులో
భము దైన్యంబును గారణం బని తలం • పన్ వచ్చు నట్లైన నో
శమితారీ పురుషప్రయత్న మెపుడుం • జల్పింగ నొఁ గాదె కా
ర్యము దైవంబున నైచి మిన్నక జనుం • డౌ టొప్పనే చెప్పనే. 119

క. లాఁతులకుఁ గాక దైవము, నీతలఁపునఁ గానిమాట • నిక్కము నీవే
భూతలమున దైవంబవు, నీతలఁచిన దొండు గాదు • నీరజనాభా. 120

శా. మాకున్ వారికిఁ గూర్పనెయ్యుఁడవు నీ • మాటల్ మహామంత్రముల్
నీకుం జెప్పఁగ నెంతవాఁడ శమమే • నీచిత్త మగ్గించునేఁ
గాకుండం గలదే నిరామయసుఖో • ద్రేకంబం దసాధ్యార్థ మొం
డై కన్పట్టునె నీప్రియాణమున మే • లర్థింతు మే మిత్తఱిన్. 121

ఆ. నీతలంచినట్టి • రీతి నొఁ గార్యము, మాతలంచినట్టి • రీతిఁ గాదు
వనజనాభ నీదు • మనమునం దోఁచిన, ట్లనఁగఁ జేయు మదియె • హితము మాకు.

చ. ఘనుఁ డగుధర్మనందనునిఁ • గన్గొనఁ జాలక మాయజూదమున్
బొనరిచి కూటమై పెద యయి • పోవఁగ వీనిసిరుల్ హరించియున్

దనియెడి ఘోరకాననము♦నం గడుఁ గాఱియపాటు వాటిలం
బనిచినధార్తరాష్ట్రులు శ♦మంబున కర్హు లనంగఁ బోలునే. 123

చ. అలసభలోన నెల్లరును ♦ నారయుచుండఁగఁ బాండవాంగనన్
దులువ పరాభవించె నని ♦ తోఁపఁగ వచ్చినయప్డు వారలం
బిలుకుఱఁ జేయుబుద్ధి ప్రభ♦వింపకపోవదు మాకు నెమ్మదిన్
గలపగ యొల్ల నూషరము♦నం బొదలించినబీజ మై చెడెన్. 124

తే. ఏది యెట్లైన మాహితం♦బెంచి నీవు, కౌరవులతోడిసంధికై ♦ కదలు చుంటి
పోలినట్టులు సేయు మా♦పుంపుచార, మైమెలంగుదు మే మెల్ల ♦ నంబుజాక్ష. 125

వ. అనిన నగ్గుడాకేశునకు హృషీకేశుం డిట్లనియె. 126

శ్రీకృష్ణుం డర్జునున కుత్తరంబు చెప్పుట

క. అగు నీచెప్పినయట్టులు, తగ నే సంధిం బొనర్పఁ ♦ దలఁచెదఁ గార్యం
బగుఁ గా దని యిప్పుడు చెప్పఁగ నేరన్ నేర్చినట్లు ♦ పచరింతు నటన్. 127

ఉ. వేవిలి దున్ని బీజములు ♦ వేయ ఫలించును వాన గల్గినన్
బోవును వానలేమి నటు ♦ పూరుషకార్యములుం దలంప నా
దైవముమీఁద భార మిడి ♦ తాను బొనర్చుట పాడి యెప్పుడున్
దైవముచేత మే లయిన ♦ దాని కగుం బురుషప్రయత్నముల్. 128

ఉ. సంధి యొనర్తు నిక్కము మది ♦ శక్యము నా కని చెప్పఁబోవ గ
ర్వాంధుఁడు ధార్తరాష్ట్రుఁ డిసు♦మంతయు ధర్మముఁ గైకొనండు త
ద్బంధులు సౌబలాదులు న♦ధర్మము పెంచుచునుండ్రు గాన నా
సంధివచోనిగుంభములు ♦ జానుగులం దిపరాదు వాఁ డటన్. 129

చ. ‡వధమునఁ దక్కఁ బాపి యగు♦వాఁ డొకయింతన సాదుబంధుఁడై
క్రుధ విడి ధర్మరాజునకుఁ ♦ గొమ్మని రాజ్య మిడం దలంపఁ డ
వ్విధ మగు చేరకున్నఁ బృథి♦వీపతి పీడఁడు వాని నిట్టిచో
విధికృత మయ్యె నాచనుట ♦ విజ్ఞులు మెచ్చెదుదాని కేర్పడున్. 130

ఆ. వెరవు వన్ని నేను ♦ వివరించునర్థముల్, వినిన తెన్నుమాట ♦ వినకయున్న
నాకుఁ గాక సర్వ♦లోకంబునకు వాఁడు, వధ్యుఁ డనుచుఁ జెప్ప♦వలయు నటవె. 131

క. మీ కానిచు సుయోధనుఁ, డేకాలమునందుఁ జేయు♦నగ్గుల వెల్లన్
గైకొనక మఱతు మన్నన్, బీఁకమెయి న్మఱపురాని♦వే యగుఁ గాదే. 132

‡ పృథివీపతి — ఇట ధర్మరాజుం గ్రహించునది.

ఉ. నాకును మీకు భేదము నొ◆నర్పఁగ నాతఁడు వన్ని నన్నియో
జోకలు వాని కే నెటులు ◆ చూచుచునుంటినొ నీకుఁ దెల్ల మో
లోకనుతప్రభావ నను ◆ లోఁ దలపోయుము నేను లాఁతినో
నీ కిటు సంశయించుగతి ◆ నిల్చుట కేమికతంబు సెప్పుమా. 183

ఆ. ఆదురాత్ము నెఱిఁగి ◆ మీఁద మీయన్నత, లం పెఱింగి తత్ప్ర◆యంపుగతికిఁ
బూని యేగ నుంటి ◆ నానేర్చినంతకుఁ, గొఱఁత వడకయుండఁ ◆ గూర్చి వత్తు. 184

ఉ. గోవులఁ బట్టునాఁ డనికిఁ ◆ గూడినని న్గని ధార్తరాష్ట్రుతో
నీవలనన్ భయంబును గ◆ణించి నదీసుతుఁ డొప్పఁ జెప్పినన్
గావలుఁ డాతఁ డానుడులు ◆ గా దని త్రోసినవాఁడె కాఁడె నేఁ
డేవగ సంధి సేయఁగల◆ నే నని చెప్పఁగ నేతు నర్జునా. 185

క. ఐనం ధర్మజుశాసన, మే నాదలఁ దాల్చి పోయి ◆ యిభపురి కచటన్
నానేర్పు చూపి వచ్చెదఁ, గా నున్నది యెట్టు లైనఁ గా కుండు నొకో. 186

వ. అంత నకులుండు నారమాకాంతున కిట్లనియె. 187

నకులసహదేవసాత్యకులు తమతమయభిప్రాయంబు లెఱింగించుట.

మ. వెలయం జేసిరి నీకు ధర్మసుతుఁడున్ ◆ భీముండు బీభత్సుఁడున్
గలరూ పెల్లను వారివారిమదికిన్ ◆ గన్పట్టుచందంబునన్
వల దట్లీవు వొనర్చ నీమదికి భ◆వ్యం బగుచు నూహించిన
ట్లెలమిం గర్జము చక్క◆బెట్టుకొని రా నెంతున్ రమావల్లభా. 188

చ. మనుజులచిత్తవృత్తు లొక◆మచ్చున నుండవు మాఱుచుండు న
ప్పును మన మొక్కచక్కిఁ దల◆పోయఁగ నొను మఱొక్కచక్కిగా
మును వనవాసమున్ నలుపు◆హొంచి వసించెడునట్టినాఁడు మా
మనములరీతి నేఁ డయిన◆మూదగురీతియు సాక్ష్య మిచ్చెడిన్. 139

తే. ¶నీప్రసాదమువలన నో◆నీరజాక్ష, నకులునా మాకు సైన్యమ◆క్షౌహిణులు లొక
సప్తసంఖ్యకు లై మేము ◆ చాలియుండ, ద్రుపదముఖ్యు లీవును గల్గ◆దొడరు నేఁడు.

ఉ. సందియ మేల యిట్టిమన◆సైన్యసమూహము గాంచినంత నే
కుందఁగ నెట్టిశాత్రవున◆కుం దగి యుండును గాన నానథా
పొందుగ నాడి మున్నవల ◆ ముట్టఁగ నాడఁగఁ జూడు మయ్య నీ
కెందు నెవండు సాటి యట ◆ కేగితి వే వన మాకు సిద్ధియే. 141

¶ దొడరు = ఎదిరించు;

ఆ. హిత మువన్యసింతు ♦ వీవు భీష్మాదులుఁ, విదురుఁ జాలకించి ♦ విప్రకార
కారి ధార్తరాష్ట్రుఁ ♦ గాదని వారింత్రు, కార్య మేల మనకుఁ ♦ గాకపోవు. 142

వ. అని పలుకుచున్న సమయంబున సహదేవుండు వాసుదేవుదిక్కు మొగంబై
యి ట్లనియె. 143

ఉ. *ధర్మపక్షంపుమాట లఁట ♦ తక్కరు వల్కిరి రాజుఁ దమ్ములున్
ధర్మము గిర్మ మే నెఱుఁగఁ ♦ దబ్బిబులాడఁ దలంప నంధి కే
నూర్మి యొనంగ నంగర మ♦నుత్తమకార్య మటంచుఁ జెప్పదున్
దుర్మతి వీఁడు నాఁగ నడి ♦ తోఁచిన సైఁచెద దాని కచ్యుతా. 144

ఉ. పొత్తున కాను యోధనుఁడు ♦ పొంపిరివోయిన నన్న లెల్ల నే
యొత్తిడి లేక యుంద మని ♦ యుద్ధము మాని ప్రశాంతి నొందినన్
మెత్తనఁ గాఁడు వీఁ డనికి ♦ మేకొని పోయి నపత్న సంఘమున్
దుత్తుమురై పడన్ నలిపి ♦ తోరపుఁగీర్తిని గాంచ నెంచెదన్. 145

క. పాంచాలి నట్లు చేసిన, కించులఁ దెగటార్చకున్నఁ ♦ గించిచ్ఛాంతిం
గాంచదు క్రోధజ్వాలనస,ముంచిత మగునాదుచిత్త ♦ మంబుజనాభా. 146

వ. కావున నేవిధంబున నైన యుద్ధమే సిద్ధం బగునట్లు కార్యానుసంధానంబు గావిం
చుకొని ర మ్మనిన నాఁ గాత మనుచు నాతనిం బొగడుచు సాత్యకి యి ట్లనియె.

మ. సహదేవుండు కులోచితక్రియమున ♦ సత్యంబు సంధించి సు
స్పష్ట్రహాణీయంబుగఁ బల్కెఁ బల్కు లమృత♦ప్రశీదంబు లై నామదిన్
వహవా నాఁ దగెఁ జెప్ప నేమిటికి నీ♦సాన్వంతం బెఱుంగున్ దురా
గ్రహభూయిష్ఠుఁడు ధార్తరాష్ట్రుఁడు మహా♦కష్టుండు దుష్టుం డిలన్. 148

తే. వాఁడు పాండుకుమారుల ♦ కీడఁబోక, చేసినమహాపకారముల్ ♦ చిత్తమందుఁ
దలఁపు వచ్చిన నేరికిఁ ♦ గలుగ దలుక, వానిఁ జంపక నాదుకో♦పమును డిగదు. 149

ఆ. మాద్రిచిన్నకొడుకు♦మాట మణులమూటఁ, నాక కాద యోధ♦లోకమునకు
నెల్ల హితము మతము ♦ నిట్టిదియే కాన, వానితోడిపొత్తు ♦ వలదు వలదు. 150

వ. నేనును సహదేవుండు చెప్పినచొప్పునం జెప్పుచుంటి నని పలుకుచున్నంత నెల్ల
యోధులును మేలు మే లని యేకకంఠ్యంబుగాఁ బలుకుచు హర్షోత్కర్షంబున
సింహనాదంబులు గావించి రనంతరంబ కాంతాశిరోరత్నం బగుపాంచాలరాజా
త్మజ సహదేవసాత్యకులసత్యవచనంబు లగ్గించుచు ముష్టి రైనకన్నీరు కరతలం
బున నొత్తుకొనుచు గాద్గదికంబు వొడమ గదాగ్రజుం గాంచి యి ట్లనియె. 151

---

* అనుత్తమము = శ్రేష్ఠము.

ద్రౌపది శ్రీకృష్ణునితోఁ దనపరిదేవనాదికం బెఱింగించుట.

ఉ. నీచు సుయోధనుండు తన • నెయ్యురఁ దానును బాండవేయులన్
జూచి సహింపలేక మధు • సూదన చేసినచేఁత లన్నియున్
లోచనగోచరంబు లయి • లోక మెఱుంగఁగ నీ వెఱుంగవో
రాచటికంబు లేవ గల • రాజుల కయ్యవి సైఁచునట్టివే. 152

మత్తకోకిలము. †పొం దొనర్చుకొనంగనో యనఁ • బుచ్చె సంజయు నంజికం
బొంద కక్కురురాజు పల్కుల • పోల్కి నీవును వింటి వే
మందు దానికి రోయ కీన్నృపుఁ • డైదుగ్రామము లిమ్ము మే
మందు నుందుము శాంతి నొంది య • టంచు వేఁడుకొనం గటా. 153

మత్తకోకిలము. అంతమాత్రి మొసంగ నిష్టము • నందియుండఁ డతండు ర
వ్వంత యే నిడకుండునట్టుల • నైన సంధిఁ బొనర్చుకో
నంతరంగమునం దలంచెదు • నట్టిఁ డౌ నని యెంచి నీ
వింత యే వెఱ కాను మోడక • యేగినప్పుడు తత్సభన్. 154

తే. సామదానాదులన్ వాఁడు • చక్కఁబడఁడు
రణముఖంబునఁగాని శౌ • ర్యంబు గాదు
మనబలంగము లెల్ల స • మర్థము లని
తలఁపు మరిపట్ల దయఁ జూప • వలదు కృష్ణ. 155

సీ. సామదానాదులం • జక్కఁబడనిదాయ,పట్ల దండ మొనర్పఁ • బతికిఁ జెల్లుఁ
గావున దండార్హుఁ • డౌవాని దండింపఁ, దగు దాన యశ మగు • ధరణిపతికి
నపచారములు సైఁప • నగువాఁడు విప్రుండు, గాని రాజన్యుఁడు • గాఁడు తలఁప
నని లోభపరుఁ డైన • జనుని హింసించుట, క్షత్త్రధర్మము కాని • కా దఘంబు
తే, ధర నదండ్యుల దండించి • దురిత మందు,నట్లు దండ్యుల దండింప • కఘము నొందు
రాజు రారాజు వాఁ డెట్టి • రాజు తెలిసి, పాప మంటనిగతి నీవు • పరఁగు మనఘ.

వ. అని కంట నీరు గ్రుక్కుకొనుచు మఱియును. 157

తే, దేవ నను బోలుదీనురా • లీవసుంధ,రాతలమునందు లేమి వి • ఖ్యాత మేను
బడినపాట్లీ వెఱింగిన • వాఁడ వైన, విన్నవించెద వెండియు • వినుము కరుణ. 158

చ. అనఘుఁడు యజ్ఞసేనునిమ • ఖాయతనంబునఁ బుట్టి ప్రాజ్ఞులై
పౌనరెదుపాండుపుత్త్రులకుఁ • పొల్తుక నై జగదేకవల్లభుం

---

† అంజికె = భయము.

డనఁబడునీకు నిష్టసఖ • నై సహజన్ములమేలుఁ గాంచి మిం
చినతనుజన్ములం బడసి • చెన్నలరారెదునే నలంతినే. 159

చ. చెలియలికన్న మిన్న యని • చెప్పఁగ నొప్పెడుచొప్పునన్ ననుం
జెలిమిని బ్రోతు విట్టిపరిభు•సింహుఁడ వీవు సజీవుఁడై పరిభం
జెలఁగుచునుండఁ బాండవులు • చెంగట నుండఁగ మేటిచుట్టలన్
గలిగిననన్ను ముట్టుకొనఁ • గ్గలె నొకానొక నీచుఁ డక్కటా. 160

చ. కురుసభ దున్ననేనుఁ దను క్రూరకిరాతుఁడు పట్టి ముందలన్
బరబర నీడ్చి దాసి యని • పల్కుచు నన్నుఁ బరాభవించె నో
మురహర మానభంగమును • బొందక యుండ ననుగ్రహించి న
న్నరసితి వీవు కావు మను•నంత న దంతయు నీ వెఱుంగవే. 161

తే. ఈవు ప్రద్యుమ్నునిం బోలె•నెలమిఁ జూచు,నట్టిప్రతివింధ్యముఖ్యు లీ•యవని దాన
పుత్రు లనియెడునడి నన్నుఁ • బొందకుండ,నయ్యె నది నీకటాక్షమె • యంబుజాక్ష.

ఉ. ‡మండతిలోపముల్ పతులు • శౌర్యము ధైర్యము వెచ్చపెట్టి వీ
కొం డొనరింప లేక పర•మోత్సుకతన్ ధృతరాష్ట్రుఁ గొల్వఁగా
నుండఁగ నేను గోటతికి•మో మతి దాస్యమె సేయుదాన నై
యుండెదనో వచింపఁ గదె • యోమురమర్దన యోజనార్దనా. 163

ఉ. ఇంతలు చేసినప్పు డిటు • లీదొరబిడ్డలు మిన్నకుండి రే
నెంతని మొత్తుకొందు నిపు • డీనరుబీరము భీమువిక్రమం
బంతయుఁ గాల్పనే తెలుపు • మచ్యుత వీ రొకపాటిరైన చో
నంతకుఁ గొల్వ కుండఁ గల•డా ధృతరాష్ట్రసుతుండు మాధవా. 164

వ. వీరియుపేక్షంజేసి కాదె వాఁ డింతకాలంబు కాలధర్మంబు నొందకుండెం గాని మ్ము
నీకు నాపై ననుగ్రహంబ కలదేని క్రూరాత్ములగువారిపైఁ దీఱకోపం బాపుకొని
యుండు నని కుందుచు సమ్మందగమన సుందరాయితంబును సర్వగంధాధివాసి
తంబును సర్వలక్షణసంపన్నంబును మృదుసంహారంబును వృజినాగ్రంబును సుదర్శ
నంబును సునీతంబును మహాభుజంగోపమంబును నగు కేశపాశంబు విప్పి వామక
రంబునం బెట్టుకొని పుండరీకాక్షునిసమక్షంబున కరిగి యశ్రుపూర్ణాక్షి యై
యి ట్లనియె. 165

క. ఇది దుశ్శాసనుకరమునఁ, బదనునఁ దెగినట్టికేశ•పాశము నూవే
సదమున సంధిప్రసంగము, పొద లెడుతఱి దీని మఱవఁ•బోకుము కృష్ణా. 166

‡ మండతిలోపముల్ = నపుంసకప్రాయు లని యభిప్రాయము.

వ. అని యంతం బోవ కలుకం జేసి. 167

సీ. పిఱికిపందలు వోలె ♦ భీమార్జునులు సంధి, మే లని యని సేయఁ ♦ జాల రేని
నా యన్నదమ్ములు ♦ నా తండ్రియును నా కొ,మారు ల్గు మార్తురఁ బరి♦మార్చ నేర్తు
రాలంబు వారికి ♦ లీలమైఁ జూపట్టుఁ, దత్ప్రయత్నము నీవు ♦ దలఁగ వలదు
దుస్ససేనునిచేయి ♦ త్రెస్సి నేలం బడి, దూళి బ్రుంగెడునట్టి♦ వేళఁ జూచి
తే. కాని నా డెంద మాఱదు ♦ కలఁత దీఱ, దెట్టులో లోనఁ జిచ్చున ♦ కెత్తువచ్చు
నట్టిమన్యువు నిడికొని ♦ పెట్టఁ గ్రాఁగి,బ్రిదికియుంటి నీపదుమూఁడు♦వత్సరములు.

ఆ. బ్రదుకఁ జాల నింక ♦ భక్తవత్సల నేఁడు, భీమసేనుఁ డాడు♦పిఱికిమాట
శల్య మగుచు నాదు♦స్వాంతముఁ దూలించు, నేమి చెప్పదాన ♦ నింక నీకు. 169

వ. అని బాష్పపూరంబు తోరంబై వయ్యెదం బడి జాలువాఱ నెలుంగు రాలుపడ నేడ్చుచున్నపాంచాలరాజపుత్త్రిం గని దేవకీపుత్త్రుండు సాంత్వనపూర్వంబుగా ని ట్లనియె. 170

శ్రీకృష్ణుండు ద్రౌపది నూఱడించుట.

ఉ. అన్నలుఁ దమ్ములుం సుతులు ♦ నాప్తులు భర్తలు మిత్త్రబంధు లా
పన్నత నొంది జన్యభువిఁ ♦ బల్మఱుఁ ద్రెళ్ళఁగఁ జూచి యేడ్చుచుం
జెన్నఱి యున్న కౌరవుల♦చెల్వల నెల్ల నొకింతలోన నీ
కన్నులఁ జూడఁ గాంచెదవు ♦ కంజవిలోచన సంతసించుచుం. 171

తే. నీదుకిన్కకు నిక్క లా♦నీచు లెల్ల, దైవనిర్మితిఁ దెగిర కా ♦ తలఁపు మే యు
ధిష్ఠిరాజ్ఞ భీమార్జునా♦ధిష్ఠితుఁడనయి, దాని నెఱవేఱఁ జేసెదం ♦ బూని వినుము. 172

ఉ. నా నొడివెంబడిం నడువ ♦ నాలిసుయోధనుఁ డొప్పుకున్నచోఁ
దాను దదీయులుం బడుట ♦ తప్పదు తత్తనువుల్ సృగాలముల్
శ్వానములుం మెసంగికొను ♦ సత్యము చెప్పితిఁ దప్ప దద్రిరా
ట్స్థానము తప్పిపోయినను ♦ ధారణి వ్రేలిన నింగి గూలినం. 173

తే. నమ్ము నామాట కంట నీ ♦ ర్గ్రిమ్మ నీకు, నమ్మ నీపతు లింతలో ♦ నఖలశాత్త్రి
వులను దునుమాడి వైభవ♦కలితు లగుచు,నొప్పుచుండంగఁ గని హర్ష♦మొందు దీవు.

వ. అని యూఱడించుచున్నసమయంబున జిష్ణుండు కృష్ణుం దిలకించి యి ట్లనియె. 175

తే. ధార్తరాష్ట్రులకును మాకుఁ ♦ గూర్తు వెన్న, నిష్టుఁడవు మిత్త్రబంధుఁడ ♦ వీవు మాకు
బాంధవమునట్లు కార్యంబు ♦ పొసఁగఁ జేసి, పలుకఁ దగు నందు ధర్మార్థ♦కలితముగను.

క. %వలఁతివి నీపలికినపలు,కులు వినిన ననామయంబ ♦గుం విన కామా
ర్థులు మఱియొక తెఱఁగున వ,ర్తిలి రేనిం బొందఁ గలరు ♦ దిష్టాంతంబుం. 177

% దిష్టాంతము = మరణము.

• నావుడు మధుసూదనుఁ డను, నీవిధమున నైన సంధి ♦ హితవచనములం
గావింపఁ జూతు ధర్మం, బేవలనన్ దోణకకుంఠ ♦ నిర్ద్ధార్థముగన్. 178
•* రేపాడి వచ్చు రేవతి, నాపట్లం గార్యసాధ♦నమునకు బలమై
రేపకడఁ బయనమయ్యెద, నేపారన్ శుభద మగుచు ♦ నీకార్తికమున్. 179

శ్రీకృష్ణుండు హస్తినాపురికిఁ బ్రయాణ మగుట.

‡అని నిశ్చయించి పలికిన నెల్లరును నట్ల యని వీడ్కొని తమతమ కోటలకుం జని రంత రమాకాంతుండు శాంతస్వాంతుండై నిజనిశాంతంబున నాఁడు గడపి మఱునాఁ డరుణోదయంబున లేచి కల్యకృత్యంబులం దీర్చి సుస్నాతుండును ధౌతవస్త్రాలంకృతుండు నై సూర్యోపాసనాగ్నిహోత్రారాధనంబులు నిర్వర్తించి వృషభపృష్ఠగ్రహణంబు సేయుచు బ్రాహ్మణాభివందనాగ్నిప్రదక్షిణాదు లాచరించి వారిమంగళాశీర్వాదనాదంబులు భేరీభాంకరణాదిమంగళతూర్యనినాదంబులు నాలించుచు మైత్రముహూర్తంబునం దాను గట్టాయితం బై సాత్యకిం బిలిచి హస్తిపురప్రయాణం బెఱింగించి దుర్యోధనాదులు దుష్టాత్ములు గావున మనరథంబు శంఖచక్రగదాద్యాయుధంబుల సన్నద్ధంబు గావించి కొంతసైన్యంబును వెంట నంటిరా నానతిచ్చి నీవునుం దోడుగ నమ్మనిన నతండు నట్ల గాత యని దారుకుం బిలువనంచి దామోదరాజ్ఞ నెఱింగించిన నతండును చెప్పినచొప్పునం జేసె నప్పుండరీకాక్షుండును చంద్రసూర్యప్రతీకాశావ్రకచక్రసమంచితంబును నానావిధచిరత్నరత్నసమలంకృతంబును దరుణాదిత్యసంకాశంబును మణిహేమవిచిత్రాంగంబును గరుడధ్వజవిరాజితంబును శైబ్యసుగ్రీవాద్యుత్తమాశ్వసమూహ్యంబును విమానప్రతిమానంబును గామగంబును మేఘదుందుభిసమఘోషభూషితంబును వివిధాయుధభరితంబును సర్వసంపత్సమేతంబు నగుదివ్యరథం బధిరోహించి తమ్మునిం దనపజ్జం గూరుచుండం బెట్టుకొని చుట్టును జతురంగబలంబు లంటినడువ నేమినిస్వనంబుఁ బృథివ్యంతరిక్షంబులు ప్రతిఘోషింప నాంగికంబు లైన శుభశకునంబులం గైకొనుచుం గదలె నప్పు డప్పురంబునఁ బ్రశాంతవాయు వుప్పతిల్లె మృగంబులుం బక్షులును బ్రదక్షిణానులోమంబుగం దిరుగుచు ననుసరించెఁ బావకుండు వీతధూమసమూహుండై దక్షిణాభి

* ఆమఱునాఁడు రేవతీనక్షత్రము, కృష్ణునిజన్మనక్షత్రము రోహిణి గావున సాధనతార యయ్యెనని తాత్పర్యము.

‡ వృషభపృష్ఠగ్రహణము చేయుట ప్రయాణాదిని శుభ మని శాస్త్రము. పృష్ఠమునకుఁ బుచ్ఛ మని పాఠాంతరము. మైత్రము=దినముయొక్క మూఁడవభాగము. దినము 15 భాగములు(ముహూర్తములు) అవఁగా నుదయమున నాల్గుగడియలకుఁ బయిన వచ్చునది.

ముఖుం డయ్యె నిట్లు ప్రయాణాభిముఖుం డై చనువాని ధర్మజభీమార్జుననకులసహ
దేవచేకితానవిరాట్ద్రుపదధృష్టకేతుధృష్టద్యుమ్నకేకయకాశిరాజప్రముఖరాజలోక
మెల్ల రథమ్ముల నెక్కి వెన్నడించి రిట్లు కొంతదవ్వు చనినంతఁ గుంతీతనయాగ్రజుండు
రథము రథముం గదియ నిచ్చి సర్వలక్షణలక్షితుండును సర్వజ్ఞుండును సర్వేశ్వరుండు
నగువాసుదేవుం గౌఁగిలించుకొని యిట్లనియె. 180

ధర్మరాజాదులు శ్రీకృష్ణు నంపిపుచ్చుట.

చ. కరిపురి కేగి మున్న మముఁ ♦ గన్నదిగోలె సుదుఃఖమూల లై
నిరతము బన్నముల్ గుడువ♦నే యగుమాజనయిత్రి చెంతకుం
గురుతరభక్తి నేగి కొడు♦కుల్ బలె నీవును గాన నామెకుం
జరణనమస్కృతిం జలిపి ♦ స్వాంతము దేర్పుము మమ్ముఁ జెప్పుచుం. 181

క. మామాఁటగ మఱియొకమ్రొ, క్కామాతకు నాచరించి ♦ యస్మత్కుశలం
బామెయి వచించి యూఱట,గా మాటలు మఱియు గుఱియుఁ ♦ గావింపు మొగిన్.

సీ. మముఁ గన్నదాదిగా ♦ మాతల్లి కుంతీమ,హాదేవినియమవ్ర♦తాత్మ యగుచు
దేవతాతిథిపూజ ♦ లే వేళఁ జేయుచు, నుపవసించుచుఁ దపో♦యుక్తి నుండి
ప్రేముడి రెట్టింపఁ ♦ బెంచుటయే కాక, ధార్తరాష్ట్రభయంబు ♦ దవులకుండఁ
గాచి రక్షించిన♦కరుణాపయోనిధి, పడరానిపాట్లఁ ♦ బడియె నకట

తే. పెండ్లి యయినదిమొదలుగాఁ ♦ జిక్కు లిడుమ, లత్తవారింటఁ గుడుచుచు ♦ నస్మదర్థ
మాజనని మృత్యుసంబాధ ♦ మైనఘోర,వార్ధికిం దేప యై మమ్ము ♦ వఱలఁ జేసి.

ఉ. అక్కట మాకతంబున మ♦హాపద లొందుచుఁ గుందుచుం గడుం
జిక్కి వివర్ణ యై మిగులఁ ♦ జీర్ణదశం బడి యున్నతల్లి యే
దిక్కును లేనిదానివలె ♦ దీనత నుండఁగ నయ్యె నామెకుం
బొక్కు దొలంగ సౌఖ్యమును ♦ బొందెడుకాలము లేదొకో యికన్. 184

ఆ. కొడుకటంచుఁ జెప్పఁ ♦ గూడదనినే నామె, యిడుమ కైతి నకట ♦ యెన్నఁడేని
యింత సుఖపడంగ ♦ నీక్షింపఁ గందునో, కన్నతల్లిదిష్ట ♦ మున్నదెట్లొ. 185

చ. కొడుకులమీఁదిప్రేమ దెగఁ♦గోసి కొనం దలపోయ లేక మే
మడవుల కేగునట్టితఱి ♦ నాయమ కన్నుల నీరు కాల్వలై
వెడలఁగ వెంట నంటికొన ♦ వీడఁగఁ జాలనితల్లి వీడి మే
మెడ యయి పోతి మెందయిన ♦ నింతటినిర్ఘృణచిత్తు లుందురే. 186

మ. అకటా మాయెడఁబాటునం గలుగుదుః♦ఖావేశ మన్ కందిలో
నొకయింతేని తెఱం గెఱుంగనిది యై ♦ యోటిల్లి మాతల్లి యిం

§ తనకు నొండై చనునో యటంచుఁ దలంతురు • దా నట్లు గాకున్నచో
నిఁక నీపుత్త్రులకష్ట మీఁగు నని నా • కీ వేడదం గేశవా. 187

వ. అని మఱియు నందుం గలధృతరాష్ట్రభీష్మద్రోణకృపాశ్వత్థామబాహ్లీకసోమదత్తాదుల
కెల్ల నానమస్కారంబు లెఱింగించినపిమ్మట. 188

క. మాకుం గూర్చెడుచుట్టం, బై కౌరవమంత్రి యగుచు • నధికప్రజ్ఞం
గైకొనినవిదురుఁ గనుఁగొని, నా కైమోడ్పులను దెలుపు • నలినదళాక్షా. 189

వ. అని చెప్పి యప్పాండవాగ్రజుం డఖిలరాజసమక్షంబున నధోక్షజునాజ్ఞ వడసి
ప్రదక్షిణపూర్వంబుగాఁ బ్రతినివృత్తుం డయ్యె నయ్యెడ నర్జునుం డచ్యుతుం జేర
నరిగి యి ట్లనియె. 190

ఉ. పోల నెఱుంగు దీ విపుడు • పుట్టిన గంతయు రాజ్యమందు సాఁ
బా లొసఁగం దలంచిన స•బాంధవు లాధృతరాష్ట్రనందనుల్
మేల సుఖింతు రందఱు న•మేయపరాక్రమ యట్లు కాకచోఁ
గోలుమసంగి నేలకును • గోలకుఁ దెచ్చెద వారి నెల్లరన్. 191

వ. అంత. 192

ఉ. మాధవుతో ధనంజయుఁడు • మాటునఁ గా కనుమాటఁ వించు నం
బోధన చేసి మెచ్చుచు సం•భూతవరాక్రముఁ డైనభీముఁడు
ద్బోధకుఁడై దిశావలయ•ముల్ ప్రతిమ్రోయ నృసింహుఁడో యనన్
గ్రోధము వెగ్గలం బగుటఁ • గో యని యార్చె జనంబు లార్వఁగన్. 193

క. ఎల్లధనుర్ధరు లాధ్వని, కుల్లంబుల నొల్లఁబోయి • రున్నతహయముల్
జల్లన మూత్రము విడిచెన్, హల్లీసకమ్ము లయ్యె • నఖిలవ్రజకున్. 194

వ. అట్లు మహాభయంకరధ్వానంబు గావించి ప్రభంజనాత్మజుండు వసుదేవాత్మజు
నాలింగనంబు చేసి యనుజ్ఞ వడసి శ్వేతవాహనసహితుండై మరలి చనిన నఖిలరా
జలోకంబును లోకారాధ్యుం డగుశ్రీకృష్ణు నారాధించి క్రమ్మఱియె నంతఁ గంసాం
తకుం డింతలో నెంత యో దవ్వు చని యట ముందఱ మార్గంబునం దుభయపా
ర్శ్వంబులం గ్రందుకొని యున్నకొందఱు మహామునులం గాంచి సంభ్రమించి రథా
వరోహణం బొనరించి నమస్కరించి పూజించి వారి కిట్లనియె 195

శ్రీకృష్ణుఁడు మార్గమున మునులం గని నిమిత్తంబు లరయుచుం బోవుట.

చ. ఘనమతులార లోకములఁ • గల్గునొకో కుశలంబు ధర్మముల్
దనరునొ విప్రశాసనము • దాఁటరుగా జను లెల్ల మీఱ లే

§ ఒండైచను—చచ్చు నని భావము.

పని కెంబు పోవువా రగుచు ♦ వచ్చితి రిచ్చటి కే నొనర్ప నుం
డిఁయది గల్గునే తెలుపుఁ ♦ డీ పొనరింపఁగఁ జూతు నవ్వనిన్. 196

వ. అని పలికిన నింద్రసఖుం డగుజామదగ్న్యుం డనుమునీంద్రుండు గోవిందుం గౌఁగి లించుకొని వీ రెల్లరుం దేవర్షులు బ్రహ్మర్షులు రాజర్షులు నని చెప్పి యి ట్లనియె.

సీ. వీరలు దేవదానవుల ♦ విగ్రహముల్ గనినట్టివార లీ
ధారణి నెల్లపార్థివులు ♦ దా రొకచో నయియుండఁ జూడఁగాఁ
గోరియుఁ గాంచె నింద్రసభ ♦ కుం జని నీవచరించువాక్యముల్
వారలు వార లిచ్చుప్రతి ♦ వాక్యములున్ విన నిచ్చగించుచున్. 198

క. వచ్చిరి నీ వచ్చటికిం, జెచ్చెరఁ జను మేము వచ్చి ♦ చేరెద మనుచున్
ముచ్చటలాడుచు నెల్లరు, నచ్చెరుపడునట్లు వోయి ♦ రంతర్హితులై. 199

వ. ¶అంతఁ గృష్ణుండు వెండియు రథం బధిష్ఠించి నడువసాగె నప్పు డమ్మహాత్మునకు నన్నిహితంబు లైన దేశంబులం దక్కఁ దక్కిన దేశంబుల జనక్షయంబు సూచించుచు నంతరిక్షంబున నభ్రంబు లేక యశనినిర్ఘోషంబును విద్యుద్దీప్తియుం గలుగ వర్షం బుప్పతిల్లెఁ బ్రాఙ్ముఖంబు లైన నదు లెల్లఁ బశ్చిమముఖంబులై పాఱె నెల్లయెడలుం ధూళిధూసరితంబు లగుటం జేసి చీఁకట్లయ్యె నాకసంబున నశరీరారవంబు ఘోరంబయ్యె దక్షిణపశ్చిమోదగ్భాతఝంఝామారుతంబు రేఁగి హస్తినాపురప్రాంతకాంతారంబులం గలమహావృక్షంబుల నంతరిక్షంబునకుం గొనిపోయె నాయెడ వానిచనుమార్గంబున సుఖశీతవాతంబు ప్రదక్షిణంబై ప్రవహించెఁ బుష్పవర్షంబు గురిసె నట్లు శుభాశుభశకునంబు లవలోకించుచు నందందుఁ గలశాలిక్షేత్రంబుల నీక్షించుచు గోష్ఠంబులం దిలకించుచు బ్రాహ్మణోత్తములయుఁ బురంధ్రీరత్నంబులయు పూజ లంగీకరించుచు ననేకరాష్ట్రనగరగ్రామారణ్యాదులం దాఁటి త్వరత్వరప్రయాణంబున సాయంసమయంబునకు వృకప్రస్థంబుం జేర నరిగి రథంబు నిలువ నియమించి తా నట రథావతరణంబు చేసి పరిజనులం బిలిచి మన మీరాత్రి యిందు విశ్రమింతమని నియమించి నికటంబున నున్ననదీతీరంబున నుపాసనాపరుండై యుండె నటఁ బరివారంబును దచ్ఛాసనంబున నవసథములం గల్పించి నిమేషాంతరంబున రసవదన్నపానంబు లాయత్తపఱిచి రప్పుడు దారుకుండును రథమోచనంబు చేసి రథ్యంబుల పరిచర్య గావించె నాసమయంబున నాగ్రామంబునం గలప్రధానపురుషులును నిష్ఠాగరిష్ఠు లగుభూదేవోత్తములు నాదేవోత్తమునిరాక విని వచ్చి యథోచిత

¶ అవసథములు = ఇండ్లు లేక గుడారములు;

పూజ లాచరించి దేవర మాగృహంబులకు వచ్చి యాతిథ్యంబు గ్రహించి మ
మ్మనుగ్రహింపవలయు నని ప్రార్థించిన నతండు వారి నెల్ల నుచితసత్కారంబుల
నాదరించి మీయాతిథ్యం బెల్ల మాకు వచ్చెం గాని మీప్రార్థనంజేసి మీమీభ
వనంబు లరయ వత్తు వారితోడం బోయి పోయినంతన వారలం దోడ్కొని మరలి
వచ్చి నిజావసథంబున నెల్లవారి నిష్టమృష్టాన్నంబుల సంతృప్తులం జేసి వారితోడం
గూడి తానునుం దనపరివారంబునుం భుజించి యథాసుఖంబుగా నట నారేయి
గడపె నంత నక్కడ ధృతరాష్ట్రుండు వేగులవలన నావృత్తాంతంబు విని భీష్మద్రో
ణవిదురసంజయాదులను సామాత్యుం డగుసుయోధనునిం బిలువనంచి గాంధారీస
హితుండై కొలువుదీరి దుర్యోధనుం గాంచి యి ట్లనియె. 200

ధృతరాష్ట్రుఁడు కృష్ణునిరాక విని దుర్యోధనాదులతోఁ బ్రసంగించుట.

సీ. విస్మయం బిది నీవు ◆ వింటివే కృష్ణుండు, పాండవార్థం బిట ◆ వచ్చునంట
భూతేశ్వరుఁడు లోక◆పూజితుం డతనియం, దే వీర్యమును బ్రజ్ఞ ◆ ధృతియు నిలుచు
వానిఁ బూజించిన◆వానికి మే లగుఁ, బూజింపకుండినఁ ◆ బొసఁగుఁ గీడు
మనకు మాన్యుఁడు పూజ్యుఁ◆డును గాన మధువైరి,నుపచారములఁ గొల్వ◆నొప్పు నీకు
తే. దాన వానికి నిష్టుల ◆ మై నెఱిఁ గొనఁ, జాలుదుము దారులం జల్వ◆చప్పరములు
పందిళులు తోరణములు ము◆న్నుం దొనర్చఁ, బనిచి తత్ప్రీతి నడపెడు◆పనుల కగును.

వ. అని భీష్మాదులవంకం దిరిగి మీ రేమి చెప్పెద రనిన వారు నీతలంచినది కడుంగడు
లెస్స యట్లు చేయింపు మనుడు సుయోధనుండు వారియనుమతంబు వడసి. 202

సీ. దివ్యభూషణములు ◆ దివ్యాంబరంబులు, గలుగఁ జప్పరములు ◆ వెలయఁ జేయ
మృగనాభిపంకంబు ◆ భుగభుగల్ దగులంగ, నేలల గోముఖ◆శ్రీ లొనర్చఁ
గర్పూరరజమునఁ ◆ గలయఁ గూర్చినపందు,ము త్తియంబులతోడ ◆ మ్రుగ్గు వెట్ట
విపణిమార్గమునందు ◆ వివిధభాగంబుల, రత్నతోరణములు ◆ రమణఁ గట్టఁ
తే. చిత్రచిత్రాసనంబులు ◆ శ్రేష్ఠవస్తు,సముదయంబులు భోజనా◆చ్ఛాదనాది
కము లొనర్పంగ నెల్లెడ◆సుముఖులైన, వారి నియమించె గుతుక మ◆వ్వారి గాఁగ.

వ. ఇట్లతిమానుషంబుగా వృకస్థలం బాదిగా నగునెల్లదేశంబులం గావింప నియోగించి
తండ్రి కెఱింగించుటయు నతండు విదురుం బిలిచి యి ట్లనియె. 204

తే. ఘనుఁ డుపప్లావ్యమునుండి ◆ కదలి వచ్చి, యవృకప్రస్థమున నేఁటి◆రేయి గడపి
రేపు విచ్చేయునఁట యిట◆కోపి మనము, వానిఁ బూజించి సేవింప◆వలయుఁ జూవె.

సీ. యదుకులంబున కెల్ల ◆ నధినాథుఁ డాతఁడు, సత్త్వసంపన్నుఁడు ◆ సత్యకీర్తి
వృష్ణిరాష్ట్రమునకు ◆ విభుఁడు లోకత్రయ,ప్రపితామహుఁడు భగ◆వంతుఁ డరయ

వాచస్పతిమతంబు ♦ పట్టి వేల్పులుపోలెఁ, గృష్ణునిమతమున ♦ వృష్ణు లగుదు
రమ్మహాత్మునిచిత్త ♦ మలరంగఁ బూజించి, పొదలుబుద్ధిఁ దలంతు ♦ నదమలాత్మ

తే. యేకవర్ణంబులై నాలు ♦ గేసి యైన, బాహ్లికాశ్వములం బూన్పు ♦ భవ్యరథము
లిత్తుఁ బదియాఱు మఱియును ♦ మత్తగజము, లెనిమిదొంటికి నెనమండ్రు ♦ జనులుగలుగ.

వ. మఱియు దాసిదాసద్విశతంబును బార్వతీయోపాయనీకృతమృదులకంబలాష్టాదశసహస్రంబును జీనదేశోద్భవజవనాశ్వసహస్రంబులు నేకైకదినచతుర్దశయోజనాధ్వప్రయాణసమర్థాశ్వతరీప్రయుక్తదివ్యయానంబులును దివారాత్రిప్రకాశప్రభాభాసమానానూనదివ్యరత్నంబును నింతియ కాక యేవి యెన్ని కావలయు నవి యన్నియు నొసంగుటయు కాక వానికిని వానిపరివారంబునకుం జాలినదాసికన్నష్టగుణాధికం బగుభోజనపదార్థంబు నొసంగెద నని మఱియును. 207

సీ. వినుమయ్య నాపుత్త్రులును బౌత్త్రులును మంత్రి,సామంతసహితులై ♦ సంతసమునఁ
గైసేసి రథికులై ♦ వాసుదేవున కెదుర్కోలు గావింపంగఁ ♦ గోరవలయు
వారాంగనాజన ♦ వార మెదుర్కొని, నృత్యగీతాదుల ♦ నెఱపవలయుఁ
బ్రోలునం గలస్త్రీలుఁ ♦ బురుషులు వృద్ధులు, బాలురు నెదురుపోఁ ♦ జాలవలయు

తే. ధ్వజపతాక లెత్తింపంగ ♦ వలయు నెందు, రాజమార్గములం దెల్ల ♦ రజము రేఁగ
కుండఁ బన్నీటఁ దడిపింపు ♦ చుండ వలయు, నగరునం బగు లందందు ♦ నదుకవలయు.

ఆ. దుస్ససేనునిల్లు ♦ దుర్యోధనునియింటి,కన్న మిన్న యైన ♦ గతి నలంక
రించి రత్నభూష ♦ ణాంచితంబుగఁ జేయ,వలయు వాసుదేవుఁ ♦ డెలమిఁ జేయ. 209

విదురుండు ధృతరాష్ట్రునిమతమును ఖండించి పలుకుట.

ఉ. నావుడు ధర్మదేవత యు ♦ నం దగునాతఁడు వానికి ట్లనున్
దేవ ధరాదిలోకములఁ ♦ దేజముఁ గాంచితి సూర్యుఁ బోలెన్
నీవు సమస్తశాస్త్రముల ♦ నేర్చితి ధర్మము సుప్రతిష్ఠితం
బై వెలుఁగొందు నీసముఖ ♦ మం దగుయు! వృద్ధుఁడ వైతి వెన్నఁగన్. 210

క. గుణవంతుఁడ వీ వగుటన్, గుణరక్షణ మాచరించు ♦ కొను టిది ధర్మ
ప్రణిహిత మన నొప్పెడు నిం, దణుమాత్రము వైన శంక ♦ కగు నవఁ గలమే. 211

చ. అవి యివి యిత్తు నం టతిథి ♦ యై చనుదెంచిన కంసవైరికి
న్నవు నవు నాతఁ డీయొసఁగు ♦ నంతకు కాదు ధరిత్రి కంతకున్
దవు నిడ నష్టఁ డైన నిచి ♦ ధర్మము పెంపునఁ గాని తత్ప్రియం
బవు నని కాని నీఁ దలఁచి ♦ నట్టిఁడ వీ వనుచుం దలంతుమే. 212

ఉ. నీదుతలం పెఱుంగుదును • నే శపథం బొనరించి చెప్పెదన్
గా దనఁ జాల వీవు నొక•కాలమునాఁటికి మాయ వన్నె యే
దేదియొ లంచ మిచ్చి హరి • నిప్డు వశంవదుఁ గాఁగఁ జేయ సం
మోదము నొందుచుం గపట•ముం బచరింతువు వింతగా నయో. 213

ఉ. మంచితలంపె నీ కయిన•మాటయె నిక్కము యైనఁ బాండవుల్
కొంచెములోనఁ గొంచెముగఁ • గోరిరి నిన్నయిదూళ్లు చాలు మా
కం చివు దంతమాత్రి నిడ • నైన మనం బొనరింప వెట్లు లో
నెంచెదొ సంధి సేయుటకు • నీవు దలంచినవాఁడవే నృపా. 214

సీ. ధన మిచ్చి వాసుదేవుని లోఁగొనుచుఁ బాండు,తనయులతో భేద•మును బొనర్పఁ
జూతు నీతలపోత • లీతతి నెఱవేఱ, వాతఁడు నీమాయ • లరయకుండఁ
దగ్గనంచయమున • శాసించు ననుకొంట, బేలతనము గాని • మేలు గాదు
జిష్ణుండు కృష్ణుండు • చెలికాం డ్రనుట కాదు, వారేకతను లన•వలయుఁ జూవె
ఆ. ప్రాణతుల్యుఁ డైన•పార్థునిఁ బెడఁబాయు,వాఁడె మాధవుండు • వానిభక్తి
విభునమహత్వ • మే నెఱుంగన రాజ,చంద్ర నీ కి జెటి•చక్కి చెవుము. 215

వ. అని మఱియును. 216

మ. జలకుంభంబున కర్ఘ్యపాద్యములకున్ • సద్భక్తికిం గారవో
క్తులకుం గాక రమాధవుం డితరవ•స్తువ్రాతసంప్రాప్తికిం
జలఁగం బోఁ డతఁ డర్చనీయుఁ డమర•శ్రేష్ఠాదిదేవాళికిం
దెలియం జాలవు తన్మహత్త్వ మిసుమం•తే నెంతచే లైతివో. 217

ఆ. అతిథి యైన శౌరి • కాతిథ్య మొసఁగి నీ, వాతఁ డేది కోరి • యరుగు దెంచె
నటకు దానిఁ జేయ • నెంచితే నద నంత,సించు దాన మేలు • చేకుఱు నగు. 218

క. శమ మెంచు మీకు వారికి, నమ్మఁ దగుట నతండు పొందు • ననుకూలం దా
త్త్యము నడుప వచ్చు నదత్క్రమ, మమరింపఁగ నొప్పు నీకు • నమలవిచారా. 219

మత్తకోకిలము. నీవు తండ్రివి వారు బిడ్డలు • నీయెడం బితృభక్తిమైఁ
బోవ నుండిరి వారు నీవును • బుత్త్రులం బలె వారలన్
బ్రోవఁ జాడుము లో ఋజుత్వముఁ • బ్రోది సేసినవాఁడ వై
దేవ నీవును నీకొమార్లును • దేజరిల్లెద రందువన్. 220

వ. అని చెప్పుచున్నంత దుర్యోధనుండు తండ్రిం గాంచి యిట్లనియె. 221

దుర్యోధనుండు తనయభిప్రాయం బెఱింగించుట.

చ. విదురునిమాట నిక్క మని ♦ వేగతులన్ వివరించి చెప్ప నా
నదయుఁడు పాండవేయులదెసన్ మధుసూదనుఁ డాతఁ డొండు నా
యెద యగువార లొండు నని ♦ యెంచుచు వారికి భేదతంత్రముల్
పొదలుపఁ జూచుటల్ వెగడు♦పోకడ లౌ నవి సాగ నేర్చునే. 222

సీ. సర్వవిధంబుల ♦ సత్కార మొనరింప, నర్హుఁ డాతఁడు నిశ్చ♦యంబ కాని
దేశకాలంబులం ♦ దెలిసి యేరికిఁ గాని, యిచ్చికో లొప్పెడు ♦ నెద్ది యైన
నీఁ దగినంగాని ♦ యీరాదు శౌరి కీ,సందర్భమున నిచ్చి♦నందువలన
రణభయంబున ధార్త♦రాష్ట్రులు లంచ మి,చ్చిరి హరి కని జనుల్ ♦ చెప్పుకొనరె

ఆ. నవ్వుఁబాటు దాన♦నివ్వటిల్లదె మాకు, బెదరి రనుచు నాతఁ ♦ డెదఁ దలంప
కుండునోటు శత్రు♦యున కవమానంబు, దానికన్నఁ గలదె ♦ మాన వేంద్ర. 223

ఉ. కావున వాసుదేవున కొ♦కానొకగవ్వయు నే నొసంగ నీ
భావమునందు నిల్పకుము ♦ పార్థివతల్లజ దాన మాపకల్
వో వని సిద్ధ మయ్యె నది ♦ పొంతన యున్నది సర్వకార్యముల్
కావుట కద్ది కారణము ♦ గాఁగల దన్న నదీసుతుండునున్. 224

వ. వైచిత్రవీర్యదిక్కు మొగంబై యి ట్లనియె. 225

ఆ. ఈవు సత్కరించి♦తే వాసుదేవుండు, సంతసించువాఁడు ♦ సత్కరింప
కున్నఁ గినియువాఁడు♦నో తనబోధించు,దాని విననఁ జాలు ♦ వాని కనఘ. 226

తరళము. హితము సత్యము ధర్మముం గొని♦యే వచించెడు నాతఁ డా
మతిమదగ్రసరుండు చెప్పిన♦మాట పాటిగఁ జేయవే
నతని కీ వవమాన మిచ్చిన♦యట్టిఁ డౌదువు గాని తా
మతిఁ దలంచినయట్లు కార్యము ♦ మాన దాను ధ్రువంబుగన్. 227

క. నీవును నీపుత్రులుం, దేవాధీశుండు తెలుపు♦ తెరువునఁ జని మీ
మీ వైరాగ్నిం గృష్ణప్రావృష్ణనవారి నార్పు ♦ భావింపు మనఁగన్. 228

వ. అని పలుకువాని కడ్డంబుసొచ్చి దుర్యోధనుండు పెండియును. 229

ఉ. ముక్కున నావి యుండ నొక♦మూరెఁడుమేరయు వారి కీను మే
మెక్కడ వారితోఁ గలసి ♦ యేలుట యెక్కడ వారి సెట్టులే
నుక్కడఁపం దలంపు గొని♦యుంటిఁ బితామహ నేఁడు నాకు నిం
కొక్కయుపాయ ముల్లమున ♦ నుల్లసిలం బొడకట్టె వింద వే. 230

తే. పార్థునకు నేఁడు గడయగు • వాసుదేవుఁ, డల్లి దనుదెంచినప్పు డే • ట్లేని వానిఁ
బట్టి బంధింతు నద్దానఁ • బాండవులును, యాదవులు నావిధేయులై • యడఁగఁగలరు.

వ. దీని కపాయంబు రాని తెఱంగున నుపాయంబు జనార్దనుం డెఱుంగకుండఁ బన్నవలయుం దన్మార్గంబు నీవు నా కెఱింగింపు మనిన విని ధృతరాష్ట్రుం డుదరిపడి దుర్యోధనుం బిలిచి యి ట్లనియె. 232

క. ఓరీ కాఱులు ప్రేలెద, వేరా బాంధవుఁడు ప్రియుఁడు • కృష్ణుఁడు మనకుఁ
గ్రూరత్వ మేమి చేసెను, మేరయె యీబుద్ధి నీకు • మీఁ దెఱుఁగ వయో. 233

క. కౌరవులకుఁ బాండవులకుఁ, గోరి హితం బిటకు వచ్చు • గోవిందుఁడు దా
నేరికి నేమి యొనర్చెను, నీరీతులు సర్వలోక • నింద్యము లకటా. 234

వ. అని గర్హించి పలుకుచుండ గాంగేయుం డాంబికేయుం దిలకించి యి ట్లనియె. 235

తరు. *ధృతరాష్ట్ర నీసుతుం • డెంతయుఁ బాపుఁ • డెవ రెట్లు చెప్పిన • నెఱుఁగ నేరండు
మతిలోఁ దనమతంబె • మత మని యెంచి • మతకరి యై మింటి • మధ్యంబు నంటి
హితులమాటలు విన • కీవును గొడుకు • నే పట్టి యుండెద • విపుడు శ్రీకృష్ణు
నితఁడు గట్టఁ దలంచె • నింతలోఁ గాల • మెల్ల వీరికిఁ దీరు • నేమో కదయ్య. 236

వ. ‡పరిత్యక్తధర్ముండును బాపాత్ముండు నగు నిట్టివీని పాపవాక్యంబు లింక నే నీకొల్వుకూటంబున నుండి విననోప నని కోపంబున నయ్యాపగాసుతుండు మోము బిగియం బెట్టుకొని వెట్ట నూర్చుచుం దిగ్గన లేచిపోయె నంతం దక్కటివారు నక్కరణిం బలుకుచుం దమతమపొందుపట్లకుం జని రంత నక్కడ. 237

శ్రీకృష్ణుండు ధృతరాష్ట్రునిమందిరంబున కరుగుట.

సీ. మఱునాఁడు వేకువ • మధుసూదనుఁడు మేలు, కాంచి సర్వాహ్నిక • క్రియలుఁ దీర్చి
పయనమై తన్నను • పం జనుదెంచు వృకస్థలవాసులం • గరుణ నిలిపి
కదలిపోయెడుతఱి • నెదురుపడిన ద్రోణ, భీష్మకృపాదులఁ • బ్రీతి మ్రొక్కి
దుర్యోధనుఁడు గాక • తోడుపడిన ధార్త, రాష్ట్రులం గౌరుల • రయమునఁ గలసి

తే. స్వాగతాద్యుపచారముల్ • చనిన వెనుక, నందఱం గూడి రథవాహ • నాదు లంటి
నడువఁ దనకయి కయిసేయఁ • బడిన రాచ, నగరిఁ జొచ్చె సకలజనా • నందముగను. 238

తే. వృష్ణివరురాక విని స్త్రీలు • వృద్ధులు శిశువులు నచోటు గల వ్రజ లెల్ల • నెలమిఁ గాంచి
వేడ్కమెయిఁ దమతమయిండ్లు • విడిచి నడిచి, వచ్చి నిలిచిరి పురవీధి • పెచ్చు పెరిగి.

---

* మింటిమధ్యంబు నంటి = అనఁగా గర్వించి నిక్కినీలిగి యని యభిప్రాయము.

‡ మోము బిగియం బెట్టుకొని = అనఁగాఁ గోపించి యని భావము.

క. రాజపథంబున వచ్చెడు, రాజీవాక్షునిఁ గనఁగ వరస్త్రీ లెల్లన్
భ్రాజితసౌధతలముల వి, రాజిల్లిరి చదల వేల్పురమణులువోలెన్. 240

చ. †ఇనుఁ డయి వెల్గుకృష్ణుని సమీక్షణముం బొనరించువేడుకన్
దనరినవీటిచేడియలు చారుసుధామయసౌధవీథులన్
ఘనతరజాలకంబులను గ్రమముఖంబులు సేర్చి యున్నెడం
గనఁ దగె స్వర్ధునిం గనకకంజము లెల్లెడ నుల్లసిల్లు నాన్. 241

చ. అతివ యొకర్తు దిద్దుకొన నాయితమయ్యెడునంతలో రమా
పతి చనుదెంచె నంచు విని వైభవ మారయుతత్తఱంబుతో
నతికినఁ దాఱుమాఱుపడ నాభరణంబుల మేనఁ దాల్చి యు
న్నతనిజసౌధ మెక్కెఁ గని నాతులు చేతులు దట్ట బెట్టుగన్. 242

చ. వడిగ గవాక్షముం జనెడువారిజలోచన కొప్పు వీడి మే
నడరఁగఁ గప్పిన న్ముసువ నైనఁ దలంపక పోవఁ బెన్నెఱుల్
జడదము మేనితళ్కు చపలల్వెడి రాలెడుపూలు చిన్కులం
చడుగునఁ జూచువారలకు నాసమయంబునఁ దోఁచె నంతయున్. 243

చ. *చనియెడుఁ గృష్ణుఁ డంచు విని చాన యొకర్తు పిఱుందుదోయియుం
జనుఁగవ గొప్పునున్ నగలు చాల భరం బగుటన్ జడత్వ మొం
దిననడ సౌధ మెక్కుటకు నేరనిదో మది యాఁత చేసి తో
డ్కొని చని చూపి తాను వడి డొల్లి పడెం బయినుండి శౌరిపై. 244

వ. ఆసమయంబునఁ గొందఱు పురంధ్రీరత్నంబులు దమలోఁ దారు ప్రసంగించుచు వాసుదేవుం గాంచి యి ట్లనిరి. 245

పురవీథిం గలపురంధ్రులు శ్రీకృష్ణుం గని ప్రశంసించుట.

సీ. ఇతఁడఁటే జగ మెల్ల నేనఁగింప దేవకి, కడుపుచల్లగఁ గన్నకొమరుఁగుఱ్ఱ
యితఁడఁటే నందునిసతికిఁ బొత్తిళ్లలో, బుడుతఁడై వెలసినముద్దులయ్య
యితఁడఁటే వ్రేపల్లె నెల్లఁ బాల్మ్రుఁగడల్, వెన్నలు దొంగిలి తిన్నకొంటె
యితఁడఁటే చన్నుఁబా లిచ్చి చంపఁగ వచ్చు,పూతనఁ జంపినబూమెలాఁడు
తే. యితఁడఁటే వ్రేలఁ బెనుఁగొండ నెత్తినఘనుఁ, డితఁడఁటే మద్దులం గూలనేసినబలి
యితఁడఁటే వ్రేతలం గూర్మి నేలినవిభుఁ, డితఁడఁటే లోకమేలులక్ష్మీశ్వరుండు.

† ఇనుఁడు = ప్రభువు, సూర్యుఁడు. క్రమము = మందిరము.
* ఇందు మది యాఁతచేసిన దనఁగా నాభరణాదిభారమున స్త్రీ సౌధ మెక్కలేకున్నను కృష్ణదర్శనాపేక్ష యెక్కించె నని యభిప్రాయము.

సీ. ఇతఁడ కదా జగం ♦ బేర్చున శ్లేతెంచు, కార్చిచ్చుఁ జల్లార్చి ♦ కాచెఁ బ్రజల
నితఁడ కదా జగ♦ద్ధితము గావించెను, గాళీయఫణిఫణా♦గ్రముల మెట్టి
యితఁడ కదా మహో♦న్నతు లయి గర్వించు, కంసాదిదనుజులం ♦ గెడపెంచె
నితఁడ కదా జగ♦త్త్రితయ మగ్గింపంగ, యదువృష్ణిభోజాంధ♦కాళి నేలె
తే. నితఁడు కద రుక్మిణీశుఁడై ♦ యొనక మెసఁగు, నితఁడు కద పారిజాతము♦నిలకుఁ దెచ్చె
నితఁడు కద సత్యభామకు ♦ హితముఁ గూర్చె, నితఁడు కద సర్వలోకము♦ లేలునతఁడు.
క. ఘన మని చెప్పఁగ నగు నీ, తని పెనునునుసోగనెఱులు ♦ దబ్బర యనిరక్
జనులమనము లనునెమ్మలు, కనినంతన పుతుక మంది ♦ క్రాలుట లేలా. 249
తే. కన్నుఁగవయును మీఁగాళ్లు ♦ కౌనొమ్మనలగు, నవయవంబులఁ జూచి ♦ యంత నితఁడు
మత్స్యకూర్మనృసింహాది ♦ మాన్యరూప, ములఁ జెలంగెనన్న వి తోఁచు ♦ ముగుదలార.
క. ఈతఁడు హితుఁడై బాంధవుఁ, డై తవిలి మెలంగు చుండ ♦ నవనిం బాండు
క్ష్మాతలపతిసుతులకు వి, ఖ్యాతయశస్కులకుఁ గాని ♦ కార్యము గలదే. 250
వ. అని యిట్లు బహువిధ ప్రకారంబులఁ బ్రస్తుతించుచుఁ బురంధ్రీరత్నంబులు దనపైఁ జల్లులాజాక్షతపుష్పాదిశోభనద్రవ్యంబుల కానందించుచు మందగమనం బవధరించి మందరధరుం డల్లనల్ల రాజమందిరద్వారంబు సొచ్చి యచ్చట రథావతరణంబు గావించి క్రమంబున మూఁడుకక్ష్యాంతరంబు లతిక్రమించి నానావిధప్రాసాదోపశోభితంబును బాండురప్రభాభాసమానంబును నవరత్ననిర్మితంబు నగుధృతరాష్ట్రునిమందిరంబు సకుం దఱియ నరుగుటయు నలెం డంతకుమున్న తన్నుం జేరవచ్చిన భీష్మద్రోణకృపసోమదత్తబాహ్లికాదులతో బలరామానుజుం డెదురేగి తోడితెచ్చి యాసనవిన్యాసనాదు లొసంగినం గొని ప్రీతుండై పీతాంబరుం డెల్లవారిం బ్రణామపురస్సరకుశలప్రశ్నంబులం బ్రసన్నులం జేసి యొసంగినమంగళాశీర్వాదాదులకుం బ్రమోదించి ధృతరాష్ట్రునాసనంబునఁ దన కని తెచ్చియుంచిన కాంచనోన్నతాసనంబున నాసీనుం డయ్యె నయ్యెడ నెల్లవారలుం దమతమస్థానంబు లలంకరించి రంతఁ బురోహితులు రాజానుమతంబున నర్ఘ్యపాద్యాద్యుచితోపచారాదిచితులం గావించి రనంతరంబ.
ఉ. పూజితుఁడై రమాధవుఁ డ♦పూర్వవిలాసవికాసహాసవి
భ్రాజితపూజితాస్యుఁ డయి ♦ రాజకుమారుల నెల్ల మేలముల్
రాజిల గారవించి తన♦రాకకు రాకకు లోకమట్టు లెం
తేఁ జనురాజలోకమును ♦ దే జెసఁగం బచరించి పల్కుచున్. 252

శ్రీకృష్ణుండు విదురునిగృహంబున కరిగి కుంతిం దర్శించుట.

క. సమయోచిత సంభాషణ, మమరన్ గురురాజుప్రీతి ♦ కై తదనుజ్ఞన్
సమయమునుఁ గాంచి వీడ్కొని, విమలమతిం జనియె విదురు♦విడిదకు నంతన్. 253

వ. విదురుండును వడివడిం గడచి చని మంగళోపచారంబులతో సప్రణయంబుగా నంబు
జాక్షు నెదుర్కొని తనగృహంబునకుం దోడ్కొనిచని యథావిధిసపర్యలం గావించి
భయభక్తివినయవినమితోత్తమాంగుండై సాష్టాంగదండప్రణామం బాచరించి
విరించిజనకుం గాంచి యి ట్లనియె. 254

ఆ. పుష్కరాక్ష నీదు ♦ మూర్తిదర్శనమున, నెట్టిప్రీతి నాకుఁ ♦ బుట్టియుండె
నో వచింప నేల ♦ నీ వీనమస్తభూ,తాంతరాత్మ వెఱుఁగ ♦ నట్టిఁ దగుదె. 255

వ. అని విన్నవించి పాండవులు కుశలం బున్నవారె యని యడిగినం బన్నగశయనుండు
వారివృత్తాంతం బంతయు సవిస్తరంబుగ నెఱింగించి వెనుక వానితోడం గూడి
తనమేనయత్త యగుపృథాదేవి యున్నచోటి కరుగుటయు నామె తనమేనయల్లు
నల్లంతఁ జెంతం గని లేచి కొన్నియడుగులు వైచి కంఠాశ్లేషంబు చేసి చిరకాలంబు
నకుం జూచినదిగావునం గొమార్లం దలంచుకొని యడలు పుట్టంజిత్తంబునఁ దత్త
ఱించుచు నెలుం గెత్తి యేడ్చుచు బాష్పపూర్ణనయనయుగళయై గాద్గదికంబు
వొడమ ని ట్లనియె. 256

కొడుకులం దడవుకొనుచుఁ గుంతి దుఃఖించుట.

సీ. బుసుతప్రియముచుండి ♦ విదువరు శుశ్రూష, గురుశిక్ష విద్యలం ♦ గొనినవారు
శూరాగ్రగణ్యులు ♦ శుద్ధమనస్కులు, నొంప్పారుఁ బాయక ♦ యుండువారు
సర్వసమ్మతులు వి♦శాలవక్షులు సుహృ,త్ప్రియు లని విఖ్యాతిఁ ♦ దేలువారు
సత్కార్యనిరతులు ♦ సత్యవాదులు వినీ,తక్రోధు లనుపేరఁ ♦ దనరువారు
తే. నాకుమారులు వారు లో♦కైకవినుతు, లయ్యు వైరులనికృతి రా♦జ్యంబు విడిచి
కన్నతల్లినిఁ బాసి సౌ♦ఖ్యంబు వీఁగి, యేగి రక్కట వనభూమి ♦ కేమి యందు. 257

ఉ. కంటికి మంటి కేక మయి ♦ కాలువ లయ్యెసుధార గట్ట నే
వెంటన మాన కేడ్చుచు స♦విత్రిని న న్నిటఁ బెట్టి పోవ వె
న్వెంటన వారి నంటి చనె ♦ వీడి మనం బిఁకఁ గట్టు నైననే
నొంటరి నుంటి నిట్టివెత ♦ లొందఁగ నెవ్వరు చేని యుందు రే. 258

ఆ. కాలధర్మమునను ♦ గడతేఱఁగాఁ దండ్రి, పందుబిడ్డ లిట్లు వాసి ♦ తల్లి
నిపుడు తల్లిదండ్రు ♦ లిద్దఱు లేనివా, రగుచు నెట్లు వడిరొ ♦ యెఱుఁగఁ దండ్రి.

శా. ప్రాసాదాగ్రములందు రేల్ మృదులత♦ల్పంబుందు నిద్రించి సం
తోసం బేర్పడ మాగధస్తుతిరుతిః ♦ దుంగేభగంధర్వభే
రీసంరావమున న్నిరంతరమునుః ♦ రేపాడి మేల్కాంతు ర
య్యా సింహాదులబొబ్బ మేలుకొనసై ♦ యున్నారొకో నానుతుల్. 260

తే. బ్రాహ్మణస్వస్తిపుణ్యాహ♦వాచనములఁ, బ్రాహ్మశాలములం దెప్డుఁ ♦ బరఁగువారు
కుక్కలును నక్కలును గూడి ♦ కూయ వినఁగ, నుండిరే ఘోరవనముల♦నోము రారి.
వ. అని మఱియును. 263
సీ. శ్రీమంతుఁడుఁ సత్య♦ధృతియును దాంతుండు, శాంతుండు సజ్జన♦సన్నుతుండు
విశ్వజ్ఞుఁడుఁ శీల♦వృత్తసంపన్నుఁ డ,జాతశత్రుఁడు సర్వ♦సమ్మతుండు
త్యక్తకామద్వేషుఁ ♦ డాత్తభూతదయుండు, మతిమంతుఁ డమలధ♦ర్మజ్ఞమూర్తి
కురుకులశ్రేష్ఠుండు ♦ గుణనిధానము శ్రుత,వృత్తాధికుఁడు సాధు♦వృద్ధసేవి
తే. యంబరీషమాంధాతృయ♦యాతినహుష,భరతశిబిదిలీపాదిపూ♦ర్వప్రసిద్ధ
రాజతల్లజులం బోలి♦క్రాలువాఁడు, ధర్మసుతుఁ డిప్పు డెట్లుండెఁ ♦ దండ్రి చెపుమ.
మ. సకలక్షత్రియలోక మెన్నఁ గలఁడ ♦ శౌర్యం బవార్యంబుగా
బకకిమ్మీరహిడింబకీచకముఖ♦ప్రత్యర్థులం బట్టి బా
హుకళాకౌశల మేర్పడం దునిమి కో♦పోద్వేగవేగాదులం
బ్రకటింపం బడి భ్రాతృశాసనమునన్ ♦ వర్తించువాఁ డల్పుఁడే. 264
తే. అరయ నాగాయుతప్రాణుఁ ♦ డైనభీముఁ, డనిలవేగుఁ డింద్రపరాక్ర♦మాంచితుండు
రుద్రకోపుఁడు శాంతుఁడై ♦ మాద్రిమీఱి,యెట్టు లుండెనొ నా కాన♦తీవె కృష్ణ.
సీ. వేయిచేతులు గల్గి ♦ వెలసినకార్తవీ,ర్యార్జును♦ నెదిరింప ♦ నైనవాఁడు
బడి నొక్కతూఁకునఁ ♦ బడఁగ నేనూఱమ్ము, లేయుకైవడి గల్గి ♦ యెసఁగువాఁడు
వేయిచేతులవాని♦ వెలుఁగుర కైనవచ్చు,నచ్చంపుఁ దేజున ♦ నలరువాఁడు
దమమునఁ శమమునఁ ♦ దబిసిరాయల కెత్తు,వచ్చు సత్యంబున ♦ వఱలువాఁడు
తే. *క్షమను భూదేవిఁ బురుడించి ♦ శౌర్యమునను
వాసవుం కైన యయి రాజ♦వరుల గెలిచి
కురుకులంబునకు న్వన్నె ♦ గూర్చి వాసిఁ
గన్ననీభ్రాత విజయుఁ డె ♦ట్లున్నవాఁడు. 266
చ. దయ గలవాఁడు ధార్మికుఁడు ♦ తత్త్వవిదుం డఖిలాస్త్రశస్త్రవి
చ్చయనుతుఁ డూర్జితుం డఖిల♦సమ్మతుఁ డిమ్మహి నాకు నెంతయుఁ
బ్రియమున కైనవాఁడు మృదు♦విగ్రహుఁ డా సహదేవుఁ డిప్పు డే
నయమున నొప్పుచుండెనొ జ♦నార్దన నాకు నెఱుంగఁ జెప్పవే. 267
మ. సుకుమారుండు కుమారుఁ డూర్జితజన♦స్తోత్రాతిపాత్రుండు శ
స్త్రకలాకోవిదుఁ డన్నదమ్ములబహిః♦ప్రాణంబు నా ప్రీతికిన్

* సంస్కృతభాషయందు బావమఱఁదులకు భ్రాతృసంజ్ఞ కలదు.

సుకృతాస్థానము నాకుఁ గన్నకొడుకు కాంశూరాగ్రగణ్యుండు మా
నకులుం డేమయిపోయె నేమమున నున్నాఁడో కదే మాధవా. 268

ఆ. తెప్ప వ్రాల్చినప్పు • డెప్పుడు నాకన్న, కొడుకు కన్నుఁగవకుఁ • బొడముచుండు
వాని నింక నెన్నఁ • డేని చూచెదుభాగ్య, మున్న దయ్య నాకుఁ • గన్నతండ్రి. 269

క. ఇన్నాళ్లెట్లో కడపితిఁ, గన్నకుమారులను జూడఁ • గా నక యింకన్
గిన్నులఁ గనకుండితి నే, నన్నా నాప్రాణ ముండు • నది కాదు సుమీ. 270

తరళము. కొడుకు లందఱుకన్న మిన్నగఁ • గోడలిం గని కూర్తు స
ప్పడఁతి కాయుమ సద్గుణంబులఁ • బర్వ సర్వవిధంబులన్
గడిమిఁ గాంచినసాధ్వి వృత్తులఁ • కింటె హెచ్చని భర్తలన్
విడక వారలతోడ గో డడ • విన్ భజించిన దక్కటా. 271

ఆ. అగ్నికల్పు లైన • యట్టిపతుల్ గల్గి, పాటు లెన్నియేసి • పడియె నకట
యాజ్ఞసేని నేఁటి • కైన సుఖం బంద, కున్నఁ బుణ్య మంగ • నున్నె జగతి. 272

ఉ. నానుతు లందఱున్ వనము • నం బడుపాటులకన్న వేయిరె
ట్లానతి నాఁడు సభ్య లగు • నందఱుముందఱఁ బడ్డపాటు హె
చ్చై సమకూరి నామనము • నందు నలందురఁ జేయు నక్కటా
యేసమయంబునం దయిన • నెవ్వరు నే నటు లొంద నుందు రే. 273

ఉ. ముందలఁ బట్టి యీడ్చి తమ • ముందఱఁ జందనగంధి నట్లు చే
యం దలకొన్నవానిఁ గని • యందఱు మందులువోలె నుండి రే
మందు ముకుంద దానియెడ • రారసి మావిదురుం డొకండు తా
నందఱ దూఱె వానిఁ గొని • యాడఁ దగుం గద వేయినోళులన్. 274

క. వానిమహత్త్వము శీలము, గానంబడ దెందునేని • కమలాక్ష యొకం
డే నామగౌరవంబున, కైనట్టిఁడు వానిఁ బోలు • నార్యులు గలరే. 275

వ. అని శోకవ్యాకులితాంతరంగయై తమకు దాయాదు లొనరించినయెడరు లెల్ల నను
క్రమంబుగం జెప్పి చెప్పఁ జాలనిజాలిక యయి తండోపతండం బగుకష్టంబు లెల్లం
ద్రవ్వుకొన త్రెవ్వనిదైన్యంబునం బాంచజన్యధరుం జూచి వెండియును. 276

క. ఈకష్టము లోకయెత్తే, నీకష్టులవీట నుండి • యీపదుమూఁడేం
డ్లీకరణి నొంటి నుంటిఁ, వాకొన నొకయెత్త యయ్యె • వారిజనాభా. 277

తే. నాకుమారుల ధృతరాష్ట్రి • నందనులను, నే నొకతెఱంగునం జూచు • దాన నైనఁ
బ్రకృతిదుష్టులు నా కిట్లు • నికృతిఁ జేయు, చున్నవారలిఁ కేమందు • నోముకుంద.

తే. నామనం బిట్టి దగునేని ♦ నలిననాభ, నాదుసత్యంబునం జేసి ♦ నాకొమాళ్లు
నీవు నరులను మను మాడి ♦ కీర్తి మెఱయ, మీవిజయ మేను గని మెత్తు ♦ భావమందు.

ఉ. ఇంతకు వారి నన్నుఁ బని ♦ యేమి దయ న్విడి కన్నతండ్రి న
న్నింతకుఁ గాఁగ భోజునకు ♦ నిచ్చెను బెంప నతం డొసంగ కీ
వంతున వీరియింటి కిడె ♦ వారిజనాభ నిసుంగు నైననాఁ
డంతకు నైతి నేఁ డిచట ♦ నంతకుమున్న మఱియంత కైతిఁ బో. 280

ఆ. బాల్య మాదిగాఁగ ♦ బహుదుఃఖముల కైన, నన్నుఁ బోలువనిత ♦ లున్నవారె
వారిజాక్ష నాదు ♦ బ్రదుకు దుఃఖములకుఁ, గాక యొక్క ఫలము ♦ గలదె చెపుమ. 281

ఉ. విజయుఁడు పుట్టినప్డు పృథి ♦ వీతల మెల్ల జయించి దిక్కులన్
నిజయశ మెక్కఁ జేయుచు స ♦ నిం గురువీరులఁ ద్రుంచి రాజ్యమున్
బ్రజ లలరంగ నొంది తన ♦ భ్రాతలతోడ సుఖించు నంచు న
క్కజముగ నభ్రవాణి వలు ♦ క న్విని రెల్లరు వేటతెల్లఁగన్. 282

క. అప్పలుకు రిత్తపోవున, యెప్పటికే ధర్మ మనున ♦ దెసఁగెసు నేనిన్
జెప్పితి నిర్వాహకుఁడవు, దప్పింపఁగ నేరితరము ♦ దానవవైరీ. 283

తే. నాకు వైధవ్యమును ధన ♦ నాశనంబు, వైరమును గీడు సేయవు ♦ వాసుదేవ
కన్నబిడ్డలఁ బాసి యీ ♦ కరణి నుంట, చావుకన్నను గీడని ♦ చాటుచుంటి. 284

వ. కావున నీ వాధర్మరాజుం జూచినప్పుడు నామాటగా నిట్లు చెప్పు మని మఱియును.

కుంతి తనపుత్రులకుం జెప్పు మని కృష్ణునితోఁ గొన్నిమాటలు చెప్పుట.

ఆ. పరుల నాశ్రయించి ♦ బ్రదుకుట నింద్యము, క్షత్రధర్మ మనికిఁ ♦ గడగు టరయ
ధర్మహీనుఁ డై ఛ ♦ ధరణీశ్వరునిఁ బొందు, నప్రతిష్ఠ దాన ♦ నఘము తనయ. 286

వ. భీమార్జునులతో నిట్లని బోధింపుము. 287

తే. పుత్రులం గాంచు టేటికో ♦ క్షత్రియసతి, దాని కిదె పాత్రకాలము ♦ దారసించె
ధర్మమును విడఁ బాసి ♦ దానికంటెఁ, బ్రాణమును బాయు టైనను ♦ బాడి యనరె.

ఆ. కవలతోడ నిట్లు ♦ తవిలి చెప్పుము విక్రమమున నైన జీవ ♦ నము జనులకు
జీవనంబు గాని ♦ జీవనంబా మఱొం, డవని రాదవుట్టు ♦ వవునయేని. 289

చ. అని మఱియున్ రచించుఁ బవ ♦ నాత్మభవుండును ఫాల్గునుండు న
చ్చెనఁటులమాటలున్ మఱియుఁ ♦ జేసిన చేఁతలు సంస్మరింపరో
యనఁ దగు నట్లు గా కలిగి ♦ నట్టిరయో నలపాండునందనుల్
గొనకొని ముజ్జగంబులను ♦ గూల్పక కాల్పక మిన్న కుందురే. 290

తే. క్షత్రియుం డగువాని కీ॰షండ భావ, మొప్ప దని నీవు తగునట్లు ♦ చెప్పి వారి
మదికి నుత్తేజ మొనరంగ ♦ మాటలాడి, యనికి మొనకట్టఁ జేయు మో॰వనజనాభ.

ఉ.*మాటలు వేయి నేటికి ర॰మాధవ మ మ్మిఁకఁ బాల ముంచినన్
నీటను ముంచినన్ గలవు ♦ నీవ భరం బిది యెల్ల నీవయున్
బాటిలు నీవు రాముఁడును ♦ బంచశరుండును మాకు నేడ్గడల్
మేటులు మిమ్ము నమ్మికొని ♦ మే మిటు లుంటిమి భూమిపై మనన్. 292

క. పుత్రసముఁడ వగునీవున్, బుత్రులు జీవించి యుండఁ ♦ బురుషోత్తమ నే
ధాత్రీస్థలిఁ గష్టములకుఁ, బాత్రిమ నై యిట్టు లుండ ♦ భావ్యమె చెపుమా. 293

వ. అని యనేకవిధంబులం జెప్పి చెప్పి యేడ్చుచున్న మేనయత్త నూరార్చి పురుషో
త్తముం డి ట్లనియె. 294

—•◆ శ్రీకృష్ణుండు కుంతి నూరార్చుట. ◆•—

మత్తకోకిలము. వీరపత్నివి వీరపుత్రివి ♦ వీరవిక్రముఁ డైన మా
శూరసేనునికిం జనించితి ♦ చొచ్చి తిక్కురువంశమున్
ధీరచిత్తవు సద్గుణంబుల♦దీవి వెవ్వరు సాటి నీ
కీరసావలయంబునం దగు♦నీశ్వరేశ్వరి వెన్నఁగన్. 295

ఆ. ప్రాజ్ఞురాల విట్టు ♦ లజ్ఞురాలితెఱంగు, దోఁప నోపరాని♦దుఃఖ మొంది
కుందఁ దగునె యోర్చి ♦ యుందురు సుఖదుఃఖ,ముల కెడంద నిన్నుఁ ♦ బోలువారు.

క. నీ కేను జెప్పవలయునె, లోకచరిత్రంబు లెల్ల ♦ లోఁ దెలిసినవై
కాకుండునె యిఁక మీాఁదన్, మీా కావడు లెల్ల బాయు ♦ మే లంద నగున్. 297

తే. నీకుమారులు సామాన్య♦లోకులట్లు, తుచ్ఛసుఖములఁ గోరరు ♦ స్వచ్ఛ మైన
వీరసుఖమును బొందఁగఁ ♦ గోరుచుండు, రలఁతులం దీరువారె వా ♦ రమలచరిత.298

ఉత్సాహము. సమయ మెల్లఁ గడవ నీఁది ♦ సాధ్వి నీకుమాళ్లు నే
మమున నున్నవారు వారి♦మగువతోడ నిప్డు నీ
కమితభక్తి మ్రొక్కినార ♦ మనుచుఁ జెప్పు మనిరి శ్రీ
ప్రముఖనఁ జూతు వీవు వైభ♦వమున నొప్పవారలన్. 299

వ. అని బహుప్రకారంబుల నాశ్వాసించిన సంతసించుచుం గుంతి మఱియు ని ట్లనియె.

చ.‡ఎఱుఁగుదు నీవ ప్రభావ ముఖ♦లేశ్వర నీనుడి తప్ప దెప్పుడున్
నెఱివముఁ బొంచుపుత్రులకు ♦ నెయ్యము వియ్యముఁ గూర్చుచుట్టమున్

* పంచశరుండు = ప్రద్యుమ్నుఁడు. ‡ నెఱివము = సిద్ధించు.

*గఱువుగురుండు గోర్కులిడఁ • గల్గినదైవము నీవ కావునన్
దుఱఁగలి గాఁగ నీమదిఁ • దోఁచినరీతిని జేయు మీయెడన్. 301

క. నీవే బ్రహ్మము నీయందే వెలయుఁ బ్రపంచ మెల్ల • దీనశరణ్యా
నీవాక్యము వేదం బగుఁ, గావున నే నూఱడిల్లఁ • గల నిఁకమీఁదన్. 302

వ. అనిన నాఁగాత మని జనార్దనుం డద్దేవి నామంత్రింబు చేసి ప్రదక్షిణనమస్కారంబు లర్పించి కదలి కతిపయపరివారపరివృతుండై పోయి నానాలంకారాలంకృతంబును బురందరగృహోపమంబు నగుదుర్యోధనునినగరు సొచ్చి మూఁడుకక్ష్యాంతరంబులు దాఁటి పరమశ్రీవిలసితంబును బర్వతోపమంబును నగుతదీయప్రాసాదరాజం బధిరోహించుటయు నట రాజసహస్రపరివృతుండై కొలువుదీరి యున్నసుయోధనుం డల్లంతదవ్వులం గని లేచి ప్రత్యుత్థానంబు చేసి తోడితెచ్చి జాంబూనదమయోన్నతాసనంబున నాసీనుం గావించి పూజించె నంతఁ గృష్ణుండు వారి నెల్లం గూరుచుండ నియోగించి సమయోచితసంభాషణంబులం బ్రొద్దుపుచ్చుచుండ గాంధారేయాగ్రజుండు గదాగ్రజుం గాంచి నేఁడు నామందిరంబున విందారగింపవలయు నని నిమంత్రించిన నతండు దాని కభినందింపమిం దెలివిసం దెలిసి యభ్యర్ణంబున నున్నకర్ణున కయ్యర్థం బెఱింగించి మరల మాధవుం దిలకించి మృదుపూర్వంబును శఠోదర్కంబు గా నిట్లనియె. 303

శ్రీకృష్ణుండు దుర్యోధనునింటి కరుగుట.

మ. ప్రియబంధుండవు ధార్తరాష్ట్రులకు నీ • ప్రేమించు మాతండ్రి నీ
నయము న్మెత్తురు నీకుఁ గా నిపుడు విన్నాణంబునన్ భక్ష్యభో
జ్యయుతాన్నంబులు గూర్చి యుంచితిమి నీ • వవ్వానిఁ గైకో విదే
మయ వారి న్మము నొక్కచక్కిఁ గని సాహాయ్యంబు గావింపవే. 304

క. ఈగతిఁ గావించుట కేదేఁ గలదే కారణంబు • తేటపడంగా
లోఁగక చెప్పుము నావుడు, గోవిందుఁడు వానికేలు • గొని యిట్లనియెన్. 305

క. వచ్చినకార్యం బైనన్, ముచ్చటపడి కుడువవచ్చు • మునుమున్ గుడువన్
వచ్చిన దూతల కవ్వల, నిచ్చిన నీపూజఁ గొందు • నే ననునంతన్. 306

మ. ధృతరాష్ట్రాత్మజుఁ డిట్లు వల్కెమధువై • రీ లెస్స మాటాడవీ
వతిథిత్వంబును గొంటి కావునను గా • ర్యం బైనఁ గాకున్న నా
తతభక్తిన్ భజియించు టొప్పు నని పా • ద్యం బిచ్చి పూజింప నెం
చితి దానిం గొన వంటి వి ట్లనుట శ్రే • యంబె నీ కచ్యుతా. 307

* దుఱఁగలి = ప్రకాశము.

క. నీకు న్నాకును వైరము, పోకంతయు నైన లేదు ◆ పురుషోత్తమ నీ
వీకరణి నానతిచ్చుట, కేకతమున్ దోఁప దిట్టు ◆ లేటికి నాడన్. 808

వ. అనిన మందస్మితంబు చేసి గోవిందుం డమాత్యసహితుం డైన దుర్యోధనుం
దిలకించి యి ట్లనియె. 809

తే. కామమున లోభమున నర్థ◆కారణమున, ద్వేషమున సంభ్రమంబున ◆ రోషమునను
ధర్మముం బెడఁబాసి య◆ధర్మమునకు, నునికిప ట్టయి ప్రవర్తింప ◆ నొప్ప దెవఁడు. 810

ఉ. ప్రేముడి నాదరించి తగఁ ◆ బెట్టినయన్న మొకింత లేమిడిన్
దీమన మేద డెప్పరపుఁ◆డెప్పర మైనను డిడ్డయున్న మొం
డేమతినే భుజింప నగు ◆ నీవు ప్రియుండవు కావు మాకెనన్
లేమిడి లేదు మా కిచట ◆ లియ్యము కాదు మనంబు లిండికిన్. 811

చ. పగతుఁడ వీవు పాండవులు ◆ ప్రాణసమానులు నాకు వారిలోఁ
దెగనిపగన్ వహించితివి ◆ డెప్పరముల్ దగిలించి ధర్మమున్
దెగడితి న్యాయ మన్ననుడి ◆ నీదెన నున్న కిరాతధర్మమున్
దగిలితి విట్టినీగృహము◆నన్ మముబోంట్లు భుజింప నొప్పునే. 812

మ. *గుణసంపన్నులు పాండవేయు లని నీ◆కుం దోఁప దాధర్మర
క్షణలగ్నాత్ముల నీవు పుట్టినమొదల్ ◆ గా నిట్లు కష్టంబునం
దణుమాత్రంబును గొంక కుంచితివి స◆ర్వానర్థమూలంబ వీ
వ¹ణిపాతంబులు నీమ్ముదూత్తలును జె◆ప్పంబోకు మే నెగ్గుదున్. 813

శా. ఏకత్వంబును బొంది పాండవులు నే◆నే యాటఁ దచ్ఛాత్రవుల్
నాకున్ శాత్రవు లమ్మహాత్ముల ప్రియుల్ ◆ నాకున్ బ్రియుల్ గావునన్
నీకంబెం బరుఁ డొక్కరుండు నఁటె యీ◆నిర్మాణమం దెందునే
నీకున్ లాఁతిని నే ననన్ వలయునే ◆ నీచిత్త మూహింపదే. 814

క. కామక్రోధవశంబున, నైమనమున నెఱుక లేని◆యట్టిం డగుచున్
సామాన్యబుద్ధి గుణవ,ద్గ్రామణులం గలఁచువాఁడు ◆ దగు నధముఁ డనన్. 815

తే. సుగుణవంతుల జ్ఞాతులఁ ◆ జూచి యోర్వ, లేనివాఁ డింతనే చచ్చు ◆ మానసమునఁ
బ్రియులు గాకున్నవారినిఁ◆బ్రేమఁ జూచు, వాఁడు చిరకీర్తి యై యొప్పు◆వసుధయందు.

క. పగతురయింటం గుడుచుట, పగతురకుం బెట్టు టుచిత◆పద్ధతి గా దేఁ
బగతుఁడను మీకు దుష్టం, బగుమీకూ డారగింప ◆ ననుమతి సేయన్. 817

---

¹ ప్రణిపాతము=అభివాదనము.

శ్రీకృష్ణుండు విదురునింటికిఁ జని భుజించుట.

క. ఒకవిదురునియన్నము నే, నకలంకము సావడంగ ♦ నగు ననుచుఁ గా నం
దకపాణి వాని వీడ్కొని, సుకలుం డగువిదురునింటఁ ♦ జొరఁ బాఱఁ జనెన్. 318

వ. అంత శాంతనవభారద్వాజకృపబాహ్లికాదు లనుసరించి చని విదురగృహంబున విశ్రమించినవాసుదేవుం గని దేవా మేము మామాయిండ్లకడ దేవర నర్చింప నానావిధాన్నంబు లాయితంబు గావించుకొని సీరాక కెదురుసూచు చున్నవార మని విన్నవించిన నతం డందఱ నన్నిచందంబుల నానందసాగరంబునం దోలలాడం జేసి మీయుచ్చునర్చాపచితులు నాకు వచ్చె మీరు విచ్చేయుం డని వారి నంపి పుచ్చి వారును వాని నామంత్రణంబు సేసి నిజనివాసంబులకు నిర్గమించి రనంతరంబ విదురుండు తనసదనంబున సర్వలోకపూజార్హుం డైన దాశార్హునకు మజ్జనాద్యుపచారంబు లాచరించి యనేకవిధాన్నపానంబులు నివేదించిన నతం డన్నియుం బరిగ్రహించి మించి సవేద్యు వేదవిప్రుల రావించి ముందఱ నాని కందఱకును వస్త్రసోపేతంబుగా మృష్టాన్నంబు వెట్టించి రెట్టించిన దక్షిణం బర్పించి సత్కరించి పిమ్మటం దాను మరుద్గణపరివృతుం డగుమరుత్పతిచందంబునుం బోలె సకలపరివారపరివృతుండై విదురదత్తంబులును శుచితోల్లసితంబులును గుణవంతంబులు నగుచతుర్విధాన్నంబు లారగించి విశ్రమించె నంత దినాంతం బగుటయు మృదులశయ్యాతలంబున నొయ్యారంబుగం బండుకొనియున్న పుండరీకాక్షు నిరీక్షించి విదురుండు వినయవినమితోత్తమాంగుండై యి ట్లని విన్నవించె. 319

విదురుండు కృష్ణునితో సంభాషించుట.

క. భవదాగమనము సఫలం, బవునది కా దనుచుఁ దలఁతు ♦ నభిమానఘనుం
డవమతి సేయుం జూచెడుఁ, దవువారలనేని నీమతంబునఁ జనునే. 320

సీ. అర్థధర్మాతిగుం ♦ డనృతప్రియుఁడు మందబుద్ధి మానఘనుండు ♦ మూర్ఖమాని
ఖలుఁడు కృతఘ్నుఁ డాగ్రహసమావిష్టుఁడు, నీతిబాహ్యుఁ డధర్మనిరతుఁ డలఁతి
యకృతనిశ్చయుఁడు కామానుసారి దురాత్ముఁ, డింద్రియవశగుఁడు ♦ హీనచరితుఁ
డకృతమనీషుఁడు ♦ నిష్కృతివిహీనుఁడు మిత్రవిద్వేషి మర్షణవిశ్రుతుండు

తే. మఱియు బహువిధదోషసమన్వితుండు, ధార్తరాష్ట్రుఁడు నీమాట ♦ తనకు శ్రేయ
మైన విని యట్లు నడచునట్టివాఁడు, కాఁడు కావున నీపాటె ట్లగుం ♦ గార్య మనఘ.

వ. మఱియు దురభిమానఘనుండు దగుదుర్యోధనుండు తనకు భీష్మద్రోణకృపాశ్వత్థామజయద్రథాదియోధాగ్రగణ్యులపెనుఁబ్రాపును దేశదేశాగతమహారాజలోకసాహాయ్యంబునుం గల దని గర్వించుటయె కాక కర్ణుం డొక్కరుండు పాండవుల నుక్క

డంచి నిజమనోరథంబు నెఱవేర్చు నని నిశ్చయించుకొని యున్నవాఁ డిపుడు నిన్ను మన్నించి సంధి గావించుకొనం దలంచినవాఁడు కాఁడు నీ విట వత్తు వని వినిన యప్పుడ తానుం దనపరివారంబును బాండవుల కేమియు నీక యి మ్మనుసమ్మర రాతితో నెక్కసక్కెంబు లాడి వుత్త మని తమలోఁ దారు నిశ్చయించుకొని యున్న వారు వారికడ నీసంధివచనంబులు చెవిటివానికడ శంఖం బూఁదినట్లు నిరర్థకంబు లగు నిర్మర్యాదు లగువారియొద్ద నీప్రసంగము మాలపల్లెలోని వేదఘోషముం బలె నగు నింతియ కాక దిగ్విజయంబునాఁ డర్జునుచే నోటువడినరాజు లెల్లరును వీరికి బాసట యై ప్రాణంబు లర్పింప నైన నున్నవారు కాన విజయంబు తమక యగు ననియుఁ దాము నిష్కంటకంబుగా రాజ్యం బేలువార మనియు నువ్విళ్లూరుచున్న వారు వారు క్రూరులు వారితలంపులు క్రూరంబులై యుండుం గావున నీ వాశత్రు మధ్యంబునకుం బోయి ప్రసంగించుట పొసంగియుండ దని నామనంబు శంకించుచు న్నది నీవు మహానుభావుండవు దేవదానవాదు లైన ని న్నెదిరింప నోవరు నీబుద్ధిప్ర భావపౌరుషాదు లే నెఱుంగనివి కా వైన నీ వందుఁ బోవలదు నాకుఁ బాండవుల యందును నీయందును గలభక్తిసౌహార్దబహుమానాదులం జేసి యిట్లు చెప్పుచుంటి సర్వదేహాంతర్యామి వగునీవు నాచిత్తం బెఱుంగకుండ వని సాహసించితి నని చెప్పిన విని శ్రీకృష్ణుం డతని దిక్కు మొగంబై సగౌరవంబుగా ని ట్లనియె. 322

శ్రీకృష్ణుండు విదురునితోఁ బ్రసంగించుట.

ఆ. ప్రాజ్ఞుఁ డెట్లు చెప్పు • పండితుం డెట్టులు, పలుకు నుహృదుఁ డెట్లు • తెలియఁ జేయుఁ
దల్లిదండ్రు లెట్లు • తవిలి బోధింతు ర, ట్లీవు చెప్పనట్టి • దెల్ల హితము. 323

తే. నిజము ధర్మార్థయుక్తము•నీదువచన, మెఱుఁగుదు సుయోధనుని రాజు•లెల్ల నిపుడు
వైరమున వచ్చి వానిని•జేరుటయును, గర్వి యగువాఁడు నామాట•కాద యనును.

వ. అయిన నారాకకుఁ గారణంబు సెప్పెద నవహితుండవై విను మని మఱియును.

తే. సాశ్వరథకుంజరంబుగ • నఖిలజగతి, ఘోరమృత్యుముఖంబునఁ • గూలునవ్వ
దుద్ధరింపఁ బ్రయత్నము • బుద్ధిమంతుఁ, డైనవాఁడు పొనర్పంగ • నగును గాదె.

తే. కార్య మైనను గాకున్నఁ • గాని నరుఁడు, మంచిచెడ్డలు సేయంగ • నెంచినంతఁ
దత్ఫలము నొందఁ గలఁ డని • ధర్మవిదులు, పలుకుదురు గాన వచ్చితిఁ • దలఁచి యిట్లు.

ఉ. చుట్టములందు వైర మది • సూరెలవారికిఁ జేరఁ బాఱుచో
నట్టియెడన్ సమర్థుఁ డగు•నట్టిఁడు దాని నడంచుయత్నముల్
బట్టి యొనర్ప నౌ ననుచుఁ • బల్కుదు రందున నింద నందునన్
బుట్టినవైరముం దొలఁగి • పోవఁ బ్రయత్నము సేయ నెంచితిన్. 328

ఉ. పొందు పొసంగఁ జేయుటకుఁ ♦ బూనిననాఁడె వీండు రేని యిం
దందును సౌఖ్య మందుటకు ♦ నయ్యెడు నందున నేను బుణ్యముం
గందును లేకయుండిన జ♦గంబున నీధృతరాష్ట్రనందనుల్
పొందుగ రాజ్య మేలఁగల♦పోఁడిమి నెసంగ రటంచు నెంచెదన్. 329

తే. నేను మాధ్యస్థమును బూని ♦ వీనికడకు, రాయబారము నడపంగ ♦ రాక యున్నఁ
జాలి తా నుండి కృష్ణుఁడు ♦ సంధిసేయఁ, బోఁడయ్యె నటందు రీ♦భూమిజనులు.

వ. అట్టినిందం దొలంగించుకొనుటట్టిదియు నిందు నాకు సిద్ధించు శుద్ధమనస్కుం డగు
ధర్మజునిమతంబు నిట్టిదియు కావున నే నిట వచ్చితి నాసంధివచనంబు వీరికి నచ్చక
నాపైఁ గోపించి కానిపనులకుం గడంగుదు రేని నాముందు నిలుచువా రిందు మం
దున కైనం గానరా రని యెఱుంగు మనిన విని విదురుండు వివేకవనుండు గావున
నట్లగుం గాక యని వాని నామంత్రణంబు చేసి నిజశయనతలంబునకు నిర్గమించె
నంత ననంతశయనుండు నాహంసతూలికాతల్పంబున శయనించి సుఖనిద్రం గాంచె
నని చెప్పుటయును. 331

క. అని చెప్పిన విని శౌనక,మునిముఖ్యులు సూతుఁ జూచి ♦ మురహరు డంతం
బొనరించినఘనకార్యము, విన నిష్టము మాకుఁ దెలుప ♦ వే సూతసుతా. 332

వ. అని యడుగుటయును. 333

ఆశ్వాసాంతము.

మ. భగవంతుండవు నీకటాక్షమునకుం ♦ బాత్రుండ నే నన్నిటన్
దగ నీసేవ యొనర్చువందులకు నా♦దైవంబ వై వీడిపో
వఁగ నుంకించుప్రాణవాయువుల ని♦ల్వం బెట్టె నాపట్టిఁ గా
చి కటాక్షించితి విట్టిసిన్ మఱతునే ♦ చిత్తంబునం దీశ్వరా. 334




శ్రీ

బాలాత్రిపురసుందర్యై నమః.

శ్రీకృష్ణభారతము

ఉద్యోగపర్వము—పంచమాశ్వాసము.

—— ౦ ——



కరుఁడై సచరాచర
లోకంబుల నెల్లఁ బ్రోచు • లోకేశుఁడు సు
శ్లోకుని ముక్తిలపురీ
శ్రీకలితుని జంద్రమౌళిఁ • జేకొని ప్రోతున్. 1

వ. అక్కథకుండు శౌనకాదిమహామునుల కిట్లనియె నట్లు సుఖనిద్రం గాంచినకాంచనాంబరధరుండు మఱునాఁ డరుణోదయంబున వేణువీణాదిమంగళవాదిత్రంబులవలనను వందిమాగధగానంబులవలనను మేలుకాంచి కాల్యకరణీయంబులం దీర్చి జపహోమసూర్యోపస్థానాదులం గావించి భూసురోత్తముల కుత్తమగోహిరణ్యరత్నాదు లొసంగి పూజించుచుండె నాసమయంబున సుయోధనుండు సౌబలసమేతుండై వచ్చి కురుముఖ్యుండు భీష్మముఖ్యులతోడం గూడి కొలువుదీరి నీరాక కెదురుసూచుచున్నవాఁ డని విన్నవించినం బాంచజన్యధరుండు వారి నాదరంబునం దిలకించి నేనిదె వచ్చుచుంటి ననుచుండ దారుకుండు తేరాయితంబుచేసి తెచ్చినం గని తాను పీతాంబరకౌస్తుభాద్యలంకారాలంకృతుండై యగ్నిహోత్రునకును బ్రాహ్మణోత్తములకును బ్రదక్షిణనమస్కారంబు లాచరించి గరుడకేతనవిరాజితంబును రత్నరాజివిభూషితంబును నగునిజరథం బధిష్ఠించి కురుజనపరివేష్టితుండును వృష్ణిజనపరిరక్షితుండును నై కదలె నప్పుడు. 2

శ్రీకృష్ణుండు ధృతరాష్ట్రునికొలువుకూటంబున కరుగుట.

సీ. దాశార్హు ననుమతి • ధర్మవిదుం డైన, విదురుండు వారివెన్క • వేడ్క నిలిచె
శకునిసుయోధను • లొకరథంబున నెక్కి, వనజనాభునిరథం • బనుసరించి
రచ్యుతునిపిఱుంద • నాసన్నముగఁ గృత, వర్మసాత్యకులతే • ర్వాఱుచుండె
వృష్ణిభోజాంధక • వీరులు రథగజా, శ్వములతో వారి నంటి • చనిరి వెంటఁ

తే. ప్రాసకుంతాసితోమర • పరశుపాణు, లైనవీరభటుల్ కూడి • వేసవేలు
మాధవుని తేరిముందఱఁ • గ్రోధరసము, కనుల నొల్కుచు నడచిరి • గండుమిగిలి. 3

వ. మఱియు నేనూఱు గజంబులు వేయి రథంబులును వేసవేలు గుఱ్ఱంబులును నగరవీథిం జనుదాఁ బూర్వాపర్వగతి ననుసరించె నట్టిసంకులసమయంబునం దెగసిన పరాగంబు మాతంగమదధారాసిక్తంబై రాజమార్గం బలంకరించె శంఖభేర్యాదినినాదంబులతో ఛత్రచామరాదిరాజోపచారంబులు విరాజమానంబు లయ్యె నిట్లతివైభవంబునం దరలునప్పు డప్పురంబునం గలవా రెల్లరు నెల్లవోటులనుండి చూచుచుం దోఁచిన ట్లెల్లఁ బ్రస్తుతించి రమ్మధురాలాపంబు లాలించి సంతసించి సాదరంబుగ వారిం గటాక్షించి మందగమనం బవధరించి మందరధరుండు పుణ్యవర్తివైభవోపేతుండై సభాభవనంబున కించిద్దూరంబునం జేరుటయుఁ దదాగమనాభిజ్ఞానంబుగ నైనవీణాదినినాదంబునం దెలిసి సభాసదు లెల్లరు నల్లంతదవ్వుల నెదుర్కొని రంత రమాకాంతుం డట రథావతరణంబు చేసి వినుతసాత్యకియుగళంబై యుండ లోనం గర్ణదుర్యోధను లగ్రభాగంబున నడుమం దోలంగ కృతవర్మాదియాదవులు వెన్నంటి నడువం గదలి సుధర్మోపమంబై రమణీయంబైన కురురాజసభాభవనంబునకుం దఱియ నరిగె నప్పుడు భీష్మద్రోణాదు లాధృతరాష్ట్రుం బురస్కరించుకొని పురుషోత్తమునకుఁ బ్రత్యుత్థానంబు చేసి తోడి తెచ్చి కనకమయాసనంబున నాసీనుఁ గావించి పూజించి రంత. 4

క. పూజితుఁడై భద్రాసన, రాజితుఁడై శార్ఙ్గపాణి • రాజుల కెల్లం
దేజ మెసంగించుచు న,వ్యాజకృపం దేల్చుచుండె • నానసమయమునన్. 5

ఆ. అంతరాళమందు • నట సమాగతులైన, దేవమునులఁ గాంచి • దేవదేవుఁ
డాపగాతనూజు • నరసి వారె మునీంద్రు, లేగుదెంచుచుండి • రిలకుఁ గంటె. 6

క. వారలు రాజుల నెల్లన్, గారవ మారంగఁ జూడఁ • గా నిచ్చోటికిం
గోరికమెయిఁ జనుదెంచిరి, వారల కాసనము లిచ్చి • వలయుం గొలువన్. 7

క. దేవర్షులఁ బూజింపక, యేవారుం గూరుచుండ • రిపు డొప్ప దనన్
దేవనదీసూనుఁడు ముని, దేవేంద్రుల నెదుటఁ గాంచి • తేరినభక్తిన్. 8

వ. సంభ్రమించి లేచి సభాద్వారంబుకడకుం జని వారి నెల్లం దోడ్కొనివచ్చి కాంచనమణిమయచిత్రాసనంబులం గూరుచుండంబెట్టి పూజించె నంతఁ గసాంతకుండును దక్కిన రాజలోకంబునుం గూరుచుండి రయ్యవసరంబున. 9

సీ. హరిచెంత రాజరా • జానుజుం డిడినగ, ద్దియమీఁద సాత్యకి • తేజరిల్లె
నట వివింశతిదత్త • మగుపీఠమున ముద, మారంగఁ గృతవర్మ • గూరుచుండెఁ

గర్ణదుర్యోధనుల్ ♦ కమలాయతాక్షుని, చెంత నేకాసనా♦సీను లైరి
యిష్టమిత్రాదులు ♦ వేష్టింప గాంధార,విభుఁ డొక్కచో నుప♦విష్టుఁ డయ్యె
తే. విదురుఁ డావాసుదేవుని♦వెనుకచక్కి, వానివీరముపైఁ జేయి ♦ వైచి కూరు
చుండె నొకపీఁటమీఁదఁ గు♦రూద్వహులును, గూరుచుండిరి యందందుఁ♦గోర్కిఁ దీఱ.

వ. తదనంతరంబ. 11

క. అతసీసుమసమదేహ,ద్యుతు లెల్లెడ వెల్లివిరియ ♦ ద్యుమణి యను మహో
న్నతిఁ దగెఁ బీతాంబరుఁ డా,శ్రితజనులకు నింపు సొంపు♦చెల్వం బొప్పన్. 12

తరళము. కొలువుకూటమునందుఁ బొందయి ♦ కూరుచుండినదండివా
రలమనోహరమూర్తిచెల్వము ♦ నారఁ గ్రోలిరి కన్నుఁగ
మ్ముల నొగిం దనుపార వేల్పుల♦బువ్వఁ గ్రోలినలీలమై
వెలసి యక్కొలు వప్పు డొప్పెను ♦ వింజ మూఁకినట్టు లై. 13

వ. ఇట్లు నిశ్శబ్దంబై యున్నసమయంబున. 14

ఆ. రాజు లెల్ల వినఁగ ♦ రాజీవనేత్రుండు, కాలమేఘగర్జ♦కరణిఁ గ్రాలు
నులివు కలయఁ బర్వఁ ♦ జలుపుచు ధృతరాష్ట్ర,మనుజవిభునిఁ జూచి ♦ యనియె నిట్లు.

శ్రీకృష్ణుండు ధృతరాష్ట్రునితోఁ దనవచ్చినకార్యంబు నివేదించుట.

ఉ. భూవర వారు వీరు పొర ♦ పొచ్చెము లేకెదఁ బొంది యుంటకున్
భావముచేసి సంధి సలు♦పం జనుదెంచితి నిన్ను వేఁడికో
నీవు సమస్తముం దెలియ ♦ నేర్చినవాఁడవు నీకుఁ దెల్పఁగా
నేవియు నెంచునుం గలుగ ♦ వేమని నీకు వచింతు ధర్మముల్. 16

మ. శ్రుతముల్ వృత్తము నానృశంస్యమును గా♦రుణ్యంబు సత్యంబు స
న్నతశీలంబును నార్జవంబు క్షమయున్ ♦ శుద్ధస్వభావంబు ను
న్నతవిఖ్యాతియుఁ గల్గి వంశములలో♦నం బేర్మికై యున్నభా
రతవంశం బిటు నీనిమిత్తమునఁ జే♦ర్మానంగ నా టొప్పనే. 17

తే. నీవు శాసించువాఁడవు ♦ నిఖలకలుష,ములను నీపుత్రు లిట్లు క్రూ♦రులవిధమున
ధర్మమర్మము వెనుఁబెట్టి ♦ దైత్యవృత్తిఁ, దవిలి యుండ నుపేక్షింపఁ ♦ దగునె నీకు.

చ. వినుము నరేంద్ర లోభగుణ♦విశ్రుతులై భవదీయనందనుల్
మనమునఁ దారతమ్య మను♦మాట యెఱుఁగక శిష్టులైనవా
రినిఁ దెగనాడి బంధువుల ♦ రిత్తగలంచి వివేకశూన్యతం
గొని కులనాశనం బగుట♦కుం దలపోయుచు నుండి రారయన్. 19

క. కొడుకులకు బుద్ధి సెప్పక, యొడ నొప్పరికించుచుంటి ♦ వే నీకమ్మీఁదన్
బుడమికి నెల్లం జే టగు, నెడ రగు డెంచెదిని నిక్క ♦ మిది పృథివీశా. 20

ఉ. ఈ వొకయింత యెంచితివ ♦ యేని శమం బగు పొంతపాటి యో
భూవర భార మంతయును ♦ బోవఁగ నీతల నిల్చియుండె నీ
పీవరకౌరవాన్వయము ♦ నేలఁ దలంచితివేని పుత్త్రులం
బోవఁగనీకు మొంచుగతిఁ ♦ బ్రోవఁగఁ జూచుము పాండవేయులన్. 21

క. నీమాటకు నెదురాడఁగ, నేమెయిఁ దలపోయ రెవరు ♦ నేని శమంబే
నీమది కైనం బుత్త్రుల, కే మేమి వచింతొ నిల్పు ♦ మెల్లకులంబున్. 22

తే. కౌరవులుఁ బాండవులు లోనఁ ♦ గలఁతిలేక, శాంతిఁ గైకొని యుండురే ♦ సర్వలోక
ములకు మే లగుఁ బోరితం ♦ బలసుకొనిన, యేని తలఁచన్న నాపద ♦ లెన్నొ వచ్చుఁ.

ఉ. *పొందు పొసంగఁ జేసితివ ♦ పో భవదీయుల కారె పాండవుల్
దండన లేనిచిత్తములఁ ♦ దారు మెలంగుచు నీవిధేయులై
యుందురు నిన్ను మార్కొనఁగ ♦ నోపఁడు దేవసమేతుఁ డింద్రుఁడున్
బందలఁ దక్కునుంగలుగు ♦ పార్థివులన్ వచియింప నేటికిన్. 24

వ. మఱియు భీష్మద్రోణకృపాశ్వత్థామవికర్ణబాహ్లికసోమదత్తాదు లైనయిందలివీరులును యుధిష్ఠిరభీమార్జుననకులసహదేవసాత్యకిధృష్టద్యుమ్నధృష్టకేతుప్రభృతు లైనయందలివీరులునుం గలసి నీవార లై నీ కైశ్వర్యంబు సంపాదించుచుండ నిన్నుఁ గలహించి కన్నెత్తి యైనం జూడఁ గలవాఁడు మూఁదునకైనం గానంబడండు నీవు లోకేశ్వరుండవై పుత్త్రపౌత్త్రమిత్త్రకళత్త్రపితృభ్రాతృసహితుండవై సుఖజీవనంబు సేయుచు శ్రేయంబు లందఁగల వాకర్ణింపుము. 25

స్రగ్ధర. †నీవారై పాండవేయుల్ ♦ నిఖిలవసుమతిన్ ♦ గెల్చి నీ కిత్తు రంతన్
నీవే సర్వేశ్వరుండై ♦ నెఱిఁగాని జగతిన్ ♦ నిల్తు వైశ్వర్యయుక్తిన్
దేవాధీశుండు నీకుం ♦ దిరుగుడుపడుచుం ♦ దేబెయై చేతఁ జిక్కున్
దేవా నీచిత్తమందుం ♦ దెరలనికరుణం ♦ దేల్పుమా ధర్మసూతిన్. 26

క. కొడు కాడించెడునట్లా, డెడివాఁడవ యగుదు వేఁగ ♦ డిందిరణం బై
కొడుకులు కొడుకులకొడుకులు, పుడమిఁ బడ స్వినఁగఁ గందు ♦ వో యింతటిలోన్.

ఆ. తాను గన్నవారుఁ ♦ దమ్ముఁడు గన్నవా, రెన్న నొక్కరూప ♦ యిభపురీశ
పాండురాజపుత్త్రు ♦ లొండె నీపుత్త్రకు, లొండెఁ గలన నీల్గ ♦ నోగె నీకు. 28

---

* దండన = మాయ;　　† దేబె = దీనుఁడు;

మ.¶కృతశస్త్రాస్త్రులు వారు వీరు రణకాం♦క్షిత్వంబు మీఱ న్మహీ
క్షితులం బెక్కురఁ గూర్చుకొంచు రణముం ♦ జేయంగ నైనంతటన్
క్షితినాథోత్తమ రెండువీడులవ్రజల్ ♦ క్షీణింతు రద్దానికిన్
మతి నూహించిన నీవ కారణమవై ♦ మండ్రాడు దామీఁదటన్. 29

వ. కావున. 30

ఉ.§మేలు దలంచి కోపమును ♦ మ్రింగి శమంబునఁ జేరియున్న భూ
పాలుర నెల్ల సత్కృతులఁ ♦ బాత్రులఁగా నొనరించి యుండ్లనున్
బోలలి వీడుకొల్పు టది ♦ పోలును నీకును నీప్రజాలికిన్
మేలిమియున్ సుఖం బనఘ ♦ మిమ్ముటమై లభియించు భూవరా. 31

వ. అని మఱియును. 32

ఆ. చిన్ననాఁటనుండి ♦ పితృవిహీనులఁ బాండు,రాజసుతులఁ బెంచి ♦ రాజులంగఁ
జేసి యిపుడు కరుణఁ♦జేసి రక్షింపుము, కన్నకొడుకులట్లు ♦ గాంచి వారి. 33

వ. మఱియు వారు నీకేటికోల్లిడి విన్నవింపు మన్న తెఱం గెఱింగించెద నాకర్ణింపుము.

సీ. అధిప నీశాసన ♦ మాదలం గొని మేము, వనవాస మజ్ఞాత♦వాసము నొగిఁ
గడతేర్చి మముఁ బ్రోవఁ ♦ గలవు నీ వనునాస, నుంటిమి ధర్మంబు♦వెంట నీవు
మారాజ్యభాగంబు ♦ మా కిచ్చి మనువుము, నమ్ముకొంటిమి నిన్ను ♦ నెమ్మనమునఁ
దల్లియుఁ దండ్రియు ♦ దైవంబ వీ వని, తలఁచుచు న్మేలంగఁ ♦ దగును నీకు

ఆ, మంచిమార్గమందు ♦ మమ్ముఁ బ్రవర్తించు,నట్లు చేసి నీవు ♦ నట్టిమార్గ
మందుఁ బొందుపడిన♦యట్టిఁడవై లోక, మందుఁ బెంపు సొంపు ♦ నందు మధిప.

వ. మఱియును. 36

ఉ. ధర్మ మధర్మవిద్ధ మయి ♦ తప్పెడునప్పుడు ధర్మవేత్త లా
ధర్మము నిల్పఁగా వలయుఁ ♦ దా రటు సేవక మిన్నకున్నచో
ధర్మము శల్యమట్టు లయి ♦ లా సద యొద్దున నున్న చెట్ల న
ట్లూర్మికిఁ గూల్చివైచు సభ ♦ నుండినవారల నెల్లఁ దెల్లఁగన్. 37

వ. అని చెప్పి యీయర్థంబ సభాసదులకుం జెప్ప మనిరి దీని కెవ్వ రెట్లు చెప్పుదురో
చెప్పుం డని ధృతరాష్ట్రుని దెసం గని వెండియును. 38

తే. ధర్మ మర్థంబు విడువని♦దారి పట్టి, సత్య మేను వచించితి ♦ శాంతిఁ బూని
వారిష్టితంబె మెల్లను ♦ వారి కిచ్చి, మిత్తివారఁ బడక యుండ ♦ మెలవు ప్రజల. 39

¶ మండ్రాడు = సంతాపించు. § మిమ్ముటము = మిక్కుటము.

తే. ఎఱుఁగుదు వజాతశత్రుని • వృత్తమెల్ల, నతఁడు నీయందు నీపుత్రు • లందు నట్టి
చిత్తమున నుండునది యు నేఁ • జెప్పనేఁల, యెట్లు చేసిన నిన్నాశ్ర • యింప నెంచె. 40

మ. వెడలంగొట్టినఁ జిచ్చువెట్టినను హృ • ద్విద్ధిన్ విరోధం బకం
డిసుకో కెప్పుడు భక్తితత్పరత ని • న్నే కొల్చుచున్ రాజ్య మే
లెడునాఁ డెల్లనృపాలురన్ గెలిచి దో • ర్లీలం దదీయోన్నతుల్
వడిఁ జాఁ గైకొని వచ్చి నీ కొసఁగె దే • వవ్రాత మగ్గింపఁగన్. 41

ఉ. ఈకరణిన్ ధరాతలము • నేలుచునుండఁగఁ గన్నుఁ గుట్టునో
నీ తనుసట్లు తోఁచెడిని • నీకొడు కానుబలాత్మజన్మునిన్
గైకొని జూదమాడి కుతు • కంబునఁ దద్ధనముల్ హరించుటే
కాక సభాస్థలిన్ ద్రుపద • కన్యకముం దలఁ బట్టి యీడ్వఁడే. 42

ఉ. ఇంతయు నీ వెఱింగియు స • హించితి కా నిది కూడ దంచు నొ
క్కింతయు నీకుమారు నన • నెంచవు కించుఁదనంబు దోఁప ని
క్లింతవిపత్తునం బడియు • నించుక ధర్మము తప్పఁడయ్యె దు
ర్దాంతపరాక్రముం డయిన • ధర్మతనూజుఁడు పేర్మి పెంపుఁగన్. 43

క. కాని మ్మదె ట్లయినను, నే నిదె యిరువాఁగునందు • హితకాముఁడనై
పూని యొనర్పఁగ సంధిన్, మానసమున నెంచి వచ్చి • నాఁడను వింటే. 44

ఆ. ఇంక నైనఁ దెలిసి • యీవు ధర్మార్థము,లకుఁ గొఱంత లేని • లాగు లెంచి
కొడుకు నిగ్రహించు • కొని ప్రజాక్షయము గా,కుండఁ జేసి ప్రోవు • ముర్వి యెల్ల. 45

ఉ. పెక్కులు పల్క నేమిటికిఁ • బృథ్విపతల్లజ పాండుపుత్రు లే
వొక్క తెఱంగుగా నయిన • నుల్లమునన్ శమ మొంతు పేని నిన్
మ్రొక్కఁగ లేనిచో సమర • ముం బొనరింపఁగ నున్నవార లిం
దొక్కటి నిశ్చయింపు మది • యో ప్రియమైనది దాని నెంచుచున్. 46

క. అని వాసుదేవుఁ డాడిన, విని కొలువున నున్నవారు • విస్మయచిత్తం
బున నుత్తరంబు సెప్పఁగ, మన మైనం జేయ రైరి • మైమఱపుమెయిన్. 47

జామదగ్న్యముని దుర్యోధనునకు దంభోద్భవోపాఖ్యానము చెప్పుట.

వ. ఇట్లున్నయవసరంబున జామదగ్న్యుండు దుర్యోధనుం గనుంగొని. 48

క. దీనికిఁ దార్కాణముగా, నే నొకయితిహాస మిపుడు • నీ కెఱిఁగింతున్
మానసమున నయుం దయ్యది, యౌ నని తోఁచినను శ్రేయ • [illegible] దానన్.

వ. అని యిట్లనియె. 50

సీ. దంభోద్భవుం డనఁ • దనరురాజేంద్రుఁడు, పరఁగుఁ దొల్లిట సార్వ•భౌముఁ డగుచు
సర్వసర్వంసహా•చక్రి యేలుచుఁ దన, కెదు రెవ్వ రనుచు లో • నెపుడు క్రొవ్వి
బ్రాహ్మణక్షత్రియ•ప్రవరులఁ బిలిచి నా, కీడు జో డయి పోరు•వాఁడు గలఁడె
తెలుపుం డనా కని • పలుమఱు దర్పించి, పలికిన వారించి • పలికి పలికి
తే. విప్రు లుడుగనివానిపై • విసివి కినిసి, నరుఁడు నారాయణుం డను•పరమమునులు
గంధమాదనమునఁ దపః•కలన నున్న,వారు వారికి నీ వోటు•పడుదు నిజము. 51

వ. అనిన విని దంభోద్భవుండు నానావిధసేనాసమేతుండై గంధమాదనంబునకుం బోయి యందు శీతవాతాతపకర్శితులై యున్ననరనారాయణులం గాంచిన వా రాతని నాదరించి యర్ఘ్యపాద్యాదివిధులం జేసి సత్కరించుటయు నొల్లక తండు నేను నాబాహుబలంబున నెల్లశాత్రవులం జయించినవాఁడ మీతోడిపో రపేక్షించి వచ్చితి నాకాంక్షితం బగునాతిథ్యం బొసంగుఁ డనిన వారు వారించియుం దీరకున్నంత. 52

చ. నరుఁ డొకదర్భముష్టిఁ గొని • స న్నుతిరింపుచు సర్వశస్త్రముల్
కరములఁ బూని ర మ్మనిన • గ ర్మన సమ్మతి సమ్మహీశ్వరుం
డరుదుగ శస్త్రవర్గమున • సమ్మునిముఖ్యుని ముంచి నొంచుచుం
గర మలుకన్ సమంత్రకము•గా విసరెం దృణముష్టి వానిపైన్. 53

చ. విసరిన భూనభోంతరము • వింతగ నంతయుఁ గప్పి విప్పుచున్
వెస నరనాథశస్త్రముల • వ్రీల్పడఁ జేసి తదీయసైన్యమున్
మునరి సమస్తజంతువుల•ముక్కులు చెక్కి చెవుల్ సడల్చి సా
ధ్వసముగఁ గన్నులం బొడిచి • తత్తతిలం బొనరించె నప్పతిన్. 54

వ. అట్లున్న భయభ్రాంతస్వాంతుండై దంభోద్భవుండు చేయునది లేక నరునిపాదంబుల వ్రాలి శరణంబు వేఁడి తదనుగ్రహంబున భయవిముక్తుండై గర్వంబు సర్వంబునుం దిగఁద్రావి తనపురంబునకుం జనియె నివ్విధానరనారాయణులే యిట్లు జిష్ణుండునుం గృష్ణుండునై పుట్టి యున్నవారు వారి నెదిరి జీవించుట దేవతలకైనం దరంబు గాదు కామ క్రోధ లోభ మోహ మద మాన మత్సరాహంకారమ్ము లనునెనిమిదియుం గ్రమంబునఁ గాకుదీక శుక నాకాక్షి సంతర్జన సంతాన నర్తక ఘోరాస్య మోరక నామకంబులై ననిశితాయుధంబులై సమాశ్రితజనంబులకు నున్మాద చేతనాభ్రంశ స్వాప ప్లవన వమన మూత్రణ రోదన హాసనము లను నెనిమిదింటెంగూర్చి మృత్యువశులనుగాఁ బడవైచుం గావున నీవు శ్రేయఃకాముండవై కామక్రోధాదులం దవులక దురభిమానంబు విడిచి సకలలోకారాధ్యులైననరనారాయ

ఖుల నారాధించి జీవింపుము యుద్ధంబుమీఁదిబుద్ధిం ద్రోచి కులంబు రక్షించుకొమ్మని బోధించుచున్నంతఁ గణ్వుండు దుర్యోధను నుపలక్షించి యి ట్లనియె. 55

సీ. వినుము దుర్యోధన ♦ ఘనుఁ డక్షయుం డవ్యయుండు లోకపితామహుండు బ్రహ్మ
తీరున నరుఁడును ♦ నారాయణుండును, భగవంతు లవ్యయుల్ ♦ పరమమునులు
విష్ణుదేవుఁ డొకండ ♦ వెలయు నాదిత్యుల,లో నక్షరుఁడు ప్రభు ♦ వై నెత్తిఁ గొని
భూమ్యాదిభూతముల్ ♦ పూనయుఁ జంద్రుండు,మొదలగునన్నియుఁ ♦ బొడవడంగు
తే. క్షణములోన మనుష్యమృ♦గవిహగముఖ,జంతుజాలము పుట్టుచుఁ ♦ జచ్చుచుండు
రాజు లందఱు రాజ్యము ♦ లోజ నేలి, చచ్చి జన్మాంతరము లెత్తి ♦ వచ్చుచుంద్రు.

క. క్షణభంగురాయమానం, బణుమాత్రాసుఖవిహీన ♦ మగునీభవముం
గణుతించి ధర్మపథముం, గణుతింపకయుంట మేలె ♦ కౌరవనాథా. 57

ఉ. నీవు వివేకముం గలిగి ♦ నిర్మలధర్మముపొంతఁ బోవుచుం
బావనమూర్తులై తనరు♦పాండుకుమారులతోడి మైత్రికిం
దావలమై ధరాతల ము♦దారత నేలుచునుండు మున్నతిం
దేవ గెలాఁడ నే ననుచుఁ ♦ జెడ్డతలంపునఁ గాకు మెప్పుడుం 58

మ. బలవంతుండ నటంచు గర్వమున నే♦వాఁడుం బ్రవర్తింపరా
దిల నవ్వానికి మించినట్టిఘను లెం♦దే కల్గియుండెందతే
బలవంతుల్ గుమిగూడి యెట్టిబలికిం ♦ బాటండఁ గావింత్రు నీ
బల మా పాండుకుమారులం దొకనికిం ♦ బా లందగాఁ జాలునే. 59

వ. ఈయర్థంబు దేటపడ నొక్కయితిహాసంబు గల దాకర్ణింపుము. 60

—●● ◆ కణ్వముని దుర్యోధనునకు మాతలీయోపాఖ్యానము చెప్పుట. ◆ ●●—

తరువోజ. అమరాధిపతిసూతుఁ ♦ డైన మాతలి నిజాత్మజ గుణకేశి ♦ యనియెడుదాని
నమరిన వరునకు ♦ నర్పించి పెండ్లి ♦ నాచరింపఁగ నెంచి ♦ నాకాదిలోక
సముదయంబునయందు ♦ సమవర్చ లేక ♦ సతి సుధర్మాదేవి♦స్వాంతంబు పట్టి
క్రమమున మెట్టుచుం ♦ గలవోట్ల నెల్ల ♦ కదలిచనెం భుజం♦గమలోకమునకు. 61

వ. అనురూపవరాన్వేషణంబు సేయ నాగలోకంబునకుం బోవువాఁడు ముందఱ వరుణదేవుం జూడఁ బోవువాఁడై యెదురుపడిననారదు నాకస్మికంబుగం జూచి నమస్కరించుటయు నతండు. 62

క. ఎం దేగుచుంటి మాతలి, బృందారకవిభునివసిరొ ♦ యిది నీపనియో
సందేహింపక చెప్పు మ,నం దనకార్యంబు సెప్పె ♦ నారదమునికిన్. 63

తే. అట్లు చెప్పినమాతలి ♦ నాదరించి, నారదుం డేను వరుణుని♦నగరమునకు
నరుగుచుంటిని నా వెంట ♦ నరుగు డెమ్మ, వరుని వెదకుచ నుందందు ♦ వరుస వెట్టి. 64

వ. అనిన నతండు ప్రసాదం బనియె నంత వారు వరుణలోకంబునకుం జని వానిచేతం బూజింపంబడి తదనుజ్ఞం గొని చనుచుండ సర్వభూతతత్త్వజ్ఞుం డైన దేవముని దేవేంద్రసూతుం గాంచి యి ట్లనియె. 65

సీ. ఇది వరుణస్థాన ♦ మీక్షించితివె సర్వ,తోభద్రమై యొప్పు ♦ వైభవమున
నిం దపాంపతిపుత్త్రుఁ♦డనఁగుఁ బుష్కరుఁడు జ్యో,త్స్నాదేవితోఁ బుత్త్రి♦నమితితోడ
నిచటఁ గాఁపురముండి♦యే సురలు సురత్వ, మంది మహాప్రభా♦వాఢ్యులైరి
దీప్తిమంతంబులై ♦ తేజరిల్లెడు నిందు, నమరనిర్జితదను♦జాయుధములు

తే, బంది వెట్టంగఁబడి రిందు ♦ బహుసహస్ర, దైత్యదానవనాథులు ♦ నిత్య మిందు
వారుణహ్రదమున యందు♦వహ్ని వెలుఁగు,చుండు వైష్ణవచక్ర మిం♦దొప్పమిగులు.

ఉ.*వారుణ వహ్నిమధ్యమున ♦ వైష్ణవచక్రము చెంతఁ జెల్వగుం
బేరెమి గాండివం బనఁగఁ ♦ బేరునఁ దీరినవిల్లు శత్త్రుసం
హారమునందు దీని కెన ♦ యైనమహాయుధ మొండు లేదు మున్
సారసగర్భుఁ డీధను వొసర్చెను దాల్తురు దీని వారుణుల్. 67

ఆ. ఇందు ఛత్త్రగృహము♦నం దపాంపతి ఛత్త్ర, మఁగుఁ దమ్మప్రలీన♦మయి ఘనాఘ
సంబురీతి శీత♦లాంబువుల్ గురియుచు, నకిలజీవలోక♦సౌఖ్య మొసఁగ. 68

వ. మఱియు నిందనేకాద్భుతరూపంబులు దర్శనీయంబులై యున్నయవి గాని భవత్కార్యోపరోధంబు గాకుండం బోవలయుఁ గావున రమ్మని వానిం దోడ్కొని దైత్యదానవసేవితం బగుపాతాళంబునకుం జని. 69

పాతాళలోకవర్ణనము.

సీ. ఇయ్యది పాతాళ ♦ మెల్లసలిలపాత, మాఁగుటఁ బాతాళ ♦ మనఁగ నయ్యె
నిచ్చటిజలము లం ♦ జొచ్చి భయంబున, నాక్రోశ మొనరించు ♦ నఖిలజంతు
లిం దాసురానల ♦ మెపుడు నీజల మాని, వెలుఁగుచుండుచు నిజ♦వీర్యమునను
సిటు నివాతవిపత్తు ♦ లెల్లవేలువు లమృతముఁ ద్రావి మిగిలిన♦దాని దాఁచి

తే, రీనిమిత్తమునన్ జల ♦ వృద్ధిక్షయము, నొందు నయ్యెను ప్రతిపర్వ♦మందు నిందు
హయశిరుండగు నాదిత్యుఁ♦డఖిలజగము, బూరటిల్లఁగఁ బల్కుచుం♦బొదలు లేచి.

సీ. ఈవారిఁ ద్రావి యైరావత మది మేఘ,ములపై విడువ వర్ష ♦ మలరుచుండు
నిందు జలచరంబు ♦ లిందు పరిభం గోరి లు,చను సంతతము సౌఖ్య♦మున మెలంగు

* వారుణులు = వరుణపుత్త్రులు.

బవ లిందుఁ గొన్ని జం♦తువులు సూర్యప్రభం, బచ్చి బ్రదుకుచుండు♦నంజవశఁగఁ
జలిపెలుం గుదయించి ♦ జగముపై వెదజల్లు, నిందలియమృతంబు ♦ నల్లవేళ
తే, వాసవార్దితులై యిందు ♦ దోనకారు, లైనరక్కసు లెందఱో ♦ గాని బంది
వెట్టఁబడియున్నవా రిట ♦ వివిధలోక,హితముఁ బొందఁ దపించు భూ♦తేశ్వరుండు.
శా. ఎందేఁ బండి క్షుధార్తిఁ బాపుకొని యె♦ల్లో దేనినేఁ గట్టి తా
మెందుం సర్వసమత్వ మంది ధరపై ♦ నింపొందుటల్ గోవ్రతం
బిందుః గోవ్రతులైన విప్రులు మహా♦ర్షీంద్రుల్ జితస్వర్గులై
క్రందై యుందురు వేదశశ్రితులు ము♦క్తప్రాణు లీక్షించితే. 74
తే. సుప్రతీకాన్వయవరప్ర♦సూతము లగు,వారణమ్ము లైరావణ♦వామనకుము
దాంజనాదు లీస్థానము♦నందు వెసల, కెంతయుం జాలి యుండెఁ బీ♦క్షింతె సూత
తే సృష్టిమొదలి జలంబుల ♦ నెసఁగుఁ బెన్ను గుద్రోకఁను దీనిపుట్టుపుర్ ♦గుణము నెఱుఁగు
నెఱిఁగి చెప్పినవాఁడు లేఁ♦డిది చలింప,దవియ దగ్ని యింకయి యేర్పు♦న ట జగంబు.
క. ఇదో ప్రీకన్నకు జల,వచ్చెనువరు సరయూబుద్ధి ♦ వచ్చెనె యనుమున్
ముచ్చటఁ జూపక సూతలి, వచ్చెదు నా కిందు ననియె ♦ నారదుఁ డంతన్. 75
వ. కదలి హిరణ్యపురంబునకుం దోడ్కొనిపోయి పురుహూతసారథిం బొడగాంచి యి
ట్లనియె. 76

హిరణ్మయపురాభివర్ణనము.

సీ. ఇది హిరణ్మయపురం ♦ బెసఁగుచుండును దీని, విశ్వకర్మ మయుండు ♦ వెలయఁ జేసె
నిందు మాయానహా♦సిద్ధబుద్ధులు దైత్య,దానవుల్ పెక్కండ్రు ♦ తవిలి యుంద్రు
కాలకంజనివాత♦కవచాసురులు సురా,జేయులై యిచట వ♦సింతు రిచ్చ
నిపు గోముఖుఁ డను♦పేపుత్త్రుఁడును శచీ,విభుఁ డోడితిరి గాదె ♦ వీరిఁ దాఁకి
తే, మూడుము హిరణ్మయంబులు♦సురుచిరమణి,గణవిరాజితములు మహా♦గుణవిలసిత
ములు సముజ్జ్వలములు వీరి♦లలితభవన,ములును శయనాసనంబులు♦పొలుపుమీఱు.
క. ఇందుఁ గలదైత్యదానవ,బృందంబులయందు మదికిఁ ♦ బ్రియ మగువానిన్
సుందరి యగుసీసుతకుం, బొందింప వలెంతు వట్టె ♦ పురుహూతసఖా. 78
క. నావుడు మాతలి యిట్లను, దేవళ్ళకు వైరులైన♦దితిజులతోడన్
భావింపను సంబంధము, గావింపను గాన నొండు♦కడ కరుగ నగున్. 79
వ. అనిన నల్లె యని నారదుం డటఁ గదలి సువర్ణలోకంబునకుం జని మాతలీ యిది
సువర్ణలోకం బిందు వైనతేయపుత్త్రులు సుముఖ సునామ సునేత్ర సువర్చ స్సురుచి
సుబలు లనునార్వురును వంశకర్తలై వినతాకులం బభివృద్ధినొందం జేసిరి వీరిపుత్త్ర

పౌత్రులు సువర్ణచూడ నాగాశీ దారుణ చండతుండాసి లానల విశాలాక్ష కుండలి పం
కజి ద్విజిసిమ్మకుంభ వైనతేయ వామన వాతవేగ నిమి షోనిమిష త్రివార సప్తవార
వాల్మీకి దీపక దైత్యదీప పరిద్వీప సారన పద్మకేశవ సుముఖ చిత్రకేతు చిత్రబర్హా మేఘ
హృత్కుముద దక్ష సర్పాంతక సోమభోజన గురుభారకపోత సూర్యనేత్ర చిరాంతక
విష్ణుధర్మ కుమార పారిబర్హా హారి సుస్వర మధుపర్క హేమవర్ణ మలయ మాతరిశ్వ
నిశాకర దివాకర ప్రముఖులు శతసహస్రసంఖ్యాకు లాకాశ్యపవంశదీపకులై పుట్టి
సర్వలక్షణలక్షితులై నిజాక్షీణబలప్రభావంబున నిర్ఘృణులై క్షత్రియులట్లు క్రౌర్యం
బున కొడంబడి సర్పంబులం జంపి తినుచుండు రాజ్ఞాతిద్రోహంబునంజేసి బ్రాహ్మ
ణ్యంబు చెడినను విష్ణుభక్తిపరాయణులై ప్రవర్తిల్లుచుందు రిందొకని నీకుం
జామాతం గావించుకొందువే యని వానియంగీకారం బెఱింగి వానితోడ రసాత
లంబునకుం జని. 80

రసాతలలోకాభివర్ణనము.

సీ. ఇది సప్తమం బయి • పొదలురసాతల, మిందు దండు గోమాత • పొందుపడఁగ
నమృతతృప్తం డగు • నబ్జజువదనంబు, నందుండి పుట్టె నీ • యావు సురభి
నాఁబడి దీనికు నే • నాఁటికి మ్రుడస, సారంబు తత్క్షీర • ధారవలన
క్షీరనిధి యనంగఁ • జెలఁగె ప్రాదం బందు, ఫేనముం గ్రోలుచు • ఫేనపు లన

తే. నొప్పమునిసత్తములు గొంద • ఱుగ్రతపము, చేయుచుందురు వారికిఁ • జిత్తమందు
వేలుపులు పిచ్చలింతు రీ • శ్వేళ సురభి, కొదవె నాలుగుధేనువుల్ • ముదము పొదల.

వ. సురూపయు హంసికయు సుభద్రయు సర్వకామదుఘయు ననునాలుగును గ్రమంబున
నాలుగుదిక్కులకుం జాలియుండు వీనిపాలు పాలకడలిం గలిపి మున్ను దేవదానవులు
మందరంబును మధించుటంజేసి యం దిందిరయు నమృతంబు నుచ్చైశ్శ్రవంబును
కౌస్తుభంబును కల్పకంబును లోనగునవి యుద్భవించె నీలోకంబునం గలసుఖం
బేలోకంబునందును లే దని పురాతనగాథ గల దని బోధించుచు నించుక చని యిది
వాసుకిపాలితం బైనభోగవతీపురం బిది యమరావతికిం బోలు నిందు శ్వేతాచలని
భాకారుండు దివ్యాభరణభూషితుండును జ్వాలాజిహ్వుండు నై నిజఫణాసహస్రంబున
ధరాతలంబుఁ ధరించు శేషుం డధివసించు మఱియు నిట నానావిధాకారులు నానా
విధవిభూషణులు నేక ద్వి త్రి పంచ సప్త శత పంచశత సహస్రశీర్షులు సురసాపుత్రులు
నగువాసుకి తక్షక కర్కోటక ధనంజయ ధార్తరాష్ట్ర కౌరవ్య కాళి యైరావ తార్క్ష్యక
నహుష సుముఖ ప్రముఖు లైన పెక్కండ్రు మహాభోగు లున్నవారు వీరిలోఁ జాత

మెవ్వరేని నీకూఁతుకుం దగియుండురే యనిన సంక్రందనసారథి నారదమహర్షిం గాంచి
సంతసించుచు ని ట్లనియె. 82

—మాతలి నాగలోకమున వరుని నన్వేషించుట.—

శా. కౌరవ్యార్యకులందు ముం దగుచు విఖ్యాతద్యుతిం బొల్చు నీ
గౌరాంగుం డెవఁ డేకులంబునను వేడ్కం జెంది యుండెన్ మహా
ధీరుం డీతనితల్లిదండ్రు లెవ రీదివ్యుండు భవ్యాకృతిం
దారుణ్యంబున నాదుకూఁతుమదిఁ బొందం గాంచు నా నెంచెదన్. 83

తే. అనుడు నారదుం డైరావతాన్వయభవుఁ, డార్యకునిపౌత్రుఁడును చికురాత్మజుండు
సుముఖుఁ డనువాఁడు వీఁడు విశుద్ధచరితుఁ, డై వామనుదౌహిత్రుఁ డనుచుఁ దెలిపె.

క. తెలిపిన మాతలి యి ట్లను, నలలితమతి యైనవీనిసంబంధంబున్
గలిగింపు మెద ముదంబున, నలరెడు నన నతఁడు పలికె నార్యకుఁ గనుచున్. 85

సీ. ఇతఁడు దేవేంద్రున కిష్టసఖుండు మంత్రియు సూతుఁ డై పేర్మిఁ దేలువాఁడు
మాతలి యనువాఁడు మఘవంతు డెక్కటి, సమరంబులన్ వీనిసాయమునను
విజయమ్ము నొందును వీనిపూన్చినమేటి,జవనాశ్వముల తేరు జైత్ర మాజి
వీనికి గుణకేశి నా నొప్పుకన్నియ, కలదు రూపగుణాదివిలసిత యయి

తే. దాని నీపౌత్రునకు నీయఁ దలఁచి వచ్చె,నాఁడు తండ్రిని బాసినవాఁడ వైన
నిన్ను నైరావతునిఁ జూచి నెమ్మనమునఁ, దగినసంబంధ మనుచును దనరుచుండె.

మ. ఎదురన్ వచ్చినయేని పౌత్రునకు నయ్యిందీవరాక్షిం గొనం
గఁ దలంపం దగు నామె మీకులమునం గన్పట్టినం జక్రియుం
టఁ దగన్ లక్ష్మియు నింద్రునింట శచియున్ దక్షోక్తి నట్లుండు నీ
మదిఁ గా దంచన కింద్రసారథిని సమ్మానింపఁగా నొప్పెడిన్. 87

వ. అనిన హర్షదైన్యంబులు మనంబునం బెనంగొన నార్యకుండు నారదుం జూచి
యి ట్లనియె. 88

చ. సురపతియంతవానిరథచోదకుఁ డై తగువీనిమైత్రికిం
గర మనురక్తి నొందెదను గాని విచార మొకండు గల్గెడున్
గరుడుఁడు వీనితండ్రిఁ దిని క్రమ్మఱ వచ్చునెడన్ భుజించు నీ
తరుణు నటంచుఁ బల్కి చనె దానఁ బ్రమోదము గాదు దీనికిన్. 89

వ. అని చెప్పిన విని సునాసీరసూతుం డార్యకుం జూచి వీనియందు నాకు జామాతృ
భావంబు స్థిరీకృతం బయ్యె నీ విందులకుఁ గొందలం బందకుము వీని మాతోడం

బంపుము నే నింద్రునకుం జెప్పి వీనిం జిరాయురుపేతుం జేయుదు నని యొడంబ
ఱిచి సుముఖుం దోడ్కొని నారదసహితుండై భాగ్యవశంబున నింద్రోపేంద్రు లొ
క్కచోఁ గూడియున్నసమయంబునం జని కార్యంబు నివేదించుటయు నన్నుగ్రహించి
విష్ణుండు జిష్ణుం జూచి నీవు వీని కమృతం బొసంగి యమరులం దొక్కరునిం జేసి
వీరిమనోరథంబు దీర్పు మని నియోగించినం బురందరుండు వైనతేయుపరాక్రమం
బునకుం దలఁకి దేవా నీవ యిక్కార్యంబు దీర్పు మనిన నారాయణుండు నీవు చరా
చరంబుల కధీశుండవు నిన్నుఁ గా దనువా రెవ్వ రని నిర్బంధించుటం జేసి యతం
డమృతప్రాశనంబు సేయింపకయ సుముఖునకుఁ బరమాయుర్దాయంబు ప్రసాదించె
నంత మాతలి తనకూఁతు నాతని కిచ్చి పెండ్లిచేసె నార్యకుండును నారదుండును నంత
సించుచు దేవరాజుం బూజించి యథాగతకృతగమనులై రనంతరంబ నాగాంతకుం
డది యంతయును విని నితాంతక్రోధసంరుద్ధాంతరంగుండై పక్షవాతంబున భువనంబు
లెల్లం బ్రకంపింపంజేయుచు వాసుదేవునితో నున్నవాసవునొద్దకు వచ్చి పెచ్చుపెరి
గినమచ్చరంబున ని ట్లనియె. 90

మ. భగవంతుం డగుబ్రహ్మదేవుఁడు దయం • బాటించి మాజాతికిన్
దగఁ జేసెన్ భుజగాశనం బది చెడం • ద్రైలోక్యనాథుండ వీ
వగుదే నిట్లు మదీయవృత్తికిని బ్ర • త్యాఖ్యానముం జేయుదే
యిఁక నే నింతటివాఁడనై జగమునం • దేరీతి జీవించెదన్. 91

ఆ. వృత్తి గోరుల చెంత • భృత్యత్వమును బూనఁ, జాల దీన నాదు • జనము నేను
నెట్లు బ్రదుకువార • మిటఁ గారణము విష్ణు, దేవుఁ డనఁగ రాదు • నీవ నూవె. 92

ఉ. నీ వదితిప్రభూతుఁడవు • నే వినతాసుతుఁడం దలంపఁగా
నీవును నేను గశ్యపము • నీంద్రునిపుత్రుల మగ్రజుండ నే
నీ వనుజుండ వాదు పత • గేంద్రుఁడ లోకము లెల్ల మోచు మైఁ
జేవ గలాఁడ నేను మును • చేసినచేఁత లెవం డెఱుంగఁడో. 93

మ. దితిసంజాతులఁ బెక్కురం దునిమితిన్ • దేవేంద్రుఁడన్ నేను నా
జత యెవ్వా రని గర్వ మందెదవు నా • సామర్థ్య మగ్గింపవే
శ్రుతసేనుండు సురోదనాముఖుఁడు కూ • రుం డైనకాలాఖ్యుఁడున్
సుతగా నెందఱనో వధించితిని న • న్నుం జూడ వావంతయున్. 94

తే. నన్నుఁ బోలుబలాఢ్యులు • నన్నుఁ బోలు, భారసహులును లే రని • పలుక నేల
లీలమైఁ ద్రిలోకేశుఁడై • ప్రోలునిన్ను, నొక్కయీఁకన మోయఁగా • నోపియుందు.

ఉ. తమ్ముఁడ వయ్యు నిట్టినను • దక్షుని రాక్షసవంశఘస్మరుం
నెమ్మదిలోన నీ వెఱుఁగ • నేరక నావగుభోజనార్థముం
వమ్ముగఁ జేసి నా కిటు ల • వజ్ఞ నొనర్చినరీతి కైతి కో
పమ్మన నైన న న్నిఁకురు • వాఁ డెవఁ డుండెడు నోయి వాసవా. 96

వ. అని గర్వించి పలికిన విని గర్హించుచుం బాంచజన్యధరుండు గరుత్మంతునిం గాం
యి ట్లనియె, 97

—••◆• విష్ణుండు గరుత్మంతునిగర్వం బుడుపుట. •◆••—

శా. చాలుం జాలుఁ బురే ఖగేశ్వర భవ • చ్చారిత్ర్య లాత్మ స్వవా
ఖీలంబుల్ భువనైకవీరులు వినం • విఖ్యాత మయ్యె న్ననుం
దైత్రైలోక్యంబును మోయఁజాల దని చిం • తింబయ్యె నీ నోపు దే
నిలా నెల్లను జూతుఁగాత మనుచు • న్విష్ణుండు రోచిష్ణుఁడై • 98

మ. తనసవ్యేతరహస్తముం గరుడిస్కం • ధంబందు నెక్కింత వె
ట్టిన బిట్టూర్చుచు వేఁగునం విపశుఁడై • డీల్పట్టుచిత్తంబుతో
డన రెక్కల్ విడఁబాఱ నో రైఱచి గాం • ధపక్రియం గక్కుచుం
దను వెల్లం వడఁకం విచేతనుఁడునై • తాఁ దెల్లి నల్లార్చుచుం. 99

వ. అట్లు తెల్లి విహ్వలుండై దీనుం డైనపన్నగాశనుం డాపన్నప్రసన్నుం డైనపుండ
రీకాక్షు నక్షీణభక్తితాత్పర్యంబునం గని నమస్కరించి యి ట్లనియె. 100

మ. బలదర్పంబులు సెల్లె విహ్వలుఁడ నై • భారంబునం దెళ్లితిం
ఘనబాహాబల మోపువాఁడ ననునా • గర్వంబు సర్వంబును
న్ననియె న్నాయపరాధముం నయిచి ప్రాణం బాఁగవే మొక్కెదం
మునిలోకాంచితపాదపీఠ కరుణామూర్తీ జగద్రక్షకా. 101

తే. అనుచు నఱచిన నోడకు • మని మురారి
కేలు దెమలించి గరుడుని • కెలన సుప్ర
సాద మొనరించి స్నేహంబు • పాదుకొలిప
నెపుడు నిటు గాకు మని బుద్ధి • యొనఁగఁ జెప్పె. 102

క. అప్పుడు వచ్చినసుముఖుని, నప్పురుషోత్తముఁడు గరుడ • యాదలఁ బడఁగా
గుప్పెఁ బదాంగుష్ఠమునం, జొప్పడ నప్పాము మోయఁ • జూమి యలఁ దెవుడుం.

వ. దుర్యోధనా దురభిమానంబున మిట్టిపడుగరుత్మంతునంతటివాఁడు తనగర్వంబు
సర్వంబునుం దిగఁద్రావి మొట్టు లయ్యెనో వింటి కదా నీవు నీదురభిమానంబు మాని

దేవపుత్రులైన పాండవులతో వైరంబు పెట్టుకొని ప్రాణంబులమీఁదికిం దెచ్చుకొనన
కీవాసుదేవునను గ్రహంబునకుఁ బాత్రుండవై కులంబు రక్షించుకొను మీనారదుం
డింతకుం బ్రత్యక్షదర్శియై యున్నవాఁడు ప్రభవిష్ణుఁ డగునాదివిష్ణుం డీకృష్ణుం
డని యెఱుంగు మని కణ్వుండు చెప్పిన నప్పలుకు లాదరింపక కుటిలుం డగుసుయో
ధనుండు భ్రుకుటీముఖుండై నిట్టూర్పు నిగిడించి రాధేయుదిక్కు మొగంబై నిజో
రుతలం బప్పళించుకొనుచు నట్టహాసంబు గావించి కణ్వమహర్షిం గాంచి యిట్లనియె.

ఆ. ఈప్రలాప మేల • యే నెఱుంగుదు నెల్ల, దైవ మెట్లు సేయఁ • దలఁచియుండె
నట్లు కాక మాన • దంతయు మీ రింత, చెప్ప నేమి వచ్చెఁ • జెప్పుఁ డయ్య. 105

వ. అని యనర్థజాతనిర్బంధుండును బరార్థలోభమోహితుండును ననార్యకార్యాభిర
తుండును మరణకృతనిశ్చయుండును బంధుశోకవర్ధనుండును నై దుర్యోధనుండు
వాసుదేవ దేవవ్రతాదులమాటలు పాటింపకున్నంత నారదుం డతని కిట్లనియె. 106

తే. హితము సెప్పెడుసుహృదుఁడు • హితము వినెడు
సుహృదుఁడును దుర్లభులు ధర • సుహృదుఁ డుండ
కున్నచో బంధువుఁడు నుండఁ • డెన్న హితము
సెప్పువాఁడును వినువాఁడు • నొప్ప నుండ. 107

ఆ. ఎట్టివాఁడు విడని•పట్టు పట్టఁగరాదు, పట్టువలనఁ జాల • రట్టు వచ్చుఁ
దొల్లి గాలవుండు • తొడిబడి నిర్బంధ,మునను బడినపాటు • వినుము వత్స. 108

— నారదుండు దుర్యోధనునకు గాలవోపాఖ్యానము చెప్పుట. —

తరు. మున్ను విశ్వామిత్ర•ముని ఘోరతపము•నొనరించునాఁడు ధ•ర్ముఁడు వానితపము
నెన్ని వసిష్ఠుఁడై • యేతెంచి కౌశి• కోద్ధాశ్రమంబున • కిప్పు డాఁకొంటి
నన్నంబు వెట్టి న • న్నరయుము నాఁగ • నాతఁడు సంభ్రాంతుఁ • డై చేసి చరువు
వన్నుగా నగువేఁడి•పరమాన్న మపుడు • భక్తిమైఁ గొనితెచ్చి భక్షింపు మనియె.

వ. అనినం గృతకవసిష్ఠుండు నే నింతకుమున్న యొరు లిడినయన్నంబు దిని తృప్తుండనై
యున్నవాఁడ నరల వచ్చి నీయన్నంబు నారగించెద నంతదనుక నీ విట్లు వేచియుండు
మని యంతర్ధానంబు నొందె నంత నవ్విశ్వామిత్రుండు నప్పాయసపాత్ర నొదలం
గొని తదాగమనంబు ప్రతీక్షించుచుఁ బెద్దదప్పి స్థాణువువలెం గదలక మారుతా
శనుండై నిలిచియుండె నాసమయంబున గాలవుం డనుమునికుమారుండు వచ్చి వాని
కతిగౌరవంబున శుశ్రూష గావించుచుండె నంత. 110

సీ. శతవర్షములు కడ•చనినంత నప్పటి,వలెవసిష్ఠాకృతి • నలరఁ దాల్చి
ధర్మస్వరూపుఁ డా•ధర్మదేవత వచ్చి, వాయుభక్షుం డైన•వాని నరసి

మానసంబున మెచ్చి • వానిమస్తకమున, వాడక వేడిమి • వీడకున్న
పరమాన్నమును గొని • భక్షించి కౌశిక, ప్రీతుఁడ నైతి నీ•చేత ననుచు

ఆ. నతఁ డనుగ్రహించి • యరిగె నందున క్షత్రి,యత్వ మీఁగి బ్రాహ్మ•ణత్వ మొంది
గాధిసుతుఁడు శిష్యు • గాలవు నీక్షించి,పలికె నిట్లు ప్రేమ • గడలుకొనఁగ. 111

తే. వత్స నీచేతఁ గడు మెచ్చు • వచ్చె నీవు,పండితుఁడ వైతి చను మిచ్చ • వచ్చినట్లు
నావుడును గాలవుఁడు ముద • మావహిల్ల, భక్తిభరితాంతరంగుఁడై • పలికె నిట్లు.

ఉ. దక్షిణలేనిచేత వితథం బగుఁ గావున యజ్ఞకర్మముల్
దక్షిణతోడఁ గూడికొని • తద్ద ఫలం బిడు నట్లు విద్యలున్
దక్షిణ లేనివై చెడును • నాకు గురుత్వముఁ గొన్న నీకు నే
దక్షిణ నీఁ దలంచితిని • దావకవాంఛిత మెద్ది చెప్పుమా. 113

క. నావుడు విశ్వామిత్రుఁడు, నీవలనం గొంటిఁ జాల • నే శుశ్రూషల్
గావలయునట్టిదక్షిణ, లీ వలయున దీని కెక్కు • డే యేవేనిన్. 114

తే. వలదు గురుదక్షిణ యొసంగ • వత్స నీవు, స్నాతకుండవు గాఁ బొమ్ము • నాకు వచ్చె
నీ వొసంగెడు దక్షిణ•లెన్ని యేని,మాటిమాటికి నసంగ•మతియు నతఁడు.

చ. తడుగక యేమి కావలయు•నో వచియింపుము దక్షిణార్థముల్
కడుకొని తెచ్చి యిచ్చి కృతు•కంబునఁ బోయెద నంచు నెన్ని యేఁ
దడవలు మాన కాడుచును•లం బురుడించెనువాని కల్గుచున్
గడువడి నిట్లు పల్కెఁ గుశి•కప్రభవుండు మహాప్రభావుఁడై. 116

ఆ. కాయమందుఁ జంద్ర•కాంతియు నొకచెవి, నిందనీలకాంతి • నెనక మెసఁగు
నశ్వరాజములను • నష్టశతముఁ దెచ్చి, యిమ్ము దక్షిణార్థ • మిత్తువేని. 117

వ. అని పీఁకాల్పిన నతం డట్టిగుఱ్ఱంబుల నెందుఁ బడయు నొపుదునో గురుఋణం బెట్లు తీర్చుకొందునో యని డెందంబునం గుందుచు నిద్రాహారంబులు మాని యుండు నందుం దిరుగుచుఁ దగ్గస్థిమాత్రావశిష్టుం డై. 118

చ. గురునకు దక్షిణార్థ మిడఁ • గోరినగుఱ్ఱము లెందునేనియున్
దొరకకయున్న దో దురిత•దుఃఖమునం బడిపోదు నిట్టినా
కరయఁగ నిద్ర రా దెపుడు • నాఁకలి గాదు సుఖంబు లేదు దు
ర్భర మగునట్టి దయ్యె మెయి • భాగ్యము లేటికి భార్య లేటికిన్. 119

తే. హరుల సాధింప నెది యుపా•యంబు దోఁప,దేమి సేయుదు నెటు చొత్తు•నెది దిక్కు
నాకు నీజీవనముధార•ణమున ఫలము, లేదు గాన నంబుధిఁ బడి • పోదు నింక.

తే.†అర్థహీనుఁడు నకృతార్థుఁ ♦ డాధిబాధితుండు ఫలశూన్యకర్ముఁడు ♦ దుర్హృదుండు
హీనసేవోపజీవి భూ♦యిష్ఠఋణుఁ, డావృతుండును సుఖమొందు ♦ టరిది జగతి.
సీ. ప్రణయంబునఁ గ సుహృ♦ద్ధనము గైకొని దాని,నీయఁ జాలనివాఁడు♦మృతసముండు
చేసెద నని చెప్పి ♦ చేయకుండినవాని, కరయ నిష్టాపూర్తు ♦ లవి నశించు
ననృతంబునకుఁ జాలి♦నట్టిపాతక మొండు,గానంగరాదు లో♦కములయందుఁ
దెలియఁ గృతఘ్నున ♦ కిలలోన నిష్కృతి, గలుగఁ బోదని వేద♦ములు వచించు
తే. నేను బాపిఁ గృతఘ్నుఁడఁ ♦ గృపణుఁడను న,సత్యవాదిని ఖలుఁడ నా♦చార్యకార్య
మాచరింపనివాఁడఁ బా♦పాత్ముఁడను, వినుమ నుంటిని నరకంబు ♦ వడయు నుంటి.
తే. వేల్పులందొట్టి యెవ్వరి ♦ వేఁడలేను, వేడినను వార లిత్తురో ♦ వేఁడ వీవు
లేదు పో మ్మందురో జన్మ ♦ మీఁదరిసెగు,వీరు న న్నాదరింతురో ♦ విత్త మిచ్చి.
క. అని కొంత చని యంతలోన. 124
ఉ. ఎవ్వరి నాశ్రయింపఁ బని ♦ యేమి చరాచరభూతసంచయం
బెవ్వని రక్షణంబున ర♦హిం జనుచుండు నధీశ్వరుండు తా
నెవ్వఁ డనాదిమధ్యలయుఁ ♦ డెవ్వఁడు వాని జనార్దనుఁ హరిఁ
దివ్వనిభక్తిఁ గొల్చి చని ♦ దేశికరాజఋణంబుఁ దీర్చెదన్. 125
వ. అని నిశ్చయించియున్నసమయంబున నట నతనిబాలసఖుం డగుగరుడుండు దర్శనం
బిచ్చి సంప్రహృష్టాంతరంగుండై యి ట్లనియె. 126
చ. సుహృదుఁడ వీవు ని న్నిపుడు ♦ చూడఁగ వచ్చితి విష్ణునానతిన్
సుహృదభిలాషముఁ జలుపఁ ♦ జూచినవాఁడె సుహృద్వరుండు నీ
సుహితముఁ దీర్ప నాకు విధి♦చోదితకార్యము సూవె యోమహా
మహ నను నాప్రభావమును ♦ మానసమందు నెఱింగియుండవో. 127
వ. గాలవా నీవు నీకార్యంబున కేయేదిక్కునకుం బోవం దలంతు వాయాదిక్కునకు
నిన్నుం గొనిపోదు ర మ్మని మఱియును. 128

గాలవునకు గరుత్మంతుఁడు ప్రత్యేకమై పూర్వాది దిగ్విశేషంబు లెఱింగించుట.

తే. తనరు దిక్కులు పూర్వము ♦ దక్షిణమ్ము,పశ్చిమమ్ము త్తర మ్మన ♦ బ్రాహ్మణేంద్ర
యందు నందు విశేషము♦లమరియుండు,నందుఁ బ్రాగ్దిశఁ జెప్పెదు♦నాది వినుము.
సీ.*సవిత్రుఁ డెం దుదయించి ♦ సావిత్రితో యజు,ర్వేదం బెఱింగించె ♦ విప్రతతికిఁ
దొలుదొల్త మతి యెందు ♦ నెలసి తేజంబున, నఖిలజగంబుల ♦ నావరించె

† దుర్హృదుఁడు = చెడ్డహృదయము గలవాఁడు. * సవిత్రి = గాయత్రి.

సాధ్యాదులకుఁ దప♦స్స్నాన మా నెట ధర్మ,చక్షువులప్రతిష్ఠ ♦ నలువఁబడియె
హుతవహుఁ డెచ్చె ను♦హుతహవ్యముం గొని, సకలదిక్కుల సుర♦సమితి కొసఁగు

తే.† నచట దాక్షాయణులు పుట్టి ♦ రచటఁ గశ్య
పుఁడు ప్రజలఁ గాంచె నచట ఋ♦భుక్షుఁ డమర
రాజ్యమునం దభిషిక్తుఁడై ♦ క్రాలెఁ బూర్వ
మమరు లావరించుటఁ బూర్వ ♦ మయ్యె నద్ది. 130

సీ. అందు దానిసోమము ♦ నమరులు ద్రావిరి, హుతవహుల్ సంతృప్తి ♦ నొంది రందు
నం దభిషిక్తుఁడై ♦ పొందె నప్పతి రాజ్య,మును వసిష్ఠుఁడు ఖ్యాతిఁ ♦ బొందె నందు
నందు హావిర్ధామ ♦ మాహరింతురు మును, లుదితార్కుఁడు ఖిలాళిఁ ♦ జిదిమె నందు
నం దమరుల్ గొందురు ♦ యజ్ఞాదిభాగముల్, నాకపురద్వార ♦ మలరు నందు

తే. నందుఁ బోయిన నీకార్య♦ మగు నటంచుఁ, దోఁచెనేనియుఁ జెప్పుము♦త్రోవ గాని చను
నాఁడ నిన్నని చెప్పి యం♦వైన్యతేయుఁ, డలరఁ బేర్కొనె దక్షిణం♦బప్పు డిట్టు మఱియుం

క. మున్ను వివస్వంతుం డొక,జన్నము గావించి యద్ది♦నన్ దక్షిణ గా
నెన్న నిడె గురున కందున, నన్నుత మగు దక్షిణాఖ్య ♦ సార్థం బగుచున్. 132

సీ.‡ పితృపక్ష మటఁ బ్రతి♦ష్ఠితము లోకత్రయ,మున నూష్మపులు వేల్పు♦లొనరుదు రట
లలి నుండ్రు పితృదేవ♦తలు విశ్వులును నైరృ,తులు రాజఋషులును♦దోయములు ఋ
త్రుటిలవాదిగఁ గాల ♦ మట నిశ్చయ మగు ద్వి,తీయధర్మద్వార ♦ మై యగు నది
ధర్మంబు సత్యంబు ♦ కర్మంబు నట తొప్పు, కార్మికులకు నది ♦ గతి యనఁ దగు

తే. నచట మందరకుంజము♦లందు విప్ర,గృహములందును గంధర్వ♦ లెల్లవేళ
గాన మొనరింతు రట సామ♦గానము విని, రైవతుఁడు రాజ్య మీఁగి వి♦రాగి యయ్యె.

క. ఆవలనన్ సావర్ణియు, యావక్రీతుండుఁ జేసి♦వట్టినియమమున్
వేవెలుఁగు దాఁట కుండెను, నేవేళన్ దానిమహిమ ♦ మే మన వచ్చున్. 134

సీ. అటఁ దపస్స్థుఁడై ♦ యమరత్వమును గాంచె, రాక్షసేశ్వరుఁ డైన♦రావణుండు
వృత్రాసురుం డట ♦ వృత్తఁబునం జేసి, యింద్రశత్రుం డయి ♦ యెనక మెసఁగె
నందుఁ బొందిన యెల్ల♦ప్రాణములున్ వెండి, పంచవిధంబు లై ♦ పరఁగుచుండు
సుఖదుఃఖముల కది ♦ చోటు దుష్కృతకర్ము,లందు విక్లేశము ♦ నొందుచుందు

తే. రందు వైతరణీనది ♦ పొందుపడును, నార్యుఁ డుండుండి వర్షించుఁ ♦ జుట్టి మరల
నుత్తరాయణగతుఁ డయి ♦ యుర్వి సర్వ,రసములం బీల్చుచుండు న♦రాగుఁ డగుచుం

---

† దాక్షాయణులు = దక్షపుత్రికలు; ఋభుక్షుఁడు = ఇంద్రుఁడు. ‡ ఊష్మపులు = ఆవిరిం దినువారు.

చ. ఆఁకట నే నటఁ మెలఁగు • నట్టిఁడ నై గజకచ్ఛపంబులన్
వీఁక మెయిన్ వధించి తిని • విక్రమవంతుఁడ నైతి భాస్కరుం
డాకడ నుండి చక్రధనుఁ • డన్ వరపుత్రునిఁ గాంచె మున్నతం
డే కపిలుండు సాగరుల • కెల్ల మహార్తిని గూర్చినట్టిఁడున్. 136

తే. అచట శివ యను బ్రాహ్మణి • యఖిల వేదములు చదివి సిద్ధిఁబొందె న • హ్వాంత భాస్క
రాగ్నుల కభేద్య మగుతమం • బలరఁ గ్రాలు, వాసుకిప్రపాలితభోగ • వతిపురంబు. 137

క. ఇది యాదక్షిణదిశకుం, బొదలెడుమార్గంబు నీకుఁ • బో నిష్టము చె
ప్పెదు వే కాదేఁ బశ్చిమ, పదముం బేర్కొందు విను మ • హితాత్ముఁడ వై. 138

క. దినపశ్చిమభాగంబున, వనజప్రియుఁ డెదుఁ దనదు • వరకిరణము లె
ల్లను విడిచిన కారణమున, ననువొందుం దిక్కు పశ్చి • మాహ్వయమున నై. 139

సీ. *అచటఁ గశ్యపునాజ్ఞ • నభిషిక్తుఁడై జలరక్ష సేయుచుఁ బాశి • రాజ్య మేలు
నందు షడ్రసముల • నానిచంద్రుఁడు శుక్లపక్షంబునం బుట్టి • ప్రబలుచుండు
నట వాయుసంయుతులై దైత్యు లెందఱో, కదల నేరక యుంద్రు • గర్వ ముడిగి
కడనుండ ప్రసరించు • కడ నస్తశిఖరిపైఁ, బ్రణతుఁడై సూర్యుఁడు • ప్రతిఫలించు
తే. సంజవడ నిద్రయును రాత్రి • సరగ వచ్చి, యాయురర్ధమును హరించు • నఖిలజనుల
కచట నిద్రించుదితిగర్భ • మచలభేది, ప్రక్కలింప మరుద్గణ • మొక్కఁ డొదవె.

సీ. అట హిమవన్మాల • మది మందరముదాఁక, వ్యాపించు నంతము • వడని దగుచు
నటఁ గనకాంబురు • హాంచితం బగు నబ్ధి, కడఁ బాఁడిఁ బిదుకును • గామసురభి
యట సముద్రమునందు • నగపడు రాహుక, బంధము శశిసూర్య • భయద మగుచు
నట నదృశ్యం బైన • హరిరోమములఁ దనువాని, గాంధర్వ మది వినఁ • గలుగు నెపుడు
తే. నచట హరిమేధసునిపుత్రి • యగుధ్వజవతి, మిహిరశాసనమున మింట • మెలఁగుచుండు
నచట వాయ్వగ్నివారివి • హాయసమ్ము, లాహ్నికము నైక మగుదుఃఖ • మడఁచివైచు.

వ. అచ్చటనుండి సూర్యగమనంబు తిర్యక్ప్రచారంబు నొందు నం దష్టావింశతిరాత్రంబులు నక్షత్రంబులును నాదిత్యమండలంబు నొంది సోమసంయోగంబున వెండియుం బాయుచుండు నదియే స్రవంతులకును సాగరంబులకును నుదయస్థానం బటఁ బన్నగేశ్వరుం డగు ననంతుని నివేశనంబును ననాదినిధనుం డగు నారాయణుని కేతనంబును ననలసఖుం డగు ననిలు నాయతనంబును మరీచిపుత్రుం డగు కశ్యపమహర్షి మహితా

---

* పాశి = వరుణుఁడు.

శ్రీమంబు నున్నయవి చూడు మిది యేతన్మార్గంబు నీ విందుఁ బోవుదు వేనిం
బొమ్ము కాదేని యుత్తరదిగ్విశేషంబు లెల్లం జెప్పెద నాకర్ణింపుము. 142

ఆ. పావ ముత్తరించి ♦ పడయుంగఁ జేయు ని,శ్రేయసంబు గానఁ ♦ జెప్ప నొప్పె
నుత్తరం బనంగ ♦ నుత్తమోత్తమ మైన,దిగ్వరంబు సకల♦దిక్కులందు. 143

తే. పూర్వపశ్చిమదిఙ్మధ్య♦భూమి యగుట, నుత్తరహిరణ్యమార్గ ము♦య్యుత్తరమున
మధ్యమం బని పేరొందె♦మసలఁ డందు,నధముఁ డధార్మికుఁడు ఖలుం♦డైన వాఁడు.

సీ. అట బదర్యాశ్రమ♦మందు బ్రహ్మయు నర,నారాయణులు ననుఁ♦వార లుందు
రచటు సచ్చో హిమ♦వత్పృష్ఠమున మహే,శ్వరుఁ డగ్ని నా వెల్గు♦ప్రకృతిఁ గూడి
దేవగంధర్వసం♦సేవితుం డయి మహా,విష్ణువు మాయచే ♦ వెలుఁగు నచట
నభిషిక్తుఁ డయ్యె న♦యామ్యములప్రదేశము,నఁ ద్విజరాజుగా ♦ నలినవైరి

తే. యందు గగనమ్మతం బగు♦నమలగంగ,శివుఁడు దలఁ దాల్చి వృషమికిఁ ♦ జేర ననిచె
నచట జనియించి పార్వతి♦యభవుఁ గూర్చి,తప మొనర్చె జగం బెన్న♦నెవుడు విడక.

సీ. అట నున్నకైలాస♦మందుఁ గుబేరుండు, యక్షరక్షఃపతి ♦ యై తలిర్చు
వైఖానసాశ్రమ♦ధరిత్రచైత్రరథంబు, మందాకినియు నందుఁ ♦ బొందుపడును
గదళీవనంబు సౌ♦గంధికవనమును, సంతానవృక్షముల్ ♦ చనెడు నందుఁ
గామభోగ్యంబులు ♦ గలవు సిద్ధవిమాన,ములు వేనవే లందు ♦ లలిఁ దలిర్చు

తే.*యందు సప్తమహర్షులు ♦ పొందుపడి ర,రుంధతీదేవి ఋషులందు ♦ రూఢి మెఱయు
స్వాతి యుదయించు నాచక్కి♦జలజభవుఁడు, సప్తతంతు వొనర్చి ప్ర♦శస్తిఁ గాంచె.

వ. †అందుఁ జంద్రసూర్యాదిగ్రహంబులు నక్షత్రంబులును నిత్యంబుఁ బరివర్తనంబు గావించు నట నున్నగాయంతీకాద్వారంబును ధావమాను లగుమహామును లజస్రంబు రక్షించుచుందు రైలబిలస్థానంబున విద్యుత్ప్రభాభిధాన లగునప్సరసలు వదుండ్రు జనించి రా ప్రదేశంబునం హరి త్రివిక్రమావతారంబునఁ ధారిణీక్రమణార్థంబు వెట్టినవిష్ణుపదంబు గల దట నుశీరబీజస్థానంబున జాంబూనదసరంబున మరుత్తుం డనురాజర్షి జన్నం బొనరించె నచ్చోట జీమూతుం డనువిప్రర్షి తనకుం దొరకినజైమూతం బనుకనకాకరంబు భూసురాధీనంబు గావించె నందు దిక్పాలురు ప్రతిదినంబునుం గూడి తమతమకార్యంబులు నిర్ణయించుకొందు రని యిట్లగరుత్మంతుం డెల్లదిక్కులు నెఱింగించి మన మిపు డెందుఁ బోవుద మెఱింగింపు మనిన గాలవుండు ధర్మచక్షుస్సులు గల్గి దేవతాసాన్నిధ్యంబున కైనపూర్వంబునకు పూర్వ

* సప్తతంతువు = యజ్ఞము: † క్రమణము = కొలత.

మఱుఁగ నిష్టం బనుటయు నతం డతనిం దనవీఁపున నెక్కించుకొని గగనంబునకు లంఘించి మహావేగంబునం బఱచుచుండం గాందిశీకుండై గాలవుం డి ట్లనియె.

గాలవుండు గరుత్మంతునితో దేశాటనంబు సేయుట.

సీ. పఱచునీరూపంబు ♦ ప్రాణ్ణంబున సహస్రభానునిరూపంబుఁ ♦ బరిభవించుఁ
బఱువాతాహతిఁ ♦ వృక్షము లెల్ల ని, న్ననుసరించెడునట్టు ♦ లయ్యెఁ గనుము
వనధులుం గొండలు ♦ ఘనములుఁ మనతోడ, వచ్చునట్టివ యయ్యె ♦ నుచ్చలించి
నాగనక్రాదులతో గగనంబున, కెక్కి మట్లాడెడు ♦ నల్లజలధు
తే. లిపుడు నీఱెక్కమ్రోఁతచే ♦ నెంతయేని, నాచెవులు వ్రీలెఁ జెవుడయ్యె ♦ నాదుకన్నుఁ
గవకుఁ జీఁకట్లు గాఁ గొంకు ♦ గానరాదు, భ్రమణ మొందు మనం బది ♦ బమ్మరిల్లి.

ఉ. నీతను విట్టు లుండు నన ♦ నేరను గాని త్వదీయనేత్రముల్
జాతిమణుల్ బలెన్ వెలిఁగి ♦ సారెకు న్మిఱుమిట్లు గొల్పెడున్
నీతనుసంభవాగ్ని ధర ♦ ణీతల మెల్ల వెలుంగఁజేయు నే
నీతఱిఁ దాళఁజాల నొక ♦ యించుక నీగమనంబు నాఁగవే. 149

మ. అటు గాకుండిన నాకు మృత్యుముఖమం ♦ దానట్టిచందం బగున్
గటా! గుర్వర్థము నాదుబాస వితథం బై ♦ గన్పట్టు నే దుర్గతిన్
పిటతాటంబుగఁ బొంద నై చెడుదు నో ♦ నీరోద్భవాధీశ య
క్కటికం బేర్పడ నన్నుఁ జూడు మనుచున్ ♦ గాటంబు గుయ్యొట్టుచున్. 150

క. నవ్వుచు నవ్విహగేంద్రుఁడు, తివ్వునఁ జనుచుండి యిట్లు ♦ తెచ్చవడి మదిన్
నవ్వగ నొందకు మరణం, బెవ్వలనన్ వచ్చుఁ గాల ♦ మేర్పడ కుండన్. 151

వ. నీ కంతభయంబయేని నదె సముద్రాంతికంబున ఋషభపర్వతంబు గల దందుఁ గొంత సేపు విశ్రమించి భుజించి పోవుద మని నిమేషాంతరంబున నవతరించి గాలవుం డించె నంత వా రిర్వురు నాప్రాంతంబునఁ దపంబు న్నశాండిలి యను బ్రాహ్మణిం గాంచి నమస్కరించి తత్కృతాతిథ్యంబు గ్రహించి మంత్రోపబృంహితసిద్ధాన్నంబు భుజించి భూతలంబున శయనించి ముహూర్తాంతరంబునన మేలుకాంచి గమనోన్ముఖు లై రంతలో గరుత్మంతుండు దనతనూరుహంబు లన్నియుం దుల్లి రొండ లెల్ల మాంసపిండోపమంబై యుండం గాంచి గాలవుండు విషణ్ణహృదయుండై యిది యేమి నీ కిట్లయ్యె నయ్యో మన మిం దెంతకాల ముండవలయునో కదా యిది యంతయు నాదురదృష్టంబ కాని వేఱు కా దని వగచుచున్నం గని పన్నగాశనుండు శాండిలిం జేర్కొని యతని కిట్లనియె. 152

తరువోజ. కడఁకతో నీదేవి ♦ కమలజుం డున్న ♦ కడకును విష్ణుని ♦ కడకును మృడుని
కడకును ధర్ముని ♦ కడకును నిన్నుఁ ♦ గయికొని పో నెంతుఁ ♦ గాన లోఁ గనలి
కడుకొని శపియించెఁ ♦ గాఁబోలు నీమొఁ ♦ గను భక్తి భజియింతుఁ ♦ గాఁ గంచు నామొ
కడ కేఁగి ప్రణతుఁడై ♦ గరుడుండు తల్లి ♦ కాచి రక్షింపవే ♦ కరుణ నన్ సైఁచి. 153

వ. అని యనేకవిధంబులం బ్రార్థించినం బ్రసన్నయై శాండిలి వాని నెప్పటియట్ల గావించి మముఁబోంట్ల కపచారంబు గావింప కుండునది యని చెప్పి యంపి పుచ్చె గరుత్మంతుండును దొంటియట్లు బలవీర్యసమన్వితుండై శాండిల్యానుమతంబు నడపి గాలవుం గొని చనియె నమ్మార్గంబున విశ్వామిత్రుండు ఎదురుపడి వైనతేయుండు వినుచుండ గాలవుం బిలిచి నీయిచ్చుగురుదక్షిణకై ప్రతీక్షించుచుంటి నని యథేచ్ఛం జనియె నంత సుపర్ణుండు గాలవా నీచేత ధనంబు లేక ఘోటకంబులం బడయు టరిది ధనార్జనం బవశ్యకర్తవ్యంబు గావున మన మిపుడు సోమాన్వయాభరణుండును నహుషపుత్త్రుండు నగుయయాతికడకుం బోవుద మాతండు ధర్మాత్ముండు నాకు మిత్త్రుండు నీమనోరథం బీడేర్చు నని వానిం దోడ్కొని ప్రతిష్ఠానపురంబున కరిగి యయాతిం గని తమవచ్చినకార్యం బెఱింగించి యిట్లనియె. 154

గాలవుఁడు గుఱ్ఱంబులకై యయాతిని యాచించి మాధవి యనుకన్యం గొనుట.

ఉ. *నాహుషరాజ గాలవుఁడు ♦ నాఁ బడు విప్రసుతుం డితండు వి
ద్యాహతకల్మషుండు కుశి♦కాత్మజశిష్యుఁడు నాకు మిత్త్రుఁ డు
త్సాహముతోడఁ దాన గురు♦దక్షిణ నీయ దలంచి వీతిసం
దోహము నీయఁ జాలక ని♦నుం గన వచ్చెను దద్ధనార్థి యై. 155

క. నీవలన భిక్షఁ గైకొని, దేవాభుఁ డితండు గురుని♦దెస ఋణముక్తుం
డై వెలయఁ జేయఁ దప మది, గావించును నీకు శుభము ♦ ఘనతరకీర్తీ. 156

ఉ. దాతవు నీవు పాత్ర మగు♦ధారణిదేవుఁ డితండు దానముల్
ఖ్యాతికి వచ్చు శంఖమునఁ ♦ గ్రాలెడుదుగ్ధమురీతిఁ బూతమై
భూతలనాథ నీతపము ♦ పూర్ణతఁ గాంచినయట్టి దాను నా
నాతఁడు గాలవుం గరుడి ♦ నారసి యిట్లను సత్యసంధుఁడై. 157

మ. †కలరర్కాన్వయసంభవుల్ నృపతు లి♦త్యాత్మభాగమం దెందఱో
తులితశ్రీదులు వారిఁ గా దనుచు నెం♦దుం బొందఁగాఁ బోనినా

* నాహుషుఁడు = నహుషపుత్త్రుఁడు, యయాతి. వీతి = గుఱ్ఱము.
† శ్రీదుఁడు = కుబేరుఁడు.

కలనం బొల్చితి రిరు ధన్యుఁడను నేఁ • గీర్తింపఁగా నైతి మ
త్కులముం బావన మయ్యె దేశమును బేర్కొ నయ్యె నెయ్యంబునన్. 158

క. మీకోరిక చెల్లించుట, నాకున్ విధి యైన నట్టి•నవ్యాశ్వంబుల్
నాకడను లేవు తొలుతన్, వాకొనఁ దగునర్థ మిపుడు • వలదను నాకున్. 159

తే. అర్థి వచ్చి నిరాశుఁడై • యరిగెనేని, భవనభర్తకుఁ గీడని • పలికి రార్యు
లందునన్ యుష్మదాగమ•నార్థ మెల్ల, మోఘము నొనరింప నోప న•నఘులార. 160

సీ. దీని కొక్కయుపాయ • మేను గంటి వినుండు, గలదు మాధవి యనఁ • గన్య నాకు
రూపయౌవనముల • రూఢి కెక్కినయది, దాని నీగాలవ•మౌని కిత్తు
నీతఁ డాయమఁ గొని • యేరాజునకు నైన, నిచ్చిన సామ్రాజ్య•మేని యిచ్చు
వార్వంబు లనఁగ నే•పాటి దౌహిత్రలా,భము నాకుఁ గలుగు ని•ఫక్కివలన

తే, అనుచు మాధవిఁ దెచ్చి య•య్యమ్మనుజవిభుఁడు
గాలవున కిచ్చి వీడ్కొల్పె • గాలవుండు
గన్నియం గొని గరుడితోఁ • గదలి చనియె
హరుల నీఁజాలురా జెందుఁ • బఱఁగు ననుచు. 161

ఆ. అంతలోన గరుడుఁ • డశ్వములకు మార్గ, మనువుపడియె నింకఁ • జనియెద నని
వీడుకోలు వడసి • వెస నేగె స్వనికేత,నంబుదారి బట్టి • యంబరమున. 162

గాలవుఁడు మాధవివలన గుఱ్ఱంబులం బడయుట.

వ. అంత గాలవుండును గొంత చింతించి కన్యాసహితుండై యయోధ్యాపురంబున కరిగి ప్రజాభిరాముండై పరమతపంబున్న హర్యశ్వుం డను నిక్ష్వాకుకులరాజన్యుం గని కన్యం జూపి నాకు నేకకర్ణసీలంబులు చంద్రశుభ్రంబు లగు నెనమన్నూఱువారువంబు లుంకువయిచ్చి దీనిం గైకొను మనుటయుం దదీయరూపశ్రీవిమోహితుం డగునతం డాలక్షణవతిం గొన నెంచియు నించుకదైన్యంబు దోఁప దనకడ నట్టిహయంబు లిన్నూఱుమాత్రమ కలవు వీనిం జేర్చి కొదవ కితరాశ్వంబు లెన్నియేని నీ కిచ్చెద నిచ్చిగురాకుఁబోఁడి నా కిమ్మని ప్రార్థించిన గుర్వర్థంబు దానం బూర్ణంబుగామికిం గొందలం బందు గాలవుం గని మాధవి యిట్లనియె. 163

ఆ. మునివరేణ్య నాకుఁ • బుత్రులు గలిగినఁ, గన్యకాత్వ మీద్ది • కదలకుండ
వర మొకండు మున్ను • కరుణించె నొకమౌని, న న్నొసంగ నొవ్వ • నల్వురకును.

వ. ఇట్లు సమయంబుచేసి నన్ను వీని కిచ్చి వచ్చినగుఱ్ఱంబులం బుచ్చుకొని మఱియు నొండుచో నిట్లు చేయుచు వచ్చిన నీగుర్వర్థంబు సంప్రాప్తం బగు నాకును నల్వురు

కొడుకులు పుట్టుదు రనిన నతండా నని సంకేతంబు సేసి హర్యశ్వున కచ్చంద్రాస్య నిచ్చి యశ్వంబులం బుచ్చుకొని వలసినప్పుడు గొంపోదు నని వాని వానికడన యుంచి గమించె హర్యశ్వుండును దానితోడం గ్రీడించుచుఁ గులదీపకుం డయిన కుమారుం గాంచె నక్కుమారుండు వసువులకన్న వసుమత్తరుం డగుటం జేసి వసుమనసుండు నాఁ బరఁగె నంతఁ గొంతకాలంబునకు గాలవుండు వెండియుఁ వచ్చి మాధవిం గొనిపోయి కాశీశ్వరుం డగుదివోదాసునకుం దొంటియట్ల సమయంబు చేసి యిచ్చి యిన్నూఱుతురగంబులం బుచ్చుకొని వాని నంద యుంచి చనియె నంత దివోదాసుండును స్వాహాయందు వహ్నియుఁ, బ్రభావతియందు భాస్కరుండును, శచియందు వాసవుండును, రోహిణియందుఁ జంద్రుండును, నూర్మిళయందు యముండును, గౌరియందు వరుణుండును, బుద్ధియందు ధనేశ్వరుండును, లక్ష్మియందు నారాయణుండును, జాహ్నవియందు సముద్రుండును, రుద్రాణియందు రుద్రుండును, సరస్వతియందు బ్రహ్మదేవుండును, నదృశ్యంతియందు వాసిష్ఠుండును, సుకన్యయందుఁ జ్యవనుండును, సంధ్యయందుఁ బులస్త్యుండును, వైదర్భియందు నగస్త్యుండును, సావిత్రియందు సత్యవంతుండును, బులోమయందు భృగుండును, నదితియందుఁ గశ్యపుండును, రేణుకయం దర్చీకుండును, హైమవతియందుఁ గౌశికుండును, దారయందు బృహస్పతియును, శతపర్వయందు శుక్రుండును, నూర్వశియందుఁ బురూరవసుండును, సత్యవతియందు బుచీకుండును, సరస్వతియందు మనువును, శకుంతలయందు దుష్యంతుండును, ధృతియందు ధర్ముండును, దమయంతియందు నలుండును, సత్యవతియందు నారదుండును, జరత్కారువునందు జరత్కారుండును, బ్రతీచ్యయందుఁ బులస్త్యుండును, మేనకయం దూర్ణాయువును, రంభయందుఁ దుంబురుండును, శతశీర్షయందు వాసుకియును, మార్కుర్చ్యయందు ధనంజయుండును, వైదేహియందు రాముండును, రుక్మిణియందు జనార్దనుండును, బోలె నామాధవియందు నభిమతక్రీడలం దేలుచుఁ బ్రతర్దనుం డను నొక్కపుత్త్రుం గనియె నప్పుడు గాలవుం డెప్పటియట్ల వచ్చి కన్యం గొనిపోయి భోజనగరాధీశుం డగునుశీనరునకు నెప్పటిచొప్పున నిచ్చి యిన్నూఱు వారువంబులం బుచ్చుకొని వాని నచ్చటన యుంచి చనియె నుశీనరుండును దానితోడ నానావిధభూధరకందరంబులందును నదీనదపులినప్రదేశంబులందును వాతాయనవిమానంబులందును గర్భగృహంబులందును వివిధవిధోద్యానంబులందును రేయుంబవ ళ్ళిష్టోపభోగంబులం దేలుచు శిబి యను పుత్త్రుం గనియె నంతలో నగ్గాలవుం డెప్పటియట్ల వచ్చి కన్యం దోడ్కొనిపోవుచుం

దక్కినయిన్నూఱు గుఱ్ఱంబు లెక్కడ లభించునో యని చింతించుచున్నంత నంత
రిక్షంబునుండి పక్షీశ్వరుండు సాక్షాత్కరించి నీ వెంత ప్రయత్నించిన నిట్టి గొఱ్ఱం
తగుఱ్ఱంబుల నెందునుం బొందఁజాలవు వినుము మున్ను కాన్యకుబ్జదేశంబున
కధీశుం డైన గాధిరాజకూఁతురు సరస్వతి యనుదాని ఋచీకుం డనునతండు తన
కాలుగా నిమ్మని యర్థించిన నతం డక్కన్నె మిమ్మును శుల్కంబుగా నేకకర్ణనీలంబు
లగు శ్వేతాశ్వంబులు వేయి యొసంగుము నీకోరినట్లు చేసెద ననుటయు నమ్మునీం
ద్రుండు సల్లె యని వరుణాలయంబునకుం జని వరుణుం బ్రార్థించి యశ్వతీర్థంబున
నశ్వసహస్రంబు వడసి వానిం దెచ్చి గాధి కిచ్చి కన్యాపరిగ్రహణంబు గావించె
గాధియు వానిం బౌండరీకయాగంబున ఋత్విజులకు దక్షిణగా నొసంగె వారు
నవ్వారువంబుల నిన్నూఱిన్నూఱుగా ముగ్గురురాజులకు విక్రయించిరి తక్కినయి
న్నూఱును నష్టంబయ్యె నిపుడు నీ కుపలబ్ధంబు లయిన యవ్వియే నీ వియాఱునూఱును
హార్షంబులం గొనిపోయి గురునకు సమర్పించి తక్కటివానికిం దొంటియట్లకన్ని
య నిచ్చి కృతకృత్యుండ వగు మనిన గాలవుండు దాని కియ్యకొని వైనతేయసహి
తుండై తా నాయాచోటులం గలఘోటకంబులం గొని పాటలగంధితో విశ్వా
మిత్రునికడకుం జని సర్వంబు నెఱింగించి నమస్కరించి యి ట్లనియె. 165

మ. ఇటు లాఱున్నూఱుతురంగమంబులను నే ♦ నీదేశికార్థంబు దీ
ప్తుటకుం దెచ్చితి నింక నిట్టిహరు లెందెచ్చోఁ గాని చూపట్ట వో
పటుతేజోంచితమూర్తి తక్కినశతద్వంద్వంబునుం గూర్చ ని
చ్చటులాపాంగ నొసంగుదుం గొని నను ♦ సత్యవ్రతుం జేయవే. 166

వ. అని సమయం బెఱింగించి సమర్పించుటయు నతండు. 167

శా. అంతేవాసి వసంగ నీ వగుదు గు ♦ ర్వర్థంబు తీరెం గడుం
గ్లాంతిం జెండ కృతార్థుఁ డైతి వనుచుం ♦ గైకొంచు నక్కన్నియన్
సంతోషించుచు నష్టకాఖ్యసుతు నా ♦ చంద్రాస్యయం దంది సు
స్వాంతుండై సతి నిచ్చి పుచ్చె నతనిన్ ♦ సంకేతకాలంబునన్. 168

తే. అష్టకుఁడు తండ్రి యిచ్చిన ♦ యశ్వములను, బొంది సోమపురప్రభ ♦ బొందుపడిన
స్వపురిమునఁ బట్టభద్రుఁడై ♦ సకలవైభవములతో రాజ్య మేలె ని ♦ వ్వసుధయందు.

వ. *గాలవుండును గరుడసమేతుండై మాధవిం దోడ్కొని చని దాని దానితండ్రి కిచ్చి
సుపర్ణాభ్యనుజ్ఞాతుండై తాను దపోవనంబున కరిగె మాధవియును గంగాయమునా

* ఇందున్న యయాతికథ విపులముగా నాదిపర్వమున వర్ణింపఁబడి యున్నదిగావున నిట సంక్షేపింపఁ బడినది.

సంగమంబునం దనకుం దండ్రి చేయించినస్వయంవరంబు ల్లక యుపవాసదీక్షాది వివిధవ్రతపరాయణయై తపోధర్మంబున నుండె యయాతియును బహువర్షసహస్రంబులు తీర్థావలయంబు పాలించి బహువిధయజ్ఞదీక్షితుండై స్వర్గంబునకు నిర్గమించి దుర్మానంబునం జేసి క్షీణపుణ్యుండై స్వర్గచ్యుతిం బొంది దేవదూతం బ్రార్థించి తదనుగ్రహంబున నైమిశారణ్యంబున యజ్ఞదీక్షితులై యున్న వసుమనః ప్రతర్దనశిబ్యష్టకనాములగు నిజదౌహిత్రులమధ్యంబునం బడియె నంతలో మృగచర్యాక్రమంబునం బరిభ్రమించు మాధవి యట వచ్చి కొడుకులనడుమం బడియున్న కన్నతండ్రిం జూచి వారి వారి కెఱింగించె వారును మాతామహునిం గారవించి తమతమసుకృతఫలంబు లెల్ల వాని కొసంగిరి మాధవియునుం దండ్రికిం దనతపఃఫలంబునం దర్ధం బొసంగె నక్కాలంబున గాలవుండును వచ్చి నిజతపంబునం దష్టభాగం బొసంగె నట్లు వా రందఱును దనకు సుకృతపూర్తి గావించిన నతండు విగతజ్వరుండును దివ్యమాల్యాంబరధరుండును దివ్యాభరణభూషితుండును దివ్యగంధగుణోపేతుండు నై దేవయానం బధిష్ఠించి దివంబున కరిగి పితామహుం గాంచి దేవా నాచేసినసుకృతఫలం బంతయు నొక్కదుర్మానంబునం బోవునే యనిన నతండు పోవు ననుటయు నాఁటంగోలె నతండు తనదుర్మానంబు విడిచి తొల్లిటివిధంబున నెల్లసౌఖ్యంబులం బొందుచు సురలోకపూజ్యుం డయ్యె దుర్యోధనా దుర్మానంబున యయాతి యెట్లయ్యెనో నిర్బంధంబున గాలవుం డెట్లు వడెనో వింటివా నీ వట్టి నిర్బంధంబును దుర్మానంబును మాని క్రోధంబువాఁడవు గాక పాండవులతోడ సంధి గావించుకొని ప్రాజ్యసామ్రాజ్యం బేలుచు సుఖంబుండు మనిన మొండితనంబున నమ్మూర్ఖుం డమ్మునులమాటదెస నాదరంబు సూపుచుం గా నున్నది గాక మానదు మీ రింక నిట్టిమాటలు చెప్పవల దని నిరాకరించుటయు ధృతరాష్ట్రుం డుదరిపడి క్రూరాత్ముండు వీఁడు మహామునులమాటలుం బాటింపఁడే నేమి సేయుదు నని వగచుచు వాసుదేవునిదిక్కు మొగంబై దేవా మందబుద్ధి యగువీఁ డెంద ఱెన్ని చెప్పినను వినకున్నవాఁడు నీవైనను వీని ననునయించి బోధించి చక్కఁజేయు మని ప్రార్థించినం జిత్తగించి రమాధవుం డాసుయోధనుం బిలిచి యి ట్లనియె. 170

శ్రీకృష్ణుఁడు దుర్యోధనునకు హితము చెప్పుట.

ఉ. ఓయి సుయోధనా శమము ♦ నుల్లమునం దలపోసి మీకు నే
నీయెడఁ బల్కువాక్యముల ♦ నెల్ల సమాహితచిత్తవృత్తి వై
నీయెడ నిల్పు మల్పులను ♦ నీచులు నేయుఁగ నైనకజ్జముల్
బాయవు నక్కలంబునను ♦ భాసిలు మేటివి నీకి టొప్పునే. 171

తే. నీప్రవృత్తి యధర్మమై • నింద్యమై యనర్థదాయకమై ఘోర•మై సమస్త
బంధునాశకమై యుండెఁ • బార్థివేంద్ర, దాని విడనాడి శ్రేయము•లూనవయ్య. 172

చ. తులువలబుద్ధులం దగిలి • దుష్టపథంబున మెట్టఁ బోక పు
త్రులఁ బ్రియమిత్రులం బ్రజలఁ • బ్రోచెడువాఁడవయేని పాండుపు
త్రులవరమైత్రికై మనుము • ద్రోణులు భీష్ములు బాహ్లికాంబికే
యులు కృపులున్ మహీజనులు • నుల్లమునం దగ మెత్తు రిత్తఱిన్. 173

మ. శ్రుతవంతుండవు నీవు నీపితృజనుల్ • సూచించుచందంబునం
గృతకృత్యుండవు గమ్ము మేలగు ధరి•త్రి న్నీకు లోకమ్మునన్
మతిమంతుండు విపత్తులైనతఱి రా • మన్నించి మాతాపితృ
ప్రతిపన్నార్థము సర్వసిద్ధి సుఖముల్ • బ్రాపించి దీపించెడున్. 174

ఆ. తనకుఁ గూర్చుహితుల•ధర్మోపదేశంబు, వినఁగ నొల్లనట్టి•వెడఁగు తాను
దనకుఁ దోఁచినట్లు • చని తులువలమాట, విని విపత్తు లంది • వెగడు గుడుచు. 175

క. ముఖ్యామాత్యులవాక్యము, సఖ్యంబునఁ జేసి వినక • జ్ఞాతులతోడన్
విఖ్యాతవైరముం గొని, ప్రఖ్యాతిం గాంచఁ డెట్టి•ప్రభుముఖ్యుండున్. 176

ఉ. పుట్టిన దాదిగా నెపుడుఁ • బుణ్యచరిత్రులఁ బాండుపుత్రులన్
గట్టిఁడివై మహాపదలఁ • గట్టుపడం బొనరించుచుంటి వీ
విట్టిఁడవైన నీవయి నో•కింతయు నేఁ బగ నేయఁ బోరు వా
రట్టిపరాక్రమంబుగల • రైనను శాంతమ నంతరించుచున్. 177

సీ. ప్రాజ్ఞుఁ డెవ్వఁ ద్రివర్గ•భాసురంబుగఁ జేయు, నారంభ మహాప్రాజ్ఞుఁ • డట్లు గాక
యర్థకామంబుల • నాశించి పోకడఁ,బెట్టు ధర్మంబు దా • నట్టియెడలఁ
బ్రాకృతుం డింద్రియ•వశ్యుఁడై బాలుని, పగిదిఁ గామంబునే • తగిలి యుండు
ధర్మవిహీనుఁడై • ధరణిఁ గేవల మర్థ,కామంబులను బూని • ఖలుఁడు చెడును
తే. క్రోధవశుఁ డయి యొండు గ•న్గోఁగ లేక, చేయరానిపనుల్ చేసి • చెడుట నిజము
నీవు పాండుపుత్రులపట్ల • నికృతిఁ జేసి,నట్టిచేఁతలు కీడున • కాకరములు. 178

ఉ. సంధి యొనర్పు పాండవుల•సంగతి గల్గిన నీకు నెట్టిగ
ర్వాంధులు నైన వశ్యు లయి • ప్రాంగణమున దరిగాఁపులై నినున్
బంధురభక్తిఁ గొల్చెదరు • పార్థివతల్లజ సర్వకామముల్
సంధిలు నీకు రాజ్యరమ • సంతతమున్ నినుఁ గూడియుండెడిన్. 179

క. సర్వసమర్థులఁ బార్థుల, గర్వంబున నవలఁ ద్రోచి • కర్ణాదులపై
నుర్వీభర మిడి భూతిం, బర్వం దలపోయు దిట్లు • భావ్యం బగునే. 180

క. క్రుద్ధుఁడయి భీమసేనుఁడు, యుద్ధోర్వి న్మెట్టుచుండ ♦ నుండిననీవా
రుద్ధతి విడి పోదురు గా, కిద్ధం బగువాని మోము ♦ నేఁ గన నుండే. 181

ఉ. ఎక్కటికయ్యమందు జగ♦దీశ్వరు నీశ్వరు నొక్కటూకునన్
మొక్కపడంగఁ జేసినస♦మున్నతతేజుఁడు సవ్యసాచి కి
క్కడ మొక్కలీం డ్రినఁగ ♦ నెంచెడు కర్ణుఁడు ద్రోణభీష్ములుం
దక్కినవారు నేరయినఁ ♦ దారు జయింపఁగఁ జాలియుందురే. 182

క. రిత్తజనక్షయ మేమిటి, కిత్తఱిఁ జేయంగ నెంతు ♦ వీ వోకుమతీ
మొత్తమయి వేల్పులెత్తిన, నత్తేజోనిధుల గెల్వ ♦ నరిదియ సూవే 183

తే. *చివ్వ యగునేని యెల్లరుఁ ♦ జెడక పోరు, భ్రాతలన్ జ్ఞాతిబాంధవ♦వ్రాతములను
జూచుకొమ్ము కులఘ్నుఁ డీ♦శుం డనుచు, నుర్వి నపకీర్తిపాలు గా♦కుండ వయ్య.

చ. నిను యువరాజుగా నిలిపి ♦ నీజనకుండు మహామహీశ్వరుం
డసి మది నెంచి కొల్చుటకు ♦ నాస్థపనందను లున్నవారు నీ
వనుఁగులమాట వెంటఁ జన ♦ నైన సయోధనులఁ బొండవేయులన్
జనువునఁ దెచ్చి రాజ్యమున ♦ సామిడి పొందొడఁగూడ నుండుమా. 185

భీష్మద్రోణాదులు దుర్యోధనునకు హితము చెప్పుట.

శా. అంతన్ శాంతనవుండు శౌరివచనం ♦ బౌ నంచు లో నెంచి దు
ష్స్వాంతుం డైన సుయోధనుం బిలిచి వ♦త్సా వింటివే కృష్ణుఁ డ
త్యంతార్థప్రతిపత్తిగాఁ బలికె నీ ♦ కాబుద్ధి గాకుండినం
గొంతైనన్ సుఖ ముండఁజాల వసి నా♦కుం దోఁచి వ్రాకుచ్చితిన్. 186

తే. శ్రేయములఁ బొందనెంచిన♦ధీయుతుండ, వేస మున్యువశుండవై ♦ కాసఁబడక
హరి వచించినవిధమున ♦ నాచరించి, కులము రక్షించుకొను ముయ్యా♦కలఁత మాని.

మ. ధృతరాష్ట్రుండు సజీవుఁడై ధరణిపై ♦ దీపించుచుండంగ నీ
వతికార్పణ్యముతోడ బంధువులతో ♦ నత్యర్థవైరంబుఁ బూ
ని తగం జెప్పినవారిమాట విన కే♦నీ భ్రాతలుం జుట్టలున్
సుతులుం బోవఁ గులక్షయంబు సలుపన్ ♦ జూడంగఁ బోఁ బాడియే. 188

ఆ. శాపథంబు వట్టి ♦ కాపురుషుండవై, మాదృశులు వచించు♦మాటఁ గొనక
చెడఁ దలంపకయ్య చెప్పితి ♦ శోకాబ్ధి, ముంపకయ్య నీదు♦ముఖ్యజనుల.. 189

వ. అనిన నమర్షవశుండై బిట్టు నిట్టూర్పు నిగిడించుచుం గూరుచున్న దుర్యోధనుం
గాంచి చాపాచార్యుం డిట్లనియె. 190

---

* చివ్వ = యుద్ధము.

క. శౌరియు శాంతనవుండును, ధీరులు మేధావు లిట్లు • తెలిపిరి నీకున్
వారలహితంబు చేకొని, ధారుణి మన నెంచవయ్య • తాత్పర్యమునన్. 191

ఆ. నిన్నుఁ బ్రోత్సహించు•నీచు లెల్లరు పోరు, పడఁగఁ జూడఁ దలఁచు•వార కాని
కర్జ మరయువారు • కారు పరులనెప్పి, తనకు నెప్పి యగాని • తలఁచి చూడ.

తే. వాసుదేవార్జునుల్ గల•వలన విజయ, మగుట నిక్కము చెప్పితి • నవల వగచి
ఫలముఁ గాంచవు చుట్టాలఁ•బ్రజల నెల్లఁ, జంపుకొనఁగయ్య మాపంపు•నలువుమయ్య.

మ. జమదగ్నిప్రభవుండు నీ కిపుడు వా•త్సల్యంబునం జెప్పెఁ గృ
ష్ణమహాత్వంబును జిష్ణుశక్తియును ద•త్సర్వంబు నాలించియుం
గ్రమముం దప్పినవాఁడ వైన నినుఁ దీ•ర్పం జాలు నెవ్వాఁడు నీ
ప్రముదం బెట్లగు నట్లు సేయు మిఁకఁ జె•ప్పంబోము మే మెవ్వరున్. 194

వ. అనంతరంబ విదురుం డిట్లనియె. 195

శా. నీకై శోకము నొందఁ గాని విను మీ•నీతల్లియుం దండ్రియున్
జీర్ణుల్ వృద్ధులు వీరికై వగతు ని•న్నీ నీవు దుష్టుండవై
కాఁకం జేసి కలత్రయుంబు నలుపం•గా దిక్కులే కారులై
శోకింపంగల రంచు నాననము నే•చుం డింత దావాగ్నియై 196

వ. అనంతరంబ సకలపరివారవృతుండై యున్న కన్నకొడుకుం బిలిచి ధృతరాష్ట్రుం డిట్లనియె. 197

మ. విను మోతండ్రి దయాళుఁ డీతఁడు జగ•ద్విఖ్యాతచారిత్రుఁ డీ
తనివాక్యంబునఁ జేసి శాంతమతివై • తర్కింప కొం డమ్మహా
త్మునిఁ గాంతేయునిఁ గాన నేగి చెలిమిం • దోతెచ్చి తత్ప్రీతిగా
జను మల్లైన సమస్తలోకమునకున్ • సౌఖ్యంబు సంధిల్లెడిన్. 198

వ. అని పలుకుచున్న సమయంబున భీష్మద్రోణాదులు వెండియును. 199

సీ. ఏకరథారూఢు•లై కృష్ణు లిద్దఱు, వీఁక సన్నద్ధులు • గాకమున్న
గాండివంబుననుండి • చండకాండంబులు, పిడుగులై నీమీఁదఁ • బడకమున్న
కుంతీసుతాగ్రజు•క్రోధతామ్రాక్షులు, నీదు సేనలమీఁద • నిలకమున్న
గదఁ బూని భీముఁడు•గజయూథములమీఁదఁ, బడి కుప్పఁగూల్చుచు•నడకమున్న

తే. నకులసహదేవులు విరాట•నందనులును, యజ్ఞసేనుఁడు నాత్మజు • లాది గాఁగ
యోధవీరులు నీబలం•బుక్కడంపఁ, దిగకమున్న సంధిం జేయు • మొగిఁ గుమార.

ఉ. మ్రొక్కిన నిన్ను ధర్మజుఁడు • మూర్కొని మూర్ధము గ్రుచ్చి యెత్తెడుం
జక్కఁ గవుంగిలించెడును • సారెకు భీముఁడు సవ్యసాచియున్

మ్రొక్కెడు మాద్రినందనులు ♦ మోమునఁ గోర్కెలఁ గల్గ భజింత్రు నీ
విక్కరణిం బొనర్చిన మహీ♦క్షితు లిందఱకు న్ముదం బగున్. 201

వ. అనిన విని దుర్యోధనుండు మధుసూదనుం గాంచి యి ట్లనియె. 202

దుర్యోధనుండు శ్రీకృష్ణునితోఁ దనతప్పులేమి నెఱింగించుట.

మ. *తగ వీక్షించి వచించు టొప్పు నదియే ♦ దామోదరా నీవు నీ
జగతీనాథుఁడు భీష్ముఁడున్ విదురుఁడున్ ♦ జాపేజ్యుఁడు న్నన్ను నే
తెగ నాడం గముకింత్రు పాండవులపై ♦ ద్వేషింతు నం చెంచి నా
దగుతప్పే యది యొడ్డితప్పు తలపో♦యం బోవ నెల్లప్పుడున్. 203

తే. పాండుపుత్రులపై నీకు ♦ భక్తి యగును, గాన నీ వెట్లు పలికినఁ ♦ గాని చెల్లు
వీర లందఱు న న్నేల ♦ వితగ నాడ, నాదుసపచార మింతయు ♦ లేదు వినుము.

సీ. ద్యూతప్రియుండ నయి ♦ యే తెంచి శకునితో, నాడి ధర్మజుఁ డోడె ♦ నఖిలరాజ్య
మవలఁ బునర్ద్యూత ♦ మయ్యె నందును నోటు, వడుట వారికి వన♦వాస మయ్యె
నిందు నాత ప్పింత♦యేఁ గల్గునే వీరు, నీవును జెప్పంగ ♦ నేతురయ్య
మఱియు నిప్డును వారు♦మాత్స్యపాంచాలాది,మనుజేంద్రులంగూడి♦మత్సరమున

తే; వచ్చుచుండిరి మముఁ దాఁక ♦ వారి నాఁగ, నేము సన్నద్ధులము గాక ♦ యెట్టులుండఁ
గలము చెప్పుము మేముగ్ర♦కర్మమునకుఁ,బూనుకొంటిమొ వార లే♦పూనుకొనిరొ.

ఉ. మార్తురు దాడి గా నెఱిఁగి ♦ మానసముం గలఁజేఁడు వారికిన్
గూర్తు నటంచు మ్రొక్కఁ జనఁ ♦ గూడునె క్షత్రియుఁ డైనవాఁడ నే
నార్తికి నై మహేంద్రుఁ డగు♦నంతటివాఁ డెదిరించి వచ్చెనే
నోర్తుమ కాని బీరమున ♦ నోటిలఁబోము పరాఙ్ముఖమ్మునన్. 206

మ. కులధర్మంబునఁ జేసి బీరమున మా♦కుం బోరుటె ముఖ్యమై
తలపోయం దగె గెల్తుమేని యనప♦త్నం బైనరాజ్యంబునం
బొలుపుం గందుము కాద యే నరిధను♦ర్ముక్తాస్త్రపాతంబునన్
లలి మే నీగి సురాలయంబునను మే ♦ లైకొందు మెల్లప్పుడున్. 207

ఆ. పోర మేమకాని ♦ వారకానీ రాజ్య, మేలుకొనుట యొకఁడు ♦ పోలుఁ గాని
మాకు సంధి యనెడు♦మాటయే గలుగదు, నిక్క మింతవట్టు ♦ నీరజాక్ష. 208

ఉ. బాలుఁడనై యొకింతయును ♦ బ్రాజ్ఞత లేక మెలంగునాఁడు మా
పాల వసించి పాండవులు ♦ పార్థివతల్లజు నాశ్రయించి పాఁ

---

* చాపేజ్యుఁడు = ద్రోణాచార్యులు.

బాలు గ్రహించి రర్వి రొయిక • ఫక్కిని మా కది దక్కె నింక నీఁ
బోలదు వాఁడినూదికొన • మోపెడినంతటినేలయేనియున్. 209

శ్రీకృష్ణుండు దుర్యోధనునకుం బ్రత్యుత్తరంబు సెప్పుట.

క. *అని తెంపరి యై పలికిన, విని వనజాక్షుండు క్రోధ • విస్ఫురితాక్షుం డై
తనుహాసన మొనఁగ నిట్లని, యెను దుర్యోధనునిఁ జీరి • యెల్లరు వినఁగన్. 210
క. నీకోరినరీతిన్ రణ,మే కాఁగల దందు నీవు • మృత్యుముఖంబా
లోకించుచు శరశయ్యం, గాకుండవు దిరుఁడ వగుము • గలవారలతోన్. 211
చ. కొలఁదికి మీఱునెగ్గులను • గూరిచి వారికిఁ దప్పు లేదు నా
వలన సమస్తదోషములు • పాండవులం దగు నందు వక్కటా
తెలియకయున్నవారె జగ • తీపతు లెల్లను నిన్ను వారిచేన్
దెలియనిచోట నట్లనుచుఁ • దెల్పినఁ జెల్లును జెల్లునే యిటన్. 212
సీ. ‡ఈవు పుట్టినకోలె • నగ్గులే వారికిఁ, జేసితి వినుము నీ • చేత లెల్ల
విషము వెట్టించితి • విషసర్పములఁ గఱపించితి కట్టి త్రోయించి • తబ్ధిఁ
బ్రోల్వడలించితి • పొలివోవ లక్కయింటం జిచ్చు వెట్టించి • తంజ కెడఁదఁ
గపటంపుజూదంబు • గల్పించి సిరు లెల్లఁ, గొల్లగొట్టించితి • తెల్లముగను
తే. దెలియరే లోకు లిట్లీవు • పలుదెఱఁగులఁ, బాండవేయులు మరణింపఁ • బన్ని తెన్ని
యేని కీడులు నాతప్పు • కింత యైన, లేదు లే దని వాదింతు • వో దురాత్మ. 213
చ. పిలువని పేరటంబుగను • బ్రేముడి నేసి యుధిష్ఠిరుండు నీ
వలనికి వచ్చి జూఁదమును • వర్తిలఁ జేసెనె దోసకారి! నీ
పిలుపునఁ గాదె వచ్చె గుణ • విశ్రుతుఁ డాతఁడు జూద మాడ సౌ
బలు నిక్కృతిం బొనర్చుటకుఁ • బంచి హరింపవె వారిసంపదల్. 214
మత్తకోకిలము. ద్యూత మాడెడువార లుండిన • నుండ్రు గా కెవఁడేనియున్
భూతలంబున నీవలెం గుల • భూషణం గలభాషిణిన్
భ్రాతృభార్యఁ బతివ్రతం దల • పట్టి యీడిచి కొల్వునన్
నీతిమాలినచేత చేసిన • నీచుఁ డొక్కఁడు గల్గునే. 215
చ. అడవుల కేఁగునాఁడు ముద • మందుచు నీవును దుస్ససేనుఁడున్
జెడుగఁడు కర్ణుఁడుం దెగి వ • చించినవాక్యము లీసభాసదుల్
పెడచెవిఁ బెట్టియుండి రఁటె • ప్రేలరి! మీ రిటు లున్నఁ బాండవుల్
తొడిబడఁ బోరు వీరు లయి • త్రోఁచియు రాచరికంపుతేవలన్. 216

* తనుహాసనము = చిఱునవ్వు.   ‡ అంజు = భయపడు.

తే. ఇన్నితప్పులు చేసి నీ ♦ విట్లు మొండెకట్టవై తల్లిదండ్రుల♦కుఁబుద్ధు
లైన విని శాంతమతివి కా♦వైతి కానఁ, జేటుకాలము వచ్చె నీ ♦ కేటి కింక. 217

దుశ్శాసనుండు దురాలోచనంబు సేయుట.

వ. అనినం గటకటంబడి దుశ్శాసనుం డన్న కి ట్లనియె. 218

శా. కుంతీసూనులతోడ సంధి సలుపం ♦ గోరంగ నీ వుండవే
నంతన్ శాంతనవుండు తండ్రియును ద్రో♦ణాచార్యుఁడుం గ్రుద్ధులై
పంతం బొప్పఁగఁ గట్టనిన్ నిను నన్నున్ ♦ బంధించి పీ రింతలోఁ
జెంతన్ జేరినశౌరిచేతి కిడుటల్ ♦ సిద్ధంబు రాజోత్తమా. 219

వ. అని చెప్పిన దాని కొప్పులుగా నప్పు డప్పాపాత్ముం డగు సుయోధనుండు
మెండుగ నిశ్వసించుచు నిరపత్రపుండై యొండొకం డరయ నేరక వీతమర్యా
దుండై భీష్మద్రోణకృపబాహ్లీకసోమదత్తవిదురజనార్దనాదుల నెల్ల ననాదరించి
లేచిపోయె నంత నతనితమ్ములు నమాత్యులు ననుచరులు లోనగువారు కొం
దఱు సందడించుచు వాని ననుసరించి రప్పు డప్పితామహుం డెల్లవారిం గలయం
బరికించి యి ట్లనియె. 220

ఉ. తా నొకరాజుగాఁ దలఁచి ♦ తమ్ములతోడ వృథాభిమానివై
మానసమందు మోహమును ♦ మత్సరమున్ మదముం గలంపఁగా
నీనృపశుండు కన్నుఁగన ♦ కేఁగె నమాత్యులు వెంట నంట నే
మా నొకొ కాలపక్వ మగు ♦ నంచుఁ దలంచెద వీరి కియ్యెడన్. 221

మహాస్రగ్ధర. అనుచుండం జండకోపుం ♦ డగుహరి గురుభీ♦ష్మాదియోధాళి నెల్లం
గని యీదుర్యోధనుం డీ♦కరణి నవమతిం ♦ గల్గఁ జేసెన్ సదస్యం
బునకున్ నే నిట్టివేళం ♦ బొనరువఁ గలరూ♦పు న్నిరూపింతు దానిన్
విని మీకుం బోలునే స♦ర్వవిధమునఁ బని గా♦వింప యత్నింపుఁ డంచున్. 222

వ. మఱియు ని ట్లనియె. 223

ఉ. తండ్రి సమర్థుఁడై బ్రదికి ♦ తా నలరారుచు నుండఁ గంసుఁ డే
వాండ్రకుఁ గాక కాకమెయి ♦ వ్రాలుచు వంశవినాశహేతువై
తీండ్ర నెసంగుచున్నతఱిఁ ♦ దీఱిచిపుచ్చి కులంబుఁ గాచితిం
దండ్రికి రాజ్య మిచ్చితిని ♦ దద్విధ మంతయు మీ రెఱుంగరే. 224

ఆ. ఉక్కడంచి కంసు ♦ నుగ్రసేనుఁడు కులం, బుద్ధరించినట్టు ♦ లొక్కవాని
నుక్కడంచి లోక ♦ ముద్ధరింపుఁడు నింపుఁ, డెల్లవంశమందుఁ ♦ జల్లఁదనము. 225

వ. మఱియుం జెప్పెద నాకర్ణింపుఁడు మున్ను దేవాసురయుద్ధంబు పొసంగి దైత్య దానవు లుద్రేకించి హానిం గలిగింప నుండునప్పు డప్పరమేష్ఠినియోగంబున ధర్ముండు వారి నెల్లం బట్టి బంధించి పాశాయుధున కొసంగుటయు నతండాలోక కంటకుల నెల్ల సాగరోదరంబునం బెట్టి రక్షించుచుండె నట్లీసమయంబున మీరును దుర్యోధనదుశ్శాసనకర్ణసౌబలాదులం బట్టి పాండవులచేతం బెట్టి కులంబు రక్షింపుఁ డది యెల్లలోకంబులకు హితం బనిన నుపదేశపడి విదురుం బిలిచి ధృతరాష్ట్రుండు.

ఆ. చక్కవఱచు నేమొ • జనయిత్రి గాంధారి, కొడుకుకొయ్యతనము • వెడల నడిచి
తడయ కీవు పోయి • దానిఁ దెమ్మనుటయు, నతఁడు తోడి తెచ్చె • నామె కటకు.

మ. ధృతరాష్ట్రుం డటు వచ్చియున్నసతి నర్థిం జేరఁగాఁ జీరి యో
సతి నీపుత్త్రుఁ డపాత్రవర్తనమునం • జా నెంచె నైశ్వర్యగ
ర్వితుఁ డాతం డిపు డెన్ని చెప్పినను ను • ద్వేగంబునం ద్రోచి దు
ష్టతలం గూడి గమించె వింటివె విస్ప • ష్టప్రాక్తనాచారుఁడై. 228

గాంధారి ధృతరాష్ట్రుం బనుప దుర్యోధనునకు హితంబు చెప్పుట.

చ. అనవుడు రాజపుత్త్రి విన • యంబున నిట్లను నార్యపుత్త్ర! నీ
తనయుఁ డధర్మవర్తి యని • తద్గుణ మెల్ల నెఱింగి నీవు వా
నిని గొని వానిచెయ్దముల • నెమ్మది నెంచుచు నుందు విందు ని
న్ననఁ దగుఁ గాని వాని ననునట్టి దొకింతయు నేని గల్గునే. 229

ఆ. కొడుకుమీఁదఁ బెట్టి • కూళ యయ్యకొనంగ, మీరు వానిఁ దేర్పఁ • డీరు దేర్పఁ
డందు వీరు పాండుసంభవులం బిల్చి, పాలొసంగు మాఁగఁ • జాలు నెపుఁడు. 230

ఆ. నీయు వీరు పంపన • యున్న చేటులు, సంఘటించు సాహ • సాఢ్యులై
వారిముందఁ గత్తి • నట్ట నెంచి సుతుండు, చెడును వానిఁ బట్టి • చెడుదు నీవు. 231

వ. అనుచున్నసమయంబున విదురుండు వారిశాసనంబున దుర్యోధనుం దోడ్కొని వచ్చి చూపుటయును జూచి గాంధారి క్రోధతామ్రాక్షుం డగువాని కిట్లనియె.

తే. అన్న నా మాట వినుము మీ • యన్న చెప్పినట్లు భీష్ముండు బోధించి • నట్లు గురుఁడు
కృపుఁడు విదురుండు గఱపిన • ట్లిపుడు నీవు, చేయు మిట్లైన సమ్ముఁ బూ • జించినట్లె.

సీ. కామమునకు నాకె • కావలె నన్న భూవలయ మంతయు రాదు • వచ్చె నేని
కాచి రక్షించుట • కాదు కామమున కెవ్వానికి నేనియు • వలయు మేర
కామము క్రోధము • ఘనశాత్రవులు వాని, గెలిచినరాజె లేఁ • గలఁడు జగతి
గెలువనిరాజు ముం • గలదానినిం బాసి, యిహపరదూరుఁడై • తహతహపడు

తే. నంతరింద్రియశత్రుల ♦ నాఁగ లేని
జనుఁడు బాహ్యశత్రుల నేయఁ ♦ జాలఁ డొరులఁ
గెలువఁ బూనినవాఁడు తాఁ ♦ జెడినవాఁడ
కూటికిని గుడ్డకును బాసి ♦ కుతలమందు. 234

వ. నీ వట్లు గాక కామక్రోధాదులం బరిత్యజించి ప్రాజ్ఞులైన పాండుపుత్రులతో సంధి చేసికొని సామ్రాజ్యం బేలుచు సుఖింపుము నీకు హితోపదేశంబు సేయ వచ్చిన యీ వాసుదేవుండు దేవదేవుం డనియు సర్వసముం డనియు భావించి సేవింపుము నీకు లగ్గయ్యెడు నని మఱియును. 235

క. మీకును వారికి భేదము, గాకుండఁగ నెంచి తండ్రి ♦ గలిగించెను బా
లాకాలమందు దానిని, నీకుం బది నీకుఁ బోలు ♦ నే తనుజన్మా. 236

చ. తులువలు మెచ్చ నైన యనిఁ ♦ దొడఁగఁ గైకొని భీష్మముఖ్యులన్
గెలువఁ దలంతు పాండవుల ♦ గెల్చుట దుర్లభ మీశ్వరుండు నా
వెలసిన కృష్ణుఁ డండఁ గల ♦ వీరుల కెడ్డడ గాన వారలే
గెలుతురు నీవ యోడుదువు ♦ కీ డగు నాలము వీడు మాత్మజా. 237

చ. గురుఁడును భీష్ముఁడుం గృపుఁడు ♦ గొప్పసహాయులు వారి మార్కొనం
గర మరు దెట్టివారి కని ♦ గర్వము సూపుదు వెల్లనాఁడు వా
రిరుగడఁ దుల్యు లయ్యుఁ బడ ♦ రెంతురు ధర్మమునం దసైన మీ
రరసి యొకింతపింపె మిడు ♦ నందున మీకుఁ ద్యజింత్రుమే ననిన్. 238

క. రిత్తజనక్షయ మేటికి, నిత్తఱిఁ గావింతు వీసు ♦ హృద్వాక్యమునన్
జిత్తమున శాంతిఁ గైకొని, సత్తము లగువారితోడి ♦ సఖ్యముఁ గొనుమా. 239

క. నరనారాయణు లిర్వురు, దురమున నొకరథము నెక్కి ♦ తోడ్పడఁగ యుద్ధ
స్థిరుఁ డరుణసయనుఁ డగుచుం, బరిసరమునఁ గాఁగ నంగ ♦ బ్రహ్మకుఁ దరమే.

వ. అని యనేకవిధంబులన్ బుజ్జగించి బోధించిన తల్లివచనంబు లాదరింపక మొగంబు గంటు వెట్టుకొని నెట్లనం గొలువుకూటంబు విడిచి కర్ణశకునిదుశ్శాసను లున్నచోటికిం బోయి వారితో మంతనంబుండె 241

దుర్యోధనాదులు శ్రీకృష్ణునిఁ జెఱఁ బెట్టం దలంచుట.

చ. మనల జనార్దనుండు మఱి ♦ మాలినమంత్రులతోడు పాటునన్
గొనకొని పట్ట నెంచు తెఱఁ ♦ గుల్ గనవచ్చెను గాన వాని నే
మును మన మేచి పట్టి చల ♦ ముం బలముం దగ బంది వైత ము
క్కున విని పార్థు లోడుదురు ♦ కోఱలు వుచ్చిన పాములో యనన్. 242

క. వల దని ధృతరాష్ట్రాదులు, పలుమఱు కుయిపెట్టికొనుచు ♦ వారించిన యే
దలఁకక కడిమిం గృష్ణుని, బలుత్రాళ్లం గట్టివైచుఁ♦పని మన కొప్పున్. 243

వ. అని కృతనిశ్చయులై. 244

చ. గుజగుజలాడుచున్ నగుచుఁ ♦ గూడుచు వీడుచు నల్కి చూచుచుం
గజిబిజిసేయుచున్ దెసలఁ ♦ గాంచుచు లెం డని వేగిరించుచున్
గుజనులతోడికూటమిని ♦ గోరుచు నొండొరు మాటలాడుచుం
బ్రజలను హెచ్చరించుచు సె♦బా సని బాహువు లప్పళించుచున్. 245

వ. ఇట్లు దురాలోచనంబు సేయువారిదుశ్చేష్టితంబు లెల్ల నల్లనల్ల నెఱింగి యింగితజ్ఞుం డైనసాత్యకి కృతవర్మం జేరి వారిపాపాభిప్రాయం బెల్లఁ దెల్లంబు గావించి నీ వెల్లసేనల సన్నద్ధంబు గావించుకొని సభాద్వారంబుకడం గాచుకొని యుండు మేను లోనికిం జని జనార్దనున కిది యంతయు నెఱింగించి వత్తు నని సత్వరంబుగాఁ జనుదెంచి కాంచనాంబరుం గాంచి విన్నవించి తదనుమతంబునఁ గౌరవేశ్వరుని దిక్కు మొగంబై యి ట్లనియె. 246

ఉ. దుష్టచతుష్టయం బనఁగఁ ♦ దోఁచినకర్ణసుయోధనాదు లు
త్కృష్టకులోక్తధర్మమునఁ ♦ దీరక కోరికఁ జేసి మూఢులై
శిష్టత లేక వీఁక మెయిఁ ♦ జేలచెఱంగున నగ్నిఁ గట్టఁగా
నిష్టము సేయునట్లు జగ♦దీశ్వరుఁ గట్టఁ దలంచి రెంచఁగన్. 247

క. అనినన్ విదురుఁడు ధృతరాష్ట్రునిదిక్కు మొగంబుఁ ద్రిప్పి ♦ సుహృదులు సభ్యుల్
విన నిట్లు పలికె మే న, ల్లను గంపము నొందఁ బలుకు♦లలిఁ దొట్రిలఁగన్. 248

మ. భగవంతుం డగువాసుదేవునిజగ♦త్ప్రఖ్యాతమాహాత్మ్యముం
దగ నూహింపఁగ లేక నీకొడుకు లా♦త్మన్ మర్త్యుఁగా నెంచుచుం
దెగి బంధింపఁ దలంచుచుండి రకటా ♦ తెల్లంబుగా వీరికిం
దెగుకాలం బగుదెంచె నగ్ని మిడుతల్ ♦ ద్రెళ్లంగ నైన ట్లగున్. 249

తే. వీతమర్యాదులై తన♦వెన్నుఁ దన్ని, వచ్చి పట్టంగ నెంచిన♦వారి నెల్ల
లీల మురవైరి క్రుద్ధుఁడై ♦ కాలు ద్రోలి, కనుచు మృగరాజు గజరాజి♦నట్లు పట్టి.

వ. అని పలుకునవసరంబున నంబురుహాలోచనుం డెల్లరు విన విచిత్రవీర్యాత్మజుం గని యి ట్లనియె. 251

శ్రీకృష్ణుండు ధృతరాష్ట్రునితో దుశ్శాసనాదులదురాలోచనంబు చెప్పుట.

ఉ. నీకొడుకుల్ ననుం బొదువ ♦ నెమ్మది నెంచుచునుంట వింటివే
వాకొననేల నే నయిన ♦ వా రయినన్ విజయంబు నొందుటల్

నీకు నెఱుంగవచ్చు ధర◆ణీధవ నే నొకనిందితార్థముల్
జేకొనువాఁడఁ గా నయినఁ ◆ జిత్తమునం దెటు లెంతొ యుత్తలిల్. 252

శా. *లోభస్వాంతులు నీతనూభవులు మే ◆ ల్వాందంగఁబో రెట్లుఁ దా
మే భక్షింపఁగఁ గూడి కూడ దనున◆న్నే కట్ట నుంకించి రే
నీభేలాత్ముల నెల్ల నొంచి కడిమిన్ ◆ హింసించి సిద్ధార్థుఁడై
మాభూపాలుఁడు మెచ్చఁ దన్ముఖమునన్ ◆ మానొంద నర్పించెదన్. 253

క. నీసన్నిధి దుర్యోధనుఁ, డీసరణిం గష్టకార్య ◆ మొనఁగించుఁ గదే
తా సమకట్టినయ ట్లగు,నే సర్వముఁ జూతుఁ గాత ◆ మొంతయుఁ బ్రీతిన్. 254

వ. అనిన విని వైచిత్ర్యవీర్యుండు విత్రస్తచిత్తుండై తత్తఱంపడి విదురుం బిలిచి నీవు పోయి సహమిత్రుండును సహామాత్యుండు సహానుజుండు సహానుగుండు నగుసుయోధనుం దోడ్కొని రమ్మని నియోగించిన నతం డట్లు కాక యని చని వానిం దోడి తెచ్చి సభాప్రవేశంబు గావించె నంతఁ గురుమహీకాంతుండు కర్ణదుశ్శాసనాదిసమస్తపరివారపరివృతుం డైనదుర్యోధనుదిక్కు మొగంబై యి ట్లనియె. 255

శా. ‡ఓపాపాత్ముఁడ పాపవర్తనుఁడ పా◆పం బైనకార్యంబు నీ
వీపట్లం బొనరింప నెంతువఁట యి◆స్సీ! నీచుఁడా నీవు గా
వీపద్మాలుగులోకముల్ గలిసియున్ ◆ గృష్ణున్ మహావిష్ణునిన్
సాపత్న్యంబునఁ గన్ను విప్పి కన నై◆నం జాల వూహింపఁగన్. 256

తే. మందుఁడా! చంద్రునిం బట్ట ◆ మదిఁ దలంచు, బాలకునిలీల నీ విట్లు ◆ ప్రజ్ఞ లేక
లోకరక్షకుఁ బట్టంగ ◆ లోఁ దలఁతఁట, తరమె సురదైత్యగంధర్వ◆తతులకైన.

మ. జగదారాధ్యున కోగు సేయుటకు వాం◆ఛ న్నీవు నీవారు నుం
ట గనం జేతుల వాతపోతమును బం◆ట్టన్ వహ్ని వస్త్రంబున
న్మొగిఁ గట్టన్ ధరణిన్ శిరంబునను మో◆పుం బెట్ట నూహించున
ట్లగుఁ గా కేటికి నిట్లు చేసి చెడఁ జెం◆ట్టా చేటు వాటిల్లెడిన్. 258

వ. అనినంత విదురుండును. 259

విదురుండు దుర్యోధనుని మందలించుట.

సీ. వినుము దుర్యోధన ◆ మును ద్వివిదుఁడు సౌభ,మున శిలావర్షము ◆ నొనరఁ జేసి
వీనిఁ బట్టఁ దలంచి ◆ విగతవీర్యుం డయ్యె, షట్సహస్రాసుర◆సమితితోడఁ
బ్రాగ్జ్యోతిషమున నీ◆పద్మనాభునిఁ దాఁకి, నరకుండు మడిసె దా◆నవులతోడఁ
బా లిచ్చి చంపంగ ◆ వచ్చినపూతన, నీతఁ డింతటిలోన ◆ నేపు మాపె

* భేలము = మూర్ఖము. ‡ సాపత్న్యము = విరోధము.

తే. నాలఁ గావఁగ గోవర్ధ•నాద్రి నెత్తె, నమరపతి మొత్తి పారిజా•తమును దెచ్చె
ధేనుకునిఁ ద్రుంచెఁ గంసునిఁ•ద్రెళ్ల నేసె,నితఁడుసామాన్యుఁ డనవచ్చు•నేకుమార•

తే. మఱి జరాసంధశిశుపాల•మనుజపతుల, ఖలులఁ జాణూరముఖ్యుల • గండడంచె
నితఁడు నేయఁ దలంచిన • నెద్దియేని, చేయఁ జాలనివాఁడు గా • డోయి వత్స.261

శా. తేజోరాశి యితండు మాధవుఁడు వార్ధిం దొల్లి కల్పంబున
నాద్రై రాజిలి యోగనిద్రమెయి నుం•డన్ దండి జేజేలకున్
జేజేలై మధుకైటభాసురులు వా•సిం జూప రా వారి న
వ్యాజపౌరుషము నోర్చి పుచ్చెఁ ద్రిజగ•ద్దర్పాపభావాఢ్యుఁడై. 262

ఆ. ఎఱుఁగఁ జాల వైతి • వీ విశం డెవ్వఁడో, మర్త్యమాత్రుఁ డనుచు • మదిఁ దలంచి
పట్టి కట్ట నెంతు • పతగంబు వహ్నిలోఁ, బడి నశించునట్లు • చెడుదు విభుడ. 263

వ. అయ్యవసరంబున సంకురుహాక్షుండు ధార్తరాష్ట్రు నిరీక్షించి యి ట్లనియె. 264

ఉ. ఈకడ నొంటి నుంటి నని • యీవు దలంచుచు నుంటి వేమొ న
న్నైకొన కోర్వ నెంచెదవు • గా దటు లింద సమస్తలోకముల్
లోకపతుల్ పృథాతనయు•లున్ యదువృష్ణిముఖాది యోధులున్
నాకనివాసులుం గలరు • నన్ గనుమా చొరి నన్నె యిప్డు నన్. 265

శ్రీకృష్ణుండు విశ్వరూపముం జూపుట.

వ. అవ్వాసుదేవునివదనంబున వైశ్వానరజ్వాలలం గూడి విద్యుద్రూపులు సంగుష్ఠమాత్రులు నైనయింద్రాదిబృందారకబృందంబులును వసురుద్రాదిత్యసిద్ధసాధ్యయక్షరక్షోగంధర్వకిన్నరాశ్వివిశ్వేదేవాదులును, ఫాలభాగంబునం బరమేష్ఠియు, వక్షస్థలంబున విరూపాక్షుండును, దక్షిణభుజంబున నగ్నుండును, వామభుజంబున బలభద్రుండును, పృష్ఠభాగంబున యుధిష్ఠిరభీమసేననకులసహదేవులును, బ్రద్యుమ్నసాంబప్రముఖు లైనయదువృష్ణిభోజాంధకవీరులు నుద్భవించినవెనుక నేత్రశ్రోత్రస్తనాద్యవయవంబుల శంఖచక్రగదాసిశక్తి మునలముద్గరశార్ఙ్గలాంగలనందకాద్యాయుధంబులు నుత్పన్నంబు లయి దివ్యరూపంబు లయ్యె నేత్రశ్రోత్రనాశికాదివివరంబులందును లోమకూపంబులందును సూర్యమరీచులం బోనిధూమవిస్ఫులింగంబు లతిరౌద్రంబులై ప్రాదుర్భూతంబు లయ్యె నపుడు భూమి యంతయుం జలించె సముద్రంబులు గలంగె న్నిట్లు దుర్నిరీక్ష్యం బగునమ్మహాదివ్యతేజోరూపంబు రూపించి చూడం జాల కెల్లరాజలోకంబును సాధ్వసత్రస్తులై నేత్రంబులు మొగిడ్చి నప్పు డప్పుండరీకాక్షునికరుణాకటాక్షంబునం జేసి నారదాదిమహర్షులును భీష్మద్రోణవిదురసంజ

యులును దివ్యదృష్టిం గలిగి మహాదాశ్చర్యకరం బైనయవ్విశ్వరూపంబుఁ గాంచి
సేవించుచుండి రంత నంతరిక్షంబున దేవదుందుభులు మ్రోసెఁ బుష్పవర్షంబు
హర్షోత్కర్షం బాపాదించె నది యాతయు శ్రీమహావిష్ణువిశ్వరూపవిజృంభణం బని
నిశ్చయించి వినుతించుచు ధృతరాష్ట్రుం డి ట్లనియె. 266

క. నానేత్రంబుల కంధత్వానముఁ దొలఁగించి నాకుఁ • గావక దివ్యా
నూనస్వరూప మొకపరిఁ, గానం గృపసేయుమన్న • కరుణాబ్ధీ. 267

క. అని ప్రార్థించెడుధృతరాష్ట్రునిఁ గరుణాదృష్టిఁ జూచి • క్షోణీశ్వర నీ
కును లోచనముల నొసఁగితి నని, [illegible] • [illegible], 268

వ. అంత ధృతరాష్ట్రుండు. 269

చ. కమలములట్లు విచ్చి తన • కండ్లు విముగ నిందిరేశునిన్
సముఖమునందుఁ జూచుటయు • సంభ్రమభక్తిభయాన్వితాత్ముఁడై
క్రమమున విశ్వరూపమును • గన్గొని మ్రొక్కి కృతార్థుఁడం బ్రియ
క్రమ యింకె నొండ్లఁ జూచుటకు • గా దని వేఁడె వినీతవేషుఁడై. 270

ఆ. లబ్ధచక్షు వగుచు • లలిఁ జూచుధృతరాష్ట్రు, నచట నున్నమునులు•సకలజనులుఁ
జూచి విస్మితాత్ము • లై చక్రధరుఁ బరి, పరి భజించి రవుడు • ప్రస్తుతించి. 271

(శ్రీకృష్ణుండు ధృతరాష్ట్రుని వీడ్కొని కుంతియనుజ్ఞం గొనఁ బోవుట.)

వ. అంతఁ గొంతలో నాలోకరంజకం బక్షితిపతికన్ను లెప్పటియట్ల కావించి విశ్వరూ
పప్రపంచం బుపసంహరించి మహర్షిజనానుజ్ఞాతుండై లేచి సాత్యకికృతవర్మ లిరు
గడం గైదండ లొసంగ మొగంబు గంటువెట్టుకొని కొలువుకూటంబు వెడలె నార
దాదులు అంతర్ధానంబు నొందిరి అవ్వు [illegible] నయ్యుర్వీశుండు వెంట
[illegible] దారుకానీ
[illegible] శైబ్యసుగ్రీవసముంచితంబును [illegible] సుగుణరథం బధి
ష్ఠించె నంత ధృతరాష్ట్రుండు కృష్ణుం జేర వరిగి యి ట్లనియె. 272

చ. [illegible] నామపంపు [illegible] యుక్తీయుఁ [illegible] యై
నడచుటయుఁ గులంబు [illegible] కే నధి [illegible]
నడపుటయుఁ సమక్షమున • నల్వగునీక యెఱుంగ నమ్మ్య ని
ర్మ్యోడఁ గలవారునుం దెలిసి • రేఁ బ్రతికూలుఁడఁ గాను సంధికిన్. 273

వ. అనిన విని వాసుదేవుం డెల్లరు వినుచుండ నిట్లనియె. 274

చ. కురుసభ నైన దంతయును • గూడినమీకు నెఱుంగవచ్చె నీ
నరపతి నే ననీశుఁడను • నావలనం గలత ప్పొకింతయుం

బరఁగ దటంచుఁ జెప్పెడిని ♦ బండితులార గ్రహింపుఁ డీప్రభూ
త్తరునుడి పోయివచ్చెద నం♦ద న్మద మందుచుఁ బార్థుపాలికిన్. 275

తరువోజ. అని వారి కందఱ ♦ కామంత్రణంబు ♦ లాచరించి ప్రయాణ♦మైన వా రెల్లఁ
దనవెంటఁ బడి రా న♦తఁడు గొంతియింటి♦ద్వారంబుకడ నర♦దము డిగ్గి లోని
కనువొందఁ జని యామె♦యనుగుఁదమ్ములకు ♦ నభివందనము చేసి ♦ యమ్మ కౌరవుల
కును దీఱెఁ గాల మే♦గుదు నేను నీదు♦కొడుకుల కేమి వా♦కొందొ వాకొనుము.

వ. అనిన నద్దేవి వాసుదేవున కి ట్లనియె. 277

మ.*తెలియం జెప్పుము ధర్మరాజునకు ను♦త్తేజంబుగా ధర్మముం
దొలఁగం ద్రోయకుమయ్య శ్రోత్రియునియం♦దుం బోలె నీయందుఁ బెం
పలరన్ ధర్మ మధర్మ మయ్యు నరి న♦భ్యామర్దమం దోర్చి భూ
తలముం బ్రోచెడురాజధర్మము గదా ♦ ధర్మంబు నీ కారయన్. 278

క. చాతుర్వర్ణ్యమునకును వి,ధాత వినిర్మించెఁ దొల్లి ♦ ధర్మము లొప్పన్
భూతలమున వానిన్ విను, నాతఁ డధర్మప్రవర్తి ♦ యగు నని రార్యుల్. 279

వ. ఈయర్థంబు తేటపడ నొక్కయితిహాసంబు గల దాకర్ణింపుము. 280

కుంతి శ్రీకృష్ణునకు ముచికుందునికథ చెప్పి రాజధర్మం బెఱింగించుట.

తరు. ముచికుందుఁ డనురాజు♦మున్నొకనాఁడు♦పౌడకట్టుటయు యక్ష♦పుంగవుం డతని
సుచరిత్రతకు మెచ్చి ♦ క్షోణీతలంబుఁ ♦ జూపి నీ కిచ్చెదం ♦ జుమి దీని నంచు
వచియింప నాతఁడు ♦ వలికె నాబాహు♦బలసమార్జిత మైన♦వసుమతి కాని
రుచియింప దే నొల్ల ♦ రూఢి మాక్షత్రి♦రుచిగాన్వయమునధ♦ర్మువు గాదె యిట్లు.

క. అనవుడు వైశ్రవణుండును, మనమున హర్షించి చనియె ♦ మాన్యుఁడు ముచికుం
దనరేంద్రుఁడు నిజభుజబల,మున ధారుణి గెల్చి యేలె ♦ ముద మెదఁ బొదలన్.

వ. కావున. 282

సీ. అనుకూలపరిపాల♦నాంచితుం డగురాజు, ప్రజధర్మమునఁ జతు♦ర్భాగ మొందు
ధర్మతత్పరుఁ డైన♦ధరణీధవుఁడు స్వర్గ, మన్యుఁడు నరకంబు ♦ నందఁ గలఁడు
నిజధర్మమున దండ♦నీతిఁ బ్రయోగించి, పతి కృతయుగమును ♦ బర్వఁ జేయుఁ
గాల మగుం ధర్మ♦కారణం బనరాదు, కాలంబునకు రాజె ♦ కారణంబు
తే, నాల్గుయుగముల నడపింప ♦ నరపతి దగు, నడపి క్రమమున స్వర్గము♦నన్ సతతసు
ఖము ననంతతసుఖమును ♦ ఖండసుఖము, నరకదుఃఖమునుం బొందు ♦ నాఁగ వినమె.

* అభ్యామర్దము = యుద్ధము.

తే. రాజదోషము లోకము • రాజు లోక,దోషమును బొందుచుందురు • దోషరహిత
ధర్మమున లోన మే లండఁ • దగు నహింస,ధర్మ మని యుద్ధములు విడఁ•దగదు పతికి.

మ. తనధర్మంబు లెఱింగి తండ్రులును దా•తల్ వోవుమార్గంబునన్
జని జన్యంబుల శత్రులం దునిమి రా•జ్యం బేలి పూజ్యంబుగా
ఘనదానంబులు నధ్వరంబులు యథో•క్తప్రక్రియం జేసి భూ
జనసంస్తుత్యచరిత్రుఁడై నృపతి శ•శ్వత్కీర్తికిం బాత్ర మౌ. 286

ఆ. బ్రాహ్మణునకు భిక్ష • రాజునకుం బ్రజా,పాలనంబు వైశ్య•వంశజునకుఁ
గృషియు శూద్రునకును • సేవలసుశ్రూష, వంశధర్మము లివి • వలయుఁ దెలియ.

తే. నీవు నీతండ్రితాతలుఁ • నేర్చినట్టి,నీతుల న్నేర్చి శాస్త్రంబు • నిలువఁ బెట్టి
ధర్మమును గావవయ్య యో•తనయ నీకు, భైక్ష్యము నిషిద్ధ మని వేఱ•పలుక వలెనె.

వ. సామదానభేదంబులం దీరనినాఁడు దండంబునం గాక కార్యం బెట్లు పొసంగనేర్చు
నీవు నీయోపినంత ప్రయత్నించి తిక దండంబు గా కొంకుపాయంబు లేదు దానం
జేసి మునింగిపోయిననీపిత్ర్యంశమ్ము నుద్ధరింపు మని చెప్పి మఱియును. 289

మ. జనలోకోత్తరుఁ డైననిన్నుఁ గని వి•శ్వప్రస్తుతప్రాభవం
బున నై నే నిపు డాత్మబంధువిరహా•బ్దిం బొంది తాపంబునం
దను వెండం బరపిండముం గుడుచుచున్ • నా ళ్లిట్లు వేఁగించుదా
నన యై యుంటిని దీనికంటె నవనిన్ • గష్టంబు వే ఱున్న దే. 290

తే. రాజధర్మమున న్నీవు • రణ మొనర్చు, ముద్ధరింపుము పితరుల • నోకుమార
క్షీణపుణ్యుఁడ వై పాప•సింధునందుఁ, బడి చెడకు నీవుఁ దమ్ములు•వెడఁగు లగుచు.

వ. ఈయర్థంబునందును విదులాపుత్రసంవాదం బనునొక్కపురాతనేతిహాసంబు గల దాక
ర్ణింపుము. 292

కుంతి విదులాపుత్రసంవాదం బెఱింగించుట.

చ. *విదుల యనంగ నొక్కసతి • విశ్రుతరాజకుల ప్రసూత యొ
క్కదినమునందు సంగరము•ఖంబున సింధుధరాపురందర
ప్రదరసమర్దితుం డయి క•రంబు భయంబున నోడి వచ్చి తా
సదనమునందు నున్నసుతు • సంజయనాముని గాంచి యి ట్లనున్. 293

శా. †ఓరీ పౌరుషహీన నాకడుపునం • దుక్కీఁడ వై పుట్టి తీ
వేరా మండునిరీతి సాధ్వసమునన్ • వీక్షింప నై క్రోధ మున్

* ప్రదరము = బాణము. † ఉక్కీఁడు = మూర్ఖుఁడు

వైరైనం దలపోయ కిట్లు బ్రదుకన్ • విచ్చేసితే శత్రుసం
హారంబుం బొనరింపలేనినరుఁ డేలా నిప్పులం గాల్పనా. 294

క. ప్రేతవలె నేల పండెద, వోతులువా లెమ్ము భీతి • నుడుగుము శత్రు
వ్రాతముపైఁ బడి శౌర్యస్ఫీతుఁడ వగు మేల చెప్పఁ • జేయుము ప్రీతిన్. 295

క. నిర్మానుఁడవై యిటు దుష్కర్మంబునఁ గాక బంధు•జనదుఃఖము వో
నిర్మలవంశావమతిన్, వర్మముఁ దొడి వాపవయ్య • వంగస మెన్నన్. 296

తే. అల్పుఁ డల్పసంతోషి యా • నధికుఁ డైన
రాజు తన కెంత యున్నను • రాజ్యములను
మఱియు మఱియును బడయంగ • మతి యొనర్చు
నిట్లు క్షత్రియధర్మ మై • యొనక మెసఁగు. 297

ఆ. కుక్క పాముకోఱఁ • గొఱకఁ బైఁ బడి దాని, కాటువలనఁ దాన • కడచనుగతి
శత్రు నోర్వ నీవు • చని చచ్చి వచ్చితి, వచ్చు టొప్ప దిట్లు • వంశరీతి. 298

శా. ప్రాణాపాయము వచ్చు నంచు బెదరక • భావ్యంబు గా దండజ
శ్రేణిం గన్గొని డేగ పై దుముకఁ బే•ర్మిం జేయుచందంబునన్
బాణాసారము నోర్చి సందుగొని భూ•పాలుం దనిన్ శాత్రవ
త్రాణానీకినిపైఁ బడన్ వలయు గో•త్రం గీర్తి నర్థించుచున్. 299

తే.*తిందుకాలాతమట్టులు • కేఁటి వెలుఁగు
మొకముహూర్తమేని తుషాగ్ని•యో యనంగఁ
బొగ రవుల నుండఁబోకుము • పొమ్ము రణము
ఖమునయుం దమానుషపరా•క్రమము నెఱప. 300

చ. జయ మగుఁ గాకయుండు నని • నల్పుట రాజకులైకధర్మ మ
ట్లయమునఁ గాక ప్రాణముల • నాఁగఁగ డాఁగినఁ గీర్తి వోయెడున్
భయ మగు భోగముల్ సెడును • బాలిశుఁడై చెడు నీవు పుట్టి య
న్వయమును నేటిలోఁ గలవు•వాఁడవు గాకుము వంశపాంసనా. 301

తే. శౌర్యదానధనాదుల • నద్యశంబు, నొందినట్టిఁడ పురుషుఁ డ•న్యుండు పురుషుఁ
డనఁగ స్త్రీ యన నొప్ప ది•య్యపని నీవు, పేడివై భైక్ష్యమున మన • వెలసి తకట.

సీ.*అవమానభాజనం • బైననీకతమున, మే మెల్ల బ్రదుకంగ • లేము గదర
నిరమర్షమతి వైన•నీవు పాపవుఁగలి, వే కాని సుతుఁడవు • నాకుఁ గావు

* తిందుకాలాతము = తుమ్మికొఱవి. తుషాగ్ని = ఊఁకనిప్పు. ‡ నిరమర్షమతి = రోషములేనిబుద్ధి.

నీయట్టిపుత్త్రు నేఁ నీరజాక్షియుఁ గన, కుందుఁ గా కని మ్రొక్కుచుందు విధికిఁ
గానిమ్ము నీ వింక ◆ నైన నను బురుషుండ, వగుదేని పోరి కాయత్తపడుము
తే.[1] శాంతిదయ లిష్టు దగ వాయసంబు గాఁగ
హృదయమును జేసి యిది దుఃఖ ◆ మిది సుఖంబు
నాక తెంపరి వై పోయి ◆ లోక మెన్నఁ
బగఱ సాధించి సత్కీర్తిఁ ◆ బడయువయ్య. 303

క. అనినం దల్లికిఁ గొడుకు, ట్లనియెన్ నేఁ బోరఁ బొలిసిన ట్లయినను నీ
మనమున దుఃఖము గాఁ గొం, డొనరని భాగ్యాదు లేటికో తలపోయన్. 304

వ. అనిన విదుల వెండియును. 305

తే. అయిన లోకనింద్యచరిత్రు ◆ లైనవారి, లోకముల నెల్లశత్రులు ◆ లోకవంద్య
చరితు లగువారిలోకముల్ ◆ స్వజనమందఁ, గలుగు నని సమ్మతించితిఁ గలని కేను.

చ. అని మొనకట్టు కింట నిటు ◆ లాఁడుదివోలె మలంగుదేని నీ
ఘనతరకీర్తి వోవుటయు ◆ కాక కులస్థులకీర్తియుం జెడున్
దనయ భుజాబలంబున ధనంబు గణించి మహీసురావళిం
దనుపు మఖంబులన్ సలుపు ◆ దాననిహంబుఁ బరంబుఁ గల్గెడున్. 307

చ. తులువలతో వలాదుఁ బడి ◆ దోర్బలముం బ్రకటింప కున్నరా
జిల గడిదొంగ నాఁ బడు న◆హీనపరాక్రమ సింధురాజు నీ
బలమున కార్తుఁ డౌట వినవచ్చె బలంగము లెల్లఁ గూర్చి పొ
మ్మలఁ తులు వారు వారిఁ దునుమాడుము వీకును సాధ్వసం బెదన్. 308

వ. ఈదేహం బెప్పటికైనం ద్రెళ్లునదియ కాని జరామరణవర్జితం బయి యెల్లప్పుడుం
డ్లుండునది కాదు నీవు సమ్యగ్జయంబు నొందఁగలవాఁడ వని నీతండ్రి నీకు సంజ
యుం డని పేరిడియె నది సార్థకంబు గావింపు మింతియ కాక నీవు బాలుండవై
యున్ననాఁ డొక్కబ్రాహ్మణుండు దర్శనం బిచ్చి నిన్నుం గాంచి యీతండు పెరిఁగి
పెద్దవాఁడై పాపిణ్యకృచ్ఛంబునం బొందియు నభివృద్ధిం గాంచి మహారాజ్యం బేలు
ననియు నానతిచ్చె దానం జేసి కదా యిపుడు నీవిజయంబు సిద్ధాంతీకరించి నిన్నిట్లు
ప్రేరేపించుచుంటి నిది యంతయు నెఱింగి యుద్ధంబునకు సన్నద్ధుఁడ వగుము మా
తాడకు మూరకున్న నీవయిఁ బడి నీరాజ్య మరులు హరించిన మన మెల్లఁ గూటి
పేదలమై పరుల నాశ్రయించి జీవింపవలయు నంతకన్నఁ జింతాకరం బెద్దియు

---

1 ఆయసంబు=ఇనుమైనది.

నుండదు నే నుత్తమకులంబునం బుట్టి యుత్తమోత్తమకులంబు సొచ్చి యుత్తముఁ డైన పతిగౌరవంబున కై నిన్నువంటికొడుకుం గాంచి తుద కిట్లు పరపిండాశనంబు సేయవల సిన దాన నగుదునో యని చింతింతు నిట్లు సన్నును నాకోడలినిం జూచి చూచి నీ వెట్లు సైఁతువో యాచకుల కెట్లు లే దందువో తలంచుకొనిన నాగుండియ లవియుచు న్నయవి నా కిట్టికష్టపాటు వాటిలనీయకుము పేరుగలవాని నొక్కని నుక్కడంచిన వృత్రుం జంపినయింద్రునకుం బోలెఁ బేరగుం గావునఁ జేవమెయి శత్రుసంహారంబు గావించి సుప్రతిష్ఠితుండవై తొంటియట్ల సౌవీరకన్యకల కానందం బాపాదించుచు స్వర్గప్రాప్తిరూపసుఖం బయిన రాజ్యసుఖం బనుభవింపు మనిన సంజయుఁడు తల్లి కిట్లనియె. 309

మ. అకటా నీహృదయం బయోమయము కం◆ష్టాచారభూయిష్ఠమై
ప్రకటింపంబడుక్షత్రధర్మమును సం◆భావించి కీర్తించుచున్
వికలస్వాంతత నేకపుత్రుని నను ◆ న్వీక్షింప వన్యుంబలెన్
వికృతార్థంబునఁ జొచ్చి చంపఁ దలఁ తు◆ద్వేగిల్ల కొక్కింతయున్. 310

వ. అనినం గొడుకునకుఁ దల్లి మఱియును. 311

సీ. ధర్మార్థములకు వి◆ద్వాంసు లవస్థలం, బడక తీరదు గానఁ ◆ బలికితి నిటు
కులధర్మమును దీర్పఁ ◆ దలఁచి యి ట్లుపదేశ, మిడుట వాత్సల్యమే◆యెఱిఁగి కొనఁగఁ
నే నుపేక్షించితి◆నేని నీ కపకీర్తి, దగిలించి దయ లేని◆దాన నగుదుఁ
దెలివి లేకుండుట◆వలనఁ గార్యాకార్య,ముల నీ వెఱుంగని◆మూఢుఁడ వయి
తే. ప్రాణముల కాసపడక యు◆ద్ధమునఁ బోరి
జయముఁ గొని రాజ్యసుఖమును ◆ జచ్చి స్వర్గ
సౌఖ్య మందు మీ రెంటిలోఁ ◆ గలుప కొకటి
జరుపుచుండిన నామన◆శ్శాంతి గాదు. 312

తే. ప్రాజ్ఞుఁడు ప్రియాప్రియంబులు ◆ పరఁగినప్పు, డుచితరీతిని వర్తించు ◆ నుర్వి నెవ్వఁడు
నీవలెం బ్రాణములమీఁద ◆ నెమ్మిఁ జేసి, తనదుకర్తవ్య మెప్పుడుం ◆ దప్పఁ డరయ. 313

ఉ. నావుడు సంజయుం డనియె ◆ నాపయిఁ బ్రేముడి వీడి యి ట్లనం
బోవుట పాడియే పడఁగుఁ◆బోకలఁ బోకుము నాకు సేనలున్
లేవు ధనంబు లే దరుల ◆ నే నెటు లోర్వఁగఁ జాలువాఁడ ద
ల్లీ వివరించి చెప్పఁగదవే యన నాయమ వాని కి ట్లనున్. 314

క. దయ లేక పనుపఁ బుత్రుని, నయిఁ దల్లికిఁ బ్రేమ లేమి ◆ పలుకఁగ నవునే
నయమున జతనించిన నగు, జయ మని నే నెఱిఁగి పలుక ◆ జంకను దండ్రీ. 315

వ. ప్రాజ్ఞుఁ డైనవాఁ డర్థానర్థవిచారంబు గావించి కార్యంబునకుం గడంగవలయు మోహ
క్రోధనంబునం జేసి కేవలకోపావేశంబునం జేసినకార్యంబు చెడు నే నెట్లు చేయుదు
నని కడగండ్లకుం జంకుచున్నవాఁ డెప్పటికిని గార్యంబు సేయంజాలం డుప్ర
యత్నం బెప్పటికి వ్యర్థంబు గాదు ప్రతికూలంబు పరిత్యాజ్యంబ కాని యది తెలి
యుట దుర్లభంబు గావునఁ గార్యంబు కర్తవ్యం బని తత్సిద్ధికిం దగినయుపాయంబు
పన్నవలయు నాకర్ణింపుము మున్ను ముచుగళావరణపూర్వకంబుగా బ్రాహ్మణుల
నారాధించి తత్ప్రసాదంబున నస్త్రశస్త్రబలం బలవరించుకొని పురుషార్థంబులఁ
గ్రుద్ధులు లుబ్ధులు పరితప్తులు గోపగుణారి కిచ్చుటను బ్రియంబు లాడుటయు
మున్నుగా ననేకప్రకారంబుల భేదంబు పుట్టించిన వారు నిన్ననువర్తింతు రిట్లు
పెక్కండ్రు నీకుఁ దోడ్పడినపదంపడి శత్రురాజు నీకు వెఱచుచుండి యుండు నీవు
సామ్రాజ్యసుఖం బనుభవింతు వట్లు కాక నిరుత్సాహంబున నుంటివేని నిన్నెవ్వరు
నాశ్రయింపరు బంధుమిత్రాదులుం బరిత్యజింతురు భయత్రస్తుం డయినరాజు
నమాత్యులును ధిక్కరింతురు కావున నీవు భయం బుడిగి ప్రవర్తింపుము నీ
వెఱుంగనికోశము లెన్నియో కలవు నే నెఱుంగుదు నవి యన్నియుం గొని సుహృదు
లగువారు పెక్కండ్రు గలరు వారి నెల్లం గూర్చుకొని శత్రుంజయుండ వగు మనిన
సంజయుండు తల్లీ నీయుపన్యాసం బమృతప్రాయం బయ్యె నామనోరోగంబు వాసె
నే నింక నెట్టిదుష్కరకార్యంబు లయినం జేయ నోపుదు నని సంజయుండు తల్లి
చెప్పినచొప్పునం జేసి సింధురాజుం జయించి జనయిత్రికి మనఃప్రియం బాపాదించె
నని చెప్పి. 316

కుంతి తనకొడుకుల కుత్తేజంబు గలుగం జెప్పి పుచ్చుట.

చ. ఇది జయనామకం బయి మహిం బొలుపొందుమహేతిహాస మి
య్యది వినినన్ విభుం డరిజయంబునఁ బొంది ప్రసంగు నెట్టియా
పదలును వాని నంటవు శుభం బగు భామిని నిరు మోసి సం
పదలకు నాలవాల మయి • భ సిలుపుత్రునిఁ గాంచి మించెమన్. 317

వ. అని యిట్లు నేఁ జెప్పితి నని శత్రువీక్షితుం డయిన మాయాజాతశత్రునకుం జెప్పి. 318

ఉ. క్షత్రియుఁ డైనవాఁ డెవ్వఁడు • శౌర్యము పెంపున విక్రమించి తా
శత్రుల నుక్కడంచి ధర • శాశ్వతకీర్తిని గాంచి యెందు నే
మాత్రముఁ దీసిపోవక స • మంచితరీతి నెసంగఁ బోలుఁ గా
క్షాత్రముతోఁ బరాన్నమున • కంజలిసేయుచు నుంటఁ బోలునే. 319

వ. పిమ్మట భీమార్జుననకులసహదేవులం బిలిచి. 320

తే. ఉత్తమక్షాత్త్రకులమునం ♦ దెత్తి జన్మ, మిట్టినీచవృత్తిఁగూటికి ♦ నియ్యకోలు
సేయు టుచితమొ కాదొ మీ♦రే యెడంద, నరసి తగునట్లు నడుచుఁ డను♦మంబుజాక్ష.

శా. వివ్వచ్ఛుండు జనించి నట్టి మొయి లీ♦వీరుండు స్వారాట్సుముం
డివ్విశ్వంబున నెల్లశత్రుల శరా♦హీనప్రభావంబునన్
ద్రవ్వం జేయును వాసుదేవుచెలిమిం ♦ దీపించి యంచుం గడున్
మవ్వం బై నరవంబునం బలికెఁ గృ♦ష్ణా వ్యర్థమే యంతయున్. 322

క. ధర్మమ యుండిన యేనిన్, నిర్మల మగువింటివాఁడు ♦ నిశ్చయ మగు నో
ధర్మావతార నే నిదె, ధర్మమునకు మ్రొక్కుదానఁ ♦ దద్దయు భక్తిన్. 323

తే. విజయునిం గాంచి వినువాఁడు ♦ వితగఁ జేయ, కెల్లకౌరవులం జన్మి ♦ యీశ్వ నష్ట
మైనపిత్ర్యాంశమును మెచ్చ♦నట్లు మరల, నుద్ధరింపు మనుచుఁ జెప్పు ♦ మిద్ధతేజ. 324

తే. భీమసేనునిఁ గని నీవు ♦ భీమబలుఁడ, పరులు చేసినచేఁతలు ♦ నట్టినీదు
ప్రతినలుం దలపోసి తా♦త్రి మగునేని, యార్యధర్మము పాటింపు ♦ మనుము కృష్ణ.

తే. నకులసహదేవులం బిల్చి ♦ నామదేవు,రింత యంతయుఁ దెలిపి తు♦ తియవధూటి
పుత్రులం గన్నఫల మెట్లు♦ పొందఁ గలదొ, తెలిసి వర్తింపఁ దగు నని♦ తెలుపుమయ్య.

ఉ. కోడలు పడ్డపాటు లవి ♦ కొంచెము గావు నభాస్థలంబునం
దీడిచిపుచ్చి పేరిలి రవి♦యెల్లఁ దలంచినఁ గౌరవాళిపై
వీడదు కోప ముల్లమును ♦ వేఁచెడు దుఃఖము చిచ్చుపోలె నై
కూడున యిట్టు లోడ్లిడిన♦కూటివయిం జవిసేయ వీరికిన్. 327

తే. ద్రోవదిం బిల్చి లాలించి ♦ దేవి నీవు, నీపడినపాటు లెల్లను ♦ నీపతులకు
నోలి నెఱిఁగించి తల్లి యో♦ ట్లోపి తెలుపు,నట్లు బోధించి పురికొల్పు ♦ మనుము దేవ.

చ. ఇటు లిటు లంచు నేమిటికి ♦ నే నివు డంట వృకోదరార్జునుల్
దిటపసి నీదుసాయమున ♦ దేవనదీసుతకుంభసంభవో
త్కటపరిరక్షణాంచితము ♦ దాయలసైన్యము కుప్పకూల్చున
ప్పటికిఁ గదా సుఖంపవుట ♦ పంకరుహేక్షణ నామనంబునన్. 329

క. వేలుపుల నైన నేలకు, గోలకునుం దేరఁ గలుగు♦కోవిదుఁడవు నీ
వాలమునఁ బ్రాపు గల వని, నాలోనన్ నమ్మియుంటి ♦ నలినదళాక్షా. 330

వ. దేవా నే నిట్లు కుశలంబున నున్నదాన ననియు వారికుశలం బడిగితి ననియు నాకొడుకులకుం గోడలికిం జెప్పు మీవు పోయిగమ్ము నీమార్గంబున శుభం బగుఁ గాత మని దీవించి యంపిపుచ్చుటయు నప్పుండరీకాక్షుండు పాండురాజమహిషికిం బ్రిద

క్షిణప్రణామంబు లాచరించి పంచాననగమనంబునం బరిక్రమించి యించుక చని త
న్ననుసరించిన భీష్మద్రోణాదుల నెల్ల నిలువ నియమించి మించిన వేడ్క సాత్యకితో
రథావరోహణంబు గావించి కానీనుం గాంచి నీవు న న్నంపి వత్తు ర మ్మని రథం
బెక్కించుకొని కదలిపోయె నంతఁ బౌరు లెల్లరుం బిండుగట్టి తమలోన. 331

మ. హితవుం గోరి జనార్దనుం డిటకుఁ దా • నేతెంచి యెన్నేనియు
క్తులం జెప్పుచు బుజ్జగించియును వి•క్రాంతిం బ్రయోగించుచున్
మతిఁ గోపించియు సంధి సేయుఁ దలఁచెన్ • మాత్సర్యమగ్నాత్ముఁ డీ
ధృతరాష్ట్రాత్మజుఁ డియ్యగో రతనిబు•ద్ధిం జావ నై పోవ నై. 332

వ. అని యనేకప్రకారంబుల గుజగుజలు వోవుచుండఁ బుండరీకాక్షుండు పురంబు వీడి
చనియె ధృతరాష్ట్రాదులును మగిడి కొలువు దీరి రప్పుడు భీష్మద్రోణు లక్కుంతీవాక్య
శ్రవణసంజాతసంజ్వరు లై దుర్యోధనుం దిలకించి. 333

భీష్మద్రోణులు దుర్యోధనునకు హితంబు చెప్పుట.

ఉ. *వింటివె ధార్తరాష్ట్ర యదు•వీరునిసన్నిధిఁ గుంతి యెంతగాఁ
గంటకమాడెనో వినిన•కాలమున న్మది లక్కసించె న
వ్వెంటన చేసితీరుదురు • విక్రమసింహులు పాండుపుత్రు లో
తుంటరి మీఁ దెఱుంగ కిటు • త్రుళ్లుచు నుంటివి చెప్ప నేటికిన్. 334

వ. అప్పాండురాజనందనులు. 335

మత్తకోకిలము. ‡తల్లి చెప్పినచొప్పునం దెగి • తా రొనర్తురు గాని ని
న్నల్లనల్లనఁ బోవనీయ రి•యత్త లేనిబలంబునన్
జెల్లియుండిరి రాజ్యభాగముఁ • జెందకుండఁగ సంధికిన్
వల్లె నాఁగఁ దలంప రెంతయు • వాదులాడుదు రోర్పునన్. 336

తే. ఎన్ని యిడుమలఁ బెట్టిన • నీవు వారు, సైఁచియుండిరి ధర్మపా•శములఁ జిక్కి
యున్నినా ల్లింక ని ట్లుండ • రెన్న ద్రుపద,సుత కొనర్చిన పాట్లు సైఁ•చునవి యొక్కొ.

మ. సుకృతాస్త్రుండు కపిధ్వజుండు భుజసం•స్తుత్యుండు వాతాత్మజుం
డకలంకప్రతిభాంచితుండు నకులుం • డాయోధనాసాధ్యది
వ్యకలుం డాసహదేవుఁడున్ సకలలో•కాఢ్యుండు కృష్ణుండు ర
క్షకు లై యుండ యుధిష్ఠిరుం డనిఁ బొనం•గం జేయు కే లుండెనున్. 338

మ. వినియుం జూచియు నుంటి కాదె నరుదో•ర్వీర్యప్రభావంబు నిం
ద్రునకుం దీరనికాలకేయుల ననిం • ద్రుంచె న్విరాటావనిన్

---

* అక్కసించె=సంతాపించె. ‡ ఇయత్త=హద్దు.

నిను నీవారిని దోలి తెల్లవగిదిన్ ♦ బెట్టించె గోవ్రాతమున్
మనిచెన్ మిమ్ముల ఘోషయాత్ర కరుగన్ ♦ మ్రందించి గంధర్వులన్. 339

ఉ. ఇప్పటి కైన శాంతిని వ♦హించి నృపాత్మజ నీవుఁ దమ్ములుం
ద ప్పినుమంత లేని గుణ♦ధన్యుల మాన్యులఁ బాండవేయులన్
మె ప్పొడఁగూడ నేగి కని ♦ మెత్తనిచిత్తముతోడ వేఁడుకో
నొప్పను వారు నిన్నుఁ బర♦మోత్సుకతం గని మెత్తు రిత్తఱిన్. 340

క. తనకాళ్లఁ బడిననిన్నుం, గని ధర్మజుఁ డెత్తి గ్రుచ్చి ♦ కౌఁగిట నిడి నేఁ
డనుజులకంటెం గారవ,మున మన్నించెడిని నేర♦ముం దలఁప కెదన్. 341

క. కరుణాళుఁ డాతఁ డీవ,క్కరణిం గావించి వాని♦కరుణకు నెలవై
ధర యేల నగుచు బ్రదుకుము, వెరవరివై యనికిఁ గాక ♦ వెలయుము వత్సా. 342

చ. అని మొనకట్టఁబోకు మది ♦ యందఱకున్ హిత మెల్లరాజులున్
జనుదురు వీండ్ల కాప్తవచ♦నంబు సమాదరణీయ మట్లు చే
యనియెడలం బ్రజాక్షయమ ♦ య్యయ్యెడు దాని కొగిన్ నిమిత్తముల్
గన నగుచుండు నీ కవలఁ ♦ గాఱియనొందఁగ నౌ నవశ్యమున్. 343

వ. అనిన నధోముఖుండై దుర్యోధనుండు బొమలు ముడివడ నూరక కోఱచూపులం
జూచుచుండె నట్టియెడ దేవవ్రతుండు వెండియును. 344

క. గానముల ప్రోవై సత్యం,బునకుం దావైనపార్థుఁ ♦ బోర నెదుర్పం
జనువాఁడ నింతకంటెన్, ఘనతరదుఃఖం బొకండు ♦ గల్గునె యెందున్. 345

వ. అంత భారద్వాజుండును. 346

శా. అశ్వత్థామకు మించినట్టితనయుం ♦ డై భక్తివిశ్వాసముల్
శశ్వద్రీతి మనంబునం దగుల ని♦చ్చల్ నన్ను సేవించు నా
విశ్వప్రస్తుతవిక్రమాంచితు నరున్ ♦ వేరంబున న్మార్కొనన్
విశ్వాసం బొనరించినాఁడ నిసి నీ ♦ నే నెంత క్రూరుండనో. 347

తే. బ్రాహ్మణుఁడనయ్యు క్షాత్రధ♦ర్మంబ పూని, పుత్రకులఁ బోనివారితోఁ ♦ బోరొనర్ప
నుంటి నో దైవమా యిట్టు ♦ లోపి తకట, క్షత్రజీవిక యెంతటి♦కష్ట మొక్కొ. 348

వ. అని మఱియు గాంధారేయుదిక్కు మొగంబై. 349

ఉ. తాతయుఁ దండ్రియున్ గురువు ♦ దైవము చెప్పినమాట లైన నీ
చేతమునం దొకింతయును ♦ జేరకపోయెను మేటిసైన్యముల్
నాతల నుండెఁ బాండుసుతు♦లన్ మడియించెద నంచు నెంచె దీ
భూతల మెల్ల వారికయి ♦ పోకడఁబెట్టగ నుండెఁ బ్రాణముల్. 350

శా. వారల్ వీరను లెక్క యేమిటికి దేవవ్రాతముల్ వారికై
పోరన్ వచ్చుఁ గుబేరుఁ డెల్లధనముం బొందించు నింద్రుండును
గ్రూరాస్త్రంబుల నిచ్చు మాను లని మేల్ గొండంచు దీవింత్రు లో
కారాధ్యుం డగుకృష్ణుఁ డండఁ గలఁ డీ వా గెల్తు వావీరులన్. 351

చ. కుడిచితి మెల్లభోగములు కొల్చితి మార్యుల కిచ్చి వేల్మికిం
దొడరితి మెల్లవిద్యలనుఁ దోఁగితి మింతకు మాకు నాయువుల్
గడనవచ్చె నట్లయినఁ గాని విచారము లేదు పెక్కు లేం
డ్లడరఁగ నైననీ విటు మహాపద నందుదు వంచుఁ గుందుదుర్. 352

తే. బ్రాహ్మణుండను గావునఁ బలుకుచుంటి, మఱియు మఱియును వత్స నా మాట వినుము
పాండవులతోడఁ బోరాడి బ్రదుకు చెఱచు,కొన్నవాఁడవు కాకు మో యన్న నీవు.

వ. అని పలుకుచున్నవారి నిరాకరించి దుర్యోధనుం డూరకుండె నంత నం దున్నవా
రందఱును లేచి నిజనివాసంబులకుం జనిరి ధృతరాష్ట్రుండును సభ్యంతరమందిరంబున
కరిగి సంజయు రావించి రహస్యంబున ని ట్లనియె. 354

శ్రీకృష్ణుఁడు కర్ణునితో రహస్యోక్తులు పలుకుట.

క.*రాధేయుం దనరథమున, మాధవుఁ డిడుకొంచుఁ బోయె మన్నించి యటన్
బోధించె నెట్లతని కా,బోధలు మృదులములో తీక్ష్ణములో తెలుపఁ గదే. 355

వ. అనిన నతండు వాని కి ట్లనియె నట్లు వార్ష్ణేయుండు రాధేయుం గొని కొంత చని
యేకాంతంబున ని ట్లనియె. 356

తే. నీవు కడుఁ బెద్ద లగువారి సేవ చేసి, ధర్మశాస్త్రరహస్యముల్ దగ నెఱింగి
నట్టివాఁడవు చెప్పెద నాలకింపు, మవహితాత్ముఁడ వై కురుప్రవర తెలియ. 357

సీ. కన్నియయై కుంతి యున్నప్పు డామెకు, వఱలితి నీ వర్కువరమువలనఁ
గౌంతేయుఁడవు గాని కావు రాధేయుఁడ, వరయఁ బాండవులకు నగ్రజుఁడవు
తండ్రివంశను వారు తల్లివంశను మేము, నీకు సంబంధుల మే కద య్యు
నా వెంటఁ జనుదెమ్ము నీ వన్న వని వారి, కెఱిఁగింతు నెఱిఁగి వా రెల్ల నిన్ను

* శ్రీకృష్ణుండు కర్ణునితోఁ జెప్పినరహస్యము ధృతరాష్ట్రునకు సంజయుండు చెప్పినట్లును ధృతరాష్ట్రుఁ డెఱింగినట్లును దిక్కనసోమయాజిభారతమున లేదు. అన్ని సంస్కృతప్రతులందు నిట్లున్నది. ఇది సమంజస మనియే నాయభిప్రాయము. కర్ణుఁడు సహజకవచకుండలములతో సూర్యునకుఁ బుట్టినమహానుభావుఁ డని యెఱిఁగినవెనుకఁ దనకొడుకునకు విజయము సిద్ధాంతీకరించుకొని దృఢనిశ్చయముతో నుండుటకుఁ గారణ మగును.

తే. మ్రొక్కి తండ్రివలెఁ భక్తి ♦ నక్కజంగ, సేవ సేయుదు రంతకు ♦ నీవ దొరవు
వృష్ణిభోజాంధకులు పాండ♦వేయు లెల్ల, నీదు లెంకలు నీయాజ్ఞ ♦ నిలుచు జగము.

తే. నిన్నుఁ గురుదేశపతిఁ గాఁగ ♦ నెమ్మిఁ జేసి, నేను నీతమ్ములును సుతుల్ ♦ నిఖిల ధరణి
ధవులు ధౌమ్యులు నుదకుంభ ♦ తతులు దెచ్చి, వేడ్కఁ బట్టాభిషిక్తుఁ గా ♦ వింతు మిపుడ.

సీ. రాజ్యాభిషేకవి ♦ రాజమానుం డయి, మంగళోత్సవములఁ ♦ బొంగుచున్న
నీరథంబున నుండి ♦ నీకు వీవన లిడు, యువరాజజాతశ♦త్రువుఁడు భక్తి
శ్వేతాతపత్రము ♦ వాయుసుతుఁడు వట్టు, సారథ్య మొనరించు ♦ సవ్యసాచి
కవలు వ్రితాసన్ను ♦ లవ్రుగు సేవింతురు, ద్రౌపదేయాదులుం ♦ దవిలి యుండ్రు

తే. మఱియుఁ బాంచాలయాదవ ♦ మత్స్యకేక, యాదిభూపతులును నేను ♦ నన్నియెడల
బలసి నిన్ బరివేష్టించి ♦ కొలుచుచుండు, మలరి దేవేంద్రవైభవ ♦ మందు మీవు.

క. ద్రోవది నిన్నాఱవపతి, గా వరుసం బొందఁగలదు ♦ కౌతుకవిధిమైఁ
గావించు నగ్నికార్యము, దా వేలుపుటొజ్జఁ బోలి ♦ ధౌమ్యుఁడు నిరుకన్. 361

వ. ఇట్లఖండమండలాధిపతి వైన నీకుం బురోగములై ద్రవిడులు నాంధ్రులుం గుంతలులుఁ దాలచరులుం జూచుపులు రేణుపులు లోనగువా రెల్లనాఁడుం గొలుచుచుందురు నీవు భ్రాతృపుత్రపరివారపరివృతుండవై నక్షత్రపరివృతుం డైన చంద్రుని మాడ్కిం దేజరిల్లుచు రాజ్యపాలనంబు గావింపు మిట్లైన నిన్నుఁ గన్నతల్లికిని బంధుమిత్రాదులకును నుల్లంబు పల్లవింపం జేసినవాఁడ వగుదు వాలసింపక యమ్మ పాండవులతోడ సౌభ్రాత్రంబు నెఱపు మనిన విని కర్ణుం డప్పుండరీకాక్షు నిరీక్షించి యి ట్లనియె. 362

—●●◆ కర్ణుండు కృష్ణునకుఁ బ్రత్యుత్తరంబు లిచ్చుట. ◆●●—

శా. సౌహార్దంబునఁ జెప్పితీవి నా♦శ్రేయస్సు బెంచి సం
దేహం బిం దిసుమంత లే దయిన నో♦దేవా వచింతున్ వినం
గా హర్షింపుము నీవు చెప్పినది ని♦క్కంబంచు నూహించితిన్
మోహింపం జుమి పాండుపుత్రుఁడను నే♦నుం ధర్మమార్గంబునన్. 363

ఉ. కన్నియ యైననాఁడు నన్నుఁ ♦ గాంచి విభావసుశాసనంబున
న్వన్నె చెడంగ నేటఁ బడ♦వైచి చనెం బృథ ప్రేమ లేక తా
నన్నదినీటిలో నధిర♦థాఖ్యుఁడు సూతుఁడు పట్టి తెచ్చి యి
చ్చె న్ననుఁ బెంచె రాధ యను♦సాధ్వికి నిచ్చి ప్రియంబు హెచ్చఁగన్. 364

ఆ. చేతులందు రాధ ♦ చిన్నిబాలుని నన్నుఁ, బెట్టుకొన్నయంత ♦ బిట్టు చేఁపెఁ
జన్నుదోయి స్నేహ♦సౌహార్దమునఁ జేసి, తాన కన్నయట్లు ♦ తలఁచి పెంచె. 365

క. లాలామూత్రపురీషము, లోలిం దనమేన నింక ♦ నోడక నా కే
వేళం బెట్టుచుఁ బోయుచు, లాలించుచుఁ బెంచె రాధ ♦ లలితవిధమునన్. 366

తే. జాతకర్మాదిసకలసం♦స్కారములను
సౌహృదంబున సూతుఁడు ♦ సలిపి నాకు
నిలిపె వసుషేణుఁ డనుపేరు ♦ నేను వారిఁ
దలఁచి తలిదండ్రు లని భక్తిఁ ♦ గొలుచుచుందు. 367

క. తెలిసినవాఁడవు నీ వని, పలికితి కద నన్ను నేన ♦ పరికింపక వా
రలకున్ సుతకృత్యములం, జలుపక విడనాడి రాఁగఁ ♦ జనునే చెప్పుమా. 368

తే. మఱియు ననుజులుఁ దనుజులు♦మానినులును, గలరు పెక్కండ్రు వారిపైఁ♦గలదు నాకుఁ
దెగనిప్రేముడి దానిని ♦ ద్రెంచివైచి, వెడలిపో మది గొల్వనే ♦ జలజనాభ. 369

మ. ఇదియుం గాక సుయోధనుండు వసుధా♦ధీశుండు తా నయ్యు న
న్నది సోదర్యులకన్న మిన్న యనుచున్ ♦ మన్నించి నాయందు సౌ
హృదముం బెంచి తనంతవానిగ ననున్ ♦ హెచ్చిల్లఁగాఁ జేసి వా
సి దలిర్పన్ సకలంబు నాపయిఁ బ్రతి♦ష్ఠించెం గదా ప్రేముడిన్. 370

క. ఓహరి నరునకు నే నని, భూపాలాత్మజుఁడు పాండు♦పుత్రులతోఁ దా
నీపగిదిఁ బగఱుఁ జొచ్చెం, గాపురుషుఁడ నగుచుఁ బోవఁ♦గా నాకగునే. 371

క. కట్టినఁ గొట్టినఁ దిట్టిన, నెట్టిభయం బైనఁగాని ♦ యే లోభమునన్
బట్టు విడి యనృతగతికిం, బట్టగుటకు నుత్సహింపఁ ♦ బంకజనాభా. 372

ఉ. ఈవు హితంబు గోరి వచి♦యించితి నీవచనంబు పెంపునన్
నావలసం బ్రియంబునఁ జ♦నంగల రాపృథగన్నబిడ్డ లే
దేవిధ మైన నా ననుచు ♦ నే నట వచ్చితి నంచు నెంచు మ
ప్డావిధ మప్రతిష్ఠ కయి♦న ట్లగు నాకును సవ్యసాచికిన్. 373

మ. మనయీమంత్రము బాహిరంబు నొనరిం♦పం బోకు మే మన్న స
న్ననఘుం డాయమనందనుం డెఱిఁగెనే ♦ నర్పించు నీరాజ్య మె
ల్లను నా కీధృతరాష్ట్రనందనుని కే♦లం బెట్టుదుం ధార్మికుం
డని పేరందినవాఁ డతండు యొడయం♦డై యుండ నర్హుం డగున్. 374

వ. మఱియు మరున్నందన, మాద్రేయ, ద్రౌపదేయ, సౌభద్రేయ, సాత్యకి, ధృష్ట
ద్యుమ్న, శిఖండి, చేకితాన, కేక, యుత్తమౌజో, యుధామన్యు, చైద్య, కుంతి
భోజ, శ్యేనజి, ద్విరాట, ద్రుపద, వృష్ణ్యాదు లైనయోధాగ్రగణ్యు లెల్లం దనకుఁ

దోఁచుచూప జగదారాధ్యుండ వైననీవు సారథ్యంబు సాగింపం బెంపుమిగిలి నిలింప నాథనందనుండు యోద్ధయై మహాయుద్ధంబునకు సన్నద్ధుం డైనధర్మరాజునకు విజ యంబు సిద్ధాంతం బని యెఱుంగుదు నాకల్పింపు మింక నీ వుపద్రష్టవై యాధ్వ ర్యవం బొనర్చుచుండ ధర్మరాజు బ్రహ్మయు, భీభత్సుండు హోతయు, భీముండు ప్రస్తోతయు, సౌభద్రుం డుద్గాతయు, సాత్యకి ప్రతిప్రస్థాతయు, మాద్రేయులు శామి త్రకార్యధురీణులును, కృపద్రోణశిష్యు లగు రాజన్యులు సదస్యులును, ఘటోత్క చుండు శంఖమురజభేరీసింహనాదంబుల సుబ్రహ్మణ్యాహ్వానం బొనరించువాఁడు నై తమతమకార్యంబులు నిర్వర్తించుచుండ గాండీవంబును గదాదులును స్రుక్స్రువంబు లుగా రథధ్వజపంక్తులు యూపస్తంభంబులుగా వత్సనాళీకనారాచాదులు సోమ కలశంబులుగా నానావిధకపాలాదులు పురోడాశంబులుగా రుధిరపూరం బాజ్యా దిహవిస్సుగా గదాశక్తితోమరాదు లిధ్మపరిధులుగా నైంద్రపాశుపతాదులు మంత్రం బులుగా వివిధధనుర్మౌర్వీఘోషములు స్తోమంబులుగా ధార్తరాష్ట్రసైన్యంబు పశుసమూ హంబుగా దుశ్శాసనరుధిరంబు సోమపానంబుగా మఱియునుం గలరణసాధనంబు లనేకవిధయజ్ఞసాధనంబులుగాఁ బాండవసైన్యంబు దీక్షితాయనిగాఁ గొని కాలపు రుషుండు దీక్షితుండై రణయజ్ఞంబు సేయువాఁ డందు నాపతనంబు చయనంబును భీష్మద్రోణాదిపతనంబు యజ్ఞావసానంబును దుర్యోధనాదినిధనంబు యజ్ఞసమాప్తి యును హతనాథాత్మజ లగుకురుస్త్రీలపరిదేవనం బవభృథంబును నై కురుక్షేత్రం బున విద్యావయోవృద్ధు లగుక్షత్రియులకు వ్యర్థమరణంబు గాక సార్థకం బైనపార్థ శస్త్రనిధనంబు నొందఁ గలిగి వీరస్వర్గంబు నివాసయోగ్యం బగుం గావున సంగ్రా మంబు సర్వవిధంబుల విధినంకల్పితంబు దాని కెవ్వ రెవ్విధంబున నడ్డం దలంచిన నొక్కింత చూడ కయి నడ్డంకి రాదని రాధేయుండు వెండియును. 375

సీ. భూరిధరంబు లెందనుకఁ ♦ బొల్పగుచుండునో వార్ధు లాపగల్
ధారణి యెంతదాఁకఁ బ్రతిష్ఠితి నుండునొ యంతదాఁక నీ
భారతయుద్ధముల్ బుధులు ♦ ప్రస్తుతి సేయుచునుందు రందునన్
గీరితి రాజచంద్రులకుఁ ♦ గ్రిందును మీఁదును బొందఁ గల్గెడిన్. 376

వ. అది యట్టిద కావున. 377

క. వినుదీయనీక ధర్మజు, ననికిం బురికొల్పి శేర ♦ నాయితపడు మో
ఘనభుజ నావుడు నవ్వుచు, వనజాక్షుఁడు పలికె నిట్లు ♦ వానికి మఱియున్. 378

శ్రీకృష్ణుఁడు కర్ణుని వీడ్కొని యుపప్లావ్యంబునకుం జనుట.

చ. ప్రభు వయి రాజ్య మేలుకొను ♦ భాగ్యము నీదులలాటపట్టికన్
శుభముగ వ్రాయఁ డేమొ విధి ♦ చూడఁగ నేన సమస్తరాజ్యమున్

విభవముతోడ నీ కిడుదు ♦ వేడ్కమెయిం గొని యేలుకొమ్ము నా
నభము శుభం బెఱుంగ నటు ♦ లాడెద వేటికి నీవు వెఱ్ఱివో. 379

క. పోరైన జయము పాండు, కుమారమణాత్మజుల కగును ♦ సందేహము లే
దో రాజప్రియ వినుమీ, కౌరవసంతతికిఁ జేటు ♦ కాలమ్ము యగుట. 380

సీ. జపహోమానిష్ఠలం ♦ జలిపి ధర్మజుఁ డుగ్ర, తేజుఁడై మీఁసేనఁ ♦ ద్రెంచునపుడు
కపికేతనము గ్రాల ♦ గాండీవి భీష్మాది, యోధుల నుఱుమాడు ♦ చున్నయపుడు
గుదెఁ బూని భీముండు ♦ కదిసి దుశ్శాసనుం, గూల్చి వక్షము నెత్రు ♦ గ్రోలునపుడు
మాద్రేయు లెంతయు ♦ రౌద్రంబుమై ధార్త, రాష్ట్రులఁ దూలించి ♦ గ్రాలునపుడు

తే. కృతయుగాదిధర్మము లయి ♦ యొసఁగు ధైర్య, సాహసాదుల విడనాడి ♦ స్వాంతమందుఁ
గలియుగంబున ధర్మమై ♦ కానఁబడు భ, యాదులం బొంది కుందెదవయ్య నీవు. 381

వ. కానిమ్ము నీవు నామాట విని పాండవులం గూడ రాని మాఁయ నిక్కవంబేని నీ విటనుండి మరలిపొమ్ము పోయి పోఁకుపోక నీకాలంబు సమశీతోష్ణంబును దృణజలకాష్ఠసమృద్ధంబును సర్వౌషధీఫలభరితంబును నై యున్నయది నేఁటి కేడునాళ్లమీఁద నమావాస్య వచ్చు శక్రదేవతాకం బైనయప్పుణ్యదినంబు నా యోధనారంభంబుఁ జేయ నొప్పు నని భీష్మద్రోణాదియోధాగ్రయాయులకును సుయోధనాదికుమారవర్గంబునకును దక్కిన రాజలోకంబునకునుం జెప్పు మేమును సన్నద్ధులమై యుద్ధంబునకు సిద్ధంబయ్యెద మెల్లవారు నెల్లవిధంబుల శస్త్రాస్త్రవినివృత్తులై యుత్తమగతులం బడయఁ గలుగుదురు గాక యనిన రాధేయుండు రాధాత్రుం గాంచి యి ట్లనియె.

ఆ. ఎఱిఁగి యెఱిఁగి యిట్టు ♦ లేటికి నన్ను మోహింపఁజేయఁ దలఁతు ♦ వెన్నియే ని
మిత్తములును దోఁచు ♦ నిత్తఱిఁ గురుపాండవులకు ఘోరసమర ♦ మిలఁ బొసంగు.

తే. ఆజిముఖమున రాజులు ♦ రాజపుత్రు, లెల్ల శస్త్రాగ్నిదగ్ధులై ♦ ద్రెళ్లఁగలరు
ధరణి యంతయు రుధిరక ♦ ర్దమము గాఁగ, నగు నెఱుంగుదుఁ జెప్పనే ♦ లయ్య నాకు. 384

తే. జయము పాండవులకు నప ♦ జయము ధార్త, రాష్ట్రులకుఁ దప్ప దానమ ♦ రంబునందు
నేను నాద్రోణభీష్ములు ♦ నిఖలజనులు, గాండివాగ్నిఁ బ్రవేశింపఁ ♦ గలము సూవె.

వ. అని మఱియును. 386

క. జీవించియుంటినే నని, కావల దర్శింతు నన్ను ♦ నటు కాదేనిన్
దేవరదర్శన మాస్వర్గావరణమునందఁ గల్గు ♦ నది నిశ్చయమై. 387

వ. అని చెప్పి యొప్పించి యప్పుండరీకాక్షుం గౌఁగిలించుకొని కానీనుం డారథంబు డిగ్గి నిజరథం బెక్కి మమ్ముం గలిసికొని మావెంట నిట వచ్చె నచ్యుతుండును సాత్యకి

సమేతుండై నడుము నడు మని సారథిం బలిమిపలుకుచు వాయువేగంబున నుపప్లా
వ్యపురంబునకుం జనియె నని చెప్పి సంజయుండు ధృతరాష్ట్రానుజ్ఞాతుండై నిజనివా
సంబునకుం జనియె నప్పుడు విదురుండు పృథాదేవిమందిరంబునకుం జని పాదాభివం
దనంబు చేసి యి ట్లనియె. 388

—•—◆ విదురుండు కుంతిం గని సంధి కుదరమి యెఱింగించుట. ◆—•—

మ. భగవంతుం డగువాసుదేవుఁడు దగన్ వాక్రుచ్చి సామం బొన
ర్పఁగఁ జూచెన్ విన నొల్ల రీతులువ లంభ్యామర్దమం బెల్లరుం
దగ సంకల్పము చేసి రక్కట కటా దీనుండు మోలెన్ ఘనుం
డగునీపుత్త్రుఁడు సౌహృదంబునను జేయం జూచు సంధి న్మదిన్. 389

ఉ. కాలము దీఱినట్టి దగు కౌరవనాథుఁ డధర్మవర్తియై
బాలిశవృత్తిఁ దిగ్గె శుభం బశుభం బిది యుద్ధ మంచు లోఁ
బోలువ లేక పుత్త్రకుఁ డిటు పోయిన దా నటు వోయి సంధికిన్
మే లొడఁగూడఁ జేఁయటకు మేకొనఁడయ్యె నిఁ కేమి చెప్పుదున్. 390

తే. కర్ణశకునిదుశ్శాసనుల్ కలఁచువారు, గాఁగ దుర్యోధనాదుల కారణమునఁ
గురుకులవినాశన మగుసాకో యటన్న, వగను గున్కు వట్టదు నాకుఁ బగలు రేలు. 391

వ. అనిన విని కుంతి చింతించుచు. 392

మ. తనయుంబు న్నలవేర్చి పిల్చి యిటు యాచ్నావృత్తిఁ బొచ్చియుం
దమపాలీయనికారణంబునను గ్రోధస్వాంతులై నాసుతుల్
సమరంబుం బొనరించి బంధుజనముం జంపంగఁ దా రుండిరం
చుస్థ్రమదిన్ గుందెద ధార్తరాష్ట్రులవనుల్ నుమ్మింతకున్ హేతువుల్. 393

వ. మన మేమి సేయువార మని హాహాకారం బభినయించుచు సంభావించి విదురు నంపి
పుచ్చి తా నొక్కతెయుం గూరుచుండి దుర్యోధనుండు భీష్మద్రోణకర్ణులబలంబునం
గదా యింత వంతుకెక్కి యున్నవాఁ డిందుఁ గర్ణుం డొక్కరుండు దక్కఁ దక్కిన
వారు పాండవపక్షపాతు లని నే నెఱుంగుదుం గావున నే నిపుడ పోయి కర్ణుండు
నాసూనుం డగు టెఱింగించి పాండవస్థుం డగునట్లు గావింతుఁ గాక యని నిశ్చ
యించి యతం డప్పు డనుష్ఠానార్థంబు భాగీరథీతీరంబున నరిగియుండుట దెలిసి తా
నంతఃపురంబునం గదలి చని సూర్యాభిముఖుండై యూర్ధ్వబాహుండై జపించు

చున్నవైకర్తనుం గాంచి వానికెనుచక్కిం గూరుచుండె నంతఁ గొంతవడికి జపాంతం బగుటయు నతండు కన్ను విచ్చి తన్ను వెన్నంటి కూరుచున్న కన్నతల్లిం గని కృతాంజలియై రాధాధిరథులగోత్రనామంబులు సెప్పి పాదాభివందనంబు గావించి దేవీ నీ విట విజయంచేయుట క్షేమకరంబు నేఁ జేయం గలకార్య మెద్ది యానతి మ్మనిన నయ్యమ్మ యయ్యమ్మున నమ్మార్తాండనందనునిం గారవించుచు ని ట్లనియె 394

కుంతి కర్ణునకుఁ దన పుత్రుం డని తెలుపుట.

సీ. ఈవు కౌంతేయుఁడవె కాని రాధేయుఁ, డవు గావు సూతకులంబునందు
నధిరథునకుఁ బుట్ట నరయ నేఁ గుంతిభో, జునియింటఁ గన్యనై తనయ నాఁడు
నాకుఁ బుట్టితి తరణిప్రసాదంబునఁ, గానీన పాండవాగ్రజుఁడ వగుదు
ధర్మజాదులు నీకుఁ దమ్ములు వారితోఁ, గలహించి పరులతోఁ గలియఁ దగునె
ఆ. వీరి విడిచి నీవు వారితోఁ గూడి నీ, తండ్రిరాజ్య మేలఁ దలఁచు టెంత
యొప్పు నిట్లు సేయు మోతండ్రి యిదినాదు, సకలలోకములకు సంతసంబు. 395
శా. సౌభ్రాత్రంబున రామకృష్ణులబలెన్ సంధించి కర్ణార్జునుల్
విభ్రాజద్గతి నుండి రన్న వినియున్ విఖ్యాతికై భ్రాతృవు
ద్యభ్రాజిష్ణుఁడ వై సనిష్ణుఁ గనియుం దారాగణాన్వీతు నా
శుభ్రాంశున్ విని కన్న యట్లు జగముల్ శోభించు నోభానుజా. 396
ఆ. సకలలోకకర్మసాక్షికిం బుట్టియుఁ, బాండుపుత్రుఁ డైన వాఁడ వీవు
సూతపుత్రుఁ డనెడు సంపుమాలినపేరు, తగునటయ్య నీకుఁ దనయ చెపుమ.
క. అని పలుకుచున్న సమయంబునఁ గుంతీదేవి సత్యము వచించె నిటుల్
పానరింపు మనుచుఁ గర్ణుఁడు, విన సనమండలమునుండి వెడలె న్నుడువుల్. 398

వ. అని తల్లిదండ్రు లిద్దఱుం బెద్దదడవు దవిలిచెప్పిన నప్పురుషాగ్రగణ్యుండు దానికి మెత్తఁబడక నిశ్చలచిత్తుండై తల్లి కి ట్లనియె. 399

ఉ. ఈవచనంబు సత్య మగు నేనియు నేను గ్రహింప నొల్ల నో
దేవి దయావిహీన వయి తెంపున నన్ను నదీజలంబునం
బోవఁగ వైచి తద్ద తెగి పోయెను నీకును నాకు బాంధవం
బీవగ నేటి కిప్డు నను నెవ్వరు క్షత్రియుఁ డంద్రు చెప్పుమా. 400
తే. క్షత్రియసంస్కారములకు నేఁ గాక శూద్రజాతిసంస్కారముల కయి సూతసూతి
నైతి నీచయ్యునం జేసె మాతృచేష్టితంబు టుండఁగ ననుఁ బిల్వఁ దగునె యిట్లు.

ఉ. నెమ్మది నీవు నాహితవు♦నే తలపోయుచు నిష్ఠ నన్ను రా
ర మ్మని పిల్చుచుంటి విది ♦ రమ్యమొకో మును గాక నేఁడు మా
తమ్ములు పాండుపుత్రు లని ♦ దగ్గఱఁ జేరితినేని విన్నవా
రెమ్మెయిఁ జెందనాడుదురొ ♦ యె ట్లగుఁ దెంచుమొ చెప్ప నేటికిన్. 402

ఆ. కృష్ణసహితుఁ డైన♦జిష్ణునిఁ గని పోరు, తారసిల్లెననుచుఁ ♦ దాను జంకి
లేనిబాంధవంబు ♦ లేకయై మైకొని, కలసె వారితోడఁ ♦ గర్ణుఁ డనరె. 403

ఉ. ఇయ్యపకీర్తి మోయుటకు ♦ నేను సమర్థుఁడఁ గాను గాక న
న్నెయ్యెడ నొదలం గొని న♦రేశ్వరుఁ డేఁ గల నంచు నమ్మి తా
నొయ్యనఁ బోరికిం దిగియె ♦ నోచల ముట్టఁగ వచ్చినప్డు నా
కయ్యవనీశుఁ బాసి చను♦నట్టిది ద్రోహము కాదె చెప్పుమా. 404

తే. ధార్తరాష్ట్రాన్నమును దిని ♦ తనరునాకు, రాజఋణ మీఁగుతఱి వచ్చె ♦ నోవనిత్రి
కౌరవహితార్థమై నేను ♦ బోరువాఁడఁ, బాండవులతోడ భుజశక్తి ♦ పర్వినట్లు. 405

మత్తకోకిలము. వీరమాతవు నీవు న న్నిటు ♦ వేఁడ వచ్చితి కాన నా
పోర ధర్మజభీమసేనయ♦ముల్ కయిం బడిరేని నే
వారిఁ జంపఁ దలంప నిక్కము ♦ వాసవాత్మజు నొక్కనిన్
స్ఫారసాయకవిద్ధుఁ జేసి య♦శంబుఁ గాంచెద నెంచఁగన్. 406

పంచచామరము. బలాఢ్యుఁ డైన సవ్యసాచిఁ ♦ బట్టి చంపుటొండె నే
బలంబు వోవఁ జచ్చుటొండె ♦ ఖండనంబునం దగున్
జెలంగు నాకు రెంటఁ గీర్తి ♦ నీకు నేవురే కుమా
రు లేను బో నతం డతండు ♦ ద్రుంగ నే నెసంగుదున్. 407

తరలము. అనినఁ గర్ణునిపల్కు ముల్కి క♦నల్పమై యెదఁ జొచ్చుచున్
వనట నొందుచు దైవ మిట్టులు ♦ వ్రాయ నెట్టులు తప్పు నో
తనయ నీ వివు డన్నమాటను ♦ దప్ప కర్జునుఁ డెట్టులై
న నగుఁ గాని రణాంగణంబున ♦ నల్వురన్ మఱికుందుమా. 408

ఆ. అనుచు నట్లుగాత ♦ మనువానిఁ గౌఁగిటఁ, గదియఁ జేసి కుంతి ♦ కదలి చనియెఁ
గర్ణుఁ డామెపాద♦కమలంబులకు మ్రొక్కి, నిజనివాసమునకు ♦ నిర్గమించె. 409

క. అని సూతుఁడు వినిపించిన, విని శౌనకముఖ్యు లట్లు ♦ వృష్ణివరుం డే
గినవెనుక నేమి యయ్యెనొ, వినిపింపుము మాకు వినఁగ ♦ వేడుక యనుచున్ 410

ఆశ్వాసాంతము

శా. శ్రీయోదాయక మైనకార్యములకుఁ ♦ జెప్పంగ నెన్నే నియుక్
ప్రాయశ్చిత్తక్రియ నంతరాయములు సం♦ప్రాప్తించు నంచుఁ వచిం
క్రియాశ్వాసము సన్నిదర్శనము లై ♦ యీమూఁడునర్థంబు లి
ట్లై యుండేఁ మనుజప్రయత్నము లిలన్ ♦ వ్యర్థంబు లూహింపఁగన్. 411

ఉ. చేయుచు జేయుచుండఁగను ♦ జేసిన దంతయు నొక్కరీతిగాఁ
జేయ సమర్థుఁడై సకల♦జీవులయందు వెలుంగుచుండి తే
జోయుతుఁడై మహాత్త్వమునఁ ♦ జొప్పడియున్నమహానుభావునిన్
బాయక సంస్మరించెదను ♦ భారతవార్ధిఁ దరింపఁ జేయఁగన్. 412

క. కనుఁగొనక నే నిన్నుం, గనుఁగొని సేవింప లేని♦కష్టుఁడ నైతిన్
గినియకుము నీకు మ్రొక్కెదఁ, గనికరమున నన్నుఁ గావఁ♦గా నగు మీశా. 413

గద్యము.

ఇది శ్రీమదధునాతనోభయకవిమిత్రవేంకటయజ్వాగ్రపుత్త్ర
సమారాధితవిబుధరాజ శ్రీపాదకృష్ణమూర్తికవిరాజ
ప్రణీతంబయిన శ్రీకృష్ణభారతంబునం దుద్యోగ
పర్వంబునఁ బంచమాశ్వాసము.

శ్రీ. శ్రీ. శ్రీ.




శ్రీ

బాలాత్రిపురసుందర్యై నమః.

శ్రీకృష్ణభారతము

ఉద్యోగపర్వము — ప్రథమాశ్వాసము.

—౦౦—



[illegible] సత్యాత్మవాదిను
[illegible] ప్రోచె [illegible]
[illegible] గుణపూర్ణ
శ్రీ [illegible] ♦ [illegible]

వ. [illegible] కృష్ణుం డుపప్లావ్యపురంబు [illegible] భీమార్జున నకులసహదేవ ద్రుపద విరాట [illegible] మిత్రులతోడం గొలువుదీరి యున్న ధర్మరాజుం గాంచి కరిపురంబునకుం దాను బోయి వచ్చిన వృత్తాంతం బంతయు సంక్షేపంబుగా నెఱింగించి విశ్రమార్థంబు నిజనివాసంబునకు నిర్గమించె నంత నా రాత్రి యామంబు [illegible] వారి నంపి పుచ్చి సాయంసమయం బగుటయుం దానుం దనతమ్ములతోడం గూడి సంధ్యోపాసనంబు గావించి కార్యగతమానసుండై వాసుదేవు రావించి గారవించి యిట్లనియె. 2

సీ. నాగపురంబున ♦ కేగి నీ వా సభ, ధృతరాష్ట్రసుతులకుఁ ♦ దెలిపి తెట్లు
మి న్నంటి కనుగాన ♦ కున్నవానికిఁ గురు,వృద్ధు పితామహుఁ ♦ డెట్లు దెల్పె
నాచార్యుఁ డేరీతి ♦ నాడె మా పెదతండ్రి, ధృతరాష్ట్రుఁ డేమని ♦ హితము సెప్పె
గాంధారి యెట్టాడెఁ ♦ గాంచె మా పినతండ్రి, విదురుఁ డేధర్మముం ♦ బోనలఁ జేసె
తే. నందుఁ గలవారలో కమే ♦ నుడివె ధార్తరాష్ట్రుఁ డెట్లు ప్రవర్తించెఁ ♦ దగువు మొనంగ
నంతయును సవిస్తారంబుగ ♦ నానతిమ్మ, చిత్త మాన్యేతు జెప్పవే ♦ చిత్తగించి. 3

ఆ. దేవ నీవ మాకు ♦ దేవుఁడ వైనను, గూర్చుప్రభువ వైన ♦ గురుఁడ వైన
నిన్ను నమ్మి యుంటి ♦ మన్నితెఱంగుల, నీద భార మేము ♦ నేర మింత. 4

శ్రీకృష్ణుండు ధర్మజునకు భీష్మద్రోణవిదురులవచనంబు లెఱింగించుట.

చ. *అనుడు జనార్దనుం డనియె నాధృతరాష్ట్రునికొల్వులోన నే
ననఁ దగినట్లు చెప్ప మగునట్లు ప్రియం బగునట్లు నంటి నా
యనునవి యెల్ల నొల్లక సురాధముఁ డాధృతరాష్ట్రనందనుం
డనువమి యుగ్రతోఁ బలుగ నాఁడు హాళాహళి నవ్వెఁ బ్రవ్వనః. 5

వ. నవ్వినదానికిఁ గోపించి యాపగానందనుం డాతనిం జూచి. 6

సీ. భువనైకపవిత్రుఁ డగు శంతనునకుఁ బుత్రుండనై నేను బుట్టియుండ
నేఁ బుత్రుఁ డఘాత్ముఁ డే యని కులవృద్ధిఁ గోరిన జనకునిఁ గోర్కె నరసి
పృథ్వీపతిని గాక పెండ్లియాడక యుండుదు నని బాసచేసి నే జనులు మెచ్చ
సత్యవతిం దెచ్చి జనకున కిచ్చితి నతఁ డామెఁ బెండ్లాడి యామె వలన

తే. †వెలయఁ జిత్రాంగదవిచిత్రవీర్యు లనఁగ నాత్మజులఁ గాంచె నందుఁ జిత్రాంగదుండు
గలన గంధర్వనిహతుఁడై పిలుకుమాల, రాజయి విచిత్రవీర్యుండు రాజ్య మేలె.

క. రాజుగఁ జేసినవానికి, రాజాస్యలఁ దెచ్చి యిరువురం బరిణయముల్
తేజరిలఁ జేసితి నే, నాజవ్వనులందుఁ బ్రీతి నాతఁడు నెసఁగెన్. 7

వ. అత్యంతకామార్తుం డగుచుఁ దమ్మత్తకాశినులతో నిత్యరతులం జేసి రోగగ్రస్తుండై స్వర్గతిం గాంచె నంత రాజ్యం బరాజకం బగుడుఁ బ్రజ లాధివ్యాధిపీడితులై భృత్యామాత్యహితపురోహితపురస్సరంబుగా నాకడకు వచ్చి నీవు రాజవై రాజ్యం బేలు మని నిర్బంధించిన నంత సత్యవతియు నట్లు చేయు మని శాసించె నేను సత్యంబును ధర్మంబును బురస్కరించుకొని దాని నంగీకరింపక కులాభివృద్ధిం గోరి భ్రాతృభార్యలందు బాదరాయణప్రసాదంబున ముగ్గురుకుమారులం బుట్టించితి నందు నీతండ్రి జాత్యంధుం డగుటం జేసి రాజ్యార్హుండు గాఁ జాలఁ డయ్యెఁ బాండురా జీప్రాజ్యమహీరాజ్యంబు నఖిలిస్తుం డయ్యెఁ గావున నిప్పు డాతనిపుత్రులగు పాండవులె రాజ్యార్హులు నీవు కాపురంబునం జేసి కలహంబునకుం గాలుద్రవ్వక నేఁ జెప్పినచొప్పున నప్పాండవుల కర్ధరాజ్యం బిమ్ము మేము జీవించియుండఁగ నీ విట్లు సేయుట ధర్మంబు గాదు నేను నీతల్లిదండ్రులును విదురుండును నీహితంబు గోరి చెప్పుచుంటి మట్లు సేయకున్న నీకును లోకంబునకును వినాశనంబు గాకుండ దనినం ద్రోణుండు వాని కిట్లనియె. 9

* ఈటలాడులు – పరిహాసము. హాళాహళి – [illegible]. † పిలుకుమాలు – చచ్చు.

ఉ. మున్ను ప్రతీపశంతనులు • ప్రోలెఁ గులంబున భీష్ముఁ డొప్పె నం
త న్నరనాథుఁడై ధర న•దారతఁ గైకొని పాండురాజు రా
జోన్నతి నేలి రాజ్యరమ • నొయ్యన నయ్యెడ నన్నదమ్ములం
దున్నతి మీఁదఁ బెట్టి తన•తొయ్యలులం గొని పోయెఁ గానకున్. 10

ఆ. భ్రాత యట్లు వోవఁ • బ్రవ్రజితుం డగు, నెనరుఁ డెల్లపనులు • పొదివి నేయ
మీఁద భీష్ముఁ డరయ • మీజనకుఁడు రాజ్యపీఠ మెక్కె నిట్లు • వినవె వత్స. 11

ఉ. నా దని పట్టుఁ బట్టుదువు • నాఁడొడి విన్ము కులక్షయార్థముల్
బ్రోది యొనర్పఁ బోదువు వి•రోధముతో నిటు లంట గాదు వో
సిడయుఁ గోరి యుంటి నని • నీవు దలంపకు మీనదీసుతుం
డే సొర పూరు సీఁడె డెను • వేగురా యేగుదు మేము నట్టులే. 12

ఆ. వినఁగ జెడక నీవు • వీనిమాటలు విని, కుదురు పున్నమేలఁ • గలిపి పాండు
రాజపుత్రులతోడ • రాజ్యకే గారు, వారిఁ గలసి మెలసి • వసల నొవ్వ. 13

శా. వారు న్నిరును శిష్యులే యిరువ స•ఖ్యత్వాయకంటొ గదున్
గారాంబునఁ జూచుచుందు నగునిన్ • వ న్నాతఁడుం దండ్రికిన్
మా [illegible] మది గొంగించెను ధ•ర్మంబై యో నా యయుం
బోలం రాజ! నిజంబు సెప్పితి గదో • నాహింపి సిద్ధేనుయున్. 14

వ. అని ద్రోణుండు చెప్పినపదంపడి విదురుండు దేవవ్రతునిదిక్కు మొగంబై యిట్లనియె.

సీ. మున్ను ప్రణష్టమై • పోవుచున్నవంశ, ముద్ధరించినవాఁడ • వౌ యి తండ్రి
నామొజ్జలను విసం•గా మది సేయుము, పేక్షించి యుండకు • మీక్షణమునఁ
గులపాంసనుండును • క్రూరకర్ముఁడు నగు, దుర్యోధనునివల్ల • నొనఁగు పొనఁగ
వీఁ డన నెవ్వఁడు • వీరిమతం బను, వర్తింప నేటికి • వంశదీప

తే. నన్ను ధృతరాష్ట్రుఁ జెరమీఁద • నున్నబొమ్మ
లట్టు లోకముఁ బెట్టి నీ • కైనయట్లు
వంగసముఁ గావు మిట్లు నీ•వలనఁ గాద
యే సదవిఁ బొత్త మిట నుండ • నేల మనకు. 16

ఉ. ఈ విటు లూరకుండఁ దగ • దీకొలమారినధార్తరాష్ట్రునిన్
శేవమొయున్ గ్రసించి పద•చేతులు గట్టి యడంచివైచుచున్

దేవసమప్రభావుని యుధిష్ఠిరునిం గొనివచ్చి భూపతిన్
బ్రోవఁగఁ జేయు శాసనము ♦ పూనుము మాను ముపేక్ష దక్షతన్. 17

వ. అని పలికి విదురుండు దీనమానసుండై యూరకుండె నంత గాంధారి చింతాశోకసం
తప్తచిత్తయై కొడుకుం బిలిచి కోపించుచు ని ట్లనియె. 18

—— గాంధారీధృతరాష్ట్రులహితవచనంబు [illegible]ట. ——

ఉ. ఏలర నీతి మాలి [illegible] ♦ లేటికిఁ గొయ్యతనంబు [illegible] దో
కూళ కులాగతక్రమము ♦ [illegible] శ్రోయఁగఁ [illegible]
స్త్రీ లగునే నృపాలుఁడవు ♦ నీ వెఱుఁగఁగల [illegible]
పాలుఁడు రాజ్యమేలె మును ♦ పాండవు లక్కులపుత్రులే కదా. [illegible]

కం. పుత్రపౌత్రానుగామియై ♦ పరగు[illegible], [illegible]
ధర్మసుతుఁ డేలు న్యాయమార్గ♦మునకు రాజ్య, మున నీ [illegible] గాఁగ. 20

తే. [illegible] గాక [illegible] ♦ [illegible] పుత్రు[illegible]
రాజ్య[illegible] బ్రతుకుము ♦ పూజ్యు[illegible], [illegible]కై [illegible].

వ. అనంతరంబ ధృతరాష్ట్రుం డిట్లనియె. 22

తే. ఆత్మజునిఁ బిల్చి యిట్లను ♦ [illegible] వినుము [illegible] చెప్పెద ♦ నంజలి విడి
చెప్పినట్లు [illegible] ♦ [illegible], [illegible] 23

వ. విను [illegible] గర్తమైన [illegible] యుఁడవు [illegible] హామహాత్ముఁడు
నగుయయాతికి శుక్రాచార్యపుత్రి యగు దేవయానియందు యదుతుర్వసు లను
ద్దఱును వృషపర్వపుత్రి యగుశర్మిష్ఠయందు ద్రుహ్యానుపూరు లనునమ్మువురుం
బుట్టి రందు యదుప్రభృతులు [illegible] రయ్యు [illegible] సేసి రా
జ్యార్హులు గాక కొండిక యయ్యును [illegible] పూరుండు రాజై
వంశకర్త యయ్యె నవ్విధంబున [illegible] దేవాపి
బాహ్లికశంతను లనువారిం గాంచి [illegible] రాజ్యం బొసంగ దలంచునంతలో
నతండు త్వగ్దోషంబునం జేసి [illegible] బాహ్లికుండు రాజ్యం
బొల్లక మాతులగృహంబున [illegible] రాజ్య[illegible] చేసి
నంత మాతండ్రి పట్టభద్రుండై ప్రజాపాలనంబు గావించె నేను [illegible]
నయినను హీనాంగుండ నగుటంజేసి రాజ్యభ్రంశితుండ నగుటయు నాతమ్ముండు
పాండురాజు రాజ్యాభిషిక్తుం డయ్యెం గావున నతనిపుత్త్రుం డగుధర్మజుండే కురుదే

శంబునకు రాజుగాని నేను రాజ్యపాలనార్హుండఁ గాని నాఁడు నీ వెట్లు రాజ వగుదువో యేటికి ట్లసంబద్ధము లాడుచుంటివో తెలియకున్నయది సర్వలక్షణలక్షితుండగుధర్మరాజే మనకౌరవవంశంబున కర్హుండు సర్వసమ్మతుండు నీవు లుబ్ధుండవై పరద్రవ్యాపహరణంబు సేయ నెంచి చెడక వారిరాజ్యంబు వారి కిమ్మని యనేకప్రకారంబుల బోధించె న ట్లివ్వ రెన్నివిధంబులఁ జెప్పి బోధించినను నైకొనక మూఢుండవై యెల్లవారిం దిరస్కరించి దుర్యోధనుండు క్రోధసంరక్తలోచనుండై కొలువు విడిచి నడచిపోయి తన్ననుసరించినవారిం బిలిచి యీపుష్యంబున మీరెల్లరును గురుక్షేత్రంబునకుం బదుం డని నియమించి తనపదునొకండక్షౌహిణులకుఁ భీష్ము నధినాథుం జేసి యంపివుచ్చె నేను నాచేర్చినకొలంది సామంబునన కార్యంబు సాధింప నెంచి దానం దీరకున్న భేదంబు గల్పించి దారుణంబులు నద్భుతంబులు నగుదేవమానుషకర్మంబు లెన్నియేనియుం గానిపించి రాజుల నిర్భత్సించి సుయోధనుం దృణీకరించి రాధేయుం బెదరించి కార్యానుసంధానంబునకై మరల సామంబు నందించి పాండుపుత్త్రుల కైదూళ్లిచ్చినం జాలు నని హెచ్చరించి పెక్కుపోకలం బోయితిం గాని ఫలంబు సున్న యయ్యె దండంబునం గాని దురాత్ముండు వాఁడు సాధ్యుండు గామి నెల్లం బయ్యె నెల్లసైన్యంబులును దమతమప్రాణంబులం గోలుపోఁ గురుక్షేత్రంబునకుం బోవుచుండె నింక నేమి సేయవచ్చు భండనంబునం గాని వాఁడు మీకు రాజ్యం బొసఁగువాఁడు కాఁ డని కుంతి చెప్పినవాక్యంబులుం జెప్పినం గౌంతేయాగ్రజుండు గదాగ్రజసమక్షంబునం దమ్ములం గాంచి యి ట్లనియె.

సైన్యనిర్యాణపర్వము.

ధర్మరాజాదులు సర్వసేనానాయకు నిర్ణయించుకొనుట.

ఉ. 'వింటిరె తమ్ములార కురువీరసభం బ్రభవించినట్టియుం
గొంటులు సేసినట్టియును గోవిదు లాడినయట్టియుం బసుల్
[illegible]ంటనముల్ మహాత్ముఁ డగుకృష్ణునివాక్యలఁ దెల్ల మయ్యె నే
వెంటన కార్యసాధనము విక్రలి గాదు రణంబు దక్కఁగన్. 25

వ. కావున మనయేడక్షౌహిణులసైన్యంబును వేర్పఱచి వేఱువేఱ యేడ్వురసేనానాయకుల నేర్పఱుపవలయు నిందు ద్రుపదుండును, విరాటుండును, సాత్యకియు, జరాసంధాత్మజుం డైనసహదేవుండును, శిశుపాలసుతుం డైనధృష్టకేతుండును, యదువర్యుం డైనచేకితానుండును, శిఖండియును, బ్రహోత్పత్త్యఁబు వహింప సమర్థులు వీ రెల్ల

వీరులు ధీరులు శూరులు సుచరిత్రవ్రతులు సర్వశస్త్రాస్త్రవిదులు యుద్ధవిశారదులుం గాని గ్రీష్మభానుం బోనిభీష్ము నోర్చి వీరి నందఱ నడపింపఁగలనేర్పరి యగు శూరాగ్రగణ్యు నొక్కని సర్వసేనాధిపతిగా నియమింపవలయు నట్టివాఁడు మనలో నెవ్వండో నిరూపింపుఁ డనిన సహదేవుం డి ట్లనియె. 26

తే. మనకు న[illegible]వాసమ[illegible]మయను నం[illegible], మంచి [illegible] తెనవిగాఁ ద
లంచువాఁడును భీష్ము నోడించువాఁడు, నగు [illegible] వానికిం [illegible] మహీశ.

వ. అనిన [illegible]కులుండు. 28

మ. [illegible]
[illegible]
[illegible] ద్రో[illegible]
[illegible] 29

వ. అ[illegible] చెప్పిన[illegible] సత్యసా[illegible] యి ట్లని[illegible]. 30

సీ. [illegible] కృష్ణ[illegible] ద్రో[illegible] జంపు[illegible]
[illegible], [illegible]
[illegible] భీష్ము[illegible] [illegible]వాఁడు
సింహాసంహా[illegible] [illegible], [illegible] సింహాసనుఁడు.

కే. సర్వశస్త్రాస్త్ర[illegible] సత్యవాది, [illegible] మేధావి [illegible]
ఘనభుజుండు ధృష్టద్యుమ్ను[illegible] యుండు, సర్వసేనాపత్యము[illegible]. 32

వ. అనినంత భీమసేనుండును.

తే. భీష్ముని [illegible] [illegible]వాఁడు [illegible] వాఁడె గలఁడు
మునులు వర్ణింత్రు [illegible] ఘనభుజుండు, [illegible] శిఖండి సై[illegible]పతి యగుత. 34

వ. అ[illegible]నంతరంబ యుధిష్ఠిరుండు శ్రీకృష్ణుం [illegible].

శా. [illegible] బలాబలములు[illegible] [illegible]
ధీరుం [illegible] కీర్తి [illegible]
[illegible] చెప్ప [illegible]
నాయాత్మస్థితి నున్నవాఁ[illegible]. 35

క. పిన్న యైనఁ గాని [illegible] పెద్దయే యగుఁ గాని, [illegible] మున్నఁ గాని [illegible]
గాని దేవ [illegible] చెప్ప[illegible] విభుత [illegible]. 36

ఉ. ఈశ్వరశాసనంబె మన ♦ కింతకును న్విజయార్థమూల మా
నీతనియందె సిద్ధియును ♦ బుద్ధియు సర్వము సుప్రతిష్ఠితం
బీతని కప్పనంబు మన ♦ యుండదపాయము లెల్లయర్థముల్
చేతమునందు నీతని భజించినవారల కబ్బు శ్రీయముల్. 37

వ. ఇమ్మహాత్ముండు చెప్పినవాని మనమూఁకల కెల్లం బడవాలుగాఁ జేసి యీరాత్రి
శేషంబు పుచ్చి రేపకడన మన మెల్లఁ గురుక్షేత్రంబునకుం బ్రయాణంబు సేయ
వలయు ననిన విని వాసుదేవుండు వాసవిం జూచి ధర్మరాజున కిట్లనియె. 38

క. ఈ కనిన వార లందఱుఁ, దావకసైన్యముల నడపఁ ♦ దగియుందురు నే
భావింతు వీరి నోర్వఁగ, దేవేంద్రున కైనఁ గామి ♦ తెల్లం బధిపా. 39

క. దక్షుఁడు ధృష్టద్యుమ్నుం, డక్షౌహిణు లేటి కతని ♦ నధిపతి గాఁగన్
లక్షించి చేయు మాతఁడు, రక్షించున్ నీదుసేన ♦ రణరంగమునన్. 40

ఉ. పోరికి గానియట్లు పలు ♦ పోకలఁ బోయితి నీవు ప్రీతితో
కౌరవు లయ్యకోక మొన ♦ కట్టిరి కయ్యము సేయఁ బ్రవృత్తిచున్
నేరము లేదు నీవలన ♦ నేఁడు బలంగముఁ గూర్చి పోరికిం
దీరుము నీకు గెల్పగుట ♦ నిక్కము చెప్పితి విశ్వసింపుమీ. 41

క. *నీయనుజులు నీతనుజు, ల,జేయులు జేజేల కైనఁ ♦ జయ్యాయ సారం
బై యొప్ప ధార్తరాష్ట్రబలాయతములు గుప్పగూలు ♦ నాహవభూమిన్. 42

యుధిష్ఠిరుండు ససేనాసమేతుండై కురుక్షేత్రంబునకుం జనుట.

వ. అని జనార్దనుం డెల్లరౌ ననం బలికి నిజనివాసంబునకుం జనియె యుధిష్ఠిరుండు ననుజసహితుండై సుఖనిద్రం గావించి రేపకడన మేలుకాంచి కాల్యకరణీయంబు లెల్ల సాకల్యంబుగం దీర్చి సకలపరివారపరివృతుండై పేరోలగంబుండి కార్యం బెఱింగించి వాసుదేవశాసనంబున విరాటద్రుపదప్రభృతుల నేడ్వుర నేడక్షౌహిణుల కధినాథులు గా నభిషేకించి ధృష్టద్యుమ్నునకు సర్వసేనానాయకత్వంబున సమున్నతాభిషేకంబు గావించి సముచితాలాపంబుల నెల్లవారి కుల్లాసం బాపాదించి మించిన వేడ్కఁ బ్రస్థానభేరి వేయించుటయు నాభేరీభాంకారనిక్వాణంబుతో సమరోత్సాహసంభ్రమద్వీరయోధపరస్పరాహ్వాననినదంబులును సింహనాదంబులును శంఖదుందుభిధ్వానంబులును హయవారణధ్వనంబులును నేమిఘోషంబులును నేకీభవించి భూనభోంతరంబెల్లఁ గలయం బర్వి ప్రళయకాలసంక్షుభితమహాబ్ధిచందం బయ్యె నయ్యెడ

* చియ్య=కండ.

సంగరోత్సాహదోహలచిత్తంబుతో సకలసైన్యంబులును యుద్ధసన్నద్ధంబు లైనంతఁ గుంతీనందనులు కాంతాజనసహస్రపరివృతయై యున్న పాంచాలరాజనందినిపరిసరంబునకుం జని యద్దేవి నామంత్రణంబు చేసి భూసురులకుం గోభూహిరణ్యాదిదానంబు లొసంగి వారొసంగు మంగళాశీర్వాదంబులం గొని వందిమాగధస్తోత్రంబులు చిత్తగించుచు శుభసూచకంబు లగు శకునంబుల కానందించుచు శంఖమృదంగాదితూర్యనినాదంబులు సెలంగఁ దరలి రప్పుడు నానావిధశస్త్రాస్త్రసమలంకృతు లగు భీమసేనమాద్రేయులును సౌభద్రద్రౌపదేయపరివృతుం డగు ధృష్టద్యుమ్నుండును రెండువేలగజంబులు పదివేలతురంగంబులు పదివేవురుపదాతులును బంచశతరథంబులును దమ్మంటి నడువ నగ్రభాగంబునం బ్రసిల్లిరి విరాటజయత్సేనాదులు నానావిధవాహినులతో నావెంట నంటి నడచిరి వారివెనుక వాజిజోదసారథికం బగు దివ్యరథం బధిష్ఠించి గాండీవదేవదత్తాదిసకలసాధనసంభృతుం డగు సవ్యసాచి యుధామన్యూత్తమౌజపాంచాలకుమారపరిరక్షితుండై వీక్షింపం దగెఁ బంచసహస్రమాతంగంబులు నన్నిరథంబులు నిరువదివేలతురంగంబులు ననేకసహస్రసంఖ్యాకవీరభటులుం బరివేష్టింప యుధిష్ఠిరుం డుత్తమరథారూఢుండై సైన్యమధ్యంబున మధ్యందినమార్తాండునివిధంబున విరాజిల్లె వానివెనుకఁ గేకయులు ధృష్టకేతుఁడు సైన్యసమేతులై పిఱుందం జనిరి శతసహస్రరథపరివృతుండై సాత్యకియును నిజకుమారాంచితుండై పాంచాలుండును సత్యధృతిశ్రేణిప్రముఖులును బహుశతసహస్రపదాతిసంఘంబు పరివేష్టింపఁ దోడ్పడి యివ్విధంబున నెల్లసైన్యంబులును సన్నద్ధంబులై నడచె నంత నానా[illegible]సమూహంబు నెట్టఁ బరిచారకులును బటకుటీరాదిసాధనంబులును వివిధపదార్థపరిపూర్ణంబు లగు నాపణంబులును సర్వోపకరణసమేతులై శస్త్రప్రవీణు [illegible]లైన వైద్యశిఖామణులును నడచి రిట్లు పయనంబై గంగానదీప్రవాహంబు పగిదిం జను పైన సైన్యంబు ధృష్టద్యుమ్నపాలితంబై యుండ నెల్లవారుం బెంపెసగఁ బోవుచుండం బున నానందంబునం బొందుచుఁ దన్నభినందించుచుండ ధర్మజుండు గురుక్షేత్రంబు డాయం జని యట విడియుసూచకంబుగా నిజశంఖం బొత్తెఁ గిరీటి దేవదత్తంబును బాంచజన్యంబు ననన్యసామాన్యనిస్వనంబున మొరసె భీమసేనాదులశంఖంబులును బుంఖానుపుంఖంబుగా మ్రోయఁ జొచ్చె నచ్చోట హిరణ్వతీతీరంబున దేవాయతనంబులును ఋష్యాశ్రమంబులును బుణ్యతీర్థంబులును విప్రావసథంబులును బరిహరించి తృణజలకాష్ఠసమృద్ధంబును ననూషరంబును సమచతురశ్రంబును నగు పరిశుద్ధప్ర

దేశంబున ధృష్టద్యుమ్నుండు విడిదలం గావింప శిల్పివరుల నియమించి వారిచే నట
నాక్కరసమ్యప్రదేశంబున రాజమందిరంబును నుచితప్రదేశంబుల దక్కనుంగలవారి
కిం దగుపటకుటీరంబులును భక్ష్యభోజ్యాన్నపానసమృద్ధంబులుగా వినిర్మించి దాని
చుట్టునుం దాను జుట్టివచ్చి సురక్షితంబు గావించె విమానప్రతిమానంబు లగునాశి
బిరంబులం దెల్లయెడల ధనుర్బాణతూణీరఖడ్గకవచతోమరభిందిపాలపరశుపట్టసముస
లముద్గరాదిసాధనంబులును మహాయంత్రంబులును విరాజమానంబు లయ్యె గజ
తురగరథసహస్రంబు లాయాస్థానంబులం దలంకరించె నిట్లెల్లెడ సెల్లకడల యథో
చితంబుగ విడిసి విశ్రమించినంతఁ గౌంతేయాగ్రజుండు మంత్రిసామంతపురోహితమిత్రభ్రా
తృపరివారపరివృతుండై వాసుదేవు రావించి యి ట్లనియె. 43

యుధిష్ఠిరుండు శ్రీకృష్ణుం దిలకించి సంభాషించుట.

మ. భగవంతుండవు వారి మమ్మెఱిఁగి మాభావంబు లెల్ల న్మదిం
దగ నూహింపవె వ్రుంతినుంత నము లాదారింప్రబరిల్లు నేఁ
డెటువంజేసి యి టుపదెంచితిని గాదే యింతయుం దోఁచి నీ
కగుకీర్తిం బచియింపు మె ట్లయిన మేలై యుండు నో మా కిలన్. 44

వ. అనిన పంకజనాభుండు మేఘగంభీరనిస్వనంబున ని ట్లనియె. 45

శా. నేనుం భీష్ముఁడు ద్రోణుఁడున్ విదురుఁడున్ నీచిత్తముం బట్టియే
పౌనఃపున్యముగా వచించితిమి మాప్రజ్ఞాప్రభావంబునన్
గానం జాలఁడు బాలిశుండు ఖలుఁ డాకౌరవ్యవంశాధముం
డూనెన్ రోషము దోషమున్ యశము లో నూహింప కింతేనియున్. 46

మ. గెలిపించుం దనుఁ గర్ణుఁ డొక్కఁ డని చక్కిం దప్పి దర్పించి దో
ర్బలశౌర్యంబులు వెల్లడించుచును గర్వస్ఫూర్తి వర్తించుచు
ఖలుఁ డేవారిని లక్ష్యపెట్టఁడు ననుం గట్టం దలంచె న్మదాం
ధుఁడు కర్ణాదు లయుక్తయుక్తుల్ వలికె రెండుం గానిచందంబునన్. 47

వ. దానం జేసి కదా మనము యుద్ధంబునకు సన్నద్ధుల మైతి మిపుడు దీనికన్నఁ గర్తవ్య
ము వేఱొండు లే దనిన విని నిట్టూర్పు నిగిడించుచు నజాతశత్రుండు భీమార్జునులం
దిలకించి మన మెంత కూడ దనియున్నను యుద్ధమే సిద్ధంబయ్యె నం దవధ్యు
లగుగురువులు వృద్ధు లగువారి వధ్యులం గావించి విజయం బెట్లు పొందఁ గలుగు
దుమా యని విషణ్ణహృదయుండై యున్నయన్నం గాంచి విజయుం డి ట్లనియె.

క. ఇదమిత్థ మనుచుఁ గుంతియు, విదురుఁడు వాక్రుచ్చినట్లు • వినిచెం గృష్ణుం
డిది వోల దనుమశింకన్, వదలు మధర్మంబు వారు • వలికెదువారే. 49

క. పోరిగి పోక మనకున్, మేరయె నావుడును శౌరి • మేల్మే లనియెన్
బోరునఁ గృతనిశ్చయులై, శూరులు సైనికులు రాత్రి • సుఖముండి రటన్. 50

వ. అంత నక్కడ దుర్యోధనుండును మాధవుండు మగిడి పోయినంతఁ గర్ణదుశ్శాసన
శకునులం బిలిచి యిట్లనియె. 51

చ. తనపని గాకయుంట నిటఁ • దామరసాక్షుఁడు రోహితాక్షుఁడై
చని వినిపించి పాండవుల • సంగరకేళికి హత్తఁ జేయు నా
తని కదియే హితం బతని•దారిన పోదురు భీమపార్థు లా
యనుజులమాట పాటిగొను • నాయమసూతియుఁ బోటు లెంచుచున్. 52

మ. మనపై నెనుప నున్నవా రచట న•మ్మాత్స్యుల్యంపఁ బాంచాలురున్
మనమం దాహరిమాట దాఁట రెపుడున్ • మాత్స్యశౌర్యోజ్జ్వలుల్
ఘనసంగ్రామము కాక మాన దిఁకఁ ద•త్కార్యంబు లెల్లం బ్రియు
ల్లనిరూఢిన్ బొనరించు టొప్పు మనకున్ • నానాప్రకారంబులన్. 53

క. పురిలోనఁ జాటఁ బంపుఁడు, కని మరుదుగ నెల్లి దండు • గానలె ననుచున్
దొరలకు బని సేయుండు శిబిరములు కురుభూమియందు • వేయుండుఁ డిఁకన్. 54

వ. ఆశిబిరంబులు సుపర్యాప్తావకాశంబులును శత్రుదురాదేయంబులును నానాజలకా
ష్ఠంబులును నచ్ఛేద్యాహారమార్గంబులును నానావిధాయుధపరిపూర్ణంబులును బతా
కాభిశోభితంబులును గా నుండునది వానికిం జుట్టునుం గలమార్గంబు లన్యోన్యప్రచా
రంబులై తీరియుండవలయు ననినవారు వల్లె యని వానిచెప్పినచొప్పునం గావింపం
బంపి రనంతరంబ. 55

దుర్యోధనబలంబు యుద్ధమునకు సన్నద్ధ మగుట.

సీ. ఆరాజశాసన • మట విన్నపార్థివుల్, విని సంగరోత్సాహ•మున నెఁ జెలంగి
నానావిధాయోధ•నపరాయుధాదిసా,ధనసముదాయంబు • నొనరఁ గూర్చి
మణికిరీటాదిభూ•షణభూషితాంగులై, దివ్యాంబరంబులు • దవిలి తాల్చి
హయహస్తిరథముల • నత్యర్థితంబుగా, నమరించి సన్నద్ధు•లై మెలంగి

తే. రవుతు పత్తులు వివిధశ•స్త్రాస్త్రములను, దాల్చి కవచంబులం దొడి • తాను పెద్ద
కరుగువిధమున నుత్సాహ•భరితులైన, తనరెఁ గరిపురి యుత్సవో•దగ్ర మగుచు.

సీ. జనసమూహంబుల • నచలవంబులు, సుళ్లు గా హరులు క • రళ్లు గాఁగ
గజరథవ్రాతంబు • ఘనమీనపంక్తిగా, శస్త్రప్రవ్యూతుల్ ఫేన • సమితి గాఁగ
నిస్సాణముల్ మహా • నిర్ఘోషములు గాఁగ, సౌధవీథులు గిరి • చయము గాఁగ
గోశసంచయములు • కోట్లు రత్నములు గా, రథ్యావణము మహా • హ్రదము గాఁగ

తే. యోధచంద్రోదయంబున • నొప్పు మిగిలి, రాజరాజమహార్ణవం • రాజధాని
సంగరోత్సాహమునఁ జేసి • పొంగి పొరలి, భూరివారాన్నిధి యనంగఁ • బొలిచె నపుడు.

వ. అమ్మెయినాఁ డరుదెంచి దయమ్మున దుర్యోధనుండు రథహస్తిపత్తితురంగాముల సారాసారంబు లెఱింగి విభజించి ప్రతిరథంబునందును ధనుర్జ్యాతూణీరతోమరభిండివాలపరిఘపట్టిసముసలముద్గరకుంతాదిసాధనంబులం బెట్టించి చుట్టును వ్యాఘ్రచర్మాచ్ఛాదనంబు గావించి ధ్వజంబు లెత్తించి హయరక్షాస్యవేశంబును సిద్ధంబులు నగువారి సన్నాహఘట్టంబులు నియోగించి రథికు లందఱకు నాలుగేసి తూణీరంబులం బూన్చి మహారథుం డొక్కొక్కఁడుగ నిచ్చి పేరు వేఱైనవాని ప్రత్యేకంబు ... రథికుఁ డొక్కండు గా నేర్పఱ నియమించి నగరంబులం బోలె గుప్తంబు గావించి తఱిఁ జెప్పిన నగంబులం బోని నాగంబులకు నాగంబునకు నిద్దఱంకుశధరులు నిద్దఱు ముష్టియుద్ధరులు నిద్దఱు ఖడ్గధరులును శక్తిపినాకధారి యొక్కఁడును గా నేర్పఱిచి బిరుదుల నిల్పి పొల్పు మీఱునాజానేయాశ్వంబు లనేకశతసహస్రంబులు సాదులకుం బెట్టి వారికి జాలిసట్టివారి వివిధాయుధపాణు లగుపదాతులం బదిలపఱిచి నడిపి యొక్కరథంబునకుం బదిగజంబులు నొక్కగజంబునకుం బదిహయంబులు నొక్కహయంబునకుం బదుగురు పదాతులుం గాఁ బాదరక్షకంబు ... రథంబున కేఁబది నాగంబులును నాగంబునకు నూఱుహయంబులును హయంబునకు నేనూఱు భిన్నసంధానకారులు పురుషులుం గలుగునట్లుగా నియమించి యీరీతి నైన యేనూఱునాగంబులు గలది యొక్క సేన యనియు నన్నియ రథంబులం జెప్పి పెట్టినపదిరెట్లు సేన యొక్క పృతన యనియు దానికిం బదిరెట్లు వాహిని యనియు నేఁబదియైదుగురు నరులు గలది పత్తి యనియు నట్టిపత్తులు మూఁడైన గుల్మం బనియు నట్టిగుల్మంబులు మూఁడైన గణం బనియు నివి యన్నియుం గలది యొక యక్షౌహిణి యనియుం జెప్ప నొప్పు నట్టి యక్షౌహిణులు పదునొకండుగా సంవిధానంబు చేసి వానికన్నిటికిని వేఱువేఱ కృప ద్రోణ శల్య సైంధవసూ

దక్షిణ కృతవర్మాశ్వత్థామ కర్ణ భూరిశ్రవశ్శకుని బాహ్లికుల నధినాథులం జేసి పూ
జించి సకలమహీశ్వరవరపరివృతుండై పితామహుపాలికిం జని ప్రాంజలి యై వినయంబు దోఁప ని ట్లనియె. 58

—●●◆ దుర్యోధనుఁడు భీష్మునకు సర్వసైన్యాధిపత్య మిచ్చుట. ◆●●—

ఉ. మూఁకల కెల్ల మేటి యొక పోటరినాయకుఁ డున్నఁ గాని య
మ్మూఁకలు గీముచాలువలెఁ బోవును జిందఱవందలై ఘనం
బేకముఖంబు గామి నవి పెట్టులు వోయినఁ బోవు శౌర్యముం
గైకొనియుంట నేతలను గైకొన రొక్కనిచక్కి నొక్కఁడున్. 59

క. [illegible] సెయుచు, [illegible] ◆ [illegible]లో
[illegible] [illegible]. 60

తరు. తొల్లి హైహయ[illegible] [illegible]లును
[illegible] దనుచు
[illegible] ◆ హైహయ[illegible] ◆ [illegible]
తల్లడిల్లార [illegible] ◆ [illegible] జెప్పుడు. 61

మ. అనిన న్హైహయు లిట్లు పల్కిరి యథార్థాలాపముల్ దోఁప నో
ఘనతేజోంచితమూర్తులార వినుఁ డేకస్వామిబద్ధక్రియం
బున మే మాల మొనర్తు మీ రొకనిపంపుం బొందఁగాఁ బోక యో
చినరీతిం బచరింతురే గాన నిటు విచ్ఛేదంబు మీ కయ్యెడిన్. 62

తే. అనుడు వా రొక్కసేనాని ననువుపఱచి, వానినుడి నుండి యొండెఱుంబూని పగఱ
గెలిచి రని వింటి మదిగానఁ గలుగునేని,బలఁగమునకు నొక్క పతివాలు నిలుప నెంతు.

క. అందులకు నీవు గా కొకఁ, డెందలమానవారిలోన నెవ్వఁడు గాఁడో
మందాకినీకుమార, పొందుపడు [illegible]. 64

సీ. నీవు తేజస్వులలో వివస్వంతుఁడవు, బోలినవాఁడవు బుద్ధిగరిమ
జీవుని కెనవత్తు. చేవమై దంభోళి, నీవంక నించుక నెఱకి దొరంగు
ధైర్యంబున న్మేరుధరణీధరంబవు, విక్రమంబున రాముఁ బిభుని గెలుతు
వత్తులలోన సువర్ణుండును సుపర్వ,సమితిలో శతమన్యుఁ డమరు నట్లు

తే. *జగతిపై నీవు మేటివై తగితి వనఘ, నిన్ను సేనానిఁగాఁ గొని నేను వీరు
నగ్నిభూపక్షితామరులట్లు మసరి, గెలుతుమని కొమ్ము నాప్రార్థనంబు. 65

---

* అగ్నిభవ = కుమారస్వామి;

తే.*త్రోసిరా జనఁబోక నా•వాసి నిలుపు,నట్టిఁడవ యైన సర్వసై•న్యాధిపత్య
పట్టబంధము వహించి నా•ప్రజల నెల్లఁ, గాచి రక్షింపు మని మ్రొక్కె•గాళులఁ బడి.

వ. మందాకినీనందనుండునుం గొండొక వితర్కించి గాంధారీనందనుం గాంచి యి
ట్లనియె. 67

చ. ఇది సరి కాని పాండుసుతు • లీరును నా కొకతీరువారలై
పొదలెద రట్లు గావునను • బోరున వారికి మే ల్దలంచుటల్
పదుగురిలోన నీకొఱకుఁ • బ్రాణము డాఁపక పో రొనర్చుటల్
మదిఁ గృతనిశ్చయంబు లయి • మాటువడం గలమాట చెప్పితిన్. 68

శా. సేనాధీశుఁడ నైననాకుఁ బురుడై • చివ్వన్ సమర్థత్వముం
బూనం జాలినయోధుఁ డీధరణి నె•వ్వండుం గల్గుటల్ కల్లయే
హైమైన న్మించి ధనంజయుం డొకరుఁ డొ•ప్పారున్ ధనుర్విద్య నా
శౌనాసీరి యెఱుంగు దివ్యములు శ•స్త్రంబు ల్మహాస్త్రంబులున్. 69

ఉ. అతఁడు గాక లోకమున•యుం డెటనే నని న న్నదుర్పఁగా
లాఁతి యొకండు లేఁడు శర•లాఘవ మేర్పడ నింతలోన నీ
భూతల మెల్ల నాసిరిలి • పో నొసరించెడువాఁడఁ గాని నే
నేతఱిఁ బాండుపుత్రకుల • నేయఁ దలంపను వారు నట్టులే. 70

క. తక్కటివారల నెల్లం, జక్కాడెద వేనవేలు • సంగ్రామమునన్
నిక్కముగ దీని కిష్టము, నెక్కొనెనే నిమ్ము నాకు • నేతృత్వంబున్. 71

తే. మఱియు నొండొక్కసమయంబు • మసలు వినుము
తొలుత నేఁ గాని సూతపు•త్రుండు గాని
పోవలయుఁ బోరి కిర్వుర•ముం గడంగి
పోవరా దెడ్డు వాఁడు నా•త్రోవ రాఁడు. 72

క. నాతోడ స్పర్ధ గైకొని, సూతుసుతుం డెపుడు లోనఁ • జురచురవోవున్
ఖ్యాతి మిది నాఁగఁ గన్గొను, భూతలపతిఁ గాంచి యనియె • భూరిరవమునన్. 73

తే. మున్న చెప్పితిఁ గాదె భీ•ష్ముండు పడిన,పడపడిన గాని యని కేను•మొదలువెట్ట
ననుచు నిపు డేల చెప్ప నీ•ఘనభుజుండు, డెగినవడి నేఁ గిరీటితోఁ•దిగుదు ననికి.

* త్రోసిరాజనఁబోక = అనఁగా నంగీకారమును జూపక యని యభిప్రాయము.

మ. అనుకూలమే లని పల్కు భీష్మునకు నత్యంతప్రియం బేర్పడన్
మనుజేంద్రుం డభిషేకమున్ సలిపి సన్మానంబునన్ సర్వసై
న్యనియంతృత్వమునం బదస్థునిగ సంధానించి పట్టంబుగ
ట్టెను నానావిధతూర్యముల్ మొరయ నుద్దీప్తంబుగా నెల్లెడన్. 75

ఆ. ఆపగాతనూజు నభిషేక మొనరించి
పట్టినయమయమందు పశనిపాత
ములును సఘనరక్తములు పల్కులును దోఁచెఁ
బుడమి వడఁకె నస్తు లడరె నచట. 76

శా.† ఉత్పాతంబు లనేకముల్ గలుగుటన్ యాజ్ఞాగ్నిగణ్యుల్ సము
ద్యత్పీనావృతగాత్రులై చెవరున ధార్తరాష్ట్రుం బటన్
సత్పాత్రం బగుభూసురోత్తమతతిం జర్చించి దానాదు లం
చత్పూర్ణవ్రతదీక్షఁ బూని సలిపెన్ శాంతు ల్పతింపింపఁ బున్. 77

వ. అనంతరం బమ్మహీకాంతుండు శాంతిసమ్ము బురస్కరించుకొని ప్రాకృజనపరివృ
తుండై పదునొకండక్షౌహిణులం గూడి సనాథ్యమునంబుగఁ గురుక్షేత్రంబు దఱియ
నరిగి యచట నొక్కసమప్రదేశంబున శిబిరంబులు నిర్మించి కర్ణసమేతుండై తా
నల్లవారల నందు విడియించుటయు వారు నావారణపురసౌధంబులందుం బలె
నందు విశ్రమించి రిట్లిరువీడులును గురుక్షేత్రంబునం గూడియున్నసమయంబున.

బలభద్రుండు పాండవులకుఁ జెప్పి తీర్థయాత్రికుం బోవుట.

మ. బలభద్రుండు గదోద్ధవాదులు గనన్ భక్తిన్ భజింపంగ ని
శ్చలచిత్తంబునఁ బాండవేయులకడన్ సాక్షాత్కరించెన్ జలాం
చలకైలాసమహీధరం బనఁ దేజస్సాంద్రదేహంబునన్
వెలుఁగం జేయుచు సింహలాంగల సుదర్శనచక్ర మల్లాడఁగన్. 78

వ. అట్లు సాక్షాత్కరించినహలాయుధు నల్లంతదవ్వులం గని ధర్మతనయుండు సపరివా
రంబుగా నెదురువోయి వానియనుగుఁదమ్ములకు మ్రొక్కి తోడి తెచ్చి యున్న
తాసనంబున నాసీనుం గావించి పూజించె నంత నతండును గనకు మ్రొక్కినవాసు
దేవభీమార్జుననకులసహదేవాదుల గాఢాలింగనంబున నాదరించి వృద్ధు లగువిరాట
ద్రుపదుల కభివందనంబు చేసి యందఱను వీక్షించి యున్నసమయంబున వాసు
దేవుం జూచి యెల్లరు విన నిట్లనియె. 80

† పీనము = చెమ్మట.

మ. అతిఘోరాదంబు బహుప్రజాక్షయకరం ♦ బై పోరు గా నుండ నీ
క్షితిపైఁ గృష్ణ యిటంతవానికి నడం♦గింపంగ శక్యంబు గా
ని తెఱం గయ్యె నయో సుహృజ్జనముగా ♦ నే నెంచువా రందఱున్
వితగాఁ బోవఁదలంచి రే మనుచు నా♦శ్చర్యంబు వాక్రుచ్చెదన్. 81

ఉ. అందును నిందు నున్నదొర ♦ లందఱు నీకును నాకు బంధుగుల్
పొం దొదవంగఁ గూర్పు మిరువ్వురకుఁ ♦ బొందిపొనంగెడునట్లు వీరు వా
రుం దెగి పోరికిం దిగెదు♦ప్రొద్దులు పుట్టఁగ నీకుమయ్య గో
విందుఁడ యంచు నేఁ దవిలి ♦ వీనికిఁ జెప్పితిఁ జేసెఁ జూతురే. 82

చ. ఇరుగడ సాయముం జలుప ♦ నీవు దలంపుము వేఱు గాకు మో
మురహర యన్న నామాటలఁ ♦ బోవక పాండవపక్షపాతివై
దురమగునట్లు చేసి యిటుఁ ♦ దూఱె నితం డిఁక నేమి చెప్పుదున్
హరహర భూతలంబు రుధి♦రార్ణవమై చెడిపోవ కుండునే. 83

క. మేటి యగునాదుతమ్ముఁడు, పోటరి యై చేరియుంటఁ ♦ బోరున విజయం
బేటికిఁ గాకుండెడు నిట, మాటికి మాటికిని రిత్త♦మాట లిఁ కేలా. 84

క. తమ్ముని కిష్టమ్మని ప్రేమమ్మున నిం దుండ నాకు ♦ మన సొప్పదు కౌ
ధమ్మున వీని న్వడి యుం, దెమ్మెయిఁ బోవంగనేర ♦ నే నకట కటా. 85

మ. ధృతరాష్ట్రాత్మజుఁడున్ వృకోదరుఁడు నా♦దివ్యప్రయోగంబునన్
బ్రతి లేకుండ గదాప్రవీణు లయి వి♦శ్వఖ్యాతి కై రట్టినా
హితులున్ శిష్యులు వార లిర్వురుఁ బగన్ ♦ హీనంబుగాఁ బోరు వో
వితరుల్ ద్రెళ్లెడువాఁ గనుంగొనుచు నే ♦ నిం దుండ శక్తుండనే. 86

వ. కావున నే నిక్కాలంబున సరస్వతీతీర్థంబుల సేవింపం బోయెద నని బలరాముండు
పాండవానుజ్ఞాతుండై కృష్ణాదులం బెడఁబాసి చనియె నయ్యవసరంబున. 87

రుక్మి పాండవులం గలయవచ్చి నిరాకరింపఁబడుట.

సీ. ఇంద్రసఖుండు భో♦జేంద్రుండు భీష్మకుం, డనునృపతికిఁ బుత్రుఁ ♦ డైనవాఁడు
గంధమాదనమందుఁ గలఁడు కింపురుషుండు, వానికడన్ విల్లు ♦ పట్టినతఁడు
నాల్గుపాదములతో ♦ నలువొందు నాధను,ర్వేదంబు నేర్చిన♦వీరవరుఁడు
శార్ఙ్గగాండీవముల్ ♦ సరివచ్చు ననఁ జాలు,విజయనామక మైన♦విల్లుఁ గలఁడు

తే. రుక్మిణికి నగ్రజన్ముఁడు • రుక్మి యనెడు,వాఁడు ద్రుపదతనయున • వఱలువాఁడు
బనుల సేనానమేతుఁడై • పాండురాజసుతుల చెంతకుఁ జనుదెంచె • హితము గోరి.

శా. ఏకాక్షౌహిణితోడ వచ్చు నతనిన్ • వీక్షించి భూమిక్షితుల్
వాని ధర్మజుఁ డేగి తెచ్చి యొకచో • వాసింపఁగాఁ జేసి పూ
జాకల్పంబున నాదరించుటయు నా • త్మోర్జాని సంతుష్టుఁడై
పాకారిప్రభవుం గనుంగొని యహం • భావంబుతో ని ట్లనున్. 89

ఉ. దారుణమై రణం బిప్పుడు • తారసిలెం గద నీకుఁ జిత్తమున్
దీనసాగరంబుఁ దరి • యింప భయం బగునేని తమ్ముఁడా
వీరుఁడ నేను నీ స్నేహమున • వీనక సాయము సేయ వచ్చితిం
గౌరవసేనలం జెనసి • ఖండనఁ గింతు భీష్మముఖ్యులన్. 90

క. ఇండఱు నిం దుండఁగ నే, నందఱకుం బోయి పగఱ • నందఱ ద్రోఁకెదన్
జందఱవందఱఁ జేసెద, నందించెద నీకు నేల • యంతయు నింకన్. 91

వ. అని గర్వించి పలికిన విని సవ్యసాచి సర్వరాజసమూహంబున నగ్రజాగ్ర
జులు వినుచుండ వానిం గని స్నేహపూర్వకంబుగా ని ట్లనియె. 92

మ. కురువంశంబునఁ బుట్టి పాండవుఁడనై • కోదండవిద్యాగురుం
ధరుఁ డాద్రోణునిశిష్యులందు ఘనుఁడం • దివ్యాస్త్రముల్ గాండీవముం
గరమందుం గొని వాసుదేవుని మహా • కారుణ్యసాహాయ్యముల్
పరఁగం గాంచినవాఁడ భీతుఁడనై యొండ్ల న్వేఁడఁగాఁ బోదునే. 93

సీ. గంధర్వవీరుల • ఖండడంగించెను,నాఁడు సహాయుఁ డెవ్వాఁడు నాకు
ఖాండవంబందు నా • ఖండలు నోర్చితి,నాఁడు సహాయుఁ డెవ్వాఁడు నాకుఁ
గాలకేయనివాత • కవచులతోఁ బోరు,నాఁడు సహాయుఁ డెవ్వాఁడు నాకు
గోగ్రహంబునయందుఁ • గురుపుంగవులఁ దోలు,నాఁడు సహాయుఁ డెవ్వాఁడు నాకు

తే. సర్వలోకేశ్వరుం డైన • శర్వుతోడ, నెక్కటికిఁ బోరంగ • నుగ్రుఁ డిగిలి
మొక్కవోవక మెప్పున • కెక్కఁ దగుచు, నాఁడు నాఁడు సహాయుఁ డెవ్వాఁడు నాకు.

తే. క్రాలు నాకడ వరుణనై • శివరుద్ర,పావకేంద్రయమదోగ్ర • వాసుదేవ
దత్తదివ్యాస్త్రశస్త్రముల్ • చిత్తమందు, భయముపడి యొడ్డులకు డాగఁ • బడుదునొట్టు.

ఉ. అంతటి జెట్టి మేదియు నొ • కప్పుడుఁ బుట్టడు నాకు నీక్రమం-
గొంతటిలోన వచ్చి శర • కోటి పయిం బడి వ్రచ్చుచున్న నే

నింతయు సంచలింప నిటు ♦ లేటికిఁ బల్కులు చాలు నింక నీ
వెంతటివాఁడ వైన నగు ♦ వేగము తోడగు మేరికేనియున్. 96

వ. అని నిరాకరించి పలికిన నతండు ప్రత్యాఖ్యాతుండై స్మితం బగునిజసైన్యంబు మరలించుకొని దుర్యోధనుపాలికిం బోయి ఫాల్గుననితోడం జెప్పినట్లు చెప్పుటయు నతండును. 97

క. శూరంమన్యుఁడ వీ వో,వీరుఁడ నీసాయ మొల్ల ♦ విచ్చేయుము నా
నారుక్మి సిగ్గుమాలిన,కారణమున మగిడెఁ దనదు ♦ కటకంబునకున్. 98

వ. ఇట్లు బలరామరుక్ము లిద్దఱుకుం దక్కఁ దక్కినరాజలోకం బిరువాఁగునందును యుద్ధంబునకు సిద్ధంబై యుండె నట్లాయుభయసైన్యంబులును గురుక్షేత్రంబున విడిసలం గావించుకొని యుండె ననిన విని ధృతరాష్ట్రుండు సంజయునిక్కు మొగంబై యి ట్లనియె. 99

ఉ. చెప్పుము రెండువీళ్లు నటు ♦ చేరిన పిమ్మట వీరు వారు నే
చొప్పునఁ గర్జము న్నడపఁ ♦ జూచిరి విందునుగాని సంజయా
చెప్పఁగలంతవట్టిదిమి ♦ చెప్పితిఁ జెప్పినయట్లు చేయఁగా
నొప్పఁడు మాసుయోధనుఁ డ♦యోగ్యచరిత్రుఁ డిఁ కేమి సేయుదున్. 100

తే. పోరునం జెక్కుదోషముల్ ♦ పొడము నని యె
ఱిఁగియునుం బుత్రు వారింపఁ ♦ దగుల నైతి
నాత్మహిత మని యూహింప ♦ నైతిఁ గానఁ
బౌరుషముకన్న దైవమే ♦ ప్రబల మకట. 101

క. ఎఱిఁగియుఁ దనుజుం దగవను,తఱి నంతయు మఱతు నెట్లు ♦ తలఁపఁగ వచ్చున్
నెఱి మీఱు యుద్ధమరణము, నెఱజోదుల కనుచు శాంతి ♦ నేఁ గొనియుందున్. 102

ఉ. నా విని సంజయుండు నర♦నాథ యొకండు నెఱుంగనట్లుగా
నీవు సమస్తదోషములు ♦ నీసుతునాదలఁ బెట్టఁజూతు వా
నా విను మాత్మదోషమున ♦ నంటెనకీ డది కాలమందునన్
దైవమునందు మోపెదన♦తండు వినిందితుఁ డెల్లభంగులన్. 103

తే. లోకనింద్యకార్యంబుల♦లో మెలంగు,వాఁడు వధ్యుఁడు నీకొడు ♦ కీడఁబోక
నిష్కృతిఁ గావించెఁ బాండుపు♦త్రకుల కకట, దాన సకలంబుఁ జెడ నుండె♦ధరణినాథ.

ఆ. ఇందు నీయుపేక్ష♦యే కాని కాదొండు, గడపఁబడియెఁ గార్య♦గతి దిరుండ
వగుచు విను మనర్థ ♦ మగుడెంచు ననిలోన, వగలఁ బొగులఁ దగదు ♦ వసుమతీశ.

ఉలూకదూతాగమనపర్వము.

వ. అవధరింపు మట్లుభయసైన్యంబులును హిరణ్వతీతీరంబునం దిగియున్నయవ్వడి గాంధారీనందనుండు స్కంధావారంబునకుం దగినసంరక్షణంబు గావించి కర్ణదుశ్శాసనశకునులతోడం గొంతవడి మంతనంబుండి యులూకుం దనుకితవపుత్త్రునిం బిలిపించి రహస్యంబునం గొన్నివికత్థనావాక్యంబు లెఱింగించి నీవు పోయి వాసుదేవసహితు లగుపాండవులతోడం బల్కు రమ్మని పంచుటయు నతండు పాండవస్కంధావారంబునకుం జని సకలపరివారసమేతుండై కొలువుండియున్నధర్మనందనుం గాంచి దుర్యోధనుం డెల్లవారు విన నీతోడం బలుకు మన్నపలుకులు కొన్ని గల వలుకనేయ నవధరింపు మనిన నతండు దుర్యోధనసమాదేశంబు గావున దూతుండ వైననీవలన దోషంబు లేమింజేసి నిన్నుం గోపింతు మని వెఱవం బని లే దెఱింగింపు మనిన నతం డతనిదిక్కు మొగంబై యి ట్లని చెప్పం దొడంగె. 107

ఉలూకుండు వచ్చి ధర్మజునకు దుర్యోధనసందేశం బెఱింగించుట.

సీ. ద్యూతజితుండవై • భూతలరాజ్యంబు, గోల్పోయి వని నున్న • గోడు దలఁచి
ద్రుపదపుత్త్రిక కైన • దోసఁగులు మది నెంచి, కులధర్మమునఁ జేసి • క్రోధ మూని
ప్రతిన వట్టినవాయు • సుతునిచే మాదుశ్శాసనునిరుధిరంబు • నానఁ జేసి
ద్రోణభీష్మాదియో • ధులతోడ నెదిరింప, సవ్యసాచిని బుచ్చి • సమరమునకు
తే. దిగుము నీ కట్లు గా కొండు • తెఱఁగు లేదు, కాక యుండిన వెండియుం • గాండివిభుఁ
దగుచుఁ బ్రవ్రజితుండవై • యరుగు మనికి, నే నిదే వచ్చియున్నాఁడ • సేనతోడ.
సీ. *బహువర్షములు పూఁచి • పట్టినకయ్యము, నా కనుప్రాప్త మీ • నాఁటి కయ్యె
నీవుఁ దమ్ములు వాసు • దేవుండు ప్రేలిన, ప్రల్లదంబు లెఱుంగ • వచ్చె నెల్ల
నేఁటికి వచ్చిన • ట్లోటిచేఁదలవలెఁ, సంజయుతో వాఁగు • టొంజలించి
మాటలం జూపిన • పోటుబంటుతనంబు, చేతలం జూపుట • యెంత యొప్పుఁ
తే. బాఁడమునే మేలు తమఁ దాను • పొగడుకొనినఁ
బాగడిత లవెల్లఁ దలపోసి • మగిడిపోక
పోటుమానిసి వై వచ్చి • పోడిచి గెలుపు
పిఱికికొండ లేకుండిన • బిరుద వేని. 108
వ. మఱియును. 109
ఉ. ధార్మికమూర్తి ధర్మజుఁ డ • ధర్మమువంకఁ జనండు వానికిన్
ధర్మము భూతరక్షణము • నా వినియుందుము భూతలంబునన్

* ఒంజలి = [illegible]ఖముగలది.

నిర్మలకీర్తి కైతవిటు ♦ నీవు నృశంసునిఁ బోనియట్టిఁడై
ధర్మము లేక లోకమును ♦ దగ్ధముసేయఁ దలంచు టొప్పునే. 110

వ. *సురాధ్వజంబువోలె నుచ్ఛ్రితం బైనధర్మధ్వజం బెత్తించి ప్రచ్ఛన్నపరికారంబునఁ బాపంబు లాచరించుట బైడాలవ్రతంబు నాఁబడు నని తొల్లి ప్రహ్లాదుండు తనరాజ్యంబు సురాపహృతం బైనప్పుడు చెప్పె నని తద్వ్రతస్వరూపం బెల్ల నారదుండు మాతండ్రి కొక్కసందర్భంబునం జెప్ప వింటి నాకర్ణింపుము. 111

ఉలూకుండు పాండవులకుం జెప్పినపిల్లికథ.

చ. కల దొకపిల్లి తొల్లి యొక ♦ కాలమునం దది దుష్ట మయ్యు లాఁ
తలు గనఁ గష్టకర్మముల ♦ తోరపు మేలంగనిదానిభంగి వ
ర్తిలుచు నయంబు పెంపునను ♦ దీరి జగజ్జన మెల్ల మెచ్చ చేఁ
తల నయి చేతు లెత్తుకొని ♦ తాఁ దపముండెను గంగయొడ్డునన్. 112

ఆ. కపటధర్మనిష్ఠ ♦ గలది యై గన మన,శ్శుద్ధి యొల్లవారుఁ ♦ జూచి లోన
నమ్మునట్లు వంచ ♦ నాక్రమంబునఁ బిల్లి, నంచరించు మౌని ♦ చంద మమర. 113

వ. ఇట్లు పెద్దకాలంబు గడచినఁ నంత దానిమోసం బెఱుంగఁజాలక వివిధాండజంబులుం గూడి చెంతకుం జనుదెంచి దానిం బ్రశంసించుచుం బూజించుచుండె నదియును దనకార్యంబు సఫలం బైనదికా యని సంతసించుచుండె నంతలోనం గొన్నిమూషికంబులు దానితపశ్చర్యకచ్చెరువడి మెచ్చుచుఁ దమ్మది జాతివైరంబునంజేసి చంపు నని తలంపక తమకుం గలమాతులభాగి నేయునంబంధంబుఁ దలంచి రక్షించు నని నిశ్చయించి మాయావి యగునమ్మార్జారంబుకడకు వచ్చి శరణంబు వేఁడుచు ని ట్లనియె. 114

ఉ. మేము భవత్ప్రసాదమున ♦ మేదినిపై సుఖముండ నెంచి నీ
గీమున కేగుదెంచితిమి ♦ కేవలధార్మికమూర్తి వీవు నీ
వే మముఁ బ్రోవ దిక్కనుచు ♦ వేఁడఁగ వచ్చితిమయ్య మాతులా!
ప్రేమను మీఱ మమ్ముఁ గని ♦ పెంపును నింపును మేర్మి మావయున్. 115

మ. అని ప్రార్థించెనుమూషికంబులకు మా ♦ యావల్లి యాపిల్లి యి
ట్లనియె న్నాదుతపఃప్రయోగమును మీ ♦ రర్థించునికార్యముం
బొనరింపం గడు దుర్ఘటంబు లయినన్ ♦ మోమోడితి న్మిమ్ముఁ గై
కొని రక్షించెద మీరు నానొడుల వీ ♦ కొక్కుండుఁ డెల్లప్పుడున్. 116

* సురాధ్వజంబు = కల్లుజెండా; కల్లంగడికడఁ గట్టునది.

క. వ్రతనియమంబునఁ జిక్కితి, నతిమాత్రము నడువ నోప • ననుదిన మిట్లుం
గొనివచ్చుట మీకర్జ, మ్మనుడున్ మూషికము లట్ల • యగుఁగా కనుచున్. 117

క. తమలోనివృద్ధబాలగ, ణముల బిడాలమున కర్పణము చేసి స్వకా
ర్యము మీఁద నుండె మార్జా, లము సయ్యెలుకలను బట్టి • క్రమమున మ్రింగెన్.

వ. అప్పృషదంశకంబు దినంబున కొండు రెండుగా నెల్లయెలుకలం దిని నానాఁటం బుష్టిఁబట్టి బలసమన్వితంబై యుండుటయుఁ దమబలంబు క్షీణించుచుండుటయుం గని మూషికరాజంబు లెల్లఁ గలయం గూడి తమలోనం దాము చింతించుచున్నంత డిండికం బను నొక్క వృద్ధమూషికంబు వాని కిట్లనియె. 119

మ. అనుఁగుంజుట్టములార మీరలు నదీ • ప్రాంతంబుఁ జేరంగఁ బోం
డు నయం బేర్పడ నేను మామకమునుకం • దో డయ్యెద న్నేఁడు నా
విని మే ల్మే లని చేసె నట్లెలుక లా • విన్నాణియుం బిల్లితోఁ
జనియెం బిల్లియు దానిఁ బట్టి మెసవెం • జా నేసి రోసంబునన్. 120

వ. అంతఁ గొంతకాలంబున కెల్లమూషికంబు లొక్కచోటం గూడి మంతనంబుండి డిండికంబు గానరామికిఁ గారణం బరయుచుండఁ గోకిలనామకం బైనవృద్ధమూషికంబు వచ్చి తమవారిం జూచి యి ట్లనియె. 121

చ. ‡తప మొనరించు నిక్కఁ గల • దానివలెం గనుపట్టి నెట్టనం
గపటము చేసి వాసి చెడఁ • గా మనవంశమువారిఁ బిల్లియే
కృప విడి పొట్టఁ బెట్టుకొని • యెం దలపోయఁగ దానివిష్ఠలో
నివుడు నెఱుల్ గనంబడు ని • దే తినియుండును డిండికంబునున్. 122

వ. మన కింక దీనిపొత్తు వల దని [illegible] విశ్వసించి బిడాలంబుం జేరఁబోసి యెటయేని యూడబింబాడె బిడాలంబును దన గుట్టు బట్టబయలు గుటుంజేసి పొట్టకుం గామిఁ బరితపించుచు నొండొక్కచోటికిం బోయె దుష్టాత్ముండ వైననీవు నట్లే బైడాలవ్రతంబు పట్టి మూషికంబులలో బిడాలంబువోలె నీజ్ఞాతులలోనం దిరుగుచున్నవాఁడవు నీవేదాధ్యయనంబును శమంబును లోకదర్శనార్థంబ కాని మఱియొక్కటి కాదు నీవు ధర్మనిష్ఠుండ వగుదేని నీకపటంబు మాని క్షాత్రధర్మంబునం బ్రవర్తించి కార్యంబు నిర్వర్తింపుము నీవీర్యంబున నీవసుధాతలం బెల్ల సాధించి నానావిధదానంబు లొనరింపుము పెక్కేండ్లు నీకై పెక్కుదుమలం గుడిచిన నీ తల్లికన్నీరు పాయంజేయుట నీకుఁ బాడి.

‡ విష్ఠ = పురీషము. నెఱులు = వెండ్రుకలు.

† పుయిలోడి మాకై దూలిచ్చినం జాలు నంటి వంతమాత్రమే నీ నీకొవక మేము నీతోఁ బోర వచ్చియున్నవారము జతుగృహదాహం బాది యీను మేము చేసిన యెగ్గులైనం దలంచుకొని యైన మగంటిమిన్ వాటించి మాతో నెదిరింపు మిదె పాత్రకాలం బుత్తమక్షత్రియాన్వయంబునం బ్రభవించి ద్రోణాచార్యశిష్యుండవై నసీ వనికి వెనుదీయుట పౌరుషంబు గాదని పలికి భీమసేనుం గాంచి యిట్లనియె.

ఉలూకుండు భీమాదులం గర్జించి పలుకుట.

ఉ. ¶ వంటలవాఁడవై విరటు • పాల మెలంగుచుఁ బొట్టకూటికై
కొంటెఁగ రానికష్టములఁ • గింజుఁడవైతివి నీకుఁ బౌరుషం
బంట ప్రతిజ్ఞ చేసితి వ • యారె సమర్థుఁడవేని త్రావు మో
తుంటరి దుస్ససేను నెదఁ • ద్రోఁచిన నెత్తిఁక జాగు లేటికిన్. 124

తే. తిండిపోతేడ కయ్యంపుఁ • దెరువు లేడ, రజ్జులాడితి వెన్నని • రమ్ము రణము
దావరించెను నాలావు • చూపి నిన్ను, నలిపి తొలిముద్ద పెట్టెద • నాదుగదకు.

వ. అని సవ్యసాచిం జూచి. 126

ఉ. ఈ వొకపోటుమానిసివ • యే నభిమానధనుండవేని గాం
డీవము గల్గు నాకనుచు • నిక్కెడువాఁడవయేని కొల్వునం
ద్రోవది పడ్డభంగము గ • నుంగొనఁ జాలనిపూరుషుండవే
నీవగ పేల రమ్మనికి • నేఁ గన వచ్చితి నీప్రతాపమున్. 127

ఆ. ఆఁడుదానిఁ దిగుచు • నట్టిచో నాఁడుద్రివోలె నేడ్చి తపలఁ • బోయి విరటు
పాల నాఁడుపేసి • పై లలనల కాటఁ, బాటఁ గఱపి తీవు • పోటరి వటె. 128

చ. * వెఱచినఁ బోదు సంగరము • వెచ్చనిపిడ్గయి వచ్చె నెత్తిపై
కటిముటిఁ జచ్చుటే నిజము • యయ్యెడు నీకు నదీసుతాదులన్
మఱకువ మాన్కెనం దలఁచు • మర్త్యుఁడు మృత్యువుఁ జూడ కుంపునే
యొఱుఁగక నూతికప్పవలె • నే ననుచుందువు మందబుద్ధివై. 129

ఉ. ముక్కిడిమూఁకలం దఱిమి • ముట్పటలాడుచుఁ జెప్పకొందు వీ
వెక్కటికయ్య మయ్యెడిని • నే నొకరుండన చాలు నీకు నీ
విక్కట లెల్లఁ డీఱుతటి • వే చనుదెంచెను గృష్ణభీములం
బ్రక్కన నిల్పి పొమ్మటకుఁ • బాఱినఁ దప్పదు మృత్యు వింకిటన్. 130

---

† పుయిలోడు = వెనుదీయు; సంకోచించు; ¶ కింజుఁడు = నిరర్థకజన్మము గలవాఁడు;
* అటిముటి = సంభ్రమము;

తే. ఇవుడు కృష్ణునిమాయలు ♦ నింద్రజాల,ములును నీబెదరింపులు ♦ ఫలము నిడవు
విష్ణులును జిష్ణులును వేన♦వేలు వచ్చి, రేని వెనుదీయ మాలము ♦ మాన మింక.
తే.‡ఎంత మిడికినఁగాని పా♦లీము మేము, మీపరాక్రమ మంతయు ♦ మొలఁతమిన్నఁ
దిగిచికొన్నప్పుడే మాకుఁ ♦ దెలియవచ్చె, నాన విడు మెల్లి బవరంబు♦దాసి వచ్చె.
వ. అని నకులసహదేవులం జూచి. 183
క. మఱకుఁడు కృష్ణాపరిభవ, మఱిముఱి పదఁబోకుఁ డాల ♦ మగుదెంచెదు మి
మ్మఱవఱలు సేయ నుండిరి, బిఱుసులు మాలెంక లెల్ల ♦ బెదరరు మాకున్. 184
వ. అని విరాట్ద్రుపదులం జూచి. 185
క. చుట్టఱికపుమోమోటన్, నెట్టన మీ రింపుఁ జేసి ♦ నిలుతురు మీమీ
చుట్టములు మీరు మీప్రజ, లెట్టును జముఁ గొల్వకుండ ♦ రేమందు మికన్.
వ. అని ధృష్టద్యుమ్నుం జూచి. 187
క. నిప్పులలోఁ బుట్టితి నని, చెప్పుచు మాద్రోణుఁ జంపఁ ♦ జేసితి ప్రతినన్
దప్పదు నీ కాయనచే, ము ప్పగుకాలంబు వచ్చె ♦ మొనయును పెనఁగన్. 188
వ. అని శిఖండిం జూచి. 189
ఆ. ఆఁడుదాన వనుచు ♦ నాపగాతనయుండు, నిన్నుఁ జూడ నోడు ♦ నీవు బిరుదు
మగఁడవేని కలన ♦ మడమఁ ద్రిప్పక యుండు, మరసికొందు రెల్ల ♦ రాఁడు తనము.
వ. అని జనార్దనుం జూచి. 141
ఉ. గారడివానిచందమునఁ ♦ గౌరవరాజసభాస్థలంబునన్
భీరులు బెగ్గడిల్లి కనఁ ♦ బెక్కులు వన్నితి వింద్రజాలముల్
బీరము గల్గుమానిసులు ♦ వీనిని గన్గొని రాద్య మీయఁగాఁ
దీరుదురే రణంబునన ♦ తీఱఁగఁ జూతురు గాని యాదవా. 142
క. నాతోడుపాటు గలిగిన, శ్వేతాశ్వునితోడఁ బోరు ♦ సేయించి కురు
వ్రాతముల నెల్లఁ గూలిచి, భూతల మే నిత్తుఁ బాండు♦పుత్త్రుల కంటే. 143
ఆ. అన్నమాట నడుపు♦నట్టేడవే రేవ, భండనంబ గాన ♦ గండు మిగులు
మాలఁ గాయుపనుల ♦ కగునీదుపౌరుషం, బెంత గలదొ చూతు ♦ రెల్లవారు. 144
ఆ. మాయచేసి గెలువ ♦ మది సేయఁ జూడకు, మీ వెఱుంగుమాయ ♦ లెల్ల మేము
నెఱిఁగియుందు మనుచు ♦ నెంచుము నీశక్తి, తెలియనట్టివాఁడు ♦ గలుగఁ డెవఁడు.

‡ మిడుకు=చరితపించు;

క.*అసమర్థుఁడ వగుసీకుఁ, బొసఁగెను బ్రఖ్యాతి పూర్వ • పుణ్యవశమునన్
జనిఁ గాచునీవు చేయఁగ, గసిమసఁగెడు కార్యమేది • గలుగునొ చెపుమా. 148

వ. అని దుర్యోధనుండు చెప్పు మనియె నని చెప్పిన విని మొగంబులు జేవురింపఁ గ్రోధతామ్రాక్షులై కొలువునం గలమహీక్షితు లెల్లరు నాసనంబులు విడిచి బాహువిక్షేపంబు సేయుచు నొండొరుఁ బ్రతీక్షించుచుండి రవ్వడవాక్భరుండై వృకోదరుండు వేఁడినిట్టూర్పు నిగిడించుచుఁ గన్నుఁగవ నంగారకణంబు లొలుక నలుకమొయి శ్రీకృష్ణుం దిలకించుటయు నతండు వానికిం గిరిపా టెఱింగి కైతవ్యం గని నీ వన్నమాటలం జేసి నీరాజు దురభిప్రాయం బెఱుంగనయ్యె నయ్యవివేకి యున్నయట్ల యగుం గావుత మని నీవు పోయి వానికిం జెప్పు మని చెప్పి యప్పుండరీకాక్షుండు పాండవాగ్రజునాసనంబునం జూడ్కి నిలిపి యుండ నులూకుండు వెండియు రాజమండలి వినుచుండఁ గృష్ణార్జునుల నధిక్షేపించి పలికె నప్పలుకులకుఁ బార్థుండు క్రుద్ధుండై ఫాలభాగసమ్మార్జనంబు సేయుచుండె భీమసేననకులసహదేవులును ధృష్టద్యుమ్నధృష్టకేతు శిఖండిసాత్యకిఘటోత్కచద్రౌపదేయాభిమన్యుప్రభృతు లందఱును సాంద్రమన్యుపరీతాంతరంగులై బాహువు లప్పళించుచు దంతనిష్పీడనంబు సేయుచు పెదవులు నాకుచు మొగంబులు బిగించి మీఁదికిం దుముకఁ దమకించుచుండి రాలోనం బ్రభంజనాత్మజుండు విజృంభించి కుటిలభ్రూకుటులు వడ నంగారసదృక్షంబు లగు నేత్రంబు లెగయ బిగువునం బండ్లు వటపటం గొఱుకుచు హస్తనిష్పీడనంబు సేయుచు రౌద్రమూర్తి యై యుద్రేకించి యులూకుం గాంచి యిట్లనియె.

—భీముఁడు ఉలూకున కుత్తరం బిచ్చుట.—

తే. మూఢచిత్తుఁడ మీరాజు • మూర్ఖుఁ డగుచుఁ, బిఱికిపందలఁ బ్రోత్సాహ • పెట్టినట్లు
మమ్ము జెదరించుటకుఁ బోలెఁ • రమ్మటంచుఁ, గలనికిం బిల్చుఁ బెల్చనఁ • గాఱు లఱచి.

వ. నీవు పోయి సర్వక్షత్రియసమక్షంబునఁ గష్టాత్ము లగు కర్ణశకునిదుశ్శాసనాదులు వినుచుండ దుర్యోధనునితో నామాటగాఁ జెప్పు మని యిట్లనియె. 149

శా. వంశక్షేమముఁ గోరి సంధిఁ బొసఁగింపం బ్రయత్నముం జేసి మ
ద్వంశశ్రేష్ఠుఁడు నిను చెంత కనిచెన్ • దాశార్హు నర్హక్రియన్
వంశద్రోహివి కాలచోదితుఁడవై • దాసిం బెడంబాసి లో
సంశాంతిం గొని కర్కశోక్తులకునై • సంధిల్లితం ధుండవై. 150

క. ఓటమిఁ గొని సంధికి నై, పాటుపడుమ నుండి రిట్లు • పాండవు లనుచున్
జాటుచుఁ బడఁబో కిఁకీమాటలఁ గుందింతు వెఱుఁగి • మా నీపడతల్. 151

* కసిమసఁగు = విజృంభించు, అతిశయించు.

ఉ. భండన మెల్లి గాఁగలదు ♦ బాహుబలాఢ్యుఁడ వై ననీవు నీ
యుండినమూఁకతో నెదుర ♦ నుండుము ధూర్తుల ధార్తరాష్ట్రులన్
ఖండిగఁ జేసి నాగదకుఁ ♦ బ్రీతి యొనర్చెదఁ జేర్చెదన్ ధరన్
గండరగండ నై యశముఁ ♦ గాంచెద మించెద రాజమండలిన్. 152

ఉ. వాసి దొరంగి భూధ్రములు ♦ వ్రస్సినఁ గంధులు మేర మీఱినన్
జేసినబాస చెల్లునటు ♦ చేసెద నే నని దుస్ససేను నో
నేసి తదీయరక్తము ర♦హిం గొని క్రోలెద నాగదాహతిం
జేసి తొడల్ తునిఁగి పడఁ ♦ జేయుదు నిన్నమరేంద్రు లడ్డినన్. 153

మత్తకోకిలము. ¶వాఁడు వీఁ డన నేల నామొఱఁ ♦ బడ్డవారల నెల్లరన్
బోడు గొట్టినయట్లు గొట్టుచుఁ ♦ బోరఁ గాకులు గ్రద్దలున్
గూడి మెక్క నొనర్తు భీష్మునిఁ ♦ గూడి యుండినవారితో మే
మీఁదఁ బోదుమె పౌరుషం బగు♦నేని ర మ్మని కెత్తుచున్. 154

వ. అని పలుకుచున్నంతఁ గ్రోధసంరక్తలోచనుండై సహదేవుం డులూకుం దిలకించి
నామాటగా దుర్యోధనునితోడం జెప్పు మని యిట్లనియె. 155

ఆ. నీవు పుట్టి తండ్రి ♦ నిందపాల్ సేసితి, పుట్టకున్నఁ బోరు ♦ పుట్ట దిట్లు
కౌరవాళి యెల్లఁ ♦ గడతేరుటకు నీవ, మూల మైతి వోరి ♦ మూర్ఖచిత్త. 156

మత్తకోకిలము. నీవు పుట్టినకోలెఁ దండ్రియు ♦ నీవయిం గలపేర్మిడిన్
ద్రోవ దప్పి పొసర్చె మా కెద ♦ ద్రోహముం దలపోయుచున్
నీవ కారణ మింతకు న్నిను ♦ నీతికిం బెడఁబాపుదు
ర్భావు సౌబలుఁ బట్టి గిట్టఁగ ♦ భండనంబునఁ గొట్టెదన్. 157

వ. అని గర్జించిపలుకుచున్నంతఁ గుంతీనందనావరజుండు మందస్మితసుందరవదనారవిం
దుండై మరున్నందనుం దిలకించి. 158

శా. నీతోడం బగగొన్నవార లమరా♦నీకంబులన్ వీఁకనై
ఖ్యాతిం గాంచినవార లైన నసుర♦స్తోమనాధు లైనం దను
ర్భీతిం బాసినవార కాఁ దలఁతు వీ♦రిం జెప్పఁగా నేల యీ
దూతం దాడినమాట కింతకినుకన్ ♦ దూఁగాడఁగా నేటికిన్. 159

వ. అని పలికి ధృష్టద్యుమ్నాదియోధవరుల నవలోకించి. 160

¶ పోడు = చిన్నయడవి;

ఉ. వింటిరె ధార్తరాష్ట్రునవి♦వేకవచోరచనావిశేషముల్
తుంటరియైన నన్నుతియుఁ ♦ దోయజనాభునిఁ దూలనాడె మీ
కంటికిఁ గెంపు గూర్చె నవి♦గావునఁ గొన్నిటి కిప్డు చెప్పి య
న్నింటికి రేపు చెప్పెదను ♦ నే నని వానికి గాండివంబునన్. 161

వ. అనవుడు నం దున్నవా రందఱు నవ్వీరశేఖరుం బ్రశంసించి రంత నతం డులూకుని
ఒక్క మొగంబై కితవసుతా! నీవు పోయి నీరాజుతో నామాటగాఁ జెప్పు మని
కోపఘూర్ణితలోచనుండై యి ట్లనియె. 162

క. దుర మని వెఱపించెదవో, పురుషాధమ మేము వెఱచి ♦ పోదుమె మా కా
దురమే పండువు దాని కెదురుసూచుచు నుంటి మనుచుఁ ♦ దోఁపవొ నీకున్. 163

చ. నిజభుజదర్పముం గలిగి ♦ నే నని చెప్పఁగఁ జాలి శాత్రవ
వ్రజమును బోరికిం బిలుచు ♦ వాఁడె మగం డన నొప్పుఁ గాని లాఁ
తిజనులచేతిలావునఁ బ్ర♦తిష్ఠ గొనం గమకించువాఁడు బా
హుజుఁడును బూరుషుం డనఁగ ♦ నొప్పఁడు మాయఁ దలంగ నొప్పెదున్. 164

మ. పరవీర్యంబునఁ జేసి నే ననుచు గ♦ర్వస్ఫూర్తి వర్తించు నీ
కు రవంతేని పరాక్రమం బగుట గ♦న్గోఁబోదు లోకంబు బా
పురె యిట్లుండవు నీవ మా కనికిఁ బి♦ల్పుం దెల్పుచున్నాఁడవో
కురువంశాధమ సిగ్గుమాలిననినుం ♦ గొండాడఁగా నుండెదన్. 165

తే. వృద్ధు విజితేంద్రియుని ధర్మ♦వేదవిదుని, గురుపితామహుఁ జంపుకోఁ ♦ గోరి యెల్ల
దడములకుఁ బడవాలుగా♦నిడికొని మను,నని మొనం జంప నెంతు వెట్లొనరు నట్లు.

చ. ఎదిరిన నోరకుండు మని ♦ యెంచక మాలమునందు జాలి నో
మొదల నదీతనూభవుని♦పొంగడఁగించి గురున్ వధించి నీ
మొన కగునాతిజుం దునిమి ♦ యేత్తుటఁ జూపెద నే రణంబున
న్నదవ వృకోదరుండు నిను ♦ నీయనుజన్ములఁ గూల నేసెడున్. 167

తే. మున్ను సత్యప్రతిజ్ఞుల ♦ మది నెఱింగి, నీవు చేసినతప్పుల ♦ కీవ కుందు
నట్టిఁ దగుమవు క్షత్రియుం ♦ డగుదు వేని, వీఁగిపోవక పోరికై ♦ వెడలి రమ్ము.

చ. ‡ తెలివి యొకింత లేనియొక ♦ దేవురగొట్టవు నీవు ద్రోణభీ
ష్ములు మముఁ జంపి నీకు జయ♦ముం గలిగింతు రటంచు నెంచి తౌ

‡ దేవురగొట్టు = దీనుఁడు.

బళి బళి నీదురాశ యెటు ♦ పక్వము నొందునొ విందుగానిలే
తెలతెల వేగుసంతకును ♦ దెమ్మనికిం జత కూర్చి సైన్యముల్. 169

వ. పదంపడి వాసుదేవుం డులూకునిం జూచి నామాటగా సుయోధనునకుం జెప్పుమని యిట్లనియె. 170

మ. అగుడెంచక రణమెల్లి నీవు పురుషుం ♦ డా దేసి చేవాఁడి చూ
పఁగ యత్నించుము కత్తిగట్టి పెనఁగం ♦ బర్వెందు కృష్ణుం డనిన్
దగ సారథ్య మొనర్ప నుండె నని చిం ♦ త్తంబందు నిర్భీతివై
మొఁగియుం బోకుము నిక్కఁ జూపితినయో ♦ బోశూరు నీలోకముల్. 171

తే. మాయవై నీవు మింటికిఁ బోయితేని, సాగరముల డాఁగితివే ర♦సాతలంబుఁ
జొచ్చితేనియు నీ వెల్లి ♦ చిచ్చుఱపిడు, గగుచు జిష్ణురథంబు ని ♦ న్నంటి వచ్చు. 172

క. రజ్జులవాఁడే భీముఁడు, ముజ్జగము లెఱింగి తనదు ♦ భుజవిక్రమమున్
మజ్జా యని మెచ్చఁగ నీ,వజ్జన నీభ్రాతృరక్త ♦ పానము సేయున్. 173

వ. అంతఁ గాంతేయాగ్రజుం డులూకుం బిలిచి మీరాజుతో నామాటగాఁ జెప్పుమని యిట్లనియె. 174

శా. పాపాత్ముండవు నీవు వృత్తమున నొ ♦ ప్పన్నన్ను దూషించుచున్
నాపై పాపము మోపనోపితిటు ల♦న్యాయంబు న్యాయంబుగన్
రూపింపంగల దీజగంబు విను మే♦రూపంబునం గాని నే
నీపృథ్వీం గలచీమ కైనఁ జెను గా♦హింపంగఁ బో నెప్పుడున్. 175

ఆ. దీనఁ జేసి కాదె ♦ మానసంబునఁ గుల,హాని కొల్ల కేను ♦ హానిఁ బుచ్చి
యడిగినాఁడ మాకు ♦ నైదూళ్లనిమ్మని, యంతమాత్రి కొల్ల ♦ నైతి వీవు. 176

క. కైకొనవు వాసుదేవుని, నీ కాహితవచన మెల్ల ♦ నెమ్మది కహితం
బై కానఁబడియె సంధికిఁ, గా కుంటివి పెక్కు లేల ♦ కలనికి దిగుమా. 177

వ. అనినంత నకులుం డులూకునిదిక్కు మొగంబై నామాటలుం గొన్ని గల వవి మీదొరకు నేఁ జెప్పినట్లు చెప్పుమని యిట్లనియె. 178

తే. ఇంటి నీమాట లన్నియు ♦ వీను లలర, నీవు చెప్పిన చొప్పున ♦ నేను జేయ
నున్నవాఁడన నీవు నీ ♦ కున్నవారుఁ, దథ్యముగఁ జత్తు రిందు మా♦తప్పు లేదు. 179

వ. అంత విరాటద్రుపదులును. 180

ఆ. బాంధవంబు కన్న ♦ బహులధర్మం బింతుఁ, గలదు గాన మేము ♦ గండు మిగిలి
వచ్చియున్నవార ♦ ముద్ద నేఁ జెల్లి నీ,వాఁడి చెడఁగఁ జూడ ♦ వత్తు మందు. 181

వ. అనిన శిఖండియును. 182

ఉ. పుట్టితి నేను శాంతనవుఁ • బోరున బోరుపుఁ బోలెఁ గూల్ప నా
పుట్టువు సార్థకం బనుచు • భూజను లెన్నఁ బరాక్రమించెదన్
బట్టుము పట్టి యున్నవను • బంధుజనావళి చోడఁ గాంచి నీ
నెట్టు చలింప కుండెదవొ • యేన కనుంగొనువాఁడ నే పటన్. 183

వ. అంత ధృష్టద్యుమ్నుండును. 184

చ. అనలసముద్భవుండ నగు • నట్టిడ నేను రణాంగణంబునన్
జనకసుతుం బ్రియంబుగను • జావగురుం దెగటార్చి నీకు నీ
యనుజులకున్ సహాయులకు • నందఱకున్ భయ మావహిల్లఁగా
నొనరుతు నింక నందుఁ గల • యోధులు నాదెసఁ గాంచి యొంపఁగన్. 185

వ. అనంతరం బక్కౌంతేయాగ్రజుం డుల్లాసుం బహుకరించి వీడుకొలుపుటయు నతం డెల్లవారి నామంత్రణంబు చేసి చనియె నపు డజాతశత్రుండు ధృష్టద్యుమ్నుం బిలిచి సేనల కెల్ల నెల్లి సంగ్రామం బని చాటం బుచ్చి సర్వసన్నాహసన్నద్ధుండ వై యుండు మని నియమించి కొలువు చాలించె నంత నప్పాంచాలరాజనందనుండు చాపాచార్యుం దలఁపడం గంటి నని సంతసించుచు నర్జునుండు కర్ణుని భీముండు దుర్యోధనుని ధృష్టకేతుండు శల్యుని నుత్తమౌజుండు కృపుని నకులుం డశ్వత్థామను శైబ్యుండు కృతవర్మను సాత్యకి సైంధవుని శిఖండి భీష్ముని సహదేవుండు శకునిని చేకితానుండు శలుని ద్రౌపదేయులు త్రిగర్తపతులను సౌభద్రుండు వృషసేనుని దక్కటివారు దక్కినవారినిం దాఁకునట్లు నియమించి సర్వసేనాధిపతి యగుటానుద్రోణాచార్యునిం దాఁకి నిర్ణయించుకొని మూఁకల నెల్ల మొల్లం బగుముగ్గరంబు వన్ని సన్నద్ధుండై యుండె నంత నట నులూకుండు పోయి వారు వారు చెప్పినవాక్యోపవాక్యంబు లెల్లం జెప్పిన విని దుర్యోధనుండు కర్ణశకునిదుశ్శాసనులం జూచి రేపకడన సంగ్రామం బని సర్వసైన్యంబుల కెఱింగించి సకలసాధనంబులును సమకట్టుం డని నియోగించిన వా రుత్సాహంబునం బొదలుచు రాజశాసనంబు నిర్వర్తించి రని చెప్పిన విని ధృతరాష్ట్రుండు సంజయున కిట్లనియె. 186

రథాతిరథసంఖ్యానపర్వము.

సీ. గంగాసుతునిఁ జంపఁగాఁ బ్రతిజ్ఞం జేసె, పిదపు యుం డనెడుమాట • వినినయంత
నానందమును పెంపుడి యేమి చెప్ప మొన్ సంజయ నాత్మజుడు • చెప్పినట్ల
యుని నేఁ దలంచెద • నంత వచ్చినమీఁదవ్వ నట్లు గా కిట్లగు • నాముసలికి

నుండని మ్మామాట ♦ లోలఁగంబున విని, కురుపితామహుఁడు డెల్లు ♦ కుదిరియుండ
తే. బలఁగముల కెల్ల నొడయఁడై ♦ భారవాహుఁ, డగుటఁ దా నన్విధంబున ♦ నాచరించు
విన నఖిలమింతు నెఱిఁగింపు ♦ మనిన సూతుఁ, డనయుఁ డిట్లను ధృతరాష్ట్ర ♦ ధరణిపతికి.

శా. * కైతవ్యుం డటు చెప్పఁగా విని మనిం ♦ గైకోక దుర్యోధనుం
బ్రీతిం గన్గొని కౌరవప్రవరుఁ డా ♦ త్రిం బాపుడుక సర్వలో
కాతీతప్రతిభానిధి విబుధలో ♦ కాధీశ సేనాపతిన్
జేతోవీధిఁ దలంచి యిట్లను బల ♦ శ్రేణుల్ ప్రశంసింపఁగన్. 188

ఉ. ‡ దగ్గఱిలంగ నేమిటికి ♦ బేర్పడు మీరు లెల్ల నెన్నఁ డీర్సుఁగా
మొగ్గరముల్ ఘటింపఁగను ♦ ముంగలిగా నడపింపఁ బెంపునన్
డగ్గఱ మోహరింపఁగను ♦ నేరుతుఁ గూరుతు మీరు లెల్ల నే
నిగ్గరువాఁడఁ గాను సుర ♦ లెత్తిన బాపుము నెత్తివచ్చినన్. 189

క. * తామూఁక లెల్ల గాసెన, నామేలుము నేను సేన చెప్ప ♦ నాయము గా దీ
నీమానసజ్వరము విడు, మోమానవనాథ సిద్ధ ♦ నొప్పింతు నపున్. 190

వ. అనిన సుయోధనుం డత్యంతసంతోషాయత్తచిత్తుండై పితామహుం గాంచి యి
ట్లనియె. 191

క. దళవాయి వగుదు నీవుర, దళములలోఁ జేరి గుణము ♦ దప్పక తగ వే
ల్పుల కైన నేను వెఱతున, కలమాట వదింతు బయుము ♦ గలిగె నాకున్. 192

వ. అని మఱియు నో పితామహ నీ వందఱితోరథత్వం బెఱిఁగి యున్నవాఁడవు కావున
మనవారియందును వారివారియందునుం గలరథసంఖ్యయు నతిరథమహారథా
లయు విధం బేర్పరించి చెప్పు మనిన నతం డిట్లనియె. 193

భీష్ముండు కౌరవబలంబున రథాతిరథుల నిర్ణయించుట.

క. కోటానఁగోట్లు రథములుఁ, గోటానంగోట్లు రథులు ♦ గూడంబడి రీ
మేటిరణంబున ముఖ్యుల, నేటునెంచుచు వదింతు ♦ నిప్పుడు వినుమా. 194

తే. అతిరథుఁడ వీవు నీతమ్ము ♦ లందఱు సమరథులు కృపునితో ద్రోణుతో ♦ రథరణప్ర
కారములు గజరణచమ ♦ త్కారములును, నేర్చి శాస్త్రప్రవేత్తలై ♦ పేర్చి రనని. 195

మ. ధృతరాష్ట్రాత్మజు లెల్లఁ బాండవులపై ♦ ద్వేషించి తా రుండుటం
బ్రతి లేకాలమునందుఁ బొందుకొని ధైర్యస్థైర్యయుంధార్యులై

* కైతవ్యుఁడు = కితవపుత్రుఁడు, ఉలూకుఁడు. కౌరవప్రవరుఁడు = భీష్ముఁడు.
‡ మోహరించు = ఎదిరించు. ఇన్ను = వెనుక కొలుగు. గాసెన = పీకాడులమీఁదివాఁడు; అనఁగా రక్షక మని యిట నభిప్రాయము.

ప్రతిపక్షధ్వజినీసహస్రములు కుప్పల్ తిప్పలై కూలున
ట్లతితేజంబున నిర్వరింపఁ గలరౌ ♦ నానాఁగఁ బాంచాలురన్. 196

క. నను నేన చెప్పికొనఁ జాలను నీ వెఱుఁగుదువు నాకొ ♦ లఁది యంతయు నే
ననిమొన నరులం దతిగెదఁ, దనివి సనం బాండుసుతులు ♦ తల్లడ మందన్. 197

సీ.¶కృతహస్తులకు మేటి ♦ కృతవర్మ యతిరథుం, డతఁ డర్థసిద్ధి నీ ♦ కాచరించు
శల్యుం డతిరథుండు ♦ శౌరిపైఁ గలహించు, వాఁ డల్లుర న్వీశ ♦ నాడి వచ్చె
భూరిశ్రవసుఁడు ప్ర ♦ భూతవీర్యం డతిరథుఁడు నీప్రీతికై ♦ వ్రాలుచుండు
నని జయద్రథుఁడు మ ♦ హారథుం డీశుఁ బోఁ, దరి నోర్వఁ దపియించి ♦ వరము వడసె

తే. సమరథుండు కాంభోజభూ ♦ జాని వాని, పాల రథబృందములు వేలు ♦ గ్రాలుచుండు
నతిరథుండు నీలుఁ డాలము ♦ నందుఁ దేజుఁ, గలఁడు సహదేవుపైఁ బగఁ ♦ గలిగియుండు.

వ. అవంతిదేశాధీశు లగువిందానువిందు లిద్దఱు నర్థరథులు వారొండొరుం బెడఁబా
యక సాంపరాయకంబునఁ బ్రవర్తింతురు త్రిగర్తపతు లేవ్వురు సోదరులును మహార
థులు వారు గోగ్రహంబునాఁటిపగం బాటించి పాండవుల గీటడంపం దలంతురు
వారిపరాక్రమం బనర్గింబు నీపుత్త్రుండు లక్ష్మణుండును దుశ్శాసనపుత్త్రుండును
సమరథులు వారు మి మ్మెల్ల మిగిలి పోరంగల రాదండధారుం డేకరథుండు కోసలే
శ్వరుం డగుబృహద్బలుండు సమరథుండు. 199

తే. కార్తికేయునిఁ బోలిన ♦ ఘనభుజుండు, కృపుఁ డతిరథోత్తముం డగ్ని ♦ కెత్తు వచ్చి
నీకుఁ గాఁ బ్రాణముల నేని ♦ కైకొనండు, పెనఁకువల లావు గలఁ డరి ♦ భీకరుండు.

క. నీమామ సుబలపుత్త్రుఁడ, సామాన్యపరాక్రముండు ♦ సమరథుఁ డతఁ డెం
తే మూఁకతోడఁ గౌంతే,యామేయబలాళిఁ గూల్చు ♦ నతిరథసమునన్. 201

మ.§పలుకాం డ్రెండఱకన్న మిన్న యనుచున్ ♦ విఖ్యాతికై యస్త్రశ
స్త్రులసత్తేజము నం గీటికెన యై ♦ సర్వప్రపంచంబుఁ జూ
వులఁ గాల్పం దగుద్రోణపుత్త్రుఁడు లయో ♦ ద్భూతాగ్ని నా వానికిన్
గలుగుం బ్రాణభయంబు తద్రథికతం ♦ గా దేర్పడం జెప్పఁగన్. 202

ఆ. రేఁడుపిల్లలోన ♦ నుండ రాతనిఁ బోలి, చఱచి కొండ పిండి ♦ సలుపఁ జాలు
వేల్పులైన వాని ♦ విని పిచ్చలింతురు, కాలకాలుఁ డనఁగ ♦ గాలి నాఁడు. 203

¶ ఈడఁబోవు = వెనుదీయు;

§ ఇందు ద్రోణపుత్రుఁడు లయాగ్నివంటివాఁడ కాని వానికిఁ బ్రాణభయంబు కలదు గావున వాని రథికత్వము చెప్ప వలనుపడకుండు నని యెఱుంగునది.

సీ. అతిరథోత్తములకు ♦ నగ్రగణ్యుఁడు ధను, ర్ధరుల కెల్ల గురుండు ♦ రణవిదుండు
వృద్ధయ్యు యువకున ♦ ట్టిద్ధతేజంబునఁ, బ్రబలి పాండవసేన ♦ బడలువఱచు
దేవదానవు లొక్క ♦ టై యేఁచుచుఁ బైనెత్తి, వచ్చిన వెనుదీయఁ ♦ డెచ్చి పెనఁగుఁ
బాంచాలబలముల ♦ పాలింటిమృత్యువై, నీకుఁ బ్రియం బగు ♦ నీక నుండుఁ
తే. గాని పుత్త్రునికన్న నా ♦ ఘనభుజుండు, ఘనతరప్రీతి నర్జునుఁ ♦ గాంచుఁ గాన
వాని నోనేయఁ డెప్పుడు ♦ ప్రాణములకు, నెఱవఁ డాబాసబుద్ధిసాహస్ర ♦ విక్రమంబు.
వ. ‡ మఱియు నాకర్ణింపు మప్పౌరవుండు మహారథుండు కక్షాగ్నియుంబోలెఁ బాంచాలురం గాల్చిపుచ్చు బృహద్బలుం డగుసత్యశ్రవసుండు సంశప్తకుఁడు కర్ణపుత్త్రుం డగువృషసేనుండు మహారథుండు జలసంధుం డేకరథుం డతండు గజయుద్ధంబున నైపుణ్యం బగ్గణ్యంబు బాహ్లికుం డతిరథుం డతనిపుత్త్రుం డగుసోమదత్తుండు నతిరథుండు రాక్షసేంద్రుం డైనయలంబుసుండు మహారథుండు రణంబున నెన్నియేని మాయలం బన్ననేర్చుఁ బ్రాగ్జ్యోతిషాధిపతి యగుభగదత్తుండు సమరథుం డతం డైరావణారూఢుం డైనదేవేంద్రుం బోలి గజారోహణుండై శాత్రవులం జక్కాడు గాంధారాధీశు లగునచలవృషకు లిర్వురును సమరథులు సమరకర్కశులై శత్రువిధ్వంసనోపాయం బెఱింగి నీ కుత్సాహం బాపాదింతురు. 205

గాంగేయుండు కర్ణుఁ డర్ధరథుం డనిన నతండు గర్హించుట.

సీ. నీ కేమి గడయు మం ♦ త్రియుఁ జెలికాఁడును, బంధువై గౌరవ ♦ పాత్రుఁ డైన
కర్ణుఁ డెల్లప్పుడుఁ ♦ గయ్యంబునకుఁ గాలు, ద్రవ్వుచు నుండెడు ♦ సజ్జులాఁడు
పుట్టుకతో నైన ♦ బొందళంబును గుండ, లములు వోయినకార ♦ ణమునఁ జేసి
విగతవీర్యుం డయ్యె ♦ భృగురాముశాపంబు, వలన దివ్యాస్త్రముల్ ♦ తెలివి దప్పె
తే. విప్రశాపము మఱియొండు ♦ వెలయ నయ్యెఁ, బాన నర్ధరథుం డితఁ ♦ డగు నితండు
భండనంబున నెదు రొడ్డి ♦ ఫాల్గునునకుఁ, బ్రాణమును మానమును గోలు ♦ పడు నిజంబు.
వ. అనిన నాచార్యుం డి ట్లనియె. 207
ఆ. ఇది యథార్థ మిం దొ ♦ కింత యేనియు మిథ్య, లేనిమాట గాదు ♦ మాననేంద్ర
కర్ణుఁ డేమయిల్లుఁ ♦ గనికరంబును గలఁ, డగుటఁ జెప్ప నొప్పు ♦ నర్ధరథుఁడ. 208
వ. అనిన రాధేయుండు క్రోధావిష్టుండై కనుఁ బెట్టుచేసి గాంగేయుదిక్కు మొగంబై యి ట్లనియె. 209
ఉ. నోటికి వచ్చిన ట్లిపుడు ♦ నొవ్వఁగ నాడితి నన్ను దీని కే
నేటికి నూరకుండెదనొ ♦ యీవ యెఱుంగుము రాజకార్యముల్

‡ కక్షము = ఎండినపొద.

మేటిగఁ జేసి యోరిమిని ♦ మేకొని యుండినమాత్ర నాభుజా
పాటవ మింగిపోయె నని ♦ పల్కఁగ వచ్చునె నీకు దుర్మతీ. 210

తే. కురుకులాహితుఁడవు నీవు ♦ కురువిభుఁడు,కలఁతపడి యెయింతగతి గాఁగఁ ♦ బలికి తిట్లు
తెలిసి పలుకవు ముదిమిమైఁ ♦ దెలివి తప్పి,యిఁటి వర్ధరథుం డన ♦ నొప్పు నిన్ను.

మ. అని దుర్యోధనుఁ జూచి యి ట్లనియె దు♦ష్టాత్ముండు ని న్నెప్డు వం
చన సేయం గమకించుఁ గిం చితని ని♦చ్చం ద్రోహివృత్తింగ నాఁ
ప్పును దేశోవధ మాచరించి బలము౦ ♦ బోకార్చునల్పజ్ఞుఁ డీ
తనికిన్ యోధులతారతమ్య మెఱుఁగం ♦ దర్కింపఁగా శక్యమే. 212

చ. ముదుకఁ డితండు పోయిన స♦మోఘపరాక్రమ మేర్పడంగ నేఁ
గదనము పూని పాండవుల♦గం డడఁగించెద నెల్లమూఁకలుం
జదురుపలై పడం బుడమిఁ ♦ జిందఱవందఱ చేసి పుచ్చెదన్
వదలుము సందియం బెఱఁగ ♦ వంశవిభూషణ భావ మేటికిన్. 213

క. *కడిమిన్ నే నొకరుండన, మడియించెదు వాఁడ నగుదు ♦ మనశత్రువులన్
బడవా లన మండెదు నని, విడిచితిఁ గద తోడుపాటు ♦ వెదఁ గీతనికిన్. 214

—— శాంతనవుండు గర్ణుం జెండనాడుట. ——

వ. అనుచున్నంత శాంతనవుండా వైకర్తనుం గాంచి యి ట్లనియె. 215

తే. పెద్దభారంబు నాతలఁ ♦ బెట్టె నీను,యోధనుం డిష్టు భేద మొం♦డొరుల కైనఁ
జెడును గార్య మటంచు నే ♦ విడనకతన, బ్రదికితివి నీవు కాకున్న ♦ బ్రదుకఁ గలవె.

చ. ముదుసలివాఁడ వంటి నను ♦ మూర్ఖుఁడ వై భుజవిక్రమంబుపన్
బొదలెదు మేటి వీ పయినఁ ♦ బోర నెమకొ్కను మెట్టు లుండునో
తుది మొదలే మెఱుంగుదువు ♦ దుర్మతి! నీగుణకు వైనభాగ్యముం
డెదిరి పరాజయంబుఁ గొని ♦ నీ వొకమానిసివే తలంపఁగన్. 217

క. తనుఁ దాన మెచ్చుకొనియెడు, ఘనుఁ జుం డగ్గుణుఁడు గాన ♦ మాన్యుఁడు లెవ్వ డ
ట్లానరింపఁ దలఁప రోరీ, [illegible] ♦ మహీపతి చెడియెన్. 218

ఉ. ఏ నని కొట్టుకొంచు నీవు ♦ డింతయుఁ దెచ్చితి వెంత తెత్తువో
కాని నరున్ జయింతు నని ♦ కాదె పచింతువు వచ్చె నాల మే
దీ నెఱకాఁడవై యతులని ♦ దీకొను మవ్వలఁ జూతు రందఱున్
నీ నెఱి నీపరాక్రమము ♦ నీభుజగర్వము నీప్రభావమున్. 219

* బడవాలు = సేనాని;

వ. అని కోపాటోపోద్దీపితమానసుండై మఱియుఁ బలుకుచుండ వినయం బభినయించుచు సుయోధనుండు సురనదీసూనుదెస మొగంబై యి ట్లనియె. 220

శా. ‡గంగానందన నన్నుఁ జూచి నయసం ♦ గా రాదె మీ రిద్దఱీ
భంగిన్ భేదము పుట్ట నాడుకొనుటల్ ♦ భావ్యంబె భావింప ను
త్తుంగగ్రామముఁ దోలె భార మగుచుం ♦ దోఁతెంచెఁ గార్యంబు స
ర్వాంగం బొక్కటి యై వహింప నగుఁ గా ♦ కౌనయ్య యీచందముల్. 221

వ. అని ప్రార్థించి ప్రసన్నుం జేసికొని పాండవబలంబులం గలవారితారతమ్యంబులును వినువాఁడై విన్నవించిన నతం డతని కి ట్లనియె. 222

తే. తత్స పాండవబలమున ♦ వాసి గలుగు, వారలబలాబలంబుల ♦ నారయుమతి
యయ్యెనేనియుఁ జెప్పెద ♦ నాలకింపు, మతిరథమహారథాదుల ♦ నవహితగతి. 223

భీష్ముండు పాండవబలంబునం గలయతిరథాదుల నెఱింగించుట

క. అతిరథుఁడు పాండవాగ్రజుఁ, డతులితవిక్రముఁడు సమర♦ముం దెల్ల యనం
బ్రతిపక్షయోధవీరుల, మితి లే కడఁగించి మించు ♦ మీఁటైన పేర్మిన్. 224

క. ఎనమండ్రు మహారథులకు, నెన నాగాయుతబలుం డ♦హీనగదాయు
ద్ధనిపుణుఁ డనిలజుఁ డరివ,చ్చినయోధుం డిందు లేఁడు ♦ చెప్పఁగఁ జెల్లున్. 225

క. మాద్రీనందను లిద్దఱు, మాద్రికి మీఱినపరాక్ర♦మము గల రాజన్
రుద్రునకు నీడు వచ్చెద, రద్రులు ధైర్యమున సమరా♦గ్రణు లెల్లన్. 226

సీ. ఆపాండునందను ♦ లండఱును దపస్వు, లై బ్రహ్మచారులై ♦ యలరుచుండ్రు
సింహసంహననులు ♦ సింహపరాక్రముల్, మార్తురకు నశేష♦మూర్తు లనఁదగు
లాఁతు లావీరుల ♦ చేతివిం డ్లెక్కుడ,నైన నేరరు వార ♦ లధికబలులు
రాజసూయమహాధ్వ♦రమునాఁటనుండియు, నీ వెఱుఁగుదు వారి ♦ చేవ యెల్ల

తే. నీవు వారికిఁ జేసిన ♦ యెగ్గు లెల్ల, నుల్లమునఁ దడికొని మిమ్ముఁ ♦ ద్రెళ్ల నేయు
నంచి లయకాలరుద్రుల ♦ మించి రౌద్ర,మునఁ జరించి రెదిరింప ♦ మనకు నరిదె.

ఉ. ఇట్టి కోలందివాఁడు దివి♦జేంద్రతనూజుఁ డనంగ శక్యమే
పుట్టినవారిలోన మఱి ♦ పుట్టఁగ నుండినవారిలోన నా
జెట్టికి బోలువాఁ డొకఁడు ♦ చెప్పఁగ రాఁడు జగత్త్రయంబునన్
గట్టిగఁ జెప్పుచుండ్రి లయ♦కాలుఁ డతం డగు నీదుసేనకున్. 228

క. §కృష్ణుఁ డన నొప్పువిష్ణుఁడు, జిష్ణునకు సహాయుఁ డైనఁ ♦ జిష్ణువొకొనఁగ రో
చిష్ణు వయి నిలువఁ జాలిన,నిష్ణాతుఁడు లేనిమాట ♦ నిక్కము పగలన్. 229

‡ తోఁతెంచె = వచ్చె; § నిష్ణాతుఁడు = నేర్పరి;

మ.†రథికుం డర్జునుఁ డెల్లలోకముల సంరక్షింపఁ జాల్చక్రి సా
రథి గాండీవము విల్లు నస్త్రములు రౌద్రబ్రాహ్మ్యయామ్యాదు లా
రథరథ్యంబులు దివ్యముల్ శరధు లుగ్రింపక్షయ్యశాతాంబక
పరిధితాక్షయ్యము లట్టికోదు నెదిరింపం జాలునే శూలియున్. 230

మ.‡తనపై సారథిపై రథాశ్వములపైఁ దక్షైనపై గాలిపోఁ
కును రానీయ కనీకమునం జలిపి లోకుల్మెచ్చ శత్రువ్రజం
బును నుగ్గాడును గాలకేయదనుజవ్యూహంబు లవ్వాని మా
ర్కొని కాలాత్మను బోట నీ వెఱుఁగ వోకోర్క ధార్తరాష్ట్రాగ్రజా. 231

తే. గాడ్పుతోడ్పాటునం బేర్చు కారుచిచ్చు
పగిదిఁ గృష్ణునితోడ్పాటు వలనఁ బేర్చు
నతని మార్కొన నేనుఁ జాపార్థుఁ డైనఁ
జాలుదుమొ లేదొ యని నాకు సంశయంబు. 232

క. అని పలుకుచున్న సమయంబునఁ గొలువున నున్న వీరపురుషవరేణ్యుల్
మనముల నిర్వేదించుచుఁ, దనువులపై నాన విడిచి తద్దయు భీతిన్. 233

వ. అంత శాంతనవుండు వెండియు. 234

తే. అతిరథోత్తముఁ డభిమన్యుఁ డట్టివాఁడ, సాత్యకియు వార లర్జునుసాటివారు
మేటివైరంబునం జేసి గీటడంచి, వైవఁగల రెల్ల నీవారిఁ జేవ మెఱసి. 235

వ. విరాటద్రుపదులును ద్రౌపదేయులును విరాటపుత్రుం డైన యుత్తరుండును ద్రుపద
పుత్రుం డైన శిఖండియు మహారథులు ప్రాణంబు లాసింపక పోరి నీసేనం జించి
చెండాడెదరు. 236

తే. సర్వసేనాధిపతియు నాచార్యశిష్యుఁ, డైనవాఁడు ధృష్టద్యుమ్నుఁ డతిరథుండు
సాగరపరిక్షిప్త ఘనరథసమితితోడఁ, గాలరుద్రునిగతిఁ గ్రాలు నాలమందు. 237

వ. ధృష్టద్యుమ్నపుత్రుం డగు క్షత్రధర్ముండను వాఁడు చిన్ననాట ధనుర్వేదాభ్యాసం
బునం దుపేక్షించినకారణంబున నర్థరథుం డయ్యె శిశుపాలపుత్రుం డైన ధృష్టకే
తుండు మహారథుం డుత్తమౌజుండు, యుధామన్యుండు, క్షత్రదేవుండు, జయం
తుండు, నమితౌజసుండు, సత్యజిత్తు లనుగు పాంచాలపుత్రులును మహారథులు
భోజుఁడు నజుఁడు ననువారును కేకయపతు లేవురును, గాశికుండు, నీలుఁడు, సూర్య
దత్తుఁడు, శంఖుఁడు, శ్వేతుఁడు, మదిరాస్యుఁడు, చిత్రాయుధుఁడు, వార్ధక్షేమి,

† శరధులు = అమ్ములపొదులు. ‡ అనీకము = యుద్ధము.

చేకితానుండు, వ్యాఘ్రదత్తుండు, చంద్రసేనుండును మహారథులు వీ రెల్లం బో రెప్పు
డెప్పు డని యువ్విళ్లూరు చున్నవా రు. 238

శా. సేనాబిందుఁ డనంగఁ బేర్వడి మహాసేనాసమేతుండు నై
కానన్ వచ్చుసుభూవిభుం డతిరథాగ్రశ్రేష్ఠుఁ డాభీమసే
నానూనప్రతిభావిశేషమున కీడై కీర్తిఁ గొన్నట్టివాఁ
డానేతం దలపోయఁగా వలయు ద్రోణాచార్యున ట్లాజులన్. 239

వ. కాశ్యుం డనువాఁ డేకరథుండు పాండ్యుండు శ్రేణిమంతుండు వసుధానుండు నతి
రథులు రోచమానుండు మహారథుండు కుంతిభోజుం డతిరథుండు. 240

ఆ. అతఁడు భాగినేయు లగుపాండవులకు విజయముఁ గూర్పఁ గోరి జన్యమందు
నధికసైన్యసహితుఁడై మగంటిమిఁ జూపు, నిలువరించు నిన్ను నీబలంబు. 241

ఆ. భీముఁ డాహిడింబఁ బ్రేమించి కన్నవాఁ, డసురవల్లభుండు విస్మయప్ర
భావుఁ డతిరథాళిలో వన్నె గలవాఁడు, మాయ లెన్నియైనఁ జేయ నేర్చు.

వ. మఱియు నతిరథమహారథాదు లైనమహాయోధులు పెక్కండ్రు గలుగు వారి నెల్ల
నీవిజయంబుఁ గోరి నేను నిలువరింపఁ జాలువాఁడ నైన కాని పాంచాలుం డైన శిఖండి
నొక్కని మాత్ర సేయఁజాల నాకు స్త్రీలను స్త్రీపూర్వులను మార్కొనని
వ్రతంబు గలదు వాఁడు స్త్రీపూర్వుం డనిన దుర్యోధనుండు శిఖండిపూర్వజన్మ
వృత్తాంతంబు చెప్పు మనిన గాంగేయుం డి ట్లనియె. 243

— అంబోపాఖ్యానపర్వము. —

సీ. నాతండ్రి యైనశంతనుఁడు దిష్టాంతంబు, నొందినంతఁ జిత్రాంగదునకు నాదు
ప్రతిన సెల్లఁగ రాజ్యపట్టంబు గట్టితి, నింతలో దివి కాతఁ డేగ నంత
వెతఁ జెందుచు విచిత్రవీర్యు నాతనితమ్ముఁ, గట్టిను రాజుగాఁ గూర్చుకొంచుఁ
బెండ్లి సేయఁగ నెంచి పేర్మిఁ గాశీరాజ,వరపుత్రికల స్వయంవరమునందు
తే. గెలిచి తెచ్చితి నందు ము న్నలరునంబ, సాళ్వపతిమీఁద వలపున్న సన్న దెలుప
దాని నట కంపివుచ్చితి దాశకన్య,కాసనంబున నది వోయె సాళ్వు కడకు. 244

వ. సాళ్వుండును భీష్మపరిగృహీత వగునిన్ను నే నొల్లం బొమ్మని దాని నిరాకరించు
టయు నది వాని నెంతయేనియుం బట్టువఱచి ఫలంబు గానక విగతమనోరథ యై
చేయున దెద్దియును లేక సాళ్వపురంబు నిష్క్రమించి తనమనంబున. 245

మ. తగులం బాఱడి చేసె సాళ్వుఁ డిటు లేఁ దాత్పర్యముం జేయుచు
న్నగుడన్ భీష్మునిపాలి కేగ నతఁ డేమా టాడ కుండన్ వగం

బోగుల స్వచ్ఛాయ నాకుఁ దండ్రికడకుం • బో నిష్టముం గల్గదే
మింకతిం బోయెదుదాన దైవ మది నా • మీఁదం బడెం గ్రూర మై. 246

క. ఈయుమమున మూలము గాం, గేయుం డగుఁ గాన వాని • గెలుచునుపాయం
బేయనువున సిద్ధించు న, జేయుం డతఁ డతనిఁ దపముఁ • జేసి జయింతున్. 247

వ. అని కృతనిశ్చయ యై యొక్క తపోవనంబునకుం బోయి తాపసపరివృత యై యా రాత్రి తనవృత్తాంతం బంతయు వారి కెఱింగించిన నందు శైఖావత్యుం డనుముని దాని నాశ్వాసించుచు విచారం బభినయించి పలుకుచుండె నానయుయంబున. 248

సీ. తరుణి నీసుకుమారతకును దపశ్చర్యకును దవ్వునుగు హెంచుఁ • గొంత మంది
నీ వొంటి నిట నున్న • నేలతేఁకులు వచ్చి, కూడఁ గామిం త్రిని • కొంత మంది
తగవు నీ కిట్లుండఁ • దండ్రియింటికిఁ బోయి, కుదిరియుండు మటంచుఁ • గొంతమంది
నీకీహవకు భీష్ముఁ • డే కారణం బని, కుత్సించి రట నన్నుఁ • గొంతమంది

తే, సాళ్వపతిచెంత కిప్పు డీ • సకియ యిన్నఁ, గొంచుఁ జని చెప్పఁ దగు నని • కొంతమంది
కొంత నీశప్పఁ గల దని • కొంతమంది, పలుకఁ జొచ్చిరి బహువిధ • భాషణముల.

వ. అట్లు పలుకుచున్నవారి కన్నారీరత్నం బిట్లనియె. 250

ఉ. *గౌరవపాత్రమై మొదల • గౌరవ మారఁగఁ నుండి నట్టినే
నీరమణిన్ నికారముల • కెక్కిన నై యెటు వోవ నేతు న
య్యారఁట హాని నున్న బాంధవుల • యొద్దకు నోమునివర్యులార మీ
కారుణికత్వమున్ గలిగి • గాఢతపం బొనరింప నెంచితిన్. 251

అంబవృత్తాంతము.

వ. అని ప్రార్థించిన వార లందఱు దాని కార్యంబుఁ జింతించుచున్న యెడ హోత్రవాహనుం డనురాజర్షి యప్పు డేతెంచి యట నున్న యంబవృత్తాంతం బాయములవలన విని తనకు దౌహిత్రి యగు దాని బిలిచి తనతొడపైఁ గూరుచుండం బెట్టుకొని కరుణారసంగి తాంతరంగుం డై కంట నీ రూర నూఱడించుచు. 252

ఉ. తల్లి యి దేటికిన్ వగవ • దక్కుము శోకము మమ్మ నేను నీ
తల్లికిఁ దండ్రి నమ్మ యిఁక • తావకదుఃఖము పుచ్చివై చెదన్
దెల్లముగా స్మరించె దిఁక • నీ జనకాలయమందుఁ జేరఁగాఁ
జెల్లదు జామదగ్న్యమునికి • నెంతకుఁ జేరఁగ నీకుఁ జెల్లెడిన్. 253

తే. అతఁడు నాకు నంతుకునకును • ననుచు నిమ్ముఁ, దెలిపి నీదుఃఖ మంతయుఁ • దీర్చివైచు
నియ్యకొనఁ జేయు భీష్ము నటఁ • బెండ్లియ్యకోఁడ, యని తెగటార్చివచ్చు నెం • తైనఁ బోరి.

* ఈరమణ = ఇవ్విధము.

వ. అనినం గంట నీరు వెట్టుకొనుచు నంబ తనమాతామహుం గాంచి యిట్లనియె.
క. ఔదలం గొని నీశాసనమే దరలెద రాముం డుండ ♦ నిప్పుడ తాతా
నాదైవమైన భార్గవుం, డేదెస వర్తించుం గాంతు ♦ నెట్లగుం జెపుమా. 256
క. అని యడుగ హోత్రవాహనుం, డను నట్లు మహేంద్రపర్వ♦తాగ్రమునందుం
మునిజనసేవితుండై తపము సేయుచు నీ సంస్మరణంబు చొప్పడం గని వచ్చుక. 257
క. నాపేరు సెప్పి మ్రొక్కిన, నీపట్లం గరుణ వొడమి ♦ నీకిష్టము దా
నోపి ఫలింపంగఁ జేయుఁ, నాపరిచయమునఁ డెందము ♦ నా దౌహిత్రీ. 258
వ. అని పలుకుచున్నంతఁ బరశురామశిష్యుం డకృతవ్రణుం డను నతం డట సాక్షా
త్కరించి పూజితుండై యందుఁ గల సృంజయుండు హోత్రవాహనుండు వానిదెస
మొగంబై భార్గవుం డిపు డెందున్నవాఁ డెందుఁ బోయిన వానిదర్శనంబు వడయం
గలుగుం జెప్పు మనుడు నకృతవ్రణుండు. 259
తే. హోత్రవాహనుండు ♦ మిత్రుండు నా కని, మునిగణంబు వినఁగ ♦ ముదము పొదలఁ
బలుకుచుండు నెపుడు♦ బరశురాముఁడు నిన్నుఁ, జూడ నిటకు వచ్చుఁ ♦ జూవె యెల్లి.
క. అని చెంత నున్న యంబం, గని యెవ్వతె యిక్కురంగి ♦ తలయూ పెల్లన్
వినిపింపు మనుడు సృంజయుఁ, డను నిది నాపుత్రిపుత్రి ♦ యనునంతటిలోన్. 261
ఉ. అంబ లలాటభాగమున ♦ నంజలిఁ జేర్చి యథాక్రమంబుగా
నంబడ నంతయుం దెల్పి ♦ నాకు శరీరంబున కేసనిష్టు లే
శంబును గాని లేదు మది ♦ చాలఁ బరాభవదుఃఖ మెయ్యెన
య్యంబున జేసి రాముని ప♦దాంబుజముల్ శరణంచు నెంచితిన్. 262
వ. అనిన నకృతవ్రణుండు. 263
తే. భీష్ముఁడును సాళ్వుఁడును నీకుఁ ♦ బెద్ద నెగులు, చేసి రెవ్వరు నీ ♦ విచ్చ సాళ్వు
నియ్యకొనఁ జేయ మందువో ♦ యిట్లు గాక, భీష్ము నిర్జింపు మందువో ♦ వెలఁది చెపుము.
ఉ. నావుడు నంబ యిట్లనియె ♦ నాయెడ సాళ్వునిమీఁద నుండుటన్
భావనసేయ కిట్లు నను ♦ భారతవీరుఁడు గొంపఁబోయె సా
ళ్వావనినాథుఁ డొల్లక యి♦టంబట్టినపంబున నొల్లఁ డయ్యె నిం
దీవగ కైనవాఁ డెవఁడొ ♦ యీవ మదిం దలపోసి చెప్పుమా. 265
తే. అనుడు నకృతవ్రణుండు ని♦క్కట్లు కొనియె, యుష్మత్సాళ్వుఁడు గైకొను ♦ నువిదకున్న
వానితప్పిందు లేదు దే♦వవ్రతుండె, యింతకును మూల మంబ నే ♦ నెంతు నెడఁద.
వ. అనిన నంబయు నాకు నట్ల తోఁచినయది కావున భీష్ముం దుర్వార్యుం డట్లు కావించి
నన్ను రక్షింపు మనుచుం బ్రార్థించి పలుకుచున్నంతఁ గొంతలోఁ బ్రభాతం బయ్యె

నంత ననంతదివ్యతేజోవిరాజితుండును ధనుర్బాణతూణీరపాణియు ఖడ్గపరశ్వథాద్యాయుధధరుండును శిష్యవర్గపరివేష్టితుండును నగుభార్గవరాముం డయ్యాశ్రమంబున సాక్షాత్కరించుటయు నం దున్నవా రందఱు నతని కర్ఘ్యపాద్యాదు లర్పించి సేవించినవెనుక సుఖాసీనుం డగువానిసన్నిధానంబున కరిగి సృంజయుం డంబం జూపి యిది నాదౌహిత్రి కాశిరాజపుత్త్రి మీ కేద్దియో విన్నవించుకొనఁ నున్న దవధరింపు మనుచున్నంత నన్నెలంత భార్గవునిపాదపద్మంబులపయిం జాఁగిలి పడి కన్నీరు మున్నీరై జాలువాఱ నేడ్చుచున్నం గని కరుణాతరంగితాంతరంగుండై దాని నూఱడించుచు నతం డి ట్లనియె. 267

అంబ భార్గవరాముని దర్శించి మొఱ్ఱవెట్టుకొనుట

తే. కన్నుల నశ్రుబిందువులు ♦ కాలువలై పడ నేల యేడ్చెదో
యన్నులమిన్న సృంజయుని♦యట్టుల నన్నుఁ దలంచుకొమ్ము నీ
కున్నవెతల్ వచింపుము స♦మున్నతశక్తిఁ దొలంచివై చెదన్
నిన్నుఁ గనంగ †బెంగ యది ♦ నిల్వర మయ్యె నెడంద నియ్యెడన్. 268

వ. అని కనికరించి పచించిన నమ్ముంచుఁబోఁడి తనవృత్తాంతం బంతయు నివేదించి నాపరాభవంబు పుచ్చివైచి రక్షింపు మని ప్రార్థించుటయు నతండును. 269

సీ. సఖియ! భీష్ముండును ♦ సాళ్వుండు నామాట, నౌదలఁ దాల్చెడు♦నట్టి వార
వచియించి భీష్ముని ♦ వానితమ్మునకు నిన్, బెండ్లి సేయింతునో ♦ పేర్మి మీఱ
సాళ్వుండు నీమీఁదఁ ♦ జాలఁ బ్రేముడి చేసి, చేకొనం జేయంగఁ ♦ జిత్త మగునొ
చెప్పుము నాపుడు ♦ నప్పడంతుక యనుఁ, బోరి భీష్ముఁడు గొని♦పోవుదాన

ఆ. సాళ్వుఁ డొల్లఁ డయ్యె ♦ శంకించి నామీఁద, వానిమాట యింక ♦ వల దతండు
నన్నుఁ గైకొనఁడు ♦ నా కిచ్చయును లేదు, దీనిమూలమాన♦దీసుతుండ. 270

చ. §వ్యసనము తెచ్చిపెట్టె యిటు ♦ వందురఁ జేసినవాని నేసి నా
మనమునలాడుచిత్తమును ♦ ముందటిచందము నొందఁ జేసి యి
క్కనమునఁ దీర్చి ప్రోవఁగదె ♦ కారుణికాగ్రణి నావుడున్ గృపా
వసితుఁడు రాముఁ డి ట్లనియె ♦ రాజముఖిం గని గారవించుచున్. 271

సీ. గాంగేయు నొప్పింపఁ♦గాఁ దలంచెదఁ గాని, నొప్పించుటకు మునం ♦ బొప్ప కుండె
నాతలం పెద మాను ♦ మతివ నే బ్రహ్మవే,త్తలనిమిత్తమ కాని ♦ ధనువు ముట్ట

† బెంగ=వ్యథ; ఇట్లు గోదావరిమండలమున వ్యవహరింతురు.

§ వ్యసనము= కోపమునఁ గలుగుచిఱుచిఱు; కసమస = తొట్రుపాటు.

నని యుంటి నీకోప • మున కైనవానిచే, నసుగుల కెఱఁగింతు • నుదుగు ముదిద
యని బతిమాలినఁ • విన కంబ భీష్ముని, బోకార్చుటే నాకు • ముఖ్య మనియె.

తే. నవుడు ఋషి యొక్కఁ డి ట్లను • నార్య! శరణుఁ
బడసి దీనిని బ్రోచుట • భావ్య మయ్యెఁ
బెనఁగఁ బిల్చిన భీష్ముఁడు • విని జితోస్మి
యనును గాని నీతోఁ బోర • మనఁ డిదంబు. 273

వ. దీనం జేసి దీని కార్యంబు దీర్చినవాఁడవును బ్రహ్మవిద్వేషులం బరిమార్చినవాఁడవును శరణాగతులం బ్రోచినవాఁడవు నై ప్రతిష్ఠం గాంతు వనిన విని భార్గవుండు తనపూర్వప్రతిజ్ఞం దలంచుకొని నీచెప్పినట్ల చేయుదు సామంబునన కార్యంబు సాధింతు నట్లు గాకున్న ఖడ్గంబునన వానిం దీర్చివుత్తు నని నిశ్చయించి మఱునాఁ డరుణోదయంబునఁ గాల్యకరణీయంబులం దీర్చి సకలమునిజనపరివృతుండై కాశిరాజకన్యం దోడ్కొని సరస్వతీతీరసముల్లసితం బైనకురుక్షేత్రంబునకుం జని యట రెండుదినంబు లుండి మూఁడవనాఁడు తనరాక నా కెఱింగించి పుచ్చె నేను ఋత్విక్పురోహితసహితుండ నై పూజాద్రవ్యసంగ్రహంబునం జని మునిజనాగ్రగణ్యు నమ్మహామహుం గని నమస్కరించి పూజించి సేవించినం బ్రతిగ్రహించి యతండు నన్నుం గాంచి యిట్లనియె.

—◆◆ భార్గవరాముఁడు భీష్మం బిలిచి మందలించుట. ◆◆—

ఉ. ఏమి దలంచి రాజసుత • నీ యమ నెచ్చిటి తెచ్చి వెండియున్
దామసవృత్తిఁ ద్రోచితివి • దాన గ్రహింపఁడు సాళ్వభూవిభుం
డీమె భవన్నిమిత్తమున • ని ట్లవమానము నొంద నయ్యె నీ
కేమియుఁ జేయు టొప్పునె గ్ర • హింపుము దీనిని నామపంపునన్. 274

తే. అనుడు నే నిట్టు లంటి నో • యనఘమూర్తి, నాకు స్వామికిఁ గూర్తు నన్నెఁ గానఁ • జాన దీని విడిచిపుచ్చితి వెండియుఁ • బట్టఁ గాదు, దుష్కృతముఁ జేయఁ దలఁప శా • స్త్రమునఁ జేసి.

సీ. [illegible] • [illegible]ికి నిట్లు
నాచెప్పి[illegible]ట్లు • [illegible] వేనియును [illegible], [illegible] చంపుదు [illegible]గ
దాని కల్గక నేను • దండపరిణామము, చేసి శిష్యున కల్క • చేయ నగునె
నీయనుగ్రహమున • నేర్చితి వివిధాస్త్ర, శస్త్రముల్ నాతోడి • సమర మేల

తే. యనుచుఁ బ్రార్థించినను గోప • మాఁగికొనక, దేశికుం డను గురుఁ డని • తెలిసికొంటి
వేని నామాట విన కుందు • వే కుమార, వినుము వినకున్న నుఱుగ నీ • దునుమకుండ.

చ. అనవుడు నేను ని ట్లనుచు • నాడితి నోడ వి ప్రేల నిన్ను నా
మనమున దేశికుం డనుచు • మానని భక్తి భజించుచుంటుటల్

వినతి యొనర్చి పేర్చి యిటు ♦ వేఁడితిఁ గాని పరానురక్తనై
పొనరినపాత్రిఁ బ్రోవు మనఁ♦బోవుట ధర్మమె సాధుకర్మమే. 277

క. వెలిచవ్వులఁ దగులునఁగువన్, గలవానిగృహంబు పాము ♦ కాఁపుర ముండం
గలిగినగృహంబుపోలెం, గలఁగింపదె యెట్టివారి♦ఘనచిత్తంబున్. 278

క. ఇది ధర్మ మనుచు నెవ్వరు, మది నొడఁబడి పలుకఁ గలరు ♦ మఘవంతుఁడు దా
నిదె వచ్చి వెఱవు గఱపిన, వదలను నే ధర్మ మిచ్చ ♦ వర్తింపు మిఁకన్. 279

క.‡ అవలేపదోషదూషితుఁ, డవుచుం గార్యాకార్య ♦ మెఱుఁగక లోకో
త్పథమగుపథమునఁ బోవం, దవులని గురు నైన విడువ ♦ ధర్మం బనరే. 280

సీ. గురుఁడ వీ వని నిన్నుఁ ♦ గొలిచి ప్రార్థించిన, గురువృత్తి నరయవు ♦ ఖరుఁడ వగుచుఁ
బోరాడెద నటంచు ♦ సారె కాడిన మాత్ర, నెఱచు వాఁడను గాను ♦ వెఱ్ఱి నగుచుఁ
గురుఁడు బ్రాహ్మణుఁ డని ♦ కొంత చూచితిఁ గాని, కత్తిఁ గట్టినవాని ♦ నత్తివచ్చి
క్షత్రియునిం బోలెఁ ♦ జంపవచ్చును దాన, నఘము రా దని శాస్త్ర ♦ మలరు చుండుఁ
తే. క్షత్రియుఁడ నైననా కిప్డు ♦ క్షాత్త్రధర్మ
మును విడువ హాని దగు శ్రేయ♦ములును దాని
వలనఁ బొందఁ గలుగుఁ గానఁ ♦ గలన నిన్ను
గెలువ నుంటిని నాలావు ♦ దెలియఁ జూపి. 281

వ. ఇక్కురుక్షేత్రంబు సంగ్రామోచితస్థానంబు గావున నిచ్చట యుద్ధసన్నద్ధుండ వగుము
నీ విందు నాశితశరశతార్దితుండవై ప్రాణంబులు విడిచి యుత్తమలోకంబులం బొం
దఁగలవు తొల్లి నీ వెల్లరాజులం జంపి తద్రుధిరంబున నిటఁ బితృతర్పణంబు గావిం
చితి నేను నిట నిన్నుఁ జంపి నీరుధిరంబున నీచేఁ జచ్చినరాజుల కెల్లం దర్పణంబు
గావించెదం గట్టాయితంబు గ మ్మని మఱియును. 282

ఉ.† భీష్ముఁడు గాని భీష్మనను♦విక్రముఁ డొక్కఁడు గాని లేనిచో
గ్రీష్మముపోలె మండిపడి ♦ కించుల నొంచితి నంచు గర్వివై
యూష్మము నూర్పు నం గలుగ ♦ [illegible]
భీష్ముఁడు నేఁడు నీడయిఁ♦బీఁచ మడంపక రిత్తవోవునే. 283

వ. అనిన నవ్వుచు నవ్వరదుం డి ట్లనియె. 284

మ. జగ రా బాహుబలాఢ్య నన్ను నెదురన్ ♦ భావింతువే న ట్లగుం
బలదర్పంబులు నూపు మే నని యొనర్పం బూని యున్నాఁడ ని

‡ అవలేపము = గర్వము; † ఊష్మము ఉష్మ, ఊపిరియని లక్షణార్థము;

త్రిలవందుఁడ నిశితాస్త్రదీయశరవి♦ద్ధం బైననీమేను రాఁ
బులుఁగుల్ మెక్కఁగఁ జూచి జాహ్నవి కడుం ♦ బొక్కు౯ సుతప్రేమమై. 285

క. *ఉబలాటం బగునేని, ప్రద బిత్తాన రథాదిసర్వ♦పరికరములతో
సొబగుఁడవై ర మ్మనికిం, గబళించెద నొక్కపెట్ట ♦ కసిమసఁగి నినున్. 286

భీష్ముఁడు గురువాక్యము నిరాకరించి యుద్ధసన్నద్ధుఁ డగుట.

వ. అని పలికిన నట్లగుంగావుత మని వానిపాదంబులకుఁ బ్రణమిల్లి కరిపురంబునకుం జని యది యెల్ల దెల్లంబుగా సత్యవతికిం దెలియ విన్నవించి కృతస్వస్త్యయనుండ నై బ్రాహ్మణుల నారాధించి శ్వేతమాల్యాంబరంబులు ధరించి కవచంబు దొడిగి ధనుర్బాణతూణీరపాణి నై సర్వోపకరణసమన్వితం బగుదివ్యరథం బధిష్ఠించి ఛత్ర చామరంబులు వెలుంగ సారథిద్వితీయుండ నై కురుక్షేత్రంబుఁ దఱియం జొచ్చి శంఖంబు పూరించుటయు నంతరిక్షంబున నింద్రాదిబృందారకబృందంబులు దుందుభి ధ్వానంబు సేయుచుఁ బుష్పవర్షంబు గురియుచుం జూచుచుండె రాసమయంబున నాతల్లి యగుభాగీరథీదేవి భామినీరూపంబునం బొడగట్టి తన్నెఱింగించి నాసమరసన్నాహప్రకార మంతయు నెఱింగి యి ట్లనియె. 287

ఉ. ఉడుగుము తండ్రి! లోకవిది♦తోన్నతవిక్రముఁ డైనవానితోఁ
దొడరెడుబుద్ధి వీఁడు మును ♦ దోర్బల మేర్పడ నెల్లరాజులం
గడిమి జయించె నీగురుఁడు ♦ గావునఁ జెప్పితిఁ జెప్పి వీని కే
ర్పడ నని మాన్పనావునను ♦ బల్కితి నే నట మ్రొక్కి తల్లికిన్. 288

తే. గురు వెఱుఁగఁదు నిత్తఁడు నేఁ ♦ గూడ ననుచు, వెడల నడిచినకన్నియ ♦ వేఁడ దానిఁ
బూనికొని వచ్చె నే మును ♦ వానిఁ దొడరఁ, దలఁప నిది క్షత్రధర్మము ♦ తల్లి! వినవె.

వ. అనిన నద్దేవి భార్గవరామునికడకుం జని. 290

తే. భార్గవా! నీకు శిష్యుఁడు ♦ భరతవంశ,భూషణం బైన భీష్ముఁడు ♦ పుత్త్రినముఁడు
వానితో నీనుగొని పోర ♦ నౌన నీకు, నైఁపు మిద నాదువం పని ♦ సమ్మతించి. 291

వ. అని ప్రార్థించినం బరశురాముండు గాదని ప్రత్యాఖ్యానంబు సేయుటయు౯ గంగాదేవి పుత్త్రస్నేహంబునం జేసి వెండియు నాకడకు వచ్చి నీవైనం బోరు మాని పొమ్మనిన సమ్మతింపనిన న్నేనియు ననం బాలక జాలిం బడి యున్నేచ్చం జనియె నప్పుడే నా రామదేవునిసవిధంబునకుం జని రథావతరణంబు చేసి నమస్కరించి యి ట్లని విన్నవించితి నాకర్ణింపుము. 293

* ఉబలాటము = అభిలాషము; సొబగుఁడు = చక్కనివాఁడు. కసిమసఁగి = విజృంభించి లేక ఖండించి

ఉ. దేవ మహానుభావ విను • దీయుక వచ్చితి నిన్ను మార్కొనన్
దేవర భూమిపై నిలువ • నేను రథస్థుఁడ నై రణంబునన్
జేవ మెయిం బెనంగుటకుఁ • జిత్తము నీయఁగ నుండెఁ గావునన్
న్నీవును బాణసంబుఁ దొడి • నిల్వు మనిన్ రథివై సమర్థతన్. 293

వ. అనిన నమ్మునివల్లభుం డల్లన నగి నాకిట్లనియె. 294

సీ. భీష్మ నాకు రథంబు • పృథ్వి రథ్యంబులు, వేదముల్ సారథి • విన్ను చూలి
కవచంబు గాయత్రి • యవుఁ జూవె యని విజృంభించె నంతటిలోన • విస్మయముగ
నాభార్గవుండు స•న్నాహ్యుఁ డై వచ్చె, మగుడ నొక్క రథమధ్య•మందు నిలిచి
బద్ధతూణీరుండు • బద్ధగోధాంగుళి, త్రాణుండుఁ గవచి యై • ధనువుఁ బూని
తే. నట్టిడై పొడకట్టె నా•కట్టిమురన, తత్ప్రభావములను నక్ర•తవ్రిఁబంచు
సాధ్య మై పూని సడపించు•నయ్యమందు, రమ్యు ర మ్మని పిల్చె భా•ర్గవుఁడు నన్ను.

వ. నేను నాదిత్యునిచందంబునం బొలుపొందు నమ్మునిముఖ్యుం గని వినయవినమితోత్త
మాంగుండ నై ధనుర్బాణంబులు విడిచి బాణపాతప్రమాణంబునన తేరు డిగ్గి
కాల్నడతో నాతనిసన్నిధికిం జని పాదాభివందనంబు గావించి. 296

క. లొచ్చయినఁ గాని నాకున్, హెచ్చయినం గాని గురుఁడ • ఏ వని నీతో
నిచ్చమెయిఁ బెనఁగ వచ్చితి, నిచ్చల మగుడయము గలుగు•నటు లను మీవే. 297

వ. అనిన రాముం డి ట్లనియె. 298

శా. శ్రేయస్కాముల కెల్ల నెల్లను ధరిత్రిన్ రాజధర్మంబు గా
దే యుద్ధం బిటు డిట్టిఁ దంము నిడఁ జింతింపంగ రా దెన్న మే
లే యయ్యుం జెబు నీమరాక యిటు గా•దేనిన్ శపింతు న్నినున్
నాయిద్ధాస్త్రములన్ జయించుటకు నున్నా డన్ రయం బేర్పడన్. 299

వ. కావున నీవు జయంబు గలుగ నాశీర్వాదంబు దలంప నీవు ధైర్యంబునం బొంది
నాతో యుద్ధంబు సేయుము రమ్మనిన నే నాతనికి నమస్కరించి చని రథం బెక్కి వచ్చి
శంఖధ్మానంబు గావించి గుణంబు సారించుటయు నాగ్రహంబున నమ్మహాత్ముండును.

భీష్మపరశురాముల మహాయుద్ధము.

చ. అటువడి శాతనారసము • లంతటిలో మతి తోమ్మిదమ్ములున్
పటులఁగఁ బూని యేసె నవి • నన్నును నారథ్యసూతులన్
గుఱి తిడ రానచట్టముఁ • గొందల మందఁగఁ జేయఁ గ్రమ్మనన్
వెఱవక నేను విప్రులకు • పేల్పులకున్ నతి చేసె యంతటన్. 301

తే. నూరులు న్వేలుఁ గడువాఁడి నారసములు, నాఁటఁ గూరిచి జానుగుల్ఫ చేరికొనను
నట్లు భూతలంబున నడచి తిగిచి, యేసితిని రాము గుఱిచేసి వాఁడి మిగుల. 802

తే. ఏసి నాదుధనుర్విద్య మెచ్చఁడు చూచు, మనుచు నొండొకభల్లంబు నతనిమీఁదఁ
దిగిచి యేసితి నది వానిఁ దెగనువ్రేయ, చిత్రపటము పోలఁగాఁ జేసెఁ జేతివిల్లు.

ఉ. నెత్తురు గ్రక్కుకొంచును మునివరాంగబహిర్గతాస్త్రదీ
ప్తోత్తమమార్గణంబు లవి యుద్ధతిఁ జూపెను వృష్టికాలమం
దుత్తరుఁ డారయం దగ మహోన్నతధాతుసమాసంభృతం
బౌ త్తపలాశభూరుహసమానము మేరుమహీధరం బనన్. 804

వ. అంత నప్పరశురామదేవుండు. 805

ఉ.‡క్రోధసమన్వితుం డగుచుఁ గొండొక గాక సముత్థితాత్రిప
క్ష్వాధనుకారణం బయిన కార్ముకమున్ మఱియొక్కటిం దొడి సూ
క్ష్మాధుతశబ్దమార్గసము వీఁకఁ జేయుచు నేసి నాపయిన్
బాధ పడంగఁ బోఁగనిఁ బుంఖితమార్గణకోటు లెంతయున్. 806

తే. నేను వాని కన్నింటికి నన్నింటి నేసి, నడుమ వారించి క్రూరంపు నారసములఁ
బూనిపి మే నుచ్చిపోఁ జేయ మునివరుండు, నమ్మహీపతి వడిఁ దన్నుదయ నెమ్మనంబు.

క.|సాగసినవానిం గని నే, నగడున నైనట్టి దగుచు నక్కటికముగా
దగుకే తాఁ బ్రతిం బిట్టుల, నెఱి గురువ్రల నైనఁ దుఱింపఁ దిప్పరుం గట్టా. 808

వ. అని నన్ను నేన గర్హించుకొనుచు శరప్రయోగోపసంహారంబు గావించితి నంతఁ
గొంతవడికి §గభస్తిమాలి యస్తంగతుం డగుటయు నాలో నామునీంద్రుండు సేవ
దేరి పోరు మాని కాల్యకరణీయంబులం గావింపం జనియె నేను నట్ల కావించి
నూతనసీతగొల్యుండనై హితులకును శల్యాపనయాద్యుపచారంబులు సేయించి
యథోచితక్రమంబున నారాత్రిం బుచ్చి మఱునాఁ డరుణోదయంబున సన్నాహ
సన్నద్ధుండనై యుద్ధంబునకు సంసిద్ధుండనై యున్న నన్నుం గని భార్గవుండు నగ్ర
శపరిచారంబునం బోలికిం గట్టాయితం బై విచ్చలవిడిగ్ల వెచ్చని చిచ్చఱపిడుగై
వచ్చి మార్కొనియె నేనునుం దొంటియట్ల రథావతరణంబు గావించి నమస్కరించి
తదనుజ్ఞం గాంచి. 809

చ. మగిడి సుహారథంబున సమంచితవిగ్రహ మొప్ప నుండి కే
లుగ శరముల్ శరాసనము దోర్బల మేర్పడ నట్లు గొంచు నెం

‡ క్ష్వాథము = బాధ ॥ అగడు = నిందః § గభస్తిమాలి – సూర్యుఁడు.

చఁగ శరవర్షముల్ గురిసి ♦ సంయమిచంద్రుని ముంచి నొంచుచుం
దగిలి యతండు వానిఁ దన ♦ దండకుఁ జేరఁగనీక పోరుచున్. 310

సీ. చండకాండంబుల ♦ నొండొండఁ బరఁగించి, నొంచె న న్నంత నే ♦ నును గడంగి
శతసహస్రములు ని ♦ శితభల్లములఁ బూని, యేసి వారించితి ♦ నివియు నవియు
నంతరాళంబున ♦ నంతరం బింతయుఁ, గన రానియ ట్లయి ♦ కసిమసంగి
భూరిసంరావంబుఁ ♦ బుట్టించి రెట్టించె, సర్వభూతములకు ♦ సాధ్వసముగ
తే. నంత దివ్యాస్త్రముల రాముఁ ♦ డడరి నన్నుఁ
గొట్టఁ దొడఁగె నే మారొ్కని ♦ క్రూరమూరు
తాస్త్ర మరివ్రాసి యేసితి ♦ నతఁడు దాని
గుహ్యకాస్త్రపాతంబునఁ ♦ గుదియఁ జేసె 311

మ. అనుమంత్రించి సమంత్రకంబుగను నే ♦ నాగ్నేయబాణంబు నా
తనిపై వైచితి నంత నాతఁడు మహా ♦ దర్పంబునన్ వారుణం
బను నస్త్రంబు నిగిడ్చి వహ్ని వడిఁ జ ♦ ల్లార్చెన్ నిమేషంబునన్
నను నొప్పించె వియచ్చరుల్ వొగడఁగా ♦ నానాస్త్రయోగంబునన్. 312

క. ఏనును దివ్యాస్త్రంబుల, మానివరుం జేయునస్త్ర ♦ మండలి యెల్లన్
బో నేయుచుండులో నా, గూనఘనుఁడు దాపలించి ♦ మాత్సర్యమునన్. 313

ఆ. దొడ్డవాతియమ్ముఁ ♦ దొడిగి నావక్షము,నందుఁ బడఁగ నేసె ♦ నంత నేను
సొమ్మసిల్లి పడితి ♦ సూతుఁడు నా తేరు, తొలఁగఁ దోలె ననికి ♦ వెలిగ నపుడు 314

ఉ. అప్పుడు నన్నుఁ గాంచి జమ ♦ దగ్నిసుతానుచరుల్ మునీశ్వరుల్
విప్పినమోములన్ ముదము ♦ వెంచి నుతించిరి రామదేవునిం
జెప్పెడి దేమి కాశిసుత ♦ చేసినచెయ్వుల నంతలోన నే
జెప్పితి సారథిం బరవి ♦ శీఘ్ర దపించితి యుద్ధభూమికిన్. 315

వ. అంత. 316

చ. ‡తొలకరివాన పడ్డయటు ♦ దొడ్డశరంబుల నారిఁ గూర్చి రా
ములమోయి గాఁడ నేయుటయు ♦ మోఁడికిఁ దక్క క బాడబుండు పెం
జలమున నవ్వమో మెసఁగ ♦ శాతశిలీముఖకోటిఁ గై వడిన్
గలిగి నిమేషమాత్ర గడి ♦ ఖండలు నేసె మరీయబాణముల్. 317

తే. ఒంటికి న్మాఁకుతూపుల ♦ కంట యుగచు,నేసి యార్చినఁ దజ్జను ♦ లెల్లఁ బొంగి
రపుడు నేఁ గాలసమ్ముఁ ♦ మై యొక్క,వాఁడి వాలమ్ము గైకొని ♦ వైచుటయును.

‡ మోఁడి = బింకము.

చ. ‡ అది భృగురాముపక్షము న◆యెడ వడిం బడి యుచ్చిపోవుడున్
గదనము సేయ శక్తి సెడఁ ◆ గన్గొనుచుండ నతండు మూర్ఛయున్
గదుర రథంబునుండి పడెఁ ◆ గాశ్యపిపై డిగియుండి క్రిందికిన్
గుడు రతి పడ్డ భాస్కరున◆కుం బురుడై జగ మెల్ల దద్దఱిన్. 319

శా. హాహాకార మొనంగ నంబరము మున్నీం◆ద్రాసురుల్ భయభ్రాంతి సం
దేహం బింతయు లేక పాఱి రవుడేఁ ◆ దేరిగి వేగంబునన్
దేహజ్ఞానము లేనివానికడకుం ◆ దీనుండనై పోయి స
న్నాహంబుం గొని సేద దేర్చితి నొగి ◆ న్స్నానోపచారంబులన్. 320

ఆ. దాన మూర్ఛ దేఱి ◆ మానినవర్యుఁడు భీష్మ!, నిలువు మెంచఁ బోవఁ◆గలవు నీవు
హతుఁడ వైతి ననుచు ◆ నరద మెక్కి మునోస్త్ర,దిగిచి యేసె నొక్క◆దివ్యశరము.

క. పిడుగున కెత్తుకునయ్యది, వడి వచ్చి మదీయసవ్య◆పార్శ్వమునందుం
బడినంత మూర్ఛ మునుఁగితిఁ, బడి రథకూబరమునందుఁ ◆ బ్రజ్ఞ చెడంగన్. 322

క. ఆలో వాలమ్ముల నా, కాలాంతకతుల్యుఁ డేయుచు ◆ కరలాఘవ ము
ద్వేల మయి క్రాల నాతేజీలం దునుమాడి నన్నుఁ ◆ జేష్టపడఁ జేసెన్. 323

ఆ. తెలిసి నేను వడిగ ◆ దివ్యశరంబులు, లాఘవంబు మెఱయ ◆ లాగి విడిచి
నాఁడ నప్పు డుభయ◆నారాచపంక్తులు, గగనభాగ మెల్లఁ ◆ గప్పికొనియె. 324

ఉ. ఒండొరులఁ దంటి ఘాతమున ◆ నుద్భవమైన మహాగ్ని కీర్ణమై
మండుచుఁ గుప్పతిప్పలయి ◆ మాటికిఁ గూలెను మారుతోద్ధు ము
ద్దండలయానలం బనఁగఁ ◆ దాఁకిన చేరిన భస్మభూతమై
కొండలపింఛులట్లు గనుఁ◆గోఁ దగె నా పటురాఁగణంబునన్. 325

వ. అంతం బో కష్పరశురామదేవుండు చేసినమెయి నాపైఁ గరలాఘవచాతుర్యంబు మెఱయ శతసహస్రాయుతప్రయుతార్బుదన్యర్బుదఖర్వనిఖర్వాసంఖ్యాకంబు లైనది వ్యశిలీముఖంబులు ప్రయోగించిన నేను వానినన్నింటి నన్ని మాత్రేసి వారించితి నంత సంధ్యాసమయంబు నగుటయుం దొలఁగియట్లు మే మిద్దఱ మాలంబు చాలించి నిత్యకర్మానుష్ఠానంబుఁ బాలించి రేపాటి పాడిమెయిం గూడి పురల సంకులసమరంబు గావించుచుంటిమి మానవమయుంబునఁ బరశురామదేవుండు. 326

శా. దివ్యాస్త్రంబు లనేకముల్ పఱపితిన్ ◆ దీపించునీక్షిప్ర నే
భవ్యాస్త్రంబును నొంప జాలనిదయై ◆ వహ్నిత్యనాకింక గ

‡ దద్దఱి = దద్దఱిల్లు.

ర్తవ్య మ్మెదియుఁ దోఁప దయ్యె ననుచుఁ • దర్కించి తర్కించి క్రో
ధవ్యాలోలవిశాలనేత్రుఁ డగుచుఁ • ధైర్యం బవార్యంబుగన్. 327

తే. కాలదండమువలె మండి • ఘనతరోల్క, లొల్కుచుండెడునట్టిశక్తి • నూని వైచె
నన్ను గుఱి చేసి నేనును • నడుమ దాని, మూఁడు తునియలు చేసితి • వాఁడికోల. 328

చ. అలిగి మహీసురుం డపుడు సంహరణాకృతి నీరజాక్షి వెచ్చ నూర్చుచున్
బ్రళయమునందుఁ బ్రజ్వరిలు • భాస్కరమూర్తులు నాఁ దలిర్చుశ
క్తులఁ బదిరెంటిని న్విడిచెఁ • గో యని యార్చుచుఁ జేర్చి నాపయిన్
వెలుఁగుచు వచ్చువానిఁ గని • నేను జలింపనిమానసంబునన్. 329

తే. పదిరెండు నారసమ్ములఁ, బడిలంబుగఁ దిగిచి వైచి • భార్గవశక్తుల్
పదిరెంటు తుండెములై పడ, ముదమున నొనరించినాఁడ • ముసు లగ్గింపన్. 330

సీ. అవియు నష్టము పోవ • నలిగి భార్గవుఁ డంత, మఱియొన్ని శక్తులఁ • బఱపఁ బురల
నేను ఖడ్గంబున • వాని నుక్కడఁగించి, వాఁడికోలల వాని • వారువములు
రథసారథుల దెగ్గ • రయమున నేయుచు, నతఁడు వారించి ది • వ్యాస్త్ర మొకఁడు
సంధించి వైచెఁ గ్రో • ధాంధుఁడై యది సహ, స్రముఖంబుల న్వచ్చి • నరభసమున

తే. నన్ను నాకేరు సూతుని • నాహయముల, ముసుఁగు వెట్టిన నట్టన • మొనసి నేను
శిఖిపర్వమున నార్పి • శైన డంచి, నించితిని రాముమై • శరవితతము లపుడు. 331

క. క్షతదేహులమై రామ, క్షితినురుఁడును నేను గవిసి • చేసితిమి మహో
న్నతసమర మంత నస్తం, గతుఁ డయ్యెన్ ధరణి శాంతి • గైకొని మేఁకన్. 332

వ. అయ్యవసరంబున. 333

ఉ. భార్గవరాముఁ డుగ్రుఁ డయి • బాహుబలంబున మీఱి వారిభృ
ద్దర్గము చొప్పునన్ విశిఖ • వర్షము నాపయిఁ బర్వఁ జేయుచున్
మార్గితమార్గణంబునను • మాతలి కై తగువాడు సారథిన్
స్వర్గపురాంగణంబునకుఁ బ్రశస్తికి నక్కఁగఁ జేసె నీసునన్. 334

తే. అట్లు సూతుఁడు దెగ్గిన • వ్యసనమునను, మునిఁగియుండిన నామీఁద • మునివరుండు
మృత్యుసన్నిభ మగునొక్క • ములుకుఁ గుటిస్మ, లాగి వైచె భుజాంతర • లక్ష్యముగను.

ఉ. ‡చిన్నగ నెత్తువచ్చె ఘనశ • జిహ్మగ మయ్యది నెత్తి త్రావుచున్
నచ్చెలివోలె నన్నుఁ గొని • నేలను వ్రాలెను గూలియున్ననన్
వచ్చినకాఁ దలంచి మునిసంఘముతో భృగురాముఁ డెంతయో
మెచ్చుగ నార్చెఁ గౌరవులు • ప్రేక్షకులై దిగులొంది కుందఁగన్. 336

‡ కౌరవులు = హస్తిపురము నుండి వారియుద్ధము చూడవచ్చినవారు.

వ. అయ్యవసరంబున సూర్యాగ్నిసదృశప్రకాశు లగు నెనమండ్రు బ్రాహ్మణోత్తములు నాకట్టెదుటం బొడకట్టి చుట్టంబులవలె నన్నుం దమచేతులం బట్టుకొని శిశిరోపచారంబులం జేసి స్వస్తివాచనంబులుం గావించి సేదదేర్చి రథంబుపైఁ బెట్టి చని రేనును గన్ను విచ్చి చూచునంత నాయంత వారువంబుల పగ్గంబులు పట్టి సారథ్యంబు సేయుచు తల్లి గంగాదేవి నాకుఁ గన్పించె బిమ్మట యేను నామె పాదంబుల కెఱఁగి ప్రాంజలినై యున్న నన్నామె గౌఁగిలించి యాశీర్వాదంబు గావించె నంత నేను సారథికృత్యంబు నిర్వర్తించుచుం బోరు సలిపితిని. 837

శా. క్రూరాస్త్రంబు లొకట దుచ్చి పోవ నుర మొత్తించి చాపంబులన్
ధీరస్వాంతత రాముఁ డేవురిపయిన్ దీపింపఁగా నేసినన్
వీరాగ్రేసరుఁ డాతఁ డా శరములన్ వ్రీలంగ నై వక్షము
దూరన్ నెత్తురు మోఁకరిల్లి పడియెన్ దోర్దర్పముం దప్పఁగన్. 838

ఉ. నెత్తుట నత్తమిల్లి ధర నింబడి తీవ్రగతి సూర్యభ ముగ్గు నెన్
నెత్తురువాన లుగ్గులుసు ♦ నేలపయిం బడి జారువాతముల్
మొత్తెఁ గలంగఁ వాహ్నినులు ♦ భూమియు గాత్రములు స్వవశంకె ను
వ్వెత్తుగ మిన్ను మెత్తములు ♦ వేకము లత్తఱిఁ దోఁచె మొత్తము. 839

ఆ. అంత భార్గవుండు ♦ కొంతతడిలోఁ దేఱి, తఱిమి పఱపు కలుషుఁడయు కాల
వహ్నిసదృశశరము ♦ నణఁచి బూని నాపయిఁ, బడియె నొక్కపెట్ట ♦ మఱియుఁ జేయు.

వ. అంతలో దినాంతం బగుటయు మే మాలంబు చాలించితి మిట్లు ప్రతిదినంబును బగళ్లు జాగించి రేలు జాలించుచు నాలంబు సేయుచుండ నంతటితో నిరువదిమూఁడు దినంబు లతిక్రమించె నే నా రాత్రి నిశ్శల్యుండనై శయ్యపై శిరంబునం దుండి దేవ భూదేవపితృదేవవర్గంబుల నమస్కరించి ప్రణామపూర్వకారాధనంబులఁ గావించి. 841

సీ. అలయు నాకు రామునకు ♦ నాఱుపదియు ఘోరమహాస్త్రము
నాయుల పెక్కు సెల్లె నొగి ♦ నా కవని గెలువంగఁ జేయుటుఁ
జాలదు చాలఁ జేయుటకుఁ ♦ జాలిత లేని నమూనాబూర యో
వేలుపులార దర్శనము ♦ వేడ్క నొసంగ ననుగ్రహింపరే. 842

వ. అని ప్రార్థించుచు శరవిక్షతుండ నగుటం జేసి దక్షిణపార్శ్వంబునం బండుకొని నిద్రించిన ప్రభాతసమయంబునం బగలు నన్నుద్ధరించిన బ్రాహ్మణోత్తము లెనమండ్రును సాక్షాత్కరించి. 843

ఉ. వెఱవంగ నేల ని న్గెలువ • వేఁడును లేఁడు భృగూద్వహుండు నీ
నెఱవడి కోడు నే మనఁగ • నీ వనఁగా నొకరూపువారమే
మఱితుమె నీదురక్షణము • మానక సేయుచు నుందు మంచు లో
నెఱుఁగుము శంక దక్కు మిఁక • నేటికి మాటలు పెక్కు లాడఁగన్. 844

మ. ఇది సమ్మోహననామశాస్త్ర మొకరుం • డెవ్వాఁ డెఱుంగండు న
మ్మది నూహింపుము తొల్లి నీ వెఱుఁగు దో • త్స్మానాథ నీ కిప్పు డి
య్యది మే ల్గూర్చుచునుండు రాముఁ డెగ నే • యం జాల డైనన్ సమి
త్పదమందున్ శయనింపఁ జేయు జయ మం • ద్దాన న్నినుం జేరెడున్. 845

తే. నిద్రకుం బెద్దనిద్రకు • మాదిరి యనుచుఁ, దలఁతు మీ విద్ది గాని రే • పు కలని కేఁగి
వాని నోనేయుము ప్రసుప్తుఁ • డైనయప్పుడీవ వానిఁ బ్రబోధింపు • మిది జయంబు.

వ. అని ప్రబోధించి ప్రాజాపత్యం బైనప్రస్వాపాస్త్రంబు ప్రయోగోపసంహారపూర్వకముగాఁ బ్రసాదించి యించుకలో నంతర్హితు లైన నంత నిశాంతంబున మేలుకాంచి స్వప్నప్రకారంబునకు సంతసించుచుఁ గాల్యకరణీయంబులఁ గావించి తన్మంత్రస్వరూపంబు స్మరియించుచు మించినవేడ్క రథం బధిష్ఠించి సంగ్రామరంగంబునకుం జని సర్వభూతభయంకరంబుగా నత్యద్భుతయుద్ధంబు గావించుచు నుంటి నంత. 847

సన్నద్ధుం డయి వచ్చి భార్గవుఁడు దో • స్సారంబు తోరంబుగా
నన్ను న్మార్కొని మత్సరంబున మహా • నారాచకో ట్లేయుచున్
విన్నంబోవఁగఁ జేసె నీసు గదురన్ • నే నెల్ల వారించి ని
త్యోన్నత్యంబునఁ జేసి యేసితిని శా • తాస్త్రంబులున్ శస్త్రముల్. 848

తే. పరమసంక్రుద్ధుఁ డై దానఁ బరశురాముఁ, డుద్ధతిం గాని కాలదం • డోపమ మగు
శక్తి విసరె నాజత్రుదే • శమునఁ బడఁగ, నపుడు రక్తసిక్తాంగుఁడ • నయ్యు నేను.

సీ. †క్రోధమూర్ఛితుఁడనై • క్రూరసర్పవిషోప, మం బగు నొక్కబా • ణంబు వాని
నిటలతటంబునఁ • బటుశక్తి నాటిన, నాఁటన శృంగాద్రి • నా నతండు
తనరి ఘోరశరం బు • దగ్రత నాదువ, క్షస్స్థలంబునయందుఁ • గాఁడ నేసె
నే నెత్తుటం బ్రుంగి • నేలకు నొరగియుఁ, గొంతలోఁ దెప్పిఱి • ఘోరశక్తి

తే. తద్భుజాంతరమునయందుఁ • దాఁకి పిసుగు, మొత్తినట్లుగ వేసితి • మునివరుండు
తద్దయును విహ్వలుం డయి • దస్సటిల్లి, తేఱి యకృతవ్రణుఁడు సేద • దేర్చె దాన.

---

† నాటిన నాఁటన = నాటినప్పుడు.

శా. బ్రహ్మాస్త్రంబు ధరించి యాసుతుఁడు నాపై నేయుడున్ నేను నా
బ్రహ్మాస్త్రంబు ధరించి యేసితిఁ దదస్త్రద్వంద్వ మత్యుగ్రమై
జిహ్మత్వంబునఁ గాక తాఁకి కడిమిం జెల్వారె జ్వాలార్చులన్
బ్రహ్మాండంబు దహింపఁ జేయ నగు నాకారమ్ము నాఁ జెప్పనై. 351

మ. వడఁకెన్ భూమియు భూధ్రముల్, వెగడె దేవవ్రాత, ముష్ణాంశుఁడున్
బడలెన్, భూతము లెల్ల సగ్గడిలె, దిక్పాలుర్ భయభ్రాంతులై
రెడ, లోకంబు లెల్ల దీప్తియుత మయ్యెన్, బుట్టె దిగ్దాహ, మె
ల్లెడ హాహాకృతు లుప్పతిల్లె దళమై పేక్షింప మాకున్ గృతిన్. 352

క. అద నిది యని యప్పుడు నే, నెదఁ బ్రహ్మాస్త్ర మేయ నెంచెద లోనీ
యది కూడ దనుచు మనుచున్, బదరుచు నారదుఁడు వోలిచె నది నాన్రోలన్.

వ. అట్లు సాక్షాత్కరించి యతండు. 354

చ. వల దిటు మోహనాస్త్రమును వైచుట మానుము మానవేంద్ర వే
ల్పులు దివినుండి నిన్ను గనుఁ బుచ్చిరి పూనుము కన్ను లెత్తి వా
రలను దపస్వియున్ ఘనుఁడు బ్రాహ్మణుఁడున్ గురుఁ డిట్టివాఁ డహిం
డిలక యి నిమ్మహాత్ముఁ డను నీ వనయోగము సేయఁ గూడునే. 355

వ. అని నారదుండు చెప్పుచుండ నే నమ్మరంబునకుఁ జూచుటయు నెనమండ్రు విప్రు
లును నాకంటికిం బొడకట్టి నారదమునీంద్రుండు చెప్పినట్లు చేయుము మది సర్వలోక
శ్రేయస్కర మనిన నే నవ్విధంబున దాని నుపసంహరించి బ్రహ్మాస్త్రంబుఁ
బ్రదీపింపఁ జేసితి నది యెన కోలమిరెఁ బలచి పరశురాముం డాయవమానమున్యవర
వృత్తాంతరంగుండై యుండె నక్కడ జమదగ్నిప్రభృతు లగుపితృపితామహా
దులు వచ్చి యిట్లనిరి. 356

-నారదాదులు గురుశిష్యుల సమరం బుడిగించుట-

సీ. వత్స సాహస మిట్లు సలుపు భీష్మునితోడ, నపరం బొనర్పఁ బ్రాపు రాదు గంక
సుతిత్రియుం దగుట గంగాసుతునకు జెల్లు, క్షత్రియులకు నీకు జెల్ల దాత
జపతపస్స్వాధ్యాయసంపద్వంతులు విప్రధర్మంబు లై యుండు ధరణిసురులు
మును నిమిత్తాంతరమైన నేమి శస్త్ర మొప్పితి వారి దీనమైనది యెటియు

తే. దగదు నీ వింక నస్త్రశస్త్రములు విడిచి
వనములఁ దపముండుట యొప్పు శాంతమనసఁ దనరఁగ

స్వవరమాత్రులఁ గాదు వసువులలోన
నొక్కరుం డౌట నీ కెఱుకయుండు సూవె. 357

క. ఈయున వధియింపఁగ నా, కాయువశముఁ డింద్రపుత్రుఁ డై పాండుసుతుల
శ్రేయఃకాముండై విధి, బాయక యుదయించు నవలఁ బార్థుం డనఁగన్. 358

వ. అని క్రోధించిన భృగురాముండు సంగ్రామంబున మకచు ద్విప్పనినాప్రవతంబు తప్పం జనుట ధర్మంబు గాదు గాదయేని వాని మున్న మరల్పుం డంత నేనును మరలి పోవుచు నని ప్రత్యుత్తర మిచ్చిన ఋచీకప్రముఖు లగువారు నారదసహితులై నాకడకు వచ్చి. 359

చ. గురుపరుఁడుగా మహీసురుఁడు దంగునఁ గద భార్గవుఁ డీవు వీనితో
మర మొనరింపఁ బాడి యను [illegible] కురువర్య ద్విజావమాన మె
వ్వరికిని జేయరాని దను [illegible] వాక్య మెఱుంగవా [illegible] మేమునున్
గురువుల మాటఁ జెప్పితిమి [illegible] క్రోధము పిమ్మట గూడ దిట్లిఁకన్. 360

వ. అని చెప్పిన క్షత్రియుండ నైననాకు సమరపరాఙ్ముఖత్వంబు లోభకార్పణ్యభయార్థకారణంబులవలన నైనం దగదనియు ధర్మశాస్త్రంబు కర్తవ్యం బనియు విన్నవాఁడ నని ప్రతివచనం బిచ్చుచున్నంత నాతల్లి గంగాదేవియును వచ్చి గురునితో నింక రణం బుడుగు మనియె నేనును శరశరాసనాదులతో సమరసన్నాహంబు మానకున్నం గని వా [illegible] లరు [illegible] మునొద్దకుం జని విప్రహృదయంబు నవనీతం బనుమాట పాటించి పరాఙ్ముఖుండ వగుము మీరు [illegible] నుధ్యు లని చెప్పి యుట్టకేలకు సతనిచేయి వట్టి శస్త్రంబు [illegible] ట్టించి రంత నా కయ్యవసరంబున [illegible] వచ్చి వత్సా నీవు నీయస్త్రంబులు వట్టి గురుం డగు పరశురాము [illegible] మనుటయు నేను నావచనం బంగీకరించి చని గురుపాదంబు పట్టుటయు నతండును ప్రేమానుబంధబంధురంబుగా నన్నుఁ దిగిచి కౌఁగిలించుకొని వాత్సల్యంబున వత్సా యీధాత్రీతలంబున నిన్నుఁ బోలు క్షత్రియుం డొక్కండును లేఁడు నీయుద్ధనైపుణ్యంబునకే [illegible] సంతసించితి నని పితృపితామహాదులు వినుచుండఁ బలికి నా [illegible] నంబం బిలిచి నేను నా కోపింతకట్టు పట్టి నీకుఁ గాంచఁ జెనంగితిని గాని వీని [illegible] నింతయు నా [illegible] బలంబును నివి [illegible] వచ్చి [illegible] బలికి [illegible] కాశిరాజనం [illegible] గిరి [illegible] పైన [illegible] నేమి [illegible] తపంబు గావించి తన్మహాత్మ్యంబు పెం

త్రుని నీభీష్మునిం జంప నెంతు నని రోషపర్యాకులితలోచన యై లేచిపోయె నారదా దులు మమ్మామంత్రించి చని రంత భృగునందనుండును మునిజనపరివృతుండై నన్ను వీడ్కొలిపి మహేంద్రశైలేంద్రంబునకుం బోయె నేనును రథారూఢుండనై నగర ప్రవేశంబు గావించి సత్యవతి కాసర్వవృత్తాంతము నివేదించుటయు నామె మదీయ విజయం బభినందించియు నంబపోకిం దెలియం దగువారిం బుచ్చి దానివృత్తాంతం బరయుచుండె నేనును దండంబునం గొండలం బంపుచును నెల్లరాజుల జయించి ప్రఖ్యాతిం గాంచితి నంత నొక్కనాఁడు నాకడకు నారదపారాశరులు వచ్చిన వారితో నంబ నన్నుఁ జంపఁబూనుట నివేదించిన వారు పౌరుషంబునం జేసి దైవం బుఁ దీర్ప నెవ్వండును నేరండు నీ విషాదంబు విడు మని నాకు దాని తెఱం గెఱిం గించి రాశక్తింపుము. 361

అంబ దివ్యస్థలంబులు సేవించుట.

సీ. నాఁ డట్లు కాశీశనందిని నన్ను జం,పెదించుపూనికఁ జేసి • తెగువ నేగి యమునానదీపరిసరమున స్థాణువుపోలె, నయి గాలి మెసవుచు • నాఱునెలలు జలము లాహారించి • సంవత్సరము జీర్ణ,పర్ణముల్ భక్షించి • వత్సరమ్ము నవల నిరాహారి • యై కాలిబొట్టనఁ, బ్రేలితుదఁ నిల్చి • విస్మయముగఁ

తే. గొన్నియేండ్లు తపశ్చర్య • కొండ దుముగు, మనుచుఁ జుట్టాలు చెప్పిన • వినక యిట్లు వదియు రెండేండ్లు ఘోరతపంబుఁ జేసి,దాని వేఁడికిఁ గపియించె • ధరయు నభము

ఆ. అంత వత్స భూమికి • నరిగి యందలిపుణ్యతీర్థముల మునింగి • దివ్యతాప సాశ్రమంబులందు • సతికి సేవానక్తి, నిలిచెఁ గొన్నినాళ్లు • నిష్ఠఁ జేసి. 362

వ. మఱియు నయ్యంబ నందాశ్రమంబును నులూకాశ్రమంబును చ్యవనాశ్రమంబును బ్రహ్మస్థానంబును ప్రయాగక్షేత్రంబును దేవారణ్యంబులును భోగవతియును గౌశి కాశ్రమంబును మాండవ్యాశ్రమంబును దిలీపాశ్రమంబును రామహ్రదంబును పైల గర్గాశ్రమంబును లోకపుణ్యాస్పదంబగునోగిక్షేత్రములను సేవించుచు నొక్కనా డీతీర్థంబున నవగాహంబు సేయుచుండ నాతల్లి దానిం బిలిచి యిట్లనియె.

తే. తరుణి నీ వేల యిట్లు దుష్కరము లైన నియమములు సల్పఁ గడఁ లెదు • నిక్క మెఱుఁగఁ జెప్పు మనుటయుఁ జేమోడ్చు • చేసి వినతి వనిత యిట్లని చెప్పె నాజనని కపుడు. 363

మ. అవమానించెను నన్ను భీష్ముఁడు ఖలుండై వానికిం బోని హా ర్గవుఁ డోడెన్ దొరవారి నేల తడవన్ • గంభీరయుక్తిన మా

* పవ చల్లారదు నాకు వాఁడు మురసింపం గాక నేఁ గాఁక వా
నివినాగ్రహము యిట్లు దాపు నతపోనిష్ఠం బరిచరించెదన్. 366

తే. అనవుడుం గంగ నీతలం • పన వుపదమ, నీవు కుటిలవై యిట్లుంటి • గాపున వినుము.
మీాతనువు వీడి మనస్థ • వై తలిర్చి, క్రూరవది వయి పోయెద • ప్రూరక చెడి. 367

వ. అని శపించి చనుటయు నంబ యంతరంగంబునం దోకింత యుం దలంకక మతియుం
దీర్ఘలోభంబున వత్సదేశంబునం బరిభ్రమించుచుఁ దనతపఃప్రభావంబునం జేసి దేహా
ర్ధంబున నేత్రై ద్వితీయార్ధంబునఁ గన్యయు నయ్యె 368

క. కల దంబాది వర్షంబులఁ దశీకారున వానీ • పొదలంగ నక్రం
బులకుఁగా దావల మై కుబ్జలమై కుటిలపరివాహసమాతంబగు నదిన్. 369

వ. ఇట్లొప్పు యప్పుడంత యాప్పటికిం బోక వీఁకమెయిం బోయి మహాముకులనదుఁ
బున నతిక్రూరతపంబు గావించుచున్నంతఁ గొంతకాలంబునకు నంతకాంతకుఁడు
ప్రత్యక్షంబై వరంబు వేఁడు మని నచ్చేరియు దేవవ్రతునిం జంపఁగలుగునెర వను
గ్రహింపు మని ప్రార్థించి నద్దేవుఁ డట్లప్రంగాపుత మనుటయు నది మతియును.

సుగంధి. ఆడుదాన నెట్లు వాని • నాలమందుఁ గూల్పఁగాఁ
గూడియుండు దేవ నీవు • కూల్తు వంటి నీనుకుల్
పీడ కుండ నత్యము దు • నేర్చ నాకుఁ దద్విధం
బోడ కాసతిమ్మ నాఁగ • నుగ్రుఁ డంబ కిట్లనున్. 371

చ. ఎపుడును రిత్తపోదు నుడి • నే నని నట్లగు నీవు భీష్మునిన్
వ్యపగతజీవుఁ జేయుదువు • వచ్చును బుం స్త్వము నీయొకల్ దెగన్
ద్రుపదున కీవు పుత్రి వయి • తొల్త జనించియు నట్రుమందు నే
రుపు గలవై పదంపడి గురుల్ మొద మెుందఁ దలిర్తు పుత్రుఁడై. 372

వ. అని పలికి పరమేశ్వరుఁ డదృశ్యుం డగుటయు నయ్యంబ యయ్యరణ్యంబునఁ గల
మును లెల్ల చూచుచుండ నాఁ డింధనంబులం గూర్చి పొద పేర్చి చిచ్చు పెట్టి
నెట్టుకొని మండుచున్న దానియందు నే నిదె భీష్ముం జంపుదాన నని పడి ప్రాణం
బులు విడిచె నయ్యవసరంబున. 373

అంబ ద్రుపదునకు శిఖండినియై పుట్టుట.

సీ. పాంచాలరాజన్యపత్యుఁడై పితృసన్నిధి,పంపున నసుఁ బట్టి • చంపుకునిఁ
బడయంగ నెంచి కాంక్షవిఁ దపించె శంకరునిగుఱించి దుష్కరము గాఁగ

* కాఁక = కోపము

నాతఁడు ప్రత్యక్షంబై నీకు స్త్రీ పుట్టి, పురుషుఁడై పిమ్మటఁ బాలుపు మిగులు
ననుచు సంతోషితుండై పోవ [illegible], చని తపసాహారి [illegible] విన వచించె

తే. నామయు [illegible] బ్రహ్మ [illegible] సాత్వికయుఁ బలిఁ గూడి [illegible] గర్భము ధరించి
కాంచె నుచితకాలంబునఁ [illegible] దిద్దుబడు [illegible] మఁ దనయ.

వ. ద్రుపదుఁడు నాపుత్రికిఁ [illegible] జాతకర్మ [illegible] లన్నియుఁ
జేయించి శిఖండి యను పేరుపెట్టి [illegible] కూతు
చారులవలన విని యు నారదు [illegible] మత్కా
శిరాజాత్మజ [illegible] వంత
నయ్యజ్ఞసేనుఁడు [illegible] గాం
గ్గలతో [illegible] గాకు
టయు దాసి [illegible] ప్రతాపించు
వమ్మ [illegible] గుహించ్యాసన్న యాను
వాఁకూఁతుం దెచ్చి పాణిగ్రహణంబు చేయించి [illegible]. 375

చ.%తనముగఁ [illegible] చిహ్నములఁ [illegible]
వసట మునిఁగి వందురి భవ [illegible] పెంపునఁ
దనరియు [illegible] తన [illegible] జెప్పిన [illegible]
ష్పున నది [illegible]. 376

క. తలిదండ్రులు చెప్పినగతి, [illegible]
వెలిపుచ్చ [illegible], [illegible] పోనాగన్. 377

వ. దశార్ణదేశాధినాథుఁడు [illegible] తీవ్రకోపను
న్వితుండై ద్రుపదునకు [illegible] రాచపంపే
తంబుగా నిట్లనియె. 378

చ.‡కొను కని [illegible] నా
గడమున వేఁడి తెచ్చితివి [illegible]
గుమతు ఫలంబు నీవు [illegible]
బాడి పాడి చేసి పుత్తుఁ [illegible]. 379

తే.†అనుడు ద్రుపదుండు [illegible]
నిట్లు నే నేల సేయుదు [illegible] మాలించి [illegible].

% తందనము = [illegible] ‡ వగ - [illegible] అనఁగాఁ [illegible].
† వటచ్చరుఁడు = దొంగ. ఆలించు = ఆదరించు.

వ. దూతుండును వానిమాటలు విశ్వసింపక తదభిజ్ఞానార్థం బెంతయుఁ బ్రయత్నించి ఫలంబు వడయం జాలక పీడుకోలు వడసి దశార్ణంబులకుం జని తనరాజున కెఱిం గించిన నతండును గోష్ఠీదేశంబున మంత్రులతోడ మంత్రంబు నడిపి శిఖండి పురు షుండు గానియెడ వానిని వానితండ్రినిం బట్టి బంధింత మని నిశ్చయించి చతురంగ బలంబులఁ గూర్చుకొని కాంపిల్యపురము ముట్టడించుటయుఁ బాంచాలుండు ప్రకృతి భీరుండు కాన తనతప్పునకుఁ దాన శంకించుకొనుచు నంతిపురంబునకుఁ జని కాంతం గని యిట్లనియె. 381

చ. కొడుకని నీదుమాటఁబడి • కూఁతునికార్యము చేసి వానికిం
జెడుటయె కాక లోకనుత • సిద్ధసరాష్ట్రముఁ జైనజేనిలో
విడువదగిన్క కైతి మన • వీటికి నేటున కైతివచ్చె నో
పడఁతి యిఁకేమి చేయుదును • బాహుబలాఢ్యుఁ డతండు చూడఁగన్. 382

క. నాచే వంచితుఁ డయ్యెను, రాచూలి దశార్ణవిభుఁడు • రాయిడి గట్టన్
జూచుట నైజము నేనిఁక, నేచక్కిం దేఱుకొందు • నియ్యాపదలోన్. 383

వ. అనుడు వాని కాశిఖండిమాత యిట్లనియె. 384

క. †పరమేశ్వరునరమునకున్, బరిణద్ధుల మగుట మనకు • భావిశుభంబుల్
బరికించి యిట్లు చేసితి, హరిహర లే దిందు దీని • కగునే వగవన్. 385

వ. అని వానిమనంబునం గలయుమ్మలికంబు దీఱ నాగుటకు నాతండు మంత్రిసామంత దండనాథాదుల నెల్ల రావించి కర్తవ్యం బెఱిఁగించి స్వభావగుప్తంబైన కాంపిల్య మున కపుడు విశిష్టగుప్తి గావించి యయ్యుద్యోగసంగ్రామంబునకు నయ్యుమ్మ చేయుచు [illegible] దండనాథాదులును [illegible] కొని యుండె నయ్యవసరంబున శిఖండియును. 386

— శిఖండిని వనమున [illegible] బంధ్యాయు వడయుటలు. —

మ. తెలవంపున్ [illegible]
[illegible]
[illegible]
వెలియై పోయె నరణ్యమార్గమున నా • [illegible] 387

వ. [illegible] పోయి [illegible] నివాసంబై విజనం

† రాయిడి — ఈపద్యము [illegible] దపాలములని [illegible]

బైనయొక్క మహారణ్యంబుఁ దఱియం జేరి యట సుధావలేపనదీపితంబును నానా విధశోభనద్రవ్యపరిష్కృతంబును సమున్నతప్రాకారతోరణంబు నగువానిభవనంబుఁ గని లోనికిం జని యంతర్వర్తితంబు దేహత్యాగంబుఁ జేయ నెంచి యున్నవానిం గని యక్షుం డిట్లనియె. ౪౮౮

ఉ. చెప్పుమి యేల వచ్చితివి • చేడియ! నే వరముండ నైతి నా
కెప్పుడనాథ్యముల్ గలుగ • విచ్చెద నిచ్చలొంది నట్టియోఁ
జెప్పితి గుహ్యకేశ్వరుఁడ నని • చెప్పిన వచ్చినయట్టి యుగ్రుఁడన్
దప్పదు నానుడుల్ వినయ మొప్పగ నిగ్గక చెప్పుమింతయున్. ౪౮౯
నా పలుకుఁ జెలి నాకార్యం, బేవారికిఁ దీర్పరాదు • దేవా, గుణ సైనన్
నీ విట్లడిగితి గావున, నా విధిఁ జదివెద వినుము • నాకష్టములన్. ౪౯౦

వ. అని శిఖండి తనవృత్తాంతం బంతయుం జెప్పిన విని యక్షుండు కొంతతడవు చింతించి ప్రజ్ఞాభంగంబు గాకుండం జేసికొనం దలంచి కించిత్కాలము నాపురుషత్వము నీ కిచ్చి నీస్త్రీత్వ మేను పుచ్చుకొనియెద నీవు నీబంధుజనపరితాపంబు గావింపు కొని యెండియు నాపుంస్త్వము నాకు నిమ్మని సమయంబు చేసి దానికిం దన పుంస్త్వ మిచ్చి దానిస్త్రీత్వంబు దాను పుచ్చుకొనియె శిఖండియు నే నిదె పోయి నాకార్యంబు దీర వచ్చి నీపుంస్త్వంబు నీ కిచ్చెద నని యనుజ్ఞ వడసి చని తల్లిదండ్రు లకుం బొడసూపి తాను మగవాఁడైన తెఱం గెఱిఁగించిన వారు హర్షోత్కర్షంబునఁ దేలి యాడి రంత ద్రుపదుండు నిజపురోహితుం బుచ్చి హిరణ్యవర్మ దనయింటికి రావించి శిఖండిపురుషత్వము వ్యక్తంబు గావించిన నతం డత్యంతసంతోషాయత్తచిత్తుండై తనచేతకుం దప్పుఁ దాఁప నిందించుకొని నందిగా సమ్మానించి వలికి హస్త్యశ్వ దాసీదాసవస్త్రంబు లెల్లను కరణం బిచ్చి పాంచాలు నీడ్కొని చనియె నంత బట్టిమొనర.

సీ. జనవాహనుఁడు పుష్పకంబు నెక్కి నాకనాథుఁడు, ధనపతియు గ్రావశంబునను వచ్చి
దివినుండి స్థూలంబు • ఘనముగ గని చూచి, క్రుప్పగుఁ డడి వచ్చి • యిచ్చ నరసి
తదభివ్యక్తతను మెచ్చి • తమ్ముఁ జూచి రాజస్థూలాక్షుఁ గనుఁ డని • పిలిచి చూపి
కనుగాన కున్నవా • డని గొని రఁ డని, వెస యక్కాలమున నాన • నిట్టుటయును

తే. వార లిట్లని రతఁడు సురి • వదులినుతఁడు, తనదు పుంస్త్వంబు నొసఁగి • దాన నైన
మానినీరూపమున నిప్పుఁ • గాన రాఁ, దట్లు వినుము యతఁ డిట్టు • లనుచుఁ బలికె.

చ. అనినఁ గుబేరుఁ డిట్లనియె • నట్లయినం గొనియెడు వాని నేఁ
గనియెద నన్నవాఁడు నని • కాంతఁగ నుండి పంపఁ దెచ్చి రా

ధనదుఁడు సిగ్గుపెంపునను ♦ దాకొ్కన వచ్చినవానిఁ జూచి నీ
వనయము నిల్లయుండఁ దగు♦ నట్టిదనే యని పల్కె నల్కమై. 393

వ. ఇట్లు శపించి పలికిన యక్షు లెల్లరును వాని ననునయించి పరిశాంతచిత్తునిఁ జేసి
శాపాంతంబుఁ బ్రసాదింపు మని ప్రార్థించుటయు. 394

తే. కరుణ నేసిరి వీఁడు శి♦ఖండి మఱియు, నంతకును గాంత నై యిట్లు ♦ నంతలఁ బడు
నంత నెప్పటిపురుషత్వ ♦ మానవీల్ల, నల్లవిభవంబునుం బొందుఁ ♦ దెల్లముగను.

క. అని పలికె యక్షవల్లభుఁ, డన చకచ్ఛంబుతోడ ♦ నరిగెను దివికిన్
దనయాంకపుర[illegible]కున్, మఱుమఱుఁ [illegible] వగచి ♦ [illegible] యుండెన్. 396

వ. [illegible] శిఖండి [illegible] నీవు పు[illegible] వానిబుజాత్వమునకు
స్థూణాకర్ణుఁడు మెచ్చుచు నీ[illegible] జేసి [illegible] నన్ని ట్లుండు మని
శపించె నీవు [illegible] జని సుఖ[illegible]ండు మని వీడ్కొల్పిన నతండు
నారటి [illegible] వచ్చి జ[illegible] నివేదించుటయును [illegible]
దనుం గూడి [illegible] శిఖండియుఁ ద[illegible]యాదేశంబునఁ
[illegible]యుగా [illegible]. 397

క. అని [illegible] ద్రుపదభూమిభు, తనయుఁడు స్త్రీపూర్వుఁ డయ్యెఁ ♦ దద్విధమున నో
ఘనభుజ [illegible] పుట్టి శిఖండి యై [illegible]బలప్రౌఢిన్. 398

క. కావున [illegible] స్త్రీ[illegible]లన్
నావల[illegible] నేయన్. 399

వ. నేను స్త్రీ[illegible] స్త్రీ[illegible] స్త్రీ[illegible] స్త్రీ[illegible]
వాఁడె నే[illegible] నిట్లు
చెప్పితి[illegible] లు నని
[illegible] ని ట్లనియె. 400

[illegible] తెలిపింపుట [illegible]

సీ. [illegible]
[illegible] ♦ [illegible]దాని
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]

తే. నాకొలంది నేను [illegible] ♦ [illegible], [illegible] బాహాబలంబున ♦ [illegible]
దినమునకు [illegible], [illegible]దర్పముగను.

తే. మఱియుఁ జెప్పెద విను మొక్క • మాసమునను, బాండురాజకుమారుల • బలము నెల్ల
మిగులఁ జీకాకుఁ జేసెద • మిసిమి మెఱయ, నస్త్రశస్త్రబలంబున • నవనినాథ. 402

వ. అనిన దుర్యోధనుండు గురుకృపాశ్వత్థామకర్ణులం జూచి మీ మీ కొలందు లెఱిం
గింపుఁ డనుటయు నాచార్యుండు. 403

చ. ముదిసినవాఁడ మేన బల • ముం జలముం దిగనివ్వ డిట్లు సే
సెద నన నేరనైనను గురు • సింహుఁడు భీష్ముఁడు సాలినట్లు ము
ప్పదిదివసంబులం దవిలి • పాండుకుమారులసైన్య మేచి చా
లుదు నిది నాదుశక్తి యని • లోక మెఱింగికొనంగఁ జెప్పితిన్. 404

తే. అంత శారద్వతుం డిట్టు • లనియె శత్రు, బలము మాసద్వయంబున • బడలువడఁగఁ
జేయఁగల నేను నా ద్రౌణి • చేత నెగిలి, పదిదినంబులలో నొంతుఁ • బంచబలంబు. 405

వ. అనియె ననంతరంబ కర్ణుండు. 406

తే. [illegible] నైదుదిన [illegible] నా [illegible], బా [illegible] పర్వంబు • బా [illegible]
దునిమి నై చెద ననుటయు • విని నదీసుతుఁడు పరిహసించి నవ్వి మ • నొండు వి నిట్లు.

చ. నోటికి వచ్చిన ట్లెటులు • నూల్కొని పల్కఁగ నవ్వు నిచ్చటన్
బోటరి వైతి చాలు నను • భూపతి మెచ్చునె గాని చిచ్చుతో
డీకొను నర్జునుం డను • డీకొనుతాన్ని యైన శస్త్రముల్
కోటులు నప్పుడింబులును • గుప్పుకునప్పుడు నిట్లు చెప్పవే. 408

క. నీకొలఁది నీకుఁ దెలియదు, నాకొలఁదియు నేను జెప్ప • నడిగల నంచున్
నాకవిభుసుతుని శరముల, కాఁకకు నైజెట్టు లుండెదో • యిది యుకతి మీఱన్. 409

వ. అని తిరస్కరించి పలికిన నవ్వులకు నెల్ల నట ధర్మనందనుండు చారులవలన విని
వసుదేవ భ్రాతృసుహృద్బాంధవపరివారపరివృతుండై కొలువుసీరి తమ్ములం గలయం
బిలిపించి యిట్లనియె. 410

—— ధర్మరాజు నర్జునుండు తనకొలంది నెఱింగించుట. ——

సీ. అచట దుర్యోధనుఁ • డాపగేయాదుల, నెంచి పాండవసైన్య • మెల్ల మాకు
నెన్నిదినములలో • నేపు మాపఁగవచ్చుఁ, దెలియఁ జెప్పుం డని • పలుకుటయును
గురుపితామహుఁడును • గురుఁడు నెక్కటికి మాస, మునుగౌతముఁడు రెండు • నెలలు, ద్రోణ
సుతుఁడు పదినాళ్లు కర్ణుఁడు నైదులేనను, బట్టును దమ కని • పలికి రంట

తే. పిలిచి రే తమ్ములార యిం • పెంత లెల్ల, నను చు నర్జును దెసఁ గనుఁ • గొని వినంగఁ
గౌతుకం బయ్యె నీ వెంత • కాలమునకు, గౌరవబలంబుఁ దెగటార్పఁ • గలవొ చెపుమ.

వ. అని యడిగిన గుడాకేశుం డాహృషీకేశుం నిరీక్షించుచు నన్ను కి ట్లనియె. 412

క. ఈచెప్పిన వాడలు బ్రాహ్మణవాక్యంబు మెఱయ ♦ నస్త్రశ్రేష్ఠనగా
నేఁ డెఱుఁగుదువు నిక్కము, చూచెదు నీ వెల్లనారి ♦ శోభవలీలల్. 413

ఉ. ‡కొండల గొండ నీటి పగు ♦ ఘోరతరంబుగ శౌరి శోభిల్లఁగా
డిందక ఖండ కేశ ప్రభ ♦ లిక్కతి శోభిల్లఁగ నై త్రిలోకముల్
పొంగుచు వడంగ వచ్చెను ♦ బాపిడిపోయి నిమేషమాత్రలో
నుంగరఁ జేయఁగా జాలుగ నమ్మాయమ మాచు నాతి మున్నుగాఁ. 414

క. కౌరవబలముల నాబ్రాహ్మభవనంబులు నిండె ♦ యదుకులేశా!
నారథ నేమిక్కసలఁగా, సంకేసించలేటువఁ డీతఁ ♦ డరిబల మెల్లన్. 415

సీ. ప్రతిబల్వ త్రిభువనంబు భూకంపిలఁ మ్రింగఁగా భూతనాథుండు న
ల్కృష్ణతివ నిడ బసునేమహాస్త్రము ప్రయోగించు నృహాఘోర ము
న్నతివాదం బహుస్ఫోటపాశుపత మొసఁగెను నాకు నూరాయణిరా
తితనూం గిచ్చెను మెచ్చి దానికి నసాధ్యం బెద్ది యెయ్యఁగలుగే. 416

క. దానికి భాగము గదా, తూలఁడు ద్రోణుండు దోర్బలుము కుపుడు గృపుండున్
గానం జాల వెసంగా, జా నెఱుఁగ వనంగ సూతతనయుఁడ కనుఁడే. 417

తే. దాన త్రిప్పాతిఁగలో నరిబల మెల్ల, జంపితి మనఁ బౌరుషంబు లేదు
కాంక దిక్కు నట్టి ఘనశస్త్రముల శక్తు, బలము సాహసింపఁ ♦ దలఁతు నేను. 418

వ. పట్టితియు మఱి భీమసేన నకుల సహదేవులును యుయుధాన యుధామన్యూత్తమౌజసు
లును విరాట ద్రుపద శిఖండి ధృష్టద్యుమ్నులును శంఖ శ్వేత హైడింబా ఘటోత్కచ పర్వులును
సౌభద్రాయు ద్రౌపదేయ కుమారులును మహావీరులు పిరి కెల్ల నుండి వారల కొక్కం
తయుం దిసిపోవు వారు కారు వినుము. 419

క. కీలార్పు గ నెఱుఁగవ, యేలోకమునందుఁ గాని ♦ యెదిరించి జనుం
డాలమున బాహుయుద్ధము, పోలింపఁగ నిముకుంక ♦ పౌనఁగు నవల నై. 420

వ. అని యూరడించి పలికె నని. 421

క. జనమేజయజనపతికిఁ, మును వైశంపాయనుండు ♦ ముద మెసఁ బొదలఁగా
వినిపించెడు గదాద్యోగం, బునఁ గలకథ లెల్లఁ దెల్లముగఁ దెలియంగాఁ. 422

అశ్వాసాంతము.

మ. వనపర్వం బిసుమంత వంత కయితఁ ♦ వాసిఁ విరాటంబు సా
గెను బర్వం బిది యట్లు గాక గరిమం ♦ గృష్ణాములం గూర్చి చే

‡ పొంకరవోవు = విజృంభించు.

సినయుద్యోగము గాన మిన్న యగుచుం • జెన్నారె లోకాదరం
బున నై యొప్పఁగఁ జేయుభారము భవ•ద్వ్యాపంబు భూతేశ్వరా.

క. రచనము గాఁజగ నాఁజగ, రచనముగాఁ జేయు నీకు•రమ్యుఁ గల ము
న్నతశక్తి దేవ! నాయుద్యోగకృతి రచనముఁ జేసికొనంగ • నిదె యర్పింతున్ 124

మాలిని. నిరుపమగుణభూషా! • నిత్యకల్యాణవేషా!
వరమునిజనపోషా! • వాసుదేవాదిశేషా!
[illegible] ! • [illegible] !
[illegible] ! • [illegible] !

గద్యము.

ఇది శ్రీమద్రఘునాథ[illegible] వేంకటరమణ[illegible]
సమారాధితవిబుధరాజ శ్రీపాదకృష్ణమూర్తికవిరాజ
ప్రణీతంబైన శ్రీకృష్ణభారతంబునం దుద్యోగ
పర్వంబున సర్వంబును వచనాఖ్యానము.

శ్రీ. శ్రీ. శ్రీ.

శా. సుమనస్సంస్తుత[illegible] శోభాభిరామంబు కృ
ష్ణమహాత్మ్యా[illegible]
[illegible]
[illegible]

